Aoma05B129

జీవితంలో కష్టసుఖాలు ఏ క్షణంలోనైనా రావచ్చు!
ఆంధ్రా బ్యాంక్ వారి ఈ క్రింది పథకాలద్వారా మీరు రక్షణ పొందవచ్చు!

* * *

గృహకల్ప	:	మీకంటూ ఒక సొంత ఇంటికోసం।
జనసహాయ	:	మీ ఆకస్మిక అవసరాలకోసం।
కర్షక సహాయ	:	రైతుసోదరులకు తోడ్పాటుకోసం।
సంరక్ష	:	వృద్ధాప్యంలో ఆర్థికంగా రక్షణకోసం।
సంక్షేమ	:	ప్రమాదాలవల్ల రక్షణకోసం।
కల్పతరువు	:	భవిష్యత్తులో భద్రతకోసం।
భాగ్యలక్ష్మి	:	గృహిణుల అవసరాలకోసం।
కిడ్డీబ్యాంక్ :	:	చిన్నారిపాపల భవిష్యత్తులకోసం।

మరియు

మహిళాసంక్షేమ : అన్నివర్గాల మహిళలకోసం।

* * *

ఇతర వివరాలకు మీ దగ్గరి ఆంధ్రాబ్యాంక్ బ్రాంచిని సంప్రదించండి!

ప్రజావసరాలకు పాటుపడేదే – ఆంధ్రాబ్యాంక్।

ది ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్

కేంద్ర కార్యాలయం, సుల్తాన్ బజార్,
హైదరాబాద్-500 001

ఒ. స్వామినాథరెడ్డి : చైర్మన్

With best compliments from :

Sri Ramadas Motor Transport Private Ltd.,

SUBHAS ROAD, Post Box No. 42
KAKINADA-1. (A.P.)

★

Manufacturers of :

QUALITY "SRMT" AUTO PARTS

**King Pin Units ; King Pins and Bushes,
Front and Rear Spring Bolts and Pins,
Water Pump Shafts ; Clutch and Brake
Pedal Shafts ; Hub Bolts etc.,
For all Trucks, Buses and jeeps.**

**Crank Shaft Rear End Covers ; Pump Drive Shafts
and Bushes ; Oil Pump Shafts ; Engine Bedding
Bolts Etc., For Perkins.**

-10VA105B129
7

ఆనందమయమైన భవిష్యత్తు

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫైనాన్స్ కార్పొరేషన్, గిరిజన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్, గిరిజన్ డెవలప్ మెంట్ ఏజన్సీస్, ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్ మెంట్ ఏజన్సీలను స్థాపించి, గిరిజనుల అభివృద్ధికొరకు పటిష్టమైన సంస్థాపూర్వకమైన కృషిని చెయ్యడంలో ముందంజవేసినందుకు ఆంధ్రప్రదేశ్ గర్వించవలసిన విషయము.

గిరిజనుల అభివృద్ధికి ఒక నూతన ఆర్థికవ్యవస్థను స్థాపించినందుకు మన రాష్ట్రం గర్వించవలసినదే. మూడవ పంచవర్ష ప్రణాళికలో రు. 1.80 కోట్లు మాత్రమే ప్రత్యేకించబడిన గిరిజనుల అభ్యుదయ కార్యక్రమాలకు, ఆయిదవ పంచవర్ష ప్రణాళికలో రు. 49.65 కోట్లు ప్రత్యేకించబడినవి.

ప్రణాళికలోని కార్యక్రమాలు ముఖ్యంగా వ్యవసాయము, పశు సంరక్షణ, విద్యుచ్ఛక్తి, విద్యలకు నిర్దేశింపబడినవి. గిరిజనులు వారి పాత ప్రపంచంనుంచి కొత్త ప్రపంచానికి తీసుకరాబడున్నారు.

ఆనందమయమైన భవిష్యత్తు వారిని ఎదురుచూస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధశాఖ
డైరెక్టరు, హైదరాబాద్.

37/77_78

With best compliments from:

THE EIMCO-KCP LTD.,

★

(AN INDO-AMERICAN JOINT VENTURE BETWEEN
THE EIMCO DIVISION OF ENVIROTECH
CORPORATION. U.S.A., AND THE K.C.P. LTD.
MADRAS.

★

Manufacturers of Eimco Belt, Drum and Agidisc Filters, Eimco Thickeners and Clarifiers, Wemco Flotation Cells, Wemclones, Wemco Classifiers, Eimco Waste, Water and Sewage Treatment Plants.

Phone: 89441/7 Cable: 'EIMCO' Telex: "041.7310"

With best compliments from:

J. R. ENTERPRISES

150-A, MOUNT ROAD,

MADRAS-2.

RENOWNED EXPORTERS OF

MOLASSES

10

శుభాకాంక్షలతో

★

విజయ పిక్చర్స్

★

విజయవాడ : గుంతకల్

ఏ విధమైన అచ్చు పనులైనను

అతి చక్కగా

అనుకొన్న గడువులో

మేము చేసి యివ్వగలము.

★

మా ముద్రణ శాఖకు తోడుగా చిత్రకళా శాఖ

బ్లాక్ తయారీ శాఖ, లితో-ఆఫ్‌సెట్

సంస్థలు సమకూడివున్నవి.

★

ది బి. ఎన్. కె. ప్రెస్

(ప్రైవేట్ లిమిటెడ్)

చందమామ బిల్డింగ్స్

వడపళని : : మదరాసు-26

ఫోన్ : 423423

Telephone: 32346 Telegrams: ENAMELSIGN

Madras Enamel Works Limited

66, SYDENHAMS ROAD, MADRAS-7.

★

Manufacturers of:

* PERMANENT VITREOUS ENAMELLED PUBLICITY SIGNS

* HYGIENIC STAINLESS STEEL & ENAMELLED HOSPITAL WARES

* UTILITY HOUSEHOLD ENAMELLED WARES

* ANYTHING IN ENAMEL TO CUSTOMERS SPECIFICATION

13

THE JEYPORE SUGAR COMPANY LTD.

Registered Office :

RAYAGADA - 765 002

(Koraput Dist, Orissa State)

Manufacturers of :

SUGAR, INDIAN MADE FOREIGN LIQUOR AND FERRO MANGANESE.

Proprietors of :

SUGARCANE FARMS.

Managing Director :

Smt. RAJESWARY RAMAKRISHNAN, B.A.

★

FERRO MANGANESE FACTORY

RAYAGADA, ORISSA.

★

V. V. S. SUGARS

CHAGALLU (W. G. Dt.) A.P.

★

RAMAKRISHNA MAIZE PRODUCTS

(Starch—Glucose—Dextrose Divison)

TUDIALUR, COIMBATORE Dt., TAMIL NADU.

★

Head Office :

RAMAKRISHNA BUILDINGS

38, MOUNT ROAD, MADRAS - 600 006.

Telegrams: 'JEYSUCO' Telex: 565 Telephones: 85181 & 86528

Coimbatore Office :

JOTHI

6/34, RACE COURSE ROAD, COIMBATORE-641018.

Telegrams 'JEYSUCO' Telex: 289 Telephones: 23105 & 25733

With the best compliments from :

Anam Electrical Manufacturing Company

(Division of The India Fruits Private Limited)

★

KADIYAM

EAST GODAVARI DISTRICT.

Pin Code : 533 126.

★

Reputed manufacturers of all sizes of

A. C. S. R. and A. A. Conductors bearing

I S I MARKS.

15

Prapanchadarsini 1978—79

శుభాకాంక్షలతో

లక్ష్మీ ఫిలిమ్స్

★

విజయవాడ

K C
P

FOR

OFFSET PRINTING

OF HIGH QUALITY

IN ALL SIZES.

★

For Prompt Service :

Phone : 8 4 4 4 1.

★

The K. C. P. Ltd.,

PRINTING DIVISION

RAMAKRISHNA BUILDINGS.

38, MOUNT ROAD, MADRAS - 600 006.

K C
P

17

ప్రపంచదర్శిని

1978-79: కాళయుక్తి

ఇది ముప్పది ఒకటవ ప్రచురణ

ఎడిటర్:

కప్పగంతుల సత్యనారాయణ

ప్రతి వెల: అయిదు రూపాయలు

పబ్లిషర్స్:

కథామాల ప్రచురణలు

ప్లాట్ నెంబర్ 19, కృష్ణపురి, శ్రీనివాస ఎవెన్యు
రాజా అన్నామలై పురం పోస్టు,
మదరాసు - 600 028.

Prapanchadarsini, the Andhra Directory and Year Book, is approved by the Government of Andhra Pradesh for use in all Public and School libraries in the State.

954.84025
PRA

అనంత విశ్వం

అనంతమైన విశ్వప్రపంచ సృష్టి ఎప్పు డారంభమైనదో ఎలా ఆరంభమైనదో ఎవరూ స్పష్టంగా చెప్పలేకుండా వున్నారు. కాని, ఊహకు మించిన వైశాల్యంలో కొన్ని కోట్ల గోళాలు, ఒకదాని కొకటి, లక్షల, కోట్ల, ఇంకా ఎక్కువ మైళ్ళ దూరంలో వున్నాయనీ, అవన్నీ ఒకదాని నొకటి ఆకర్షించుకుంటూ, ఆకాశంలో నిలబడి వున్నాయనీ విజ్ఞానులు వెల్లడి చేశారు.

మనం నివసిస్తున్న భూమి, యిలాంటి అనంతకోటి బ్రహ్మాండాలలో ఒకటి. దీనిని సూర్య కుటుంబంలోని గోళం అంటారు. అలా అనడానికి కారణం, సూర్యుడు ప్రధానంగా, ఒకదాని నొకటి ఆకర్షించుకుంటూ, ఒకదాని చుట్టూ మరొకటి తిరిగే గోళాలలో భూమి ఒకటి. అయితే మనం భూమిమీద నివసిస్తున్నాము గనుక, మనము భూమిని ప్రధాన గోళంగానూ, మిగతా వాటిని గ్రహాలుగానూ పరిగణిస్తున్నాము.

మనకు పెద్దవిగా కనబడేవాటిని, చలనం ఎక్కువగా వున్నవాటిని గ్రహా లన్నాము. చిన్నవాటిని నక్షత్రా లన్నాము. ఈ గ్రహాలు ముఖ్యంగా తొమ్మిది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శని, యురేనస్, నెప్ట్యూన్. వీటిలో యురేనస్, నెప్ట్యూన్‌లను తప్ప మిగతా గ్రహాలన్నిటిని, మామూలుగా ఆకాశం మీద, సంవత్సరం మొత్తంమీద ఏదో ఒక కాలంలో చూడవచ్చును.

సూర్యుడు

సూర్యగ్రహం భూమికి 9,30,00,000 మైళ్ళ దూరంలో వున్నదనీ, యీ గ్రహపు వ్యాసము 8,64,000 మైళ్ళు వుంటుందనీ శాస్త్రజ్ఞుల అంచనా.

చంద్రుడు

ఇది భూమికి ఉపగ్రహం. భూమినుంచి 2,38,857 మైళ్ళ దూరంలో వున్నదనీ, దీని వ్యాసం 2,160 మైళ్ళు అనీ అంచనా. ఇది

భూమిచుట్టూ ఒక ప్రదక్షిణం చెయ్యడానికి 29 రోజుల 12 గంటల 44·4 నిమిషాలు పడుతుంది.

కుజుడు

ఇది సూర్యునికి ఉపగ్రహం. సూర్యునినుంచి 14,20,00,000 మైళ్ళ దూరంలో వున్నదనీ, దీని వ్యాసం 4,216 మైళ్ళు అని అంచనా. ఇది సూర్యునిచుట్టూ ఒక ప్రదక్షిణం చెయ్యడానికి ఒక సంవత్సరం 322 రోజులు పడుతుంది. ఇది భూమికి 24,80,00,000 మైళ్ళ దూరంలో వుంది.

బుధుడు

ఇది కూడా సూర్యునికి ఉపగ్రహమే. ఇది సూర్యునికి ఇతర గ్రహాలన్నిటికన్న చాలా సమీపంలో, అంటే 3,60,00,000 మైళ్ళ దూరంలో వుంది. దీని వ్యాసం 3,000 మైళ్ళు అని అంచనా. ఇది ఒకసారి సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చెయ్యడానికి 88 రోజులు పడుతుంది. ఇది భూమినుంచి 13,60,00,000 మైళ్ళ దూరంలో వుంది.

గురుడు

సూర్య కుటుంబానికి చెందిన గ్రహాలలో, సూర్యుని తరువాత చాలా పెద్ద గ్రహం ఇదే. సూర్యునికి 48,20,00,000 మైళ్ళ దూరంలో వుందనీ, దీని వ్యాసం 88,700 మైళ్ళు అని అంచనా. దీనికి నాలుగు పెద్ద ఉపగ్రహాలూ, 7 చిన్న ఉపగ్రహాలూ వున్నాయి. ఇది ఒకసారి సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చెయ్యడానికి 11 సంవత్సరాల 315 రోజులు పడుతుంది. భూమి పరిమాణం కన్న గురుని పరిమాణం 1,600 రెట్లు ఎక్కువ. ఇది భూమినుంచి 60 కోట్ల మైళ్ళ దూరంలో వుంది.

శుక్రుడు

సూర్యునికి బుధునికంటే దూరంగానూ, ఇతర గ్రహాలకంటె దగ్గరగానూ, అంటే 6,75,00,000 మైళ్ళ దూరంలో వున్న గ్రహం. దీని వ్యాసం 7,600 మైళ్ళు. ఇది ఒకసారి సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చెయ్యడానికి 225 రోజులు పడుతుంది. ఇది భూమినుంచి 16,09,00,000 మైళ్ళ దూరంలో వుంది.

శని

ఇది సూర్యునికి 87,60,00,000 మైళ్ళ దూరంలో వుంది. వ్యాసం 75,100 మైళ్ళు. దీనికి తొమ్మిది ఉపగ్రహాలు వున్నాయి. ఇది సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చెయ్యడానికి 29 సంవత్సరాల 167 రోజులు పడుతుంది. ఇది భూమినుంచి 102,80,00,000 మైళ్ళ దూరంలో వుంది.

యురేనస్

ఇది సూర్యునికి 178,28,00,000 మైళ్ళ దూరంలో వుంది. దీని వ్యాసం 30,900 మైళ్ళు అని అంచనా. ఇది సూర్యుని చుట్టూ ఒక ప్రదక్షిణం చెయ్యడానికి 84 సంవత్సరాల ఆరు రోజులు పడుతుంది. దీనికి నాలుగు ఉపగ్రహాలు వున్నాయి. ఇది భూమినుంచి 194,00,00,000 మైళ్ళ దూరంలో వుంది.

నెప్ట్యూన్

ఇది సూర్యునికి 279,30,00,000 మైళ్ళ దూరంలో వుందనీ, దీని వ్యాసం 33,000 మైళ్ళు అని అంచనా. ఇది సూర్యుని చుట్టూ ఒక ప్రదక్షిణం చెయ్యడానికి 164 సంవత్సరాల 288 రోజులు పడుతుంది. ఇది భూమినుంచి 289,10,00,000 మైళ్ళ దూరంలో వుంది.

నక్షత్రములు

భూమిచుట్టూ వున్న ఆకాశంలో, ఆ గ్రహాలు సంచరించే మార్గం (భూమి తన చుట్టూ తాను తిరగడంలో గ్రహాలు సంచరిస్తున్నట్లు మనకు కనబడే మార్గం) భ చక్రం అని వాడుకలో వుంది. ఈ చక్రాన్ని జ్యోతిష్కులు పన్నెండు భాగాలుగా విభజించారు. అలా విభజించడంలో, ఈ చక్రభాగంలో వున్న నక్షత్ర సముదాయాల రూపాన్ని బట్టి కొన్ని నక్షత్రములు రాశికి ఒకొక్కటి దానికి ఒకొక్క పేరు పెట్టారు. ఈ నక్షత్రములు 27; వీటి పేర్లు: అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ నక్షత్రాలకు ప్రతిదానికి వాలుగు భాగములు ఊహించి అలాంటి నక్షత్ర భాగాలను తొమ్మిదిని ఒక రాశిగా నిర్ణయించి, ఆ రాశులకు వాటి ఊహారూపాలను బట్టి వేరే పేర్లు పెట్టారు. అంటే మొత్తం నక్షత్రాల భాగాలు (వీటికే పాదాలు అని వ్యవహారనామం) నూట ఎనిమిది. రాశికి తొమ్మిది భాగాలు చొప్పున, పన్నెండు రాశులయ్యాయన్నమాట. ఆ రాశుల పేర్లు: మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం.

చంద్రుడు భూమిచుట్టూ తిరిగే గ్రహం. ఇలా తిరగడంలో, సాధారణంగా రోజుకొక నక్షత్రమండలం నుంచి మనకు కనబడుతాడు. అలా ఏ నక్షత్రమండలంలో చంద్రుడు మనకు కనబడతాడో, ఆ నక్షత్రాన్ని మనం పంచాంగపు లెఖలలో ఆనాటి నక్షత్రంగా పరిగణిస్తాము. పౌర్ణమినాడు చంద్రుడు ఏ నక్షత్రంలో కనబడతాడో, ఆ నక్షత్రం పేరుమీద మాస్తాన్ని వాడుకలో పెట్టుకున్నాము. చిత్త - చైత్రము; విశాఖ - వైశాఖము; జ్యేష్ఠ - జ్యేష్ఠము; పూర్వాషాఢ - ఆషాఢము; శ్రవణం - శ్రావణము; ఉత్తరాభాద్ర - భాద్రపదము; ఆశ్వని - ఆశ్వయుజము; కృత్తిక - కార్తీకము; మృగశిర - మార్గశిర ము; పుష్యమి - పుష్యము; మఖ - మాఘము; ఉత్తర - (ఉత్తరఫల్గుని) - ఫాల్గుణము.

రెండేసి మాసములను, ఆ రెండు మాసములలోను ప్రధానంగా ఉండే కాలధర్మాన్నిబట్టి, ఒక ఋతువుగా నిర్ణయించి, పన్నెండు మాసాలనూ ఆరు ఋతువులుగా వ్యవహరిస్తున్నాము. అవి: వసంతము, గ్రీష్మము, వర్ష ము, శరత్తు, హేమంతము, శిశిరము.

భూమి సూర్యునిచుట్టూ ఒక ప్రదక్షిణం చెయ్యడానికి పట్టేకాలం ఒక సంవత్సరం. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ (ఇలా తిరగడానికి పట్టే కాలం ఒక రోజు) సూర్యునిచుట్టూ తిరుగుతుంది. ఇలా తిరగడంలో సంవత్సరంలో సగం కాలం భూమి సూర్యునికి సమీపంలోనూ, తక్కిన సగం కాలంలో దూరంగానూ వుంటుంది. అలా వుండ

టంలో, సూర్యుడు మిట్టమధ్యాహ్నం వేళ, నడినెత్తిమీదకు వచ్చే ప్రదేశం, భూమధ్యరేఖకు రెండు వైపులా కొంతవరకే వుంటుంది. ఇదే మనకు సూర్యుడు ఉత్తరంనుంచి దక్షిణానికి, దక్షిణంనుంచి ఉత్తరానికి ప్రయాణం చేస్తున్నట్టు కనబడుతుంది. సూర్యుడు ఉత్తరపు దిక్కునకు ప్రయాణం చేస్తున్నట్టు కనబడే కాలం ఉత్తరాయణం. దక్షిణపు దిక్కునకు ప్రయాణము చేస్తున్నట్టు కనబడేకాలం దక్షిణాయనం.

అనంతకోటి బ్రహ్మాండాలలో ఒకటైన భూమి, ఎప్పుడు సృష్టించ బడిందో చెప్పడం కష్టం. కాని భూతత్వ శాస్త్రజ్ఞులు విశేషకాలం పరిశోధన చేసినమీదట భూమి సృష్టి జరిగి 150 కోట్ల సంవత్సరాలకు తక్కువ కాదనీ, సుమారు 300 కోట్ల సంవత్సరాలలోపు అయివుండ వచ్చునని అంచనా వేశారు. చాలామంది విజ్ఞానులు యీ అంచనాను అంగీకరించారు.

భూమిమీద మొట్టమొదట జీవరాసులు ఏమీ లేవు. సూర్యరశ్మివల్ల భూమిమీద క్రమంగా జలచరాలు, జలభూచరాలు, భూచరాలు ఉత్పత్తి అయ్యాయి. ఈ జంతువులు క్రమంగా రూపపరిణామం చెంది మానవరూపం అవతరించి యిప్పటికి సుమారు ఒక లక్ష సంవత్సరాలు అయిందని పరిశోధకుల అంచనా. మానవుడు మృగప్రాయంగానే ఎంతోకాలం వుండిపోయాడు. క్రమేపి రాళ్ళను ఆయుధాలుగానూ, పని ముట్లుగానూ ఉపయోగించే దశకు వచ్చాడు. ఆది 20 వేల సంవత్స రాలకు పూర్వం. సమూహాలుగా జీవించడం, పొలం దున్నుకోవడం మానవుడు నేర్చుకొని సుమారు పదివేల సంవత్సరాలు అయి వుంటుందని అంచనా. ఇప్పుడు విశేష భేదాలతో కూడిన నాగరికతతో, మానవులు భూమి అంతటా నివసిస్తున్నారు.

భూమి వైశాల్యం

భూమి వైశాల్యం మొత్తం 19,68,36,000 చదరపు మైళ్ళని అంచనా. దీనిలో 14,10,50,000 చ. మైళ్ళు జలమయం. 5,57,86.000 చ. మైళ్ళు నేల, భూమి చుట్టుకొలత 24,901 మైళ్ళు. భూమధ్యరేఖ పొడవు 7,926½ మైళ్ళు.

భూగోళంమీద జలం లేకుండా వున్న భాగంలో ఉత్తర దక్షిణ ధృవప్రాంతాలు మొత్తం సుమారు 50 లక్షల చదరపు మైళ్ళు పోగా మిగతా భాగము ఆరు ఖండాలుగా వుంది. అవి:

ఆసియా, రష్యా మినహా	10,397	వేల చ. మైళ్ళు
యూరపు, రష్యా మినహా	1,912	,,
రష్యా	8,619	,,
ఆఫ్రికా	11,694	,,
ఉత్తర అమెరికా	8,526	,,
దక్షిణ అమెరికా	7,037	,,
ఆస్ట్రేలియా (సమీప ద్వీపాలతో)	3,304	,,

జనాభా

ప్రపంచ జనాభా ప్రతిరోజుకి 60,000 మంది చొప్పున పెరుగుతున్నదని ఆరోగ్యసమితి అధికారులు అంచనా వేశారు.

ఈ అంచనాల ప్రకారం, ప్రపంచంలో అత్యధిక జనాభాగల మొదటి పది దేశాలు ఇవి:

చైనా:	80,07,21,000	జపాన్:	10,59,94,000
ఇండియా:	56,34,94,000	బ్రేజిల్:	9,88,54,000
సోవియట్ యూనియన్:	24,89,59,000	పశ్చిమజర్మనీ:	6,16,74,000
యునైటెడ్ స్టేట్స్:	20,88,42,000	బాంగ్లాదేశ్:	6,06,75,000
ఇండోనేషియా:	12,16,30,000	నైజీరియా:	5,80,20,000

ప్రపంచపు జనాభా: మొత్తం 396 కోట్ల 70 లక్షలు

ఆఫ్రికా	36 కోట్ల	40 లక్షలు
ఆసియా	215 ,,	40 లక్షలు
యూరపు	46 ,,	90 లక్షలు
రష్యా	24 ,,	89 లక్షలు
అమెరికా ఖండములు	53 ,,	30 లక్షలు
ఆస్ట్రేలియా (సమీప ద్వీపాలతో)	2 ,,	02 లక్షలు

ప్రపంచ భాషలు

(మాట్లాడేవారి సంఖ్య, కోట్లలో)

చీనా	:	52·5	పోర్చుగీసు	:	8·3
ఇంగ్లీషు	:	2·94	ఇటాలియన్	:	5·8
రష్యన్	:	18·3	తెలుగు	:	4·6
హింది	:	16·5	మరాఠి	:	3·4
స్పానిష్	:	15·9	తమిళము	:	3·1
జర్మన్	:	12·0	పంజాబి	:	2·6
జపానిస్	:	9·8	గుజరాతి	:	2·2
ఫ్రెంచి	:	7·1	ఒరియా	:	1·6
బెంగాలి	:	8·8	కన్నడ	:	2·0
అరబ్బి	:	8·3	అస్సామీ	:	0·5

సముద్రములు

భూమిమీద వున్న జలప్రాంతాలలో ముఖ్యమైనవి నాలుగు సముద్రాలు - అవేమిటంటే:

పసిఫిక్	:	6,39,86,000 చ. మైళ్ళు
అట్లాంటిక్	:	3,15,30,000 ,,
ఇండియన్	:	2,88,50,000 ,,
ఆర్క్‌టిక్	:	55,11,000 ,,

వీటిలో పసిఫిక్ సముద్రం ఒకచోట 36,168 అడుగుల లోతు; అట్లాంటిక్ 27,498 అడుగుల లోతు; ఇండియన్ 26,400 అడుగుల లోతు; ఆర్క్‌టిక్ 17,850 అడుగుల లోతు కలిగి ఉన్నవి.

పెద్ద నదులు

నది	దేశం	(పొడవు మైళ్ళు)
మిస్సోరి - మిసిసిపి	ఉత్తర అమెరికా	4,221
అమెజాన్	దక్షిణ అమెరికా	4,430
నైల్	ఈజిప్టు	4,160
యాంగ్సి	చైనా	3,405
కాంగో	ఆఫ్రికా	3,000

మెకాంగ్	చైనా	3,000
నైగర్	ఆఫ్రికా	2,580
వోల్గా	రష్యా	2,400
డానూబ్	యూరప్	1,720
సింధు	పాకిస్తాన్	1,700
బ్రహ్మపుత్ర	ఇండియా	1,680
గంగ	ఇండియా	1,500

ప్రపంచములో అతి ఎత్తయిన పర్వతములు

పర్వతశ్రేణి	ఖండము	శిఖరము పేరు	(ఎత్తు అడుగులు)
హిమాలయము	ఆసియా	ఎవరెస్టు	29,141
,,	,,	కాంచనగంగ	23,140
,,	,,	నంగపర్వత్	27,629
,,	,,	నందాదేవి	26,645
చైనా	,,	మిన్యాకొంకా	24,900
ఆండిస్	దక్షిణ అమెరికా	అకాంకాగువా	22,834
అలాస్కా	ఉత్తర అమెరికా	మెకిన్ లే	20,320
టాంగనైకా	ఆఫ్రికా	కిలిమాంజరో	19,340
ఆల్ప్స్	యూరప్	మాంట్ బ్లాంక్	15,780

పెద్ద సరస్సులు

పేరు	దేశం	(వైశాల్యం చ. మైళ్లు)
సుపీరియర్	ఉత్తర అమెరికా	31,820
విక్టోరియా న్యాంజా	ఆఫ్రికా	26,260
హ్యూరన్	ఉత్తర అమెరికా	28,010
మిచిగన్	ఉత్తర అమెరికా	22,408
చాడ్	ఆఫ్రికా	20,000
న్యాసా	ఆఫ్రికా	14,200
టాంగనైకా	ఆఫ్రికా	12,700
బైకాల్	సైబీరియా	11,580
ఈరీ	ఉత్తర అమెరికా	9,940

పెద్ద ద్వీపాలు

	చ. మైళ్ళు
గ్రీన్‌లాండ్	8,87,300
న్యూగినీ	3,47,450
బోర్నియో	3,07,300
మెడగాస్కర్ (మలగేసి)	2,28,000
సుమత్రా	1,63,000
బ్రిటన్	88,745
జావా	48,400
ఐర్లెండ్	32,600
సింహళం	25,400
సిసిలీ	10,000

ప్రపంచంలో పెద్ద నగరాలు

నగరం	జనాభా	లెక్కలుచూచిన సంవత్సరం
టోకియో	86,40,000	1975
న్యూయార్క్	76,46,818	1975
షాంఘై	1,08,20,000	1975
లండన్	72,81,080	1975
బెర్లిన్	42,68,256	1969
మాస్కో	69,41,961	1975
పారిస్	27,90,091	1962
కలకత్తా	70,40,845	1971
బొంబాయి	59,70,575	1971
రోమ్	31,12,000	1970
మదరాసు	24,76,288	1971
హైదరాబాద్	17,98,910	1971
ఢిల్లీ	36,29,842	1971
కరాచి	19,16,000	1961

పెకింగ్	75,70,000	1975
కెయిరో	57,15,000	1975

ప్రపంచంలో ఎత్తయిన భవనాలు

ఎంపైర్ భవనము	న్యూయార్క్	1,472 అడుగులు.
సోవియట్ భవనము	మాస్కో	1,365 ,,
క్రిస్లర్ భవనము	న్యూయార్క్	1,046 ,,
ఏఫిల్ గోపురము	పారిస్	985 ,,
60 వాల్ టవర్	న్యూయార్క్	950 ,,
మన్‌హాటన్ బ్యాంకి భవనం	న్యూయార్క్	927 ,,
రాక్‌ఫెల్లర్ సెంటర్	న్యూయార్క్	850 ,,
వూల్‌వర్త్ భవనము	న్యూయార్క్	792 ,,

పురాతనమైనవి

చియాప్స్ పిరమిడ్	ఈజిప్టు	450 అడుగులు.
సాలిస్‌బరి కెతిడ్రల్	ఇంగ్లండు	440 ,,
సెంట్ పాల్స్ కెతిడ్రల్	ఇంగ్లండు	365 అడుగులు.
కుతుబ్ మినార్	ఇండియా	288 ,,
బృహదీశ్వరాలయం (తంజావూరు)	,,	216 ,,
తిరువణ్ణామలై గోపురం	,,	217 ,,
కంచి గోపురం	,,	188 ,,
చార్మినార్	,,	186 ,,
తాజ్ మహల్	,,	178 ,,

అగ్ని పర్వతాలు

పేరు	ఎత్తు అడుగులు	ఉన్న దేశం
కొటపాక్సి	19,612	దక్షిణ అమెరికా
శాన్ పెలిరాయ్ పాబ్లో	19,423	,,
శాంగే	17,464	,,

మెనాకోవా	13,675	హవాయి
ఫూజి	12,395	జపాన్
ఎట్నా	10,740	సిసిలీ
వెసువియస్	8,700	ఇటలీ

ముఖ్యమైన ఎడారులు

		వైశాల్యం చ. మైళ్ళు.
సహారా	ఆఫ్రికా	రెండు కోట్లు
గ్రేట్ అమెరికన్	అమెరికా	1,050 వేలు
గోబి	ఆసియా	మూడు లక్షలు
టిబెట్	ఆసియా	280 వేలు

పెద్ద కాలువలు

		పొడవు మైళ్ళు	లోతు అడుగులు
సూయజ్	ఈజిప్టు	$104\frac{1}{2}$	$30\frac{1}{2}$
కీల్	జర్మనీ	61	46
హూసన్ టన్	అమెరికా	58	34
పెనామా	అమెరికా	50·7	44

జలపాతములు

పేరు		ఎంత ఎత్తునుంచి పడేది (అడుగులు)
సదర్ లాండ్	న్యూజిలెండ్	1,904
టుగెలా	నేటాల్	1,800
రిబ్బన్	కాలిఫోర్నియా	1,612
గావర్ని	ఫ్రాన్సు	1,385
టక్కాకా	కెనడా	1,200
జెర్సొప్పా	మైసూరు	960

స్టాబ్బాచ్	స్విట్జెర్లాండ్	890
ముల్ట్నోమా	ఓరిగాన్	850

పెద్ద రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారములు

		అడుగులు
సోనేపూరు	ఇండియా	2,415
ఖరగ్‌పూర్	,,	2,358
బులావాయో	రొడీషియా	2,302
న్యూలకోన్	ఇండియా	2 250
విజయవాడ	,,	2,210
మాంచెష్టరు	ఇంగ్లండు	2,194
ఝూన్సి	ఇండియా	2,025
కొత్తి	,,	1,896
మాండలే	బర్మా	1.788
బోర్న్‌మత్	ఇంగ్లండు	1,734
ఎడింబరో	స్కాట్లండ్	1,609
ఏబర్డిన్	,,	1,886
తిరుచిరాపల్లి	ఇండియా	1,547

పెద్ద రైల్వే వంతెనలు

పేరు	దేశం	పొడవు అడుగులు
లోయర్ జాంబెజి	తూర్పు ఆఫ్రికా	12,027
టే	స్కాట్లండ్	10,546
సోన్	ఇండియా	10,052
గోదావరి	ఇండియా	9,096
ఫోర్త్	స్కాట్లండ్	8,320
మహానది	ఇండియా	6,912
రావ్ పాల్డా	ఆరెంజియా	6,703
×o×	ఇండియా	6,609

పార్లమెంటు సభ్యుల జీతాలు

ప్రపంచంలోని కొన్ని దేశాలలో పార్లమెంటు సభ్యులకు ఒక్కొక్కరికి ఏడాదికి ఎంత జీతం ఇచ్చేది యీ క్రింది పట్టివలన తెలుసుకోవచ్చును.

దేశం		ఏడాదికి జీతం
ఇంగ్లండు	రు.	81,000
కెనడా	,,	84,000
ఆస్ట్రేలియా	,,	95,000
యునైటెడ్ స్టేట్స్ (ఫెడరల్)	,,	3,18,750
ఇండియా	,,	6,000
సిలోన్	,,	7,200

కనుచూపు మేర

సాధారణంగా మనం కనుచూపుమేరలో ఎక్కడా ఏమీ కనపడటం లేదంటాము. ఈ కనుచూపుమేర అంటే ఎంత? పరిశోధకులు లెక్కకట్టి, చూస్తే మనిషి కళ్లు భూమట్టానికి ఎంత ఎత్తున వుంటాయో దానినిబట్టి వాని దృష్టి, మధ్యలో ఏమీ అడ్డం లేకపోతే, యీ క్రింద చెప్పిన ప్రకారం వుంటుందని తేల్చారు.

కళ్ల ఎత్తు	చూపు దూరం
5 అడుగులు	2·9 మైళ్ళు
10 ,,	5·9 ,,
50 ,,	9·3 ,,
100 ,,	15·2 ,,
1000 ,,	41·6 ,,

మానవ శరీరము

మానవ శరీరం చాలా విచిత్రమయినది. శరీరంలోని ధాతువులు ఏమిటో శరీరం ఏమి పని చేస్తుందో రసాయనికంగా పరిశోధన చేస్తే తేలిన అంశాలు యీ క్రింద వివరించబడినవి.

ఒక మనిషి శరీరంలో, ఆ మనిషి తూకంలో నూటికి 50 వంతులు నీరు వుంటుంది. మనిషి శరీరంలో వున్న క్రొవ్వు ఏడు సబ్బు చెక్కలను చెయ్యడానికి సరిపోతుంది. మనిషి శరీరంలో వున్న ఫాస్ఫరస్‌తో 2,200 అగ్గి పుల్లలను చెయ్యవచ్చును. సున్నంతో ఒక బాల్చీని నింపవచ్చును; ఇనుముతో రెండు అంగుళాల మేకును చెయ్యవచ్చును. మనిషి శరీరంలోని రక్తంలో నూటికి 90 పాళ్లు, ఎముకలో నూటికి 5 పాళ్లు నీరు; ఎదిగిన మనిషి శరీరంలో 270 ఎముకలు వుంటాయి.

ఒక నిమిషంలో మనిషి 100 గజాలు నడువగలడు; 159 మాటలు పలకగలడు. 30 లేక 40 మాటలు వ్రాయగలడు. 410 ఘనపు అంగుళాల గాలిని పీల్చగలడు.

మనిషి తన జీవిత కాలంలో దాదాపు 1,80,000 గంటలసేపు నిద్రపోతాడు. నిద్ర లేకుండా మనిషి 90 గంటలసేపు మాత్రమే ఓర్చుకోగలడు. ఒక రాత్రి నిద్రలో మనిషి 34 సార్లు ప్రక్కలకు ఒత్తిగిలుతాడు. 6,500 సార్లు ఊపిరి పీలుస్తాడు.

వైజ్ఞానిక విశేషాలు

విశేషం	ఏ దేశస్తుడు కనుక్కున్నది	సంవత్సరం
అచ్చుపని	చైనా	595
టెలిఫోటోగ్రాఫర్	అమెరికా	1865
వైర్‌లెస్	ఇటలీ	1896
ఆవిరియంత్రం	ఇంగ్లండు	1766
టెలిఫోన్	అమెరికా	1874
గ్రామఫోన్	అమెరికా	1875
సినిమా మెషిన్	అమెరికా	1890
విమానం	అమెరికా	1905
ఫోటోగ్రఫి	ఫ్రాన్సు	1833
ఎక్స్‌రే మెషిన్	జర్మని	1893
రైల్వే ఇంజన్	ఇంగ్లండు	1827
మోటారు టైరు	ఐర్లండు	1888

ఫౌంటెన్ పెన్	అమెరికా	1864
సైకిల్	స్కాట్లండ్	1840
మోటారుకారు	జర్మనీ	1884
కుట్టుపని యంత్రం	ఫ్రాన్సు	1830
బాంబు	స్వీడన్	1908
అగ్గిపుల్ల	ఫ్రాన్సు	1831
ఏటంబాంబు	జర్మని	1945
ఉవరం బ్లేడు మర	అమెరికా	1904
రేడియం	ఫ్రాన్సు	1898
పెనిసిల్లిన్	ఇంగ్లండు	1942

జీవిత పరిమితి

సృష్టిలోని జీవ జంతువులలో మనుష్యుడు దాదాపు 80 సంవత్సరముల వరకు జీవించగలడు. కదాచితుగా సుమారు 120 ఏండ్ల వరకు జీవించిన వ్యక్తులు అక్కడక్కడ వున్నారు. 60 ఏండ్ల పైబడి జీవించడం ఒక విశేషమే. అత్యధిక సంఖ్యాకులు 60 ఏళ్ల లోపునచే మరణిస్తున్నారు. ఏ కొద్దిమందో మాత్రం ఆపైన జీవిస్తున్నారు.

జంతువులలో కొన్ని సాధారణంగా ఎన్ని సంవత్సరాలు బ్రతికేది యీ క్రింది పటినిబట్టి తెలుసుకోవచ్చును.

ఏనుఁగు: 60, ఎలుగు: 35, ఒంటె: 30, గుర్రం: 20, సింహం: 20, పులి: 20, ఆవు: 18, కోతి: 18, పిల్లి: 15, మేక: 15, గొర్రె: 15, ఎద్దు: 15, కుక్క: 10.

స్త్రీలకు ఓటింగు హక్కు

శాసన సభల ఎన్నికలలో ఓటు చెయ్యడానికి స్త్రీలకు 1893 దాకా ప్రపంచంలో ఏ దేశంలోనూ హక్కు ఉండేది కాదు. ఇలాంటి హక్కులను స్త్రీలకు మొట్ట మొదట ఇచ్చినదేశం న్యూజిలెండ్, 1893 లో. ఫిన్లెండ్ 1907. నార్వే; ఐస్‌లెండ్ 1913, డెన్మార్క్ 1913. రష్యా, హాలెండ్ 1917. కెనడా, ఐర్లెండ్, ఇంగ్లండ్ 1928. ఆస్ట్రియా,

చెకోస్లావేకియా, జర్మనీ, పోలెండు 1919. యునైటెడ్ స్టేట్స్, హంగరీ 1920. ఆస్ట్రేలియా 1930. గ్రీస్ 1930. సిరియా 1931. తాయ్‌లెండ్ 1932. ఇండియా, బర్మా 1935 ఫిలిప్పైన్స్ 1937. టర్కీ 1934. పర్షియా 1949. ఇజ్రాయేల్ 1948. ఫ్రాన్సు 1945. చైనా 1947.

శకములు

కాలాన్ని లెక్కపెట్టుకోడానికి గంటలు, రోజులు, నెలలు, సంవత్సరాలు నిర్ణయించిన మానవులు సంవత్సరాల సూచనకు శకములను నిర్దేశముగా పెట్టుకున్నారు. మన దేశంలో వాడుకలో వున్నవి నాలుగు శకాలు. శాలివాహన శకము; క్రీస్తు శకము; ఫసలి; హిజరా.

శాలివాహన శకము ఆంధ్రనాయకుడైన శాతవాహనుని పేరుతో విర్పడినది. ప్రస్తుతం జరుగుతున్న కీలకమైన సంవత్సరము శాలివాహన శకంలో 1900.

క్రీస్తుశకము క్రైస్తవమత ప్రవక్త జీసస్ క్రైస్ట్ పేరుతో ఏర్పడింది. ఈ శకంలో 1978 సంవత్సరం ఇప్పుడు జరుగుతున్నది.

ఫసలి అంటే పంట సంవత్సరం. ఇది మొగల్ చక్రవర్తుల కాలంలో మన దేశంలో వాడుకలోకి వచ్చింది. 1973 జూలై 1 తేదీన ఫసలి 1383 ఆరంభమయింది.

హిజరాశకం ఇస్లాం మత ప్రవక్త మహమ్మద్ మక్కానుంచి మదీనాపు రక్షణకొరకు వెళ్ళిన సంవత్సరములో, అంటే క్రీ. శ 622 లో ఆరంభమయింది మహమ్మద్ ప్రవక్త మక్కానుంచి వెళ్ళిపోవడాన్ని హిజరత్ అంటారు. అందుచేతనే, ఈ శకానికి హిజరా అని పేరువచ్చింది. 1973 డిసెంబర్ 2-వ తేదీన హిజరా 1393 ప్రారంభమవుతుంది.

భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించిన గాంధీమహాత్ముని పేరుతో 'గాంధీశకం' వాడుకలో పెట్టవలసిందని చాలామంది కోరుతున్నారు. కొన్ని పంచాంగాలలో ఈ శకం వాడుకలో వుంది కూడా. 1869 అక్టోబరు 2 నుంచి 1969 అక్టోబరు 2 వరకు యీ శకంలో 100 వీధులు కడచినట్లు లెక్క.

కలియుగాది నుంచి 1978 ఏప్రిల్ 8 తేదీనాటికి 5078 సంవత్సరాలు గడిచినట్లు లెక్క. ఆ తేదినుంచి 5079 (శోభకృత్) సంవత్సరం ప్రారంభమయింది.

భారతదేశంలోని వివిధప్రాంతాలలో అనేక పంచాంగములు అమలులో వున్నందున దేశమంతటా ఒకే పంచాంగమును అమలులోకి తేవడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఆ నిర్ణయం ప్రకారం 1957 మార్చి 21 తేది నుంచి దేశమంతటా శాలివాహనశక 1879 సంవత్సరం ప్రారంభింపబడినది. అంటే శాలివాహనశక శోభకృత్ చైత్రశుద్ధ పాడ్యమి, 1978 మార్చి 21న ప్రారంభమయిందన్నమాట. ప్రతి సంవత్సరమూ, శక సంవత్సర మాసములు ఆంగ్ల మాసములలో ఒక నిర్ణీత దినమునాడే ప్రారంభమౌతవి. ఆ మాసముల దినముల సంఖ్య కూడా మారకుండా ఒకే సంఖ్యలో వుంటుంది. ఆ వివరాలివి:

మాసం	:	దినముల సంఖ్య :	ఆంగ్లమాసములో ప్రారంభమయ్యేరోజు
చైత్రం	:	30	మార్చి 21
		31 (లీపు సంవత్సరములలో)	
వైశాఖం	:	31	ఏప్రిల్ 21
జ్యేష్ఠం	:	31	మే 22
ఆషాఢం	:	31	జూన్ 22
శ్రావణం	:	31	జూలై 23
భాద్రపదం	:	31	ఆగస్టు 23
ఆశ్వయుజం	:	30	సెప్టెంబరు 23
కార్తీకం	:	30	అక్టోబరు 23
మార్గశిరం	:	30	నవంబరు 22
పుష్యం	:	30	డిసెంబరు 22
మాఘం	:	30	జనవరి 21
ఫాల్గుణం	:	30	ఫిబ్రవరి 20

పై వు

భూమి తన చుట్టూ తాను ఒకసారి తిరగడాన్ని ఒక రోజుగాను చంద్రుడు భూమిచుట్టూ ఒక ప్రదక్షిణం చెయ్యడాన్ని ఒక నెలగాను భూమి సూర్యుని చుట్టూ ఒక ప్రదక్షిణం చెయ్యడాన్ని ఒక ఏడాదిగాను లెక్కించడం అనాదినుంచీ ప్రపంచంలోని అన్ని దేశాలలోను వాడుక అయింది.

భూమి వలయాకారంలో వున్నంగానను, ఎల్లప్పుడూ తన చుట్టూ తాను తిరుగుతూ వున్నంగున్నప్పుడూ, భూమిమీద సూర్యరశ్మి ఎప్పుడూ ఒకే తీక్షణతో పడదు. సూర్యునికి సరిగా ఎదురుగా వచ్చిన భూ భాగం మీద ఎప్పుడు తీక్షణతోనూ; వీటవాలుగా వున్న భూ భాగాల మీద తక్కువ తీక్షణతోనూ సూర్యరశ్మి పడుతుంది. సూర్యకిరణాలు భూమి మీద పడడం ఆరంభమయిన సమయాన్ని, ఆయా ప్రాంతాలవారు దినారంభంగా భావిస్తున్నారు. కనుక ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో దినారంభం వేరువేరు కాలాలలో అవుతుంది. ప్రతి ప్రాంతంవారు సూర్యోదయాన్ని ఆధారంగా తమ వాడుకకు వైమును నిర్ణయించుకున్నారు. కాని ఒకదేశం వైమునూ, మరొక దేశపు వైమునూ తేడాలు చెప్పడానికి కొలతబద్ధంగా ఒక వైము వుండాలి, దానికే గ్రీన్‌విచ్ మీన్ వైము ఉపయోగింపబడుతున్నది.

భూమిని నిలువునా, అక్షాంశంలో 61 భాగాలుచేసి, ప్రథమ అంశం ఇంగ్లండులోని గ్రీన్‌విచ్ నగరంతో ప్రారంభించినట్లుగా ఊహాతో ఈ లెక్కను నిర్ణయించినారు. ఈ లెక్కల ప్రకారం గ్రీన్‌విచ్‌లో మధ్యాహ్నం 12 గంటలు అయితే; గ్రీన్‌విచ్‌కు తూర్పున రెండున్నర అక్షాంశములలో వున్న నగరము ' ఉదయము పదిన్నర అవుతుంది.

ఇదే గణనలో, ఇండియన్ స్టాండర్డ్ వైము గ్రీన్‌విచ్ వైముకన్న 5-30 గంటలముందు అవుతుంది.

1906 జనవరి 1-వ తేదికి పూర్వం, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలవారు, సూర్యోదయాన్ని బట్టి తమకు అనుకూలమైన పద్ధతిలో

కేరు కేరు టైమును లెక్క పెట్టుకుంటూ వుండేవారు. ఒక్క గ్రీన్విచ్ గడియారాలలో మాత్రం కేవలంతటా ఒకే టైము చూపబడుతూ వుండేది. 1906 జనవరి 1వ తేదీనుంచి, ఇండియా ప్రభుత్వమెంటువారి ప్రోద్బలంతో దేశమంతటా, బొంబాయి, బరిస్సా రాష్ట్రాలు, బొంబాయి నగరంలోనూ తప్ప, ఒకే టైము వాడుకలోకి వచ్చింది. దీనిని ఇండియన్ స్టాండర్డు టైము అంటారు.

గత యుద్ధకాలంలో ప్రభుత్వంవారు ఇండియన్ స్టాండర్డు టైమును, 1942 సెప్టెంబరు 1వ తేదీన ఒక గంట ముందు జరిపారు. యుద్ధానంతరం, 1945 అక్టోబరు 15వ తేదినుండి యీ పద్ధతి విరమింపబడినది. మళ్ళీ మామూలు టైము అమలులోకి వచ్చింది.

ప్రస్తుతం హైదరాబాదులో	మధ్యాహ్నం	12	గంటలు అయితే
లండనులో	ఉదయం	6½	గంటలు
మాస్కోలో	ఉదయం	9½	గంటలు
టోకియోలో	సాయంత్రం	3	గంటలు
బ్లోక్లిలో	ఉదయం	5½	గంటలు
పారిస్‌లో	ఉదయం	6½	గంటలు
న్యూయార్క్‌లో	రాత్రి	1½	గంటలు
రంగూన్‌లో	మధ్యాహ్నం	1	గంట

సంవత్సరములు

ప్రభవ	1927_28	యువ	1935_36
విభవ	1928_29	ధాత	1936_37
శుక్ల	1929_30	ఈశ్వర	1937_38
ప్రమోదూత	1930_31	బహుధాన్య	1938_39
ప్రజోత్పత్తి	1931_32	ప్రమాధి	1939_40
ఆంగీరస	1932_33	విక్రమ	1940_41
శ్రీముఖ	1933_34	వృష	1941_42
భావ	1934_35	చిత్రభాను	1942_43

స్వభాను	1943_44	విశ్వావసు	1965_66
తారణ	1944_45	పరాభవ	1966_67
పార్థివ	1945_46	ప్లవంగ	1967_68
వ్యయ	1946_47	కీలక	1968_69
సర్వజిత్తు	1947_48	సౌమ్య	1969_70
సర్వధారి	1948_49	సాధారణ	1970_71
విరోధి	1949_50	విరోధకృతు	1971_72
వికృతి	1950_51	పరీధావి	1972_73
ఖర	1951_52	ప్రమాదీచ	1973_74
నందన	1952_53	ఆనంద	1974_75
విజయ	1953_54	రాక్షస	1975_76
జయ	1954_55	నల	1976_77
మన్మథ	1955_56	పింగళ	1977_78
దుర్ముఖి	1956_57	కాళయుక్త	1978_79
హేవిళంబి	1957_58	సిద్ధార్థి	1979_80
విళంబి	1958_59	రౌద్రి	1980_81
వికారి	1959_60	దుర్మతి	1981_82
శార్వరి	1960_61	దుందుభి	1982_83
ప్లవ	1961_62	రుధిరోద్గారి	1983_84
శుభకృతు	1962_63	రక్తాక్షి	1984_85
శోభకృతు	1963_64	క్రోధన	1985_86
క్రోధి	1964_65	అక్షయ	1986_87

యునైటెడ్ నేషన్స్

సంయుక్త రాజ్య సమితి

1942 ఆగస్టు 14 తేదీన అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్టు, బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ "అట్లాంటిక్ ప్రణాళిక" అనే పేరుతో ఒక ప్రకటన చేశారు. ఆ ప్రణాళిక ముఖ్యోద్దేశాలు ఏమిటంటే ప్రతిదేశ పు

ప్రజలకు, మరొక దేశంవల్ల దౌర్జన్య భయం లేకుండా చెయ్యడం; ప్రతి దేశంలోని ప్రజలు తమ యిష్టం వచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే స్వాతంత్ర్యాన్ని కలిగివుండటము; ప్రపంచం అంతటా దొరికే సంపత్తికి ప్రపంచం అంతటా వ్యాపారం చేసుకోడానికీ ప్రతి దేశానికి హక్కు వుండటం; సముద్రాలమీద ప్రయాణం చెయ్యడానికి ప్రతిదేశపు నౌకలకు సమాన హక్కులు వుండటం; ప్రతి దేశంలోనూ కార్మికుల పరిస్థితులను చక్కబరచడం.

1912 అక్టోబరు 30 తేదీన చైనా, రష్యా, బ్రిటన్, యునైటెడ్ స్టేట్స్ దేశాలు 'మాస్కో ప్రకటన' అనే పేరుతో తాము సంయుక్తంగా ప్రపంచ శాంతికొరకు కృషి చేస్తామని ప్రకటించాయి.

తరువాత అంతర్జాతీయ శాంతిని, భద్రతను కాపాడడానికి ఒక సంస్థను స్థాపించడానికి కృషి జరిగింది.

డంబర్టన్ ఓక్స్‌లో 1911లో జరిగిన బ్రిటిషు, అమెరికన్, రష్యన్, చైనా రాజ్యాల ప్రతినిధుల సమావేశం ఫలితంగా అంతర్జాతీయ శాంతిని, భద్రతను కాపాడటానికి అంతర్జాతీయ సమితిని ఒకదానిని స్థాపించడానికి నిర్ణయం జరిగింది. అప్పుడు సంయుక్త రాజ్యసమితి స్థాపనకు ప్రణాళిక ఒకటి తయారుచేయబడినది.

తరువాత 1945 ఏప్రిల్‌లో శాన్‌ఫ్రాన్సిస్కోలో 50 రాజ్యాల ప్రతినిధులు సమావేశమై, డంబర్టన్ ఓక్స్ ప్రణాళికను ప్రాతిపదికగా పెట్టుకొని సంయుక్త రాజ్య సమితి (యునైటెడ్ నేషన్స్) కి నిబంధనలను తయారుచేశారు. నిబంధనలకు ఆ 50 రాజ్యాల ప్రతినిధులు అంగీకరించి, ప్రణాళిక (చార్టర్) పై సంతకాలు చేశారు. తరువాత నిబంధనల ప్రకారం కనీసం ఎన్ని రాజ్యాలు ఈ ప్రణాళికను అంగీకరించాలో అన్ని రాజ్యాలూ తమ పార్లమెంటుల అంగీకారాన్ని పొంది తమ ఒప్పందాన్ని తెలియపర్చడంతో 1945 అక్టోబరు 24-వ తేదీన యునైటెడ్ నేషన్స్ అమలులోకి వచ్చింది.

యునైటెడ్ నేషన్స్ తరఫున ఒక ప్రిపరేటరి కమిషను (సమితికి అవసరమైన ఏర్పాట్లుచేసి సంస్థ) నియమింపబడింది. ఈ కమిషను 1945

జూలైలోను, నవంబరులోనూ లండన్‌లో సమావేశమై 1946 జనవరి 10-వ తేదీన లండన్‌లో జరిగిన యునైటెడ్ నేషన్స్ మహాసభ (జనరల్ అసెంబ్లీ) కి ఒక నివేదికను సమర్పించినది.

సభ్యులు

శాన్ ఫ్రాన్సిస్కో సమావేశం (1945 నవంబర్ 1) నాటికి యునైటెడ్ నేషన్సులో సభ్యత్వాన్ని పొందిన దేశాలు ఇవి:

అర్జెంటైనా; ఆస్ట్రేలియా; బెల్జియం; బొలీవియా; బ్రెజిల్; బైలో రష్యా; కెనడా; చిలి; చైనా; కొలంబియా; కోస్టారికా; క్యూబా; చెకోస్లోవేకియా; డెన్మార్క్; డామినికన్ రిపబ్లిక్; ఇథియోపియా; ఈక్వడార్; ఈజిప్ట్; ఎల్ సాల్వెడార్; ఫ్రాన్సు; గ్రీసు; గోతెమాల; హైతి; సిరియా; హోండురాస్; ఇండియా; ఇరాక్; ఇరాన్; లెబనాన్; లైబీరియా; లక్సెంబర్గ్; మెక్సికో; హాలెండ్; దక్షిణాఫ్రికా; న్యూజీలాండ్; నికారగువా; నార్వే; పెనామా; పెరగువే; పెరు; ఫిలిప్పైన్సు; పోలెండ్; సౌదిఅరేబియా; టర్కీ; యుక్రెయిన్; బ్రిటన్; యునైటెడ్ స్టేట్స్; ఉరుగువే; వెనిజులా; యుగోస్లావియా; రష్యా. తరువాతి చేరిన సభ్యులు ఆఫ్ఘనిస్తాన్ (1946); ఐస్‌లెండ్ (1946); స్వీడన్ (1946); తాయ్‌లెండ్ (1946); పాకిస్తాన్ (1947); ఎమెన్ (1947); బర్మా (1948); ఇజ్రాయేల్ (1949); ఇండోనేషియా (1950).

1955 లో ఈ క్రింది 16 కొత్తదేశాలు: యునైటెడ్ నేషన్సులో సభ్యులుగా చేర్చుకొనబడినవి. అల్బేనియా; బోర్డన్; ఏం; పోర్చుగల్; హంగరీ; ఇటలీ; ఆస్ట్రియా; రుమేనియా; బల్గేరియా; ఫిన్‌లండ్; శ్రీలంక; నేపాల్; లిబియా; కంబోడియా; లావోస్; స్పెయిన్.

1956 లో సుడాన్; ట్యూనీషియా; మొరాకో; జపాను; 1957 లో ఘనా, మలేసియా, ఆఫ్రికా పశ్చిమ తీరంలో వున్న గినియా, యునైటెడ్ నేషన్సు సభ్యత్వాన్ని పొందినవి.

1960 డిసెంబరులో యీ క్రింది దేశాలకు యునైటెడ్ నేషన్సులో సభ్యత్వం ఇవ్వబడింది. కేమారూన్స్; టోగో; మలగేసి; సోమాలియా; నైజీరియా. బెనిన్; బెయిరె; నైగర్; వోల్టా; ఐవరికోస్టు; చాడ్; గేబన్; ఉగాండా; సీరాలిఓన్; సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్; సైప్రస్; మాలి; సెనెగల్; కాంగో; మారిటానియా; మంగోలియా.

1962 లో రువాండా; జమైకా; త్రినిడాడ్ - టొబాగో; టాంజానియా; బురుండి; అల్జీరియా; యునైటెడ్ నేషన్స సభ్యత్వాన్నిపొందినవి.

1963 లో కువాయిత్; కీన్యా దేశాలు సభ్యత్వాన్ని పొందినవి.

1964 లో మలావి; మాల్టా; గాంబియా దేశాలు; 1965 లో జాంబియా; మాల్దివ్స్; సింగపూర్ సభ్యత్వాన్ని పొందాయి.

1966 లో బోట్ స్వానా; గుయానా, బార్బడోస్; లెసోతో దేశాలు సభ్యత్వాన్ని పొందాయి.

1967 లో దక్షిణ ఎమన్; 1968 లో మారిషస్; ఈక్వటోరియల్ గినియా; స్వాజిలాండ్; 1970 లో ఫిజి 1971 లో బాహ్రెన్; భూటాన్; ఓమన్, కతార్; యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్; 1973 లో బహామస్; పశ్చిమ జర్మనీ; తూర్పు జర్మనీలు సభ్యతాన్ని పొందినవి.

1974 లో బాంగ్లాదేశ్; గిని - బిస్సా; గ్రెనడాదేశాలు, 1975 లో కేప్ వర్డి; కొమొరోస్; ముజాంబిక్; పాపువా న్యూగినియా; సావోటోం ప్రిన్సిపి; సురినాం; 1976 లో సెచెల్లిస్; ఆంగోలా సభ్యత్వాన్ని పొందినవి.

1977 జనవరి నాటికి యునైటెడ్ నేషన్సులో సభ్యత్వం గల దేశాల సంఖ్య 149.

యునైటెడ్ నేషన్సు ప్రధాన సంస్థలు

జనరల్ అసెంబ్లీ (మహాసభ)

యునైటెడ్ నేషన్స సభ్యులందరూ కూడిన సభ జనరల్ అసెంబ్లీ. ఈ అసెంబ్లీ చార్టరులో పేర్కొనబడిన ఏ విషయాన్ని గురించి

అయినా చర్చలు జరిపి, యునైటెడ్ నేషన్స్‌లో సభ్యత్వం గల యే దేశానికైనా గాని, సెక్యూరిటి కౌన్సిలుకు గాని సలహాలను యివ్వ వచ్చును. అయితే సెక్యూరిటి కౌన్సిలు పర్యవేక్షణలో వున్న సమస్యలను గురించి గాని, తగాదాలను గురించి గాని, జనరల్ అసెంబ్లీ యేవిధ మయిన సలహాలను చెయ్యరాదు. ప్రపంచశాంతికి భంగం కలిగించే తగా దాలు గాని, సంఘటనలు గాని, ఏవైనా జనరల్ అసెంబ్లీ దృష్టిలోకి వచ్చినట్లయితే, వాటి విషయమై తగిన చర్య తీసుకోవలసిందని సెక్యూరిటీ కౌన్సిలును జనరల్ అసెంబ్లీ కోరవచ్చును. అంతర్జాతీయ శాంతి రక్షణపై సెక్యూరిటీ కౌన్సిలు అమలు జరిపిన చర్యలను గురించి, అమలు జరపబోయే చర్యలను గురించి, సెక్యూరిటి కౌన్సిలు సమర్పించే రిపోర్టులను జనరల్ అసెంబ్లీ పరిశీలించాలి.

రాజకీయంగా అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడానికి అంతర్జాతీయ న్యాయశాసనాలను తయారుచెయ్యడానికి, ఆర్థిక, సాంఘిక, విద్య, ఆరోగ్య విషయాలలో వివిధ దేశాలమధ్య సహకారం పెంపొం దించడానికి, జాతి, మత, భాషాభేదం లేకుండా; ప్రపంచంలోని వ్యక్తు లందరూ తమ మానవ హక్కులను అనుభవించేట్లు చెయ్యడంలో తోడ్పడడానికి, సలహాలను యివ్వడం, పరిశోధనలు జరపడం యీ అసెంబ్లీ బాధ్యత.

అంతర్జాతీయ భద్రత్వం విషయంలోను, యుద్ధ చర్యలకు అనుకూల రంగాలుగాని మిగతా ఏ ప్రదేశాలపైనా భద్రత్వ పరిపా లనలో వుంచాలంటే వీటికి సంబంధించిన ఒడంబడికలను ఆమోదించ డంలోనూ, యీ అసెంబ్లీకి బాధ్యత వుంది.

అసెంబ్లీలో సభ్యులుగా వున్న వారందరికి ఒక్కొక్క ఓటు వుంటుంది. ఏవైనా ముఖ్య విషయంలో, అసెంబ్లీలో మూడింట రెండు వంతుల సభ్యులు అంగీకరిస్తేనే ఆ విషయాన్ని అసెంబ్లీ అంగీకరించినట్లు. సామాన్య విషయాలలో, ఎక్కువమంది సభ్యులు అంగీకరించిన విషయం నెగ్గినట్లు లెక్క.

జనరల్ అసెంబ్లీ ప్రధాన కార్యస్థానం యునైటెడ్ స్టేట్స్‌లో న్యూయార్క్ నగరంలోని మన్‌హట్టన్ దీవిలో స్థాపించబడింది.

ఈ అసెంబ్లీ ప్రతి సంవత్సరం వార్షిక సభ జరుపుకుంది. అవసరాన్ని బట్టి ప్రత్యేక సమావేశాలుకూడా జరపవచ్చు. సెక్యూరిటీ కౌన్సిలులో ప్రతి సంవత్సరం ఖాళీ అయే శాశ్వతస్థానాలకూ, ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిలులో ప్రతి సంవత్సరం ఖాళీ అయే ఆరు స్థానాలకూ ఎన్నికలు జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశంలో జరుగుతాయి.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు: 1977-73. లాజార్ మోసెవ్.

అసెంబ్లీ కార్యభారం అంతా ఆరు ప్రధానమయిన కమిటీల మధ్య పంచబడింది. ఈ కమిటీలలో సభ్యులుగా వుండడానికి జనరల్ అసెంబ్లీ సభ్యులందరికి హక్కు వుంది. ఆ కమిటీలు యివి:

1. రాజకీయ భద్రత.
2. ఆర్థిక వ్యవహారములు.
3. సాంఘిక, మానవసేవ; వైజ్ఞానిక విషయములు.
4. ధర్మకర్తృత్వము.
5. పరిపాలనా వ్యవహారములు.
6. న్యాయ విషయములు.

ఈ కమిటీలుకాక, 14 మంది సభ్యులుగల జనరల్ కమిటీ వుంది. అది కేవలం యునైటెడ్ నేషన్స్ పరిపాలనా వ్యవహారాలకు సంబంధించినది.

సెక్యూరిటీ కౌన్సిలు:

సెక్యూరిటీ కౌన్సిలులో 15 మంది సభ్యులు వుంటారు. వీరిలో జనరల్ అసెంబ్లీచే ఎన్నుకోబడినవారు 10 మంది. అయిదుగురు చైనా, ఫ్రాన్సు, రష్యా, బ్రిటను, అమెరికాల తరఫున శాశ్వత సభ్యులు. ఎన్నిక అయే సభ్యులను ఏ దేశాలనుంచి అయినా ఎన్నుకోవచ్చును. ఈ పది మంది సభ్యత్వపు పరిమితి రెండేసి సంవత్సరాలు.

అంతర్జాతీయ శాంతినీ, భద్రతనూ కాపాడే ప్రధాన బాధ్యత యీ కౌన్సిలుది. యునైటెడ్ నేషన్స సభ్యులందరూ యీ కౌన్సిలు నిర్ణయాలను అమలు జరిపి తీరాలి.

1978 జనవరినాటికి సెక్యూరిటీ కౌన్సిలులో సభ్యత్వంగల దేశాలు ఇవి: శాశ్వత సభ్యులు: అమెరికా, ఇంగ్లండు, రష్యా, ఫ్రాన్సు, చైనా. 1978 అంతంవరకు: ఇండియా; కెనడా; పశ్చిమ జర్మనీ; మారిషస్; వెనిజులా. 1979 అంతంవరకు: బొలీవియా; చెకొస్లొవేకియా; గేబన్; కువాయిత్; నైజీరియా.

కౌన్సిలులో ప్రతి సభ్యుడికి ఒక ఓటు వుంది. కార్యక్రమానికి సంబంధించిన వ్యవహారాలలో ఏడుగురు సభ్యుల అంగీకారం కావాలి. ఇతర విషయాలలో ఏడుగురు సభ్యుల అంగీకారంతో, శాశ్వత సభ్యుల అంగీకారంకూడా కావాలి. తగాదాలలో ప్రతిపక్షంగల సభ్యుడు ఓటు చెయ్యకూడదు. ఏ విషయాన్ని గురించి అయినా చర్చించడానికి వీల్లేదని శాశ్వత సభ్యులు ఎవరైనా అభ్యంతరం చెపితే, అలా చర్చించడం ఆగిపోతుంది. దీనినే వీటో అంటారు.

యునైటెడ్ నేషన్స ప్రధానకార్యాలయం స్థానంలో, సెక్యూరిటీ కౌన్సిలు ఎప్పుడూ సమావేశం అవుతూనే ఉంటుంది.

ఈ కౌన్సిలు అధ్యక్షత సభ్యులందరూ వంతుల ప్రకారము ఒక్కొక్క నెల నిర్వహిస్తారు. ఈ వంతును నిర్ణయించడంలో సభ్యుల పేర్లను ఇంగ్లీషులో వ్రాస్తే ఏ. బి. సి. డి. ల వరుసలో క్రమంగా ముందు తన పేరు వచ్చిన సభ్యుడు ముందు; తరువాత వచ్చిన సభ్యుడు తరువాత అధ్యక్షుడవుతాడు.

అంతర్జాతీయ శాంతిని కాపాడడానికి మిలిటరీ ఏర్పాట్లను గురించి సెక్యూరిటీ కౌన్సిలుకు సలహా ఇవ్వడానికి మిలిటరీ సలహా కమిటీ ఒకటి వుంది.

వీటంశక్తి ఉపయోగాన్ని గురించీ, శాంతికి భంగం లేకుండా వీటంశక్తిని వివిధ దేశాలలో ఉపయోగానికి తీసుకురావడాన్ని గురించీ, ప్రమాదకరంగా యీ శక్తిని ఉపయోగించడాన్ని నిషేధించడానికి

అవలు జరుపవలసిన చర్యలను గురించీ, యీ కౌన్సిలుకు సలహా యివ్వ డానికి, ఎటామిక్ ఎనర్జీ కమిషనును నెలకొల్పడానికి 1946 జనవరి 24 న నిర్ణయం జరిగింది. సెక్యూరిటీ కౌన్సిలులో సభ్యత్వం గల ఆన్నిదేశాల తరపున ఒక్కొక్క ప్రతినిధి, కెనడా తరపున ప్రతినిధి ఈ కమిషనులో సభ్యులు.

ఎకనమిక్ అండ్ సోషలు కౌన్సిలు ECOSOC.

యునైటెడ్ నేషన్సులో చేరిన దేశాలలో ప్రజల జీవిత ప్రమా ణాలను అభివృద్ధి పరచడానికీ, నిరుద్యోగత లేకుండా చూడడానికీ, ఆర్థిక పరిస్థితులను చక్కబరచడానికీ, సాంఘిక పరిణామానికి దోహద మివ్వడానికీ, అంతర్జాతీయ ఆర్థిక, సాంఘిక, ఆరోగ్య విషయాలకు సంబం ధించిన సమస్యల పరిష్కారానికి తోడ్పడడానికీ, అంతర్జాతీయ సైజ్ఞానిక విద్య సహకారానికి కృషి చెయ్యడానికీ, మానవ హక్కులపట్ల గౌరవం కలిగించడానికీ, జాతి, మత, భాషావిభేదం లేకుండా అందరికీ వ్యక్తి స్వాతంత్ర్యంపట్ల గౌరవం వుండేటట్లు చూడడానికి ఈ సంస్థ వుద్దేశించ బడింది. ఈ కౌన్సిలు అంతర్జాతీయ, ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక, విద్యా ఆరోగ్యాది విషయములనుగురించి పరిశీలనలు జరుపవచ్చును. ఆవిషయా లనుగురించి జనరల్ అసెంబ్లీకిగానీ, యునైటెడ్ నేషన్సులో సభ్యత్వం గల రాజ్యాలకుగాని సలహాలు యివ్వవచ్చు. అంతర్జాతీయ సమావేశాలను జరుపవచ్చును.

ఈ కౌన్సిలు పర్యవేక్షణంలో వున్న విషయాలను గురించి చర్య తీసుకోవడానికి ఆరు కమిషనులు ఏర్పాటు చేయబడినవి.

ఈ కౌన్సిలు సభ్యుల సంఖ్య 21. ఈ సభ్యులందరిని జనరల్ అసెంబ్లీ ఎన్నుకోవలసిందే. సభ్యుల కాలపరిమితి మూడు సంవత్సరాలు. కాని మొదటిసారి ఎన్నికలలో, మూడు సంవత్సరాలకు ఆరుగురు, రెండు సంవత్సరాలకు ఆరుగురు, ఒక సంవత్సరానికి ఆరుగురు ఎన్నుకోబడినారు ఈ యేర్పాటునుబట్టి ప్రతి సంవత్సరము, ఆరుగురు సభ్యుల ఎన్నిక జరుగుతుంది.

ట్రస్టిషిప్ కౌన్సిల్ :

స్వపరిపాలన చేసుకోలేని దేశాలలో, ఆ దేశప్రజలు స్వపరిపాలన చేసుకునే సమగ్రతను పొందేటంతవరకూ, ఆ దేశపరిపాలనలో ధార్మిక కర్తల మాదిరిగా, దేశీయుల క్షేమాన్నే ప్రధాన కర్తవ్యంగా పరిపాలన జరిపే ఏర్పాట్లను చెయ్యడానికి, యునైటెడ్ నేషన్స్ స్థాపించిన సంస్థ.

ఇలా ట్రస్టిషిప్ పరిపాలనలో వుండే దేశాలలో ఏదైనా యుద్ధ చర్యలకు చాలా ప్రాముఖ్యతగల ప్రదేశాలలో వున్నట్లయితే, వాటిలోని పరిపాలన పర్యవేక్షణను, ఈ కౌన్సిలు చూస్తుంది. ఏదేశంలోనైనా ధార్మికకర్తృత్వపు పరిపాలనచేసే మరొకదేశం, తమ పరిపాలన ఎలా చేస్తున్నది యీ కౌన్సిలుకు రిపోర్టు పంపుతూ వుండాలి. ఆ ప్రదేశాల ప్రజలు పరిపాలనచేస్తున్న దేశాల అధికారుల చర్యలను గురించి అర్జీలు పంపుకుంటే ఈ కౌన్సిలు వాటిని విచారిస్తుంది. ఆ ప్రదేశాలలో పరిస్థితులను పరిశీలించడానికి కొంతమందిని పంపిస్తుంది. ఆ ప్రదేశాలలోని ప్రజల రాజకీయ, ఆర్థిక, సాంఘిక, విద్యావిషయాలను గురించి ఏయేక్షేత్రం అభివృద్ధి జరిగిందో, ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూ వుంటుంది.

ఈ కౌన్సిలులోని సభ్యత్వం ఎలాగంటే, ట్రస్టిషిప్ పరిపాలన సాగించే దేశాల ప్రతినిధులు, ఆ దేశాల ప్రతినిధులు కాక సెక్యూరిటీ కౌన్సిలులోని మిగతా సభ్యులు, శాశ్వతమయిన స్థానాలలో వుంటారు. వీరుకాక, ట్రస్టిషిప్ సాగించే దేశాల సభ్యులూ, మిగతా సభ్యుల సమాన సంఖ్యలో వుండేట్లు జనరల్ అసెంబ్లీచే ఎన్నుకోబడిన సభ్యులు మూడు సంవత్సరాల పరిమితిలో సభ్యులుగా వుంటారు.

ట్రస్టిషిప్ కౌన్సిలు 1947 జనవరి 25-న తేదీన స్థాపింపబడినది.

అంతర్జాతీయ న్యాయసభ (ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ జస్టిస్)

ఈ న్యాయసభ, యునైటెడ్ నేషన్స్ సభ్యులలో ఎవరికైనా తగాదాలు వస్తే వాటిని విచారించి తీర్పు చెప్పే ప్రధాన న్యాయస్థానము. యునైటెడ్ నేషన్స్ దేశాలన్నీ యీ న్యాయసభకు పార్టీ లన్నమాట.

ప్రతిదేశమకూడా, ఈ న్యాయస్థానపు తీర్పులకు బద్ధులమయి వుంటామని ఒప్పకుంటుంది. కోర్టులో చెప్పిన తీర్పును ఏ పార్టీ అయినా వుల్లంఘించినట్లయితే, ఆ పార్టీపైన తగిన చర్య తీసుకోవలసిందని ఎదురు పార్టీ సెక్యూరిటీ కౌన్సిలును కోరవచ్చును. ఈ కోర్టులో విచారించే తగాదాలన్నీ, ఒక దేశానికి ఇంకొక దేశానికి సంబంధించినవే అయివుంటాయి. ఈ కోర్టు స్థాపనకూడా, యున్నైటెడ్ నేషన్స్ చార్టర్‌ను అనుసరించే జరిగింది. ఈ కోర్టు వుండే స్థలం హాలెండులోని ది హేగ్ నగరం.

ఈ కోర్టుకు పదిహేనుమంది జడ్జీలు వున్నారు. వీరందరూ జనరల్ అసెంబ్లీచేతనూ, సెక్యూరిటీ కౌన్సిల్ చేతనూ 1916 ఫిబ్రవరి 6 వ తేదిన ఎన్నుకోబడినారు. కోర్టు ప్రారంభం 1946 ఏప్రిల్ 1వ తేదిన జరిగింది. వారిలో అయిదుగురు తొమ్మిదేళ్ళకూ, అయిదుగురు ఆరేళ్ళకు, అయిదుగురు మూడేళ్ళకు ఎన్నుకోబడినారు. అంటే ప్రతి మూడు సంవత్సరాలకూ ఒకసారి, యీ కోర్టుకు అయిదుగురు జడ్జీలు ఎన్నుకోబడతారన్నమాట.

ఈ కోర్టు జడ్జీల జీతం ఒక్కొక్కరికి ఏడాదికి 54,000 డచ్చి గిల్డర్స్ అంటే దాదాపు 60.000 రూపాయలన్నమాట. ప్రెసిడెంటుకు అదనంగా సుమారు 15,000 రూపాయలు. వైస్ ప్రెసిడెంటుకు దాదాపు 12,000 రూపాయలు ప్రత్యేక అలవెన్సు ఇవ్వబడుతుంది.

కోర్టు ప్రెసిడెంటును, డిప్యూటి ప్రెసిడెంటును జడ్జీలే ఎన్నుకుంటారు పీరి పదవి పరిమితి మూడు సంవత్సరాలు. మిగతా జడ్జీలకు యిష్టమైతే వీరినే మళ్ళీ ఎన్నుకోవచ్చును.

సెక్రటేరియట్ :

యున్నైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయాన్ని సెక్రటేరియట్ అంటారు. ఈ కార్యాలయానికి సంపూర్ణాధికారిని సెక్రటరి - జనరల్ అంటారు. ఈయన ప్రతి సంవత్సరమూ, యున్నైటెడ్ నేషన్స్ చేసిన పనినిగురించి ఒక రిపోర్టును జనరల్ అసెంబ్లీకి సమర్పించాలి. ప్రపంచ శాంతికి భంగము కలిగించే సంఘటనగాని, ఉద్యమంగాని పరిస్థితిగాని ఏమైనా అయినట్లు తెలిస్తే దానిని సెక్యూరిటీ కౌన్సిలుకు చెప్పాలి.

సెక్రటరీ జనరల్ జీతం ఏడాదికి 62,500 డాలర్లు (రు. 1.63,750) ఇదిగాక, ఉచిత వసతి. సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన వ్యక్తి రిటైరయితే అతనికి యావజ్జీవము ఏడాదికి 31,250 డాలర్లు పింఛను ఇవ్వబడుతుంది.

ఈ సెక్రటేరియట్‌లో ఎనిమిది శాఖలు ఉన్నాయి. ఒక్కొక్క శాఖకు అధిపతిగా ఒక అసిస్టెంటు సెక్రటరీ జనరల్ వుంటాడు.

సెక్రటరీ జనరల్ : కర్టు వాల్డ్ హైం.

బడ్జెట్ :

యునైటెడ్ నేషన్సుకు అయే ఖర్చులను సభ్యరాష్ట్రాలు దేశాలన్నీ తమ శక్తినిబట్టి యెంత యివ్వగలవో చూసి, ఈ ఖర్చుకోసం అవి చెల్లించవలసిన వంతులు నిర్ణయిస్తారు. ఆ ఖర్చులో నూటికి 2.13 వంతులు ఇండియా భరించాలి.

యునైటెడ్ నేషన్స ప్రత్యేక సంస్థలు :

ప్రత్యేక సంస్థలు, యునైటెడ్ నేషన్స చార్టరులో ఉదహరించబడిన ప్రకారం వివిధదేశాల ప్రభుత్వాల అంగీకారంతో ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక, ఆరోగ్య, విద్య విషయాలలో అంతర్జాతీయ బాధ్యతలతో పనిచేయడానికి ఏర్పాటయిన సంస్థలు. ఇవి యునైటెడ్ నేషన్సులో ఒక భాగం కావు. కాని దానితో సహకారం చేస్తూ పనిచేస్తాయి. ఈ సంస్థలలో కొన్ని యునైటెడ్ నేషన్స ఏర్పడక ముందే వున్నాయి. కొన్ని యునైటెడ్ నేషన్స ప్రోత్సాహంతో ఏర్పడ్డాయి.

అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ : W. H. O.

ఈ సంస్థ వివిధ దేశాల ప్రతినిధులు దీని స్థాపనకు సంబంధించిన నియమావళిపై సంతకం పెట్టడంతో, 1946 జూలై 22 వ తేదీన ప్రారంభమైంది. 1960 డిసెంబరు అంతానికి యీ సంస్థలో 122 దేశాలు సభ్యత్వం కలిగివున్నాయి. ఈ సంస్థ ప్రథమ సమావేశం 1946 సెప్టెంబరు 1 న జరిగింది.

ప్రపంచంలో ప్రతి వ్యక్తి, జాతి, మత భేదం లేకుండా తన ఆరోగ్య స్థితి ఎలాంటిదైనప్పటికి పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని అనుభవించడానికి తోడ్పడగలిగి వున్నాడనే అంశాన్ని అంగీకరిస్తూ, అలా జరిగేటట్లు కృషి చెయ్యడం యీ సంస్థ ఆశయం.

ప్రపంచంలోని ఏ దేశమైనా యునైటెడ్ నేషన్స్‌లో సభ్యత్వం లేకపోయినప్పటికి, ఈ సంస్థలో సభ్యత్వాన్ని పొందవచ్చు. ఈ సంస్థ, కార్యవర్గాలు మూడు: ప్రపంచ ఆరోగ్యసమితి. కార్యనిర్వాహక సంస్థ, పరిపాలనా స్థానం. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం జనీవాలో ఉంది.

ఆరోగ్య విషయాలను గురించి విస్తార విజ్ఞానం, అనుభవంగలవారే సమితికి ప్రతినిధులుగా ఎన్నుకోబడతారు.

ఈ సమితి ప్రతి సంవత్సరం సమావేశమౌతుంది. అవసరమైతే ప్రత్యేక సమావేశాలు కూడా జరుపుతుంది. దీనికి అధ్యక్షుడు ప్రతి వార్షిక సమావేశ ప్రారంభంలోనూ ఎన్నుకోబడతాడు. దీని కార్యక్రమాలను సాగించడానికి డైరెక్టర జనరల్‌ను, యితర అధికారులను యీ సమితి నియమిస్తుంది. దీని కార్యవర్గంలో 18 మంది సభ్యులు వుంటారు. ఈ కార్యవర్గం, సంవత్సరానికి అర్ధమం రెండుసార్లైనా సమావేశమౌతుంది. డైరెక్టర్ జనరల్: ఎం. జి. కాండౌ.

1951 లో ఈ సంస్థకు మూడు ప్రాంతీయ కార్యస్థానాలు, 1951 లో యిరొక మూడు ప్రాంతీయ కార్యస్థానాలు ఏర్పాటు చేయబడినవి. ఆగ్నేయ ఆసియా దేశాలన్నిటిలోనూ ఈ సంస్థ కార్యక్రమాలను నడిపించడానికి ఉద్దేశించబడిన కార్యస్థానపు ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో స్థాపించబడినది.

యిరొక కార్యస్థానం, మధ్య మెడిటరేనియన్ దేశాలన్నిటిలోనూ యీ సంస్థ కార్యక్రమాలను నడిపించడానికి ఉద్దేశించబడినది. ఈ కార్యస్థానపు ప్రధానకార్యాలయం, ఈజిప్టులోని అలెగ్జాండ్రియా పట్టణంలో స్థాపించబడినది.

మూడవ కార్యస్థానం, అమెరికా ఖండములలో యీ సంస్థ కార్యక్రమాలను నడిపించడానికి ఏర్పాటు చేయబడింది. ఈ కార్యస్థానపు ప్రధాన కార్యాలయం యునైటెడ్ స్టేట్సులోని వాషింగ్టన్ పట్టణంలో స్థాపించబడినది.

నాల్గవ కార్యస్థానం ఆఫ్రికా ఖండములో యీ సంస్థ కార్యక్రమాలను నడిపించడానికి ఏర్పాటు చేయబడింది. ఈ కార్యస్థానపు ప్రధాన కార్యాలయము బ్రాజవిల్ లో స్థాపించబడింది.

ఐదవ కార్యస్థానం యూరపు ఖండంలో ఈ సంస్థ కార్యక్రమాలను నడిపించడానికి ఏర్పాటు చేయబడింది. దీని ప్రధాన కార్యాలయం జనీవాలో స్థాపించబడింది.

ఆరవ కార్యస్థానం పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో పని చెయ్యడానికి మనిలాలో స్థాపించబడింది.

ఆహార వ్యవసాయ సమితి: F. A. O.

యునైటెడ్ నేషన్సుకూ యితర మిత్రదేశాలకూ, (మొత్తం 18 దేశాలకు) సంబంధించిన ప్రతినిధులను, ఆహార ధాన్యాదులు, వ్యవసాయము మొదలైన విషయాలను గురించి చర్చించే సమావేశంలో పాల్గొనడానికి వర్జీనియా రాష్ట్రంలోని హాట్ స్ప్రింగ్సుకు రమ్మని 1943 మేలో యునైటెడ్ స్టేట్సు అధ్యక్షుడు (రూజ్వెల్టు) ఆహ్వానించాడు. ఈ సమావేశం ఫలితంగా, ఆహార పదార్థాలు వ్యవసాయములను గురించిన సమస్యలను పరిష్కరించడానికి ఒక అంతర్జాతీయ సమితిని స్థాపించడానికి నిర్ణయం జరిగింది. ఈ సమితికి నిబంధనలు తయారుచెయ్యడానికి ఒక కమిటీ నియమించబడింది. ఈ కమిటీ తయారుచేసిన నిబంధనలు, సూచనలను 1945 లో సమావేశమైన వివిధ దేశాల ప్రతినిధులు ఆమోదించారు.

కరువు, కరువు వస్తుందేమో అనే భయం, తమదేశాలలో లేకుండా చెయ్యడానికి, ప్రత్యేకంగా తాము ఒక్కొక్కరూ, సమిష్టిగాను అందరూకూడా పనిచేస్తామని, వివిధ దేశాల ప్రతినిధులు ప్రమాణం

చేశారు. ఆయా దేశాలలో వ్యవసాయోత్పత్తిని యెక్కువ చేసేటట్లు చూడటానికీ, ప్రజలు ఏ ఆహారాన్ని తింటే సత్తువను కలిగివుండగలగో సలహాలు యివ్వడానికి, ఆహారపదార్థాలు సక్రమంగా వివిధ దేశాలమధ్య పంపకం జరిగేటట్లు చూడటానికీ, ఈ సంస్థ కృషి చేస్తుంది.

12 రాజ్యాలు యీ సమితి నిబంధనలను అంగీకరించడంతో 1945 అక్టోబరులో యీ సమితి అమలులోకి వచ్చింది.

అంతర్జాతీయ విమాన సదుపాయ సమితి:

విమాన ప్రయాణాలను చేసివారికి తగు సదుపాయాలను కలిగించడానికీ ప్రజల ప్రయాణాలకు అవసరమైనంతగా విమానాలను సర్వీసులో పెట్టడానికీ, విమానాల కంపెనీల మధ్య హానికరమైన పోటీ లేకుండా చెయ్యడానికీ, ఈ సంస్థ ఏర్పడినది. ఈ సంస్థ నిర్మాణం 1947 ఏప్రిల్‌లో జరిగింది. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం మాంట్రియల్‌లో స్థాపించబడింది. భారతదేశం కూడా యీ సంస్థలో సభ్యత్వం కలిగివుంది.

విద్యా, వైజ్ఞానిక, సంస్కృతి సమితి: U. N. E. S. C. O.

1942 అక్టోబరు నెలలో, అనేకదేశాల విద్యాశాఖా మంత్రులు బ్రిటిష్ ప్రభుత్వ విద్యాశాఖామంత్రి అధ్యక్షతను లండనులో, యుద్ధానంతరం తమ దేశాలలో విద్యాభివృద్ధికి అనుసరించవలసిన మార్గాలను పరిశీలించడానికి సమావేశమయ్యారు. తరువాత ఇలాంటి సమావేశాలు క్రమేణ జరుగుతూ వచ్చాయి. తొమ్మిదో సమావేశం 1944 ఏప్రిల్‌లో జరిగింది. దానికి అమెరికా ప్రతినిధికూడా వచ్చాడు. సమావేశంలో యునైటెడ్ నేషన్సు తరఫున విద్యా, వైజ్ఞానిక, సంస్కృతి సమితి నిబంధన చిత్తు ప్రతి తయారుచేయబడింది. ఈ నిబంధనలు, యునైటెడ్ నేషన్సుకు చెందిన రాజ్యాల ప్రభుత్వాల ఆమోదనకు పంపబడ్డాయి. 1945 నవంబరులో లండనులో జరిగిన సమావేశంలో యీ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. ఆ చర్చ ఫలితంగా ఆ నిబంధనలు ఆమోదింపబడ్డాయి. ఈ సంస్థ 1946 నవంబరు 4 వ తేదీన అమలులోకి వచ్చింది.

ఈ సమితిని స్థాపించడంలో ప్రధానోద్దేశాలు ఏమిటంటే, వివిధ దేశాల ప్రజల సంస్కృతిపట్ల పరస్పర గౌరవాన్ని పెంపొందింప చెయ్యడము; వివిధ దేశాల కళలను, సంస్కృతిని విజ్ఞానాన్ని పరస్పర సహకారంతో అభ్యుదయ పంథాలలో నడిపించడము, ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలూ తమ రాజకీయ భద్రతను, ఆర్థిక సౌష్ఠవాన్ని కాపాడుకోడానికి తగిన సంస్కారమూ, విద్యా, అనుభవమూ కలిగేటట్లు చూడటం.

కౌన్సిల్ ఆఫ్ యూరప్:

యూరప్‌లో, ఒక రాజ్యంపై మరొక రాజ్యం దండయాత్ర చేస్తే ఒకదానికొకటి సహాయం చెయ్యడానికీ, తమలో తమకు యుద్ధము లేకుండా చేసుకోడానికీ, పన్నెండురాజ్యాలు ఒడంబడిక చేసుకున్నాయి. అవేమిటంటే; బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, లక్సెంబర్గు, ఇటలీ, ఏరా, నార్వే, డెన్మార్కు, స్వీడెన్, బెల్జియం, టర్కు, ఐస్‌లెండ్.

ఈ పన్నెండు రాజ్యాల కూడలికి కౌన్సిల్ ఆఫ్ యూరప్ అని పేరు. ఈ పన్నెండు రాజ్యాల సమితి (పార్లమెంట్ ఆఫ్ యూరప్) 1914 ఆగస్టు 19 వ తేదీన ప్రథమ సమావేశం జరిపింది.

అట్లాంటిక్ ఒడంబడిక

ఉత్తర అట్లాంటిక్ ప్రాంత దేశాలలో దేనిపైనవయినా దౌర్జన్యచర్య జరిగితే, ఒకరికొకరు మిలిటరీ సహాయం చేసుకోడానికీ అన్యోన్యంగా ఒకరి క్షేమాన్ని మరొకరు గమనించడానికీ ఆ ప్రాంత దేశాలు ఒక ఒడంబడిక చేసుకున్నాయి. దీనికి అట్లాంటిక్ ఒడంబడిక అని పేరు.

ఈ ఒడంబడికలో చేరిన దేశాలు: బ్రిటన్, బెల్జియం, హాలెండు, లక్సెంబర్గు, నార్వే, ఐస్‌లెండ్, యునైటెడ్ స్టేట్సు, ఫ్రాన్సు, డెన్మార్కు, ఇటలీ, పోర్చుగల్.

ఈ ఒడంబడిక 1949 ఆగస్టు 24 వ తేదీన అమలులోకి వచ్చింది.

ప్రపంచ బ్యాంకి :

ప్రపంచంలోని వివిధదేశాలు సభ్యత్వం కలిగి, తమలో ఏ దేశానికైనా అప్పు కావలిస్తే ఇవ్వడానికి ఏర్పాటు చేయబడిన బ్యాంకి. ఈ బ్యాంకిలో సభ్యత్వంగల దేశాలన్నీ నిర్ణీతపు వంతు ప్రకారం కొంత డబ్బును దీనికి చందాగా చెల్లిస్తాయి. ఏ దేశంలోనైనా నిర్మాణ కార్య క్రమానికి డబ్బు కావలిస్తే యీ బ్యాంకినుంచి అప్పు తీసుకోవచ్చును. కాని అలా అప్పు యిచ్చేముందు యీ బ్యాంకితరపున కొంతమంది నిపుణులు ఆ దేశానికి వెళ్ళి అక్కడి పరిస్థితులనూ, అప్పుగా యిచ్చే డబ్బు సద్వినియోగం అవుతుందా అనే విషయాన్ని పరిశీలించి, అప్పు యివ్వవచ్చునా, కూడదా అనే విషయమై బ్యాంకికి సలహా యిస్తారు.

ఇండియాలో అభివృద్ధి కార్యక్రమాలకుగాను యీ బ్యాంకి 1976 జూన్ 30 నాటికి బుణాలుగా మొత్తం 58,720 లక్షల డాలర్లను యిచ్చినది.

అంతర్జాతీయ కార్మిక సమితి : (I. L. O.)

చాలామంది జనులకు అన్యాయం, కష్టం, యిబ్బంది కలిగించే విధంగా పని (లేబరు) పరిస్థితులు వున్నాయని ఒప్పుకునే దేశాల తరపు ప్రతినిధులతో ఏర్పడిన అధికారయుత సంస్థ ఈ సమితి. సమితిలో సభ్యత్వంగల దేశాలు అలాంటి చెడ్డ పరిస్థితులను సవరించడానికి, సమిష్టి చర్యద్వారా కృషి చెయ్యడానికి ఒప్పందం చేసుకుంటాయి.

ఈ సమితి సభ్యులు యేడాది కొకసారి మహాసభను (అంతర్జాతీయ కార్మిక మహాసభను) జరుపుతారు. ఈ మహాసభకు ఈ సమితిలో సభ్యత్వంగల ప్రతిదేశంనుంచీ నలుగురు ప్రతినిధులు హాజరవుతారు. ఆ నలుగురులోనూ ఇద్దరు, ఆ దేశపు ప్రభుత్వంచేత పంపబడి, ప్రభుత్వం వారి ఉత్తరువుల ప్రకారం నడచుకొనేవారు. మిగతా ఇద్దరిలోనూ ఒకరు ఆ దేశంలోని పనివారి సంస్థల తరపున పంపబడేవారు. మరొకరు పరిశ్రమల యజమానుల తరపున పంపబడేవారు. ఈ ఇద్దరిని కూడా, ఆ దేశపు ప్రభుత్వమే నియమిస్తుంది.

ఏదయినా ఒక ప్రతిపాదన, ఈ మహాసభ కార్యక్రమంలో జరిగి వప్పుడు, దానిని మహాసభ ఒక సలహాగా గాని, ఒక నియమంగా గాని అంగీకరించవచ్చును. నియమం (డ్రాఫ్టు కన్వెన్షన్) గా అంగీకరింపబడని ప్రతి విషయానికి, ఈ సభలో సభ్యంత్వంగల దేశాల ప్రభుత్వాలు తమ ఆమోదం తెలిపినవెంటనే ఆయా దేశాలలో ఆచరణలో పెట్టాలి. సలహాగా అంగీకరించబడిన విషయంపట్ల ఆ దేశాలు ఆమోదం తెలియపరచవలసిన నిర్బంధమూ లేదు; ఆచరణలో పెట్టవలసిన నిర్బంధమూ లేదు. నియమాన్ని అంగీకరించిన దేశము, ఆ నియమాన్ని పాటించనట్లయితే, దానిపట్ల చర్య తీసుకోడానికి మహాసభకు అధికారం వుంది.

ఈ సమితి యున్సైటెడ్ నేషన్సు ఆమోదాన్ని పొందింది. ఇది ఒక స్వతంత్ర సంస్థగా వ్యవహరిస్తూ, యున్సైటెడ్ నేషన్సుకు చెందిన ఇతర సంస్థలతో సహకారం చేస్తూ పనిచేస్తుంది.

కొలంబో ప్లాను:

ఆగ్నేయ ఆసియా ఆర్థిక సౌష్టవాన్ని పెంపొందించడానికి కొలంబో ప్రణాళిక అనే పేరుతో ఒక స్కీము తయారుచేయబడింది. ప్రణాళిక 1951 జూలై 1 న అమలులోకి వచ్చింది. బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండు, జపాను, యున్సైటెడ్ స్టేట్సు దేశాలు సమిష్టిగా ఇండియా, పాకిస్తాన్, సిలోన్, మలయా, సింగపూర్, ఉత్తర బోర్నియో, బర్మా, కంబోడియా, ఇండోనేషియా, లావోస్, నేపాల్, కొరియా, ఫిజి, పాపువా, న్యూగినీ, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, బాంగ్లాదేశ్, ఫిజి, మాల్దీవ్స్, ఫిలిప్పీన్స్, తాయ్‌లెండు, వియత్‌నాం, దేశాలలో ఆర్థిక సౌష్టవాన్ని పెంపొందించడానికి కృషిచేస్తాయి. ఈ ప్రణాళిక ప్రకారం ఇండియాలో కొన్ని నదీ ప్రాజక్టులను నిర్మించడానికి, ఎరువులు మొదలయినవాటిని ఉత్పత్తి చెయ్యడానికి, రవాణా సౌకర్యములను అభివృద్ధి చెయ్యడానికి, గ్రామీణ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వడానికి నిర్ణీత కార్యక్రమములను అమలు జరపడానికి ఆ దేశాలు సహాయం చేస్తాయి. ఇది పరస్పర సహకారంతో ఆసియాలోని రాజ్యాలు ఒకదానికి మరొకటి సహాయం చేసుకోడానికి ఏర్పాటయిన పథకం. ఈ సహాయం చేసుకొవడంలో పాశ్చాత్యరాజ్యాలు కూడా తోడ్పడుతాయి.

పంచశీల :

పంచశీల అనే పదాన్ని రాజకీయాలలో మొట్టమొదట ప్రవేశపెట్టినది, ఇండోనేషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో. 1954 లో ఇండోనేషియా స్వాతంత్ర్య ప్రతిపత్తి ఐదు సూత్రాలమీద ఆధారపడి వుండాలని ఆకాంక్ష ప్రకటించారు. 1954 ఏప్రిల్ లో టిబెట్ విషయమై చైనా, భారతదేశాలు ఒప్పందం చేసుకున్న తర్వాత, పంచశీల అనే మాటకు అంతర్జాతీయ ప్రాముఖ్యం యేర్పడింది. ఆ ఒప్పందంలో పొందు పరచబడిన అయిదు సూత్రాలు ఇవి:

1. దేశ స్వాతంత్ర్యం, సరిహద్దుల రక్షణపట్ల పరస్పర గౌరవం; 2. ఒకదేశంపై మరొకదేశం దురాక్రమణకు పాల్పడక పోవడం; 3. ఒక దేశం ఆంతరంగిక వ్యవహారాలలో మరొకదేశం జోక్యం కల్పించుకొనక పోవడం; 4. పరస్పర ప్రయోజనకరంగా, సమాన ధాయాలో ఒక దేశంతో మరొకదేశం వ్యవహరించడం: 5. ప్రశాంత సహజీవనం.

పాకిస్తాన్

పాకిస్తాన్ అంటే "పవిత్రభూమి" అని అర్థం.

అసలు యీ పాకిస్తాన్ భావానికి పునాది వేసిన వ్యక్తి సుప్రసిద్ధ ముస్లిం కవి, సర్ మహమ్మద్ ఇక్బాల్. 1930 లో ఈయన ముస్లింలీగ్ అధ్యక్షుడు. అలహాబాద్ సమావేశంలో అధ్యక్షోపన్యాసం యిస్తూ "పంజాబ్, సింధు బలూచిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలు నాలుగూ ఒకే ముస్లిం రాజ్యంగా ఏర్పడి భారతదేశపు పశ్చిమోత్తర దేశంలో వున్న ముస్లిములకు ఒక స్వతంత్రదేశంగా వుంటే చూడాలని నా ఆశయం" అన్నాడు.

1940 వరకు ముస్లింలీగు నాయకులు పాకిస్తాన్ ఉద్యమానికి తమ అంగీకారాన్ని స్పష్టపరచలేదు. కాని, 1940 లో లాహోర్ సమావేశంలో పాకిస్తాన్ నిర్మాణాన్ని కోరుతూ, ముస్లింలీగు తీర్మానం చేసింది. అప్పటినుంచి ముస్లింలీగు నాయకులు దీనిని ఒక పెద్ద ఉద్యమంగా తయారుచేశారు. 1946 ఆగస్టు 16 వ తేదిన బెంగాలులో ప్రభుత్వంవారు

పాకిస్తాన్ దినం అమలు జరిపారు. ఆనాడు కలకత్తాలో తీవ్రమైన మత కలహాలు ఆరంభమయ్యాయి. తరువాత ఈ కొట్లాటలు, బొంబాయి, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్ రాష్ట్రాలలోకూడా ప్రారంభమయాయి. 1940 సంవత్సరంలో మత కలహాలలో 12,400 మంది చంపబడినట్లు పార్లమెంటులో ఇండియామంత్రి ప్రకటనవల్ల స్పష్టపడింది. ఆ తరువాత పంజాబ్‌లో జరిగిన అల్లరులవల్లనూ, సరిహద్దు రాష్ట్రంలో జరిగిన అల్లరుల వల్లనూ ఇంకా ఎన్నో వేలమంది చంపబడినారు.

ముస్లింలకు పాకిస్తాన్ యిస్తేగాని అల్లరులు ఆణగవని నిశ్చయించి బ్రిటిషు ప్రభుత్వంవారు తదనుకూలంగా 1947 జూన్ 3 వ తేదీన ప్రకటన చేశారు. ఆ ప్రకటనను అనుసరించి 1947 ఆగస్టు 15 న భారత దేశం, ఇండియా పాకిస్తాన్ అనే రెండు రాజ్యాలుగా విభజింపబడినది. 1956 మార్చి 25 తేదీనుంచి డొమినియన్ ప్రతిపత్తిని విసర్జించి ఇస్లామిక్ రిపబ్లిక్ అయింది.

పాకిస్తాన్ వైశాల్యం 796,624 చ. కి. మీ. జనాభా 1976 లో 7,23,70,000.

పాకిస్తాన్ పశ్చిమభాగంలో వున్న పంజాబ్, పశ్చిమోత్తర సరిహద్దు, సింధు, బలూచిస్తాన్, కరాచి, బహవల్‌పూర్, ఖైర్‌పూర్ సంస్థానాలు పశ్చిమ పాకిస్తాన్ అనీ, తూర్పు బెంగాల్, తూర్పు పాకిస్తాన్ అనీ రెండు రాష్ట్రాలు ఏర్పాటు చెయ్యబడినవి.

1971 డిసెంబర్‌లో తూర్పు పాకిస్తాన్, పాకిస్తాన్ నుంచి విడిపోయి, బాంగ్లాదేశ్ అనే స్వతంత్ర ప్రజారాజ్యం అయింది.

పాకిస్తాన్‌కు రాజధాని, ఇస్లామాబాద్; ప్రధాన రేవు పట్టణం కరాచి.

ప్రపంచ రాజ్యములు

ఆండోరా :

ఫ్రాన్సుకూ స్పెయినుకూ మధ్యనున్న మొత్తం 16 గ్రామాల చిన్న దేశం. వైశాల్యం 463 చ. కి. మీ. జనాభా 17,000. ఫ్రాన్సు గ్రైసిడెంటూ, స్పెయిన్‌లోని ఉర్జేల్ బిషప్పూ ఈ దేశానికి పరిపాలకులు.

ఆఫ్ఘనిస్తాన్ :

ప్రజారాజ్యం. మధ్య ఆసియాలో రష్యా, చైనా, పాకిస్తాన్, ఇరాన్ దేశాలతో ఎల్లలు కలిగివున్నది. వైశాల్యం, 657,500 చ. కి. మీ. జనాభా, 16,113,000. వీరిలో నూటికి 99 వంతులు ముస్లిములు, ప్రభుత్వమతం ఇస్లాం. ఈ దేశంనుంచి ఉన్ని, తివాసీలు, ఖర్జూరపు పండ్లు ఎక్కువగా ఎగుమతి అవుతవి. రాజధాని, కాబూల్.

ఆర్జెంటైనా :

దక్షిణ అమెరికా ఖండపు కొసనువున్న ప్రజారాజ్యం, వైశాల్యం 2,808,602 చ. కి. మీ. జనాభా, 23,934,000. ప్రజలలో నూటికి 97 వంతులు యూరపియను జాతీయుల సంతతివారు. మిగతావారు రెడ్ ఇండియనుల సంతతివారు. వ్యవసాయ సంపద హెచ్చుగాగల దేశం. ఈ దేశంనుంచి మాంసము, లోళ్ళు, ధాన్యములు, పండ్లు ఎక్కువగా ఎగుమతి అవుతవి. దిగుమతులలో ముఖ్యమైనవి యంత్రసామగ్రి. రాజధాని, బోనస్ ఏర్స్.

ఆల్జీరియా :

ఉత్తర ఆఫ్రికాలో ఒక ప్రజారాజ్యం. వైశాల్యం, 295,033 చ. కి. మీ. జనాభా, 12,102,000. వీరిలో అత్యధిక సంఖ్యాకులు అరబ్బీ జాతివారు. ఈ దేశం క్రీ. శ. 1830 నుంచి 1962 వరకు ఫ్రెంచివారి పరిపాలనలో వుంది. 1962 లో స్వతంత్ర రాజ్యమైంది. ఈ దేశంనుంచి

ఖండ్లు, పారాయములు, ఆహారధాన్యములు, గాస్ ఎగుమతి అవుతవి. ఆహారపదార్థాలు, బట్టలు ముఖ్యమైన దిగుమతులు. రాజధాని; అల్జీర్స్.

ఆల్బేనియా:

యూరప్ ఆగ్నేయకోణంలో వున్న కమ్యూనిస్టు రాజ్యం. వైశాల్యం, 23,748 చ. కి. మీ. జనాభా, 1,964,730. ప్రజలలో నూటికి 75 వంతులు మస్లిములు. ఈ దేశంనుంచి పొగాకు, ముడి లోహములు ఎగుమతి అవుతవి. ఆహార ధాన్యములు, చక్కెర, కాఫీ, వస్త్రములు, యంత్రసామగ్రి, తోళ్ళు, కాగితము, ఈ దేశం దిగుమతి చేసుకుంటుండి. ఈ దేశపు వ్యాపారమంతా ముఖ్యంగా కమ్యూనిస్టు దేశాలతోనే. రాజధాని, తిరాణా.

ఆస్ట్రియా:

యూరప్‌లో ఒక ప్రజారాజ్యం. వైశాల్యం, 33,849 చ.కి.మీ. జనాభా, 7,349,000. రెండవ ప్రపంచయుద్ధానికి పూర్వం జర్మనుల ఆక్రమణ వల్లనూ, యుద్ధాంతంలో రష్యను సైన్యాల దాడివల్లనూ, విశేషంగా జన, ధన నష్టాలను పొందింది. రాజధాని, వియన్నా.

ఆస్ట్రేలియా:

పసిఫిక్ మహాసముద్రములో, బ్రిటిషురాణికి లోబడి స్వపరిపాలన గల ఖండం. వైశాల్యం, 7,686,000 చ. కి. మీ. జనాభా 12,296,400 ఈ ఖండమంతటినీ కామన్ వెల్త్ ఆఫ్ ఆస్ట్రేలియా అంటారు. దీనిలో స్వపరిపాలన గల రాష్ట్రాలు ఎనిమిది ఉన్నాయి. ఈ ఖండంనుంచి ఊలు, మాంసము, పాలు, వెన్న, గోధుమలు, వెండి, తోళ్లు, పండ్లు, కాగితము విస్తారంగా ఎగుమతి అవుతాయి. రాజధాని కాంబెరా.

ఇండోనేషియా:

ఆసియాఖండ దక్షిణాగ్రంలో వున్న జావా, సుమత్ర, మధుర అనే పెద్ద ద్వీపాలు. చిన్న ద్వీపాలు సుమారు 2,500 కలసి, ఇండోనేషియా అనే ప్రజారాజ్యం. వైశాల్యం, 1,900,000 చ. కి. మీ.

జనాభా, 97,085,348. చెరకు, బియ్యం, పొగాకు, టీ, కాఫీ, రబ్బరు, యీ దేశపు ముఖ్యపంటలు. రాజధాని, జకర్తా.

ఇటలీ:

యూరప్‌లో స్వతంత్ర ప్రజారాజ్యం. వైశాల్యం, 301,223 చ.కి.మీ. జనాభా, 50,463,742. రాజధాని, రోం.

ఇథియోపియా:

ఆఫ్రికాఖండ ఈశాన్య ప్రాంతంలో వున్న స్వతంత్రరాజ్యం, దీనిని అబిస్సీనియా అని కూడా అంటారు. వైశాల్యం, 10,00,000 చ.కి.మీ. జనాభా, 22,607,400. దేశం చాలా భాగం కొండలమయం, వ్యవసాయం ఇటీవలనే అభివృద్ధి పొందుతోంది. రాజధాని, అడ్డీస్ అబాబా.

ఇరాక్:

ఆసియాలో, ఇరాక్ సిరియాలకు మధ్యనున్న ముస్లిం దేశం. మిలిటరీ నియంతపరిపాలన సాగిస్తున్నాడు. వైశాల్యం, 433,416 చ.కి.మీ. జనాభా, 8,765,915. రాజధాని బాగ్దాద్.

ఇరాన్:

పూర్వపు పేరు పెర్షియా. ఆసియాఖండంలో ఒక ముస్లింరాజ్యం, వైశాల్యం, 1,621,860 చ.కి.మీ. జనాభా, 2,573,090. పెట్రోలు ఉత్పత్తివల్ల విశేష భాగ్యవంతమైన దేశం. దేశంలో ముఖ్య పంటలు. గోధుమ, ప్రత్తి, బియ్యం. రాజధాని, టెహారాన్.

ఇస్రాయేల్:

పాలస్తీనా అనబడే బ్రిటిషు అధీన దేశంలోని కొంత భాగంలో యూదు జాతీక స్వతంత్ర ప్రజారాజ్యంగా, 1948 మే 15 న ఏర్పాటు చేయబడింది. వైశాల్యం, 20,700 చ.కి.మీ. జనాభా. 35,73,000. రాజధాని జెరుసలేం.

ఈక్వెడార్ :

దక్షిణ అమెరికాలో ప్రజా రాజ్యం. వైశాల్యం, 455,454 చ.కి.మీ. జనాభా, 5,583,400. ముఖ్య పంటలు అరటిపండ్లు, కోకో, కాఫీ. ఎగుమతులలో నూటికి 80 వంతులు ఇవే. రాజధాని క్విటో.

ఉగాండా :

ఆఫ్రికా ఖండంలో ఒక ప్రజారాజ్యం. బ్రిటిషు కామన్ వెల్తులో చేరింది. వైశాల్యం, 236,057 చ.కి.మీ. జనాభా, 9,530,000. రాజధాని, కంపాల.

ఉత్తర ఐర్లెండ్ (అల్స్టర్) :

యూరపు ఉత్తర భాగాన, ఐర్లెండ్ దీవిలో ఉత్తర భాగాన వున్న భాగం. ఇంగ్లండు రాణి పరిపాలనలో వుంది. వైశాల్యం, 12,574 చ.కి.మీ. జనాభా, 1,484,775. రాజధాని, బెల్ఫాస్ట్.

ఉరూగువే :

దక్షిణ అమెరికాలో ఒక ప్రజా రాజ్యం. వైశాల్యం, 186,926 చ.కి.మీ. జనాభా, 2,780,900. పశువులు, మాంసం యీ దేశం నుంచి ఎగుమతి అవుతవి. రాజధాని, మాంటివిడో.

ఎల్ శాల్వెడార్ :

మధ్య అమెరికాలో ప్రజారాజ్యం. వైశాల్యం, 21,393 చ.కి.మీ. జనాభా, 3.150,000. కాఫీ, మొక్కజొన్న, కోకో, పొగాకు, ముఖ్య పంటలు. రాజధాని, శాన్ శాల్వెడార్.

ఏరా :

ప్రజారాజ్యంగా వున్న దక్షిణ ఐర్లెండ్. వైశాల్యం, 68,893 చ.కి.మీ. జనాభా, 2,884.002. రాజధాని, డబ్లిన్.

ఐవరీకోస్ట్ :

ఆఫ్రికా ఖండంలో, ఫ్రెంచివారి పరిపాలనలో వలసరాజ్యంగా వుండి, 1960 ఆగస్టులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 822,463 చ.కి.మీ. జనాభా, 3,810,000. రాజధాని, అబిజాన్.

ఐస్ లెండ్ :

ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో పెద్దదీవి. ప్రజా రాజ్యం. వైశాల్యం, 103,000 చ. కి. మీ. జనాభా, 202,191. చేపలు, చేప నూనె, మాంసము, ఉన్ని, ఈ దీవినుంచి ఎక్కువగా ఎగుమతి అవుతవి. ఈ దేశానికి సైన్యంగాని, నౌకాదళంగానీ లేవు. అమెరికాతో ఒడంబడిక చేసుకున్నందున, అమెరికన్ సైన్యాలు యీ దేశంలో వుంటాయి. రాజధాని, రేక్ జావ్క్.

కంబోడియా :

ఆసియాలో ఒక ప్రజారాజ్యం. సుమారు నూరు సంవత్సరాలు ఫ్రెంచి పరిపాలనలో వుండి, 1949 లో స్వతంత్ర రాజ్యమైంది. వైశాల్యం, 181,000 చ. కి. మీ. జనాభా, 63,00,000. కంబోడియా అసలు పేరు కాంభోజ. ఈ దేశంలో చాలకాలం భారతదేశంనుంచి వెళ్ళిన రాజుల పాలన సాగింది. ఇప్పటికీ ఇచ్చటి ప్రజల, పల్లెలపట్టణాల పేర్లు సంస్కృత వికృతాలు. ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల వృత్తి వ్యవసాయం. ముఖ్యమైన పంట, బియ్యం. ఈ దేశంనుంచి బియ్యం, రబ్బరు, మొక్కజొన్న ఎగుమతి అవుతవి. రాజధాని, నాంపెన్.

కాంగో రిపబ్లిక్ :

ఆఫ్రికా ఖండంలో, ఫ్రెంచివారి పాలనలో వలస రాజ్యంగా వుండి, 1960 ఆగస్టులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 331,850 చ. కి. మీ. జనాభా, 156,000. రాజధాని, బ్రాజవిల్.

కెనడా :

బ్రిటిషు సామ్రాజ్యంలో స్వపరిపాలనగల దేశం. ఉత్తర అమెరికా ఖండంలో, యునైటెడ్ స్టేట్సుకు ఉత్తరాన వుంది. జనాభాలో లక్షకు పైగా భారతీయులూ, సుమారు 32 వేలమంది నీగ్రోలూ వున్నారు. మిగతావారు యూరపియను జాతులవారు. వైశాల్యం, 9,221,000 చ. కి. మీ. జనాభా, 21,260,000. దేశంలో సగభాగం అడవులు.

గోధుమ, ఓట్లు, బంగాళాదుంపలు ముఖ్యపంటలు. ముఖ్య ఎగుమతులు, గోధుమ, కలప, అచ్చువేసే కాగితము, రాగి, అల్యూమినియం, పెట్రోలు, చేపలు. రాజధాని, ఆట్టావా.

కేమరూన్ :

ఆఫ్రికా ఖండంలో, ఫ్రెంచివారి పాలనలో వలస రాజ్యంగా వుండి, 1960 జనవరిలో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 474,000 చ. కి. మీ. జనాభా, 5,350,000. రాజధాని, యావుండె.

కొరియా :

1954 వరకు ఒక దేశంగా వున్న కొరియా, ఆనాటినుంచీ రెండు దేశాలు ఆయింది. ఉత్తర కొరియాలో కమ్యూనిస్టులు పరిపాలన సాగిస్తున్నారు. దక్షిణ కొరియా వైశాల్యం, 98,131 చ. కి. మీ. జనాభా, 31,139,000. రాజధాని, సేవూల్. ఉత్తర కొరియా; వైశాల్యం, 122,370 చ.కి.మీ. జనాభా, 12,700,000. రాజధాని, ప్యాంగాంగ్.

కొలంబియా :

దక్షిణ అమెరికా పశ్చిమోత్తర కొసనువున్న ప్రజారాజ్యం. వైశాల్యం, 1,138,914 చ. కి. మీ. జనాభా, 200,50,000. దేశంలోని భూమిలో చాలాభాగం సారవంతమైన దైనప్పటికీ, ఎక్కువ భూమిలో వ్యవసాయం జరగడం లేదు. ముఖ్య పంటలు: కాఫీ, పంచదార, ప్రత్తి, బంగాళా దుంపలు, పొగాకు, గోధుము, బంగారం, వెండి, రాగి, సీసము, పాదరసము, వజ్రములు, పచ్చలు, ప్లాటినం ఇక్కడ ఎక్కువగా దొరికే ఖనిజములు. రాజధాని. బొగోటా.

కొస్టారికా :

మధ్య అమెరికాలోని ప్రజారాజ్యం. వైశాల్యం, 50,909 చ. కి. మీ. జనాభా. 1,336,274. భూమి చాలా సారవంతమైనది. ముఖ్య పంటలు: కాఫీ, కోకో, మొక్కజొన్న, పంచదార, అరటిపండ్లు. రాజధాని, శాన జోస్.

క్యూబా :

అమెరికా ఖండ సమీపంలో వున్న దీవి. కమ్యూనిస్టు సిద్ధాంత ప్రకారం పరిపాలన సాగించే నియంత పరిపాలనలో వుంది. వైశాల్యం, 114,524 చ.కి.మీ. జనాభా, 7,800,000. ముఖ్యపంటలు : పంచదార, పొగాకు, బియ్యం, మొక్కజొన్న, కాఫీ. ఖనిజ సంపదలో ఇనుము, ముఖ్యమైనది. రాజధాని, హవానా.

గినియా :

ఆఫ్రికా ఖండ పశ్చిమభాగంలో ఫ్రెంచి పాలనలో వుండి, 1958 అక్టోబరులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 245,747 చ.కి.మీ. జనాభా, 3,500,000. రాజధాని, కొనాక్రి.

గుయానా :

దక్షిణ అమెరికా ఖండంలో ఈశాన్యభాగానవున్న ప్రజారాజ్యం. బ్రిటిషు కామన్ వెల్తులో చేరింది. వైశాల్యం, 210,000, చ.కి.మీ. జనాభా, 720,084. దేశం జనాభాలో సగంమంది, భారతదేశంనుంచి వలస వెళ్ళినవారే. రాజధాని, జార్జిటౌన్.

గేబన్ :

ఆఫ్రికా ఖండంలో, ఫ్రెంచి పాలనలో వలస రాజ్యంగా వుండి, 1960 ఆగస్టులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 267,000 చ.కి.మీ. జనాభా, 480,000. రాజధాని, లైబర్ విల్.

గోతెమాల :

దక్షిణ అమెరికాఖండంలోని ప్రజారాజ్యం. వైశాల్యం, 103,830 చ.కి.మీ. జనాభా, 5,040,000. అరటిపండ్లు, ప్రత్తి, పంచదార ఈ దేశంనుంచి ఎక్కువగా ఎగుమతి అవుతవి. రాజధాని, గోతెమాల.

గ్రీస్ :

వైశాల్యం, 131,944 చ.కి.మీ. జనాభా, 8,610,000. ప్రజలు ఎక్కువగా వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. ఈ దేశానికి

కొకాసంపద ఎక్కువ. ప్రత్తి, పొగాకు, పండ్లు ఎక్కువగా ఎగుమతి అవుతవి. రాజధాని ఎథెన్స్.

గ్రేట్ బ్రిటన్ :

ఇంగ్లండ్, స్కాట్లండ్, వేల్స్ అనే మూడు ప్రధాన భాగాలు గల దీవి. యూరప్ ఖండానికి పశ్చిమోత్తరంగా వుంది. వాడుకలో ఇంగ్లండు అనీ, యునైటెడ్ కింగ్‌డం అనీ అంటారు. ఒకప్పుడు విస్తారమైన సామ్రాజ్యంగల దేశం. సామ్రాజ్యంలోని దేశాలన్నీ స్వతంత్ర రాజ్యాలు అయినా, వాటిలో చాలా దేశాలు 'కామన్ వెల్త్' అనే పేరుతో యీ దేశంతో సంబంధాలు కలిగివున్నాయి. ఇండియా కూడా ఈ కామన్ వెల్తులో వుంది. వైశాల్యం 230,610 చ. కి. మీ. జనాభా, 51,435,567. రాణి, ఎలిజబెత్. రాజధాని, లండన్.

ఘనా :

ఆఫ్రికా పశ్చిమతీరంలో, బ్రిటిషువారి ప్రభుత్వంలో వున్న గోల్డ్ కోస్ట్ అనే దేశం. 1956 మార్చి 6 నుంచి, బ్రిటిషు కామన్ వెల్తులో ఒక స్వతంత్ర ప్రజారాజ్యంగా ఏర్పడింది. వైశాల్యం, 23,837 చ. కి. మీ. జనాభా, 8,400,000. రాజధాని, అక్రా.

చాడ్ :

ఆఫ్రికా ఖండంలో ఫ్రెంచివారి పాలనలో వలసరాజ్యంగా వుండి 1960 ఆగస్టులో స్వతంత్రప్రజారాజ్యమైనదేశం. వైశాల్యం, 1,284,000 చ. కి. మీ. జనాభా, 3,500,000. రాజధాని, ఫోర్ట్ లామీ.

చిలి :

దక్షిణ అమెరికాలోని ఒక స్వతంత్ర ప్రజారాజ్యం. వైశాల్యం 741,767 చ. కి. మీ. జనాభా, 7,374,115. ప్రధాన పంటలు - గోధుమలు, మొక్కజొన్న, బార్లీ, ఓట్సు, పొగాకు. మిరపకాయలు ఈ దేశం నుంచే ఇండియాకు వచ్చాయి. ముఖ్యమైన ఖనిజం, రాగి. ప్రపంచంలోని అన్ని దేశాలలోను వున్న రాగి ఖనిజం మొత్తంలో నూటికి 40 వంతులు చిలిలో వుంది. రాజధాని, శాంటియాగో.

చెకోస్లొవేకియా :

యూరప్ మధ్యభాగంలోని ప్రజారాజ్యం. పరిపాలనను కమ్యూనిస్టుపార్టీ సాగిస్తున్నది. వైశాల్యం, 127,870 చ.కి.మీ. జనాభా, 14,334,259. ఖనిజ సంపద చాలా హెచ్చుగా వుంది. ముఖ్యమైన ఖనిజములు: ఇనుము, గ్రాఫైట్, వెండి, రాగి, సీసము. ముఖ్యపంటలు: గోధుమ, బార్లీ, బంగాళా దుంపలు. రాజధాని, ప్రాహా.

చైనా :

ఆసియా ఖండంలోని పెద్ద ప్రజారాజ్యం. కమ్యూనిస్టు పరిపాలనలో వుంది. వైశాల్యం, 95.97,000 చ.కి.మీ. జనాభా, సుమారు 70 కోట్లు. ప్రధానంగా వ్యవసాయిక దేశమైనప్పటికి, ఇటీవల పరిశ్రమలను పెంపొందించుకున్నది. ప్రధాన మంత్రి, హువాకో ఫెంగ్; రాజధాని పెకింగ్.

జపాన్ :

ఆసియాలో పారిశ్రామికంగా చాలా అభివృద్ధికి వచ్చిన రాజ్యం. ఈ దేశం 4,223 పెద్ద, చిన్న ద్వీపాల సమూహం. వైశాల్యం, 369,662 చ. కి. మీ. జనాభా, 11,32,25,921. చక్రవర్తి, హిరోహిటో. రాజధాని, టోకియో.

జర్మనీ :

యూరప్‌లోని ప్రధాన రాజ్యాలలో ఒకటిగా వుండేది. 1939-45 లో జరిగిన ప్రపంచయుద్ధానికి అప్పుడు ఆ దేశాన్ని పాలించిన హిట్లర్ కారణం. 1945 మే 8 న జర్మన్ సైన్యాలు మిత్రమండలికి లొంగిపోయాయి. వెంటనే ఇంగ్లండు, ఫ్రాన్సు, అమెరికా, రష్యాలు, జర్మనీలో తలొక భాగాన్ని ఆక్రమించుకొన్నాయి. ఇంగ్లండు, ఫ్రాన్సు, అమెరికాల ఆక్రమణలో వున్న మూడు భాగాలను ఒకే ప్రభుత్వాధీనంలోకి తీసుకొనివచ్చే పేరుతో యీ భాగం వేరే ప్రభుత్వాన్ని కలిగివుంది. రష్యా

అధీనంలో వున్న భాగం తూర్పు జర్మనీ (డెమొక్రాటిక్ రిపబ్లిక్) అనే పేరుతో, కమ్యూనిస్టు ప్రభుత్వ పాలనలో వుంది. 1956 మే 5 వ తేదిన, పశ్చిమ జర్మనీ నుంచి మిత్రరాజ్యాల సైన్యాలు విరమించబడినవి. ఆ దేశం స్వతంత్ర ప్రజా రాజ్యంగా ప్రకటించబడింది. అవిభాజ్య జర్మనీకి రాజధాని అయిన బెర్లిన్ నగరం ప్రస్తుతం రెండు భాగాలు చెయ్యబడింది. ఒక భాగం రష్యా పాలనలోను, మరొకభాగం ఇంగ్లండు, ఫ్రాన్సు, అమెరికాల పాలనలోను వున్నాయి. తూర్పు జర్మనీ: వైశాల్యం, 109,174 చ.కి.మీ. జనాభా, 17,087,236. రాజధాని, తూర్పు బెర్లిన్. పశ్చిమ జర్మనీ: వైశాల్యం, 248,553 చ.కి.మీ. జనాభా, 60,463,000. రాజధాని, బాన్.

జాంబియా:

ఆఫ్రికా ఖండంలో, ఉత్తర రొడీషియా అనే పేరుతో బ్రిటిషు సామ్రాజ్యంలోవున్న దేశం. జాంబియా అనే పేరుతో 1963 లో స్వతంత్ర ప్రజా రాజ్యమైంది. కామన్ వెల్త్‌లో చేరింది. వైశాల్యం, 752,262 చ.కి.మీ. జనాభా; 3,894,200. రాజధాని, లుసాకా.

జెయిరె:

ఆఫ్రికా ఖండంలో బెల్జియనుల పాలనలో వుండి, 1960 జూన్ 30 తేదిన రిపబ్లిక్‌గా ఏర్పడిన దేశం. వైశాల్యం, 2,345,409 చ.కి.మీ. జనాభా, 17,400,000. ఖనిజ సంపద చాలా ఎక్కువగా వున్న దేశం. ముఖ్య ఖనిజములు: రాగి, వజ్రములు, బంగారు, వెండి, యురేనియం, రేడియం. రాజధాని, కిన్షాషా (పాత పేరు, లియొపాల్డ్‌విల్).

జోర్డన్:

పశ్చిమ ఆసియాలో ఒక స్వతంత్ర ముస్లిం రాజ్యం. వైశాల్యం, 97,740 చ.కి.మీ. జనాభా, 2,145,000. దేశంలో ఎడారి ప్రాంతం ఎక్కువ, జనులు ఎక్కువగా రైతులు. రాజధాని, అమ్మన్.

టర్కీ :

ఆసియా ఖండపు పశ్చిమోత్తర భాగాన, యూరప్ ఆగ్నేయ భాగాన వున్న ప్రజా రాజ్యం; ప్రజలు, ముస్లిం మతస్థులు, వైశాల్యం, 780,576 చ. కి. మీ. జనాభా, 34,000,000. రాజధాని, ఆంకారా.

టోగో :

ఆఫ్రికా ఖండంలో ఫ్రెంచివారి పాలనలో వలస రాజ్యంగావుండి, 1960 ఏప్రిల్‌లో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 56,000 చ. కి. మీ. జనాభా, 1,680,000. రాజధాని, లోమే.

ట్రినిడాడ్ టొబాగో :

ట్రినిడాడ్, టొబాగో అనే రెండు దీవుల సమాఖ్య. ఆమెరికా ఖండం ప్రక్కనవుంది. ఇది బ్రిటిషు రాణి పరిపాలనలో వుంది. వైశాల్యం, 5,128 చ. కి. మీ. జనాభా, 827,958. రాజధాని, పోర్టు ఆఫ్ స్పెయిన్.

డామినికన్ :

దక్షిణ అమెరికా ఖండ తీరములోని హిస్పానియోలా దీవిలో ప్రజారాజ్యం. దీవిలో తూర్పుభాగం ఇది. పశ్చిమభాగం, హైతి అనే ప్రజారాజ్యం. వైశాల్యం, 488,442 చ. కి. మీ. జనాభా, 4,174,490. ముఖ్య పంట, చెఱకు. దేశంలో మూడవ వంతు భూమిలో చెరకు పండిస్తారు. కోకో, కాఫీ, పొగాకుకూడా చెప్పదగిన పంటలు. రాజధాని, శాంటో డామింగో.

డెన్మార్క్ :

యూరప్ ఉత్తరభాగంలో స్వతంత్ర రాజ్యం. వైశాల్యం, 43,069 చ. కి. మీ. జనాభా, 4,873,094. ప్రజలలో సగంమంది వ్యాపారం, పరిశ్రమలమీదనూ, మూడోవంతు మంది వ్యవసాయంవల్లనూ జీవిస్తారు. పశువులు, వెన్న ఎక్కువగా ఎగుమతి అవుతాయి. రాజధాని, కోపెన్ హాగన్.

తాయ్‌లెండ్ :

ఆసియా తూర్పు భాగంలోవున్న రాజ్యం. 1939 వరకూ యీ దేశానికి సయాం అని పేరు. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు బౌద్ధమతస్తులు. వైశాల్యం, 514,000 చ. కి. మీ. జనాభా, 32,000,000. బియ్యం, కలప, రబ్బరు యీ దేశంనుంచి ఎక్కువగా ఎగుమతి అవుతాయి. తాజు, భూమిబల అతుల్యతేజ. రాజధాని, బాంకాక్.

తాయ్‌వాన్ (ఫార్మోజా) :

ఒకప్పుడు చైనా ప్రభుత్వానికి లోబడి, ప్రస్తుతం ప్రత్యేక ప్రజారాజ్యంగా వున్న దీవి. చైనా భూఖండం ప్రక్కనే వుంది. వైశాల్యం, 13,వ్వవ చ. కి. మీ. జనాభా, 1వ,6వ0,000. రాజధాని, తాయ్‌పే.

దక్షిణ ఆఫ్రికా :

ఆఫ్రికా ఖండ దక్షిణాగ్రంలో ఉన్న ప్రజారాజ్యం. వైశాల్యం, 1,221.042 చ. కి. మీ. జనాభా, 19,167,000. జనాభాలో ఆరవ వంతు మాత్రమే తెల్లజాతివారు. రాజధాని, కేప్‌టౌన్.

నార్వే :

యూరప్ ఉత్తర కొసనువున్న స్వతంత్ర రాజ్యం. వైశాల్యం, 323,873 చ. కి. మీ. జనాభా, వ,వ34,వ44. దేశంలో నాల్గవవంతు అడవి. జనాభాలో మూడవవంతుమంది కలపకోతమీదనూ, వ్యవసాయం మీదనూ ఆధారపడి వున్నారు. రాజధాని, ఆస్లో.

నికరాగువా :

మధ్య అమెరికాలో పసిఫిక్ సముద్ర తీరానవున్న ప్రజారాజ్యం. వైశాల్యం, 148 000 చ. కి. మీ. జనాభా, 1,780,000. కాఫి, అరటి పండ్లు, పంచదార, కలప, పొగాకు, కోకో, ఈ దేశపు ముఖ్యపంటలు, రాజధాని, మానాగువా.

నేపాల్ :

భారతదేశానికీ టిబెట్‌కూ మధ్య, హిమాలయ పర్వత పాదాలవద్ద ఉన్న స్వతంత్ర హిందూరాజ్యం. వైశాల్యం, 141,500 చ. కి. మీ. జనాభా, 9,500,000. ఈ దేశంనుంచి తోళ్ళు, తిలధాన్యములు, పశువులు, నెయ్యి, కలప ఎక్కువగా ఇండియాకు ఎగుమతి అవుతాయి. చక్కెర, బట్టలు, ఉప్పు, పెట్రోలు యీ దేశానికి దిగుమతి అవుతాయి. రాజధాని, ఖట్మండు.

నైజర్ :

ఆఫ్రికా ఖండంలో ఫ్రెంచివారి పాలనలో వలసరాజ్యంగా వుండి, 1960 ఆగస్టులో స్వతంత్ర ప్రజారాజ్యమైనదేశం. వైశాల్యం, 1,187,000 చ. కి. మీ. జనాభా, 3,640,000. రాజధాని, నియామే.

న్యూజీలెండ్ :

ఆస్ట్రేలియా ఖండానికి 1,200 మైళ్ళ దూరంలో పసిఫిక్ మహా సముద్రంలో వున్న 15 దీవుల సమూహం. బ్రిటిషురాణి పరిపాలనలో వుంది. వైశాల్యం, 268,680 చ. కి. మీ. జనాభా, 2,780,839. బ్రిటనుకు యీ దీవినుంచి, వెన్న, మాంసము ఎక్కువగా ఎగుమతి అవుతాయి. రాజధాని, వెల్లింగ్టన్.

పెనామా :

ఉత్తర, దక్షిణ అమెరికాలను రెండింటినీ కలిపే, ఒక చిన్న తోకలాంటి భూభాగం. ప్రజారాజ్యం. వైశాల్యం, 75,650 చ. కి. మీ. జనాభా, 1,417,100. ఈ దేశపు ప్రధానపంటలు, అరటిపండ్లు, కాఫీ, కోకో. రాజధాని, పెనామా.

పెరాగువే :

దక్షిణ అమెరికాలో ఒక ప్రజారాజ్యం. వైశాల్యం, 407,752 చ. కి. మీ. జనాభా, 2,250,000. పొగాకు, నారింజ, మొక్కజొన్న చెరకు, వేరుశనగ యీ దేశపు ప్రధానపంటలు. రాజధాని, ఎసన్షన్.

పెరు :

దక్షిణ అమెరికాలో ఒక ప్రజారాజ్యం. వైశాల్యం, 1,285,245 చ.కి.మీ. జనాభా, 13,272,630. సీసము, రాగి, ఇనుము, వెండి, బంగారము, పెట్రోలు యీ దేశంలో ముఖ్య ఖనిజాలు. రాజధాని, లిమా.

పోర్చుగల్ :

యూరప్ పశ్చిమ తీరాన వున్న ప్రజారాజ్యం. నియంత్రృత్వ పాలనలోవుంది. వైశాల్యం, 91,641 చ. కి. మీ. జనాభా, 9,496,800. ఈ దేశానికి ఆఫ్రికా ఖండంలో 2,072,783 చ. కి. మీ. సామ్రాజ్యం వుంది. రాజధాని, లిస్బన్.

పోలెండ్ :

తూర్పు యూరపులో ఒక ప్రజారాజ్యం. కమ్యూనిస్టు పరిపాలనలో వుంది. వైశాల్యం, 312,700 చ. కి. మీ. జనాభా, 32,430,000. రాజధాని, వార్సా.

ఫిన్లెండ్ :

రష్యాకు పశ్చిమోత్తరంగావున్న ద్వీపం, ప్రజారాజ్యం. వైశాల్యం, 305,465 చ. కి. మీ. జనాభా, 4,699,160. దేశంలో కలప చాలా ఎక్కువ. నూటికి తొమ్మిదిమంతుల భూమిలోనే వ్యవసాయం జరుగుతున్నది. కలప, కాగితము, వెన్న యీ దేశంనుంచి ఎగుమతి అవుతవి. రాజధాని, హెల్సింకి.

ఫిలిప్పైన్స్ :

ఆసియా ఖండానికి ఆగ్నేయంగా, 800 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో వున్న 7,107 ద్వీపాల సమూహం, ప్రజారాజ్యం. వైశాల్యం, 290,400 చ. కి. మీ. జనాభా, 6.000,000. రాజధాని, మనిలా.

ఫ్రాన్సు:

యూరప్‌లో పశ్చిమభాగాన ఉత్తరపు తీరంనుంచి మధ్యవరకు వున్న రాజ్యం. వైశాల్యం, 551,701 చ.కి.మీ. జనాభా, 49,778,540. పారిశ్రామికంగానూ, వ్యవసాయికంగానూ చాలా అభివృద్ధికి వచ్చిన దేశం. రాజధాని, పారిస్.

బర్మా:

ఇండియాకు తూర్పున ఆసాం, బెంగాల్ రాష్ట్రాలతో సరిహద్దు కలిగిన ప్రజారాజ్యం. బ్రిటిషు పరిపాలననుంచి 1948 జనవరి 4న స్వతంత్ర మైంది. వైశాల్యం, 678,000 చ.కి.మీ. జనాభా, 26,389,000. బియ్యము, తేకు, రబ్బరు, పెట్రోలు, యీ దేశంనుంచి ఎక్కువగా ఎగుమతి అవుతాయి. పరిపాలన మిలిటరీ నియంత చేతిలో వుంది. రాజధాని, రంగూన్.

బల్గేరియా:

యూరపులో ఒక ప్రజారాజ్యం. పరిపాలనను కమ్యూనిస్టు పార్టీ సాగిస్తున్నది. వైశాల్యం, 110,911 చ.కి.మీ. జనాభా, 8,404,080. ఈ దేశ ప్రజలలో ఎక్కువమంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యపంటలు: గోధుమ, బార్లీ, ఓట్లు, మొక్కజొన్న, పొగాకు, పండ్లు, బొగ్గు, ఇనుము, సీసము, రాగి, మాంగనీసు ఎక్కువగా లభిస్తాయి. రాజధాని, సోఫియా.

బాంగ్లాదేశ్:

భారతదేశంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి తూర్పున, తూర్పు పాకిస్తాన్ అనే పేరుతో పాకిస్తాన్‌లో ఒక రాష్ట్రంగా వుండి, 1971 డిసెంబర్‌లో పాకిస్తాన్ నుంచి విడిపోయి, స్వతంత్ర ప్రజారాజ్యమైంది. వైశాల్యం, 142,096 చ.కి.మీ. జనాభా, సుమారు నాలుగు కోట్లు. దేశంలో ముఖ్యపంటలు: బియ్యం, జనపనార. రాజధాని, ఢాకా.

బెనిన్ :

ఆఫ్రికా ఖండంలో ఫ్రెంచివారి పాలనలో వలసరాజ్యంగా వుండి, 1960 ఆగస్టులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. పూర్వపు పేరు దహోమీ. 1975 డిసెంబర్ 1 న ఆ పేరు బెనిన్ గా మార్చబడింది. వైశాల్యం, 112,600 చ. కి. మీ. జనాభా, 2,370,000. రాజధాని, పోర్టోనోవో.

బెల్జియం :

పశ్చిమోత్తర యూరపులో, రాజు గల రాజ్యం. వైశాల్యం, 30,513 చ. కి. మీ. జనాభా, 9,632,000. ప్రజల ప్రధాన వృత్తులు వ్యవసాయం, అడవులలో కలపకోత. పరిశ్రమలు కూడా బాగా అభివృద్ధికి వచ్చిన దేశం. బట్టలు, అద్దములు, లేసు, రత్నములు, పలకరాళ్ళు, ఎక్కువగా యీ దేశంనుంచి ఎగుమతి అవుతవి. రాజధాని, బ్రుస్సెల్స్.

బొలీవియా :

దక్షిణ అమెరికాలోని స్వతంత్ర ప్రజారాజ్యం. ఆ ఖండంలోని ఇతర దేశాలతో పోలిస్తే, బొలీవియా బీదదేశంక్రింద లెక్క. వైశాల్యం, 1,098,580 చ. కి. మీ. జనాభా, 4,680,000. ఈ దేశంనుంచి ముఖ్యంగా తగరం ఎగుమతి అవుతుంది. దేశపు పంటలలో ముఖ్యమైనవి. బియ్యం, బార్లీ, మొక్కజొన్న, ప్రత్తి, కోకో, నీలిమందు. రాజధాని, లాపాజ్.

బ్రజిల్ :

దక్షిణ అమెరికాలో ఒక ప్రజారాజ్యం. అమెజాన్, శాన్ ఫ్రాన్సిస్కో, పెరాగువే, ఉరూగువే అనే నదులు యీ దేశంగుండా ప్రవహిస్తున్నందున, భూమి చాలా సారవంతమైనది. దేశం చాలా భాగ్యవంతమైనది. ముఖ్య పంటలు: కాఫీ, మొక్కజొన్న, బియ్యం, పంచదార, ప్రత్తి. పశువుల పెంపకము ప్రజల వృత్తులలో ఒకటి. బంగారము, వెండి, ఇనుము, వజ్రములు, ఈ దేశంలో ఎక్కువగా లభించే ఖనిజములు. వైశాల్యం, 8,511,965 చ.కి.మీ. జనాభా, 92,290,000. రాజధాని, బ్రజీలియా.

భూటాన్ :

భారతదేశానికి ఈశాన్యపు దిక్కున, హిమాలయపర్వత పాదాల వద్ద నున్న స్వతంత్రరాజ్యం. 1913 లో జరిగిన ఒడంబడికను అనుసరించి విదేశ వ్యవహార విషయంలో బ్రిటిషు ప్రభుత్వం సలహా ప్రకారం నడచుకోవడానికి భూటాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇండియాలో బ్రిటిషు ప్రభుత్వం అంతరించిన తర్వాత 1949 లో అదేవిధంగా ఇండియా ప్రభుత్వానికీ, భూటాన్ రాజుకీ ఒప్పందం కుదిరింది. ఈ దేశపు వ్యాపారమంతా ఇండియాతోనే జరుగుతున్నది. వైశాల్యం, 46,600 చ. కి. మీ. జనాభా, సుమారు పది లక్షలు. రాజధాని, తింపు.

మంగోలియా :

చైనాకు రష్యాకు మధ్యనున్న దేశం. కమ్యూనిస్టు పరిపాలనలో వుంది. వైశాల్యం, 1,565,000 చ. కి. మీ. రాజధాని, ఊలాన్‌బతోర్.

మలగేసి :

ఆఫ్రికా ఖండానికి ఆగ్నేయంగా వున్న పెద్దదీవి. పూర్వపు పేరు మెడగాస్కర్. ఫ్రెంచివారి పరిపాలననుంచి 1960 జూన్‌లో స్వతంత్ర ప్రజా రాజ్యమైంది. వైశాల్యం, 5,94,180 చ. కి. మీ. జనాభా, 6,776,970. కాఫీ, లవంగములు, తోళ్ళు, కలప, రబ్బరు, బంగారము, ఈ దీవినుంచి ఎగుమతి అవుతవి. రాజధాని, తననరివ్.

మలేసియా :

ఆసియా ఖండంలో, తాయ్‌లెండ్‌కు దక్షిణంగా హిందూ మహాసముద్రంలో వున్న ద్వీపకల్పం, బ్రిటిషు కామన్‌వెల్తులో వున్న, ఒక స్వతంత్రరాజ్యం. వైశాల్యం, 333,507 చ.కి.మీ. జనాభా, 10,033,710. రాజధాని, కోలాలంపూర్.

మారిటానియా :

ఆఫ్రికా ఖండంలో, ఫ్రెంచివారి పాలనలో వలసరాజ్యంగా వుండి 1960 నవంబరులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 1,030,700 చ.కి.మీ. జనాభా, 1,100,000. రాజధాని, నువక్చట్.

మాలి :

ఆఫ్రికా ఖండంలో, ఫ్రెంచివారి పాలనలో వలసరాజ్యంగా వుండి 1960 సెప్టెంబరులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 1,204,021 చ. కి. మీ. జనాభా, 4,700,000. రాజధాని, బామకో.

మెక్సికో :

ఉత్తర అమెరికా ఖండంలో, యునైటెడ్ స్టేట్సుకు దిగువనవున్న ప్రజారాజ్యం. వైశాల్యం, 1,967,163 చ.కి.మీ. జనాభా, 49,933,000. ఈ దేశంలో పెట్రోలు విస్తారంగా దొరుకుతుంది. బంగారము, వెండి, రాగి, సీసము, ఇనుము, బొగ్గు యీ దేశపు ఖనిజసంపత్తి. మొక్కజొన్న, గోధుమ, పంచదార, కాఫీ ముఖ్యపంటలు. రాజధాని, మెక్సికో.

మోరిషస్ :

ఆఫ్రికా ఖండానికి తూర్పుగా, హిందూ మహాసముద్రంలోవున్న దీవి. బ్రిటిషురాణి పరిపాలనలో వుంది. వైశాల్యం, 1,843 చ. కి. మీ. జనాభా, 7,94,756. ప్రజలలో మూడింట రెండువంతులమంది, ఇండియా నుంచి వలసవెళ్ళిన కుటుంబాలవారే. రాజధాని, పోర్టులూయీ.

యుగోస్లావియా :

యూరపులో ప్రజారాజ్యం. కమ్యూనిస్టు పరిపాలనలో వుంది. వైశాల్యం, 255,804 చ.కి.మీ. జనాభా, 2,05,04,516. ప్రెసిడెంట్, జోసెఫ్ బ్రాజ్ టీటో. రాజధాని, బెల్‌గ్రేడ్.

యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ (ఈజిప్టు) :

ఆఫ్రికాలోవున్న ముస్లిం ప్రజా రాజ్యం. వైశాల్యం, 1,000,000 చ. కి. మీ. జనాభా; 30,075,858. రాజధాని, కెయిరో.

యునైటెడ్ స్టేట్స్:

ఉత్తర అమెరికాలోని స్వతంత్ర ప్రజారాజ్యం. 51 రాష్ట్రముల సమాఖ్య. పరిశ్రమలు, వ్యవసాయము విస్తారముగా అభివృద్ధి పొందిన దేశం. ప్రపంచంలోని అన్ని దేశాలలోను ఎక్కువ భాగ్యవంతమైనది. వైశాల్యం, 3,548,974 చ. మై. జనాభా, 188,285,000. ప్రెసిడెంట్, జిమ్మీ కార్టర్; రాజధాని, వాషింగ్టన్.

రష్యా:

కొంత భాగం యూరపులోనూ, కొంత భాగం ఆసియాలోనూ వున్న విస్తారమైన ప్రజారాజ్యం. 17 రాష్ట్రాల సమాఖ్య. పరిపాలన కమ్యూనిస్టు పార్టీ సాగిస్తున్నది. వైశాల్యం, 22,400 చ. కి. మీ. జనాభా, 289,000,000. ప్రెసిడెంట్, లియొనిడ్ బ్రెజ్నెవ్; ప్రధాన మంత్రి, ఆలెక్సీ నికొలాయెవిచ్ కోసిజిన్. రాజధాని, మాస్కో.

రుమేనియా:

తూర్పు యూరప్‌లో ఒక ప్రజారాజ్యం. కమ్యూనిస్టు పాలనలో వుంది. వైశాల్యం, 237,428 చ. కి. మీ. జనాభా, 19,103,163. రాజధాని, బుఖారెస్ట్.

లెబనాన్:

ఆసియా పశ్చిమ తీరానవున్న ప్రజారాజ్యం. ప్రజలు అరబ్బులు. వైశాల్యం, 10,400 చ.కి మీ. జనాభా, 2,179,000. రాజధాని బెరుట్.

లైబీరియా:

ఆఫ్రికా పశ్చిమతీరంలో వున్న ప్రజారాజ్యం. అమెరికాలో బానిసత్వం తొలగించబడిన తరువాత, బానిసత్వంనుంచి విముక్తి పొందిన నీగ్రోలకొరకు 1822 లో ఏర్పాటు చేయబడినదేశం. 1847 లో స్వతంత్ర ప్రజారాజ్యంగా గుర్తించబడినది. వైశాల్యం, 111,000 చ. కి. మీ. నాభా, 1,016,000. రాజధాని, మన్రోవియా.

వాటికన్ :

క్రైస్తవమత (కేతలిక్) పీఠాధిపతి పోప్ పరిపాలనలో వున్న ప్రాంతం. ఇదంతా రోం నగరంలోని వాటికన్ అనే పేరుగల ప్రత్యేక ప్రాంతం. వైశాల్యం, 109 ఎకరాలు జనాభా, 1000. ఈ నగరంలో సర్వాధికారమూ, పోప్‌దే. పోపు, పాల్ VI.

వియత్ నాం :

ఆసియాలో దక్షిణ వియత్ నాం, ఉత్తర వియత్ నాం అనే పేర్లతో రెండుభాగాలుగా వున్నదేశం. దక్షిణ వియత్ నాం, అమెరికన్ ప్రభుత్వ సహాయంతో పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వ అధీనంలో వుండేది. ఉత్తర వియత్ నాం, కమ్యూనిస్టు పరిపాలనలో వుండేది. దక్షిణ వియత్నాం: వైశాల్యం, 171,665 చ.కి.మీ. జనాభా; 15,160,000. రాజధాని, సైగాన్. ఉత్తర వియత్ నాం; వైశాల్యం, 158,800 చ.కి.మీ. జనాభా, 15,916,555. 1977 లో యీ రెండు భాగాలు కలసి ఒకే ప్రభుత్వ పాలనలోకి వచ్చాయి. రాజధాని, హానోయ్.

వెనిజులా :

దక్షిణ అమెరికా ఉత్తరాన వున్న ప్రజారాజ్యం. వైశాల్యం, 912,050 చ.కి.మీ. జనాభా, 9,600,000. పెట్రోలు, బంగారము, వీటిని త్రవ్వి తీయడమూ, వ్యవసాయమూ ప్రజల ప్రధాన వృత్తులు. రాజధాని, కరకాస్.

వోల్టా :

ఆఫ్రికా ఖండంలో బ్రెంచివారి పరిపాలనలో వలసరాజ్యంగా వుండి, 1960 ఆగస్టులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 274,152 చ.కి.మీ. జనాభా, 5,330,000. రాజధాని, ఓగదోగు.

సావుది అరేబియా :

ఆసియాలో ఒక ముస్లింరాజ్యం. వైశాల్యం, 2,400,000 చ.కి.మీ. జనాభా, 6,000,000 ముస్లిములకు అతిపవిత్రమైన మెక్కా, మెదీనా పట్టణములు యీ దేశంలోనే వున్నాయి. రాజధాని, రియాధ్.

సింహళము (శ్రీలంక):

ఇండియాకు ఆగ్నేయంగా, ఇండియన్ సముద్రంలోవున్న దీవి. వైశాల్యం, 64,644 చ.కి.మీ. జనాభా, 10,582,064. దేశంలోని పంటలలో ముఖ్యమైనవి: బియ్యం, టీ, కొబ్బరి, రబ్బరు. ముఖ్యమైన ఎగుమతులు, కోకో, దాల్చినచెక్క, కొబ్బరిపీచు, కొబ్బరి కాయలు, టీ, రబ్బరు. ముఖ్యమైన దిగుమతులు: వస్త్రములు, బియ్యము, బొగ్గు, పంచదార, ఎరువు. ప్రెసిడెంట్, విలియం గోపల్లవ. ప్రధాన మంత్రి, జె. ఆర్. జయవర్ధనె. రాజధాని, కొలంబో.

సిరియా:

ఆసియాలో ఒక ప్రజారాజ్యం. ప్రభుత్వం మిలిటరీ నియంతృత్వ పరిపాలనలో వున్నది. వైశాల్యం, 185,680 చ.కి.మీ. జనాభా, 5,700,000. రాజధాని, డమస్కస్.

సుడాన్:

ఆఫ్రికాలో ఈజిప్టుకు దక్షిణానవున్న ప్రజారాజ్యం. వైశాల్యం, 2,500,000 చ.కి,మీ. జనాభా, 14,700,000. రాజధాని, ఖార్టూం.

సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్:

ఫ్రెంచి పాలనలో వలసరాజ్యంగా వుండి 1960 ఆగస్టులో స్వతంత్ర ప్రజారాజ్యమైన ఆఫ్రికన్ దేశం. వైశాల్యం, 624,930 చ.కి.మీ. జనాభా, 1,466,000. రాజధాని, బాంగుయి.

సెనెగల్:

ఆఫ్రికా ఖండంలో, ఫ్రెంచివారి పాలనలో వలసరాజ్యంగా వుండి 1960 ఆగస్టులో స్వతంత్ర ప్రజారాజ్యమైన దేశం. వైశాల్యం, 197,161 చ.కి.మీ. జనాభా, 3,500,000. రాజధాని, డాకర్.

సైప్రస్:

మధ్యధరా సముద్రంలో ఒక దీవి. బ్రిటిషు కామన్ వెల్తులో వున్న

ప్రజారాజ్యం. వైశాల్యం, 9,251 చ.కి.మీ. జనాభా, 622,000. రాజధాని, నికోసియా.

స్విజర్లెండ్ :

యూరపు మధ్యభాగంలో ఒక ప్రజారాజ్యం. ప్రజలు జర్మన్, ఫ్రెంచి, ఇటాలియన్ జాతులకు చెందినవారు. స్విజర్లెండ్‌లో వున్నన్ని పర్వతాలు, మరెదేశంలోను లేవు. వైశాల్యం, 41,288 చ.కి.మీ. జనాభా, 5,492,061. రాజధాని, బెర్న్.

స్వీడెన్ :

యూరప్‌లో ఒక రాజ్యం. వైశాల్యం, 411,406 చ.కి.మీ. జనాభా, 7,941,561. రాజధాని, స్టాక్‌హోం.

స్పెయిన్ :

యూరప్‌లో రాజుగల రాజ్యం. 1975 నవంబర్ వరకు నియంత పరిపాలనలో వుండేది. వైశాల్యం, 492,592 చ.కి.మీ. జనాభా, 22,411,407. రాజధాని, మాడ్రిడ్.

హంగరి :

యూరప్‌లో కమ్యూనిస్టు పాలనలో వున్న ప్రజారాజ్యం. వైశాల్యం, 93,030 చ.కి.మీ. జనాభా, 10,275,000. దేశంలో ముఖ్యంగా లభించే సంపద, కలప, పెట్రోలు. రాజధాని, బుడాపెస్ట్.

హాలెండ్ :

యూరప్‌లో ఒక రాజ్యం. నెదర్లెండ్స్ అనేది యీ దేశపు జాతీయనామం. వైశాల్యం. 33,808 చ.కి.మీ. జనాభా, 12,798,346. ఈ దేశంనుంచి మాంసము, వెన్న ఎక్కువగా ఎగుమతి అవుతాయి. రాజధాని, దిహేగ్.

హైతి :

అమెరికా ఖండానికి పశ్చిమంగావున్న హిస్పానియోలా ద్వీపంలోని పశ్చిమభాగం. ప్రజారాజ్యం. వైశాల్యం, 27,700 చ.కి.మీ. జనాభా, 4,700,000. రాజధాని, పోర్టు ఆఫ్ ప్రిన్స్.

V.R. NARLA MEMORIAL LIBRARY
D.P.R.I.
Acc. No. 22007

భరతఖండ చరిత్రలో ప్రధాన ఘట్టములు

క్రీస్తు పూర్వం :

3000 (సంవత్సరాలకు పూర్వం) ఆర్యుల ఆగమనానికి పూర్వం మొహంజొదారో నాగరికత
1600—గంగాతీర ప్రాంతాలలో ఆర్యుల ప్రథమ నివాసం
1500—1000—వేదరచన (ఊహ)
800—500—ఉపనిషత్తుల రచన
628—బుద్ధుని జననం
569—527—జైనమత, స్థాపకుడు మహావీరుని జీవితం
548—బుద్ధుని నిర్వాణం
326—అలెగ్జాండరు దండయాత్ర
321—చంద్రగుప్త మౌర్యుని పాలన
269—అశోకుని పాలన

క్రీస్తు తరువాత :

338—సముద్రగుప్త పరిపాలన
375—చంద్రగుప్త విక్రమాదిత్యుడు, కాళిదాసు
820—శంకరాచార్య మృతి
1005—గజిని మహమ్మద్ దండయాత్ర
1192—పృథ్వీరాజు ఓటమి - ఘోరీ విజయం
1206—ఢిల్లీలో సుల్తానుల పరిపాలన
1336—విజయనగర స్థాపన
1400—శిఖ్ మత స్థాపకుడు గురునానక్ జననం
1498—కాలికట్‌కు వాస్కోడగామా ఆగమనం
1526—బాబర్ విజయం
1556—అక్బర్ రాజ్యం
1565—విజయనగర రాజ్యపతనం

1600—ఈస్టిండియా కంపెని స్థాపన
1628—షాజహాన్ రాజ్యం
1630—శివాజీ జననం
1645—తాజ్‌మహల్ నిర్మాణం పూర్తి అయింది
1661—బొంబాయి ఇంగీషువారికి చెందుట
1707—ఔరంగజీబ్ మరణం
1757—ప్లాసి యుద్ధఫలితంగా బెంగాల్‌లో బ్రిటిషువారి పాలన
1774—మొట్టమొదటి గవర్నర్-జనరల్ గా వారన్ హేస్టింగ్సు నియామకం
1780—మొట్టమొదటి ఇంగ్లీషు పత్రిక, హిక్కీస్ గెజెట్ స్థాపన
1828—బ్రహ్మసమాజ స్థాపన
1829—సహగమనం నిషేధింపబడింది
1833—శ్రీరామకృష్ణ పరమహంస జననం, ఫిబ్రవరి 20
1856—టెలిగ్రాపుల స్థాపన (మార్చి 24)
మొట్టమొదటి లెజిస్లేటివ్ కౌన్సిలు
1857—మొదటి స్వాతంత్ర్య యుద్ధం
1858—భారతదేశ పరిపాలన ఈస్టిండియా కంపెనీ చేతినుంచి బ్రిటిషు పార్లమెంటు చేతిలోకి మార్చబడింది
1862—జనవరి 12, శ్రీ వివేకానందస్వామి జననం
1887—విక్టోరియా రాణి భారతదేశానికి మహారాజ్ఞి గా ప్రకటించ బడింది
1895—డిసెంబర్ 30 కాంగ్రెసు మహాసభ స్థాపన
1912—భారతదేశపు రాజధాని కలకత్తానుంచి ఢిల్లీకి మార్చ బడింది
1917—భారతదేశానికి స్వపరిపాలన యివ్వబడుతుందని ఇండియా మంత్రి ప్రకటన
1920—ఆగస్టు 1, సహాయనిరాకరణోద్యమ ప్రారంభం
1922—గాంధీమహాత్ముని అరెస్టు

1929—లాహోరు కాంగ్రెసులో సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానం
1930—ఏప్రిల్ 1, శాసనోల్లంఘనోద్యమము
—నవంబరు 12, మొదటి రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సు
1931—మార్చి 4, గాంధి ఇర్విన్ ఒడంబడిక
1932—కాంగ్రెస్ పై నిషేధం
1936—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టము పాసయింది
1937—రాష్ట్రీయ పరిపాలన అమలులోకి వచ్చింది—కాంగ్రెసు వారు మంత్రి పదవులను స్వీకరించారు
1939—సెప్టెంబర్ 2: రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం
1942—క్రిప్సు రాయబారం

ఆగస్టు 8: 'క్విట్ ఇండియా తీర్మానం. కాంగ్రెసు నాయకుల అరెస్టు

విశాఖపట్టణం, కాకినాడలమీద (ఏప్రిల్ 6) జపాను విమానదాడి

1945—యుద్ధం ముగింపు. కాంగ్రెసు నాయకుల విడుదల; కేంద్ర శాసనసభకు ఎన్నికలు
1946—రాష్ట్రాలలో ఎన్నికలు; కాంగ్రెసు ప్రభుత్వాల స్థాపన—బ్రిటిషు మంత్రుల రాయబారం, కాన్స్టిట్యూయెంట్ అసెంబ్లీ స్థాపన. (డిసెంబరు 10 సమావేశం) కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెసు, లీగు నాయకుల ప్రవేశం
1947—జనవరి 20: భారతదేశంనుంచి 1948 జూన్‌లోపల వెళ్ళిపోతామని బ్రిటిషు ప్రధాని ప్రకటన
రాజ ప్రతినిధిగా లార్డ్ మౌంట్‌బాటన్ నియామకం
జూన్ 3: భారతదేశ విభజన ప్రణాళిక - కాంగ్రెసు లీగ్ నాయకుల ఆమోదం

జూలై 15: భారతదేశ విభజన - డొమినియన్ స్టేటసు అమలులోకి తెచ్చే బిల్లు కామన్సు సభలో ప్యాసయింది.

ఆగస్టు 15: భారతదేశం ఇండియా - పాకిస్తాన్ అనే పేర్లతో రెండు డొమినియన్ రాజ్యాలు అయింది

1948—జనవరి 30: గాంధిమహాత్ముని హత్య

జూన్ 21: ప్రథమ భారతీయ గవర్నర్ - జనరల్ రాజగోపాలాచారి పదవీ స్వీకరణ

సెప్టెంబర్ 11: జిన్నా మరణం

1949—నవంబర్ 26: ఇండియా కొత్త రాజ్యాంగ చట్టం కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీలో ఆమోదింపబడింది.

1950—జనవరి 26: నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చింది - ఇండియా ప్రజారాజ్యం అయింది మొట్టమొదటి ప్రెసిడెంటుగా రాజేంద్రప్రసాద్ పదవీ స్వీకరణ

1951—డిసెంబర్ మొట్టమొదటిసారి వయోజన ఓటింగు హక్కుతో ఎన్నికల ప్రారంభం

1952—మే 3: అధ్యక్షుడుగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ పదవీ స్వీకరణ

1952—డిసెంబర్ 15: పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ

1953—మే 29: ఎవరెస్టు శిఖరాన్ని టెన్సింగ్ నార్కే ఎడ్మండ్ హిల్లరీ ఎక్కిన రోజు

1953—అక్టోబరు 2: ఆంధ్రరాష్ట్ర స్థాపన

1956—నవంబర్ 1: ఆంధ్రప్రదేశ్ స్థాపన

1960—మే 1: బొంబాయిరాష్ట్రవిభజన, మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల స్థాపన

1962—మే 13: రెండవ రాష్ట్రపతిగా డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ పదవీ స్వీకరణ

1965—మే 20: రెజిమెంట్ కమాండర్ మోహనసింగ్ తొలి నాయకత్వాన నవాంగ్ గొంబు, సోనం గ్యాట్సోలు ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కినరోజు. పదకొండుమంది పర్వతారోహకులు గల ఈ జట్టు మే నెలలో మొత్తం నాలుగుసార్లు ఎవరెస్టు శిఖరంమీదికి వెళ్ళింది.

1966—నవంబరు 1: హర్యానా రాష్ట్ర స్థాపన
1967—మే 13: మూడవ రాష్ట్రపతిగా డాక్టర్ జకీర్ హుసేన్ పదవీ స్వీకరణ
1969—మే 3: డాక్ 5 జకీర్ హుసేన్ మరణం
1969—ఆగస్టు 21: నాల్గవ రాష్ట్రపతిగా శ్రీ వరాహగిరి వెంకటగిరి పదవీ స్వీకరణ
1974—ఆగస్టు 24: అయిదవ రాష్ట్రపతిగా శ్రీ ఫక్రుద్దిన్ ఆలీ అహమ్మద్ పదవీ స్వీకరణ
1977—ఫిబ్రవరి 11: రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దిన్ ఆలీ అహమద్ ఆకస్మిక మరణం.
1977—జులై 25: ఆరవ రాష్ట్రపతిగా శ్రీ నీలం సంజీవరెడ్డి పదవీ స్వీకరణ

జన్మ దినోత్సవాలు

ఏప్రిల్ 16: కందుకూరి వీరేశలింగం (1848)
మే 1: కాశీనాథుని నాగేశ్వరరావు 1867)
మే 7: రవీంద్రనాథ్ టాగోర్ (1861)
జూన్ 2: దుగ్గిరాల గోపాలకృష్ణయ్య (1889)
జూలై 23: బాలగంగాధర తిలక్ (1356)
ఆగస్టు 15: అరవిందయోగి (1372)
ఆగస్టు 23: టంగుటూరి ప్రకాశం (1372)
అక్టోబరు 2: గాంధీజీ (1369)
అక్టోబరు 31: సర్దార్ పటేల్ (1871)
నవంబర్ 14: జవహర్‌లాల్ నెహ్రూ (1339)
నవంబర్ 30: గురజాడ అప్పారావు (1861)
డిసెంబర్ 30: కాంగ్రెసు మహాసభ స్థాపన (1885)

స్మారక దినములు

జనవరి	30:	గాంధీజీ హత్య (1913)
ఫిబ్రవరి	22:	కస్తూరిబాయి గాంధి మరణము (1944)
ఫిబ్రవరి	23:	రాజేంద్రప్రసాద్ మరణము (1963)
ఏప్రిల్	11:	కాశీనాథుని నాగేశ్వరరావు మరణము (1933)
మే	20:	టంగుటూరి ప్రకాశం మరణము (1957)
మే	27:	కందుకూరి వీరేశలింగం మరణము (1919)
మే	27:	జవహర్‌లాల్ నెహ్రూ మరణము (1964)
జూన్	10:	దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మరణము (1928)
ఆగస్టు	1:	బాలగంగాధర తిలక్ మరణము (1920)
ఆగస్టు	7:	రవీంద్రనాథ్ టాగోర్ మరణము (1941)
అగస్టు	13:	సుభాష్‌చంద్రబోస్ మరణము (1945)
నవంబరు	31:	గురజాడ అప్పారావు మరణము (1915)
డిసెంబరు	5:	శ్రీ అరవిందయోగి సమాధి (1950)
డిసెంబరు	15:	సర్దార్ వల్లభాయ్ పటేల్ మరణము (1950)
డిసెంబరు	15:	పొట్టి శ్రీరాములు ఆత్మార్పణము (1952)

జాతీయగీతం

భారతదేశానికి జాతీయగీతంగా 'జనగణమన'ను ఎంచుకోవాలా 'వందేమాతరం'ను ఎంచుకోవాలా అనే విషయాన్ని గురించి రాజ్యాంగ పరిషత్తులోనూ పత్రికలలోనూ చాలా చర్చ జరిగింది. చివరకు 1950 జనవరి 24వ తేదీన రాజ్యాంగ పరిషత్తులో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన ప్రకారం భారతదేశానికి జాతీయ గీతంగా 'జనగణమన' నిర్ణయించబడింది. ఈ గీతంలోని పదాలలో ఏవైనా మార్పులు అవసరమనితోస్తే, అలాంటి మార్పులను చెయ్యడానికి ప్రభుత్వం ఉత్తరువు చెయ్యవచ్చును, 'వందేమాతరం' గీతం భారత జాతీయోద్యమంలో దేశభక్తులందరూ భక్తితో పాడింది గనుకనూ, ఆ

గీతంపట్ల దేశంలోని ప్రజలందరికి భక్తి హెచ్చుగానుకనూ, ఆ గీతానికి కూడ 'జనగణమం' తో సమాన స్థానం ఇవ్వబడింది. ఆయితే జాతీయ గీతంగా 'జనగణమన' నిర్ణయింపబడింది గనుక, ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలలోనూ, ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంలోనూ జాతీయగీతంగా 'జనగణమన' పాడబడుతుంది.

జాతీయ గీతం అంటే ఒక జాతి ప్రజలు తమ దేశానికీ తమకూ చెప్పుకొనే నమోవాకం అన్నమాట. దేశంపట్ల ప్రతి వ్యక్తికి ఎలాంటి గౌరవం వుంటుందో, జాతీయగీతంపట్ల ప్రతి వ్యక్తీ అలాంటి గౌరవాన్ని చూపించాలి. ఒక వ్యక్తి తన మాతృభూమిపట్ల చూపే భక్తికి నిదర్శనము, తన జాతీయ పతాకపట్లనూ, తన జాతీయగీతం పట్లనూ అతడు చూపే గౌరవమే. అంచేత జాతీయగీతాన్ని పాడేటప్పుడు ప్రతి వ్యక్తి తన మాతృదేశాన్ని తలచుకొంటూ, భక్తిభావం కనపరచాలి. అసభ్యంగా జాతీయగీతాన్ని పాడకూడదు. సభలలోనూ, సినిమాలలోనూ జాతీయగీతం పట్ల గౌరవాన్ని ప్రదర్శించాలి. సినిమాలలో ప్రదర్శన అయిన తరువాత ఆఖరున జాతీయగీతంపాట వాయిద్యం పెట్టినప్పుడు, ప్రతి వ్యక్తి కదలకుండా గౌరవభావంతో నిలబడాలి. కాని గబగబ బైటికి వెళ్ళిపోకూడదు. అలా బైటికి వెళ్ళడం జాతీయగీతాన్ని అవమానం చెయ్యడం అవుతుంది. విద్యావంతులు, నాగరికులు, తమ దేశంపట్ల, జాతిపట్ల గౌరవం కలవారు అలా చెయ్యరు.

జాతీయగీతం పూర్తి పాఠము ఈ క్రింద ప్రకటింపబడినది.

భారత జాతీయ గీతము

(జనగణమన)

1 జనగణమన అధినాయక జయహే భారత భాగ్యవిధాతా
2 పంజాబ సింధు గుజరాత మరాట ద్రావిడ ఉత్కళ వంగ
3 వింధ్య హిమాచల యమునా గంగా ఉచ్ఛల జలధితరంగ
తవశుభ నామే జాగే తవశుభ ఆశిష మాగే
గాహే తవజయ గాథా

జన గణ మంగళ దాయక జయహే భారత భాగ్యవిధాతా
జయహే జయహే జయహే జయ జయ జయ జయహే
అహరహతవ ఆహ్వాన ప్రచారిత శునీతవ ఉదారవాణీ
హిందు బౌద్ధ శిఖ జైన పారసిక ముసల్మాన క్రిస్తానీ
పూరబ పశ్చిము ఆసే తవ సింహాసన పాసే
ప్రేమ హార హయగాథా
జన గణ ఐక్య విధాయక జయహే భారత భాగ్యవిధాతా
పతన అభ్యుదయ బంధుర పంథా యుగ ధావితయాత్రీ
తుమి చిర సారథి తవరథ చక్రే ముఖరిత పథ దిన రాత్రీ
దారుణ విప్లవ మాఝె తవ శంఖధ్వని బాజే సంకట దుఃఖత్రాతా
జన గణ పథ పరిచాయక జయహే భారత భాగ్యవిధాతా
ఘోర తిమిర గణ నిబిడనిశీథే పీడిత మూర్ఛిత దేశే
జాగ్రత చిలతవ అవిచల మంగళ నతనయనే అనిమేషే
దుఃస్వప్నే ఆంతకే రక్షోకరలే ఆంకే
స్నేహామయీ తుమి మాతా
జన గణ దుఃఖత్రాయక జయహే భారత భాగ్యవిధాతా
రాత్రి ప్రభాతిల వుదిలరవిచ్ఛవి పూర్వ ఉదయగిరి బాలే
గాహే విహంగమ పుణ్యసమీకరణ సజీవన రసఢాలే
తవకరుణారుచి రాగే నిద్రిత భారతిజాగే తవచరణేనతిమాథా
జయ జయ జయహే జయ రాజేశ్వర భారత
భాగ్యవిధాతా జయహే.

—రవీంద్రనాథ ఠాగూర్.

జాతీయ పతాకము

ప్రతి దేశానికి ప్రధాన చిహ్నము ఆ దేశపు పతాకము. ప్రతి దేశానికి ప్రత్యేక రంగులలో, ప్రత్యేక చిహ్నముతో పతాకాలు వున్నాయి. భారత దేశపు జాతీయపతాకంలో మూడు రంగులు వున్నాయి. కుంకుమ వర్ణము, తెలుపు, ఆకుపచ్చ. పైన కుంకుమ వర్ణము, మధ్య తెలుపు, క్రిందన ఆకుపచ్చ, వుండేటట్లుగా ఈ రంగులు అమర్చాలి. పతాకం

పొడవు ఎంత వుంటె ఆ పొడవులో మూడింట రెండు వంతులు వెడల్పు వుండాలి. అంటే పతాకం పొడవు మూడు అడుగులు వుంటే, వెడల్పు రెండు అడుగులు వుండాలి. పతాకంలోని మూడు రంగలకూ సమాన మైన వెడల్పు వుండాలి. పతాకం మధ్యలో అశోకుని ధర్మచక్ర చిహ్నం వుంటుంది. ఇది మన జాతీయ పతాకం.

ప్రతిజాతి, తన జాతీయ గౌరవానికి చిహ్నంగా పతాకమును గౌరవించాలి. జాతీయ పతాకాన్ని అగౌరవంగా చూడటం, జాతిని అగౌరవంగా చూచినట్లే. అంచేత యితర దేశాల పతాకాలను కూడా ప్రతి దేశయుడూ గౌరవించాలి.

జాతీయ పతాకాన్ని కాళ్ళతో తొక్కడం, ఎక్కడబడితే అక్కడ పడవెయ్యడం, పెళ్ళిళ్ళ మొదలయిన గృహోత్సవాల సందర్భంలో ఇంటిమీద ఎగరవెయ్యడం, నాగరికులయినవారూ, తమ దేశం పట్ల గౌరవం గలవారూ చెయ్యరు. జాతీయ ఉత్సవాలనాడు మాత్రమే, జాతీయ పతాకాలను ఇళ్ళమీద ఎగరవెయ్యాలి.

భారత రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు, ఇండియా మంత్రులు, రాష్ట్రాల మంత్రులు మాత్రం జాతీయ పతాకాన్ని తమ కార్లమీద ఎగురవేసుకోవచ్చు. తక్కిన వ్యక్తి లెవరూ అలా చెయ్యకూడదు. జాతీయ ఉత్సవాలనాడు తప్ప ఇతర దినాలలో పతాకాన్ని యెగు వెయ్య కూడదు. పతాకాన్ని ఎగురవేసినప్పుడు సూర్యోదయ కాలంలో పతాకాన్ని ఎగురవేసి సూర్యాస్తమయ సమయంలో దింపాలి.

చూడవలసిన క్షేత్రములు

అజంతా :

మహారాష్ట్ర రాష్ట్రములో ఔరంగబాదుకు 65 మైళ్ళలో వుంది. క్రీస్తుపూర్వం రెండువందల యేండ్లకు పూర్వం యిక్కడ గుహలలో గోడలకు వేసిన రంగు బొమ్మలు, ఆనాటి చిత్రలేఖకుల ప్రజ్ఞను ప్రపంచానికి యీనాటికీ చాటుతున్నాయి. బొమ్మలు వేసిన గుహలు 21 వున్నాయి.

అమరావతి :

ఒకప్పుడు ఆంధ్ర సామ్రాజ్యానికి ప్రధాన నగరం. గుంటూరు జిల్లాలో గుంటూరుకు సుమారు 20 మైళ్ళ దూరంలో కృష్ణానది తీరాన ఉన్నది. పంచారామ క్షేత్రములో ఇది ఒకటి. అమరేశ్వరుని దేవాలయం వుంది. ఒకప్పుడు గొప్ప బౌద్ధ విహారాలలో ఇది ఒకటి. ఇక్కడ వున్న గొప్ప గొప్ప ప్రాచీన చెక్కడాలన్నిటిని చాలవరకు ఇక్కడనుంచి విదేశాలకు తీసుకొని పోయారు.

అమృతసర్ :

శిక్కుల అతిప్రసిద్ధమైన బంగారు దేవాలయం యిక్కడ వుంది. శిక్కులకు ప్రధాన నగరం యిదే. ఇక్కడ శిక్కుల దేవాలయానికి 19-వ శతాబ్దారంభంలో రంజిత్ సింగ్ మహారాజు, బంగారు మేలామా చేసిన రాగి రేకులను కప్పించారు.

అరసవిల్లి :

శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం పట్టణానికి రెండు మైళ్ళ దూరంలో వుంది. ఇచ్చటనున్న సూర్యనారాయణమూర్తి దేవాలయం చాలా ప్రసిద్ధమైనది. ప్రతిదినము సూర్యోదయమైనపుడు సూర్యుని కిరణములు ఈ దేవాలయములోని మూలవిరాట్టు పాదములవద్ద పడుతవని ప్రతీతి.

అలంపురం :

తుంగభద్రానది ఉత్తరతీరాన, మహబూబ్ నగర్ జిల్లాలో వున్న క్షేత్రం. దీనిని దక్షిణ కాశి అనికూడా వ్యవహరిస్తారు. ఇచ్చటి దేవాలయాల అందము, శిల్పనైపుణ్యం చూచి ఆనందించవలసిందే.

ఆగ్రా :

ఢిల్లీ సమీపంలోని పురాతన నగరం. జగత్ప్రసిద్ధి పొందిన తాజ్‌మహల్ యిక్కడే వుంది. దానితోపాటు ఆగ్రా కోట కూడా

చూడవలసిందే. మొగల్ చక్రవర్తులనాటి శిల్పలావణ్యాన్ని చూడా లంటే ఆగ్రా వెళ్ళి తీరాలి.

ఎల్లోరా :

పురాతన కాలి చెక్కడపు గొప్పతనాన్ని చూడటానికి ఎల్లోరా గుహలను మించిన ప్రదేశం మరొకటి మన దేశంలో లేదు. ఈ గుహలు మహారాష్ట్ర రాష్ట్రంలో ఔరంగాబాదుకు 19 మైళ్ళలో వున్నాయి. ఈ గుహలలోని చెక్కడాలు, హిందూ, బౌద్ధ, జైన శిల్పాలుగా మూడు తరగతులు. వీటిలో ప్రధానస్థానం కైలాసానికి చెందుతుంది.

కంచి :

చెన్నపట్టణంనుంచి రైలుమీదను బస్సులోను వెళ్ళడానికి వీలున్న క్షేత్రం. బస్సుమీద వెడితే ఇది చెన్నపట్టణానికి 78 మైళ్ళు. మోక్ష దాయకములని చెప్పబడే ఏడు పురములలోను ఇది ఒకటి. కాంచిపురం రెండు భాగాలుగా వుంటుంది. విష్ణుకంచి, శివకంచి. వీటిలో శివకంచి పురాతనమైనది. విష్ణుకంచి తరువాత ఏర్పడిందని అంటారు. శివకంచిలో శివుడి గుడి (పృథివి లింగము) కామాక్షి గుడి చాలా ప్రసిద్ధమైనవి. ఈ గుళ్ళకు వెళ్లే తెరికలు ఎవరూ కూడా విష్ణుకంచి గుడిలో బంగారపు బల్లిని ముట్టుకోకుండా వెళ్ళరు. అలా దానిని ముట్టుకున్నందువల్ల మామూలుగా ఎప్పుడయినా బల్లి తమ శరీరంమీద పడిన దోషం తగలదని వారి నమ్మకం.

కాశి :

కాశిలో చచ్చిపోతే ముక్తి తథ్యమని కోట్లకొలది హిందువుల విశ్వాసము. అనాదినుంచి కూడా హిందువులు గంగను అతి పవిత్రమైన నదిగాను, గంగాతీరాన వున్న కాశిని అతి పవిత్రమైన క్షేత్రంగాను భావిస్తున్నారు. ఇప్పటికీ, ప్రతి సంవత్సరం కొన్ని లక్షలమంది యాత్రికులు అనుదినమూ, దేశంలోని అన్ని ప్రాంతాలనుంచీ కాశీ యాత్ర చేస్తూనే వున్నారు. కాశిలో ప్రధాన దేవాలయం విశ్వనాథుని ఆలయం

మైనప్పటికీ, సుమారు 1500 దేవాలయాలు యిక్కడ వున్నాయి. విశ్వనాథుని దేవాలయ గోపుర ధ్వజస్తంభము బంగారు మలామా చేసిన కాగితముతో కప్పబడి యున్నది.

కాళహస్తి :

శివక్షేత్రం. చిత్తూరు జిల్లాలో సువర్ణముఖి నదీ తీరాన వుంది. రోడ్డుమీద తిరుపతికి 18 మైళ్ళు. ఇచ్చటి కాళహస్తీశ్వర దేవాలయం చాలా పెద్దది. ఇది వాయులింగ క్షేత్రం.

కొండాపురం :

క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంనుంచి క్రీస్తు తరువాత రెండు శతాబ్దాలవరకు సకల సంపదలతో విలసిల్లిన ఒక గొప్ప ఆంధ్ర నగరం యిక్కడ వున్నట్లు, ఆర్కెలాజికల్ డిపార్టుమెంటువారు యిటీవల జరిపిన త్రివ్వకాలవల్ల బయటపడినది.

కోటప్పకొండ :

గుంటూరు జిల్లాలో, నరసారావుపేటకు ఎనిమిది మైళ్ళ దూరంలో వున్నది. కొండమీద కోటీశ్వరాలయం వుంది. శివరాత్రికి ప్రతి ఏటా గొప్ప ఉత్సవం జరుగుతుంది. కొన్ని లక్షలమంది ప్రజలు వస్తారు. అధిక సంఖ్యాకులు బండ్లమీద ప్రభలు కట్టుకొని వచ్చి మొక్కుబళ్లు చెల్లిస్తారు.

కోణార్క్ :

ఇది పూరి - జగన్నాథ క్షేత్రానికి సుమారు 20 మైళ్ళ దూరంలో యిసుక పర్రలలో వున్న ఒక గొప్ప సూర్య దేవాలయము. ఆలయమంతా మూడా బ్రహ్మాండమైన నల్లరాళ్ళ చెక్కడంతో కట్టబడింది. ఈ దేవాలయ నిర్మాణం పదమూడవ శతాబ్దంలో జరిగిందని ప్రతీతి. ఇప్పటికీ చెక్కు చెదరని ఈ నిర్మాణం అందరికీ ఆశ్చర్యం గొలుపుతుంది.

చిదంబరం :

మదరాసుకు 115 మైళ్ళ దూరంలో వుంది. ఇచటి నటరాజ దేవాలయం తప్పక చూడవలసింది. పంచ లింగాలలో ఒకటైన ఆకాశ లింగం గల ఈ దేవాలయంలో 108 నాట్య ముద్రలు చూపే విగ్రహాలు చెక్కబడి వున్నాయి. ఈ నగర సమీపంలోనే అన్నామలై విశ్వకళా పరిషత్తు స్థాపించబడింది.

చెంజిదుర్గం :

మదరాసునుంచి రోడ్డు ప్రయాణం చేస్తే 161 మైళ్ళు. బస్సులో వెళ్లాలి. దేశింగురాజు కథ అనే బుర్రకథ, ఈ దుర్గం రాజుదే. ఇచ్చట కోట బురుజులు చూడదగినవి.

జంబుకేశ్వరం :

పంచలింగాలలో ఒకటైన అప్పోలింగం గల తీర్థం. ఈ లింగం సంతతవాహినియైన జలధారవద్ద స్థాపించబడింది. ఈ నగరం శ్రీరంగం నగరానికి ఒక మైలు దూరంలో వుంది. మదరాసునుంచి శ్రీరంగానికి రైలులో వెళ్ళవచ్చును. 258 మైళ్ళు, జంబుకేశ్వరా దేవాలయం అతి పురాతనమైనది.

ఢిల్లీ :

ఇండియాకు రాజధాని. ఢిల్లీకోట, తాజమహాల్ మందిరము, ముత్యాల మసీదు, జుమ్మామసీదు, కుతుబ్‌మినార్, మొదలైన పురాతన కట్టడాలను చూచితీరవలసిందే. మొగల్ చక్రవర్తుల పరిపాలనానంతరం చాలకాలం భారతదేశానికి కలకత్తా రాజధానిగా వుండేది. కాని 1912 లో జార్జి రాజు ఢిల్లీలో దర్బారు జరిపి, అప్పటినుంచి రాజధాని ఎల్లీ ఢిల్లీలో వుంటుందని ప్రకటించారు. తరువాత కొత్త ఢిల్లీ అనే పేరుతో, పాత ఢిల్లీ ప్రక్కన మకొక పెద్ద పట్టణం కట్టబడింది. ప్రభుత్వ కార్యాలయాలన్ని కూడా క్రొత్త ఢిల్లీలోనే వున్నాయి.

తంజావూరు :

మద్రాసునుంచి 222 మైళ్ళు. ఇచ్చట రాజరాజ చోళునిచే 18 వ శతాబ్దలో నిర్మింపబడిన బృహదీశ్వరాలయము చూడదగినది. మహారాష్ట్ర రాజులు నిర్మించిన సరస్వతి మహల్ తప్పక చూడవలసినది. దీనిలో సుమారు 20,000 పురాతన గ్రంథములున్నవి.

తిరుపతి :

భారతదేశములోని దేవాలయా లన్నిటిలోనూ అత్యంత భాగ్య వంతమైనది. శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనమునకు. మొక్కులు చెల్లించు కొనుటకు, ప్రతిరోజూ దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి యాత్రికులు వస్తూనే వుంటారు. దేవస్థానంవారి బస్సులు కొండమీదికి వెడతాయి.

తిరువణ్ణామలై :

మద్రాసునుంచి గైలుమీద 144 మైళ్ళు, గోడ్డు ప్రయాణం 110 మైళ్ళు. పంచ లింగాలలో ఒకటైన తేజోలింగం అరుణాచలేశ్వరు డనే పేరుతో యిక్కడ వుంది. ఈ దేవాలయం చాలా పెద్దది. కార్తిక పౌర్ణమినాడు ఇచ్చట పెద్ద ఉత్సవం జరుగుతుంది.

నాగార్జునకొండ :

ఒకప్పుడు, గొప్ప బౌద్ధ పీఠ స్థానములలో ఒకటి. గుంటూరు జిల్లాలో మాచర్లకు 14 మైళ్ళ దూరంలో వుంది. పూర్వం విజయపురి అనే గొప్ప నగరం ఇక్కడ వుండేది. ఆంధ్రదేశాన్ని పాలించిన ఇక్ష్వాకులకు ఇది రాజధాని. ఇటీవల ఆర్కెలాజికల్ డిపార్టుమెంటువారు ఇక్కడ దిబ్బలను త్రవ్వి పురాతన కట్టడాలను పైకి తీశారు. బౌద్ధమతంలో మహాయానమతాన్ని స్థాపించిన సిద్ధ నాగార్జునుడు యిక్కడ నివసించా డని చరిత్రకారుల నిర్ణయం. చాలా చక్కని బౌద్ధ శిల్పా లెన్నో యిక్కడ బయల్పడినవి.

నెల్లూరు :

మద్రాసు - వాల్తేరు రైలుమార్గంలో మదరాసుకు - 110 మైళ్ళ దూరంలోనూ, విజయవాడకు 163 మైళ్ళ దూరంలోను పెన్న (పినాకిని) నది వొడ్డున వున్నది. ఇచ్చట రంగనాయకస్వామి ఆలయము వున్నది.

పక్షితీర్థము :

ఇది చెన్నపట్టణమునుంచి చెంగల్పట్టు మీదుగా 50 మైళ్ళ దూరంలో వుంది. ఇక్కడ విశేషం ఏమంటే, ప్రతిరోజూ కొండమీద శివాలయం దగ్గరకు, సరిగా మిట్టమధ్యాహ్నం వేళకు రెండు గ్రద్దలు వచ్చి ఆర్చకుడు పెట్టే ప్రసాదాన్ని ఆరగించి వెళ్ళిపోతాయి. ఈ విధంగా కొన్నివందల సంవత్సరాలనుంచి ఆ రెండు పక్షులూ కాశీ నుంచి వచ్చి ప్రసాదం తిని వెళుతున్నాయని ప్రతీతి. ఇక్కడ చెరువులో స్నానంచేసి కొండచుట్టూ ప్రదక్షిణాలుచేస్తే సమస్తరోగాలు పోతాయని భక్తుల విశ్వాసం.

పానగల్లు :

నల్లగొండకు రెండుమైళ్ళ దూరంలో వుంది. ఇచ్చట సోమేశ్వర దేవాలయంలో, లింగం నీళ్ళలో వుంటుంది. నీళ్ళలో వున్న లింగాన్ని ఆనుకొని, గర్భాలయంలో ఒక పొడవైన నీడ పగలంతా ఒకచోట కనిపిస్తుంది. అందువల్ల ఇచ్చటి దేవునికి ఛాయా సోమేశ్వరుడు అని పేరు,

పురి - జగన్నాథం :

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జగన్నాథపురి క్షేత్రం. ఈ నగరాన్ని, పురి అంటారు. ఇది ఒరిస్సా రాష్ట్రంలో వుంది. కలకత్తాకు వెళ్లే రైల్వే లైనులో, ఖుర్దారోడ్ జంక్షన్‌వద్ద దిగి, పురికి, మరొక రైలు ఎక్కాలి. కాశీ రామేశ్వరాలతోపాటు సమానమైన ప్రాధాన్యతను పొందిన వైష్ణవ క్షేత్రం. కులభేదం పాటించకుండా, అన్ని కులాలవారూ సమానంగా ప్రసాదాన్ని స్వీకరించడం ఒక్క యీ క్షేత్రంలోనే జరుగుతున్నది.

భద్రాచలం :

'రామదాసు' అని ప్రసిద్ధిపొందిన కంచెర్ల గోపన్న కట్టించిన శ్రీరామాలయం వుంది. దేశంలో ప్రసిద్ధి పొందిన రామాలయం ఇదే. ప్రతి సంవత్సరమూ శ్రీరామనవమికి ఇక్కడ గొప్ప ఉత్సవం జరుగుతుంది. రాజమండ్రినుంచి పడవలో వెళ్ళవచ్చును.

భువనేశ్వర్ :

కాశీ తరువాత, ఉత్తరదేశంలో ప్రధానమయిన శివక్షేత్రము. ఓరిస్సా రాజధాని. ఇక్కడ సుమారు అయిదువందల పురాతన శివాలయాలు వున్నాయి. వాటిలో ముఖ్యమైనది "త్రిభువనేశ్వరుని" ఆలయం. ఈ దేవుని "లింగరాజ మహాదేవు"డని కూడా అంటారు. ఈ దేవాలయ గోపురం సుమారు 160 అడుగుల యెత్తు వుంటుంది. లోపల శివలింగం వల్లరాతితో చేయబడినది భూమిమీద ఎనిమిది అంగుళాల ఎత్తుమాత్రమే వుంటుంది. కాని, యీ లింగపు వ్యాసము, యెనిమిది అడుగులు వుంటుంది. చుట్టుకొలత సుమారు 60 అడుగులు వుంటుంది. ఈ నగరంలోనే ముక్తేశ్వర దేవాలయం వుంది. ఓడ్రశిల్ప ప్రజ్ఞకు యిది ప్రధాన కారాకాణమని అంటారు.

మధుర :

ప్రసిద్ధి పొందిన మీనాక్షీ దేవాలయం ఇక్కడే వుంది. మదరాసు రాష్ట్రంలోని ఒక జిల్లాకు ప్రధానస్థానం. మదరాసుకు 345 మైళ్ళ దూరంలో వుంది. 152 అడుగుల ఎత్తుగల ప్రధాన గోపురము కాక యింకా ఎనిమిది గోపురాలుగల, ఈ దేవాలయం 357 అడుగుల వెడల్పు 709 అడుగుల పొడవు. ఆదీకాక ఇచ్చట చూడవలసింది దేవాలయంలోని వెయ్యి స్తంభాల మండపము.

మధురాంతకం :

ఈ క్షేత్రం చెన్నపట్టణానికి 50 మైళ్ళ దూరంలో వుంది. ఇది శైవులకూ, వైష్ణవులకూ కూడా తీర్థం. ఇక్కడి దేవాలయంలో

శ్రీ కోదండరామస్వామి ఆలయం ప్రధానమైనది. రావణ వధానంతరం శ్రీరాముడు పుష్పక విమానంమీద అయోధ్యకు వెడుతూండగా— ఇక్కడవున్న 'జ్ఞానగిరి' అనే కొండ విమాన మార్గాన్ని ఆటంకపరిచే టంత యెత్తున పెరిగిందనీ, అప్పుడు ఇక్కడ వుండే విభాండకు డనే భక్తునికి తాను అయోధ్య వెళ్లేటప్పుడు తన దర్శనం యిచ్చి వెళతానన్న వాగ్దానం శ్రీరామునికి జ్ఞాపకం వచ్చి, ఆయన విమానం దిగి భక్తునికి దర్శనం యిచ్చి మరీ వెళ్లాడని స్థలపురాణం చెపుతుంది. ఆలయంలోని మూలవిరాట్ రూపంకూడా, విమానంలోంచి శ్రీరాముడు సీతా సమేతంగా క్రిందకు దిగుతూన్నట్లు వుంటుంది.

మహాబలిపురం :

ఇది మదరాసుకు దక్షిణంగా 30 మైళ్ళదూరంలో వుంది. మదరాసు నుంచి కారులో సరాసరి వెళ్ళవచ్చును. ఇక్కడ కొండరాతిలోనే చెక్కబడిన అయిదు రథాలున్నవి. కొండనూద చెక్కబడిన అనేక బొమ్మ లున్నాయి. రాతిలో చెక్కబడిన అయిదు రథాలను పంచపాండవులు అంటారు. ఒకప్పుడు మన దేశం నుంచి యితర దేశాలతో జరిగిన సముద్ర వ్యాపారానికి యిది ఒక కేంద్రంగా వుండేదని చెప్పడానికి, చరిత్రకారులు ఎన్నో నిదర్శనాలను పైకి తీశారు.

రామప్ప దేవాలయం :

వరంగల్ జిల్లాలో, వరంగల్‌కు 40 మైళ్ళ దూరంలో రామప్ప చెరువు ఒడ్డున వున్న, ఒక పురాతన శివాలయం. ఈ శివాలయంలోని శిల్పనైపుణ్యం అత్యద్భుతం.

రామేశ్వరం :

ఉత్తరదేశంలో కాశీ, దక్షిణదేశంలో రామేశ్వరం హిందువులకు ప్రధానమైన తీర్థాలు. శ్రీరామునిచే కట్టబడినదని ప్రఖ్యాతి పొందిన శివాలయం. 4,000 అడుగుల పొడవుగల మండపంతో దర్శనీయమైనది. మద్రాసునుంచి 410 మైళ్ళు.

లేపాక్షి :

అనంతపురం జిల్లాలో, హిందూపూర్‌కు తొమ్మిది మైళ్ళలో వుంది. విరూపన్న, వీరన్న నాయకులు కట్టించిన ప్రసిద్ధమైన వీరభద్రాలయం వుంది. ఈ కొండమీద పాపనాశేశ్వరాలయం రఘునాథాలయం కూడా వున్నాయి. ఏకశిలతో చెక్కబడిన పెద్ద వీరభద్ర విగ్రహము, ఆలయంలోని రంగుల బొమ్మల పనితనము చూచి తీరవలసిందే.

వరంగల్ :

హనుమకొండ, ఖాజీపేట, వరంగల్ అనే మూడు పట్టణాలు కలిసి ఒకే మునిసిపాలిటీ. వరంగల్ అనబడే ఓరుగల్లు, పూర్వం కాకతీయ సామ్రాజ్య రాజధాని. అచ్చట పాతకోట, వేయిస్తంభాల గుడి తప్పక చూడవలసినవి.

శ్రావణ బెలగొల :

మైసూరు రాష్ట్రంలో వుంది. ఇక్కడ జైనఋషి గోమఠేశ్వరుని శిలావిగ్రహం $57\frac{1}{2}$ అడుగుల ఎత్తుగలది ఉంది. ఆసియా ఖండంలో ఇంత గొప్ప శిలావిగ్రహం లేదు. పన్నెండు సంవత్సరాల కొకసారి ఈ విగ్రహానికి మహామస్తకాభిషేకం జరుగుతుంది. ఆ ఉత్సవానికి దేశంలోని అన్ని ప్రాంతాలనుంచీ జైనమతస్థులు వస్తారు.

శ్రీ కూర్మం :

శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం పట్టణానికి ఎనిమిది మైళ్ళ దూరంలో, సముద్రతీరాన వుంది. కూర్మావతారానికి దేవాలయంగల ప్రదేశం. భారతదేశంలో మరెచ్చటను కూర్మావతారానికి దేవాలయములేదు.

శ్రీ పెరుంబుదూర్ :

శ్రీ రామానుజాచార్యుల జన్మస్థలము, చెన్నపట్టణానికి 43 మైళ్ళ దూరంలో వుంది. ఇక్కడ నుంచి శిల్పంతో కట్టిన రామానుజాలయం

వుంది. ఇప్పటికీ భారతదేశంలోని అన్ని ప్రాంతాలనుంచి వైష్ణవ మతస్థులు ఇక్కడికి యాత్ర వస్తూవుంటారు.

శ్రీరంగం :

భారతదేశంలోని దేవాలయా లన్నిటిలోకి పెద్దది శ్రీరంగంలో వుంది. కావేరి నది పాయల మధ్య శ్రీరంగపట్టణం తిరుచినాపల్లికి రెండు మైళ్ళ దూరంలో వుంది. ఇచ్చటి దేవుడు శ్రీరంగనాథుడు. ఈ దేవాలయపు ప్రధాన గోపురము ఎత్తు 53 అడుగులు. గోపురము లన్నిటిమీద మంచి శిల్పనైపుణ్యం కనబడుతుంది.

శ్రీశైలం :

కర్నూలుజిల్లాలోని ప్రసిద్ధ శివక్షేత్రం. దేవుడు మల్లికార్జునుడు. కర్నూలునుంచి మార్కాపురం (15 మైళ్ళు) వెళ్లాలి. ఇక అక్కడినుంచి కొండ లెక్కడమే. పెద్ద చెరువు పదిమైళ్ళు. దారి కష్టం, ప్రయాణం ప్రయాస. అయినా శివరాత్రికి వేలకొలది భక్తులు వెడుతూనే వుంటారు. 1918 లో యీ కొండమీదికి రోడ్డు వేశారు. కొండపైకి బస్సులు వెడుతున్నాయి.

సింహాచలం :

వాల్తేరుకు 8 మైళ్ళలో వుంది. కొండమీద నృసింహాలయం, ఇచ్చటి దేవునికి సింహాద్రి అప్పన్న అని పేరు. సంవత్సరం పొడుగునా భక్తులు కానుకలను చెల్లించడానికి ఇక్కడికి వెడుతూనే వుంటారు.

హంపి :

జగత్ప్రసిద్ధి పొందిన ఆంధ్ర రాజధాని విజయనగర శిథిలాలుగల చోటు. దక్షిణ మధ్య రైల్వేలో, గుంతకల్లు - హుబ్లి సెక్షనులో హోస్పేట రగర దిగి, ఎనిమిది మైళ్ళు వెళ్ళాలి. తుంగభద్రానదీతీరాన పది చదరపు మైళ్ళ వైశాల్యం గల స్థానంలో, విజయనగర శిథిలాలను చూడ వచ్చును.

'లా' విషయములు

మనదేశంలో అమలులో వున్న 'లా' స్థూలంగానైనా ప్రతి వ్యక్తి తెలిసికొని వుండాలి. ఇది చాలా ముఖ్యం. 'లా' తెలియక తప్పు చేశానన్నంతమాత్రాన శిక్ష తప్పదు. అందువల్ల సాంఘిక జీవనంలో జన సామాన్యం ముఖ్యంగా తెలిసికోవలసిన కొన్ని విషయాలు క్రింద సూచింపబడినవి.

రశీదులు :

తెల్లవారి లేస్తే పదుకునేదాకా డబ్బు వ్యవహారాలతో నిమిత్తము లేకుండా ఎవరికీ జరగదు. ఒకరికి పైకం యిచ్చినప్పుడుగాని ఇంకొకరి నుండి పుచ్చుకున్నప్పుడుగాని రసీదులు వ్రాసుకోవడం ఉత్తమమైన పద్ధతి. జరిగిన లావాదేవీలకు ఇవి సాక్ష్యంగా ఉండడంవల్ల, లేనిపోని తగాదాలకు తావుండదు. ఈ రసీదులు ఒక ప్రత్యేకమైన విధంగా వుండాలనే నియమం లేదు. ఫలానావారు ఫలానా మొత్తం ఫలానా దానికిగాను యిచ్చినారు అనుక మట్టిందని వ్రాసి, సంతకముచేసి తారీఖు వేస్తే సరిపోతుంది. ఇరవై రూపాయలకు మించని పక్షంలో ఏలాంటి స్టాంపును అంటించనక్కరలేదు. ఆ మొత్తాన్ని మించినప్పుడు మాత్రం ఇరవైపైసల రెవిన్యూ చీటీని అంటించకపోతే ఆరసీదుకు విలువ వుండదు.

ప్రామిసరీ నోట్లు :

ఎవరో అదృష్టవంతులు తప్ప జనబాహుళ్యం అప్పులనిచ్చి పుచ్చుకోకుండా జీవయాత్ర సాగించలేరు. ఏ వ్యవహారమైనా నోటిమాటలతో కంటే వ్రాతమూలంగా నిర్వహించుకుంటే ఉభయులకు శ్రేయస్కరం. అందువల్ల ఫలానా తేదీన ఫలానా నేను ఫలానా వారిదగ్గర ఫలానా వడ్డీతో అయే అసలు ఫాయిదాలను వారు కోరినప్పుడు వారికిగాని వారి ఆర్డరుకుగాని ఇవ్వగలవాడను అని వ్రాసి పది పైసాల చీటి అంటించి దస్కతు చేయాలి. నోటు తాలూకు మొత్తం రు. 250 కి మించనట్లయితే ఒక పది పైసల రెవిన్యూ స్టాంపు సరిపోతుంది. రు. 250 నుంచి

రు. 1000 వరకు 15 పైసాల స్టాంపు. ఆపైన యెంత మొత్తాని కయినా 25 పైసల చీటి అతికిస్తే చాలు; అడిగినప్పుడు కాకుండా మారకపు (ఎక్స్‌చేంజ్) బిల్లు మాదిరి తీరుమానం చేయదలచిన నోట్లకు రెండు రూపాయల స్టాంపు వేయాలి. ప్రతి నోటుమీద ఇద్దరయినా సాక్షి సంతకాలు ఉంటే మంచిది. నోటు వ్రాసిన వ్యక్తి సాక్షుల ఎదుటనే సంతకం చేయాలి.

నోటు వ్రాయించుకున్నవారు, వ్రాసినవారికి తెలియపరచి ఎవరి కయినా నోటును ప్రతిఫలంకోసం ట్రాన్స్‌ఫర్ చేయవచ్చును. నోటు వ్రాసిన తేది లగాయతు, మూడేండ్లలోపుగా ఆ తాలూకు మొత్తాన్ని వసూలు చేసుకోవటమో లేక దావా వేయటమో జరగకపోతే ఆ నోటు కాలదోషము పట్టిపోతుంది. ఈ గడువు దాటేలోపల నోటు వ్రాసిన వారిచేత కొంత సొమ్ము చెల్లువేయించి వారిచేతనే నోటు వెనుక భాగం మీద ఆ విషయం వ్రాయించడమో లేక నోటును తిరిగి వ్రాయించు కోవడమో చేయవలసి యున్నది.

చెక్కులు :

పెద్ద మొత్తాలను ఇనుప పెట్టెలో పెట్టి పదిలపరచుకోవడము, ప్రామిసరీ నోటుమీద అప్పులివ్వడము వివేకమైన పనులు కావు. ఒక్కొక్కప్పుడు అసలుకే మోసం రావచ్చును. వడ్డి తక్కువ అయినప్పటికిని బ్యాంకిలో వేసుకుంటే మంచిది. బ్యాంకిలో అక్కౌంటు ఉన్నట్లయితే చేతిలో ఎక్కువ రొక్కం ఉంచుకోవలసిన అగత్యం ఉండదు. ఇవ్వవలసినవారికి చెక్కును వ్రాసియిస్తే సరిపోతుంది. ఈ చెక్కులలో పుచ్చుకొనేవారి పేరు, మొత్తం, తారీఖు, వ్రాసి బ్యాంకివారికి నమూనాగా ఇచ్చిన విధంగా సంతకం చేయాలి. అవి అన్యుల చేతిలో పడకుండా వుండడానికి క్రాస్ చేయవలసి ఉంటుంది. అంటే చెక్కుమీద ఎడమ వైపు పైభాగాన ఒకదానిక్రింద ఒకటిగా రెండు ఏటవాలు గీతలు వేసి, ఆ గీతలమధ్య "అండు కో" అని వ్రాయాలి. అప్పుడు యీ చెక్కు తాలూకు మొత్తము బ్యాంకీలలో అక్కౌంటు ఉన్నవారి పరంగా మాత్రమే ఇవ్వబడుతుంది. ఒకసారి చెక్కు పుట్టిన తరువాత ఎవ్వరికైనా

ట్రాన్స్‌ఫర్ చేయవచ్చును. ఆరుమాసాలలోపుగా సొమ్ము చేసుకోకపోతే చెక్కు రద్దు అవుతుంది. హుండీల విషయంకూడా యింతే. ఇవి వ్యాపారస్థులకు యెంతో ఉపయుక్తంగా ఉంటాయి. పొరుగూళ్ళవారికి ఈ బ్యాంకి హుండీల ద్వారా తక్కువ ఖర్చుతో ఎంత డబ్బునయినా సులభంగా పంపవచ్చును. చెక్కులపరంగా డబ్బు ఇచ్చినప్పుడు ఒకవేళ రసీదులు తీసుకోకపోయినా ప్రమాదం ఉండదు.

ఎగ్రిమెంట్లు :

వ్యాపారంలో గాని మరి యితర వ్యవహారాలలో గాని అనుకున్న ఒడంబడికలను లిఖితపూర్వకంగా నిర్ణయించుకుంటే ఉభయ పార్టీలకు మంచిది. సాధ్యమైనంతవరకు ఈ అగ్రిమెంట్లు లాయర్లచేత వ్రాయించుకొంటే న్యాయబద్ధంగాని అవకతవక షరతులకు అవకాశం ఉండదు. ప్రతిఫలశూన్యమైన కంట్రాక్టు అగ్రిమెంట్లు చెల్లవు. మోసంవల్ల, వత్తిడివల్ల, పొరబాటువల్ల ఏర్పడిన అగ్రిమెంట్లను రద్దుచేసుకోవచ్చును. సాధారణపు ఒడంబడికలను అమలులో వున్న రేటుప్రకారం స్టాంపు పేపరుమీద వ్రాసుకోవాలి.

పవర్ ఆఫ్ అటర్నీ :

ఒక ప్రత్యేక వ్యవహారాన్ని గాని లేక సర్వవిధ వ్యవహారాలను గాని తన తరఫున నిర్వహించడానికి ఒక వ్యక్తి మరొక వ్యక్తికి న్యాయబద్ధంగా అధికారం యివ్వవచ్చును. ఇది లిఖిత పూర్వకంగా జరగాలి. వీటిని పవర్ ఆఫ్ అటర్నీ అంటారు. ఒక ప్రత్యేక విషయాని కయితే స్పెషల్ పవర్. సర్వ విషయాలకయితే జనరల్ పవర్ పత్రాలను వ్రాయాలి. ఈ పత్రాలలో ఫలానా నేను ఫలానా వారికి నా తరఫున ఫలానా కార్యనిర్వహణకు అధికారం ఇచ్చుచున్నాను. కాబట్టి అందరు 'తెలుసుకోవలసినది' అని వ్రాసి, సంతకం చేసి, తారీఖు వేయాలి. సాక్షుల సంతకాలుకూడా అవసరం. ఈ పవరు పత్రాలు రిజిస్టరు చేయిస్తే యింకా మంచిది. ఈ పత్రాలను, అమలులో ఉన్న రేటు ప్రకారం స్టాంపు పత్రాలమీద వ్రాసుకోవాలి.

కౌళ్లు :

తెలుగు దేశంలో సాధారణంగా కొద్దో గొప్పో భూవసతి లేని వాళ్ళు అరుదు. స్వతంత్రంగా వ్యవసాయం చేసుకొనే వాళ్ళకంటే సాగును, ఇతరుల కిచ్చేవాళ్లే అధికంగా ఉంటారు. అటువంటప్పుడు రైతులవల్ల కౌలు వ్రాయించుకొనడము, రైతుకు భూస్వామి కబూలియత్ వ్రాసియివ్వటము ఆచారంగా ఉంటున్నది. ఈ రెండు పత్రాలలోను విషయాలు ఒకే విధంగా ఉంటాయి. ఉభయ పార్టీల పేర్లు, సాగుకు ఇచ్చిన పొలం విస్తీర్ణము, రైతు చెల్లించవలసిన ధాన్యము లేక పైకము, పరిమితికాలం మొదలయిన షరతులను ఉదహరించాలి. సాక్షి సంతకాలు కూడ అవసరం. ఈ పత్రాలను ఉచిత మైన స్టాంపులు పెట్టి రిజిస్టరు చేస్తే మంచిది. సంవత్సరానికి మించిన కాళ్ళ సందర్భంలో తప్పకుండా రిజిస్టరు చేయడం అవసరం.

ఇదేవిధంగా నివేశన స్థలాలనుగాని ఇండ్లనుగాని అద్దెకు పుచ్చుకొన్నప్పుడు లీజు పత్రాలు వ్రాసుకోవటం శ్రేయస్కరమయిన పద్ధతి. అద్దె మొత్తాన్నిబట్టి విలువగల స్టాంపు కాగితంమీద వ్రాసి రిజిస్టరు చేయించుకోవాలి. ఎప్పటికప్పుడు అద్దె రశీదులను తీసుకొని భద్రపరుచుకోవలసి ఉంటుంది.

క్రయ విక్రయాలు :

చరాస్తులను విక్రయించినప్పుడు వ్రాత కోతలు అవసరం లేదు; ప్రతిఫలం పుచ్చుకొని స్వాధీనం చెయ్యగానే అవ్వి హక్కులు కొన్న వారికి సంక్రమించగలవు. కొనుక్కొన్న వాళ్లు రశీదులు పుచ్చుకొనడం ఉత్తమం. విలువయిన వస్తువుల అమ్మకం లిఖిత పూర్వకంగా జరిగితే మంచిది. సిరాసి అమ్మకం విషయంలో నూరు రూపాయలకు తక్కువగా ఉండేటట్లయితే పత్రాన్ని రిజిస్టరు చేయనక్కరలేదు. స్వాధీనం చేస్తే సరిపోతుంది. ఆ స్తి విలువ అంతకు మించినట్లయితే దస్తావేజును వ్రాయించి రిజిస్టరు చేయించాలి. లేకపోతే చెల్లదు.

స్థిరచరాస్తులను కొనుక్కొనేటప్పుడు, ప్రతిఫలం అప్పుడే చెల్లించి రిజిస్టరు చేయించుకోడానికి వీలు కానప్పుడు క్రయపు ఆగ్రిమెంటును

వ్రాసుకుంటేనే మంచిది. ఆస్తి వివరాలను ధరను, ఉభయుల పేర్లను ఇచ్చిన బయానాను, రిజిస్టరుచేసే గడువును, ఆ విధంగా జరగకపోతే జరగవలసిన నిర్ణయాన్ని ఈ అగ్రిమెంటులో వ్రాసుకోవాలి. పెట్టుకున్న గడువు దాటిపోకమునుపే లాయరుచేత దస్తావేజును వ్రాయించి రిజిస్ట్రారు సమక్షంలో పెకం చెలించి రిజిస్టరు చేయించితే మంచిది. ఆస్తి కొనుక్కొనే ముందు ఆ అమ్మేవానికి ఆస్తిమీద సర్వహక్కులు కలవా లేవా అని విచారించాలి. పూర్వపు దస్తావేజులను పరిశీలించడమే గాక పన్నెండు సంవత్సరాలలోపుగ జరిగిన అన్యాక్రాంతాలను దృష్టపరచే ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేటును కూడా తెప్పించి చూసుకోవాలి; ఆ సమయంలో అడ్డెకుగాని కాలుకుగాని పుచ్చుకున్న వారి స్వాధీనంలో ఆస్తి ఉన్నట్లయితే వారిచేత కొన్నవారి హక్కులను లిఖిత పూర్వకంగా ఒప్పందం చేయించాలి.

తాకట్లు:

ఆధారం లేకుండా సులభంగా అప్పు పుట్టదు. కాబట్టి స్థిరచరాస్తుల తాకట్లు అమలులోనికి వచ్చినాయి. వస్తువులను కుదువ పెట్టినప్పుడు అందుకు సాక్ష్యంగా తాకట్టు పెట్టుకున్నవారి దగ్గరనుంచి పూర్తి వివరాలతో రసీదులు పుచ్చుకోవాలి. స్థిరాస్తి తాకట్లు అనేక విధాలుగా ఉంటాయి. అన్నివిధాల తాకట్లలో ఆస్తి దస్తావేజులు రిజిస్టరు చేయించుకోవటం అవసరం. సామాన్యపు తాకట్టులో ఆస్తి తాకట్టు పెట్టినవాడి స్వాధీనంలో ఉంటుంది. తాకట్టు గడువు లోపున అప్పును చెల్లించి తాకట్టు రద్దుచేయని పక్షంలో దావా వేయవలసి ఉంటుంది. స్వాధీనపు తనఖాలో ఆస్తిని అప్పు యిచ్చినవాడికి స్వాధీనము చేయవలసి ఉంటుంది. గడువులోపుగా ఆస్తిమీద వచ్చే అయివేజులవల్లగాని, రొక్కపూర్వకంగా గాని అప్పు అసలు ఫాయిదాలను చెల్లుచేయుగా ఆస్తి తిరిగి స్వాధీనమవుతుంది. ఈ తాకట్టు దస్తావేజును గూడ రిజిస్టరు చేయించాలి. రాజధాని నగరాలలో మాత్రమే ఆస్తి తాలూకు పెటిల్ పత్రాలను తాకట్టు పెట్టి అప్పు తీసుకోవచ్చును. ఆస్తి ఎక్కడా ఉన్నా పట్టింపులేదు. పత్రాలను మాత్రము నగరంలో స్వాధీనంచేస్తే ఈ

విధమైన తాకట్టును ఖరారు చేసుకోవచ్చును. పన్నెండేళ్లు దాటితే తాకట్లు కాలదోషం పట్టగలవు.

భాగస్తులు :

వ్యాపారంలో ఒక్కొక్కప్పుడు భాగస్తులను తీసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. అటువంటి సందర్భంలో ఎంతటి ఆప్తులయినా స్నేహితులయినా వ్యాపారరీత్యా పార్టనర్‌షిప్ అగ్రిమెంటును ప్రాసి రిజిస్టరు చేయించుకుంటే అంత్యనిష్ఠురం ఉండదు. అదీకాక రిజిస్టరు చేయించక పోయినట్లయితే కొన్ని సాధక బాధకాలుంటాయి. ఈ భాగస్వాములు ఇరిరులమీద కోర్టు వ్యవహారాలు జరుపడానికి వీలుండదు. ఆపైన భాగస్వాముల మధ్య తగాదాలు వచ్చినప్పుడుకూడ అనేక ఆటంకాలు సంభవిస్తాయి. మైనర్లతో భాగస్వామికం ప్రమాదమైనది. ఒక వ్యవహారంకోసం ఏర్పడిన భాగస్వామికం ఆ వ్యవహారం పూర్తికాగానే రద్దు అవుతుంది. కాలపరిమితి పెట్టుకున్న భాగస్వామికం గడువు దాటగానే రద్దు అవుతుంది. మిగతా భాగస్వామికాలలో ఏ ఒక భాగస్వామి అయినా తక్కినవారికి నోటీసు ఇచ్చి భాగస్వామికాన్ని రద్దు చేయవచ్చును. అందరు భాగస్వాముల సమ్మతిమీద ఏ విధమైన భాగస్వామికమైనను విచ్ఛిన్నం కాగలదు. భాగస్వామికం అమలులో ఉన్నంతవరకు వ్యవహార నిర్వహణలో ప్రతి భాగస్వామి చర్యకు తక్కిన భాగస్తులు బద్ధులవుతారు.

హామీలు :

ఒకరికిగాను మరొకరు హామీయిచ్చి బాధ్యత తీసికొనటం ప్రమాదకరమైన విషయం. ఎంతో జాగ్రత్తతో సంచరించాలి. హామీ యిచ్చినవాడికి అసలు బాధ్యస్తుడితోపాటు సమాన బాధ్యత ఉంటుంది. అసలు బాధ్యస్తుడిమీద ముందుగా చర్య తీసుకోమని కోరటానికి వీలుండదు. వ్యక్తిగతంగాగాని ఆస్తులతోగాని హామీ ఉండడం ప్రమాదకరం.

నష్ట పరిహారాలు :

ప్రతి వ్యక్తికీ స్వతస్సిద్ధంగా అనేక హక్కులుంటాయి. ఈ హక్కులు వ్యక్తిగతంగానైనా ఉండవచ్చును. స్వేచ్ఛ నరికట్టినప్పుడు గాని, శరీరానికో మనస్సుకో బాధ కలిగినప్పుడుగాని, గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగినప్పుడు ఆస్తిపాస్తుల స్వాధీనానుభవాలను నిరోధించినప్పుడుకాని, అందుకు కారకులైనవారినుంచి కోర్టులద్వారా నష్టపరిహారాలు పుచ్చుకోవచ్చును. చేసుకున్న ఒడంబడికలకు వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడుగూడ పరిహారాలు కోరవచ్చును. ఈ విషయంలో తెలియకపోవడంవల్ల నైతేనేమి ఉపేక్షవల్ల నైతేనేమి అనేకులు శ్రద్ధ వహించక తమ హక్కులను నిలబెట్టుకోటానికి ప్రయత్నించరు.

నేరాలు :

క్రమ పరిపాలనకోసం కొన్ని చర్యలను ప్రభుత్వం నేరాలుగా పరిగణించి 'లా' ప్రకారం దండిస్తుంది. ప్రభుత్వ నిర్వహణకు ప్రతిబంధకాలయినవి, దేశంలో శాంతికి భంగకరములయినవి, నైతికంగా హేయములైనవి, ప్రజలకు దేహరీత్యాగాని మానసికంగాగాని బాధాకరములయినవి, ఆస్తిపాస్తుల పైగల హక్కులకు ప్రమాదకరములయినవి మొదలైన కృత్యాలు నిషేధించబడినవి. వీటి కారకులను న్యాయస్థానాలు విచారణచేసి నేరం రుజువయిన పక్షంలో జుల్మానా వల్లగాని, ఖైదులవల్లగాని, లేక రెంటివల్లగాని శిక్షిస్తాయి. నేరం చేసినవాళ్లేకాక అందుకు సహాయకులు ప్రేరేపకులు గూడా దండించబడుతారు. రాజద్రోహం, నోట్లను తయారుచేయుట, అవినీతిపనులు, దొంగతనం, ఘాత పరచుట, హత్య, మానభంగం చేయటం మొదలైనవి, ఈ తరగతి క్రిందికి వస్తాయి. ఇలాంటివి జరగకుండా చూసేందుకు పోలీసుశాఖవారికే గాక ప్రజలకు కూడా కొంత అధికారం ఉన్నది. అయితే నేరస్తులను విచారణచేసి శిక్షించే అధికారం ప్రభుత్వానికి మాత్రమే వుంటుంది. ఈ బాధ్యతను ప్రజలు నిర్వహించటానికి ఎంతమాత్రము వీలులేదు. ఈ సందర్భంలో నేర నిరూపణకోసం వ్యక్తులను పోలీసువారు హింసించటానికి హక్కులేదు.

కోర్టు ధిక్కారము :

న్యాయస్థానాలను ధిక్కరించడం నేరమవుతుంది. కోర్టువారి ఆజ్ఞలను ఉత్తరువులను ఉల్లంఘించకూడదు. ఏదైనా కోర్టులో విచారణలో ఉన్న విషయాలను విమర్శించకూడదు. న్యాయాధిపతులను అధికారరీత్యా తూలనాడగూడదు. ఆ విధంగా చేస్తే జుల్మానావల్లగాని ఖైదువల్లగాని దండించబడుతారు. పౌరుల హక్కులను కాపాడేవి న్యాయస్థానాలు. న్యాయమూర్తుల దృష్టిలో తారతమ్యాలకుగాని, ముఖమాటానికిగాని, ఆదరాభిమానాలకుగాని తావులేదు.

బాధ్యతలు :

సంఘం మేలుకోసం ప్రజలు పౌరసత్వ విధులను నిర్వహించవలసి వుంటుంది. నేరాలను గురించి నేరస్థులను గురించి తెలిసిన విషయాలను ప్రభుత్వోద్యోగులకు తెలియచేయాలి. కుటుంబంలో జనన మరణాలు సంభవించినప్పుడు, మనూచికాది అంటువ్యాధులు తటస్థించినపుడు అధికారులకు ఎరుకపరచాలి. సకాలంలో టీకాలు వేయించడం, పరిసరాలను మాలిన్యం చేయకుండా ఉండడం, గృహనిర్మాణ విషయాలలో ముందుగా అధికారుల అనుమతి పొందడం, చెల్లించవలసిన పన్నులను సకాలంలో చెల్లించడం మొదలైనవి పౌరసత్వపు విధులు. వీటిని ఉల్లంఘిస్తే శిక్షకు పాల్పడవలసి వస్తుంది.

తనకుగాని తనవారికిగాని సంబంధించిన ఉత్తరాలను ఉచితంగాగాని, ఫలాపేక్షతోగాని గ్రామాంతరాలకు చేరవేయటం నేరమవుతుంది. కవర్లలో డబ్బును పంపినాకూడా అంతే. రిజిస్టరు చేయకుండా పంపిన వస్తువులుగాని, ఉత్తరాలుగాని పోయినప్పుడు పోస్టువాళ్లు నష్టానికి బాధ్యులుకారు. డబ్బును కవర్లలో పెట్టి పంపినప్పుడు ఇన్సూర్యరు చేయాలి. అధికారం పొందకుండా ఒకరి తపాలాను మరొకరు తీసుకోకూడదు. రేడియోలు వున్నవాళ్లు లైసెన్సు రుసుములను పోస్టాఫీసుకు చెల్లించకపోతే జుల్మానా పడుతుంది.

ఇవిగాక మనం ముఖ్యంగా గమనించవలసిన చట్ట నిబంధనలు ఏమిటంటే :

ఆంధ్ర ప్రభుత్వపు షాపులు వగయిరాల చట్టప్రకారం కొన్ని నిబంధనలు అనుసరించవలసి వుంటుంది. షాపులు, దుకాణాలు, హోటళ్లు మొదలయినవి వారానికి తప్పనిసరిగా ఒకనాడు మూసి ఉండాలి. పని రోజుకు ఎనిమిది గంటలకు మించకూడదు. నాలుగేసి గంటల కొకసారి ఒక గంటసేపు విరామం ఇచ్చితీరాలి. పధ్నాలుగేళ్లు నిండని పిల్లవాళ్ళను పనికి నియోగించకూడదు: ఏడాది పనిచేసేవాళ్ళకు జీతంతో సెలవులు యివ్వాలి. ఈ నిబంధనలు ధిక్కరిస్తే శిక్షకు పాత్రులవుతారు.

వసతిగృహముల చట్టప్రకారం ఇంటి భాగమందు అద్దెకు వున్న వారిని నిష్కారణంగా వెళ్ళగొట్టేందుకు వీలులేదు. అనుకున్న తేదికి సక్రమంగా అద్దె నిచ్చినంతవరకు ఖాళీచేయమనడానికి వీలులేదు. ఇష్టం వచ్చినట్లు బాడుగలు హెచ్చించకూడదు. ఆ విధంగా పెంచితే రెంట్ కంట్రోలు ఆఫిసరుకు పిటిషన్ పెట్టి సక్రమమైన అద్దె నిర్ణయించమని అద్దెకున్నవాళ్లు కోరవచ్చును. ఇంటి భాగమందు కొన్ని సందర్భాలలో అద్దెకున్నవారిని అద్దె కంట్రోలర్ ద్వారా ఖాళీ చెయ్యమని కోరవచ్చును. సక్రమంగా అద్దె ఇవ్వనప్పుడు, భాగమందు అనుమతిలేక యింటినిగాని ఇంటిభాగాన్నిగాని ఇతరులకు అద్దెకిచ్చినప్పుడు, అనుకున్నదానికి విరుద్ధంగా ఇంటిని వినియోగించినప్పుడు, భాగమందు కాపురం వుండేందుకు వేరే స్వంత ఇల్లు లేనప్పుడు, అద్దెకున్న వారిని వెళ్ళగొట్టవచ్చును. ఇల్లు ఖాళీ కాగానే కంట్రోలరుకు వెంటనే తెలియజేయవలసి వుంటుంది. అందుకు భిన్నంగా నడిచినవారు జుల్మానాకు పాత్రులవుతారు.

విల్ నామా :

మైనారిటీ వెళ్ళి మతి తిన్నగా వున్న వ్యక్తి తనకు సంపూర్ణ హక్కున్న సిరిచరాస్తులను తన తదనంతరం సంక్రమించవలసిన విధానాన్ని విల్ నామాద్వారా నిర్ణయించవచ్చును. ఆ వ్యక్తి జీవితకాలంలో విల్ నామా అమలులోనికి రావటానికి వీలులేదు. అందువల్ల మరణించే

లోపుగా ఎన్ని విల్ నామాలైనా ఒకొక్కప్పుడు వ్రాయవచ్చును. కాని, తేదినిబట్టి చివర వ్రాసిన వీలునామాయే లా ప్రకారం చెల్లుతుంది. వీలునామాను తాను వ్రాసికాని, మరొకరిచేత వ్రాయించిగాని కనీసం ఇద్దరు సాక్షుల సమక్షంలో సంతకం చేయాలి. అప్పుడే సాక్షులు కూడా దస్కతులు పెట్టాలి. ఉత్తగోత్రా ఈ విల్ నామావల్ల లాభం పొందే వాళ్ళు సాక్షులుగా వుండేందుకు పనికిరారు. విల్ నామా పత్రాన్ని రిజిస్టరు చేయవలసిన అగత్యంలేదు. కాని, చేస్తే మంచిది.

స్వార్జితమైన స్థిరాస్తులను అప్రతిబంధకమైన సర్వహక్కులూ వున్న వ్యక్తి తన యిష్టం వచ్చినవారికి ఉచితంగా యిచ్చివేయవచ్చును. చరాస్తుల విషయంలో లిఖితపూర్వకమైన పత్రం అవసరంలేదు. ఇచ్చివేస్తున్న ఉద్దేశాన్ని వెల్లడించి ఆస్తిని స్వాధీనపరిస్తే సరిపోతుంది. పత్రం వ్రాసుకుంటే మాత్రం రిజిస్టరు చేయించి ఆస్తిని స్వాధీనం చేయాలి. మోసం, బారబాటు మొదలైన కారణాలవల్ల తప్ప ఇచ్చిన దానాన్ని సాధారణంగా ఉపసంహరించుకోడానికి వీలులేదు.

భీమా :

భీమా చేసుకునే ఆచారం దేశమంతటా వ్యాపించింది. భీమా అనేకవిధాలు. జీవిత భీమా చేస్తున్నప్పుడు పాలసీ ఫారంలో అడిగిన అన్ని విషయాలను యథార్థంగాను స్పష్టంగాను దాచకుండాను తెలియ చేయట మవసరం. అలా తెలియచెయ్యకపోతే పాలసీపాకానికి వచ్చినప్పుడు ఇన్సూరెన్సు ఆఫీసులు డబ్బు ఇచ్చేందుకు నిరాకరిస్తాయి. అందువల్ల అనేకులు కష్టపడుతున్నారు. పాలసీని ఎవరికి సంక్రమించేట్లు నిర్ణయించుకున్నారో వారి పేరును ఉదహరించి అధికారులు గుర్తించేట్లు చూడాలి. లేకపోతే పాలసీదారుని మరణానంతరం తగాదాలు వచ్చి వారసత్వపు సర్టిఫికేట్ కోసం కోర్టుకు పోలసివస్తుంది.

స్త్రీ పురుషులకు పదెనిమిదేండ్లు నిండేవరకు మైనారిటీ ఉంటుంది. కోర్టు ఆఫ్ వార్డ్సు అధీనంలో వున్నవారు ఇరవైఒక్క సంవత్సరం నిండితే గాని మేజర్ కారు. మైనర్లకు గార్డియన్ తండ్రి. తండ్రి లేక

పోతే తల్లి గార్డియనవుతుంది. భార్యకు భర్త గార్డియన్. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఈ అధికారాన్ని కోర్టులే చలాయించుతాయి.

సలహా :

దేశంలో అమలులోవున్న న్యాయ విధానాన్ని సమగ్రంగా ఇక్కడ విశదీకరించడానికి అవకాశంలేదు. కాబట్టి కొన్ని ముఖ్య విషయాలుమాత్రమే సూచించడమైనది; సందర్భాన్నిబట్టి అవసరమైనప్పుడల్లా న్యాయవాదుల సలహాలను తీసికొనటం మంచిది. కోరుచుట్టూ తిరిగేవారి సహాయంతో వ్యవహారాలను చక్కబెట్టుకోవాలని చూస్తే కోర్టుపాలు కాక తప్పదు. దీర్ఘసోగి వైద్యుడే కావచ్చును. అంతమాత్రాన బ్రతుకాశించినవారు ఎవ్వరూ అలాంటివాడిచేత వైద్యం చేయించుకోరు. అదే విధంగా కోర్టు వ్యవహారాలతో కొద్దో గొప్పో పరిచయంవున్న వ్యక్తులకు స్వంత వ్యవహారాలను వప్పగించకూడదు. అవకాశం దొరికినప్పుడల్లా లేని పోని పేచీలు కల్పించి దాని ఫలితంగా తయారయ్యే తగాదాలవల్ల జీవనోపాధిని సంపాదించేవాళ్లు ప్రతిగ్రామంలోను వుంటారు. వీళ్ళను సంప్రదించి వారి సలహాలను తీసుకోవడం కేవలం అవివేకమైన పని. పత్రాలను దస్తావేజులను వీరిచేత వ్రాయించినట్లయితే తెలిసిచేసేవి తెలియకచేసేవి అనేక అవకతవకలు ఏర్పడక తప్పదు. అంతేగాక ఒక్కొక్కప్పుడు ఇలాంటి వ్యక్తులు ఉభయపార్టీలకు ఒకే విషయంలో స్వలాభంకోసం సలహాలను ఇచ్చి అనవసరపు చిక్కులను తెచ్చి పెడతారు. అందువల్ల వీలైనంత వరకు వీరితో ఏ ప్రమేయమూ పెట్టుకోకుండా వుండడం మంచిది.

మధ్యవర్తిత్వం :

పట్టుదలకోసం కోర్టులకు ఎక్కడంవల్ల వీలాంటిలాభమూ వుండదు. డబ్బుతోపాటు కూడుకుని వుండేది కోర్టు వ్యవహారం. సాధారణంగా అనేక సందర్భాలలో వ్యాజ్యాలు గెలిచినా ఓడినా పర్యవసానము ఒకటిగానే పరిణమిస్తుంది. సాధ్యమైనంతవరకు, అంకురించిన తగాదాలను సంప్రదింపులతో అణచివేయటం శ్రేయస్కరం. ఈ విధంగా సమాధానం కుదరకపోతే యోగ్యులైన పెద్ద మనుష్యులను మధ్యవర్తులుగా నియమించి పరిష్కారం చేసుకోవటం మంచిది. ఉభయ పార్టీల అంగీకారంమీద మధ్య

వర్తులు ఏ పరిష్కారాన్ని అయినా తీర్చవచ్చును. వారు లిఖితపూర్వకంగా ఇచ్చిన తీర్పును కోర్టులు ఆమోదించి డిక్రీ ఇవ్వగలవు. ఈ మధ్యవర్తిత్వానికి ఒప్పుకొన్న రెండుపక్షాలవారు, ఈ డిక్రీకి బద్ధులవుతారు. సంప్రదింపులవల్ల పరిష్కారం కాని సందర్భాల్లో తప్ప కోర్టులకు ఎక్కవలసిన అవసరం వుండకూడదు. 'లా' కు సంబంధించిన ప్రతి వ్యవహారంలోను ఎప్పటికప్పుడు న్యాయవాదుల సలహాలను పొందటం ఉచిత మైన పద్ధతి.

వివాహాలు :

18 ఏండ్లలోపు పురుషుడు, 15 ఏండ్లలోపు బాలికలు పెండ్లి చేసుకొనకూడదు. భార్య జీవించివుండగా పురుషుడు మరొక స్త్రీని న్యాయబద్ధంగా పెండ్లాడడానికి వీలులేదు. రెండవ వివాహము చెల్లక పోగా భర్త శిక్షార్హుడు కాగలడు. వర్ణాంతర వివాహాలు చేసుకోదలచిన వారు రిజిస్టరు వివాహం చేసుకుంటే మంచిది. వితంతువులు న్యాయబద్ధంగా వివాహం చేసుకోవచ్చు. భర్త సరిగా చూడక బాధలుపెట్టు సందర్భంలో, భార్య వేరే వుండి మనోవర్తి కోరవచ్చును. కొత్తగా చేయబడిన చట్టాన్ని అనుసరించి ఇకముందు విడాకుల అవకాశం ఏర్పడింది. అవినీతి, అంటువ్యాధులు మొదలయిన కారణాలవల్ల వివాహ విచ్ఛిన్నం కోర్టుద్వారా మాత్రమే జరుగవలసి యున్నది.

ఇటీవలివరకు న్యాయవిధానం దేశమంతటా ఒకేవిధంగా అమలు జరుగడం లేదు. బంగాళాదేశంలో దాయభాగ విధానం, బొంబాయి, మదరాసు రాష్ట్రంలో మితాక్షరసూత్రం, ఇతర ప్రాంతాలలో మయూఖాది సూత్రాలు అనుసరణలో వున్నవి. భారతదేశం మొత్తంమీద హిందువులకు సంబంధించినంతవరకూ ఒకే న్యాయవిధానం వుండడం అవసరమని ప్రభుత్వం నిశ్చయించి 'హిందూ లా కోడ్' ఒకదానిని ప్రముఖులైనవారిచేత తయారు చేయించినది. ఈ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. చట్టం అమలులోకి వచ్చింది. ఈ కోడ్ ప్రకారం ఇదివరకు అమలులోవున్న న్యాయవిధానం చాలవరకు మారిపోయింది. తండ్రి మరణానంతరం విల్ నామా ఏదీ లేనియెడల ఆస్తిని సన్నిహిత వారసులు పంచుకుంటారు; కుమారులతోపాటు తల్లికి, కుమార్తెలకుకూడా ఆస్తిలో భాగం పంచి ఇవ్వాలి.

భారత దేశము

ఆసియా ఖండంలోని పెద్ద భూభాగాలలో ఒకటి భరతఖండం అని పిలువబడే భూభాగం. రష్యా మినహాగా యూరప్ ఖండపు అంతటి వైశాల్యం ఎంతో, భరతఖండపు వైశాల్యంకూడా దాదాపు అంతే.

1947 ఆగస్టు 15 వ తేదివరకు భరతఖండం అంతా ఏకదేశంగానే పరిగణింపబడేది. బ్రిటిషువారి పరిపాలనలో ఒకే కేంద్ర ప్రభుత్వపు పరిపాలనలోనే వుండి, కాని 1947 ఆగస్టు 15 న రాజకీయంగా స్వాతంత్ర్యం చేకూరడంతోపాటు, భరతఖండం ఇండియా, పాకిస్తాన్ అనే పేర్లతో రెండు దేశాలయింది. ఇండియాకు 'భారత్' అని దేశీయ నామం. నేడు భారతదేశం అంటే పాకిస్తాన్ పోగా మిగిలిన భరత ఖండంలోని భూభాగం అన్నమాట.

భౌతిక రూపం

ఇండియాను భౌతిక స్వరూపంలో మూడు భాగాలుగా విభజింప వచ్చును. హిమాలయ పర్వతభూమి, గంగానదీ ప్రాంత పల్లపుభూమి, దక్కన్ పీఠభూమి.

హిమాలయ పర్వతభూమి ప్రాంతాలలో పెద్ద అడవులు, ఖనిజ సంపదా వున్నాయి.

గంగాతీర పల్లపుభూమి సుమారు 3,000,000 చదరపు మైళ్ళ ప్రాంతం, చాలా సారవంత మైనది.

ఉత్తర ఇండియాలోని ప్రధానమయిన నదులు: గంగ, యమున, బ్రహ్మపుత్ర, మహానది, నర్మద, తపతి.

దక్షిణ ఇండియాలోని ప్రధానమయిన నదులు: కృష్ణ, గోదావరి, కావేరి, పెన్న.

భారతదేశపు సముద్రతీరం మొత్తం 8,000 మైళ్ళ పొడవు.

భూకంపములు

ఇండియాలో గత రెండు వందల సంవత్సరాలలోనూ నాలుగు దారుణమయిన భూకంపములు జరిగినవి. వాటి వివరాలు ఇవి:

1737: కలకత్తా: సుమారు 3 లక్షలమంది ప్రజలు చనిపోయారు. (1737 అక్టోబరు 11).

1934: బీహార్: సుమారు 10,000 మంది చనిపోయారు, (1934 జనవరి 15).

1935: క్వెట్టా: సుమారు 60,000 మంది ప్రజలు చనిపోయారు. (1935 మే 31).

1950: అసాం: సుమారు 1,000 మంది చనిపోయారు, (1950 ఆగస్టు 15).

వైశాల్యం

భారతదేశపు వైశాల్యం 32,87,131 చదరపు కిలోమీటర్లు, తూర్పునుంచి పడమరకు గరిష్ఠదూరము 2,000 మైళ్ళు; ఉత్తరము నుంచి దక్షిణానికి గరిష్ఠదూరం 2,000 మైళ్ళు.

భారతదేశం ఒకే కేంద్ర ప్రభుత్వపు అధీనంలో వుంది.

భారతదేశం విస్తారంగా పల్లెటూళ్ళ దేశం. గత 70 సంవత్సరాల నుంచి పట్టణాలు, కొంచెం కొంచెంగా పెరుగుతున్నాయి. అయితే దేశంలోకల్లా మరీ పెద్ద పట్టణాలు అయిదు. కలకత్తా, బొంబాయి, మదరాసు, ఢిల్లీ, హైదరాబాదు.

ఇండియా రాష్ట్రాల వైశాల్యం: చ. కిలోమీటర్లలో.

అండమాన్, నికోబార్ దీవులు 8,293: అరుణాచల ప్రదేశ్, 83,578; ఆంధ్రప్రదేశ్, 2,76,754; అస్సాం, 73,523; ఉత్తరప్రదేశ్, 294,413; ఒరిస్సా, 155,842; కాశ్మీర్, 222,236; (పాకిస్తాన్ ఆక్రమ

ణాలోవున్న 84,112 కి.మీ.తో); కేరళ, 38,864; గుజరాత్, 195,984; గోవా, 3,813; చండీఘర్, 114; ఢిల్లీ, 1,483; తమిళనాడు, 130,069; త్రిపుర, 10,477; నాగభూమి, 16.527; నాగర్ హవేలి, దాద్రా, 491; పంజాబ్, 50,362; పశ్చిమబెంగాల్, 87,853; పుదుచ్చేరి, 480; బీహార్, 173,876; మణిపూర్, 22,356; మధ్యప్రదేశ్, 442,841; మహారాష్ట్ర, 307,762; మిజోరాం, 21,087; మేఘాలయ, 22,489; కర్ణాటక, 191,773; రాజస్తాన్, 342,214, లక్ష దీవులు, 32; సిక్కిం, 7,298; హర్యానా, 44,222; హిమాచల ప్రదేశ్, 55,673; దేశం మొత్తం వైశాల్యం, 32,87,131 చ. కి. మీ.

వైశాల్యం ప్రకారం దేశంలోని రాష్ట్రాలు ఈ క్రింది వరుసలో పరిగణనకు వస్తాయి. 1. మధ్యప్రదేశ్; 2. రాజస్తాన్; 3. మహారాష్ట్ర; 4. ఉత్తర ప్రదేశ్; 5. ఆంధ్ర పదేశ్; 6. కాశ్మీర్; 7. కర్ణాటక; 8. గుజరాత్; 9. బీహార్; 10. ఒరిస్సా: 11. తమిళనాడు; 12. పశ్చిమ బెంగాల్; 13. ఆసాం; 14. పంజాబ్; 15. హర్యానా; 16. కేరళ.

ప్రజలు—జాతులు

పూర్వ కాలంలో భారతదేశంలో ద్రావిడ ఆర్యజాతులు ప్రత్యేకంగా వున్నప్పటికీ, క్రమేణా ఈ రెండు జాతులు కలియడం, ఆ తరువాత మంగోలియన్ జాతికూడా ఇండియాలో ప్రవేశించి, ఇండియాలోని తక్కిన జాతులతో కలియడమూ జరిగింది. జాతి సమ్మేళనం బాగా జరిగిపోయిన తరువాత వర్ణ వ్యవస్థ ఏర్పడింది. అందువల్లనే ఆర్య సంప్రదాయం ప్రధానంగా అవలంబించే బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర కులాలలో ద్రావిడ జాతి చిహ్నములుగల వ్యక్తులూ, ప్రథమంలో ద్రావిడజాతికి చెందిన పంచములలో ఆర్యజాతి చిహ్నములుగల వ్యక్తులూ, ఈ ఉభయులలోనూ, ముఖ్యంగా ఆసాం, బెంగాల్, ఒరిస్సాలలో మంగోలియన్ జాతి చిహ్నముగల వ్యక్తులూ స్పష్టంగా కనిపిస్తూ

వున్నారు. అందుచేత భారతదేశంలో యీనాడు ప్రత్యేక జాతుల ప్రజలు నివసిస్తున్నారని ఏ ప్రాంతాలలోని ప్రజలనూ వేరుగా నిర్దేశించడానికి వీలులేదు. నేడు భారతదేశంలో ఉన్న ప్రజలు, వివిధ జాతుల సమ్మేళనంవల్ల ఏర్పడిన భారతజాతి.

ఈ భారతజాతిలో పురాణ కాలంలో వర్ణవ్యవస్థ ఏర్పడి, ఐదు ప్రధాన కులాలు సిరపడిపోయినవి. ప్రస్తుతం యీ కులభేదం క్రమంగా తొలగిపోతున్నది. ఏక జాతి, ఏక కులం గల భారత ప్రజావ్యవస్థ క్రమముగా పరిణామం పొందక పోదు.

జనాభా

దేశపు మొత్తపు జనాభా

1971 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశంలోని జనాభా మొత్తం, 54,79,19,809. వీరిలో పురుషులు: 28,39,36,614; స్త్రీలు: 26,40,13,195.

జనాభా పెరుగుదల:

గత 70 సంవత్సరాలలోను 8 సార్లు జనాభా లెక్కలు తీయబడినవి. వాటినిబట్టి, జనాభా పెరుగుదల వివరాలివి:

1901: 238,337,313	1941: 318,539,060
1911: 252,005,470	1951: 360,959,365
1921: 25 ,239,492	1961: 439,0 2,582
1931: 278,867,430	1971: 547,949,809

1961 నుంచి 1971 నాటికి, పదేళ్ళలో, జనాభా 10,58,77,227 పెరిగింది. అంటే నూటికి 24.80 వంతులు పెరుగుదల అన్నమాట.

1971 జనాభా లెక్కల ప్రకారం, రాష్ట్రాలలోని జనసంఖ్య వివరాలు ఇవి:

ఆంధ్రప్రదేశ్, 4,35,02,708; ఆసాం, 1,46.25,152, ఉత్తర ప్రదేశ్, 8.83,41,144; ఒరిస్సా, 2,19,44,615; కాశ్మీర్, 46,16,632; కేరళ, 2,13,47,375; గుజరాత్, 2.66,97,475; తమిళనాడు, 4.11,99,168; త్రిపుర, 15,56,142; నాగభూమి, 5,16,149; పంజాబ్, 1,35,51,060; పశ్చిమబెంగాల్, 4,13,12,011; బీహార్, 5,63,53,369; మణిపూర్, 10,72,753; మధ్యప్రదేశ్, 4,16.54,119; మహారాష్ట్ర, 5,04,12,235; మేఘాలయ, 10,11,699; కర్నాటక, 292,99,014; రాజస్థాన్, 2,57,65.806; సిక్కిం, 162,189; హర్యానా, 1,00,36,808, హిమాచలప్రదేశ్, 34,60,434.

కేంద్రపాలిత రాష్ట్రాలు:

అండమాన్, నికోబార్ దీవులు, 1,15,133; అరుణాచలప్రదేశ్, 4,67,511; గోవా, 8,57,771; చండీఘర్, 2,57.251; ఢిల్లీ, 40,65,698; నాగర్ హవేలి, దాద్రా, 74,170; పుదుచ్చేరి, 4,71,707; మిజోరాం, 3,32,390; లక్షదీవులు, 31,810.

రాష్ట్రాలన్నిటిలోకి ఎక్కువ జనాభా గలది, ఉత్తరప్రదేశ్. ఆ తరువాత వరుసగా యీ క్రింది రాష్ట్రాలు లెక్కకు వస్తాయి. 2. బీహార్; 8. మహారాష్ట్ర; 4. పశ్చిమబెంగాల్; 5. ఆంధ్రప్రదేశ్; 6. మధ్యప్రదేశ్; 7. తమిళనాడు; 8. కర్ణాటక; 9. గుజరాత్; 10. రాజస్థాన్; 11. ఒరిస్సా; 12. కేరళ; 13. ఆసాం; 14. పంజాబ్; 15. హర్యానా; 16. కాశ్మీర్; 17. ఢిల్లీ; 18. హిమాచలప్రదేశ్; 19. త్రిపుర; 20. మణిపూర్; 21. మేఘాలయ; 22. గోవా; 23. నాగభూమి; 24. పుదుచ్చేరి; 25. అరుణాచలప్రదేశ్; 26. మిజోరాం; 27. చండీఘర్; 28. అండమాన్; 29. నాగర్ హవేలి, దాద్రా; 30. లక్షదీవులు.

పట్టణాలు :

పది లక్షలకంటె ఎక్కువ జనాభా గల పట్టణాలు దేశంలో ఎనిమిది మాత్రమే వున్నాయి. అవేమిటంటే :

బొంబాయి :	59,70,575	హైదరాబాదు :	16,07,396
ఢిల్లీ :	32,87,833	అహమ్మదాబాదు :	15,91,832
కలకత్తా :	31,48,746	బెంగుళూర్ :	15,40,741
మదరాసు :	24,69,449	కాన్పూర్ :	11,54,388

పైన ఇచ్చిన సంఖ్యలు, ఆ యా మునిసిపల్ కార్పొరేషనుల పరిహద్దులలో వున్న జనాభా.

కొన్ని ముఖ్య నగరాల జనాభా (1971)

బొంబాయి :	59,70,575	లక్నో :	7,40,299
ఢిల్లీ :	32,87,833	వారణాసి :	5,83,603
కలకత్తా :	31,48,746	అల్లాబాద్ :	4,90,622
మదరాసు :	24,69,449	మధురై :	5,19,114
హైదరాబాద్ :	16,07,396	కోయంబత్తూరు :	3,56,368
అహమ్మదాబాద్ :	15,91,832	తిరుచిరాపల్లి :	3,07,400
బెంగుళూర్ :	15,40,741	సేలం :	3,08,716
కాన్పూర్ :	11,54,388	మైసూరు :	3,55,685
నాగపూర్ :	8,06,076	కొచ్చిన్ :	4,30,066
పూనా :	8,56,105	త్రివేండ్రం :	4,09,627

దేశం జనాభా, 54,79.40,809 మందిలో 43,88,55,500 మంది గ్రామ లలోను, 10,90,94,309 మంది పట్టణాలలోను నివసిస్తున్నారు. గ్రామీణ జనాభాలో పురుషులు, 22,62,18,984 మంది; స్త్రీలు, 21,36,36,516 మంది. పట్టణాలలోని జనాభాలో 5,87,17,630 మంది పురుషులు; 5,03,76,679 మంది స్త్రీలు.

విద్యావంతులు

1971 జనాభా లెక్కలనుబట్టి దేశంలో విద్యావంతుల సంఖ్య మొత్తం జనాభాలో నూటికి 29·35.

విద్యావంతుల సంఖ్య: 16,05,08,654, వీరిలో పురుషులు: 11,17,77,772. స్త్రీలు: 4,87,30,852.

పురుషులలో నూటికి 39·49 మంది, స్త్రీలలో నూటికి 18·47 మంది విద్యావంతులు.

1961 నుంచి 1971 కి జనాభాలో నూటికి 5 మంది చొప్పున విద్యావంతుల సంఖ్య పెరిగింది.

భాషలవారీగా:

దేశంలో ఏయే భాషలను ఎంతమంది మాట్లాడేది 1971 జనాభా లెక్కలలో యీ క్రింది సంఖ్యలు తేలినవి.

హింది:	15,37,29,062	ఉర్దు:	2,86,00,428
తెలుగు:	4,47,01,697	గుజరాతి:	2,56,56,274
బెంగాలి:	4,45,21,533	మలయాళం:	2,19,17,430
మరాఠి:	4,17,23,893	కన్నడ:	2,15,75,019
తమిళం:	3,75,92,784	ఒరియా:	1,97,26,745

మతములవారీగా:

1971 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలోని ప్రజలలో ముఖ్యమైన మతములకు చెందినవారి సంఖ్యలు ఇవి:

మతము	ప్రజల సంఖ్య (1961 లో)	(1971 లో)
హిందువులు:	36,63,02,878	45,32,92,086
ముస్లిములు	4,69,39,357	6,14,17,934
క్రైస్తవులు:	1,07,26,850	1,42,28,382

సిక్కులు :	78,45,100	1,03,73,797
బౌద్ధులు :	82,50,227	88,12,325
క్రైస్తవులు :	20,21,161	26,04,646

షెడ్యూల్డు జాతులు, కులాలు :

1971 జనాభా ప్రకారం దేశంలోని జనాభాలో నూటికి 14.60 వంతులమంది, అంటే మొత్తం 7,99,96,896 మంది షెడ్యూల్డు కులాలకు చెందినవారు.

మొత్తం జనాభాలో నూటికి 6.93 వంతులమంది, అంటే మొత్తం 3,80,15,162 మంది, షెడ్యూల్డు జాతులకు చెందినవారు.

షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు కులాలకు చెందిన వారందరూ కలిసి మొత్తం జనాభాలో నూటికి 21.53 వంతులు.

సగటు ఆయుర్దాయం :

మనదేశంలో ఒకప్పుడు శిశుమరణాలు చాలా ఎక్కువగా వుండేవి. అంతేకాక, ప్రజల సగటు ఆయుర్దాయం 27 సంవత్సరాలుగా పరిగణింపబడేది. ఇటీవల ప్రజారోగ్య కార్యక్రమాలు వివిధంగా అమలు జరుపబడి వందున ప్రజలు సగటు ఆయుర్దాయం, 61 సంవత్సరాలకు పెరిగింది.

ఇండియాలో విదేశీయులు

1977 జనవరి 1 నాటికి ఇండియాలో నివసిస్తున్న విదేశీయుల సంఖ్య సుమారు 57,578.

వీటిలో బ్రిటిషువారు 22,808; చైనీయులు 5,370; ఇరానీయులు 3,956; అమెరికనులు 2,536; ఆఫ్ఘనులు 2,624; జర్మనులు 1,046; రష్యనులు 2,038; తాయ్‌లెండ్ దేశీయులు 1,063; ఫ్రెంచి 2,832; పోర్చుగీసు, 1,156; వీరుకాక, 12,166 పాకిస్తానీయులు ఇండియాలో నివసిస్తున్నారు.

విదేశీ యాత్రికులు

విదేశాలనుండి ఇండియాకు వచ్చే యాత్రికుల సంఖ్య యిటీవల క్రమంగా హెచ్చుతూవుంది. 1962 నుంచి ప్రతియేటా ఎంతమంది యాత్రికులు ఇండియాకు వచ్చినది వివరాలు ఇవి:

1962: 134,360	1970: 2,80,821
1963: 140, 21	1971: 3,00,995
1964: 156,673	1972: 3,42,950
1965: 147,900	1.73: 4,09,895
1966: 159,603	1974: 4,23,161
1967: 179,565	1975: 4,65,275
1968: 188,820	1976: 5,33,951
1969: 2,41,724	1977: 6,10,422

1976 లో ఇండియాకు రు. 225 కోట్లు, యాత్రికులవలన ఆదాయం వచ్చింది.

విద్య

1971 జనాభా లెక్కలప్రకారం భారతదేశంలోని ప్రజలలో నూటికి 29 మంది మాత్రమే అక్షరజ్ఞానం కలవారని తేలినది.

1977 లో ఇండియాలో మొత్తం 4,569 కాలేజీలు వున్నాయి. ఈ మొత్తం కాలేజీలతో మెడికల్ కాలేజిలు 126. ఇంజనీరింగు కాలేజీలు 109.

1975 లో 41,666 సెకండరీ స్కూళ్లు, 443,461 ప్రైమరీ స్కూళ్లున్నాయి.

1978 నాటికి ఇండియాలో 102 విశ్వకళాపరిషత్తులు వున్నాయి.

జాతీయ ఆచార్యులు

భారతదేశంలో జాతీయ ఆచార్య (నేషనల్ ప్రొఫెసర్) పదవి మొట్టమొదట 1949 ఫిబ్రవరిలో ఏర్పాటు చేయబడింది. ఆ పదవికి

డాక్టర్ సి. వి. రామన్ నియమించబడినారు. 1958 ఆగస్టు 15 తేదిన ప్రొఫెసర్ సత్యేంద్రనాథ్ బోస్, డాక్టర్ కె. ఎస్. క్రిష్ణన్ జాతీయ ఆచార్యులుగా నియమించబడినారు. 1959 ఆగస్టు 15 న డాక్టర్ డి. ఎన్. వాడియా, డాక్టర్ వి. ఆర్. ఖనోల్కర్, 1964 లో డాక్టర్ సునీత్ కుమార్ చటర్జి, 1965 లో ఎస్. ఆర్. రంగనాథన్ నియమించబడినారు.

విజ్ఞానులు తమ మేధాశక్తిని పరిశోధనా కృషికే పూర్తిగా వినియోగించేందుకు వీలుగా యీ పదవులను కల్పించడం జరిగింది. వీరు తమ యిష్టంవచ్చిన విశ్వవిద్యాలయంలోగాని, విద్యాసంస్థలలోగాని తమ పరిశోధనలను చేసుకోవచ్చును. వీరికి ఒక్కొక్కరికి నెలకు రు. 2,500 వేతనం యివ్వబడుతుంది. వీరి పదవి పరిమితి 5 వీళ్లు.

సాహిత్య అకాడమీ

సాహిత్య రచనలను ప్రోత్సహించడానికీ, సాహిత్యంపట్ల ప్రజాభిమానం పెంపొందించడానికి, సాహిత్య రచనలో అత్యున్నతమైన నియమములను నెలకొల్పడానికీ, సాహిత్య అకాడమీని కేంద్ర ప్రభుత్వం స్థాపించింది.

రచయితగా పేరుపొందినవారుగాని, రచనలను ప్రోత్సహించి సాహిత్యాభివృద్ధికి తోడ్పడినవారుగాని, ఈ అకాడమీలో సభ్యులుగా వుంటారు.

సభ్యులుకాక, ఈ అకాడమీకి పారిషదులు కూడా వుంటారు.

ఈ పారిషదుల సంఖ్య ఎప్పుడూ 12 కన్న మించకూడదని నియమం ఏర్పరచబడింది. పరిగణనీయమైన సాహిత్యరచనను చేసిన వారిలో అతి ముఖ్యులను మాత్రమే, పారిషదులుగా ఎన్నుకుంటారు. ప్రస్తుతం ఈ క్రిందివారు సాహిత్య అకాడమీ పారిషదులుగా ఎన్నుకోబడినారు. 1968 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్; 1969 చక్రవర్తి రాజగోపాలాచారి, తారాశంకర్ బందోపాధ్యాయ, దత్తాత్రేయ రామచంద్ర బెంద్రె, సుమిత్రానందన్ పంత్; 1970 మహమ్మద్ బషీర్,

వి. ఎస్. ఖండేకార్, విశ్వనాథ సత్యనారాయణ, రఘుపతి సహాయ్, 1971 గోపీనాథ్ కవిరాజ్, కాకా సాహెబ్ డి. బి. కలేల్కర్, సర్దార్ గురుబక్స్‌సింగ్, కాళిందీచరణ పాణిగ్రాహి; 1974 సెనెగల్ అధ్యక్షుడు లియొపాల్డ్ సెంఘూర్, ప్రొఫెసర్ వి. ఆర్. త్రివేది, మస్తి వెంకటేశ అయ్యంగార్. సుకుమార్ సేన్, ప్రొఫెసర్ వి. వి. మిరాషి,

ఈ అకాడమీ అధ్యక్షులు: ప్రొఫెసర్ ఉమాశంకర్ జోషి.

ప్రతి సంవత్సరము, సుప్రసిద్ధ రచయితలను యీ అకాడమీ బహూకరిస్తుంది. బహుమతులను ఇవ్వడంలో ప్రతి సంవత్సరము అంతకు పూర్వం మూడు సంవత్సరాలలో ప్రచురితమయిన రచనలను పరిశీలించి, ఉత్తమ రచనలను చేసినవారికి బహుమతి యిస్తుంది. ప్రతి భాషలోను ఒక ఉత్తమ రచయితకు ప్రతి సంవత్సరం రు. 5,000 బహుమతి యివ్వబడుతుంది. ఒకసారి బహుమతి పొందిన రచయితకు మళ్ళీ రెండవసారి బహుమతి ఇవ్వబడదు.

సంగీత నాటక అకాడమీ:

భారతదేశంలో నృత్య నాటక, సంగీత కళలలో నూతన పరిశోధనలను చెయ్యడానికీ ఆ కళల అభివృద్ధికి దోహదం ఇవ్వడానికీ, ఆ కళలకు సంబంధించిన సారస్వతాన్ని పెంపొందించడానికీ ఒక గ్రంథాలయాన్ని స్థాపించడానికీ, అవసరమైన చోట్ల ప్రదర్శనశాలలు ఏర్పాటు చెయ్యడానికి; కళలకు సంబంధించిన గ్రంథాలను ప్రచురించడానికీ సంగీత, నాటక అకాడమీ అనే సంస్థను కేంద్రప్రభుత్వం స్థాపించింది. ఈ సంస్థ ప్రారంభోత్సవాన్ని 1958 జనవరి 28 వ తేదిన రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ జరిపారు.

ఈ పరిషత్ సభ్యత్వం ఎన్నిక ద్వారా జరుగుతుంది. పరిపాలనా కౌన్సిల్ సభ్యులు, తాము ఏకగ్రీవంగా ఎన్నుకొన్న వారిని పరిషదులుగా చేర్చుకుంటారు. పరిషత్తుల సంఖ్య ఎప్పుడూ 30 మంది కంటె మించ కూడదని నియమం ఏర్పరచబడింది.

ఈ అకాడమీ అధ్యక్షులు, శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ.

V.R. NARLA MEMORIAL LIBRARY D.P.T. Acc. No.

గాయకులకు బహూకరణ:

ప్రసిద్ధులైన గాయకులకు ప్రతి సంవత్సరము బహూకరణ ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వ విద్యామంత్రి కార్యాలయం నిశ్చయించింది.

1952 నుంచి, ప్రతి ఏటా యిలాంటి బహూకరణలు ఇవ్వబడుతున్నవి. ఒక్కొక్క బహూకరణ రు. 1000 లొక్కం, రు. 500 విలువగల కాశ్మీరు కాలువ. 1978 లో ఈ బహూకరణలు పొందినవారి పేర్లు యివి:

కర్ణాటక గాత్రం: శ్రీపాద పినాకపాణి
కర్ణాటక వాద్యం: (వీణ) ఎస్. బాలచందర్
హిందుస్తాని గాత్రం: గిరిజాదేవి
హిందుస్తాని వాద్య: (వీణ) అసద్ అలి
పాశ్చాత్య సంగీతం: లక్ష్మణ్ ప్రసాద్ చౌబె
భరతనాట్యం: యామిని కృష్ణమూర్తి
మణిపురి: నయన జావేరి
కృష్ణాట్టం: సి. శంకరన్ నాయర్

లలితకళా అకాడమీ:

లలితకళా అకాడమీ 1954 ఆగస్టు 5 వ తేది స్థాపించబడింది. చిత్రలేఖన, శిల్ప, వాస్తు శాస్త్రములను ప్రోత్సహించటానికీ, వీనిలో ప్రముఖులయిన వారిని గౌరవించడానికి ఈ అకాడమీ స్థాపించబడినది.

ప్రజారోగ్యము

ప్రజారోగ్యం విషయంలో ప్రభుత్వమువారు శ్రద్ధతీసుకొని దీని కొరకు ఒక ప్రత్యేక డిపార్టుమెంటును స్థాపించడం జరిగి, ఇప్పటికి సుమారు 98 ఏండ్లు అయింది. నగరములు పరిశుద్ధముగా వుండేటట్లు చూడడంలోనూ, అంటువ్యాధులు వ్యాపించకుండా చూడడంలోనూ

వ్యాధి చికిత్సకు ఉచితంగా సదుపాయాలు కలిగించడంలోనూ చాలా అభివృద్ధి జరిగింది. కాని ఇప్పటివరకు మనదేశంలో జరిగిన కృషి అంతా కూడా జరగవలసిన దానిలో పదవ వంతుకూడా లేదు.

మనదేశం ప్రజారోగ్యము విషయంలో ప్రపంచంలోని యితర దేశాలతో పోలిస్తే చాలా వెనుకబడివున్నది. ఇంగ్లండు, జర్మనీ దేశాలలో సగటున ఒక మనిషి ఆయుర్దాయం 63 సంవత్సరాలు. ఆస్ట్రేలియాలో 66 సంవత్సరాలు అయితే మనదేశంలో ప్రజల సగటు ఆయుర్దాయం 61 సంవత్సరాలు మాత్రమే అని లెక్క తేలింది.

ఇండియాలో 1977 జనవరి నాటికి 106 మెడికల్ కాలేజీలు వున్నాయి. వీటిలో ఏడాదికి 13,000 మంది విద్యార్థులను చేర్చుకొనవచ్చును. 1977 లో దేశంలో వున్న డాక్టర్ల సంఖ్య 2,12,294.

మన దేశమంతటా 94,000 మంది నర్సులు వున్నారు. దేశంలో మొత్తం 3,83,804 మంచాలుగల ఆసుపత్రులు వున్నాయి.

అయితే, డాక్టర్లలోనూ నర్సులలోనూ నూటికి 80 వంతులు మంది పట్టణాలలోనే వున్నారు. పట్టణాలలో వుండే ప్రజలు దేశపు జనాభాలో పదవ వంతు మాత్రమే. అందుచేత నేను మన గ్రామస్థులకు బొత్తిగా సరియైన వైద్య సహాయమే లేదన్నమాట.

ఇక మనదేశంలో అత్యధిక సంఖ్యాకులు పడే జబ్బులు ఏమిటంటే మలేరియా, టైఫాయిడ్, రక్తగ్రహణి, కలరా, క్షయ, సోకుటకము, ఆహారలోపమువల్ల వచ్చే జబ్బులు.

అన్ని జబ్బులలోనూ, ఎక్కువమంది ప్రాణాలను హరిస్తున్నది మలేరియా. 1965 నాటికి మలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు బాగా అమలు జరిగి, యీ జబ్బువచ్చినవాళ్ళ సంఖ్య దాదాపు శూన్యం అయింది. కాని మళ్ళీ 1966 నుంచీ యీ వ్యాధి ప్రబలడం ఆరంభించింది. 1976 లో 58,23,000 మందికి యీ జబ్బు వచ్చింది.

సోకుటకంవల్ల మనదేశంలో చాలామంది చనిపోయేవారు. అనేకులు కురూపులు అయేవారు. 1974 లో యీ వ్యాధివల్ల 81,000 మంది

చనిపోయారని అంచనా. అయితే 1976 అంతంనాటికి యీ వ్యాధి పూర్తిగా నిర్మూలించబడింది. 1976 లో ఒక్కమనిషినికూడా యీ వ్యాధి సోకలేదు.

రెండవ ప్రమాదకరమైన జబ్బు క్షయ. ఈ జబ్బువల్ల ఏడాదికి సుమారు అయిదు లక్షలమంది చనిపోతున్నారని, దాదాపు 90 లక్షల మంది ఈ జబ్బుతో అవస్థపడుతున్నారని అంచనా.

ఇండియాలో క్షయరోగుల చికిత్సకు 260 ఆస్పత్రులు మాత్రమే వున్నాయి. మామూలు ఆస్పత్రులలో 308 వార్డులు వున్నాయి. మొత్తం 600 క్షయ చికిత్సాకేంద్రాలు వున్నాయి. మొత్తం 42,500 మంది రోగుల పడకకు వసతి వుంది.

ఇండియాలో సుమారు 32 లక్షలమంది కుష్ఠురోగులున్నారు.

ఆరోగ్యము: ఆహారము

మన దేశంలోని ప్రజలకు పెద్ద లోపం ఏమంటే, విద్యా విహీనత్వంతోపాటు సరియైన ఆహారంకూడా లేకపోవడం. ఇటీవల మనదేశంలోని ప్రజల ఆహార స్థితిని పరిశీలించిన ఒక కమిషనువారు దేశంలోని జనాభాలో నూటికి ముప్పయి శాతులమంది శరీరాన్ని రోగాలపాల బడకుండా తగిన దార్ఢ్యత యివ్వనలసిన దానికంటే చాలా తక్కువ ఆహారాన్ని తింటున్నారని తేల్చారు.

ఆహారము సరిఅయినది లేకపోవడంవల్ల మనిషికి అనేక జబ్బులు వస్తాయి. సరియైన ఆహారం తినగలిగిన శక్తిగలవారుకూడా అనేకమంది దేహపుష్టికి కావలసిన ఆహారం ఏమిటో తెలియక, కొన్ని పదార్థాలను ఎక్కువగానూ కొన్ని పదార్థాలను తక్కువగానూ తినడం జరుగుతోంది. అందువల్ల దేహానికి సమ పుష్టి కలిగించవలసిన పద్ధతిలో ఆహారం సమపాళంలో అందక అనేకమంది వ్యాధులపాల బడుతున్నారు.

ప్రతి మనిషి తన పని తాను చేసుకోవడానికి శక్తి కావాలి కదా. ఆ శక్తికితగిన పుష్టియిచ్చే ఆహారాన్ని తినాలి. ఈ శక్తికి శాస్త్రజ్ఞులు కేలరీ అనే పేరు పెట్టారు. మనం తినే ఆహారపు కొలత యీ కేలరీలో సూచిస్తారు. వివిధ వృత్తులలో వున్నవారికి వివిధ పరిమాణంలో కొన్ని కేలరీల శక్తిగల ఆహారం కావాలి. ఈ విషయంలో శాస్త్రజ్ఞులు యీ క్రింది పట్టి ప్రకారం ఆహారపు కేలరీల విలువ వుండాలని సూచించారు.

వృత్తి	ఆహారపు కేలరీలు
గుమాస్తా	2,600
డాక్టరు	2.760
టైపిస్టు	2.800
గృహిణి	2,800
సైనికుడు	3,190
వడ్రంగి	3,190
కూలిపనివాడు	4,610
కమ్మరి	4,120
కట్టెలు కొట్టేవాడు	5,500

మామూలుగా పురుషుడు చేసే పనిని చేసి స్త్రీ, పురుషుడు తినే ఆహారంలో అయిదింట నాలుగు వంతులు తింటుందని అంచనా.

మనదేశంలో ప్రతి వ్యక్తి రోజుకు 2,500 కేలరీల శక్తిని ఇచ్చే ఆహారాన్ని తినాలని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. అయితే మనదేశంలో చాలామంది తినే ఆహారం రోజుకు 1,200 ల కేలరీల లోపలే వుంటున్నది కాని అంతకు మించడం లేదని పరిశోధనలవల్ల తేలింది.

రోజుకి శరీరానికి 2,500 కేలరీల శక్తిని యివ్వడానికి యీ క్రింది లెక్కలో ఆహారం తినాలని శాస్త్రజ్ఞులు సూచించారు.

ధాన్యములు	10 ఔన్సులు
పప్పుదినుసులు	3 „
చక్కెర	3 „

కూర గాయలు	6 ,,
పండ్లు	2 ,,
నూ నెలు	2 ,,
పాలు	8 ,,

పైన చెప్పిన కొలతలో ఆహారం తినేవారికి, ఆహార సంబంధమైన జబ్బులేవీ రావడానికి అవకాశం లేదు. అయితే యీ ఆహారం తీసుకోవడంలో కూరగాయల విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. వివిధములయిన విటమినులుగల కూరగాయలను ప్రతిరోజూ మారుస్తూ తింటూ వుండాలి. లేనట్లయితే, విటమిన్ల లోపంవల్ల వచ్చే జబ్బులు వస్తాయి.

విటమినులు :

మనిషికి శక్తినిచ్చే ఆహార పదార్థాలను విటమినులు అంటారు. ప్రతిమనిషి, తన ఆహారంలో యీ విటమినులన్నీ వుండేటట్లు చూసుకోవాలి. ఈ విటమినులు యేమిటో, అవి లోపిస్తే యేమి జబ్బులు వస్తాయో, ఏ ఆహారంలో వున్నాయో మొదలైన వివరాలన్నీ యీ క్రింద యివ్వబడినవి.

విటమిన్ 'ఎ'—ఇది శరీరానికి దార్ఢ్యాన్ని యిచ్చి, రోగ క్రిములను ఎదుర్కొనే శక్తిని దేహానికి యిస్తుంది. విటమిను 'ఎ' లోపించినవారికి నీరసము, శ్వాసావయవములకు సంబంధించిన జబ్బులు, కంటి జబ్బులు; సరిగ్గా యెదగకపోవడం, కేచీకటి మొదలైన జబ్బులు కలుగుతాయి. ఈ విటమిన్ లోపించకుండా వుండాలంటే ఆకుపచ్చని కూరగాయలు, చేపలు, చేపనూనె, పాలు, వెన్న, మీగడ, పెరుగు, కొయ్య, గ్రుడ్డు మొదలయినవి తినాలి.

విటమిన్ 'బి' 1—ఇది జీర్ణశక్తిని కాపాడే విటమిన్. ఇది ఆహారంలో లోపించినట్లయితే, మనిషికి అన్నంమీద యేవగింపు పుట్టడం, పరముల బలహీనత, నరముల కంపము, వంటికి నీరు పట్టడం మొదలయిన జబ్బులు వస్తాయి. ఈ విటమిను ఎక్కువగా మజ్జిగలోనూ, ఈస్టులోను, మొక్కజొన్న ధాన్యాలలోను వుంది.

విటమిను 'బి' 2—ఇది శరీరపు ఎదుగుదలకు అవసరమైనది. ఇది ఆహారంలో లోపించినట్లయితే, చర్మరోగాలు, నాలుకపూత, నోటిపూత, కడుపులో పుండ్లు, కడుపునొప్పి, అజీర్ణము, కళ్ళజబ్బులు వస్తాయి. ఇది ఎక్కువగా వుండే ఆహారపదార్థాలు ఏమిటంటే, ఈస్టు, పాలు, ఆకుకూరలు, మాంసము, మేకకాలేయము, పప్పుదినుసులు.

విటమిన్ 'సి'—దీనిని సరిపడినంతగా తినకపోతే, 'స్కర్వీ' అనే జబ్బు వస్తుంది. జీర్ణశక్తి సరిగా వుండదు. ఈ విటమిను చాలా ఎక్కువగా ఉసిరికాయలలోనూ, టొమాటో పండ్లలోను వుంది. మామిడి, సారింజ, బత్తాయి మొదలయిన పండ్లలోను కూడా తగినంతగా వుంది.

విటమిన్ 'డి'—శరీర దారుఢ్యానికి ప్రధానమయినది. చిన్నపిల్లల ఆహారంలో ఈ విటమిను లోపించినట్లయితే, వారికి దొడ్డికాళ్ళు పడడం ఎముకలు గట్టిగా వుండక మెత్తపడటం మొదలైన జబ్బులు వస్తాయి. గర్భిణిస్త్రీలు ముఖ్యంగా యీ విటమిను ఎక్కువగా తినాలి. ఇది ఎక్కువగావుండే పదార్థాలు యేమిటంటే; పాలు, వెన్న, నెయ్యి, పంచదార, చేపనూనె మొదలైనవి. అంతేకాక కొంచెంసేపు ఎండలో నిలబడితే, శరీరంలో విటమిన్ 'డి' ఉత్పత్తి అవుతుంది.

పైన చెప్పిన విటమినులు కాక శరీర రక్షణకు ప్రొటీను పదార్థములు శరీరదారుఢ్యానికి పిండిపదార్థములు, ఎముక గట్టితనానికి కాల్షియం (సున్నం) రక్తవృద్ధికి లోహము (ఇనుము) కూడా తగినంతగా ఆహారంలో వుండేటట్లు చూచుకోవాలి.

ప్రొటీను పదార్థములు:—పాలు, మాంసము, చేపలు, పప్పుదినుసులు, పిండిపదార్థములు, బియ్యము, గోధుమలు మొదలయిన ధాన్యములు, అరటిపండ్లు.

కాల్షియం:—ప్రధానంగా పాలు, ఆకుకూరలు, తమలపాకులలో వేసుకునే సున్నం.

లోహం:—ఆకుకూరలు.

తూనికకొలతలు

మనదేశంలో వివిధ సంప్రదాయాలు గల భాషాప్రాంతాలు ఎక్కువగా వున్నందుననూ, మొదటినుంచి దేశమంతటికి ఒకే కేంద్ర ప్రభుత్వం లేనందువల్లనూ ఒక్కొక్క ప్రాంతం ఒక్కొక్క పద్ధతిలో తూనిక కొలతలు వాడుకలోనికి తెచ్చుకున్నది.

సరిఅయిన తూనికలను, కొలతలను వాడుకలోకి తెచ్చే బాధ్యత ప్రభుత్వానిది. ఈ విషయంలో ఒక్క బొంబాయి ప్రభుత్వంవారు మాత్రం 1939 లో శాసనరూపంలో, రాష్ట్రమంతా వాడుకలో వుండ వలసిన తూనికలను, కొలత మానికల నిర్ణయించినారు. మిగతా రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధ చూపలేదు. కేంద్రప్రభుత్వం కూడా ఈ విషయంలో జోక్యం కలిగించుకొనలేదు.

ప్రైవేటుగా దేశమంతటా ఒకే పద్ధతిలో అమలులో వున్నప్పటికీ, ఏ ప్రాంతంలో వున్నవారు ఆ ప్రాంతంలో అనాదిగా వాడుకలోవున్న తూనికలనే యిప్పటికీ పాటిస్తున్నారు. దేశమంతటాకూడా కొలతలకూ, తూనికలకూ కూడా, శేరును అందరూ వాడుక చేస్తూ వున్నప్పటికీ ఆ శేరు బరువుగాని కొలతగాని ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క విధంగా వుంది. 1957 నుంచి దేశమంతటా దశాంశ పద్ధతి అమలు జరుపబడింది.

దశాంశ పద్ధతి

దశాంశ పద్ధతిని ఇంగ్లీషులో మెట్రిక్ సిస్టం అంటారు. ఈ పద్ధతిలో అన్ని మానాలు పదుల రెట్లలో వుంటాయి. తూనికలకు గ్రాముల లెక్క, పొడవు, వెడల్పుల కొలతలకు మీటరు లెక్క, ద్రవ పదార్థముల కొలతలకు లీటర్లు వుంటాయి.

10 గ్రాములు ఒక డెకాగ్రాము, 10 డెకాగ్రాములు ఒక హెక్టా గ్రాము, 10 హెక్టా గ్రాములు ఒక కిలోగ్రాము. ఇవి తూనిక లెక్కలు. ఒక కిలోగ్రాము 1 శేరు 6 తులాలు.

10 మిల్లిమీటర్లు ఒక సెంటిమీటరు, 10 సెంటిమీటర్లు ఒక డెసిమీటరు, 10 డెసిమీటర్లు ఒక మీటరు. ఇవి కొలత లెక్కలు. ఒక మీటరు 39 3/8 అంగుళాలు.

ఒక గాలను 4.40 (సుమారు నాలుగున్నర) లీటర్లకు సమానం.

మెట్రిక్ మానం

దేశమంతటా దశాంశ మానాన్ని మెట్రిక్ మానాన్ని అనుసరించడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయంప్రకారం, వాతావరణ వివరాలను తెలియచెయ్యడంలో వర్షపాతాన్ని మిల్లిమీటర్లలోనూ ఎండవేడిమి సెంటిగ్రేడ్ డిగ్రీలలోను, మేఘాల యెత్తును మీటర్లలోనూ ప్రకటించే పద్ధతి 1957 జనవరి 1 వ తేదినుంచి అమలుపరచబడింది.

రెండు దుక్కుల వర్షం పడితే, పూర్వం ఒక అంగుళం వాన అని ప్రకటించేవారు. ఇప్పుడు దానినే 25.4 మిల్లిమీటర్లు అంటారు.

అదే లెక్కలలో అంగుళాలూ, సెంటిమీటర్ల కొలత ఇవి: 1 అంగుళం; 2.24 సెంటిమీటర్లు; 1 గజం, 91.4 సెంటిమీటర్లు; 1 మైలు. 1.6 కిలోమీటరు.

నాణెములు: చెలామణి

మనదేశంలో కంపెనీ ప్రభుత్వం టంకశాల యేర్పరచి నాణెములను తయారుచెయ్యడం 1757 లో జరిగింది. ఇలా తయారు చెయ్యబడిన మొట్టమొదటి రూపాయి 1757 ఆగస్టు 25 న పోతపోయ్యబడింది. అప్పటినుంచి నాణెముల పోత మనదేశంలో విరివిగా జరుగుతున్నది. అత్యంత ఆధునికమైన పరికరాలతో ఒక కొత్త టంకశాల కలకత్తావద్ది ఆలిపూరులో 1952 మార్చి 19 న ప్రారంభించబడింది. దీనిలో రోజుకు 8 గంటలలో 12 లక్షల నాణెములు తయారవుతవి.

ప్రస్తుతం ఆలిపూరు, బొంబాయి, హైదరాబాద్ నగరాలలో మూడు టంకశాలలు వున్నాయి.

ఈ టంకశాలలలో మనదేశానికి కావలసిన నాణెములు మాత్రమే కాక, ఆస్ట్రేలియా, సిలోన్, ఈజిప్టు, సౌదీ అరేబియా దేశాలకుకూడా నాణెములు తయారుచేయబడుతూ వుంటవి.

ప్రస్తుతం ఇండియాలో డబ్బు వ్యవహారానికి ప్రధాన నాణెము రూపాయి. రూపాయి నాణె రూపములోను, నోటు రూపములోనూ చెలామణిలో వున్నది. రూపాయిని మించిన విలువగల నాణెము ఏమీ చెలామణిలో లేదు.

ఇండియాలో పూర్వం వాడుకలోవున్న నాణెములు రూపాయి, అర్ధరూపాయి, పావలా (రూపాయిలో నాల్గవవంతు), బేడ (రూపాయిలో ఎనిమిదవవంతు), అణా (రూపాయిలో పదహారవవంతు), అర్ధణా (రూపాయిలో 32 వ వంతు), కాని (రూపాయిలో 64 వ వంతు), దమ్మిడీ (రూపాయిలో 192 వ వంతు).

దశాంశ నాణెములు

1957 ఏప్రిల్ 2 వ తేదినుంచి కొత్త నాణెములు అమలులోనికి వచ్చాయి. అప్పటినుంచి రూపాయికి 64 కానులు కాక, 100 పైసాలు వుంటాయి. ప్రస్తుతం ఒక పైసా, రెండు, మూడు, అయిదు, పది, ఇరవై పైసాల నాణెములు చెలామణిలో వున్నాయి. రూపాయి, అర్ధరూపాయి, పావలా నాణెములలో మార్పులేదు.

కొత్త నాణెముల వాడుక అందరికీ తెలిసి, దేశమంతా బాగా ప్రాకిపోయిందాకా, పాత నాణెములు కూడా చెలామణీలో వున్నాయి. అంతవరకూ కొత్త పైసాలను నయాపైసాలన్నారు. 1964 జూన్ నుంచి పైసాలు అంటున్నాము.

రిజర్వ్ బ్యాంకు

ఇండియా రిజర్వ్‌బ్యాంక్, 1934 లో ప్రారంభమైన రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆక్ట్ ననుసరించి 1935 ఏప్రిల్ 1 వ తేదీన స్థాపించబడింది.

1935 ఏప్రిల్ 1 వ తేదీన, ఇది స్థాపించబడినప్పటినుంచీ, ఇండియాలోని కరెన్సినోట్లను జారీచేయడం, గవర్నమెంటు డబ్బును దాచడం మొదలయిన పనులు యీ బ్యాంకికి అప్పగించబడినవి. 1935 జూలై 5 వ తేదీన, ఇండియాలోని షెడ్యూల్డు బ్యాంకులన్నీ తమ డిపాజిట్లు రిజర్వు బ్యాంకులో నే వెయ్యడం జరిగింది.

ఈ బ్యాంకికిగల ఇతర ఆఫీసులు రెండు రకాలు: బ్యాంకింగుశాఖ, కరెన్సీ జారీచేసే శాఖ. బ్యాంకింగుశాఖ ఆఫీసులు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మదరాసులోను, కరెన్సీ జారీచేసే [ఇష్యూ డిపార్టుమెంట్] ఆఫీసులు బొంబాయి, కలకత్తా, మదరాసు, కాన్పూరులలో వున్నాయి. రిజర్వుబ్యాంకి ఆఫీసులు లేనిస్థలాలలో, దీని పని నంతినూ స్టేటుబ్యాంకి నిర్వహిస్తుంది.

ఇష్యూ డిపార్టుమెంటు ద్వారా, ఇండియాలో చెలామణి అయ్యే కరెన్సీ నోట్లు అన్నీ యీ బ్యాంకి జారీచేస్తుంది. ఈ నోట్ల చెలామణికి కేంద్ర ప్రభుత్వం హామీ వుంటుంది. ప్రజలకు కావలసిన నోట్లను, నాణెములను తగినంతగా చెలామణిలోనికి తేవడానికి, ఈ బ్యాంకి ఇష్యూ ఆఫీసులలో అన్ని విలువలలోను నోట్లునూ, నాణెములునూ నిలువలో వుంచబడినవి.

ప్రధానంగా, రిజర్వుబ్యాంకు ఇండియాకు కేంద్ర బ్యాంకి అని చెప్పవచ్చును. ఇది చేసేపనులు ఏమిటంటే: నోట్లను జారీ చెయ్యడం, గవర్నమెంటుకు బ్యాంకరుగానూ, డబ్బు విషయంలో ఏజెంటుగానూ, సలహాదారుగాను పని చెయ్యడం, ఇండియా తరఫున సంపాదించబడిన విదేశీయ కరెన్సీకి, విదేశాల్లో ఇండియాకు గల డబ్బుకు ఒక కేంద్ర ఆవర్తాను తయారుచెయ్యడం, దేశంలో అనేక బ్యాంకుల రిజర్వు ధనాన్ని కాపాడడం, అవసరమైతే వాటికి అప్పు యివ్వడం.

రిజర్వుబ్యాంకిని ప్రైవేటు వ్యక్తుల వాటా ఆధిపత్యంలో నుంచి ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకోవాలనే (నేషనలైజ్ చెయ్యడం) ప్రజాభిప్రాయాన్ని అనుసరించి 1948 అంతంలో యీ బ్యాంకిని నేషనలైజ్ చెయ్యడానికి చట్టాన్ని ప్యాసు చేశారు. 1949 జనవరి నుంచి రిజర్వుబ్యాంకి ప్రభుత్వ సంస్థగా దేశీయమైపోయింది.

కంపెనీలు

ఇండియాలో అనేక విధములయిన వ్యాపారములను సాగిస్తున్న కంపెనీలు 1975 సెప్టెంబర్ 30 నాటికి 43,216 వున్నాయి. ఈ కంపెనీలలో పెట్టుబడి పెట్టబడిన మొత్తము రు. 7,738 కోట్లు.

మొత్తం కంపెనీలలో, పబ్లిక్ కంపెనీలు 7,547, ప్రైవేటు కంపెనీలు 35,064, గవర్నమెంటు కంపెనీలు 605. పబ్లిక్ కంపెనీలలో రు. 2,044 కోట్లు, ప్రైవేటు కంపెనీలలో 632 కోట్లు, గవర్నమెంటు కంపెనీలలో రు. 4,738 కోట్లు పెట్టుబడి పెట్టబడింది.

కంపెనీల నిర్వహణలో కంపెని డైరెక్టర్లు గాని, మేనేజింగ్ ఏజంట్లుగాని కంపెనీ వాటాదారులకు అన్యాయం చెయ్యకుండా కంపెనీల నిర్వహణము పరిశీలించడానికి కేంద్రప్రభుత్వం 1956 లో చేసిన శాసనం ప్రకారము కేంద్రప్రభుత్వములో ప్రత్యేకంగా ఒక కంపెనీల శాసన నిర్వహణశాఖ ఏర్పాటు చేయబడింది. ఈ శాఖ ఆర్థికమంత్రి అధీనంలో వుంటుంది. ఈ శాఖ పరిపాలనా నిర్వహణకు, దేశాన్ని అయిదు మండలాలుగా విభజించి, ఒక్కొక్క మండలానికి ఒక కంపెనీ రిజిస్ట్రారు వుంటాడు. మండలంలోని రాష్ట్రాల రిజిస్ట్రార్లు, ఆ మండల ప్రాంతీయ డైరెక్టరు అధికారానికి లోబడి వుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకంపెని రిజిస్ట్రారు కార్యాలయం హైదరాబాదు నగరములోవుంది. ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, మైసూరు రాష్ట్రాలు నాలుగు కలిసి ఒక మండలం. ఈ మండలానికి దక్షిణ మండలం అని పేరు. ఈ మండలం ప్రాంతీయ డైరెక్టరు కార్యాలయం మదరాసునగరములో వుంది.

కంపెనీల నిర్వహణలో కేంద్రప్రభుత్వానికి సలహా సంఘం 1956 ఏప్రిల్ 1 నుంచి నియమించబడినది.

1975 సెప్టెంబర్ 30 నాటికి ఇండియాలో వున్న విదేశీ కంపెనీల సంఖ్య, 495.

1974 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 181 పబ్లిక్ కంపెనీలు, 813 ప్రైవేట్ కంపెనీలు వున్నాయి. పబ్లిక్ కంపెనీల మూలధనం, రు. 68,60,00,000; ప్రైవేట్ కంపెనీల మూలధనం, రు. 126,60,00,000.

మరణ సుంకాలు

ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, అతని ఆస్తి వారసులకు పోతూ వుండగా దానిమీద విధించడానికి ప్రభుత్వంవారు నిర్ణయించిన ఎస్టేటు పన్ను, లేక మరణ సుంకాలకు సంబంధించిన చట్టం, 1953 అక్టోబరు 2 నుంచి అమలులోకి వచ్చింది.

ఈ చట్టం ఒక్క జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో తప్ప భారతదేశం అంతటా అన్ని రాష్ట్రాలలోను చెల్లుబడి అవుతుంది. తక్కిన దేశంలో వున్న సర్వమైన స్థిరచరాస్తులకు వర్తిస్తుంది. దేశాంతరాలలో వున్న స్థిరచరాస్తులపట్ల వర్తించకపోయినా, ఈ దేశంలో స్థిరనివాసము ఏర్పరచుకొనివున్న ఎవరికి విదేశాలలో ఎట్టి చరాస్తులున్నా దానికి ఇది వర్తిస్తుంది.

వారసులయొక్క దూరపు దగ్గరతనాలను, వారసత్వపు పరంపరలోని తారతమ్యాన్ని గణించి, ఆ తారతమ్యాలను మెట్లుగా తీసుకొని ఈ పన్ను విధిస్తారు. ఇందులో మొట్టమొదటి మెట్టు 50 వేల రూపాయలుగా నిర్ణయించబడింది. ఈ మెట్టులోపల వున్నవారి ఆస్తులకు పన్ను వుండదు.

ఆస్తి హక్కుదారులు ఒకరి తరువాత ఒకరుగా వెంటవెంటనే చనిపోవడం జరిగి, ఒకే ఆస్తికి 5 సంవత్సరాల్లోపల వారసత్వ పారంపర్యం ఏర్పడేపక్షంలో ఈ పన్నును మొదటి సంవత్సరంలో అయితే నూటికి 50 వంతులు, రెండో సంవత్సరంలో అయితే నూటికి 20 వంతులు, మూడో సంవత్సరంలో అయితే నూటికి 20 వంతులు, నాలుగో సంవత్సరంలో అయితే నూటికి 10 వంతులు తగ్గిస్తారు. ఒక వ్యక్తి మరణించిన మూడు నెలల్లోగా మరొక వారసుడు మరణిస్తే ఈ రెండు చావులు ఒక్క చావుక్రిందనే గణిస్తారు.

ఒక వ్యక్తి చనిపోతే, ఆ వ్యక్తి ఆస్తి యెవరికి సంక్రమిస్తుందో వారంతా ఈ పన్నును చెల్లించాలి. ఆయా వారసులకు ఎంత ఆస్తి వస్తుందో, ఆ ఆస్తి సగటు విలువనుబట్టి దానిమీద ఈ పన్నును లెక్క

స్తారు. ఆ ఆస్తి అట్టి వారసులకు దక్కిందా, లేదా అనే విషయం అధికారులకు అనవవిరం. తన అజాగ్రతవల్ల ఆ వారసుడు ఆ ఆస్తిని దక్కించుకోలేక పోయినా పన్నును చెల్లించి తీరవలసిందే.

ఈ పన్నును, ఆస్తులు సంక్రమించినవారు, ఖానుందు చనిపోయిన ఆరునెలలలోగా చెల్లించాలి. ఈ లోపల ఈ పన్నుపడే ఆస్తులు ఏమేమి తమకు సంక్రమిస్తున్నాయో, వాటి అన్నింటికి చెందిన స్టేటుమెంటును తీసుకుపోయి కంట్రోలరుకు దాఖలు పరచాలి. కామందు చచ్చిన రోజు నుంచి ఆ పన్నును లెక్కకడతారు. అయితే పన్ను చెల్లింపును అవసర మనుకుంటే కంట్రోలరు వాయిదా వేయవచ్చు. ఈ వారసులు దాఖలు పరచుకొన్న స్టేటుమెంట్లు సవ్యంగా వున్నాయో, అపసవ్యంగా వున్నాయో పరిశీలన చేసేందుకు ఎటువంటి వ్యవహార పత్రాలనైనా తనకు చూపించవలసిందని కోరే ఆధికారం కంట్రోలరుకు వుంది.

ఈ పన్ను ఎంతో, నిర్ణయించిన అనంతరం ఆ పన్నును కట్టవలసి వున్న వ్యక్తులకు డిమాండు నోటీసు పంపిస్తారు. పన్ను ఎంత కట్టాలి, ఎంతకాలంలో కట్టాలి, ఎవరికి కట్టాలి, అన్నీ అందులో వుంటాయి. ఈ పన్ను కట్టేవాళ్లు, ఒకే ఆస్తికి సంబంధించిన ఒకళ్ళకన్న యెక్కువ వున్నట్లయితే ఈ పన్నును సమష్టిగా చెల్లింపవచ్చును. లేక వేరు వేరుగాను చెల్లించవచ్చును.

ఈ పన్ను విధించేటప్పుడు, దానిని ఎట్లా నిర్ణయించారో తేల్చేందుకుగాను, చనిపోయినవ్యక్తి సిరచరాస్తులకు రెండింటిని కలిపి ఒకే ఎస్టేటుగా లెక్కకడతారు. ఇటువంటి ఆస్తి స్వార్జితమైనదైనా, మొత్తం అంతటిమీదా పన్ను వేస్తారు.

ఈ మరణ సుంకాన్ని నిర్ణయించేటప్పుడు కొన్నికొన్ని బుణాలను ఖర్చులను ఆస్తిలోనుంచి మినహాయించవలసి వుంటుంది. ఆ మినహాయించడం ఎట్లా మినహాయించాలో ఎంత మినహాయించాలో ఈ శాసనం స్పష్టంగా పేరొక్కంటున్నది.

(1) కర్మకు అయ్యే ఖర్చులు; ఇవి రు. 1000 కి మించకూడదు. (2) బుణాలు మొదలయినవి. (3) స్త్రీ ధనం; భరణం మొదలయినవి.

వీటిలో ఏవీ 5 వేలకు మించకూడదు. (4) విదేశాలలో ఆస్తి యేదన్నా వుంటే, దాన్ని చూసుకు నేందుకు గాని, లేక దానిని అమ్మి సొమ్మును తెచ్చుకు నేందుకు గాని అయ్యే ఖర్చులు, ఈ ఖర్చులు విదేశాల్లో వున్న ఆస్తిలో నూటికి 5 వంతులకు మించకూడదు. (5) మృతుడు చనిపోక ముందు కట్టవలసివున్న పన్నులు అతడు కట్టకుండా చచ్చిపోతే ఆ మొత్తాలనుకూడా ఋణాలక్రింద పరిగణించి, ఆస్తిలోనుంచి తీసి వేస్తారు.

పన్ను రేట్లు

ఆస్తి విలువ	రు.	50,000 లోపు అయితే పన్ను లేదు.	
తరువాతి	రు.	50,000 లపై నూటికి	4
ఆ తరువాతి	రు.	లక్షపై నూటికి	10
ఆ తరువాతి	రు.	$3\frac{1}{2}$ లక్షలపై నూటికి	15
ఆ తరువాతి	రు.	5 లక్షలపై నూటికి	25
ఆ తరువాతి	రు.	5 లక్షలపై నూటికి	30
ఆ తరువాతి	రు.	5 లక్షలపై నూటికి	40
ఆ తరువాతి	రు.	5 లక్షలపై నూటికి	50
ఆ తరువాతి	ఆస్తి	అంతటిపై నూటికి	85

వసూళ్ళు:

1965_60 నుంచి దేశంలో వసూలయిన మరణసుంకాల వివరాలివి:

1965_66: రు. 6,66,00,000; 1966_67: రు. 6,26,00,000;
1967_68: రు. 6,37,00,000; 1968_69: రు. 6,74,00,000;
1969_70: రు. 6,94,00,000; 1970_71: రు. 7,86,00,000;
1971_72: రు. 9,03,00,000; 1972_73: రు. 10,09,00,000;
1973_74: రు. 10,57,00,000; 1974_75: రు. 10,46,00,000;
1975_76: రు. 8,44,23,000; 1976_77: రు. 2,20,81,000.

ఇన్ కంటాక్స్

1978 ఫిబ్రవరి 28 వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన 1978-79 బడ్జెటు ప్రతిపాదనల ప్రకారం, ఇన్ కంటాక్స్ రేట్లలో మార్పులు చేయబడినవి.

1979 మార్చి 31 తో అంతమయే సంవత్సరంలో వచ్చిన ఆదాయంపై, ఈ క్రింది రేటులో పన్నులు వసూలు చేయబడుతవి. వ్యక్తి మొత్తం ఆదాయం,

(1) రు. 10,000 మించనట్లయితే; పన్ను లేదు.

(2) రు. 10,000 ల పైన రు. 15,000 లోపు అయితే, ఆదాయం రు. 8,000 పైన యెంతో దానిలో ప్రతి రూపాయకు 15 పైసాలున్నూ.

(3) రు. 15,000 పైన రు. 20 వేల లోపు అయితే - పన్ను 1,050 రూపాయలున్నూ, ఆదాయం రు. 15 వేల పైన ఎక్కువైన దానిలో ప్రతి రూపాయకు 18 పైసాలున్నూ.

(4) రు. 20 వేలకు పైన రు. 25 వేలకు లోపు అయితే - పన్ను 1,950 రూపాయలున్నూ, ఆదాయం 20 వేలకు పైన ఎక్కువయినదానిలో ప్రతి రూపాయకు 25 పైసాలున్నూ.

(5) రు. 25 వేలకు పైన రు. 30 వేల లోపు అయితే - పన్ను 3,200 రూపాయలున్నూ, ఆదాయం 25 వేలకు పైన యెక్కువయిన దానిలో ప్రతి రూపాయకు 30 పైసాలున్నూ.

(6) రు. 30 వేలకు పైన రు. 50 వేల లోపు అయితే - పన్ను 4,700 రూపాయలున్నూ, ఆదాయం 30 వేలకు పైన యెక్కువయిన దానిలో ప్రతి రూపాయకు 40 పైసాలున్నూ.

(7) రు. 50 వేలకు పైన రు. 70 వేలకు లోపు అయితే - పన్ను 12,700 రూపాయలున్నూ, 50 వేలకు పైన యెక్కువయిన ఆదాయంలో రూపాయకి 50 పైసాలున్నూ.

(8) రు. 70 వేలకు పైన, రు. లక్షలోపు ఆయితే - పన్ను 2270 రూపాయలున్నూ, 70 వేలకు పైన వచ్చిన ఆదాయంలో ప్రతి రూపాయకు 5వ పైసాలున్నూ,

(9) రు. లక్షకు పైబడిన ఆదాయంమీద పన్ను 89,200 రూపాయలున్నూ, లక్షకుపైన యెక్కువైన దానిలో ప్రతిరూపాయకు 60 పైసాలున్నూ.

పైన చెప్పిన పన్నులు కాక ప్రతివ్యక్తి తను కట్టే ఇన్‌కంటాక్స్ మీద నూటికి 15 రూపాయలు సర్‌చార్జీలు కట్టుకోవాలి.

ఇన్‌కంటాక్స్ ఆదాయం వివరాలు :

1965-66 రు 271,80 లక్షలు	1966-67 రు. 306,68 లక్షలు
1967-63 రు. 325,89 లక్షలు	1968-69 రు. 3 8,47 లక్షలు
1969-70 రు. 448,45 లక్షలు	1970-71 రు. 473,17 లక్షలు
1971-72 రు. 536,74 లక్షలు	197 -73 రు. 629,93 లక్షలు
1973-74 రు. 745,16 లక్షలు	1974-75 రు. 874,41 లక్షలు
19 5-76 రు. 538,63,63,000;	1976-77 రు. 613.13 లక్షలు

ఇన్‌కంటాక్స్ కట్టేవారి సంఖ్య 1973 మార్చిలో 33,88,259 కాగా, 1976 మార్చినాటికి 37,96,258 అయింది.

ఆస్తి పన్ను

దేశంలోని ప్రతి వ్యక్తి ఆస్తిమీదా, ప్రతి హిందూ అవిభక్త కుటుంబపు ఆస్తిమీదా పన్ను వేయడం పద్ధతి 1957 ఏప్రిల్ నుంచి అమలులోకి వచ్చింది.

ఏ వ్యక్తి ఆస్తి అయినా రు. ఒక లక్షకంటే ఎక్కువ విలువచేసేది అయితే అతడు చెల్లించవలసిన పన్ను వివరాలివి :

ఆస్తి మొత్తంలో మొదటి లక్షరూపాయలపై పన్ను లేదు. ఆపై అయిదు లక్షల రూపాయల వరకు, నూటికి అర రూపాయ; ఆపైన అయిదు లక్షలపై నూటికి ఒకటిన్నర రూపాయలు; ఆపైన అయిదు లక్షలపై నూటికి రెండు రూపాయలు, ఆపైబడిన మొత్తానికి నూటికి రెండున్నర రూపాయలు.

హిందూ అవిభక్త కుటుంబానికి, మొత్తం ఆస్తిలో మొదటి రెండు లక్షల రూపాయలపై పన్నులేదు. ఆపైన మూడు లక్షల రూపాయలపై నూటికి రూపాయ; ఆపైన ఐదు లక్షల రూపాయలపై నూటికి రెండు రూపాయలు; ఆపైన అయిదు లక్షల రూపాయలకు నూటికి మూడు రూపాయలు; ఆపైన నూటికి అయిదు రూపాయలు.

ఆస్తి పన్నువల్ల ప్రభుత్వ ఆదాయం 1966_67 లో రు. 10,73,00,000; 1967_68 లో రు. 10,70,00,000; 1968_69 లో రు. 11,11,34,000; 1969_70 లో రు. 10,62,00,000; 1970_71 లో రు. 15,31,00,000; 1971_72 లో రు. 25,14,46,000; 1972_73 లో రు. 35,94,00,000; 1973_74 లో రు. 35,78,00,000; 1974_75 లో రు. 39,23,00,000; 1975_76 లో రు. 53,72,99,000; 1976_77 లో రు. 60,44,18,000.

కానుకలపై పన్ను

ఏ వ్యక్తి అయినా తన ఆస్తినిగాని, విలువగల వస్తువులనుగాని, డబ్బునుగాని ఎవరికైనా కానుకగా ఇచ్చినా, దానం చేసినా, ఆ విలువను బట్టి పన్ను విధింపబడుతుంది. అయితే తన బిడ్డలకు వివాహ సమయంలో కానుకగా రు. 5,000 విలువగల కానుకలను ఇవ్వవచ్చును. దీనిపై పన్ను లేదు. ఏ వ్యక్తి అయినా తన జీవితకాలంలో తన భార్యకు మొత్తం రు. 50 వేల విలువగల కానుకలను ఇవ్వవచ్చును. దీనిపై పన్ను లేదు.

పైన చెప్పినవి కాక, మరి యే యితర కానుకలనైనా రు. 5,000 విలువకు పైబడి ఒకే సంవత్సరంలో ఒక వ్యక్తి ఇచ్చినట్లయితే ఆ కాను కపై యీ క్రింద పన్ను చెల్లించాలి.

మొదటి రు. 20,000 మీద నూటికి అయిదు 1000
ఆపయిన రు. 30,000 మీద నూటికి 10 3000
ఆపయిన రు. 50,000 మీద నూటికి 15
ఆపయిన రు. లక్షమీద నూటికి 20
ఆపయిన రు. మూడు లక్షలమీద నూటికి 25
ఆపయిన రు. 5 లక్షలమీద నూటికి 30
ఆపయిన రు. 5,00,000 మీద నూటికి 40
ఆపయిన రు. 5,00,000 మీద నూటికి 50
ఆపయిన ఎంతయినా నూటికి 75

ఈ పన్నులవలన కేంద్ర ప్రభుత్వానికి 1965_66 లో రు. 2,27,00,000; 1966_67 లో రు. 1,74,78,000; 1967_68 లో రు. 1,29,73,000; 1968_69 లో రు. 1,51,22,000; 1969_70 లో రు. 2,36,00,000; 1970_71 లో రు. 3,54,00,000; 1971_72 లో రు. 3,51,77,000; 1972_73 లో రు. 4,02,45,000; 1973_74 లో రు. 4,79,00,000; 1974_75 లో రు. 5,06,00,000; 1975_76 లో రు, 5,10,53,000; 1976_77 లో రు. 5,67,10,000 ఆదాయం వచ్చింది.

జాతీయ ఆదాయం

భారతదేశంలో ప్రజల మొత్తం నికర ఆదాయం, 1970_71 లోని ధరల ప్రకారం, ఈ క్రింది విధంగా ప్రకటించబడింది.

1970_71 : రు. 36,654 కోట్లు
1971_72 : రు. 37,202 కోట్లు
1972_73 : రు. 36,783 కోట్లు
1973_74 ; రు. 38,701 కోట్లు.
1974_75 : రు. 39,839 కోట్లు
1975_76 : రు. 42,200 కోట్లు
1976_77 : రు. 42,837 కోట్లు

పై లెక్క ప్రకారం, ప్రజల సగటు, నికర ఆదాయం, తలకు యీ క్రిందివిధంగా ప్రకటించబడింది.

1970_71 : రు. 636;
1971_72 : రు. 629;
1972_73 : రు. 606;
1973_74 : రు. 626.
1974_75 : రు. 618;
1975_76 : రు. 659;
1976_77 : రు. 655;

నేషనల్ సేవింగ్స్

ప్రతి వ్యక్తి తాను సంపాదించే దానిలో కొంత డబ్బును, ముందు ఆవసరానికిగాని, వృద్ధాప్యానికిగాని దాచుకోవడం అలవాటు చేసుకోవాలి. అలా దాచుకొన్న డబ్బును, అది వృద్ధిపొందే పద్ధతిలో, అసలుకి నష్టం రాకుండా పెట్టుబడిగా వినియోగించడం జాగ్రతి కలవారు చెయ్యవలసినపని. అలా పెట్టుబడి పెట్టడం మూడు విధాలు. మంచి పద్ధతుల మీద నడుపబడుతున్న బ్యాంకీలో దాచుకోవడం, ఇన్సూరెన్సు చేయడం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు కొనడం, బ్యాంకీలలో డబ్బు దాచుకోవడం విషయమై వివరాలను ఏ బ్యాంకి మేనేజరును అడిగినా చెపుతాడు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు కొనడం అంటే, డబ్బును గవర్నమెంటు వద్ద దాచుకొనడం అన్నమాట. ఇలా దాచుకున్న డబ్బుకు అయిదేళ్ళు దాచుకొంటే నూటికి 8$\frac{1}{4}$ వంతున వడ్డియిస్తారు. అయితే సర్టిఫికేట్లను ఎన్ని సంవత్సరాల గడువుకు కొంటే అన్ని సంవత్సరాలూ అలాగే వుంచవలసిన పనిలేదు. అవసరం కలిగినట్లయితే గడువులోపలనే వాటిని మార్చుకోవచ్చును. అప్పటివరకు అయినవడ్డీతో సహా తమ డబ్బు తాము తీసుకోవచ్చును.

ఈ సర్టిఫికేట్లు రు. 5; 10; 100; 1,000; 5,000 విలువలో సేవింగ్సు బ్యాంకుగల ఏ పోస్టాఫీసులోనైనా దొరుకుతవి.

ఒకవ్యక్తి తన పేరుమీద 25,000 రూపాయల విలువల సర్టిఫికేట్లను కొనవచ్చును. ఈ సర్టిపికేట్లమీద కూడే వడ్డీమీద ఇన్‌కంటాక్సు లేదు.

ఇన్సూరెన్సు

ఇన్సూరెన్సు వ్యాపారంలో, జీవిత భీమావ్యాపారం చేస్తున్న కంపెనీ లన్నిటినీ, 1956 జనవరి 19 వ తేదిన, కేంద్రప్రభుత్వం స్వాధీన పరచుకున్నది. ఆ తేదినుంచి, జీవితభీమా వ్యాపారం కేంద్రప్రభుత్వాధికారంలో జరుగుతున్నది.

తన స్వాధీనంలోకి తీసుకొన్న జీవిత భీమా వ్యాపారాన్ని సక్రమంగా నిర్వహించడానికీ, దానికి సంబంధించిన పరిపాలనను సంపూర్ణంగా నిర్వహించడానికీ, లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే సంస్థను కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ కార్పొరేషన్ 1956 సెప్టెంబర్ 1 వ తేదీనుంచి అమలులోకి వచ్చింది.

ఇన్సూరెన్సు వ్యాపారం సాగించడంలో, ఇండియా అయిదు ప్రాంతాలుగా విభజింపబడింది. ఆ ప్రాంతాల (జోనల్) ఆఫీసులు ఉండే నగరాలు ఇవి: మధ్యప్రాంతం, కాన్పూరు; తూర్పు ప్రాంతం, కలకత్తా; దక్షిణ ప్రాంతం, మదరాసు; పశ్చిమ ప్రాంతం, బొంబాయి; ఉత్తర ప్రాంతం, ఢిల్లీ.

ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు నాలుగూ దక్షిణ ప్రాంతంలోకి వస్తాయి.

ప్రతివ్యక్తి గమనించవలసిన ముఖ్యాంశాలు ఏమిటంటే:

తన జీవితంమీద యెంతో కొంత విలువ వుండడంకోసం, తన శక్తినిబట్టి, కనీసం వెయ్యిరూపాయలకైనా ఇన్సూరెన్సు చెయ్యాలి.

అలవాటు తప్పకుండా నియమిత కాలానికి, తాను చెల్లించవలసిన డబ్బును చెల్లించాలి.

ఇన్సూరు చేసిన వెంటనే, తన వయస్సును గురించిన దాఖలాను పంపి, ఆ విషయంలో సందేహం లేకుండా చూచుకోవాలి.

పరిమితకాలంలో తాను చనిపోయినట్లయితే, తన ఇన్సూరెన్సు డబ్బును తన కుటుంబములో ఎవరికి ఇయ్యాలో ముందుగానే తెలియపరచుకోవాలి.

సాయుధ బలాలు

ఇప్పుడు ఇండియాలో వున్న సైన్యానికి పునాది, ఈస్టిండియా కంపెనీవారు తమ ఫ్యాక్టరీల రక్షణకు పదహేడవ శతాబ్దంలో ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న కాపలా దళాలు. క్రమేపీ ఈ దళాల సంఖ్య హెచ్చు చేయబడింది. ఈస్టిండియా కంపెనివారు దేశీయ వ్యవహారాలలో జోక్యం కలిగించుకొని, దేశీయ రాజుల పరస్పర కలహాలలో యెవరికో ఒకరికి సహాయపడడమూ, క్రమేపి తామూకూడా ఇండియాలో రాజ్యాన్ని సంపాదించుకోవడమూ జరగడంతో తమ సైన్యాన్ని విస్తరింప చేయడమూ, సైనికులకు మంచి తర్ఫీదు ఇవ్వడమూ జరిగింది. బ్రిటిషువారు తయారుచేసిన యీ సైన్యంలో వున్న బ్రిటిషు సైనికులకు సోల్జర్లని, భారతీయ సైనికులకు సిపాయీలనీ వ్యవహార నామం వుండేది.

1857 లో సిపాయీలు సాగించిన మొదటి భారతీయ స్వాతంత్ర్య సమర ఫలితంగా, ఇండియా పరిపాలనను ఈస్టిండియా కంపెనీ చేతినుండి బ్రిటిషు ప్రభుత్వం తీసుకున్నది. అప్పుడు ఇండియాలోని సైన్యం బొంబాయి, మదరాసు, బెంగాల్ రాష్ట్రీపు సైన్యాలుగా మూడు భాగాలుగా చెయ్యబడింది.

ఆనాటి ఇండియాలోని సైన్యంలో 65,000 మంది బ్రిటిషు సైనికులు, 4,40,000 భారతీయ సైనికులూ వుండేవారు.

బ్రిటిషువారు భారతదేశంలో సైన్యాలను సమకూర్చడం ఆరంభించినప్పటినుంచీ చాలాకాలందాకా, భారతీయు లెవ్వరికీ బాధ్యతగల హోదాలను సైన్యంలో ఇవ్వలేదు. మొట్టమొదటిసారి 1918 లో భారతీయులకు సైన్యంలో ఆఫీసరు హోదా ఇవ్వడం జరిగింది. తరువాత, క్రమేపి కొద్దికొద్దిగా కింగ్స్‌కమిషను (ఆఫీసరు హోదా) లను భారతీయులకు ఇవ్వడం జరిగినా, 1939 నాటికి భారతదేశంలోని సైన్యం అంతటిలోనూ 6,000 మందికంటే ఎక్కువగుండి ఆఫీసరు ఉద్యోగాల్లో లేరు.

1939 లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తర్వాత కొంచెం ఎక్కువగానే భారతీయులకు ఇండియా సైన్యంలో ఆఫీసర్

ఉద్యోగాలు ఇవ్వబడినవి. యుద్ధం ముగిసేటప్పటికి, దాదాపు 8,000 మంది భారతీయులు ఆఫీసరు హోదాలో వున్నారు.

ప్రపంచ యుద్ధం ముగిసిన రెండు సంవత్సరాలలో, రాజకీయ పరిస్థితులు అతివేగంగా మార్పు చెందటంలో, సైన్యశాఖ పునర్నిర్మాణము విషయమై ఏర్పాటు జరుగలేదు. 1947 ఆగస్టు 15 వ తేదీన భారతదేశ విభజన జరగడంతో భారతదేశపు సైన్యంకూడా విభజింపబడింది. ఆనాటికి భారతదేశంలోవున్న సైన్యంలో రెండు భాగాలు ఇండియా వంతుకి, ఒక భాగం పాకిస్తాన్ వంతుకి వచ్చాయి.

దేశ విభజనతోపాటు, దేశ స్వాతంత్ర్యంకూడా లభించినందున ఇండియాలోని బ్రిటిషు సైనికులందరిని విడుదల చెయ్యడంకూడా జరిగింది. ఇండియాలోని ఆఖరు బ్రిటిషు పటాలం, 1948 ఫిబ్రవరి 28 వ తేదిన ఇండియానుంచి వెళ్ళిపోయింది.

ఇండియా సర్వసైన్యాధిపతిగా మొట్టమొదటి భారతీయుని నియామకం 1948 డిసెంబరులో జరిగింది. ఈ పదవికి నియమింపబడిన జనరల్ కె. ఎం. కరియప్ప 1949 జనవరి 14 వ తేగీన పదవీస్వీకారము చేశారు.

సాయుధ బలాల నిర్వహణ

ప్రస్తుతం ఇండియా సాయుధబలాల నిర్వహణ ఎలా జరుగుతున్నదంటే:

సైన్యాలన్నీ సర్వసైన్యాధిపతికి లోబడివుంటాయి. నౌకాదళాలన్నీ సర్వనౌకాదళాధిపతికి లోబడివుంటాయి—విమానదళాలన్నీ సర్వ విమాన దళాధిపతికి లోబడివుంటాయి. ఈ ముగ్గురునూ ప్రభుత్వ రక్షణ శాఖామంత్రికి బాధ్యులై వుంటారు. సైన్య నిర్వహణం విషయంలో ఏ యే విధానాలు అవలంబించాలో మొదలైనవాటిని ప్రభుత్వ మంత్రిమండలి నిర్ణయించి, వాటిని మంత్రిమండలిలో ఏర్పాటుచేయబడిన డిఫెన్సుకమిటీ ద్వారా రక్షణశాఖామంత్రికి తెలియజేస్తారు. రక్షణశాఖామంత్రి ఈ విధానాలను తన కార్యాలయంద్వారా వివిధ బలాల అధిపతులకు తెలియజేసి, అవి అమలుజరిగేటట్లు చూస్తారు.

సైన్యం

ఇండియా సైన్యం అనేక భాగాలుగా విభజింపబడివుంది. అవేమిటంటే—కవచ దళాలు; ఫిరంగి దళాలు; సైనిక ఇంజనీరు దళాలు; గుమస్తా దళాలు.

సైన్యంలో ఆఫీసర్లు, సైనికులు అన్ని హోదాలవారు, సుమారు పదిలక్షలమంది వున్నారు.

నౌకాదళం

ఈనాటి ఇండియా నౌకాదళపు పుట్టుక, 1612 లో జరిగిందని చెప్పవచ్చును. ఆరోజులలో డచ్చివారు, పోర్చుగీసువారు తమ నౌకలను ఆటంకపరచకుండానూ సముద్ర దొంగలు తమ నౌకలను దోచుకోకుండానూ తమ నౌకలలో సాయుధ నావికదళాలను వుంచుకోడానికి నిశ్చయించి, ఈస్టిండియా కంపెనీవారు రెండు సాయుధ నౌకలను ఏర్పాటు చేసుకున్నారు. క్రమేపి, ఈ నౌకల సంఖ్య పెరిగి, ఇండియా ప్రభుత్వాధిపత్యంలో పెద్ద నౌకాదళమే ఏర్పడింది.

ఇండియాతీరం చాలా పొడవైనది గనుక, ప్రస్తుతం వున్న నౌకాదళం తీర రక్షణకు చాలదు. ఇండియా నౌకాదళాన్ని తగినంతగా విస్తరింప చెయ్యడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేశారు. నౌకాదళంలో పనిచేసే నావికుల (రేటింగ్స్) కు ట్రెయినింగు బొంబాయి, కొచ్చిన్, విశాఖపట్టణములలో ఇవ్వబడుతుంది.

ఎక్కువమంది యువకులు నౌకాదళంలో చేరి, అతి ముఖ్యమయిన యీ దేశ రక్షణలో పాల్గొనవలసిన అవసరం ఎంతేనా వుంది.

ఇండియా స్వాతంత్ర్యాన్ని పొందినతరువాత అంటే, 1947 ఆగస్టు 15 నుంచి 1949 నవంబరు 29 నాటికి కొత్తగా యేడు నౌకలను సుమారు 2,43,00,000 రూపాయల వ్యయంతో ఇండియా ప్రభుత్వం కొన్నారు.

ఇండియాకు ప్రత్యేకంగా ఒక డెస్ట్రాయర్ దళాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతో ఇండియా ప్రభుత్వం బ్రిటన్ నుంచి మూడు నౌకలను

(ఒక్కొక్కటి 1,079 టన్నులు) కొన్నారు. రాజపుట్, రంజిత్, రాణా అనే పేర్లతో యీ మూడు నౌకలు బొంబాయికి 1948 జనవరి 23 వ తేదిన చేరినవి. ఈ నౌకలు మూడూ 1942 లో నిర్మించబడినవి. ఒక్కొక్కదాని పొడవు 350 అడుగులు; ఒక్కొక్కదానిలో నాలుగేసి 4·7 అంగుళాల మూతిగల ఫిరంగులు వుంటాయి.

ప్రస్తుతం ఇండియాకు రాజపుట్, రంజిత్, రాణా, గోదావరి, గంగ, గోమతి అనే డెస్ట్రాయర్ నౌకలు; తారాగిరి, దునగిరి, వింధ్యగిరి, కృష్ణ, బ్రహ్మపుత్ర అనే అయిదు ఫ్రిగేట్ నౌకలూ; బొంబాయి, కొంకణ, మదరాసు, బెంగాల్, రోహిల్‌ఖండ్, బెసిన్, భీమునిపట్టణం అనే ఏడు మైన్‌స్వీపరు నౌకలూ, ఇన్‌కాస్టి గేటరు, సట్లెజ్ అనే రెండు సర్వే నౌకలు; ఢిల్లీ, మైసూరు అనే క్రూయిజరు నౌకలు; కృపాణ్, కుఠార్ అనే జలాంతర్గామి విధ్వంసక ఫ్రిగేట్లు, వైక్రాంత్ అనే విమానవాహక నౌకలు, ఎనిమిది సబ్మెరిన్లు ఉన్నాయి.

నౌకాదళంలో ఆఫీసర్లు, నౌకా సైనికులు మొత్తం 46,000 మంది ఉన్నారు.

విమానదళం

భారతదేశంలో మొట్టమొదటి విమానదళం, 1935 ఏప్రిల్‌లో ఏర్పాటు చేయబడింది. ఆ విమానదళ బలపు సంఖ్య ఎంతంటే మూడు విమానాలు ఆరుగురు వైమానికులు. ఇంత స్వల్పంగా ఆరంభమైన విమానదళం, రెండవ ప్రపంచయుద్ధం ముగిసేటప్పటికి పది స్క్వాడ్రనుల బలంగా తయారైంది. వీటిలో ఎనిమిది యుద్ధచర్యలలో పాల్గొనే విమానాలుగల స్క్వాడ్రనులు; రెండు యుద్ధసామగ్రిని సరఫరాచేసేవి.

1947 ఆగస్టులో దేశవిభజనతోపాటు విమానదళ విభజనకూడా జరిగింది. యుద్ధచర్యలలో పాల్గొనే విమానాలుగల స్క్వాడ్రనులు ఏడు, యుద్ధసామగ్రిని సరఫరాచేసే విమానాలుగల స్క్వాడ్రను ఒకటి ఇండియా వంతుకు వచ్చాయి.

ఇండియా వైశాల్యం, ఇండియాకు గల ప్రాముఖ్యతలనుబట్టి ప్రస్తుతమున్న విమానదళపు బలం చాలదు. ఈ దళాన్ని బాగా విస్తరింపచేయడానికి ప్రభుత్వం నిశ్చయించారు.

ఇండియా విమానదళంలో బాంబరు స్క్వాడ్రనులు, జెట్ విమాన స్క్వాడ్రనులు కూడా ఏర్పాటు చేయబడినవి. విమానదళబలం మొత్తం 45 స్క్వాడ్రనులు చెయ్యడం ప్రభుత్వ సంకల్పం.

ప్రస్తుతం కోయంబత్తూర్, జోద్‌పూరు, అంబాలా, బెంగుళూరు, మదరాసులలో వైమానికులకు తర్ఫీదునిచ్చే కేంద్రాలు వున్నాయి. ఇండియాలో తర్ఫీదు పొందిన వైమానికులలో కొందరిని ప్రతియేటా ఇంగ్లండుపంపి, ఉత్తమ శిక్షణను ఇప్పించడానికి కూడా ఏర్పాటు చేయబడినది.

విమానదళంలో ఆఫీసర్లు, వైమానిక యోధులు మొత్తం లక్ష మంది వున్నారు.

చీఫ్ ఆఫ్ స్టాఫ్

సాయుధ దళాల అధిపతులను చీఫ్ ఆఫ్ స్టాఫ్ అని పిలువవలసిన దని భారత ప్రభుత్వం 1955 లో నిర్ణయించింది. సర్వ సైన్యాధిపతిని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అని, నౌకా దళాధిపతిని చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అనీ, విమాన దళాధిపతిని చీఫ్ ఆఫ్ ఏర్ స్టాఫ్ అనీ పిలుస్తారు.

నేషనల్ కేడెట్ కోర్

ఇండియాలోని యువకులకు సైనికశిక్షణ ఇవ్వడానికీ, అలా శిక్షణ పొందినవారిలో అర్హులైనవారికి సైన్యంలో ఉద్యోగాలు ఇవ్వడానికి ఒక పథకం తయారుచేయబడింది. ఆ పథకంప్రకారం ఇండియాలో నేషనల్ కేడెట్ కోర్ స్థాపింపబడింది. కేడెట్ అంటే సైనిక శిక్షణ పొందే యువకుడని అర్థం. కోర్ అంటే దళం అని అర్థం.

ఈ పథకం ఏమిటంటే, ఈ దళం రెండు భాగాలుగా వుంటుంది. భాగానికి డివిజన్ అని పేరు. సీనియర్ డివిజన్ అంటే కాలేజీ విద్యార్థుల దళం, జూనియర్ డివిజన్ అంటే హైస్కూలు విద్యార్థుల దళం. ఈ దళాలలో బాలురదళాలు, బాలికల దళాలు వేరుగా ఉంటాయి.

నేషనల్ కేడెట్ కోర్‌లో ప్రతి విద్యార్థి చేరాలని నిర్బంధం లేదు. ఇష్టంవచ్చినవారే చేరవచ్చును. అలా చేరి తర్ఫీదు పొందినవారు తప్పనిసరిగా సైన్యంలోచేరి యుద్ధకార్యాలలో పాల్గొనాలనే నిర్బంధం ఏమీలేదు. ఈ తర్ఫీదు కేవలమూ, యువకులకు సైనిక శిక్షణను ఇచ్చి, వారు ప్రయోజకులుగా తయారయ్యేటట్లు చెయ్యడానికి ఉద్దేశింపబడింది.

జూనియర్ డివిజన్‌లో చేర్చుకొనబడే కేడెట్ వయస్సు 13 ఏండ్ల లోపు వుండకూడదు, 17 ఏండ్లకు మించకూడదు.

1975 జనవరి 1 నాటికి నేషనల్ కేడెట్ కోర్, జూనియర్ డివిజన్‌లోవున్న మొత్తం కేడెట్ల సంఖ్య 6,50,210.

1975 జనవరి 1 నాటికి నేషనల్ కేడెట్ కోర్ సీనియరు డివిజన్‌లో మొత్తం 3,61,163 మంది కేడెట్లు వున్నారు.

నేషనల్ డిఫెన్స్ ఎకాడెమీ

ఇండియాలోని సైన్య, నౌకా, విమాన దళాల్లోని ఆఫీసరు ఉద్యోగాలకు భారతీయులను తయారు చేయడానికి ఒక కళాశాల (మిలిటరీ ఎకాడెమీ) ను స్థాపించడానికి ఇండియా ప్రభుత్వంవారు నిశ్చయించారు. ఈ కళాశాల, రెండవ ప్రపంచ యుద్ధంలో భారతీయ సైన్యాలు చూపిన ప్రతిభకు చిహ్నంగా పరిగణింపబడుతుందని కూడా ప్రకటించబడింది.

నేషనల్ డిఫెన్స్ ఎకాడెమీ పూనాకు 14 మైళ్ళ దూరంలో వున్న ఖడక్‌వస్లవద్ద స్థాపింపబడింది. ఇండియా సైన్య, నౌకా, విమాన దళాలకు ఆఫీసరులను తర్ఫీదు చేయడానికి ఇది ఉద్దేశింపబడింది. దీనిలో చేర్చుకొనబడే విద్యార్థులు కేవలము అర్హతలనుబట్టి ఎన్నుకోబడతారు. వారి వయస్సు 18 ఏండ్లకు పైన 19 ఏండ్లలోపు ఉండాలి. దీనిలో చేరడానికిముందు వారు మెట్రిక్యులేషనుగాని, దానితో సమానమైన

పరీక్షగాని చదివి వుండాలి. దీనిలో చేర్చుకొనబడిన విద్యార్థులకు తర్ఫీదు, భోజనవసతి, దుస్తులు ఉచితంగా యివ్వబడుతవి. ఇక్కడ తర్ఫీదు మూడేళ్ళు వుంటుంది. నౌకాశాఖలో చేరదలచిన విద్యార్థులు మాత్రం, 9 యేటనే చేరాలి. సైన్యశాఖలో చేరదలచిన యువకులు, మూడేళ్ళు తర్ఫీదు అయినతరువాత మరో ఏడాది ఇక్కడనుండి ఇతర సైన్యశాఖలను గురించి నేర్చుకోవాలి.

దీనిలో ప్రతి సంవత్సరమూ 600 లేక 700 మంది విద్యార్థులు చేర్చుకొనబడతారు.

వీర సత్కారం

ఇండియా నౌకా, సైన్య, విమానదళాల్లో అసాధారణమైన ధైర్య సయిర్యాలను ప్రదర్శించిన వీరులను సత్కరించడానికి, ఈ క్రింది బిరుదములు యివ్వడానికి కేంద్రప్రభుత్వంవారు నిశ్చయించారు.

ప్రథమ సత్కారం: పరమ వీరచక్ర

ద్వితీయ సత్కారం: మహావీరచక్ర

తృతీయ సత్కారం: వీరచక్ర

పరమ వీరచక్రపతక సత్కారం, ఇంతకుపూర్వం బ్రిటిషు ప్రభుత్వం ఇచ్చే విక్టోరియా క్రాస్ పతకంతో సమానమైన హోదాగలది.

చాలామందికి మహావీరచక్ర, వీరచక్ర సత్కారం జరిగింది. ఈ సత్కారాలన్నీ కాశ్మీర్ యుద్ధంలో పాల్గొన్నవారికే,

పరమ వీరచక్ర సత్కారాన్ని పొందినవారికి నెలకు రు. 50 భృతి ఇవ్వబడుతుంది. అదనంగా ప్రతిబార్‌కు రు. 8 భృతి ఇవ్వబడుతుంది.

సత్కారం పొందిన వీరుడు మరణించినట్లయితే ఈ భృతి అతని భార్యకు ఇవ్వబడుతుంది.

ఈ భృతి జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌లకు, అంతకు తక్కువ హోదాగలవారికి మాత్రమే ఇవ్వబడుతుంది. కమిషన్డ్ ఆఫీసర్‌లకు ఇవ్వబడదు.

అశోక చక్ర

యుద్ధచర్యల్లోగాక, ఇతర సందర్భాలలో సాహస, ధైర్యాలను ప్రదర్శించి ప్రశంసనీయమైన సేవ చేసినవారికి సాయుధబలాల్లో వున్నవారికేగాక ఇతర సామాన్య ప్రజలకుకూడా బహూకరణ చెయ్యడానికి 'అశోకచక్ర' పతకాన్ని ఏర్పాటుచేస్తూ ప్రెసిడెంటు ఉత్తరువు 1952 జనవరి 12 న జరిగింది.

గొప్ప సాహసము, త్యాగము చూపినవారికి అశోకచక్ర; గొప్ప సాహసము చూపినవారికి కీర్తిచక్ర; ప్రశంసనీయమైన సాహసము చూపినవారికి శౌర్యచక్ర పతకములు ఇవ్వబడుతవి.

సాయుధబలాల సిబ్బందిలో విధిబాధ్యతల నిర్వహణలో అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించినవారికి, గణనీయమైన సేవ చేసినవారికి బహూకరణ ఇవ్వడానికి, ఆరు కొత్త పతకాలను 1960 జనవరినుంచి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ పతకపు బిరుదులు ఇవి. విశిష్ట సేవాపతకం; సైన్య సేవాపతకం; విదేశ సేవాపతకం; సేనాపతకం; నౌకా సేనాపతకం; వాయు సేనాపతకం.

విశిష్ట సేవాపతకం మూడు తరగతులలో వుంటుంది. 1. పరమ విశిష్ట సేవాపతకం; 2. అతివిశిష్ట సేవాపతకం; 3. విశిష్ట సేవాపతకము.

జీవన రక్షాపతకం

అగ్నిప్రమాదం, జలగండం, మొదలైన ప్రమాదాలలో చిక్కుకున్నవారి ప్రాణాలను రక్షించినవారికి 'జీవన రక్షాపతకం' అనే బహుమతిని ఇవ్వడానికి రాష్ట్రపతి అనుమతి ఇవ్వబడింది. ఈ పతకం మూడు రకాలు: బంగారు, వెండి, ఇత్తడి.

సత్కారం పొందిన వీరుడు మరణించినట్లయితే ఈ భృతి అతని భార్యకు ఇవ్వబడుతుంది.

ఈ భృతి జూనియర్ కమిషన్ ఆఫీసర్లకు, అంతకు తక్కువ హోదాగలవారికి మాత్రమే ఇవ్వబడుతుంది. కమిషన్డ్ ఆఫీసర్లకు ఇవ్వబడదు.

ప్రజా సేవకు బహూకరణ

భారత్ రత్న

కళ, సారస్వతము, శాస్త్రపరిశోధన, పరిగణనీయమైన ప్రజాసేవ చేసినవారిని, జాతి, మత, స్త్రీ పురుష వివక్షత లేకుండా, గౌరవించడానికి భారత రత్న, అనే బిరుదును ఇవ్వవలసినదిగా ఇండియా ప్రెసిడెంటు 1954 జనవరి 5 వ తేదిన ప్రకటించారు. ఈ బిరుదుతోపాటు ఒక బంగారు పతకంకూడా ఇవ్వబడుతుంది. ఈ బిరుదులు గౌరవార్థం ఇవ్వబడినవే కాని, వీటిని పేరుకుముందు ఉపయోగించరాదు.

ఇంతవరకు ఈ బిరుదు పొందినవారు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ; చక్రవర్తి రాజగోపాలాచారి; సి. వి. రామన్; డాక్టర్ భగవాన్ దాస్; డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య; జవహర్‌లాల్ నెహ్రూ; పండిట్ గోవిందవల్లభ పంత్; డాక్టర్ డి. కే. కార్వే; విధన్ చంద్ర రాయ్; పురుషోత్తమదాస్ టాండన్; డాక్టర్ రాజేంద్రప్రసాద్; డాక్టర్ జకీర్ హుసేన్; డాక్టర్ పి. వి. కానె; లాల్ బహదూర్ శాస్త్రి; వి. వి. గిరి; శ్రీమతి ఇందిర గాంధి, కె. కామరాజ్.

పద్మవిభూషణ్

ఏవిధంగానైనా మహోత్తరమైన ప్రజాసేవ చేసినవారిని బహూకరించడానికి పద్మవిభూషణ్ అనే పతకము ఇవ్వవలసినదిగా, ఇండియా ప్రెసిడెంటు, 1954 జనవరి 5 వ తేదీన ప్రకటించారు. ఈ పతకము మూడు తరగతులలో వుంటుంది. 1. పద్మవిభూషణ్; 2. పద్మభూషణ్; 3. పద్మశ్రీ.

పద్మవిభూషణ్ పతకము బంగారుగిల్టుతో తయారుచేయబడినదిగా వుంటుంది. మహోత్తమమైన ప్రజాసేవ చేసినవారికి ఇవ్వబడుతుంది.

పద్మభూషణ్ పతకము వెండితో తయారు చేయబడినదిగా వుంటుంది. చాలా ప్రశంసార్హమైన ప్రజాసేవ చేసినవారికి ఇవ్వబడుతుంది.

పద్మశ్రీ పతకము వెండితో తయారుచేయబడినదిగా వుంటుంది.

ఇంతవరకు ఈ బిరుదును పొందినవారు: పద్మవిభూషణ్: బాల గంగాధర్ ఖేర్; వి. కె. కృష్ణమీనన్; నందలాల్ బోస్; డాక్టర్ సత్యేంద్రనాథ్ బోస్; డాక్టర్ జకీర్ హుసేన్; డాక్టర్ డి. కె. కార్వే; జె. ఆర్. డి. తాతా; డాక్టర్ సయ్యద్ ఫజల్ ఆలి; శ్రీమతి జానకి బాయ్ బజాజ్; చంమూలాల్ మాధవలాల్ త్రివేది; శ్రీ ప్రకాశ; ఎం. సి. సెతల్వాడ్; ఘనశ్యామదాస్ బిర్లా; డాక్టర్ జాన్ మత్తియ్; డాక్టర్ రాధా వినోదపాల్; గగన్ విహారి లల్లుభాయ్ మెహత; నారాయణ్ రాఘవన్ పిళ్ళై; శ్రీమతి విజయలక్ష్మి పండిట్; కుమారి ముత్యాల పద్మజనాయుడు; హెచ్. వి. ఆర్. అయ్యంగారు; హెచ్. వి. పటాస్కర్; డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్; డాక్టర్ సునీతి కుమార్ చటర్జీ; ఆచార్య కాకా సాహేబ్ కలేల్కార్; పండిట్ గోపినాథ్ కవిరాజ్; మెహినవాజ్ జంగ్; జనరల్ జె. ఎన్. చౌధురి; వీర్ మార్షల్ అర్జన్ సింగ్; వెలీరియన్ కార్డినల్ గ్రేషియాస్; బి. ఎన్. ఝా; సి. కె. భప్తారి; హాపిజ్ మహమ్మద్ ఇబ్రహీం; పి. వి. ఆర్. రావు; కృపాల్ సింగ్; కె. వి. కె. సుందరం; ఎం. ఎస్. ఆనే; ప్రొఫెసర్ పి. సి. మహలనోబిస్; డాక్టర్ ఎస్. చంద్రశేఖర్; డి. ఆర్. జోషి; జి. పాండె; డాక్టర్ హెచ్. ఖోరానా; డాక్టర్ మోహన్ సింహ మెహత; రాజేశ్వర దయాళ్; అంతోని లాన్సిలాట్ డయస్; ఆర్కాట్ రామస్వామి మొదలియార్; డాక్టర్ బి. ఆర్. షేన; లెఫ్టినెంట్ కర్నల్ హరబక్స సింగ్; జనరల్ వి. పి. కుమారమంగళం; గ్రూప్ కెప్టెన్ సురంజన్ దాస్; డాక్టర్ తారాచంద్; ఉస్తాద్ అల్లావుద్దీన్ ఖాన్; బి. శివరామన్; బి. పి. చలీహా; శ్రీమతి సుమతి మురారీ; ఉదయశంకర్; డాక్టర్ వి. ఎస్. షిరోడ్కార్; డాక్టర్ జీవరాజ్ ఎస్. మెహత; డాక్టర్ పి. బి. గజేంద్రగడ్కార్; డాక్టర్ విక్రం కారాభాయ్; వినోద్ విహారి ముఖర్జీ; హరీశ్ చంద్ర సరీన్; పీరేన్ డే; డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు; జాని గుర్‌ముఖ్ సింగ్ ముసాఫిర్; కర్నల్ బి. హెచ్. జెయిది; డాక్టర్ కె. ఆర్. రామనాథన్; డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి; కె. శంకరన్ పిళ్ళై; సలీం ఆలి; సత్యజిత్ రే; అజయ్‌కుమార్ ముఖర్జీ; డాక్టర్ ఎ. ఎన్. ఖోస్లా; ఆలి

యవర్ జంగ్ బహదూర్; సి. పి. ఎన్. సింగ్; వీర్ చీఫ్ మార్షల్ ఓంప్రకాశ్ మెహర్; శ్రీమతి టి. బాలసరస్వతి.

పద్మభూషణ్ బిరుదు పొందినవారిలో ఆంధ్రులు:

పెండ్యాల సత్యనారాయణరావు, మాడపాటి హనుమంతరావు, కర్నల్ సి. కె. నాయుడు, శ్రీమతి ముత్తా ఆండాళ్ వెంకటసుబ్బారావు, ప్రొఫెసర్ పూల తిరుపతిరాజు, మహారాజకుమార్ విజయ ఆనంద్, అయ్యదేవర కాళేశ్వరరావు, ఎల్. వెంకటకృష్ణ అయ్యర్, మోటూరి సత్యనారాయణ, డాక్టర్ కానూరి లక్ష్మణరావు, డాక్టర్ పి. రాధాకృష్ణరావు, మామిడిపూడి వెంకటరంగయ్య, మానుకొండ చలపతిరావు, గొగినేడి అప్పల నరసింహారావు, గుర్రం జాషువ, ములుకుట్ల రామబ్రహ్మం, విశ్వనాథ సత్యనారాయణ, డాక్టర్ పులిమిరి రామలింగస్వామి, అయ్యగారి సాంబశివరావు, నోరి గోపాలకృష్ణమూర్తి, బి. ఎన్. రెడ్డి, డాక్టర్ సి. శివరామమూర్తి, డాక్టర్ దేవులపల్లి కృష్ణశాస్త్రి, డాక్టర్ పెరుగు శివారెడ్డి.

పద్మశ్రీ బిరుదు పొందినవారిలో ఆంధ్రులు:

మాచాని సోమప్ప, స్థానం నరసింహారావు, కె. రామయ్య, ద్వారం వెంకటస్వామి నాయుడు, మోటూరి సత్యనారాయణ, కొమరవోలు చంద్రశేఖరం, అయ్యగారి సాంబశివరావు, నూతక్కి భానుప్రసాద్, చల్లగిరి నరసింహం, డాక్టర్ గదె కోటీశ్వరరావు, వి. నాగయ్య, శ్రీమతి భానుమతి రామకృష్ణ, డాక్టర్ గూడూరు వేంకటాచలం, కల్లూరి సుబ్బారావు, వింజమూరి వెంకటలక్ష్మి నరసింహారావు, అక్కినేని నాగేశ్వరరావు, సి. శివరామమూర్తి, నందమూరి తారక రామారావు, కుమారి యామిని కృష్ణమూర్తి, నేదురుమల్లి బాలకృష్ణ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వరరావు, డాక్టర్ పెరుగు శివారెడ్డి, డాక్టర్ పిడతల నరసింహయ్య, కేలంగి వెంకటరామయ్య, డాక్టర్ వడ్లమూడి వెంకటరావు, వేదాంతం సత్యనారాయణ శర్మ, మంగళంపల్లి బాల మురళీకృష్ణ, డాక్టర్ శిష్టా వెంకట సీతారామశాస్త్రి, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ, అయ్యంకి వెంకటరమణయ్య, పుట్టపర్తి నారాయణాచార్య, కుమారి వహీదా రహిమాన్, ఈమని శంకరశాస్త్రి, డాక్టర్

కడియాల రామచంద్ర, కల్లూరి గోపాలరావు, శ్రీమతి మనూమాబీగం, డాక్టర్ వల్లూరి సీతారామారావు, స్వామి ప్రణవానంద్ (పూర్వాశ్రమంలో వీరిపేరు కనకదండి వెంకట సోమయాజులు), భూపతిరాజు విస్సంరాజు, డాక్టర్ సి. నారాయణరెడ్డి, మహమ్మద్ ఫైజుద్దిన్ నిజామి. భారతరత్న, పద్మవిభూషణ్ మొదలైన ప్రశంసలను ఇకముందు ఇవ్వరాదని భారత ప్రభుత్వం 1977 జులై 13 న నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం, ఇకముందు యీ ప్రశంసలు ఇవ్వబడవు. ఇంతవరకు యీ ప్రశంసలను పొందినవారు, ఈ ప్రశంసలను బిరుదులుగా వుపయోగించకూడదు. తమ పేర్లముందు వీటిని వ్రాయకూడదు; ముద్రించకూడదు. అలా చేసినట్లయితే, ఆ ప్రశంసలు రద్దుచేయబడుతవి.

స్వాతంత్ర్య వీరులకు పింఛనులు

భారత స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొన్న వీరులకు పింఛనులు యిచ్చే పదతిని 1972 లో కేంద్రప్రభుత్వం ఆమోదించింది. ఈ పింఛను బ్రతికివున్న వీరునికీ, మృతుడైన వీరుని కుటుంబానికీ ఇవ్వబడుతున్నది. ఆరు నెలలకు తక్కువ కాకుండా జైలులో వున్నవారికే యీ పింఛను ఇవ్వబడుతుంది.

బ్రతికివున్న వీరునికి నెలకు రు. 200 లకు తక్కువ కాకుండానూ, మరణించిన వీరుని కుటుంబానికి నెలకు రు. 100 కు తక్కువ కాకుండానూ పింఛను ఇవ్వబడుతున్నది. కుటుంబమంటే మృతుడైన వీరుని తండ్రి, తల్లి, భార్య (ఆ సమరంలో పాల్గొన్న వ్యక్తి స్త్రీ అయితే ఆమె భర్త), అవివాహితలైన కుమార్తెలు, ప్రత్యేక సందర్భాలలో కుమారులు.

కుటుంబ పింఛనులు ఇచ్చేటప్పుడు, ప్రతి అవివాహిత కుమార్తెకు రు. 50 చొప్పున ఇవ్వబడుతుంది. అయితే, కుటుంబానికి ఇచ్చే మొత్తం పింఛను రు. 200 లకు మించదు.

జైలు శిక్ష అనుభవించిన పార్లమెంటు సభ్యులకూ, రాష్ట్ర శాసనసభల సభ్యులకు కూడా, ఈ పింఛను ఇవ్వబడుతుంది. కాని, వారి సంవత్సరాదాయం రు. 5,000 లోపు అయితేనే, వారు యీ పింఛనుకు అర్హులవుతారు.

ప్లానింగ్ కమిషన్

దేశంలో సహజసంపదనూ, మనుష్య బలాన్నీ, సరిగా పరిశీలించి యీ సంపదను సరిగా వుపయోగించి, ప్రజల ఆర్థిక సౌష్టవాన్ని పెంపొందించటానికి తగిన నిర్మాణ కార్యక్రమాలను తయారుచేసి, వాటిని అమలు జరిపించడానికి నేషనల్ ప్లానింగ్ కమిషన్‌ను నియమించడానికి 1950 మార్చి 15 వ తేదీన ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ ప్లానింగ్ కమిషన్ చేసేపనులు ఏమిటంటే: 1. దేశంలో భౌతిక, ఆర్థిక, మనుష్యసంపద ఎంతవుందో; విజ్ఞానశాస్త్రములు చదువుకున్నవా రెంతమంది వున్నారో పరిశీలించడం, శాస్త్రజ్ఞులు తక్కువగా వుంటే, వారి పంఖ్యను ఎక్కువ చేయడానికి మార్గాలను సూచించడం.

2. దేశ సంపదను సక్రమంగా వినియోగించడానికి తగిన పథకములను తయారుచెయ్యడం.

3. తయారుచేసిన పథకములను ఏ వరసలో అమలు జరిపించవలసినది నిర్ణయించడం.

4. దేశ ఆర్థిక సౌష్టవానికి కంటకములుగా వున్న పరిస్థితులను గమనించి వాటిని తొలగించడానికి మార్గాలు చూపడం.

చైర్మన్: ప్రధానమంత్రి మురార్జిదేశాయ్; డిప్యూటి చైర్మన్: డాక్టర్ డి. టి. లక్డావాలా. సభ్యులు: ప్రొఫెసర్ రాజకృష్ణ, వి. జి. రాజాధ్యక్ష, బి. శివరామన్, హోం మంత్రి, రక్షణ మంత్రి, ఆర్థిక మంత్రి.

ఫిలింపరిశ్రమ

భారతదేశంలో ఫిల్మింపరిశ్రమకు పునాదివేసినవ్యక్తి డి జి. ఫల్కే; 1913 సంవత్సరములో ఆయన తీసిన రాజా హరిశ్చంద్ర అనేది మన దేశములో మొట్టమొదట తయారయిన ఫిల్మం. తరువాత ఫిల్మం పరిశ్రమను ఇంకా అభివృద్ధిలోకి తెచ్చినవారు బాబూరావు పెయింటర్.

1913 నుంచి 1930 వరకు 17 సంవత్సరాలు మనదేశంలో తయారైన చిత్రాలన్నీ 'మూక' చిత్రాలేగాని, టాకీలులేవు. టాకీలు తియ్యడం

విదేశాల్లో 1926 లోనే ప్రారంభమైనప్పటికీ, మనదేశంలో మొట్టమొదట టాకీ 1931 లో గాని తయారుకాలేదు. దీనిని అర్దెషిర్ ఇరాని, కొంత మనదేశంలోనూ, కొంత ఇంగ్లండులోనూ తీశారు. అప్పటినుంచి టాకీ ఫిలిములు మనదేశంలో విస్తారముగా తయారవుతూనే వచ్చాయి.

1931 లో మొట్టమొదటి తెలుగుటాకీ ప్రహ్లాద. దీనికి డైరెక్టర్ హెచ్. యం. రెడ్డి. అప్పటినుంచి 1976 అంతానికి మొత్తం 1377 తెలుగు చిత్రాలు తయారైనాయి. 1976 లో తయారైన తెలుగు చిత్రాలు 93.

1976 నాటికి భారతదేశములో 60 స్టూడియోలు, 8,732 సినిమా హాళ్ళు వున్నాయి. ఫిలిం పరిశ్రమలో పనిచేస్తున్నవారి సంఖ్య దాదాపు లక్షన్నర, ఫిలిం కంపెనీల ఆదాయం ఏడాదికి 80 కోట్ల రూపాయలు.

ఆంధ్రప్రదేశ్ లో 851 సినిమాహాళ్ళు, 565 డేరాహాళ్ళు (మొత్తం 1416) వున్నాయి.

ఫిలిములకు బహుమతి:

1958 డిశెంబరు 1 తర్వాత, ప్రతి సంవత్సరమూ దేశములో తయారైన ఫిలిములలో ఉత్తమమైనవాటికి సంగీత నాటక అకాడమి బహుమతులను ఇస్తోంది.

రాష్ట్రపతి సువర్ణపతకం పొందిన చిత్రాన్ని తయారుచేసిన ప్రొడ్యూసర్‌కు రు. 40,000; డైరెక్టరుకు 15,000 నగదు బహుమానం ఇవ్వబడుతుంది. రజత పతకాన్ని పొందిన చిత్రాన్ని తయారుచేసిన ప్రొడ్యూసరుకు రు. 15,000 నగదు, డైరెక్టరుకు రు. 10,000 నగదు ఇవ్వబడుతవి.

1977 లో తయారయిన చిత్రాలలో ఉత్తమచిత్రంగా రాష్ట్రపతి సువర్ణపతకం, ఘటశ్రాద్ధ అనే కన్నడ చిత్రానికే ఇవ్వబడింది. రజత పతకం తెలుగు చిత్రం ఒక ఊరి కథ కు యివ్వబడింది.

రాష్ట్రప్రభుత్వ బహుమతులు:

తెలుగు ఫిలిములలో ఉత్తమ చిత్రాలకు బహుమతియిచ్చే పద్ధతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలులో పెట్టింది. మొదటి బహుమతి:

ప్రొడ్యూసరుకు రు. 25,000, బంగారు నంది; డైరెక్టరుకు రు. 10,000. రెండవ బహుమతి: ప్రొడ్యూసరుకు రు. 10,000, వెండినంది; డైరెక్టరుకు రు. 5,000. మూడవ బహుమతి: ప్రొడ్యూసరుకు రు. 5,000, కంచు నంది; డైరెక్టరుకు రు. 2 000.

1976 లో "ఊరుమ్మడి బ్రతుకులు" అనే ఫీలింకు ప్రథమ బహుమతి, "మహాకవి క్షేత్రయ్య" కు రెండవ బహుమతి, "అంతులేని కథ" కు మూడవ బహుమతి ఇవ్వబడినవి.

ఫిలిం సెన్సార్ బోర్డు:

ప్రభుత్వంవారు నియమించే సంస్థ. ఈ బోర్డు సర్టిఫికేటు ఇస్తేనే కాని దేశంలో ఏ ఫిలిమునూ ప్రదర్శించకూడదు. ప్రతి ఫిలిము నిర్మాణం పూర్తియైనతర్వాత, దానిని ఈ బోర్డులోని సభ్యులు కొందరు ముందుగా చూస్తారు. ఆ ఫిలిములో అసభ్య సంభాషణలుగాని సన్నివేశాలుగాని వున్నట్టయితే దానిని ప్రదర్శించటానికి అనుమతి ఇయ్యకూడదని ఆ సభ్యులు సూచిస్తారు. ఇలాంటి సెన్సార్ బోర్డులు 1951 జనవరి 15 పూర్వం ప్రతి రాష్ట్రంలోనూ వుండేవి.

ప్రతి రాష్ట్రంలోను ఒక్కొక్క సెన్సార్ బోర్డు వుండడంకన్న దేశానికంతకూ ఒకే సెన్సార్ బోర్డు వుంటే మంచిదనే ఉద్దేశముతో అలాంటి సెన్సార్ బోర్డును ఏర్పాటు చేయడానికి భారతప్రభుత్వము ఒక చట్టాన్ని 1951 జనవరి 16 నుంచి అమల్లో పెట్టారు.

ఈ బోర్డు ఆఫీసు బొంబాయిలో వుంది.

ఈ బోర్డు అధికారానికి లోబడి పనిచేసే ప్రాంతీయ కార్యాలయాలు మదరాసులో ఒకటి, కలకత్తాలో ఒకటి వుంటాయి.

ప్రాంతీయ ఆఫీసర్లకు సలహా ఇవ్వడానికి ప్రాంతీయ సలహా కమిటీలు వుంటాయి.

ఫిలిం సెన్సార్ బోర్డువారు, ఫిలిములను సెన్సార్ చేసినప్పుడు ఈ క్రింది విషయాలను మనసులో వుంచుకోవాలని ప్రభుత్వం సూచించారు. చూచేవారి నైతికప్రవర్తనను పాడుచేసే ఫిలిములను ప్రదర్శించనివ్వరాదు. దుష్ప్రేరణ, నేరములు, పాపము, అసభ్యప్రవర్తనపట్ల సానుభూతి

కలిగించే ఫిలిములను ప్రదర్శింపనివ్వరాదు. సృష్టి న్యాయాన్ని, మానవులు పరిగణించే చట్టాలనూ అపహసించే ఫిలిములను ప్రదర్శింపనివ్వరాదు. ఏ కులానికి చెందిన ప్రజలకు అవమానము కలిగించే ఫిలిములను ప్రదర్శించ నివ్వరాదు.

బ్రాడ్ కాస్టింగ్

రేడియో బ్రాడ్ కాస్టింగ్ భారతదేశంలో మొట్టమొదట 1924 లో మదరాసులో రేడియోక్లబ్ ఒకటి స్థాపింపబడడంతో ప్రారంభమైంది. కాని, ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ అనే పేరుతో ఒక కంపెనీ ఏర్పడి, 1927 జూలై 29 తేదీని బొంబాయిలో ఒక స్టేషనును, 1927 ఆగస్టు 26 తేదీన కలకత్తాలో ఒక స్టేషనును స్థాపించడముతో బ్రాడ్ కాస్టింగ్ సర్వీసు ప్రారంభమైంది. అయితే, ఈ కంపెనీకి లాభాలు ఏమీ కట్టక 1930 మార్చిలో దివాలా తీసింది. 1930 ఏప్రిల్ 1 తేదినుంచి కేంద్రప్రభుత్వమువారే, బ్రాడ్ కాస్టింగ్ తమ ఆధికారం లోకి తీసుకున్నారు. 1931 దాకా ప్రభుత్వమువారుకూడా దీనివిషయంలో తగు శ్రద్ధ చూపలేదు.

1930 లో మనదేశంలో సుమారు 7,700 మంది మాత్రమే రేడియో లను కలిగివున్నారు. 1972 నాటికి వీరిసంఖ్య 1,27,72,297 కు పెరిగింది. రేడియో సెట్టువున్న ప్రతివారు, ఆ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ దగ్గరి నుంచి లైసెన్సు తీసుకోవాలి. దీనికి ఫీజు ఏడాదికి 15 రూపాయలు.

ప్రస్తుతం మనదేశంలో 84 రేడియో స్టేషనులు వున్నాయి.

1977 జనవరినాటికి ఇండియాలో 1,73,59,710 రేడియో లైసెన్సులు అమలులో వున్నాయి.

బ్రాడ్ కాస్టింగ్ శాఖకు ఇంగ్లీషులో ఆల్ ఇండియా రేడియో అనీ, దేశభాషలో ఆకాశవాణి అని పేరు.

భారతదేశంలో మొట్టమొదట టెలివిజన్ కేంద్రానికి ప్రారంభోత్సవాన్ని 1969 సెప్టెంబర్ 15 వ తేదీన న్యూఢిల్లీలో ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్ చేశారు.

ప్రస్తుతం దేశంలో, మదరాసు, బొంబాయి, కలకత్తా, లక్నో,

శ్రీనగర్, అమృతసర్, జయపూర్, రాయపూర్, గుల్బర్గా, హైదరాబాద్, అహమదాబాద్, ఢిల్లి, కటక్ లలో టెలివిజన్ ప్రసార కేంద్రాలు వున్నాయి.

వార్తాపత్రికలు

ఇండియాలో మొట్టమొదటి వార్తాపత్రిక కలకత్తాలో 1780 సంవత్సరములో స్థాపించబడింది. అది ఇంగ్లీషుపత్రిక, దాని పేరు హిక్కీస్ గెజెట్. అప్పటినుంచి యీ 198 సంవత్సరాలలోనూ, దేశంలో వార్తాపత్రికలు చాలా ఎక్కువగా వెలువడినవి. ఈనాడు అన్ని రాష్ట్రాలలోనూ అన్ని భాషలలోనూ దినపత్రికలు వున్నాయి, 1960 నుంచి 1973 వరకు దేశంలోని పత్రికల సంఖ్య ఎలా వృద్ధిపొందినదీ, ఈ క్రింది సంఖ్యలనుబట్టి తెలుసుకోవచ్చును.

1960:	8026;	1961:	8305;	1962:	9211;
1963:	9750;	1964:	8161;	1965:	7906;
1966:	8640;	1967:	9315;	1968:	10,019;
1969:	10,281;	1970:	11,086;	1971:	12,218;
1972:	11,926;	1973:	12,603;	1974:	12,185;
1975:	12,423.				

1975 లో వెలువడిన పత్రికలలో ఇంగ్లీషు, 2,559; హింది, 3,142; బెంగాలి, 771; ఉర్దు, 929; గుజరాతి, 567; తమిళం, 556; మరాఠి, 748; మలయాళం, 498; కన్నడ, 348; పంజాబి, 259; తెలుగు, 418; ఒరియా, 135; సంస్కృతం, 22.

దేశంలోని పత్రికలలో దినపత్రికలు, 835: వీనిలో ఇంగ్లీషు, 85; హింది, 254; ఉర్దు, 88; మరాఠి, 89; మలయాళం, 84; తమిళం, 55; కన్నడ, 52; గుజరాతి, 35; బెంగాలి, 18; పంజాబి, 14; తెలుగు, 14; ఒరియా, 9.

1976 జనవరి నాటికి ఆంధ్రప్రదేశ్ లో 802 పత్రికలు వున్నాయి వీనిలో దినపత్రికలు, 30; వారపత్రికలు, 301; మాసపత్రికలు, 277;

వారమునకు రెండు మూడు సార్లు వెలువడే పత్రికలు, 2; పక్షపత్రికలు, 128; ఇతర పత్రికలు, 57.

రాష్ట్రంలోని 802 పత్రికలలో, ఇంగ్లీషు దినపత్రికలు, 6; హిందీ దినపత్రిక, 1; ఉర్దూ దినపత్రికలు, 9; తెలుగు దినపత్రికలు, 13; వారపత్రికలలో తెలుగు, 116; ఉర్దూ, 130; ఇంగ్లీషు, 31.

విమాన సదుపాయాలు

యుద్ధానంతరం మునుపటికన్న మనదేశంలో విమాన ప్రయాణాలు చాలా ఎక్కువగా సాగుతున్నాయి. మనదేశంనుంచి విదేశాలకి వెళ్ళడానికే కాక, దేశంలోనే ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి చాలామంది విమానాలలో ప్రయాణం చేస్తున్నారు.

1952 లో దేశంలో, విమానాలను నడిపించి ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటుచేస్తున్న కంపెనీలు తొమ్మిది వున్నాయి. 1953 జూన్‌లో ప్రభుత్వం విమాన సర్వీసులను స్వాధీనం చేసుకొని దేశంలో సర్వీసులను నడిపే సంస్థను ఒకదానిని (ఇండియన్ ఏర్ లైన్సు కార్పొరేషన్) విదేశాలకు సర్వీసులను నడిపే సంస్థను ఒకదానిని (ఏర్ ఇండియా ఇంటర్నేషనల్) ఏర్పాటు చేసింది.

ఇండియా ప్రభుత్వపు సివిల్ ఏవియేషన్ శాఖవారు దేశంలో మొత్తం 84 విమానాశ్రయాలను తమ అధ్వర్యాన ఉంచుకున్నారు.

ఇండియాలో విమానాశ్రయాలలో అంతర్జాతీయ హోదాగలవి ఇవి:

1. బొంబాయి (శాంటాక్రూజ్); 2. కలకత్తా (డండం); 3. ఢిల్లీ (పాలం); 4. మదరాసు; 5. బెంగుళూరు.

ఇండియాలో ప్రధాన హోదాగలవి:

1. అహమ్మదాబాద్; 2. అగర్తలా; 3. బేగంపేట; 4. తిరుచిరాపల్లి; 5. ఢిల్లీ (సఫ్‌దార్‌జంగ్); 6. గౌహతి; 7. పాట్నా; 8. పూర్; 9. అమృతసర్; 10. జయపూర్; 11. లక్నో; 12. ఫ్

మధ్యతరగతి హోదాగలవి:

1. ఔరంగాబాద్; 2. ఖజురాహో; 3.

V.A. MEMORIAL V.R.N. READING

(జూహు); 5. బరోడా; 6. భావనగర్; 7. భోపాల్; 8. భుజ్; 9. కోయంబత్తూర్; 10. ఉదయపూర్; 11. భువనేశ్వర్; 12. గయ; 13. ఇందోర్; 14. కోట; 15. కొలాస్‌హర్; 16. జునఘడ్; 17. బేహాలా; 18. మోహన్‌బారి; 19. నదిర్‌గుల్; 20. పోర్‌బందర్; 21. రాజకోట; 22. త్రివేండ్రం; 23. విశాఖపట్టణం; 24. భుంతర్; 25. తిరుపతి; 26. బెలాం; 27. కమల్‌పూర్; 28. భోవాయి; 29. కుంబ్రాం; 30. మెంగుళూర్; 31. ఉత్తర లక్ష్మీపూర్; 32. మధుర; 33. కాండ్లా; 34. పంత్ నగర్; 35. పోర్ట్‌బ్లేర్; 36. రాంచి; 37. ఇంఫల్ (తుగిహాల్); 38. విజయవాడ; 39. రాయ్‌పూర్; 40. ముజఫర్‌పూర్.

కడపటి హోదాగలవాటిలో ఆంధ్రప్రదేశ్‌లో ఇవి:
కడప; దొనకొండ; రాజమండ్రి; వరంగల్.

రైళ్లు

మొట్టమొదట ఇండియాలో 1853 లో బొంబాయినుంచి కల్యాణ్ వరకు 34 కిలోమీటర్లు, కలకత్తానుంచి మిర్జాపూర్ వరకు 163 కిలోమీటర్లు రైలుదారి వెయ్యడం జరిగినది. తరువాత అక్కడక్కడ కొద్దిగా రైలుదార్లు పడినప్పటికి 1856 వరకు ఈ విషయంలో పెద్ద ప్రయత్నం ఏమీ జరగలేదు. తరువాత 1878 లో మదరాసు వాలాజారోడ్ రైల్వే 95 మైళ్ళు వేయబడింది. 1856 లో వచ్చిన కరువు (ధాత కరువు) తరువాత, కరువును నివారించడానికి నియమించబడిన కమిషనువారు, దేశంలో రైలుదార్లు విస్తారంగా ఉంటే, ఆహారధాన్యాలను కరువు వచ్చిన ప్రదేశాలకు పంపడానికి ఎక్కువ సదుపాయం వుంటుందని సూచించారు. అప్పటినుంచి రైలుదార్లు ఎక్కువగా వెయ్యడము జరిగింది.

ఆ తరువాత దేశంలో వ్యాపారం బాగా వృద్ధిపొందడమూ, [illegible]జలు ప్రయాణాలు ఎక్కువగా చేస్తూండడమూ రైల్వే ఆదాయాన్ని [illegible]ందించాయి. కంపెనీల యాజమాన్యములోవున్న రైల్వేలు లాభం [illegible] రైలుదార్లను ఎక్కువగా వేశాయి.

[illegible]నదేశంలో చాలా రైలుదార్లు ప్రత్యేకంగా అనేక [illegible]నే వుంటూ వచ్చాయి. కాని, ఇండియా

రోడ్లు

రోడ్ల నిర్మాణం విషయంలో, ఇతర దేశాలతో పోల్చి చూస్తే, ఇండియా చాలా వెనుకబడి వున్నదని చెప్పవచ్చు. చాలా గ్రామాలు రోడ్లతో సంబంధం లేకుండా వున్నాయి. ఎన్నో గ్రామాలకు గోడ్డు ప్రక్కనే వున్న ఏ చిన్న బస్తీలోనో దిగి డొంకదారులలో నడిచి చేరుకోవాలి. సరియైన గోడ్డు లేకపోవటంచేత గ్రామస్తులకు పట్టణాలనుంచి సరకులను తెచ్చుకోవడానికిగాని, గ్రామంలో దొరికే పండ్లు కూరగాయలు, పాలు, పట్టణాలకు పంపించడానికి వీలులేక పోతున్నది.

బ్రిటనులో ప్రతి 100 చదరపు కి. మీ. దేశానికి 143 కి. మీ. రోడ్లు, అమెరికాలో ప్రతి 100 చదరపు కి. మీ. దేశానికి 63 కి. మీ. రోడ్లు వుంటే మనదేశంలో 100 చదరపు కి. మీ. దేశానికి 28 కి. మీ. రోడ్లు వున్నాయి. ఈ రోడ్లుకూడా పక్కా రోడ్లు కావు.

ప్రస్తుతం ఇండియాలో మూడు ట్రంకురోడ్లు వున్నాయి. కలకత్తానుంచి మదరాసుకు ఒకటి, మదరాసునుంచి బొంబాయికి మరొకటి, బొంబాయినుంచి ఢిల్లీకి మరొకటి. ఈ మూడు ట్రంకు రోడ్ల పొడవు, సుమారు 3,000 మైళ్ళు. ట్రంకురోడ్లుకాక, ట్రంకురోడ్లను జిల్లా నగరాలకు కలిపేరోడ్లూ, జిలా నగరాలనుంచి తాలూకా పట్టణాలను కలిపే రోడ్లూ అక్కడనుంచి కొన్ని పెద్ద గ్రామాలకు వెళ్ళే రోడ్లుకూడా వున్నాయి.

రోడ్లను వేయించడము, వాటిని సరిగా వుండేటట్లు చూడటము ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్రపు ప్రభుత్వపు బాధ్యత. 1929 లో కేంద్ర ప్రభుత్వంవారు సెంట్రల్ రోడ్ డెవలప్‌మెంట్ ఫండ్ అని ఒక నిధిని ఏర్పాటుచేశారు. పెట్రోలు పన్నులో లిటరుకు 3·5 పైసాల చొప్పున యీ నిధికి ఆదాయం, వచ్చినదానిలో నూటికి 20 వంతులు కేంద్ర ప్రభుత్వంవారు తమ ఆధీనంలో వుంచుకొని, మిగతా భాగాన్ని రాష్ట్రాలకు పంచిపెడతారు. కేంద్రప్రభుత్వ ఆధీనంలో వున్న డబ్బు, రోడ్ల శాఖకు అయ్యే ఖర్చుకు వినియోగింపబడుతుంది.

ప్రస్తుతం ఇండియాలోవున్న రోడ్ల వివరాలు ఇవి: 1972 నాటి లెక్కల ప్రకారం, ఇవి ప్రభుత్వ ఆధీనంలో వున్నవి.

మొత్తం రోడ్లు 12,87,228 కిలోమీటర్లు; వీనిలో సిమెంటు, తారువేసిన రోడ్లు 28,870 కిలోమీటర్లు; మట్టిరోడ్లు, డొంకరోడ్లు, 8,80,283 కిలోమీటర్లు.

జాతీయ రహదారులు మొత్తం 28,870 కి. మీ.

ఇవిగాక మునిసిపాలిటీల ఆధీనంలోనూ, జిల్లాబోర్డుల ఆధీనంలోను వున్న రోడ్లు మొత్తం 8,51,424 మైళ్ళు. వీటిలో 1,62,000 మైళ్ళ రోడ్లకు మాత్రమే కంకర వేయబడినది. తక్కినవి రోడ్లు పేరుతో చెలామణి అయే కాలిదారులే.

పోస్టు, టెలిగ్రాఫ్, టెలిఫోన్ సదుపాయాలు

ఉత్తరాల రవాణా పద్ధతి భరతఖండంలో అక్బరు చక్రవర్తి కాలం నాటికే అమలులో వున్నప్పటికీ సరియైన మార్గంలో యీ పద్ధతి 1766 లో అమలు జరుపబడింది. అప్పుడు కేవలం ప్రభుత్వ ఉత్తరాలే రవాణా అవుతూవుండేవి. కాని ప్రజలందరికి ఉపయోగకరమైన పోస్టేజి స్టాంపులు, కవర్లు, కార్డులు 1854 లో అమలులోకి వచ్చాయి.

టెలిగ్రామును పంపించే సదుపాయం 1856 లో ఏర్పాటు చేయబడింది. టెలిఫోన్‌లో ఒకచోటనుంచి మరొకచోటికి మాట్లాడే సదుపాయం 94 సంవత్సరాలక్రితం ఏర్పాటు చేయబడినా 1913 లోనే ప్రజోపయోగార్థం టెలిఫోనులను స్థాపించడం జరిగింది.

1977 ఏప్రిల్ నాటికి ఇండియాలో వున్న పోస్టాఫీసుల సంఖ్య 1,20,999; టెలిగ్రాము ఆఫీసుల సంఖ్య 20,870.

1977 మార్చి 31 నాటికి దేశంలో 20,95,962 టెలిఫోనులు పనిచేస్తున్నాయి.

పోస్టల్ రేట్లు

మనదేశంలో ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి ఎంత దూరమైనాసరే ఉత్తరాలను, పార్సెళ్ళను, టెలిగ్రాములను పంపడానికి అయే ఖర్చు వివరాలు ఇవి:

కార్డు:

పోస్టాఫీసులో అమ్మే కార్డును 15 పైసాలు పెట్టి కొనుక్కొని దానిమీద సంగతులు వ్రాసుకోవచ్చు. లేదా విడిగా బజారులో అమ్మే వివిధ రంగుల కార్డులను కొని, వాటికి 15 పైసాల బిళ్ళలను కొని అంటించి పోస్టులో వెయ్యవచ్చును. ఈ కార్డుల పొడవు 5 1/8 అంగుళం, వెడల్పు 4 1/8 అంగుళాలకు మించి వుండకూడదు. 4 అంగుళాల పొడవుకు, 2 అంగుళాల వెడల్పుకు తక్కువ వుండకూడదు. అచ్చువేసిన విషయాలు వున్న పోస్టుకార్డుపైన 20 పైసాల స్టాంపులు అతికించాలి.

కవరు:

కార్డుమీద వ్రాసేదానికన్నా ఎక్కువ విషయాలను వ్రాయవలసి వస్తేగానీ, ఇతరులెవరూ చూడగూడని విషయాలను వ్రాయవలసి వస్తేగాని, వ్రాసిన ఉత్తరాన్ని కవరులోపెట్టి, పెన అడ్రసు వ్రాసి పోస్టులో పడవెయ్యవచ్చును. ఈ కవరుమీద అంటించవలసిన పోస్టుబిళ్ళల విలువ, కవరు బరువునుబట్టి వుంటుంది. కవరు బరువు 10 గ్రాములుగాని, దానికి లోపుగానివుంటే కవరుమీద 25 పైసల విలువగల పోస్టు బిళ్ళను అంటించాలి. 10 గ్రాములపైన ప్రతి 10 గ్రాముల బరువుకూ అదనంగా ఒక్కొక్క 15 పైసాల చొప్పున అంటించాలి. కవరు లేకుండా ఇన్ లెండ్ లెటర్‌మీద వ్రాస్తే 20 పైసాలు.

బుక్ పోస్టు:

అచ్చువేసిన నోటీసులను, ఉత్తరాలు కాకుండా అందరూ చదువుకోడానికి వీలున్న పత్రాలను; తక్కువ చార్జీలో పోస్టుద్వారా పంపవచ్చును. ఇలాంటివాటికి వాటి బరువును బట్టి, మొదటి 50 గ్రాములకు

25 పైసాల బిళ్ళలను అంటించాలి. ఆ తరువాత ప్రతి 25 గ్రాముల బరువుకి 15 పైసాల పోస్టు బిళ్ళను అంటించాలి.

రిజిస్ట్రేషన్ :

ఎవరికైనా ఉత్తరాలు పంపిస్తున్నప్పుడు, అవి ఆ చిరునామాదారునికే అందిన దాఖలా వుండేటట్లు, ఉత్తరాలు పంపడాన్ని రిజిస్ట్రేషన్ అంటారు. రిజిస్టర్ చేసే ఉత్తరాలను మామూలుగా వాటికి అంటించే పోస్టు బిళ్ళలు కాక, అదనంగా రు. 2·25 బిళ్ళలు అంటించాలి. చిరునామాదారు సంతకం పెట్టిన రసీదు, ఉత్తరం పంపినవారికి కావాలంటే, అదనంగా మరొక 30 పైసాల బిళ్ళ అంటించాలి.

పార్సెల్లు :

పోస్టుద్వారా పంపే పార్సెళ్ళకు మొదటి 500 గ్రాములకు రు. 1-50 బిళ్ళలను అంటించాలి. ఆ పైన ప్రతి 500 గ్రాములకు రు. 1-50. 4,000 గ్రాముల బరువుకు మించిన పార్సెలును తప్పనిసరిగా రిజిష్టరు చేసి తీరాలి.

వి. పి.

ఏదైనా విలువగల వస్తువును ఒకరు మరొకరికి పంపి, పుచ్చుకున్న వారిదగ్గర దాని విలువను వసూలుచేసే పద్ధతి. రు. 25 లపై విలువగల వి. పి. లను, వాటి విలువకు యిన్సూరు చెయ్యాలి. ఇదిగాక రు. 10 లోపు విలువగల వస్తువు అయితే, వి. పి. చార్జి 50 పైసాలను, 10 పైన రు. 20 లోపు విలువగల వస్తువు అయితే, రు. 1-00 చెల్లించాలి. ఆపైన రు. 1-50. అంటే వి. పి. లను కట్టేవారు చెల్లించవలసిన డబ్బు వివరాలు ఇవి:

రు. 10 లోపు విలువగల వస్తువులకు: ఆ వస్తువుకు అయే బట్వాడా చార్జి (బరువును బట్టి), రూపాయి రిజిస్ట్రేషను చార్జి, 50 పైసలు వి. పి. చార్జి.

రు. 10 పైన రు. 20 లోపు విలువగల వస్తువులకు ఆ వస్తువు

బట్వాడాకు అయే చార్జి, రు. 2 రిజిస్ట్రేషను చార్జి, ఒక రూపాయి వి. పి. చార్జి, ఆ వస్తువు విలువనుబట్టి ఇన్సూరెన్సు చార్జి.

అయితే, పుస్తకములను, రైల్వే పార్సెలు రసీదులను వి. పి. గా పంపినప్పుడు, వాటి విలువ ఎంత అయినాసరే, వాటిని ఇన్సూరు చెయ్యాలనే నిర్బంధం లేదు.

ఇన్సూరెన్సు :

పోస్టుద్వారా విలువగల వస్తువులను పంపేటప్పుడు ఒకవేళ ఆ వస్తువులు పోతే ఆ వస్తువుల ఖరీదును రాబట్టుకోడానికి చేసుకొనే ఏర్పాటు. ఈ ఏర్పాటుద్వారా, రిజిష్టరు ఉత్తరాలను బంగారు నగలనూ, విలువగల దస్తావేజులనూ ఒకచోటినుంచి మరొకచోటికి పంపవచ్చును. ఆ వస్తువులను వాటి అసలయిన విలువకు మించిన మొత్తానికి ఇన్సూరు చెయ్యకూడదు.

ఇలా ఇన్సూరు చెయ్యడానికి ఆ వస్తువులు పెట్టిన కవరుకుగాని పెట్టెకుగాని దాని బరువునుబట్టి చెల్లించవలసిన చార్జి, రిజిస్ట్రేషను చార్జీలు కాక, అదనంగా ఈ క్రింది రేటులో చార్జీలు యిచ్చుకోవాలి.

నూరు రూపాయల విలువకు మించని ఇన్సూరెన్సుకు ఒక రూపాయ. 100 పైన రు. 5,000 వరకు ప్రతి 100 లకు 50 పైసలు. ఆ పైన ప్రతి రు. 100 లకు మూడు రూపాయిలు.

మనియార్డరు :

దూరాన వున్నవారికి ఎవరికయినా నమ్మకంగా చేరేలాగున డబ్బు పోస్టాఫీసుద్వారా పంపవచ్చును. ఇలా పంపే డబ్బుకు రు. 20 వరకు, ప్రతి 10 రూపాయలకు 25 పైసాలు. ఆపైన ప్రతి 20 రూపాయలకు 50 పైసాలు.

టెలిగ్రాం :

అత్యవసరంగా ఒకచోటినుంచి మరొకచోటికి కబురు అందజెయ్యడానికి టెలిగ్రాం మంచి సౌకర్యం. టెలిగ్రాములు ఇంగ్లీషులోగాని, హిందీలోగాని పంపవచ్చును. చెప్పే సంగతులకూ, టెలిగ్రాం

ఎవరికి పంపుతామో వారి చిరునామా ఎన్నిమాటలు ఉంటాయో వాటిని బట్టి చార్జీ ఇవ్వాలి. టెలిగ్రాములు రెండు రకాలు. మామూలు టెలిగ్రాములు, ఇచ్చేచోట అందుకున్న వరుసలో పంపేవి. అర్జంటు టెలిగ్రాములు, అందుకోగానే పంపేవి.

మామూలు టెలిగ్రాములకు చార్జీలు: మొదటి ఎనిమిది మాటలకు గాని, అంతకన్న తక్కువకు గాని 2 రూపాయలు. ఎనిమిదిపైన ప్రతి మాటకూ 25 పైసలు అదనం. అర్జంటు టెలిగ్రాములకు మొదటి ఎనిమిది మాటలకు రు. 3-00. ఆపైన ప్రతిమాటకూ 30 పైసాలు.

టెలిగ్రాఫ్ మణియార్డర్:

అతి స్వల్ప వ్యవధిలో, దూరాన వున్నవారికి డబ్బు పంపాలంటే టెలిగ్రాం ద్వారా పంపవచ్చును. దానికి చార్జి మామూలు మనియార్డరు చార్జీకాక, చిరునామాకూ, అతను తెలియపరచే విషయాలకూ టెలిగ్రాం చార్జి ఎంత అవుతుందో అదీ, అదనంగా మరొక 50 పైసాలు సర్ చార్జి చెల్లించాలి.

కార్మికుల బలం

ప్రతి సంవత్సరమూ ఇండియాలోని కార్మికుల సంఖ్య పెరుగుతూ వున్నది. 1947 లో దేశంలోని కార్మికుల సంఖ్య 23,60,601 అయితే, 1977 లో దేశంలోని వివిధ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య 2,02,07,000. గవర్నమెంటు కార్యాలయాలలో పనిచేస్తున్న వారి సంఖ్య 1,28,68,000. బట్టల మిల్లులలో పనిచేస్తున్నవారు 10,06,000. బొగ్గుగనులలో పనిచేస్తున్నవారి సంఖ్య 4,78,000. అన్నిరకముల గనులలో పనిచేస్తున్నవారు 7 లక్షలు. రైల్వేలలో పనిచేస్తున్నవారు 14,35,000.

కార్మిక సంఘాలలో అత్యధిక సభ్యులు గలది ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు. 1969 జనవరి 1 నాటికి వివిధ కార్మిక సంఘాల సభ్యత్వపు వివరాలివి: ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 13,26,152. ఆలిండియా ట్రేడ్ యూని

యన్ కాంగ్రెసు 6,34,802. హింద్ మజ్దూర్ సభ 4,63,772. యుునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 1,25,754.

ఈ సభ్యత్వపు సంఖ్యలను 1969 తరువాత సరిచూడడం జరగలేదు.

అడవులు

ఇండియా వైశాల్యంలో నూటికి 22 వంతులు. అంటే 302,663 చదరపు మైళ్ళు అడవి. దీనిలో నూటికి 96 వంతులు, అంటే 269,915 చదరపు మైళ్ళు అడవి, ప్రభుత్వ స్వాధీనంలో వున్నది. మిగతాది పంచాయితీల అధీనంలోనూ, వ్యక్తుల స్వాధీనంలోనూ వున్నది.

ప్రభుత్వ స్వాధీనంలో వున్న అడవిలో 2,14,886 చదరపు మైళ్ళ అడవిలో కలప లభిస్తున్నది.

మొత్తం అడవిలో 82,511 చదరపు మైళ్ళ అడవిలో పశువులను సంవత్సరం పొడుగునా మేపడానికి ఉత్తరువులు ఇవ్వబడినవి.

అడవులవల్ల కేంద్రప్రభుత్వానికి ఏడాదికి రు. 46 కోటు ఆదాయం వస్తుందని అంచనా.

రేవులు

భారతదేశపు కోస్తా మొత్తం 5.700 కిలోమీటర్ల పొడవు. ఈ కోస్తాలో 10 పెద్ద రేవులు, 20 మధ్యరకం రేవులు, 290 చిన్నరకం రేవులు ఉన్నాయి.

పది పెద్ద రేవులలోనూ, తూర్పుతీరంలో ఉన్నవి అయిదు: హాల్దియా, పరాదీప్, విశాఖపట్టణం, మదరాసు, తూత్తుకుడి. పశ్చిమ తీరంలో ఉన్నవి అయిదు: కాండ్లా, బొంబాయి, కొచ్చిక్, మార్మగోవా, మెంగుళూరు.

విద్యుచ్ఛక్తి

గత 27 సంవత్సరాలలో ఇండియాలో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చెయ్యడం బాగా ఎక్కువైంది. గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని

సప్లయి చెయ్యడంలో చాలా అభివృద్ధి జరిగింది. అయితే, ఈ అభివృద్ధి ఎక్కువగా తమిళనాడు, ఆంధ్ర, మైసూర్, ఉత్తరప్రదేశ్; పంజాబ్ రాష్ట్రాలలోనే జరిగింది. విద్యుచ్ఛక్తి సప్లయి జరిగిన గ్రామాలు ఇండియాలో 1951 లో 3,061 ఉన్నాయి. 1976 మార్చి 31 వ తేదీ నాటికి విద్యుచ్ఛక్తి సప్లయిని పొందుతున్న పట్టణాలు; గ్రామాల సంఖ్య 1,85,806 కి పెరిగింది. దీనిలో 3,313 పట్టణాలు, 5,000 కన్న ఎక్కువ జనాభా గలవి. తక్కినవన్నీ 5,000 కన్న తక్కువ జనాభా గలవే.

పంటకాలువలు

భారతదేశంలో పొలాలకు నీటిని అందించే కాలువల పొడవు 65,587 మైళ్ళు వుంటుంది. ఈ కాలువలవల్ల దాదాపు 2,66,00,000 హెక్టారుల పొలం సాగుబడి అవుతుంది. అయినప్పటికి, ఇంకా యెక్కువ పంటకాలువలను త్రవ్వించి ఎంతో ఎక్కువ భూమికి నీటిని అందజెయ్యవలసిన అవసరం ఎక్కువగా వుంది. అలా చేసినట్లయితే, ఇంకా ఎంతో పంట ఎక్కువ పండుతుంది. ప్రస్తుతం బీడుగా వున్న భూమిలో చాలా భాగం నీటిపారుదల వుంటే వ్యవసాయానికి అక్కరకు వస్తుంది.

నీటి పారుదల సౌకర్యాలను ఇంకా యెక్కువ చెయ్యడమూ, నదులలోని నీరు వృథాగా సముద్రంలోకి పోకుండా ఆనకట్టలను రిజర్వాయర్‌లను కట్టి, ఆ నీటివి కాల్వలద్వారా బీడు భూములకునూ, మెట్ట భూములకునూ సరఫరా చేసి పంటలను ఎక్కువ చెయ్యడమూ ప్రభుత్వ కార్యక్రమాలలో ఒకటి. ఇండియాలోని నదుల నీటిలో ప్రతి సంవత్సరమూ నూటికి 27 వంతులు మాత్రమే యిలా ఉపయోగింపబడుతున్నదనీ తక్కిన నీరంతా వృథాగా పోతున్నదనీ, పరిశోధనలవల్ల తేలింది.

దేశంలో నీటివనరులవల్ల సేద్యం జరిగే భూమి 5,40,00,000 హెక్టారుల భూమిలోను 280 లక్షల హెక్టారులకు చెరువులు, బావుల వల్లనే నీటివసతి కలుగుచున్నది.

ఆహారధాన్యాల పంట

ప్రస్తుతం భారతదేశంలో 54 కోట్లపైగా జనాభా వుంది. మనిషికి రోజుకు 18 ఔన్సుల లెక్కన, ఏడాదికి 11 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు మనకు కావాలి.

విదేశాలనుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడంవల్ల డబ్బు చాలా వ్యయమై పోతున్నది. దేశంలోనే అవసరమైనంతవరకు ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసుకుంటే విదేశాలనుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోడానికి ఖర్చుపెట్టే డబ్బు మిగులుతుంది. ఆ డబ్బుతో పరిశ్రమలను వృద్ధిపొందించడానికి కావలసిన యంత్రసామాగ్రిని కొనవచ్చును. కాబట్టి విదేశాలనుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం శీఘ్రమైనంత త్వరలో నిలిపివెయ్యడానికి, నీటి తీరువ సదుపాయాలను కల్పించి, ఒకసారి పంట పండే భూమిలో రెండు పంటలు పండించడానికి కార్యక్రమాలను ప్రభుత్వం తయారుచేసింది.

ఈ కార్యక్రమాల ఫలితంగా దేశంలో ఆహార ధాన్యాల పంట బాగా ఎక్కువ చేయబడింది. 1950 లో పండిన ఆహార ధాన్యాలు 4,60,18,000 టన్నులు అయితే, 1962_63 లో పండిన ఆహార ధాన్యాలు 7 కోట్ల 81 లక్షల టన్నులు; 1963_64 లో 7 కోట్ల 84 లక్షల టన్నులు; 1964_65 లో 8 కోట్ల 40 లక్షల టన్నులు; 1965_66 లో 7 కోట్ల 23 లక్షల టన్నులు; 1966_67 లో 7 కోట 50 లక్షల టన్నులు; 1967_68 లో 9 కోట్ల 56 లక్షల టన్నులు; 1968_69 లో 9 కోట్ల 40 లక్షల టన్నులు; 1969_70 లో 9 కోట్ల 95 లక్షల టన్నులు; 1970_71 లో 10 కోట్ల 84 లక్షల టన్నులు; 1971_72 లో 10 కోట్ల 52 లక్షల టన్నులు; 1972_73 లో 9 కోట్ల 52 లక్షల టన్నులు; 1973_74 లో పదికోట్ల 36 లక్షల టన్నులు; 1974_75 లో తొమ్మిదికోట్ల 98 లక్షల టన్నులు; 1975_76 లో 12 కోట్ల ఎనిమిది లక్షలు; 1976_77 లో 11 కోట్ల 15 లక్షలు.

1960 లో రు. 192·84 కోట్ల విలువగల 50,56,000 టన్నులూ; 1961 లో రు. 129·67 కోట్ల విలువగల 34,95,000 టన్నులూ; 1962 లో

రు. 141•11 కోట్ల విలువగల 35,00,000 టన్నులూ; 1963 లో రు. 183•6 కోట్ల విలువగల 46,60,000 టన్నులూ; 1964 లో రు. 266•25 కోట్ల విలువగల 62,70,000 టన్నులూ; 1965 లో 74,60,000 టన్నులూ; 1966 లో రు. 523•34 కోట్ల విలువగల 1,50,00,000 టన్నులూ; 1967 లో రు. 532•7 కోట్ల విలువగల 36 లక్షల 70 వేల టన్నులూ; 1968 లో రు. 360 కోట్ల విలువగల 57 లక్షల టన్నులూ; 1969 లో రు. 253•02 కోట్ల విలువగల 38,70,000 టన్నులూ; 1970 లో రు. 297 కోట్ల 55 లక్షల విలువగల 36,39,000 టన్నులూ; 1971 లో రు. 123•46 కోట్ల విలువగల 20,54,000 టన్నులూ; 1972 లో రు. 23 కోట్ల 29 లక్షల విలువగల 4,45,000 టన్నులూ; 1973 లో రు. 320 కోట్ల విలువగల 36,14.000 టన్నులూ; 1974 లో 473 కోట్ల విలువగల 48,74,080 టన్నులూ; 1975 లో రు. 764 కోట్ల విలువగల 74,07,000 టన్నులూ; 1976 లో రు. 478 కోట్ల విలువగల 65,15,000 టన్నులూ; 1977 లో రు. 42 కోట్ల విలువగల 5,55,000 టన్నులూ ఆహార ధాన్యాలను విదేశాలనుండి దిగుమతి చేసుకున్నాము.

వ్యవసాయ భూమి

ఇండియాలో వ్యవసాయంలో ఉన్న భూమి, అడవి, వ్యవసాయానికి రానిభూమి, ఎంత ఉన్నదీ, ఈ క్రింద పట్టినిబట్టి తెలుసుకోవచ్చును. (భూమి కొలత హెక్టారులలో ఇవ్వబడిదిన).

దేశంలోని భూమి:	32,87,58,000
అడవి:	6,74,05,000
వ్యవసాయ యోగ్యమైన బీడు:	1,58,01,000
వ్యవసాయానికి పనికిరానిది:	4,38,12,000
సేద్యపు భూములు:	16,15,25,000
నీటి సౌకర్యాలుగల భూమి:	3,19,49,000

($2\frac{1}{2}$ ఎకరాలు ఒక హెక్టారు)

వరి :

సంవత్సరం :	పంటవేసిన భూమి హెక్టారులు :	పంట, టన్నులు :
1971_72 :	3,73,34,000	4,30,68,000
1972_73 :	3,60,19,900	3,92,45,000
1973_74 :	3,80,11,000	4,40,51,000
1974_75 :	3,79,22,000	3,99,57,800
1975_76 :		4,87,39,800
1976_77 :		4,27,87,500

గోధుమ :

1971_72 :	1,99,63,000	2,64,09,900
1972_73 :	1,98,81,000	2,47,34,600
1973_74 :	1,90,57,000	2,17,77,560
1974_75 :	1,81,08,000	2,41,04,400
1975_76 :		2,88,46,300
1976_77 :		2,90,82,100

మొక్కజొన్న :

1971_72 :	56,57,000	50,26,000
1972_73 :	58,38,000	63,38,000
1973_74 :	60,21,000	56,43,000
1974_75 :	59,21,000	57,23,000
1975_76 :		72,60 000
1976_77 :		62,60,000

జొన్నలు :

1971_72 :	1,68,02,000	77,53,000
1972_73 :	1,48,11,000	64,43,000
1973_74 :	1,69,64,000	89,92,000
1974_75 :	1,58,56,000	1,02,21,000

1975_76 :		95,00,000
1976_77 :		1,04,00,000
సజ్జలు :		
1971_72 :	1,17,69,000	58,57,000
1972_73 :	1,17,16,000	37,95,000
1973_74 :	1,36,46,000	70,86,000
1974_75 :	1,12,61,000	32,31,000
1975_76 :		57,40,000
1976_77 :		57,30,000
రాగి :		
1971_72 :	24,00,000	21,67,000
1972_73 :	22,86,000	19,14,000
1973_74 :	23,92,000	21,31,000
1974_75 :	25,30,000	20,31,000
బంగాళాదుంపలు :		
1971_72 :	4,96,000	48,34,000
1972_73 :	5,28,000	44,73,000
1973_74 :	5,33,000	46,26,000
1974_75 :	5,94,000	61,71,000
నువ్వులు :		
1971_72 :	24,08,000	4,59,000
1972_73 :	22,32,000	3,55,000
1973_74 :	23,58,000	4,86,000
1974_75 :	22,46,000	4,08,000
కందులు :		
1971_72 :	23,11,000	15,74,000
1972_73 :	23,30,000	17,18,000

1973_74 :	25,76,000	13,64,000
1974_75 :	25,40,000	18,18,000

శనగలు :

1971_72 :	80,27,000	51,06,000
1972_73 :	69,40,000	44,69,000
1974_75 :	71,80,000	40,55,000

మిరప కాయలు :

1971_72 :	7,34,000	4,39,000
1972_73 :	6,77,000	4,08,000
1973_74 :	7,32,000	4,88,000
1974_75 :	7,10,000	4,50,000

చెరకు :

1973_74 :	27,52,000	1,44,31,000
1974_75 :	27,71,000	1,43,13,000

ఆవాలు :

1971_72 :	35,89,000	14,51,000
1972_73 :	33,90,000	18,53,000
1973_74 :	34,28,000	16,92,000
1974_75 :	36,07,000	22,11,000

వేరుశెనగ :

ప్రపంచంలో వేరుశెనగ అత్యధికంగా పండే దేశాలలో ఇండియా ఒకటి. ఈ పంటలో చాలా భాగం ఎగుమతి అవుతుంది.

1971_72 :	72,40,000	57,12,000
1972_73 :	68,77,000	39,24,000
1973_74 :	69,00,000	57,98,000
1974_75 :	71,67,000	49,94,000

ప్రతి:

సంవత్సరం :	హెక్టారులు :	పంట, బేళ్లు
1971_72 :	77,84,000	65,26,000
1972_73 :	77,04,000	54,88,000
1973_74 :	52,37,000	61,61,000
1974_75 :	73,37,000	66,87,000
1975_76 :	74,32,000	64,61,000

(ఒక బేలు, 180 కిలో గ్రాములు)

మనదేశంలో పండే ప్రత్తి మన అవసరాలకు చాలదు. అందుచేత, విదేశాలనుంచి మనం ప్రత్తి దిగుమతి చేసుకుంటున్నాము. 1974.75 లో రు. 127 కోట్ల విలువగల ప్రత్తిని దిగుమతి చేసుకున్నాము.

జనపనార

ఈ పైరు ప్రధానంగా గంగా బ్రహ్మపుత్రానది డెల్టాలోనే వేయబడుతున్నది. జనపనార ఎక్కువగా బెంగాల్, బీహార్, అస్సాం, రాష్ట్రాలలో పెరుగుతున్నది. 1973_74 లో 78,00,000 బేళ్ళ నార పండింది.

మనదేశంలో మొట్టమొదటి జనపనార మిల్లు 1855 లో బెంగాలులో ప్రారంభించబడింది. నేడు దేశంలో 17 జనపనార మిల్లులు, 74,775 మగ్గాలు వున్నాయి. మిల్లులలో 11 పశ్చిమ బెంగాలులోను 4 ఆంధ్రప్రదేశ్ లోను ఉన్నాయి. 1971_72 లో రు. 265 కోట్ల విలువగల, 1972_73 లో రు. 250 కోట్ల విలువగల, 1973_74 లో రు. 222 కోట్ల విలువగల, 1974_75 లో రు. 296 కోట్ల విలువగల, 1975_76 లో రు. 250 కోట్ల విలువగల, 1976_77 లో రు. 200 కోట్ల విలువగల జనపనార వస్తువులు మనదేశంనుంచి ఎగుమతి చేయబడినవి.

టీ

ఇండియా పంటలలో వ్యాపారపు ప్రాధాన్యంగల సరకులలో టీ ఒకటి. ఇది ఎక్కువగా ఆసాం రాష్ట్రంలోను, కేరళలో స్వల్పంగాను పైరవుతున్నది.

మనదేశంలో 1962 లో 3,449 లక్షల కిలోగ్రాములు, 1963 లో 3,759 లక్షల కిలోగ్రాములు, 1964 లో 3,735 లక్షల కిలోగ్రాములు, 1965 లో 3,664 లక్షల కిలోగ్రాములు, 1966 లో 3,748 లక్షల కిలోగ్రాములు, 1967 లో 3,798 లక్షల కిలోగ్రాములు, 1968 లో 3,972 లక్షల కిలోగ్రాములు, 1969 లో 3,950 లక్షల కిలోగ్రాములు, 1970 లో 4,208 లక్షల కిలోగ్రాములు, 1971 లో 4,282 లక్షల కిలోగ్రాములు, 1972 లో 4,555 లక్షల కిలోగ్రాములు, 1973 లో 4,693 లక్షల కిలోగ్రాములు, 1974 లో 4,780 లక్షల కిలోగ్రాములు, 1975 లో 4,870 లక్షల కిలోగ్రాములు, 1976 లో 5,118 లక్షల కిలోగ్రాములు టీ పండింది.

1977 లో రు. 460 కోట్ల విలువగల టీ ఎగుమతి చేయబడింది.

కాఫీ

కాఫీ మొట్టమొదట భరతఖండానికి మెక్కానుంచి 16 వ శతాబ్దంలో తీసుకురాబడిందని వదంతి. మొట్టమొదటి కాఫీతోట 1840 లో వెయ్యబడిందట. కాని యీ 138 సంవత్సరాలలోను కాఫీ వాడుక ముఖ్యంగా దక్షిణదేశంలో విస్తారంగా ప్రబలింది. కాఫీ పంటకూడా ఆసాం రాష్ట్రంలో కొద్దిగా తప్ప ముఖ్యంగా దక్షిణదేశంలోనే పండుతున్నది. ఇండియాలో పండే కాఫీలో నూటికి 40 వంతులు మైసూరు రాష్ట్రంలోనే పండుతున్నది. దేశంలో 1,28,475 హెక్టారులలో కాఫీ పండించబడుతున్నది.

సంవత్సరం	(పంట టన్నులు)	ఎగుమతి టన్నులు
1971_72 :	69,000	47,656
1972_73 :	89,500	48,128
1973_74 :	94,000	41,682
1974_75 :	94,700	40,872
1975_76 :	92,000	59,386
1976_77 :	1,02,500	50,5 0

1976-77 లో రు. 128 కోట్ల విలువగల 50,500 టన్నుల కాఫీ ఎగుమతి చేయబడింది.

రబ్బరు

రబ్బరు ఉత్పత్తి పూర్తిగా దక్షిణదేశంలోనే జరుగుతున్నది. 1975 లో దేశంలో 2,24,468 హెక్టారులలో రబ్బరు తోటలు వేయబడినవి.

రబ్బరు ఉత్పత్తి క్రమేణా ఎక్కువ అవుతున్నది. 1960-61 లో 25,697 టన్నులు ఉత్పత్తి కాగా 1969 నాటికి రబ్బరు ఉత్పత్తి 58,881 టన్నులకు పెరిగింది. 1970 లో 89,905 టన్నులు; 1971 లో 95,036 టన్నులు; 1972 లో 95,016 టన్నులు; 1973 లో 1,07,274 టన్నులు; 1974 లో 1,03,855 టన్నులు; 1975 లో 1,18,716 టన్నులు; 1976 లో 1,29,079 టన్నులు రబ్బరు ఉత్పత్తి అయింది.

అయినా, రబ్బరును విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటూనే వున్నాము. 1971 లో 380 టన్నులు; 1972 లో 371 టన్నులు; 1973 లో 117 టన్నులు; 1974 లో 5,397 టన్నులు, 1975 లో 5,839 టన్నులు; 1976 లో 5,671 టన్నులు; 1977 లో 6,991 టన్నులు రబ్బరును దిగుమతి చేసుకున్నాము.

పంచదార

పంచదార శరీరానికి సత్తువనిచ్చే ఆహార పదార్థాలలో ముఖ్యమైన వాటిల్లో ఒకటి. అందుచేత ఇది ప్రతివారికి కావలసిందే. ప్రపంచంలోని అన్నిదేశాలలోనూ ఏడాదికి నాలుగుకోట్ల టన్నుల పంచదార తయారవుతున్నది. ఇండియాలో 1971-72 లో 31,13,000 టన్నులు; 1972-73 లో 38,73,000 టన్నులు; 1973-74 లో 39,49,000 టన్నులు; 1974-75 లో 47,94,000 టన్నులు పంచదార ఉత్పత్తి చేయబడింది.

ఇండియాలో 288 పంచదార ఫ్యాక్టరీలు ఉన్నాయి.

ఇండియాలో సగటున 11 పౌనుల పంచదార కాక, సగటున ప్రతిమనిషి ఏడాదికి 15 పౌనుల బెల్లంకూడా తింటున్నట్టు లెక్కలవల్ల తేలింది.

1975_76 లో రు. 472 కోట్ల 33 లక్షల విలువగల పంచదార విదేశాలకు ఎగుమతి చేయబడింది. 1976_77 లో రు. 148 కోట్ల 12 లక్షల విలువగల 5,80,000 టన్నుల పంచదారమాత్రమే ఎగుమతి చేయబడింది.

పొగాకు

పొగాకు మొట్టమొదట ఇండియాకు పోర్చుగీసు వారిచే తీసుకొని రాబడింది. ఇండియాకు ఎక్కువ ఆదాయం వచ్చే పంటలలో యీనాడు అగ్రస్థానం పొగాకుదే.

పొగాకు ఉత్పత్తిలో ప్రపంచంలోని అన్నిదేశాలలోను, యునైటెడ్ స్టేట్స్ తర్వాత అగ్రస్థానం ఇండియాదే. పొగాకు పెంపకం ఇండియాలో ప్రధానంగా అయిదు ప్రాంతాల్లో జరుగుతున్నది. ఉత్తర బెంగాల్, గుంటూరు, కృష్ణా, ఉత్తర బీహార్, గుజరాత్, బెల్గాం; సతారా ప్రాంతాలు. దేశంలో పండే పంటలో మూడవవంతు ఆంధ్ర దేశంలో పండుతున్నది.

మనదేశంలో పండే పొగాకులో అయిదోవంతు విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది. దీనివల్ల 1976_77 లో మనకు రు. 96 కోట్ల 80 లక్షలు విదేశాలనుండి రాబడి.

1976_77 లో దేశంలో 1,66,000 హెక్టారులలో పొగాకు పంట పండింది. దీనిలో 1,52,000 హెక్టారులు ఆంధ్రప్రదేశ్‌లోనే.

పోక చెక్కలు:

ఇండియాలోని వ్యాపార పంటలలో ముఖ్యమైన వాటిలో పోక చెక్క (వక్క) ఒకటి. 1949 లో తీసిన లెక్కలనుబట్టి, ఇండియాలో మొత్తం 278.400 ఎకరాంలో వక్కతోటలు వేయబడినవనీ, ఈ తోటలలో ఏడాదికి 25 లక్షల టన్నుల వక్కలు పండుతవనీ అంచనా.

జీడి గింజలు:

పాలిసా సుమారు 2,00,000 టన్నుల జీడిపప్పు మన దేశములో పండుతున్నది.

జీడిగింజ ఎగుమతి వివరాలివి :

సంవత్సరం :	విలువ రు.
1971_72 :	61,78,00,000
1972_73 :	68,50,00,000
1973_74 :	74,00,000
1974_75 :	118,16,00,000
1975_76 :	96,13,00,000
1976_77 :	105,90.00,000

కొబ్బరి :

ఇండియాలో ఏడాదికి మొత్తం 100 కోట్ల రూపాయలు విలువగల కొబ్బరికాయలు కొట్టబడుతున్నవి. దేశంలో మొత్తం 74,60,000 హెక్టారుల భూమిలో కొబ్బరితోటలు వేయబడినవి. దీనిలో మూడింట రెండు వంతులు కేరళ దేశంలో వున్నాయి. తక్కిన భాగం మదరాసు రాష్ట్రంలోని దక్షిణ కన్నడ, తంజావూరు జిల్లాలలోనూ, ఆంధ్రరాష్ట్రంలోని తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోనూ, మైసూరు, బొంబాయి, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలోనూ ఉన్నాయి. ప్రపంచంలో కొబ్బరితోటలు ఎక్కువగావున్న దేశాల్లో ఇండియాది మూడవస్థానం. అయినా, ఇండియా సిలోన్ నుంచి కొబ్బరికాయలను దిగుమతి చేసుకుంటున్నది. 1975_76 లో 610 కోట్ల 10 లక్షల కొబ్బరికాయలు పండినవని అంచనా.

మిరియాలు :

విదేశాలలో ద్రవ్యార్జనకు మనకు ఎక్కువగా సహాయపడే పంటలలో మిరియాలు ఒకటి. మిరియాల ఉత్పత్తి దేశంలో క్రమముగా ఎక్కువ అవుతున్నది.

సంవత్సరం :	హెక్టారులు	పంట టన్నులు
1971_72 :	1,19,000	26,000
1972_73 :	1,20,000	26,000
1973_74 :	1,21,700	26,300

1971 లో రు. 14 కోట్ల 83 లక్షల విలువగల 1,93,00,000 కి. గ్రా. 1972 లో రు. 14 కోట్ల 31 లక్షల విలువగల 190 లక్షల కి. గ్రా. 1973 లో రు. 10,10,00,000 విలువగల 1,22,00,000 కి. గ్రా. 1974 లో రు. 11,67,00,000 విలువగల 91,00,000 కి. గ్రా. 1975 లో రు. 34,47,00,000 విలువగల 2,64,00,000 కి. గ్రా. మిరియాలు విదేశాలకు ఎగుమతి చేయబడినవి.

అవిసె నూనె:

అవిసెనూనె ఉత్పత్తిలో ప్రపంచంలో అమెరికా, రష్యా, అర్జెంటైనా దేశాల తరువాత నాలవస్థానం మనదేశానిది. ఒకప్పుడు మన దేశంనుంచి అవిసెగింజలు ఎగుమతి చేయబడేవి. గానుగ పరిశ్రమ ఎక్కువ అయిన తర్వాత గింజల బదులు అవిసె నూనె మనం ఎక్కువగా ఎగుమతి చేస్తున్నాము.

సంవత్సరం:	హెక్టారులు	పంట టన్నులు
1971_72:	19,44,000	5,10,000
1972_73:	17,40,000	4,89,000
1973_74:	18,76,000	4,71,000

పాడి:

పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, వీటిని తియ్యడం—అమ్మడం—భరతఖండంలో యిప్పుడు గృహపరిశ్రమగానే వుంది. పశువులు వున్న గ్రామీణ గృహస్తులు పాడిని చాలావరకు అమ్ముకొనరు. కొంతమంది మాత్రమే అమ్ముతున్నారు. సరియైన పద్ధతిలో పాడిని వ్యాపారంలోకి తెచ్చినట్లయితే, గ్రామస్తులకు మంచి ఆదాయం రావడానికి అవకాశం ఉంది. దీనికి గ్రామాలనుంచి పట్టణాలకు మంచి రోడ్లు, బస్సు లారీల సదుపాయం ఉండాలి. భరతఖండంలో ప్రజలు మామూలుగా మనిషికి అవసరమైనంతగా పాలు, పెరుగు, వెన్నలను తినడం లేదు. దానికి కారణం, పట్టణాలలో వీటి ఖరీదు ఎక్కువగా ఉండడం, పల్లెలలో బిద తరగతి వారికి వీటి ఉపయోగం తెలియకపోవడం, పశుపోషణ, రక్షణ

సరియైన పద్ధతిలో జరిగినవాడు, ఎక్కువ పాడి లభ్యం అయి అందరూ వీటిని తినడానికి వీలు కలుగుతుంది.

పశు సంపద:

భారతదేశంలో 1972 లో గల పశు సంపద వివరాలివి:

ఆవులు:	17,88,65,000
గేదెలు:	5,70,41,000
గొఱ్ఱెలు:	4,03,95,000
మేకలు:	6,80,24,000
గుఱ్ఱములు:	9,66,000
కోళ్లు:	12,84,17,000

వ్యాపారము: పరిశ్రమలు

భారతదేశపు వ్యాపారం ఇటీవలివరకు ఎక్కువగా ముడిసరుకులను విదేశాలకు ఎగుమతి చెయ్యడం, యంత్రాలలో తయారయిన వస్తువులను విదేశాలకు ఎగుమతి చేసుకోవడంతో నిండి ఉండేది. యుద్ధకాలంలో దిగుమతులు చాలా తగ్గిపోయినందున, కొన్ని పరిశ్రమలు భారతదేశములో చాలా అభివృద్ధికి వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశీయ పరిశ్రమలకు ప్రభుత్వం యిచ్చే ప్రోత్సాహంవల్ల, పరిశ్రమలు ఎక్కువగా అభివృద్ధి పొందుతున్నాయి.

కొన్ని ముఖ్య పరిశ్రమలను ప్రభుత్వమే స్వయంగా స్థాపించి నిర్వహిస్తున్నది.

1976-77 లో రు. 5,073 కోట్ల విలువగల సరకులను దిగుమతి చేసుకోగా, రు. 5,143 కోట్ల విలువగల సరకులను ఎగుమతి చేశాము.

బట్టల మిల్లులు:

1978 జనవరి నాటికి ఇండియాలో మొత్తం 704 ప్రత్తి మిల్లులు ఉన్నాయి. వీనిలో 414 నూలు నేసే మిల్లులు; 290 నూలు, బట్ట నేసే

మిల్లులు. ఈ మిల్లు లన్నిటిలోను ఉన్న మగ్గాలసంఖ్య 2,08,000 కదుళ్ళ సంఖ్య 1,98,00,000.

దేశంలోని మిల్లులలో పనిచేస్తున్నవారి సంఖ్య 1975 డిసెంబర్‌లో 10,27,000.

ఇండియాలోని మిల్లులలో వడుకబడిన నూలు, నేయబడిన బట్టల వివరాలు ఈ క్రింద ఇవ్వబడినవి.

సంవత్సరం :	నూలు (కిలోగ్రాములు)	బట్ట (లక్షల మీటర్లు)
1971 :	88,10,00,000	39,570 ,,
1972 :	97,20,00,000	42,450 ,,
1973 :	99,81,00,000	41,690 ,,
1974 :	100,70,00,000	43,160 ,,
1975 :	98,90,00,000	40,320 ,,
1976 :	100,60,00,000	38,832 ,,
1977 :	87,51,00,000	33,263 ,,

1976-77 లో రు. 266 కోట్ల విలువగల మిల్లు వస్త్రాలు మన దేశంనుంచి ఎగుమతి చేయబడినవి.

చేనేత పరిశ్రమ :

ఇండియాలో ఉత్పత్తి అయే బట్టలో నూటికి 26 వంతులు చేనేత పారిశ్రామికులు తయారుచేసేదే. దేశంలో మొత్తం 25 లక్షలనుండి చేనేత పారిశ్రామికు లున్నారనీ, వారి కుటుంబాలతో కలసి సుమారు; కోటిమంది ప్రజలు చేనేత పరిశ్రమమీద ఆధారపడి ఉన్నారనీ అంచనా.

ఇండియాలో మొత్తం 38,00,000 చేనేత మగ్గము లున్నవి.

రాష్ట్రాలవారీగా వీటి సంఖ్య ఇది. ఆంధ్ర : 4,10,100; ఆసాం : 5,66,000; ఉత్తరప్రదేశ్ : 2,61,300; మదరాసు : 4,66,000; బీహార్ : 1,35,000; పశ్చిమ బెంగాల్ : 1,25,000; మణిపూర్ : 2,00,000.

1976_77 లో రు. 181 కోట్ల విలువచేసే చేనేత వస్త్రాలు ఎగుమతి చేయబడినవి.

మోటారు కార్లు:

గత 10 ఏళ్ళలోనూ ఎన్నేసి మోటారుబండ్లు ఉత్పత్తి అయ్యాయో ఆ వివరా లివి:

సంవత్సరం:	కారులు:	జీపులు:	ట్రక్కులు:	మొత్తం:
1963	15,711	7,815	28,769	52,295
1964	23,227	10,300	33,607	67,134
1965	24,790	10,483	37,403	72,676
1966	27,597	9,807	35,208	72,612
1967	33,339	5,561	31,462	70,059
1968	37,308	7,943	34,397	76,530
1969	35,264	7,837	35,162	78,262
1970	35,829	9,334	40,594	85,757
1971	29,325	11,053	41,865	91,243
1972	40,039	12,589	37,466	90,094
1973	42,472	13,071	42,398	99,941

1972 మార్చి 31 నాడు, మనదేశంలో ఉన్న మోటారుబండ్ల సంఖ్యలు ఇవి: బస్సులు 1,02,481; ప్రయివేటుకార్లు 5,95,060; టాక్సీలు 68,440; లారీలు 3,77,093; జీపులు 75,021; ఆటోలు 39,624; మోటారు సైకిళ్లు 6,51,869; స్కూటర్లు 39,366.

సైకిళ్ళు:

ఇండియాలో 1960_61 లో 10,71,000 సైకిళ్లు తయారుకాగా ఉత్పత్తి క్రమేపీ పెరిగి, 1972_73 లో 24,00,000 సైకిళ్లు, 1973_74 లో 25,75,000 సైకిళ్లు, 1974_75 లో 23,41,000 సైకిళ్లు, 1975_76 లో 23,32,000 సైకిళ్లు, 1976_77 లో 26,80,000 సైకిళ్లు తయారుచేయబడినవి.

ఎరువుల ఫ్యాక్టరీలు :

పొలాలకు ఎరువులను తయారుచేయడానికి ఇండియా ప్రభుత్వపు యాజమాన్యంలో బీహార్ రాష్ట్రంలో దామోదర్ నదిఒడ్డున సింద్రి అనే గ్రామ సమీపములో నిర్మింపబడిన ఫ్యాక్టరీలలో ఎరువుల ఉత్పత్తి 1951 అక్టోబర్ 22 న ప్రారంభమైంది.

పంజాబ్ రాష్ట్రంలోని నంగాల్ వద్ద మరొక ఫ్యాక్టరీ, మహారాష్ట్రంలో ట్రాంబేవద్ద ఒకటి, నైవేలి; రూర్కెలా; ఆల్వేయి; గోరఖ్ పూర్; గోవా; దుర్గాపూర్; కొచ్చిన్; నాంరూప్ వద్ద ఒక్కొకటి ప్రభుత్వ యాజమాన్యంలోను ఎన్నూర్; విశాఖపట్టణం; గుజరాత్; కోట; కాన్పూరు; వారణాసిలవద్ద ప్రయివేట్ రంగంలోను ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపింపబడినవి. ఈ ఫ్యాక్టరీలలో 1913 లో 13,83,000 టన్నులు; 1974 లో 16,25,000 టన్నులు; 1975 లో 15,35,000 టన్నులు; 1976 లో 19,00,000 టన్నులు ఎరువు ఉత్పత్తి చేయబడింది.

పెన్సిళ్ళు :

పెన్సిళ్లు తయారుచెయ్యడం ఇండియాలో 1905 లో ప్రారంభమయింది. అయితే రెండవ ప్రపంచ యుద్ధకాలంలోనే ఈ పరిశ్రమ బాగా వృద్ధిపొందింది. 1968 లో 5 లక్షల గ్రోసులు; 1969 లో 5,64,000 గ్రోసులు; 1970 లో 6,20,000 గ్రోసులు; 1971 లో 5,44,000 గ్రోసులు పెన్సిళ్లు తయారుచేయబడినవి.

కాగితము :

కాగితము చెయ్యడం దాదాపు రెండువేల సంవత్సరాలనాడు మొట్ట మొదట కనిపెట్టినవారు చైనా దేశీయులు. కాని ఈ పరిశ్రమ చాలా కాలంవరకూ ప్రపంచంలోని ఇతర దేశాల్లో ఏర్పడలేదు. విదేశాలలో కాగితపు ఉత్పత్తి జరుగుతూనే ఉన్నా, కాగితాల మిల్లులు ఇండియాలో 1857 సంవత్సరం వరకూ ఏర్పడలేదు. 1857 లో హుగ్లీ నదీ తీరాన, బెంగాల్ లో సిరాంపూరులో మొట్ట మొదటి కాగితాల మిల్లు స్థాపించబడినది. ప్రస్తుతం ఇండియాలో 75 మిల్లులు ఉన్నాయి.

ఈ మిల్లులన్నీకూడా తెల్లకాగితం తయారుచేస్తున్నాయి. పీచు అట్టలను తయారుచేసే మిల్లులు 17 ఉన్నాయి. వార్తా పత్రికలు అచ్చు వేసే కాగితాన్ని తయారుచేసే మిల్లు మధ్యప్రదేశ్ లో ఒకటి ఉంది.

ఇండియాలో కాగితపు ఉత్పత్తి (టన్నులలో)

1964 : 4,63,700; 1965 : 5,47,400; 1966 : 5,94,000;
1967 : 6,08,880; 1968 : 7,30,000; 1969 : 7,06,554;
1970 : 7,59,258; 1971 : 8,82,000; 1972 : 8,03,543;
1973 : 7,97,000; 1974 : 8,25,000; 1975 : 8,34,000;
1976 : 8,80,000; 1877 : 9,00,000.

న్యూస్ ప్రింట్ ఉత్పత్తి:

1964 లో 23,328 టన్నులు; 1965 లో 30,493 టన్నులు; 1966 లో 29,312 టన్నులు; 1967 లో 30,900 టన్నులు; 1968 లో 30,800 టన్నులు; 1969 లో 35,303 టన్నులు; 1972 లో 42,048 టన్నులు; 1973 లో 40,760 టన్నులు; 1974 లో 48,670 టన్నులు; 1975 లో 51,000 టన్నులు; 1975_76 లో 52,863 టన్నులు; 1976_77 లో 57,000 టన్నులు.

గాజు పరిశ్రమ:

గాజు పరిశ్రమ ఇండియాలో ఇటీవల బాగా అభివృద్ధికి వచ్చింది. నేడు దేశంలో 53 గాజు ఫ్యాక్టరీలు ఉన్నాయి. 1950 లో 37,270 టన్నుల గాజు వస్తువులు ఇండియాలో ఉత్పత్తి కాగా, క్రమేపీ యీ ఉత్పత్తి పెరిగి 1976 లో 3,73,000 టన్నులు; 1977 లో 4,22,430 టన్నులు గాజు వస్తువులు ఉత్పత్తి అయినవి.

లక్క:

లక్క, ఒక జాతి పురుగు విడిచే మలం. శుద్ధిచేసిన లక్కను షెల్లాక్ అంటారు. ఇండియాలో లక్క బీహారు రాష్ట్రంలోని ఛోటా నాగపూర్ డివిజన్‌లో విశేషంగా ఉత్పత్తి అవుతున్నది. గ్రామఫోను

1972_73 లో రు. 13,23,23,000 కోట్ల విలువచేసే 4,06,7
టన్నులు; 1973_74 లో రు. 17,28,00,000 విలువచేసే 4,41,602
టన్నులు; 1974_75 లో రు. 18,63,00,000 విలువచేసే 1,90,686
టన్నులు; 1975_76 లో రు. 113,44,00,000 విలువచేసి 8,10,359
టన్నులు; 1976_77 లో రు. 348,88,00,000 విలువచేసే 24,85,985
టన్నులు విదేశాలకు ఎగుమతి చేయబడింది.

విశాఖపట్టణానికి 13 కిలోమీటర్ల దూరంలోవున్న బాలచెరువువద్ద ఒక ఉక్కు ఫాక్టరీ నిర్మాణానికి 1971 జనవరి 20 న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఫాక్టరి నిర్మాణానికి రు. 500 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇదిగాక, సేలం, బోస్పేటలలోకూడా ఉక్కు ఫాక్టరీలు స్థాపించబడినవి.

రాక్షసి బొగ్గు:

భూమినుండి త్రవ్వి తీసిన బొగ్గును రాక్షసి బొగ్గు అనీ, నేల బొగ్గు అనీ అంటారు. ఈ బొగ్గును భరతఖండంలో ముఖ్యంగా, రైళ్ళను నడపటానికి ఫాక్టరీలను పనిచేయించడానికి ఉపయోగిస్తున్నారు.

బొగ్గును నేలనుంచి త్రవ్వించడం; దానిని కావలసినవారికి సప్లయి చేయడం, ఈ దేశంలో పెద్ద పరిశ్రమలలో ఒకటిగా యేర్పడింది.

బొగ్గును అత్యధికంగా ఉత్పత్తిచేసే దేశాల వరుసలో భారతదేశం ఎనిమిదో స్థానాన్ని పొందుతుంది. ఈ దేశపు ఖనిజ సంపదలో ప్రధాన స్థానం బొగ్గుది.

దేశంలో ఉత్పత్తి అయే బొగ్గులో నూటికి 72 పాళ్ళు ఝూరియా, రాణిగంజ్ బొగ్గు గనులలో దొరుకుతున్నది. వీటిలో మంచిరకపు బొగ్గు ఝూరియా గనులలో దొరుకుతున్నది.

1974_75 లో 8,84,00,000 టన్నులు; 1975_76 లో 9,98,80,000 టన్నులు; 1976_77 లో 10,10,00,000 టన్నులు; 1977_78 లో 10,10,80,000 టన్నులు రాక్షసిబొగ్గు త్రవ్వబడింది.

సిమెంటు:

సిమెంటు తయారు చెయ్యడానికి ఇండియాలో మొట్టమొదట

[illegible]ో మదరాసులో ఒక చిన్న ఫ్యాక్టరీ స్థాపింపబడింది. తరువాత [illegible]ా దేశంలో చాలా ఫ్యాక్టరీలు యేర్పడి ఉత్పత్తి చాలా [illegible]వ అయింది. ప్రస్తుతము ఇండియాలో 55 సిమెంటు ఫ్యాక్టరీలు [illegible]యి. వీటిలో అయిదు ఆంధ్రరాష్ట్రంలో వున్నాయి. సిమెంటు [illegible]త్తి వివరాలివి: 1970: 1,40,34,000 టన్నులు; 1971: [illegible],30,000 టన్నులు; 1972: 1,57,00,000 టన్నులు; 1973: 1,19,50,000 టన్నులు; 1974: 1,45,00,000 టన్నులు; 1975: 1,61,00,000 టన్నులు; 1976: 1,87,60,000; 1977: 1.92,00,000: 1976_77 లో 8,83,000 టన్నుల సిమెంటు ఎగుమతి చేయబడింది.

మెంగనీసు:

ఇది ఉక్కును తయారుచెయ్యడానికి, రసాయన ద్రవ్యాలను, బ్యాటరీలను తయారుచెయ్యడానికి వుపయోగించే ఖనిజం.

రష్యా తర్వాత, ఇండియాలో దొరికినంతగా ఈ ఖనిజం ప్రస్తుతం మరేదేశంలోను దొరకడం లేదు. దీనిని మధ్యప్రదేశ్, బొంబాయి, బీహార్, మదరాసు, మైసూరులలో ప్రస్తుతము ఎక్కువగా త్రవ్వి తీస్తున్నారు. మొట్టమొదట యీ ఖనిజాన్ని మనదేశంలో విశాఖపట్టణం జిల్లాలో 1892 లో త్రవ్వడం ప్రారంభించారు. ఈ దేశంలో త్రవ్వించిన మెంగనీసులో నూటికి 75 పాళ్లు మధ్యప్రదేశ్ లోనే దొరుకుతుంది.

1969 లో 14,86,000 టన్నులు; 1970 లో 17,02,000 టన్నులు; 1971 లో 18,41,000 టన్నులు; 1972 లో 16,43,000 టన్నులు; 1973 లో 14,89,000 టన్నులు; 1974 లో 15,01,000 టన్నులు; 1975 లో 16,05,000 టన్నులు; 1976 లో 16,97,000 టన్నులు మెంగనీసు ఉత్పత్తి అయింది.

1970 లో రు. 10.94 కోట్ల విలువగల 12,82,700 టన్నులు; 1971 లో రు. 5,00,70,000 విలువగల 6,72,000 టన్నులు; 1972 లో రు. 6 కోట్ల 98 లక్షల విలువగల 6,16,850 టన్నులు; 1973 లో రు. 8 కోట్ల 67 లక్షల విలువగల 8,31,500 టన్నులు; 1974 లో రు. 9 కోట్ల విలువగల 7,58,300 టన్నులు మెంగనీసు విదేశాలకు ఎగుమతి చేయబడింది.

అభ్రకము :

ఇండియాలో విస్తారంగా దొరికే ఖనిజములలో అభ్రకము ఒకటి. ప్రపంచ మొత్తంలో దొరికే అభ్రకములో ముప్పాతిక మన దేశములో త్రవ్వి తీసేదే. దీనిలో నూటికి 66 వంతులు బీహారులోనూ, 23 వంతులు రాజస్తాన్‌లోనూ, 11 వంతులు ఆంధ్రరాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలోను దొరుకుతున్నది.

1966 లో మనదేశంలో 23,300 టన్నులు; 1966 లో 22,000 టన్నులు; 1967 లో 18,200 టన్నులు; 1968 లో 13,300 టన్నులు; 1969 లో 18,500 టన్నులు; 1970 లో 16,000 టన్నులు; 1971 లో 15,099 టన్నులు; 1972 లో 14,173 టన్నులు; 1973 లో 13,830 టన్నులు; 1974 లో 13,601 టన్నులు; 1975 లో 11,355 టన్నులు; 1976 లో 9,35,600 టన్నులు ముడి అభ్రకం ఉత్పత్తి అయింది.

1971_72 లో రు. 15 కోట్ల విలువగల 2,28,00,000 కి.గ్రాములు; 1972_73 లో రు. 16 కోట్ల విలువగల 2,70,00,000 కి.గ్రాములు; 1973_74 లో రు. 12 కోట్ల 99 లక్షల విలువగల 2,58,00,000 కి.గ్రాములు; 1974_75 లో రు. 18 కోట్ల 18 లక్షల విలువగల 3,42,00,000 కి.గ్రాములు అభ్రకము విదేశాలకు ఎగుమతి చేయబడింది.

అల్యూమినియం :

ఇండియాలో అవసరాలకు కావలసినంత అల్యూమినియం తయారు కావడం లేదు. అందుచేత మనం విదేశాలనుంచి అల్యూమినియం ఎక్కువగా దిగుమతి చేయమంటున్నాము. 1965_66 లో 67,745 టన్నులు; 1966_67 లో 88,412 టన్నులు; 1967_68 లో 1,00,000 టన్నులు; 1968_69 లో 1,25,284 టన్నులు; 1969_70 లో 1,35,000 టన్నులు; 1970_71 లో 1,68,734 టన్నులు; 1971_72 లో 1,81,485 టన్నులు; 1972_73 లో 1,75,786 టన్నులు; 1973_74 లో 1,47,845 టన్నులు; 1974_75 లో 1,26,551 టన్నులు; 1975_76 లో 1,87,276 టన్నులు; 1976_77 లో 1,05,654 టన్నులు అల్యూమినియం మనదేశంలో తయారయింది.

బంగారం :

ఇండియాలో దొరికే ఖనిజములో ముఖ్యమైన ప్రధానస్థానం బంగారానిది. ఎక్కువ విలువగల యీ ఖనిజం పూర్తిగా మైసూరు రాష్ట్రంలోని కోలార్, హట్టి గనులలో దొరుకుతున్నది. 1974 లో 4,619 కిలోగ్రాములు; 1965 లో 4,063 కి.గ్రా; 1966 లో 3,736 కి.గ్రా; 1967 లో 8,161 కి.గ్రా; 1963 లో 3,588 కి.గ్రా; 1969 లో 3,062 కి.గ్రా; 1970 లో 3,241 కి.గ్రా; 1971 లో 3,656 కి.గ్రా; 1972 లో 3,290 కి.గ్రా; 1973 లో 3,278 కి.గ్రా; 1974 లో 3,145 కి.గ్రా; 1975 లో 2,825 కి.గ్రా; 1976 లో 3,132 కి.గ్రా. బంగారం త్రవ్వబడింది.

వెండి :

1973 లో 4,258 కి.గ్రా; 1974 లో 4,580 కి.గ్రాములు; వెండి మనదేశంలో త్రవ్వబడింది.

రాగి :

ఇండియాలో దొరికే రాగి ప్రపంచపు ఉత్పత్తిలో చాలా తక్కువ అని చెప్పవచ్చును. మనదేశంలో దొరికేదంతా బీహార్ రాష్ట్రంలోని సింగ్‌భూమి జిల్లాలోనే.

1964 లో 4,73,000 టన్నులు; 1965 లో 4,68,000 టన్నులు;
1966 లో 4,81,000 టన్నులు; 1967 లో 4,70,000 టన్నులు;
1968 లో 4,84,000 టన్నులు; 1969 లో 5,11,000 టన్నులు;
1970 లో 5,18,000 టన్నులు; 1971 లో 6,66,000 టన్నులు;
1972 లో 8,73,000 టన్నులు; 1973 లో 11,02,000 టన్నులు;
1974 లో 14,16,006 టన్నులు; 1975 లో 18,61,837 టన్నులు;
1976 లో 24,15,875 టన్నులు రాగి ఖనిజం త్రవ్వబడింది.

పెట్రోలు :

ఇది ఎక్కువగా అసాం రాష్ట్రంలో దిగ్బాయ్, శివ్‌సాగర్ వద్దనూ గుజరాత్‌లో అంక్లేశ్వర్, కాంబే, కయాల్ వద్దనూ దొరుకుతుంది. మన

దేశంలో 1971 లో 71,85,000 టన్నులు; 1972 లో 73,73,000 టన్నులు; 1973 లో 72,00,000 టన్నులు; 1974 లో 75,00,000 టన్నులు; 1975 లో 82,83,000 టన్నులు; 1976 లో 86,59,000 టన్నులు; 1977 లో 1,01,50,000 టన్నుల ముడి పెట్రోలు ఉత్పత్తి అయింది.

1976 లో 13,09,000 టన్నుల పెట్రోలు వాడకం అయింది.

ఇండియాలో 1977 లో పది పెట్రోలు శుద్ధిచేసే కర్మాగారాలు ఉన్నాయి.

1976 లో 1,59,60,000 టన్నుల ముడి పెట్రోలు దిగుమతి చేసుకున్నాము. దీని విలువ రు. 1,600 కోట్లు.

ఉప్పు :

మానవశరీరానికి చాలా ముఖ్యమైన లవణము ఉప్పు. ఇది మూడు విధాలుగా దొరుకుతున్నది. సముద్రతీరములలో సముద్రపు నీరుకు కట్టలు కట్టి నీటిని ఎండబెట్టడం వల్లనూ, దేశ మధ్యభాగంలోవున్న ఉప్పునీటి సరస్సు నీటిని ఎండబెట్టడంవల్లనూ, కొండలలో త్రవ్వి తీయడంవల్లనూ. మామూలుగా ఉప్పువలె ఉపయోగించడానికే కాక, కొండ ఉప్పుకు ఔషధ ప్రయోజనాలుకూడా వున్నవి.

ఇండియాలో ఒక మనిషి ఏడాదికి సగటున 18 పౌనుల ఉప్పు తింటాడని అంచనా. అమెరికాలో ఒక మనిషికి 289 పౌనుల ఉప్పు ఖర్చు అవుతుంది. ప్రపంచం అంతటిలోను సగటున మనిషి 30 నుంచి 40 పౌనుల ఉప్పు తింటాడట.

దేశీయ అవసరాలకు 1950 లో ఇండియాకు 48,00,000 మణుగుల ఉప్పు దిగుమతి చెయ్యబడింది. 1951 నుంచి దిగుమతి అవసరం లేకపోయింది. 1975 లో 4,23,800 టన్నుల ఉప్పు ఎగుమతి చేయబడింది.

1977 లో 58 లక్షల టన్నుల ఉప్పు తయారుచేయబడింది.

గ్రామాభ్యుదయ ప్రణాళిక

గ్రామాభ్యుదయ ప్రణాళిక అనే పేరుతో 1978 జనవరి నాటికి ఇండియా అంతటా మొత్తం 5,66,900 గ్రామాలలో 5,253 కమ్యూనిటీ డెవలప్ మెంటు ప్రాజెక్టులు అమలులో వున్నాయి. ఆ గ్రామాల మొత్తం జనాభా 43 కోట్ల 88 లక్షలు.

కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమం మొట్టమొదట దేశంలో 1957 అక్టోబరు 13 వ తేదీన ప్రారంభించబడింది. ఆనాడు దేశంలోని వివిధ రాష్ట్రాలలో మొత్తం 165 ప్రాంతాలలో ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. తరువాత 1958 జూన్ లో 67 ప్రాంతాలలోను 1958 అక్టోబరులో 252 కేంద్రాలలోను ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.

1958 లో 254 కేంద్రాలలో జాతీయ వికాస కార్యక్రమం ప్రారంభించబడింది. దీనినే నేషనల్ ఎక్స్టెన్షన్ సర్వీసు అంటారు. ఈ కార్యక్రమం ప్రకారం జరిగేపని, కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమంలో జరిగినంత ఉధృతంగా జరుగదు. వికాస కార్యక్రమం జరిగే ప్రాంతాలలో ప్రాజెక్టు కార్యక్రమాన్ని ప్రారంభించటం సులువుగా ఉంటుంది. ఈ రెండు కార్యక్రమాలు కలిపితే, గ్రామాభ్యుదయ ప్రణాళిక అవుతుంది.

కమ్యూనిటీ ప్రాజెక్టు అంటే 2,00,000 జనాభాగల 300 గ్రామాలుగల ఒక ప్రాంతాన్ని ప్రాతిపదిక ప్రాజెక్టుగా నిర్ణయించారు. వ్యవసాయోత్పత్తులను వృద్ధిచేయడమే ఈ ప్రాజెక్టు ప్రధానాశయం. ప్రజారోగ్యానికి, పారిశుద్ధ్యానికి, విద్యాభివృద్ధికి, రోడ్లనిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాలుకూడా ఈ ప్రాజెక్టులో చేరి ఉంటవి. ప్రాజెక్టు ప్రాంతాలకన్న చిన్నవి అయిన "బ్లాకు" లలో 100 గ్రామాలు మాత్రమే చేరివుంటవి. వీటి రెంటికి పరిమాణంలో మాత్రమే వ్యత్యాసం ఉన్నది. మిగిలిన కార్యక్రమాలన్నీ సమానంగా వుంటవి.

జాతీయ వికాస కార్యక్రమం అంటే, ఉమ్మడి ప్రాజెక్టులు. వీనిలో స్వల్ప పరిశ్రమల ఏర్పాటుకీ వ్యవసాయాభి వృద్ధికికూడా ప్రాధాన్యం వుంటుంది.

గ్రామసేవకులకు తరిఫీదు యివ్వడానికై ఏర్పరచబడే శిక్షణ కేంద్రాలన్నిటిని, వివిధ గ్రామీణాభ్యుదయ ప్రాంతాలలోకి తీసుకొని వెళ్ళి ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడానికి వీలు కల్గించాలని నిర్ణయించబడింది.

ప్రజలందరికి త్రాగడానికి పరిశుభ్రమైన నీరు సరఫరా చేయడానికిగాను ప్రతి గ్రామానికి రెండు బావులు త్రవ్వించడం గొట్టపు బావులు తీయించడం, (ఇప్పుడు నిర్దేశించిన ప్రాజెక్టు ప్రాంతాలలో నూటికి పది, గొట్టపు బావులు త్రవ్వడానికి అనువైన ప్రదేశాలలో వున్నవి.) ఇతర ప్రాంతాలలో వ్యవసాయోపయోగార్హం సగం భూమిని అయినా ఆధునిక పద్ధతులపై వ్యవసాయం చేయబడే అవకాశం కల్గించడం, వీలున్న చోటనల్లా వ్యవసాయ యోగ్యములయిన బంజర్లను సాగుచేయించడం, గ్రామ పారిశుద్ధ్య కార్యక్రమాలతోపాటు, గ్రామంలోని సురికి నీటి పారుదలకు ఏర్పాట్లుచేయడం, ఈ కార్యక్రమాలలో ప్రధానమైనవి.

ముఖ్యంగా వ్యవసాయాభ్యుదయ కార్యక్రమాలకు స్థానిక ప్రభుత్వాలు, ప్లానింగ్ కమీషన్ కూడా విశేష ప్రాముఖ్యమిస్తున్నవి. సుశిక్షితులైన గ్రామ సేవకులద్వారా ఈ కార్యక్రమం అమలు జరుపబడింది. ఆధునిక వ్యవసాయ పద్ధతులను గురించి, మంచి విత్తనాలను ఎంచుకొనడాన్ని గురించి, ఎరువుగా ఉపయోగించే పంటలనుగురించి, రసాయనిక ఎరువులను గురించి, క్రొత్తరకం వ్యవసాయ పరికరాలను వుపయోగించే విధానాలను గురించి వీరు గ్రామస్తులకు బోధిస్తారు. ఏయే ప్రాజెక్టు ప్రాంతాలలో ఏయే కార్యక్రమాలను అవలంబించవలసినదీ రాష్ట్రప్రభుత్వాలు అంతిమ నిర్ణయం చేస్తాయి.

ఈ అభ్యుదయ కార్యక్రమాలను ఆయా ప్రాంతాల గ్రామీణ ప్రజల యిష్టంమీదనే అమలు జరపాలిగాని వారి అభిప్రాయాలకు విరుద్ధంగా ఏ కార్యక్రమాన్ని అమలు జరుపరాదని భారత కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలు చేసుకున్న నిర్ణయం, ఈ అభ్యుదయ ప్రణాళికకు పునాది. గ్రామస్తులు తమంత తాముగా ఈ కార్యక్రమాలను నిర్ణయించడంలో ఉత్సాహంతో పాల్గొని, వారే నడుముకట్టి క్రమంగా అనుభవం, ఆత్మవిశ్వాసం, స్వయంకృషివల్లనే ఫలితాలను, అభ్యుదయమును సాధిస్తున్నామనే వ్యక్తిగతానందమును పొందగలిగే విధంగానే ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని నిర్ణయించబడింది.

1978 ఏప్రిల్ నాటికి మనదేశంలోని 5,76,041 గ్రామాలలో 2,21,693 పంచాయితీలు పనిచేస్తున్నాయి. దేశంలోవున్న పంచాయితీ సమితులు 4,017; జిల్లాపరిషత్తులు 392.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు

సాంఘిక సమాజాభివృద్ధి కార్యక్రమాలలో అంతర్భాగంగా దేశం అంతా సాంఘిక (మహిళా, శిశు) సంక్షేమ కార్యక్రమాలు కూడా ప్రారంభించబడినవి. ఈ కార్యక్రమాలు, కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ పర్యవేక్షణలో అమలు జరుపబడుతున్నాయి.

దేశంలోని గ్రామీణ సంక్షేమ కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో ఒక్కొక్క ప్రాజెక్టుక్రింద 25 లేక 30 గ్రామాలలో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నాయి. క్రమేపీ యీ గ్రామాల సంఖ్య ఎక్కువ చేయబడుతుంది.

ప్రతి కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతంలోనూ, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు అయిదు లేక ఆరు కేంద్రాలు ఉంటాయి. ఒక్కొక్క కేంద్రంలో ఒక గ్రామ సేవిక, మంత్రసాని, ఒక దాది, ఇద్దరు సంక్షేమ కార్యకర్తలు పనిచేస్తారు.

గర్భిణీ స్త్రీలకు సలహాలివ్వడం, ప్రసవ సమయంలో మంత్రసాని పనిచెయ్యడం, నూలు నేయడం, కుట్టుపని జరీపని మొదలైన వృత్తులను నేర్పడం, శిశు సంరక్షణ, కుటుంబ నిర్వహణ, గృహ పారిశుద్ధ్యం, మొదలయిన విషయాలను బోధించడం యివి సాంఘిక సంక్షేమ కేంద్రంలోని ఉద్యోగుల పనులు.

అయితే ఈ కార్యక్రమాలన్నిటి నిర్వహణకు అయే ఖర్చులో నాల్గవ వంతును ఆయా గ్రామస్తులు భరించాలి. మిగతా మూడు వంతులను కేంద్ర సాంఘిక సంక్షేమ కేంద్రానికి కావలసిన భూమిరూపంలో గాని, కట్టడం రూపంలోగాని యివ్వవచ్చును. పిల్లలు ఆడుకోడానికి ఆటస్థలాలు, ప్రసూతి కేంద్రాలు మొదలైనవి ఏర్పాటు చేయబడుతాయి

హరిజన, గిరిజన సంక్షేమం

రాజ్యాంగ విధానంలోని 46 వ నిబంధన ప్రకారం, దేశంలోని హరిజన (షెడ్యూల్డ్ కాస్ట్స్), గిరిజన (షెడ్యూల్డ్ ట్రైబ్స్) వర్గాల సాంఘిక పరిస్థితులను చక్కపరచడానికి కేంద్రప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు జరుపుతున్నది. ఈ కార్యక్రమాలకు 1951 నుంచి యిప్పటివరకు అయిన వ్యయం వివరాలు ఇవి:

1951 నుంచి 1956:	రు.	30,04,00,000
1956 నుంచి 1961:	రు.	79,41,00,000
1961 నుంచి 1966:	రు.	100,40,00,000
1966 నుంచి 1969.	రు.	168,50,00,000
1969 నుంచి 1974:	రు.	172,70,00,000

1957 నుంచి పదేండ్లలో దేశంలో షెడ్యూల్డు జాతుల విద్యార్థులకు ఇచ్చిన విద్యార్థి వేతనముల వివరాలివి:

సంవత్సరం:	విద్యార్థుల సంఖ్య	వేతనముల మొత్తం
1957_58:	26,417	రు. 1,00,37,370
1958_59:	32,551	రు. 1,25,86,130
1959_60:	38,657	రు. 1,43,40,100
1960_61:	42,071	రు. 1,67,82,112
1961_62:	49,015	రు. 2,13,89,351
1962_63:	55,580	రు. 2,67,55,812
1963_64:	60,675	రు. 2,93,82,387
1964_65:	75,146	రు. 3,41,16,023
1965_66:	73,548	రు. 3,72,33,586
1966_67:	90,364	రు. 4,37,66,441

ఈ సంఖ్య ప్రతి ఏటా పెరిగి, 1973_74 నాటికి యీ విద్యార్థుల సంఖ్య 3,01,000 అయింది. వీరికి యిచ్చే వేతనములు రు. 15 కోట్లు.

అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలం అయిదు సంవత్సరాలలో మొత్తం రు. 187 కోట్లు ఈ విద్యార్థి వేతనములకు వెచ్చించబడుతున్నవి.

V.R. NARLA MEMORIAL LIBRARY

షెడ్యూల్డు జాతుల అభివృద్ధి కార్యక్రమాలు బాగా అమలు జరిగి, ఎంతోమంది షెడ్యూల్డు జాతులవారు ముందుకు వచ్చారు. గత 22 సంవత్సరాలలో ప్రభుత్వం పంచిపెట్టిన కోటి ఎకరాల భూమిని తీసుకొన్న వారిలో నూటికి నలభైఆయిదు వంతుల మంది షెడ్యూల్డు జాతులవారే. 1957 లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 2,15,940 మంది షెడ్యూల్డు కులాలవారు ఉంటే, 1976 లో 4,21,685 మంది ఉన్నారు. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో 1957 లో 18 మంది మాత్రమే షెడ్యూల్డు కులాలవారు ఉంటే, 1976 లో 277 మంది ఉన్నారు. 1976 లో కేంద్రప్రభుత్వ ఉద్యోగాలలో 90,392 మంది షెడ్యూల్డు కొండజాతుల వారు ఉన్నారు. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులో 1976 లో షెడ్యూల్డు కొండజాతులవారి సంఖ్య, 132.

సహకారోద్యమము

భారతదేశంలో సహకార సంఘాల స్థాపన ప్రారంభమై 68 సంవత్సరాలు అయింది. అప్పటినుంచి సహకారోద్యమం అన్ని రాష్ట్రాలలోను బాగా వ్యాపించి అభివృద్ధిలోకి వచ్చింది.

1976 జూన్ 30 నాటికి ఇండియాలో 3,30,000 సహకార సంఘాలు వున్నాయి. ఈ సహకార సభ్యుల సంఖ్య 7,34,00,000 సహకార సంఘాల వాటాధనం, మొత్తం రు. 1,226 కోట్లు.

1976 జూన్ 30 నాటికి దేశంలో మొత్తం 1,40,000 వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వీటిలోని సభ్యుల సంఖ్య 4,01,00,000. ఈ సంఘాలు 1975-76 లో సుమారు 1,173 కోట్ల రూపాయలను సభ్యులకు అప్పుగా యిచ్చాయి.

1976 జూన్ 30 నాటికి దేశంలో మొత్తం 26 రాష్ట్ర సహకార బ్యాంకీలు ఉన్నాయి. 342 కేంద్ర సహకార బ్యాంకీలు ఉన్నాయి.

1977 జూన్ 30 నాటికి దేశంలో 181 సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీనిలో 23 ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. అయితే, దేశంలోని మొత్తం 180 ఫ్యాక్టరీలలో 119 మాత్రమే 1976-77 లో 23,20,000 టన్నుల చక్కెరను ఉత్పత్తిచేసినవి.

స్వతంత్ర సంస్థానాలు

భరతఖండపు మొత్తం వైశాల్యం 19,31,310 చదరపు మైళ్ళు లోనూ దాదాపు సగం 7,14,961 చదరపు మైళ్ళు భూమి 1947 ఆగస్టు వరకు సంస్థానాధీశుల పరిపాలనలో వుండేది. వీటిలో కొన్ని చాలా పెద్దవి; కొన్ని చాలా చిన్నవి. మొత్తం సంస్థానాలు 562.

అన్ని సంస్థానాలలోనూ ఎక్కువ వైశాల్యం గలది. కాశ్మీరు 85,985 చ. మైళ్ళు. అన్నిటిలోనూ ఎక్కువ జనాభాగలది హైదరాబాదు; 1,63,38,134. అన్ని సంస్థానాలలోను చిన్నది బిల్బారి.

ఈ సంస్థానాలన్నీ తమ రాజ్యంలో సంపూర్ణ స్వతంత్ర పరిపాలన హక్కుగల రాజుల అధీనంలో వుండేవి. వీరిలో కొంతమంది రాజులకు మహారాజు అనీ కొంతమందికి రాజు అనీ బిరుదు లున్నాయి.

సంస్థానాలలో పరిపాలన, ఆ సంస్థానాధీశుల యిష్టప్రకారము జరుగుతూ వుండేది. కొన్ని సంస్థానాలలో శాసనసభలు ఉన్నాయి, కొన్నిటిలో లేవు. శాసనసభలు వున్న సంస్థానాలలోకూడా రాజు యిష్టప్రకారము, శాసన సభలతో సంప్రదించకుండా నియమింపబడిన దివానులకు పరిపాలనలో సంపూర్ణమైన అధికారం వుండేది.

భరతఖండ విభజనానంతరం. ఇండియా భూఖండం లోపలనూ ఇండియాను ఆనుకొనీ వున్న సంస్థానాలు మొత్తం 544. వీటి వైశాల్యం 5,87,880 చ. మైళ్ళు; జనాభా దాదాపు 8,38,00,000.

1947 ఆగస్టు 15 తేదీన భారతదేశానికి స్వాతంత్ర్యం రావడంతో, స్వదేశ సంస్థానాలమీద బ్రిటిషు రాజుకుగల సార్వభౌమాధికారం కూడా రద్దయింది.

అయితే, ఈ సంస్థానాలలో ప్రతీది సర్వస్వతంత్రమైతే భారతదేశం మరీ విచ్ఛిన్నమై పోవడమే కాక, దేశరక్షణ, విదేశ వ్యవహారాలు మొదలగు వాటిలో నానాచిక్కులు, కల్లోలపరిస్థితి యేర్పడుతుందని గ్రహించి ప్రతి సంస్థానముకూడా తనకు సమీపంలో వున్న దానిలో ఏదో డొమినియను (ఇండియన్ డొమినియన్, పాకిస్తాన్ డొమిని

యన్) తో ఒడంబడిక చేసుకోవడం మంచిదని బ్రిటిషు ప్రభుత్వము పదేపదే హెచ్చరించారు.

1947 ఆగస్టు 15 తరువాత, అతి శీఘ్రకాలంలోనే సంస్థానాధీశులంతా తమ పరిస్థితిని గ్రహించుకొని, ఏదో ఒక డొమినియన్‌తో దృఢ సంబంధం పెట్టుకోడానికి ఒడంబడికమీద సంతకం చేశారు. ఏ డొమినియన్‌తోనూ చేరకుండా హైదరాబాదు నైజాము, కాశ్మీరు మహారాజా మాత్రం జరిపారు. చివరకు కాశ్మీరు మహారాజు 1947 అక్టోబరు 27 న ఇండియాతో దృఢసంబంధపు ఒడంబడిక చేసుకొన్నాడు.

చాలామంది సంస్థానాధీశులు రాజకీయ సంస్కరణల కొరకు తమ ప్రజలు చేసే ఆందోళన గమనించి, పరిపాలనా సౌకర్యానికి తమ సంస్థానాలను ప్రక్కనవున్న రాష్ట్రాలలో కలిపివేస్తే కలిగే ప్రయోజనాలను గమనించి తమ సంస్థానాలను ప్రక్కన వున్న రాష్ట్రాలతో కలిపి వెయ్యడానికి అంగీకరించారు.

సంస్థానాలలోని సైన్యా లన్నిటినీ 1950 ఏప్రిల్ 1 వ తేదీన కేంద్ర ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకున్నది.

1956 నవంబరు 1 తేదీవరకు కొన్ని సంసానాలూ, కొన్ని సంస్థానాల యూనియనులూ, 'బి' తరగతి రాష్ట్రాలు అనే పేరుతో రాజ ప్రముఖుల పరిపాలనలో వుండేవి. కాని, 1956 నవంబర్ 1 న జరిగిన రాష్ట్ర పునర్నిర్మాణంతో దేశంలోని 'బి' తరగతి రాష్ట్రాల వ్యవస్థ పోయింది. రాజప్రముఖ్ పదవి అంతరించింది.

1956 నవంబర్ 1 తేదీ తరువాత ఇండియాలో పరిపాలనాధికారాలుగల సంస్థానాధీశులు ఎవరూ లేరు.

ప్రీవీపర్సు :

పరిపాలనాధికారాలను కోల్పోయిన సంస్థానాధిపతులందరికీ తమ సంస్థానపు రాబడిలో నూటికి పదివంతులకు మించకుండా భృతి యివ్వబడింది. ఈ భృతి యింత అన్న నిర్ణయం జరిగినతర్వాత, ఆ సంస్థానాధిపతి జీవితకాలంలో దానిని హెచ్చించడం కాని తగ్గించడం కాని జరుగదు. ప్రతి సంస్థానాధిపతి, 1947 ఆగస్టు 15 నాటికి అతడు అనుభవిస్తూ

చేన్న లాంఛనాలను, బిరుదులను హోదాల
అనుభవిస్తాడు.

సంస్థానాధీశుల స్వంత ఖర్చులకోసం స
లక్షలో నూటికి 15 వంతులనూ, తరువాత
10 వంతులనూ ఆ పైన వచ్చే ఆదాయంలో నూటికి
ఇవ్వబడుతుంది. అయితే ఏ సంస్థానాధిపతికిన్ని ఏడాదికి
మించిన ప్రీవీపర్సు యివ్వబడదు.

కొంతమంది సంస్థానాధీశుల విషయంలో మాత్రం పై
వర్తించకుండా మినహాయింపు చెయ్యబడింది. అయితే ఈ మినహ
ఆయా సంస్థానాలలో ప్రస్తుతం పరిపాలనచేస్తున్న రాజుల జీవితకా
లానే వర్తిస్తుంది.

పై ప్రకారం ఒప్పందం జరిగినప్పటికీ, సంస్థానాధీశుల ప్రత్యేక
హోదాలను, అలవెన్సులను, బిరుదులను రద్దుచేస్తూ, శాసనం 1972
ఏప్రిల్ లో చేయబడింది.

రాజవంశీకులకు పింఛనులు

బ్రిటిషు ప్రభుత్వమువారు లోబరచుకొన్న రాజవంశీకులకు యీ
క్రింది పింఛనులు యివ్వబడుతున్నవి:

కర్నాటక నవాబు వంశీకులకు:	రు. 1,88,200
(ఆర్కాటు నవాబుకు ఇచ్చే:	రు. 1,50,000 కలిపి)
తంజావూర్ రాజా వంశీకులకు:	రు. 19,000
టిప్పూసుల్తాన్ వంశీకులకు:	రు. 18,000
అయోధ్య బీగం వంశీకులకు:	రు, 3,30,000
నాగపూర్ రాజు మనుమనికి:	రు. 50,000
భోన్సే రాజ వంశీకులకు:	రు. 81,500
సూరత్ నవాబ్ వంశీకులకు:	రు. 62,000
సతారా రాజ వంశీకులకు:	రు. 30,000
సూరి బాబాదు నవాబుకు:	రు. 2,30,000
అయోధ్య రాజ వంశీకులకు:	రు. 10,000

] :	రు.	25,600
వంశీకులకు :	రు.	30,000
వర్తి బహుదూరపా		
వంశీకులకు ;	రు.	100

ా ఏడాదికి యిచ్చే మొత్తములు.

కూకు ప్రెసిడెంటుగా కొంతకాలంవుండి విరమించిన వ్యక్తి పదవీ పరిమితికాలం ముగిసినతరువాత విరమించిన వ్యక్తికినీ, రు. 15,000 పింఛను ఇవ్వబడుతుంది. ఇదిగాక ఆఫీసు నిర్వ కోడానికి ఏడాదికి రు. 15,000 మించకుండా అలవెన్సు, ఉచిత ద్య సౌకర్యము కూడా ఇవ్వబడుతుంది.

గవర్నరుల అలవెన్సులు

రాష్ట్రాల గవర్నరులకు జీతాలుకాక, ఈ క్రింది అలవెన్సులు ఇవ్వబడుతవి :

ఉద్యోగ స్వీకారానికి ఆ రాష్ట్రాలకు తమ స్వస్థలంనుంచి రావడానికి అయే ఖర్చులు, పదవి పరిమితి అయిన తరువాత స్వస్థలం వెళ్ళడానికి అయే ఖర్చులు. ఈ ఖర్చులు గవర్నరుకూ, ఆయన కుటుంబానికి కూడా ఇవ్వబడుతవి. గవర్నర్ హోదాకు అవసరమైన దుస్తులు వగైరా కొనుక్కోవడానికిగాను రు. 1,000 ఇవ్వబడుతవి.

ఒక గవర్నర్ కొత్తగా ఒక రాష్ట్రాన్ని పరిపాలించడానికి వచ్చినప్పుడు ఆయనకు యివ్వబడే వసతి గృహంలో తగిన అలంకరణములు చేసుకోడానికి, తగిన కుర్చీలు బల్లలు మొదలయినవి అమర్చుకోడానికి ఈ క్రింద సూచింపబడిన మొత్తాలు ఇవ్వాలి.

ఆంధ్రప్రదేశ్ :	రు.	35,000
ఆసాం :	రు.	40,000
ఉత్తరప్రదేశ్ :	రు.	93,000
ఒరిస్సా :	రు.	46,000
కేరళ :	రు.	47,000

పంజాబ్ :	రు. 30,000
పశ్చిమ బెంగాల్ :	రు. 37,000
బీహార్ :	రు. 50,000
తమిళనాడు :	రు. 66,000
మధ్యప్రదేశ్ :	రు. 30,000
మహారాష్ట్ర :	రు. 1,50.000
కర్నాటక ;	రు. 25,000
రాజస్తాన్ :	రు. 25,000
హర్యానా :	రు. 25,000

ఈ అలవెన్సులు, ఖాయపు గవర్నర్‌లు కొత్తగా పదవి స్వీకరించినప్పుడు తప్ప ఆక్టింగ్ గవర్నరులకు ఇచ్చేవి కావు.

గవర్నర్ తమ పరివారాలకు జీతాలు ఇవ్వడానికీ, రాజభవనం ఖర్చులకు, కార్లకు ఈ క్రింద పేర్కొనబడిన మొత్తాలను మించకుండా ప్రతి సంవత్సరమూ ఖర్చుపెట్టవచ్చును. ఈ మొత్తమును రాష్ట్ర ఖజానానుంచి తీసుకోవచ్చును.

ఆంధ్రప్రదేశ్ :	రు. 5,74,200
ఆసాం :	రు. 1,70,000
ఉత్తరప్రదేశ్ :	రు. 2,95,000
ఒరిస్సా :	రు. 1.53,000
కేరళ :	రు. 1,90,000
గుజరాత్ :	రు. 2,38,000
పంజాబ్ :	రు. 2,03,000
పశ్చిమబెంగాల్ :	రు. 3,70,000
బీహార్ :	రు. 1,94,000
తమిళనాడు :	రు. 3,20,000
మధ్యప్రదేశ్ :	రు. 2,16,000
మహారాష్ట్ర	రు. 5,00,000
కర్నాటక :	రు. 2,55,000
రాజస్తాన్ :	రు. 2,05,000
హర్యానా :	రు. 1,93,000

రాజ్యాంగ సంస్కరణలు

బ్రిటిషు ప్రభుత్వంవారు ఈస్టిండియా కంపెనీ చేతినుంచి భారత దేశ పరిపాలనా బాధ్యతను, 1858 లో తమ చేతిలోకి తీసుకున్నారు. తర్వాత 1861 లో బెంగాల్, బొంబాయి, మదరాసు, పంజాబ్, సరిహద్దు రాష్ట్రాల్లో చిన్న శాసనసభలను ఏర్పాటు చెయ్యడమూ, 1863 లో స్థాపించబడిన కేంద్ర శాసనసభకు అనధికార సభ్యులను నియమించడమూ జరిగింది. అయితే ఈ శాసనసభలకు నిజమైన అధికారాలు ఏమీ లేవు. 1902 లో కేంద్ర శాసనసభ్యులకు, ప్రభుత్వం వారి బడ్జెటును గురించి చర్చించడానికీ, పరిపాలనా వ్యవహారాల్లో కొన్నిటిని గురించి ప్రభుత్వ చర్యలను విమర్శించడానికి అధికారం ఇవ్వబడింది.

కాని, కొంతవరకు చెప్పదగిన సంస్కరణలు 1908 లో అమలు జరుపబడినవి. వీటినే, మింటో—మార్లె సంస్కరణలు అంటారు. వీటివల్ల శాసనసభా సభ్యుల సంఖ్య కొంచెం పెంచబడింది. సభలలో అనధికార సభ్యుల సంఖ్య అధికార సభ్యులకన్న ఎక్కువ చేయబడింది. కొన్ని నిబంధనలకు లోబడి, శాసన సభ్యుల ఎన్నికలకు వీలు కలుగజేయబడింది. మొట్ట మొదటిసారి, రాజప్రతినిధి కాన్సిళ్ళలో భారతీయుణ్ణి నియమించడం జరిగింది. అంతేకాక, రాష్ట్రీయ గవర్నర్ల కాన్సిళ్ళలో కూడా భారతీయులను నియమించడం జరిగింది. ప్రజాక్షేమానికి సంబంధించిన విషయా లన్నిటిని గురించి, శాసనసభలలో చర్చించడానికి వీలు కలుగ చేయబడింది.

1919 చట్టప్రకారము మళ్ళీ కొత్త సంస్కరణలు అమలులోనికి వచ్చాయి. వీటికి మాంటెగు—చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు అని పేరు. ఈ సంస్కరణలవల్ల, రాష్ట్రాల్లో ద్వంద్వ ప్రభుత్వం అమలు జరుపబడింది. శాసనసభలు చర్చించే విషయాలకు సంబంధించిన పరిపాలన సాగించే మంత్రులు వేరు. గవర్నరుకు లోబడి, ప్రజల ఇష్టానిష్టములతో సంబంధము లేకుండా పరిపాలించే ఎగ్జిక్యూటివ్ కాన్సిలర్లు వేరు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోను శాసనసభలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ 1919 చట్టం 1921 జనవరిలో అమల్లోకి వచ్చింది.

తరువాత సైమన్ కమిషన్ నివేదికను అనుసరించి 1935 చట్టం 1937 ఏప్రిల్‌లో భారతదేశంలో అమలు జరుపబడింది. ఈ చట్టప్రకారం రాష్ట్రాలకు స్వపరిపాలనాధికారం ఎక్కువగా యివ్వబడింది. కాని రాష్ట్రీయ గవర్నరులకు రాష్ట్రీయ మంత్రివర్గాల నిర్ణయాలను త్రోసిపుచ్చే ప్రత్యేకాధికారాలు ఇవ్వబడినవి. అయినప్పటికీ, సాధారణ పరిస్థితులలో గవర్నర్లు ఈ అధికారాలను ఉపయోగించరనే హామీని పొంది, ఎన్నికలలో విశేషంగా విజయం పొందిన కాంగ్రెసు వివిధ రాష్ట్రాల్లో 1937 జూలైలో మంత్రివర్గాలను ఏర్పాటు చేసింది.

బ్రిటిషు పరిపాలనలో ఉన్న రాష్ట్రాలూ, స్వదేశ సంస్థానాలూ కలిసిన కేంద్రపరిపాలనా వ్యవస్థను ఫెడరేషన్ అనే పేరుతో స్థాపించడం కూడా 1935 వ సంవత్సరపు రాజ్యాంగ చట్టపు ఉద్దేశం. ఈ విషయంలో, రాజప్రతినిధి వివిధ సంస్థానాధిపతులతో రాయబారాలు జరుపుతూ వుండగానే, 1939 సెప్టెంబర్ 1 వ తేదిన రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది.

ఈ యుద్ధం ప్రారంభం అవడంతోనే, శాసన సభల సమ్మతి తెలుసుకోకుండానే రాజప్రతినిధి భారతదేశంకూడా జర్మనీకి ప్రతికూలంగా ఈ యుద్ధంలో పాల్గొంటున్నట్లు ప్రకటించారు. ఈ చర్యపట్ల నిరసన భావాన్ని తెలియజేస్తూ కాంగ్రెసు మంత్రివర్గాలు రాజీనామా ఇచ్చాయి. కాంగ్రెసు కూడా యుద్ధకార్యాలతో సహకారం చెయ్యడానికి నిరాకరించింది.

1942 లో జపాను యుద్ధంలో ప్రవేశించగానే, యుద్ధ కార్యాలలో భారతదేశ సంపూర్ణ సహకారాన్ని పొందడానికి, బ్రిటిషు ప్రభుత్వం వారు నూతన రాజ్యాంగ విధానాన్ని ప్రతిపాదిస్తూ, దానిపట్ల భారతీయుల ఆమోదాన్ని పొందడానికి బ్రిటిషు మంత్రులలో ఒకడైన సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌ను భారతదేశం పంపించారు. కాని క్రిప్స్ రాయబారం ఫలించలేదు. సంపూర్ణమైన అధికారం తమ చేతికి యివ్వనిదే యుద్ధ కార్యాలలో సంపూర్ణ సహకారంతో తాము పనిచెయ్యజాలమని భారతదేశపు రాజకీయ పక్షాలవారు స్పష్టపరిచారు. క్రిప్స్ తిరిగి వెళ్ళిపోయాడు.

ఒకవంక జపాను విజయం సాధిస్తూంటే, బ్రిటిషువారు ఎలాగా

భారతదేశాన్ని కాపాడలేరని నిశ్చయించుకొని, ప్రజలకు స్వాతంత్ర్యో త్సాహం కలిగితే జపానును ప్రతిఘటించ గలరనే వుద్దేశంతో, బ్రిటిషు ప్రభుత్వం వారిని భారతదేశం విడిచిపొమ్మని కోరుతూ కాంగ్రెసు 1942 ఆగస్టు 8 వ తేదీన తీర్మానం చేసింది. ఆ మరునాడే, కాంగ్రెసు నాయ కులను ప్రభుత్వం అరెస్టు చేసింది. ఈ అరెస్టుపట్ల అసహ్యతి తెలుపుతూ దేశమంతటా ప్రజలు విప్లవం చేసినట్లుగా ఎదురుతిరిగారు. కఠిన మార్గా లను అవలంబించి, ప్రభుత్వంవారు యీ తిరుగుబాటును అణచివేశారు. దేశంలో ప్రజలు మాత్రం బ్రిటిషు ప్రభుత్వంపట్ల సుముఖతను ప్రకటించ లేకపోయారు.

1945 లో యుద్ధం అయిన తరువాత, బ్రిటనులో ఎన్నికలలో లేబర్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, భారతీయ నాయకులు విడుదల చేయబడినారు. భారతదేశంలో ఎన్నికలు జరిగినాయి. వివిధ రాష్ట్రాల్లో ప్రజాప్రభుత్వాలు 1946 ప్రారంభంలో ఏర్పడినాయి.

1946 ఏప్రిల్ లో బ్రిటిషు ప్రభుత్వం తరఫున ముగ్గురు మంత్రులు పెథిక్‌లారెన్సు ప్రభువు, ఎ. వి. అలెగ్జాండర్, సర్ స్టాఫర్డ్ క్రిప్స్ భారతదేశానికి వచ్చి భారతదేశంలో భవిష్యద్రాజ్యాంగ విధానాన్ని గురించి భారతీయ నాయకులతో సంప్రతింపులు జరిపారు. వీటి ఫలితంగా 1946 మే 16 వ తేదీన ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఈ ప్రకటనకు కాంగ్రెసు మొదట అంగీకరించలేదు; కాని తరువాత అంగీకరించింది. దేశంలోని అన్ని రాష్ట్రాలలోను రాజ్యాంగ నిర్మాణ సభకు (కన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ) ఎన్నికలు జరిగాయి. 1946 డిసెంబర్ 9 వ తేదీన యీ అసెంబ్లీ సమావేశం జరిగింది. ముస్లిం లీగ్ కన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనలేదు.

ఇలా వుంటూవుండగా, 1947 ఫిబ్రవరి 27 వ తేదీన బ్రిటిషు ప్రధాని అట్లీ పార్లమెంటులో ప్రకటనచేస్తూ, 1948 జూన్ నెల లోపున బ్రిటిషు పరిపాలన భారతదేశంలో విరమించబడుతుందని చెప్పారు. ఈ లోపున, పరిపాలనను భారతదేశంలో యెవరికి అప్పగించాలో నిర్ణయించడానికి, అందుకు ఏర్పాట్లను చెయ్యడానికి మౌంట్ బాటన్ ప్రభువును రాజప్రతినిధిగా భారతదేశం పంపించారు.

మౌంట్ బాటన్ ప్రభువు కాంగ్రెసు, ముస్లింలీగ్ నాయకులతో సంప్రదించి చూశారు. ముస్లింలీగు నాయకులు, ముస్లిం ప్రజలు అధిక సంఖ్యాకులుగా వున్న ప్రాంతాలను అంటే, సింధు, పంజాబ్, బెంగాల్, సరిహద్దు రాష్ట్రాలను ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా యేర్పాటు చేసి తీరాలని పట్టుపట్టారు.

కాంగ్రెసు నాయకులు దేశ విభజనకు అంగీకరించలేదు. కాని, ఒక వేళ బ్రిటిషు ప్రభుత్వంవారు భారతదేశాన్ని హిందుస్తాన్, పాకిస్తానులుగా విభజించడానికి నిశ్చయించినట్లయితే బెంగాల్, పంజాబ్, రాష్ట్రాలలో గూడా ముస్లిములు అధిక సంఖ్యాకులుగా వున్న ప్రాంతాలను, హిందువులు అధిక సంఖ్యాకులుగా వున్న ప్రాంతాలనుంచి వేరు చెయ్యాలని కోరారు.

ఈ విషయంలో ప్రభుత్వం వారితో ఆలోచించి వారి నిర్ణయాన్ని తెల్సుకురావడానికి రాజప్రతినిధి 1947 మే 19 వ తేదిన బయలుదేరి ఇంగ్లండు వెళ్ళారు. బ్రిటిషు ప్రభుత్వం వారితో సమాలోచనలు జరిపి, మే 29 వ తేదీన ఇంగ్లండులో బయలుదేరి, 30 తేది నాటి ఢిల్లీకి తిరిగి వచ్చివేశారు.

జూన్ 3 వ తేదీన కాంగ్రెస్ తరఫున పండిత జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్‌పటేలు, ఆచార్య కృపాలనీలనూ, ముస్లిం లీగు తరఫున జిన్నా, లియాకత్ ఆలీఖాన్, అబ్దుల్ రబ్ నిష్టర్ గార్లను సిక్కుల తరఫున సర్దార్ బలదేవసింగునూ సమావేశపరచి రాజప్రతినిధి మౌంట్ బాటెన్ ప్రభువు, బ్రిటిషు ప్రభుత్వంవారి ప్రణాళికను తెలియ జేశారు. ఈ ప్రణాళికలోని ముఖ్యాంశములు ఏమిటంటే; రెండు మూడు మాసాలలోపున బ్రిటిషు ప్రభుత్వంవారు, భారతదేశ పరిపాలనను భార తీయులకు అప్పగించివేస్తారు. అలా అప్పగించే లోపల, భారతదేశంలో అప్పటిలాగ ఒక కేంద్ర ప్రభుత్వం కాక, రెండు కేంద్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయబడుతాయి. హిందువులు అధిక సంఖ్యాకులుగా గల మదరాసు, బొంబాయి, బీహార్, సి. పి., యు. పి., ఒరిస్సా రాష్ట్రాలకూ అసాం రాష్ట్రములో ముస్లిములు అధిక సంఖ్యలోవున్న సిల్హెట్ జిల్లా తప్ప మిగతా ప్రాంతానికీ ఒక కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేయబడుతుంది.

బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలలో హిందువులు అధిక సంఖ్యలో వున్న ప్రాంతాలను ఆ రాష్ట్రాలలో నుంచి విడదియ్యడం జరుగుతుంది. ఈ ప్రాంతాలవారికి ఇష్టమయితే తక్కిన హిందూ రాష్ట్రాలతోబాటు కలిసి కేంద్రప్రభుత్వంలోకి పోవచ్చును. ముస్లిములు అధిక సంఖ్యలో ఉన్న సింధురాష్ట్రమూ, పంజాబ్, బెంగాల్ రాష్ట్రాలలో భాగాలు ఒక కేంద్రప్రభుత్వాన్ని కలిగివుంటాయి. ఇది పాకిస్తాన్ అన్న మాట. సరిహద్దు రాష్ట్రంలో ప్రత్యేక ప్రజాభిప్రాయాన్ని కనుక్కొని ప్రజలు హిందూస్తాన్‌లో చేరడం ఇష్టమో, పాకిస్తాన్‌లో చేరడం ఇష్టమో తేలిన తరువాత అలా జరుగుతుంది. అప్పటికి జరుగుతూన్న కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ హిందూరాష్ట్రాలకు రాజ్యాంగ విధానాన్ని తయారు చేస్తుంది. ముస్లిం రాష్ట్రాలకు రాజ్యాంగ విధానాన్ని తయారుచేయటానికి మరొక కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లీ స్థాపించబడుతుంది.

హిందుస్తాన్ కేంద్రప్రభుత్వానికీ, పాకిస్తాన్ కేంద్రప్రభుత్వానికీ బ్రిటిషు ప్రభుత్వంవారు కెనడా, ఆస్ట్రేలియా దేశాల ప్రభుత్వాలలాగే సమాన ప్రతిపత్తి ఇస్తారు. హిందుస్తాన్, పాకిస్తాన్, కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లీలు, వారికి ఇష్టమైతే బ్రిటిషు కామన్‌వెల్తులో వుండడానికి రాజ్యాంగ విధానాలను తయారు చేసుకోవచ్చును. భారతదేశంలోని సంస్థానాలు స్వతంత్రరాజ్యాలు అవుతాయి. ఇవి తమ ఇష్టమైతే ఏ కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీలోనైనా చేరవచ్చును. ఈ ప్రణాళికను అమలు జరపడానికి రాజప్రతినిధి వెంటనే యేర్పాట్లు చేస్తారు.

దీనికి కాంగ్రెసు, ముస్లింలీగ్, సిక్కు నాయకులు అంగీకరించారు. తరువాత బెంగాల్ శాసనసభ, పంజాబు శాసనసభలు సమావేశమై ఆ రాష్ట్రాల విభజనకు అంగీకరించాయి.

పై ప్రణాళికను అనుసరించి, బ్రిటిషు ప్రభుత్వంవారు జూలై 5 వ తేదీన పార్లమెంటులో "భారత స్వాతంత్ర్య చట్టాన్ని" ప్రవేశపెట్టారు. ఆ చట్టప్రకారం భారతదేశం, ఇండియా, పాకిస్తాన్ అనే రెండు స్వతంత్ర పరిపాలనగల డొమినియనులుగా యేర్పడింది.

ఈ విధంగా భరతఖండం విభజన పూర్తి అయింది.

1949 నవంబరు 25 తేదీన ఇండియా రాజ్యాంగ చట్టాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. ఈ రాజ్యాంగచట్టం 1950 జనవరి 26 న అమలులోనికి వచ్చింది.

ఈ రాజ్యాంగ విధానం ప్రకారం ఇండియా స్వపరిపాలన గల ప్రజారాజ్యం (రిపబ్లిక్) అయింది. అయితే 1949 లో పండిట్ నెహ్రూ ఇంగ్లండువెళ్ళి బ్రిటిషు ప్రభుత్వంతోను, బ్రిటనుకు లోబడిన ఇతర అధీన రాజ్యాల ప్రధాన మంత్రులతోను జరిపిన సంభాషణల ఫలితంగా ఇండియా బ్రిటిషు కామన్వెల్తులో సభ్యత్వం పొందడానికి నిర్ణయించ బడింది. ఈ నిర్ణయాన్ని ఇండియా రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

ఈ నిర్ణయం ఫలితం ఏమిటంటే, ఇండియా స్వపరిపాలనగల ప్రజారాజ్యంగా ఉన్నప్పటికీ, బ్రిటిషురాజు ఇతర బ్రిటిషు అధీన రాజ్యాలకూ ఇండియాకూ పరస్పర సంబంధాన్ని కలిగించే చిహ్నంగా పరిగణింపబడుతాడు. ఇండియా ప్రజలకు ఇంగ్లండులో ఇంగ్లీషు ప్రజలతో సమాన పౌరసత్వ హక్కులు ఉంటాయి. ఇండియాలోని బ్రిటిషు ప్రజలకు, విదేశీయులవలెగాక, ప్రత్యేకహక్కులు, రక్షణ ఉంటాయి.

ఇండియా బ్రిటనులమధ్య వ్యాపారం, ఇదివరకులాగనే పరస్పర ప్రత్యేక సౌకర్యాలను కలిగించుకోవడంమీద ఆధారపడి ఉంటుంది.

కాన్స్టిట్యుయెంట్ అసెంబ్లీ ఆమోదించిన రాజ్యాంగ విధానం ఇండియాలో 1950 జనవరి 26 తేదీన అమలులోనికి వచ్చింది. ఆనాటితో ఇండియా స్వతంత్ర ప్రజారాజ్యం అయింది. బ్రిటిషు రాజుచే నియమింపబడిన గవర్నర్ జనరల్ పరిపాలన అంతమొందింది. ఇండియాకు ఆఖరి గవర్నర్ జనరల్ గా చక్రవర్తి రాజగోపాలాచారి తమ పదవి నుంచి విరమించారు. రిపబ్లిక్ ఇండియాకు ప్రెసిడెంటుగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ పదవిని స్వీకరించారు.

1950 జనవరి 26 వ తేదీన రాజ్యాంగ సభలో, ఇండియా ప్రెసిడెంటుగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఎన్నుకోబడిన తరువాత, సభ్యులు కొత్తగా రాజ్యాంగంపైన సంతకాలు పెట్టారు. ఆనాడు రాజ్యాంగం మీద సంతకాలు పెట్టిన సభ్యుల సంఖ్య 271. ఆనాటితో రాజ్యాంగ

రిషత్తు పని ముగిసింది. పరిషత్తు విరమించింది. కాని రాష్ట్ర శాసన సభ్యులుగా ఉన్న సభ్యులు తప్ప మిగతా సభ్యులతో ఇదే సభ 1950 జనవరి 26 తేదినుంచి ఇండియా పార్లమెంటు అయింది. రాష్ట్ర శాసన సభ్యుల బదులు కొత్తగా ఎన్నుకోబడిన సభ్యులు 27 తేది నుంచి పార్లమెంటు సభ్యులు అయారు.

1950 జనవరి 26 తేది ఉదయం 10 గంటల 18 నిమిషాలకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇండియా ప్రెసిడెంటుగా ప్రమాణాన్ని స్వీకరించారు. ఇండియా ప్రెసిడెంటుకు భారత రాష్ట్రపతి అని దేశ భాషలో వ్యవహార నామం.

రాష్ట్ర పునర్నిర్మాణం

ఇండియా ఐక్యతకు, భద్రతకూ భంగం లేకుండా, ఇండియాలోని వివిధ రాష్ట్రాలను, భాషాప్రయుక్తంగా గాని, మరేవిధంగా గాని పునర్నిర్మాణం చెయ్యాలా. చేస్తే పునర్నిర్మాణం ఎలా జరగాలి అనే విషయాన్ని పరిశీలించి, కేంద్రప్రభుత్వానికి సలహా ఇవ్వటానికి ఒక కమిషన్‌ను ప్రభుత్వం 1953 డిసెంబర్ 22 వ తేదీన నియమించింది.

ఈ కమిషన్ చైర్మన్ : సయ్యద్ ఫజల్ ఆలీ. సభ్యులు : పండిత హృదయనాథ కుంజ్రూ, సర్దార్ కె. ఎం. పణిక్కర్.

ముఖ్యంగా భాషారాష్ట్ర నిర్మాణంకోసం దేశంలో సాగుతున్న ఉద్యమాన్ని దృష్టిలో వుంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ కమిషన్‌ను నియమించింది.

ఈ కమిషన్ తన నివేదికను 1955 సెప్టెంబర్ 30 న ప్రకటించింది.

కాంగ్రెసు కార్యవర్గమూ ఇండియా ప్రభుత్వమూ, ఈ నివేదికను పరిశీలించి, వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో సమాలోచనలు జరిపి రాష్ట్ర పునర్నిర్మాణం విషయమై ఒక నిర్ణయానికి వచ్చారు.

ఆ నిర్ణయాల ప్రకారం. రాష్ట్రపునర్నిర్మాణం జరపడానికి శాసన

రీత్యా చర్య తీసుకోడానికి వీలుగా, ఒక బిల్లును ఇండియా ప్రభుత్వం తయారుచేసింది. ఆ బిల్లు 1956 మార్చి 16 తేదీన ప్రకటింపబడింది.

ఆ బిల్లుపై చర్చలు పూర్తి అయి ఆ బిల్లును లోక్‌సభ 1956 ఆగస్టు 16 తేదీన, రాజ్య సభ ఆగస్టు 25 వ తేదీన ఆమోదించాయి. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం 1956 ఆగస్టు 31 వ తేదీన తెలియజేశారు. ఆ నాటితో ఆబిలు శాసనమైంది. ఆ శాసనం 1956 నవంబర్ 1 తేదీన అమలులోకి వచ్చింది. తరువాత, బొంబాయి రాష్ట్రాన్ని గుజరాత్ మహారాష్ట్ర అనే రెండు రాష్ట్రాలుగా విభజించడం, 1960 మే 1 వ తేదీన జరిగింది. 1963 డిసెంబర్ 1 న నాగభూమి, ఒక కొత్తరాష్ట్రంగా ఏర్పాటు చేయబడింది. 1966 నవంబరు 1 న పంజాబ్ రాష్ట్రం విభజింపబడి పంజాబ్, హర్యానా అనే రెండు రాష్ట్రాలు ఏర్పడినవి. 1972 మే 3 న అరుణాచల ప్రదేశ్, మిజోరాం అనే రెండు కేంద్రపాలిత రాష్ట్రాలు ఏర్పాటు చేయబడినవి. 1975 ఏప్రిల్‌లో సిక్కిం భారత దేశంలో ఒక రాష్ట్రంగా చేర్చుకొనబడింది.

నేటి రాష్ట్రాలు

భారతదేశం, 22 రాష్ట్రాలుగాను, 9 కేంద్రపాలిత ప్రదేశాలుగాను ఏర్పాటు చేయబడింది. రాష్ట్రాలు ఇవి: 1. ఆంధ్రప్రదేశ్; 2. ఆసాం; 3. ఉత్తరప్రదేశ్; 4. ఒరిస్సా; 5. కేరళ; 6. కాశ్మీర్; 7. గుజరాత్; 8. తమిళనాడు; 9. త్రిపుర; 10. నాగభూమి; 11. పంజాబ్; 12. పశ్చిమబెంగాల్; 13. బీహార్; 14. మణిపూర్; 15. మధ్యప్రదేశ్; 16. మహారాష్ట్ర; 17. మేఘాలయ; 18. కర్నాటక; 19. రాజస్థాన్; 20. సిక్కిం; 21. హర్యానా; 22. హిమాచలప్రదేశ్.

కేంద్రపాలిత ప్రదేశాలు ఇవి: 1. అండమాన్; నికోబార్ దీవులు; 2. అరుణాచల ప్రదేశ్; 3. ఢిల్లీ నగరం; 4. మిజోరాం; 5. లక్షదీవులు; 6. దాద్రా; నాగర్ హవేలి; 7. గోవా; 8. పుదుచ్చేరి; 9. చండీఘర్.

మండల సలహా సంఘాలు

దేశాన్ని అంతటినీ అయిదు మండలాలుగా పరిగణిస్తారు. ఆ మండ

లాలు ఇవి: ఉత్తరమండలం: పంజాబ్; రాజస్తాన్; కాశ్మీరు; ఢిల్లీ; హిమాచలప్రదేశ్ రాష్ట్రాలు. మధ్యమండలం: బీహార్; ఒరిస్సా; పశ్చిమబెంగాల్; ఆసాం. పశ్చిమ మండలం: గుజరాత్; మహారాష్ట్ర; కర్నాటక రాష్ట్రాలు. దక్షిణ మండలం: ఆంధ్రప్రదేశ్; తమిళనాడు; కేరళ రాష్ట్రాలు.

ప్రతిమండలానికీ ఒక మండల సలహాసంఘం. ఆ సంఘానికి ఒక కార్యాలయం ఏర్పాటు చేయబడుతవి. ఆ కార్యాలయాన్ని యెక్కడ నెలకొల్పాలో ఆ సలహా సంఘాలే నిర్ణయిస్తాయి. ఈ సంఘాలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు ఇవ్వడానికే ఉద్దేశింపబడినవి. కాని పరిపాలన విషయంలో వీటికి అధికారాలు యేమీ ఉండవు.

మరొక మండలంలోని అన్ని రాష్ట్రాలకుగాని, కొన్ని రాష్ట్రాలకు గాని సంబంధించిన విషయాలనూ, రాష్ట్రాలకూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయాలనూ చర్చించి, ఆయా సమస్యల పరిష్కరణలో సలహా యిచ్చే హక్కు యీ సంఘాలకు ఉంటుంది.

మండల సలహా సంఘాలలో యీ క్రిందివారు సభ్యులుగా ఉంటారు. 1. రాష్ట్రపతి నియమించే ఒక కేంద్ర మంత్రి; 2. మండలంలోని ప్రతి రాష్ట్రపు ముఖ్యమంత్రులు; 3. గవర్నర్లు నియమించే మంత్రులు, ప్రతి రాష్ట్రంనుంచీ ఇద్దరు; 4. కేంద్ర పాలిత ప్రదేశాలనుంచి రాష్ట్రపతి నియమించే ప్రతినిధి ఒకరు; 5. తూర్పు మండలంలో అదనంగా అటవీ జాతుల వ్యవహారాలకు ప్రభుత్వ సలహాదారు.

ఈ మండల సంఘాలకు ఆ సంఘంలో సభ్యుడుగావున్న కేంద్ర మంత్రి అధ్యక్షుడుగా ఉంటాడు.

భారత రాజ్యాంగ విధానం

1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యాన్ని పొందిన భారతదేశానికి ప్రజాస్వామ్య సిద్ధాంతములతో రాజ్యాంగ విధానాన్ని తయారుచెయ్యడం 1949 నవంబరు 26 వ తేదీన పూర్తి అయింది. ఈ రాజ్యాంగ విధానం

ప్రకారం భారతదేశం (ఇండియా) 1950 జనవరి 26 వ తేదీన స్వతంత్ర ప్రజారాజ్య మయింది.

ఇండియాకు రాజ్యాంగ విధానాన్ని తయారుచెయ్యడానికి ఏర్పడిన రాజ్యాంగ పరిషత్తు (కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ) ప్రథమ సమావేశం 1947 డిసెంబరు 9 న జరిగింది. ఆనాటి సమావేశానికి సభ్యులందరిలోకి వృద్ధుడయిన డాక్టర్ సచ్చిదానందసిన్హా అధ్యక్షత వహించారు. ఆ సమావేశంలో రాజ్యాంగ పరిషత్తుకు అధ్యక్షులుగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఎన్నుకోబడినారు. రాజ్యాంగ పరిషత్తు ఇండియా పార్లమెంటుగా రూపొందేవరకూ, (1950 జనవరి 26 వరకూ) పరిషత్తు అధ్యక్షులుగా ఆయనే ఉన్నారు.

రాజ్యాంగ విధానాన్ని తయారుచెయ్యడానికి 1947 ఆగస్టు 26 వ తేదీన కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ నియమించిన కమిటీ రాజ్యాంగ విధానపు ముసాయిదాను 1948 ఫిబ్రవరి 26 వ తేదీన ప్రకటించింది. దీనిని పరిశీలించడానికి కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ ప్రథమ సమావేశం 1948 మే 19 వ తేదీన జరిగింది.

రాజ్యాంగ విధానపు ముసాయిదాలో 315 నిబంధనలు, ఎనిమిది షెడ్యూల్స్ ప్రతిపాదింపబడినవి. ముసాయిదా సవరణ జరిగి చట్టమయేటప్పటికి 395 నిబంధనలు, ఎనిమిది షెడ్యూల్స్ ఉన్నాయి.

రాజ్యాంగ పరిషత్తు ఆమోదంతో 1950 జనవరి 26 తేదీన అమలులోకి వచ్చిన రాజ్యాంగ చట్టప్రకారం ఇండియాలో ప్రజాస్వామ్య పరిపాలన ఏయే నియమాలను అనుసరించి జరగాలో, ప్రజల హక్కులు ఏమిటో, దేశపరిపాలన, రాష్ట్రపరిపాలన నిబంధనలు ఏమిటో క్లుప్తంగా ఈ క్రింద ప్రకటిస్తున్నాము.

ఇండియా అంటే భారత్, అనేక రాష్ట్రాముల సమాఖ్యగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్; ఆసాం; ఉత్తరప్రదేశ్; ఒరిస్సా; కాశ్మీర్; కేరళ; గుజరాత్; తమిళనాడు; త్రిపుర; పంజాబ్; పశ్చిమ బెంగాల్; బీహార్; మణిపూర్; మధ్యప్రదేశ్; మహారాష్ట్ర; మేఘాలయ; మైసూర్; రాజస్థాన్; హర్యానా అనే రాష్ట్రాలూ, అండమాన్ నికోబార్ దీవులు అరుణాచలప్రదేశ్; ఢిల్లీ; పుదుచ్చేరి; మిజోరాం; లక్షదీవులు;

హిమాచలప్రదేశ్ అనే కేంద్రపాలిత ప్రాంతాలు (కమిషనర్ రాష్ట్రాలు) కలిసి ఇండియా అవుతుంది.

ఇవికాక కొత్త రాష్ట్రాలను ఏర్పాటుచెయ్యడానికి, పాత రాష్ట్రాలను రెండు మూడింటిని కలిపి ఒకే రాష్ట్రంగా ఏర్పాటు చేయటానికి ఒక రాష్ట్రంలో కొంత భాగాన్ని మరొక రాష్ట్రంలో కలపటానికి ఇండియా పార్లమెంటుకు అధికారం ఉంది. అయితే, ఇలాంటి ఏర్పాటు ఏదైనా చేసేముందు ఆయా రాష్ట్రాల శాసనసభల అభిప్రాయాలను కనుక్కొని, భారతదేశాధ్యక్షుడు తదనుకూలమైన సిఫారసు చేస్తే తప్ప, ఇలాంటి ఏర్పాట్లకు సంబంధించిన చట్టాన్ని పార్లమెంటులో ప్రతిపాదించటానికి వీలులేదు.

ఈ రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చేనాటికి ఇండియాలో పుట్టిన ప్రతి వ్యక్తినీ, ఇండియాలో పుట్టిన తండ్రికిగాని, తల్లికిగాని, పుట్టిన వ్యక్తినీ, రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చేనాటికి అధమం అయిదేళ్ళపాటు ఇండియాలో వుంటూన్న వ్యక్తినీ భారతదేశపు పౌరుడుగా హక్కు కలిగి వుంటాడు.

ఇండియాలో పుట్టి పాకిస్తాన్‌కు వలసపోయినవ్యక్తి 1947 జూలై 19 వ తేదీ తరువాత మళ్ళీ ఇండియాకు వచ్చి పౌరుడుగా వుండదలిస్తే భారతదేశపు పౌరునిగా అంగీకరించవలసిందని ప్రభుత్వానికి ప్రాతమూలకంగ విన్నపం చేసుకోవచ్చును.

భారతదేశపు ఎల్లలోపల నివసించే వ్యక్తులందరికీ చట్టప్రకారం సమాన హక్కులను, రక్షణను యివ్వడం ప్రభుత్వం విధి.

జాతి, కుల, మత, స్త్రీ, పురుష, వివక్షత కారణంగా ఏ వ్యక్తికి, హోటళ్ళలోకిగాని, పబ్లిక్ వినోదశాలలకుగాని, దుకాణాలలోకిగాని వెళ్ళకూడదనే నిర్బంధం వుండకూడదు.

ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వడంలో భారతీయులందరికి సమానావకాశాలు ఉండాలి. ఆయితే ప్రభుత్వోద్యోగాలలో చాలతక్కువగా ఉన్న ఏకులపు వ్యక్తులకయినా అదనంగా ఎక్కువ ఉద్యోగాలను ఇవ్వవలసిందని ప్రభుత్వం నిర్ణయించవచ్చు.

అస్పృశ్యత అనేది ఏ రూపంలోనూ ఇండియాలో ఆచరణలో ఉండరాదు. అస్పృశ్యతను పాటించేవారు శిక్షార్హులవుతారు.

హక్కులు

భారతదేశపు పౌరులందరికి తమ అభిప్రాయాలను వెల్లడి చేయటానికి వాక్స్వాతంత్ర్యము, ఆయుధములు ధరించకుండా శాంతి సభలను జరుపుకోడానికి సమావేశ స్వాతంత్ర్యము, సంఘములను, సమాజములను ఏర్పాటు చేసుకోడానికి సమాజ స్వాతంత్ర్యము, దేశంలోని ఏ ప్రాంతాని కైనా వెళ్ళడానికి సంచార స్వాతంత్ర్యము, దేశంలో తమ ఇష్టం వచ్చిన ప్రాంతాలలో నివాసం వుండటానికి నివాస స్వాతంత్ర్యము; ఆస్తి పాస్తులను సంపాదించుకోడానికి వాటిని భద్రపరచుకోడానికి అమ్మివెయ్యడానికి ఆర్జన స్వాతంత్ర్యము తమకు ఇష్టమైన వృత్తినిగాని, వ్యాపారంగాని చేసుకోడానికి వృత్తి స్వాతంత్ర్యము ఉండాలి. అయితే ఎవరూ కూడా ఈ స్వాతంత్ర్యమును ప్రజలకు ఉపద్రవం కలిగించే పద్ధతిలో ఉపయోగించకుండా ప్రభుత్వం కట్టుదిట్టాలను చెయ్యవచ్చు.

పౌరుల ప్రాథమిక విధులు

(1) రాజ్యాంగ విధానానికి కట్టుబడి, రాజ్యాంగ విధాన ఆశయాలనూ, దాని వ్యవస్థలనూ, జాతీయ పతాకాన్నీ, జాతీయ గీతాన్నీ గౌరవించడం;

(2) స్వాతంత్ర్య పోరాట పవిత్ర ఆదర్శాలను గౌరవిస్తూ, వాటిని అనుసరించడం;

(3) భారతదేశ సర్వ స్వతంత్ర ప్రతిపత్తినీ, సమైక్యతనూ, సమగ్రతనూ గౌరవించడం; వాటిని కాపాడడం;

(4) దేశరక్షణ చెయ్యడం; అవసరమైనప్పుడు దేశరక్షణ సేవ చెయ్యడం;

(5) మత, భాషా, ప్రాంతీయ, వర్గభేదాలను పాటించకుండా దేశంలోని ప్రజలందరిమధ్య సహృదయతను, సోదరభావాన్ని పెంపొందించడం; స్త్రీల గౌరవాన్ని కించపరచే ఆచారాలన్నిటిని విడనాడడం;

(6) తరతరాలుగా పరిణమించిన మన అమూల్యమైన జాతీయ మిశ్రమ సంస్కృతిని కాపాడడం;

(7) అడవులు, నదులు, సరస్సులు, వన్యమృగాలు మొదలైన ప్రకృతి ప్రసాదించిన వసతులను కాపాడడం; వాటిని వృద్ధిపరచడం। భూతదయ కలిగివుండడం;

(8) శాస్త్రీయ పరిశోధనాదృక్పథాన్ని, మానవతను, జిజ్ఞాసను, సంస్కరణ భావాలను అభివృద్ధి చేసుకోవడం;

(9) ప్రభుత్వ ఆస్తిని కాపాడడం; హింసాతత్వాన్ని విడనాడడం;

(10) అన్ని రంగాలలోను దేశం అగ్రస్థానాన్ని పొందేటట్లుగా వ్యక్తిగత, సమష్టి కార్యక్రమాలలో ప్రావీణ్యతను సంపాదించుకోవడానికి కృషి చెయ్యడం.

అమలులోవున్న చట్టాలకు విరుద్ధంగా నేరం చేస్తేతప్ప, ఏ వ్యక్తినీ శిక్షించకూడదు. ఒకే నేరానికి ఒకసారికన్న ఎక్కువగా ఏ వ్యక్తిపైనా కేసు పెట్టకూడదు. ఒకే నేరానికి ఒకసారికన్నా ఎక్కువగా శిక్షించకూడదు.

చట్టప్రకారం నిర్ణయించబడిన పద్ధతిలో తప్ప ఏ వ్యక్తికీ ఆస్తి వస్తాన్ని ప్రాణనష్టాన్నీ కలిగించకూడదు.

ఏ వ్యక్తినైనా అరెస్టుచేస్తే, అతనిని ఆలా అరెస్టు చెయ్యడానికి గల కారణాలను వీలయినంత త్వరలో అతనికి తెలియజేయాలి. తన చర్యలను సమర్థించుకోడానికి వకీలుతో సంప్రదించడానికి తగు అవకాశం ఆ వ్యక్తికి కలిగించాలి. అరెస్టు చేయబడిన ప్రతివ్యక్తినీ సమీపంలోవున్న మేజస్ట్రేటు దగ్గరకు తీసుకొని వెళ్ళడానికి ఎంతసేపు పడుతుందో ఆ వ్యవధికాక, అరెస్టు అయిన 24 గంటల లోపల సమీపంలో వున్న మేజస్ట్రేటువద్ద హాజరు పెట్టాలి.

బానిస వ్యాపారము, నిర్బంధపెట్టి వెట్టి చాకిరి చేయించుకోవడము పనికిరాదు.

పదునాలుగు సంవత్సరాలలోపు వయసు గల బాల బాలికలను

ప్రపంచదర్శిని

యంత్రాగారాలలోను, గనులలోను, ప్రమాదకరమైన పనులలో నియోగించరాదు.

ఎవరి యిష్టమైన మతాన్ని వారు అవలంబించడానికి, దానిని ప్రచారము చేయడానికి హక్కు వుంది.

ప్రభుత్వ ధనంతో నడుపబడే విద్యాసంస్థలలోనూ, ప్రభుత్వ సహాయంతో నడుపబడే విద్యాసంస్థలలోనూ, అన్నికులాలవారికి, అన్ని జాతులవారికి ప్రవేశార్హత వుండాలి.

మత విషయంలోనూ, భాష విషయంలోనూ అల్పసంఖ్యలో వున్న వర్గాలవారు ప్రత్యేకంగా తమ ఉపయోగానికిగాను విద్యాసంస్థలను నిర్వహించుకోడానికి హక్కు కలిగి వుంటారు. విద్యాసంస్థలకు ధన సహాయం చెయ్యడంలో ప్రభుత్వంవారు పక్షపాతం చూపరాదు.

చట్టసమ్మతమైన ఉత్తరువును అనుసరించి తప్ప ఏ వ్యక్తికీ అస్తి నష్టాన్ని కలిగించరాదు.

రాజ్యాంగ చట్టప్రకారం తనకు గల హక్కులను అనుభవించ డానికి సదుపాయం కలిగించవలసిందని కోర్టుద్వారా చర్యతీసుకొనడానికి ప్రతి వ్యక్తికి హక్కు ఉంది.

ప్రభుత్వం అవలంబించవలసిన పరిపాలనా సూత్రములు

జాతీయ జీవనంలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ న్యాయము ప్రవర్తించే విధముగా సంఘజీవితాన్ని పరిణతి పొందించే పద్ధతిలో ప్రభుత్వం తమ పరిపాలనా విధానాన్ని సాగించాలి.

స్త్రీ పుం వివక్షత లేకుండా ప్రజలందరికీ తమకు తగిన జీవనా ధారాన్ని చూసుకునేటందుకు సమానమైన హక్కు వుండేటట్లు ప్రభు త్వము చూడాలి. దేశంలోని నైసర్గిక సంపద ప్రజలందరి సమిష్టి మేలుకూ ఉపయోగపడేటట్లు ప్రభుత్వము చూడాలి. దేశంలోని సంపద అంతా ప్రజాబాహుళ్యపు మేలుకు విరుద్ధంగా ఏదో ఒక వర్గం చేతిలో ఉండే పద్ధతిలో ఆర్థికవ్యవస్థ దేశంలో నెలకొనకుండా ప్రభుత్వము చూడాలి. స్త్రీగాని, పురుషుడుగాని, సమానమైన పనిచేస్తే, వారికి సమాన మైన ప్రతిఫలం లభించేటట్లు ప్రభుత్వము చూడాలి. ఆర్థిక దురవస్థ

కారణంగా కార్మికులబలమూ, ఆరోగ్యమూ, స్వప్రయోజనాల కోసం ఇతరులు దుర్వినియోగం చెయ్యకుండాను, ఆర్థిక దురవస్థల కారణంగా తమ వయస్సుకూ, ఆరోగ్యానికి అనుకూలం కాని పనులలో కార్మికులు నియోగింపబడకుండా ఉండేట్లుగా ప్రభుత్వం చూడాలి. బాల్యమును, యౌవనమును వృథాపోనిచ్చే పద్ధతులలో నైతిక పతనం పొందే పద్ధతిలో ఏ వ్యక్తిని యితరులు ఉపయోగించకుండా ప్రభుత్వం చూడాలి.

గ్రామ పంచాయితీలను స్థాపించడానికి ప్రభుత్వము చర్య తీసుకోవాలి: స్వపరిపాలనను ప్రాథమిక కేంద్రాలుగా ఈ పంచాయితీలు పనిచేసేట్లు వాటికి అవసరమైన అధికారాలను ఇవ్వాలి.

ప్రతివ్యక్తికి చెయ్యడానికి పని వుండేటట్లూ, విద్య లభించేటట్లూ, నిరుద్యోగం, ముసలితనం, జబ్బు, వైకల్యం కలిగినప్పుడు సహాయం లభించేటట్లూ వీలైనంతవరకు ప్రభుత్వం శ్రద్ధ వహించాలి.

దేశమంతటా యేకపద్ధతిలో నాగరికత నెలకొనడానికి అనువైన ధర్మశాస్త్రము అమలులోకి వచ్చేటట్లు ప్రభుత్వము కృషి చెయ్యాలి.

ఈ రాజ్యాంగ విధానము అమలులోకి వచ్చిన పదేళ్ళలోగా దేశంలో ప్రతి బాల బాలికకూ పద్నాలుగు సంవత్సరాలు వయస్సు వచ్చినదాకా తప్పనిసరిగా ఉచితంగా విద్య లభించే అవకాశాన్ని ప్రభుత్వము కలిగించాలి.

ప్రజలలో బలహీనవర్గాలవారికి, ముఖ్యంగా షెడ్యూల్డు కులాల వారికి ఆర్థిక, విద్యా విషయములలో సదుపాయములను కలిగించడానికి ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వారు సాంఘిక దురన్యాయాలకు లోనుగాకుండా రక్షణ యివ్వాలి.

ప్రజల జీవన ప్రమాణాన్ని వృద్ధిపరచడమూ ప్రజల ఆరోగ్య స్థితిని బాగుచెయ్యడమూ తన ప్రధాన బాధ్యతలుగా ప్రభుత్వము భావించాలి. అంతేగాక, మద్యపానమును, ఇతర మత్తు ద్రవ్యాల సేవనమును నిషేధించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

పశువుల రక్షణ, ఆధునిక పద్ధతులలో వ్యవసాయము, పశువుల వధ నిరోధము మొదలైనవాటి విషయమై ప్రభుత్వము శ్రద్ధ చూపాలి.

ప్రభుత్వ శాఖలలో న్యాయశాఖను యితర పాలనా శాఖలతో సంబంధంలేకుండా వేరుచెయ్యడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

దేశంలో శాంతి భద్రతలను కాపాడడానికీ, విదేశాలమధ్య గౌరవ యుతమైన సంబంధాలు ఉండేట్లు చూడడానికీ అంతర్జాతీయ న్యాయములపట్లనూ, ఒడంబడికపట్లనూ గౌరవం వుండేట్లు చూడడానికీ, అంతర్జాతీయ వివాదాలకు మధ్యవర్తి నిర్ణయముద్వారా పరిష్కారం చేయించడానికి ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవాలి.

ప్రెసిడెంట్

భారతదేశానికి ఒక ప్రెసిడెంట్ ఉండాలి. ప్రెసిడెంటు తనకు గల పరిపాలనాధికారాన్ని తాను స్వయంగాగాని, రాజ్యాంగ విధానాన్ని అనుసరించి ఆయనకు లోబడి నియమింపబడిన అధికారులద్వారాగాని సాగిస్తాడు. ఇండియాలోని సేనలన్నిటిమీద సంపూర్ణాధికారం ప్రెసిడెంటుదే. ఈ అధికార నిర్వహణ చట్టనిర్ణయాల ననుసరించి జరగాలి.

ప్రెసిడెంటు, ఎన్నికలవల్ల సభ్యత్వం పొందిన కేంద్ర శాసనసభల సభ్యులునూ, రాష్ట్రాల శాసనసభల (అసెంబ్లీల) సభ్యులునూ కలసిన సభచేత ఎన్నుకోబడినవాడై వుండాలి.

ప్రెసిడెంటును ఎన్నుకోవడంలో రాష్ట్ర శాసనసభ సభ్యులకూ కేంద్ర శాసనసభ్యులకూ, ఎన్నేసి ఓట్లు వుండేది యీ క్రింది సూత్ర ప్రకారం నిర్ణయించబడింది.

ఒక రాష్ట్రంలో ఎంతమంది జనాభా వుంటూగో ఆ సంఖ్యను ఆ రాష్ట్ర శాసనసభలో ఎంతమంది సభ్యులు వుంటూగో ఆ సంఖ్యచేత భాగించాలి. అలా భాగించినప్పుడు ఆ సభ్యుల సంఖ్యకు ఎంతమంది జనాభా వస్తారో ఆ సంఖ్య ఎన్నివేల సంఖ్యలో వుంటుందో అన్ని ఓట్లు ఒక్కొక్క సభ్యుడికి వస్తాయి. ఇలా వేల సంఖ్యను తీసుకున్న తరువాత శేషం అయిదు వందలకంటే తక్కువ వుండినట్లయితే ఒక్కొక్క ఓటు ఎక్కువ వస్తుంది.

ఉదాహరణ: రాష్ట్ర జనాభా 1,90,40,656 అనుకుందాము.

రాష్ట్ర శాసనసభ్యుల సంఖ్య 245 అనుకుందాము.

రాష్ట్ర జనాభా సంఖ్యను రాష్ట్ర శాసనసభ్యుల సంఖ్యచే భాగించగా వచ్చిన లబము 74,954. ఈ లబములోని వేలసంఖ్య 74. అది పోగా 964 మిగిలింది. ఇది 500 కన్న ఎక్కువ కాబట్టి ప్రతి సభ్యునికి అదనంగా మరొక ఓటు వస్తుంది. అంటే రాష్ట్రశాసన సభ్యునికి గల ఓట్లు 75 అన్నమాట.

కేంద్ర శాసనసభ్యులకు గల ఓట్లు ఎలా లెక్కపెట్టాలంటే పైన చెప్పిన సూత్రప్రకారం వివిధ రాష్ట్రాల శాసనసభ్యులకి వచ్చే మొత్తం ఓట్లను, కేంద్ర శాసనసభ్యుల సంఖ్యతో భాగిస్తే వచ్చే లబం ఎంతో అదే కేంద్ర శాసనసభ సభ్యులకు గల ఓట్ల సంఖ్య అవుతుంది. ఇలా భాగించినప్పుడు శేషం, కేంద్ర శాసనసభ్యుల సంఖ్యలో సగం గాని సగంకంటే ఎక్కువగాని వున్నట్లయితే, ప్రతి సభ్యునికి మరొక ఓటు ఎక్కువగా వస్తుంది.

ఒక ప్రెసిడెంటు పదవిని స్వీకరించిన రోజు మొదలు అయిదేండ్లు అధికారంలో వుంటాడు. ఈ లోగా అతడు రాజీనామా యిచ్చి పదవిని త్యజించవచ్చు. లేదా, చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించాడనే నేరారోపణ కేంద్ర శాసనసభలో చేయబడినట్లయితే, అది బుజువైతే, ప్రెసిడెంటుగా ఉండకూడదు.

ప్రెసిడెంటుగా ఉన్న వ్యక్తి, కేంద్ర శాసనసభలోగాని రాష్ట్ర శాసనసభలోగాని సభ్యుడుగా వుండకూడదు. ప్రెసిడెంటుగా ఎన్నుకోక పూర్వం అలా వున్నట్లయితే ప్రెసిడెంటు పదవిని స్వీకరించిన వెంటనే ఆ సభ్యత్వాలను విడిచిపెట్టాలి.

ధన సంపాదనకు మూలమయిన మరే యితర ఉద్యోగాన్ని ప్రెసిడెంటు నిర్వహించకూడదు.

ప్రెసిడెంటుకు నెలకు రు. 10,000 జీతం యివ్వబడుతుంది. జీతం కాక, ఉచిత గృహవసతి, ప్రయాణాల ఖర్చులూ, తన సొంత సిబ్బంది మొదలయినవాటికి జీతాలు ఇవ్వటానికి ఇతర అలవెన్సులుకూడా ఇవ్వబడుతవి.

ఒక ప్రెసిడెంటు పదవీకాలం ముగిసేలోపల మరొక ప్రెసిడెంటు కొరకు ఎన్నిక జరగాలి. ఒక ప్రెసిడెంటు చనిపోయినా, రాజీనామా

ఇచ్చినా, పదవినుంచి తొలగించబడినా, అలా జరిగిన ఆరు నెలలలోపల, వీలైనంత త్వరలో మరొక ప్రెసిడెంటుకొరకు ఎన్నిక జరగాలి. ఇలాటి ఎన్నిక జరిగేదాకా ప్రెసిడెంటు పదవిని వైస్ ప్రెసిడెంటు నిర్వహిస్తాడు. ఎన్నిక అయి కొత్తగా వచ్చిన ప్రెసిడెంటు అయిదేళ్ళు పూర్తిగా పదవిలో వుంటాడు.

ఇండియాకు ఒక వైస్ ప్రెసిడెంటు వుంటాడు. వైస్ ప్రెసిడెంటు రాజ్యసభ (కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్) కి చైర్మన్ గా వుంటాడు. ఇది తప్ప ఆదాయం వచ్చే మరో ఉద్యోగాన్ని అతడు నిర్వహించకూడదు. ప్రెసిడెంటు తరఫున ఇతడు ప్రెసిడెంటు పదవిని నిర్వహించేకాలంలో రాజ్యసభ చైర్మన్ పదవినికూడా నిర్వహించకూడదు.

వైస్ ప్రెసిడెంటు, కేంద్ర శాసనసభలలోగాని, రాష్ట్ర శాసనసభలలోగాని సభ్యుడై వున్నట్లయితే, వైస్ ప్రెసిడెంటుగా పదవిని స్వీకరించిన వెంటనే, ఆ సభ్యత్వంనుంచి విరమించుకోవాలి. ఇండియా పౌరుడు కానివాడూ, 35 సంవత్సరాలలోపు వయస్సులో వున్నవాడూ, కౌన్సిల్ ఆఫ్ స్టేట్సుకి అధ్యక్షుడుగా ఎన్నుకోబడడానికి అర్హుడుకాడు.

వైస్ ప్రెసిడెంటు పదవీకాలం అయిదు సంవత్సరాలు. ఆయిదు సంవత్సరాలలోపున మరొక వైస్ ప్రెసిడెంటుకు ఎన్నిక జరగాలి.

ప్రెసిడెంటు తన విధులను నిర్వర్తించడంలో అతనికి సలహా ఇవ్వడానికి ఒక మంత్రిమండలి వుండాలి. ఆ మంత్రిమండలికి అధిపతి ప్రధాన మంత్రి. ప్రధానమంత్రిని ప్రెసిడెంటు నియమిస్తాడు. ప్రెసిడెంటుకు వీరిమీద నమ్మకం ఉన్నంతకాలమే, ఈ మంత్రిమండలి అధికారములో వుంటుంది. ఈ మంత్రిమండలి సమష్టిమీద పార్లమెంటులోని లోక్ సభకు జవాబుదార్లుగా వుండాలి. పార్లమెంటులో సభ్యుడు కాని వ్యక్తి మంత్రిగా నియమింపబడిన ఆరునెలలలోపున పార్లమెంటులో సభ్యత్వాన్ని పొందాలి. అలా పొందలేకపోతే మంత్రిత్వాన్ని కోల్పోవాలి.

ప్రధాన మంత్రికీ, ఇతర మంత్రులకూ ఇండియా డొమినియన్ గా ఉన్నప్పుడు ఏ జీతాలు ఇవ్వబడినవో (రు. 5,000) అదే జీతాలు యీ రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చిన తర్వాతకూడా ఇవ్వబడాలి.

ప్రభుత్వం అమలుజరిపే చర్యలన్నీ, ప్రెసిడెంటు పేరుమీదనే జరుపబడతాయి.

ఇండియా పరిపాలనకు సంబంధించిన విషయాలలో మంత్రిమండలి నిర్ణయాలను ప్రెసిడెంటుకు ప్రధానమంత్రి తెలియపరచాలి. మంత్రి మండలి పరిశీలనకు తీసుకురాకుండా ఏ విషయాన్ని గురించైనా ఒక మంత్రి ఏదైనా నిర్ణయంచేస్తే, ఆ విషయాన్ని మంత్రిమండలి పరిశీలనకు తీసుకు రమ్మని ప్రెసిడెంటు కోరితే ప్రధానమంత్రి అలా చెయ్యాలి.

పార్లమెంటు

రాజ్యసభలో 250 మందికి మించకుండా సభ్యులు ఉంటారు. వీరిలో 12 మంది ప్రెసిడెంటుచే నామినేటు చేయబడినవారు. ఇలా నామినేటు చెయ్యడంలో, శాస్త్రవిజ్ఞానము, కళ, సంఘసేవలలో ప్రత్యేక నిపుణత్వం పొందినవారిని ప్రెసిడెంటు ఎన్నుకుంటాడు. తక్కిన సభ్యులు 238 మందికి మించకుండా, రాష్ట్రాలలోని శాసన సభలచేత ఎన్నుకోబడినవారే ఉంటారు.

లోక్‌సభ సభ్యుల సంఖ్య 520 మించకూడదు. వీరంతా కూడా దేశములో ఓటింగు హక్కుగల ప్రజలచేత ఎన్నుకోబడినవారై వుండాలి. లోక్‌సభకు సభ్యులను ఎన్నుకోడానికి రాష్ట్రాలలో నియోజక వర్గాలను ఏర్పరచాలి. ఏ నియోజక వర్గములోనూ 7,50,000 మంది కంటె ఎక్కువగాని, 5,00,000 మందికంటె తక్కువగాని ప్రజలు వుండకుండా చూడాలి. అంటే దేశంలోని ప్రజలలో ప్రతి 5,50,000 జనాభాకు ఒక ప్రతినిధికి తక్కువ కాకుండాను, ప్రతి 7,50,000 జనాభాకు ఒక ప్రతినిధి యెక్కువ కాకుండానూ లోక్‌సభలో సభ్యులు వుండాలి.

లోక్‌సభ ప్రతి అయిదు సంవత్సరాలకూ రద్దు అయిపోతుంది. మళ్ళీ ఎన్నికలు జరుగుతాయి.

రాజ్యసభ రద్దుకాదు. ప్రతి రెండు సంవత్సరాలకూ, ఈ సభలోని సభ్యులలో మూడవవంతుమంది సభ్యత్వంనుంచి విరమిస్తారు. ఆ ఖాళీలకు మాత్రమే ఎన్నికలు జరుగుతాయి.

పార్లమెంటు సభ్యుడుగా ఎన్నుకోబడే వ్యక్తి, ఇండియా పౌరుడై

వుండాలి. రాజ్యసభకు అయితే 30 సంవత్సరాలలోపు వయస్సులవాడు పనికిరాడు. ఇంతేగాక, పార్లమెంటు ఏదైనా అర్హతలను నిర్ణయిస్తే అలాంటి అర్హతలను కూడా అతడు కలిగివుండాలి.

పార్లమెంటు సభలు ప్రతి సంవత్సరము అధమం రెండు సార్లయినా సమావేశమవాలి. ఒక సమావేశం అయిన ఆరునెలల లోపున రెండవ సమావేశం జరిగితీరాలి. అవసరమయితే యీ సభలను ప్రత్యేక సమావేశం జరుపవలసిందని ఆజ్ఞాపించడానికిగాని, రెండు సభలు కలిసి సమావేశమవాలని కోరడానికిగాని, లోక్‌సభను రద్దుచేయడానికి గాని ప్రెసిడెంటుకు అధికారం వుంది.

ఇండియా వైస్ ప్రెసిడెంటు రాజ్యసభకు ఛైర్మన్‌గా వుంటాడు. ఛైర్మన్ లేని సమయంలో సభా కార్యక్రమాలను నడిపించడానికి ఒక డిప్యూటీ ఛైర్మనును సభ ముందుగా ఎన్నుకొంటుంది.

లోక్‌సభ కార్యక్రమాన్ని నడిపించడానికి ఒక స్పీకరునూ, ఆయన లేని సమయాలలో ఆయనస్థానే పనిచెయ్యడానికి ఒక డిప్యూటీ స్పీకరునూ లోక్ సభ ఎన్నుకొంటుంది.

ఒకేవ్యక్తి లోక్ సభలోను, రాజ్యసభలోను సభ్యుడుగా వుండ కూడదు. అంతేకాక, పార్లమెంటు సభ్యుడు రాష్ట్ర శాసనసభలలోను రాష్ట్ర శాసనసభ సభ్యుడు పార్లమెంటు సభ్యుడుగాను వుండకూడదు.

పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో చేసే ఉపన్యాసాల విషయంలో, అసభ్యమైన పదములను ఉపయోగించినంతవరకూ, పార్లమెంటు నిబంధనలకు లోబడినంతవరకూ పరిపూర్ణ స్వాతంత్ర్యం వుంది. పార్లమెంటులో చేసిన ఉపన్యాసాలకారణంగా ఏ సభ్యునిపైన కోర్టు చర్య తీసుకోడానికి వీలులేదు.

డబ్బుఖర్చుకూ, ఆదాయానికీ సంబంధించిన చట్టాలుతప్ప, మిగతా చట్టాలు లోక్ సభలోగాని, రాజ్యసభలోగాని ప్రతిపాదించవచ్చును.

డబ్బుకు సంబంధించిన చట్టాలను లోక్ సభలోనే ప్రతిపాదించాలి గాని, రాజ్యసభలో ప్రతిపాదించరాదు.

డబ్బుకు సంబంధించిన చట్టాలు అంటే: పన్నులను వెయ్యడము,

ఉన్న పన్నులను తీసివేయడమూ, లేదా తగ్గించడము, ప్రభుత్వము ఆప్పు చెయ్యడం, ప్రభుత్వం మూలధనంనుంచి ఖర్చుకుగాను కొంత డబ్బును తీసుకోవటం మొదలైన విషయాలకు సంబంధించినవి.

ఒక చట్టము రెండు సభలచేతనూ ఆమోదింపబడిన తర్వాత, అది ప్రెసిడెంటు అంగీకారానికి పంపబడుతుంది. దానిని అంగీకరించినట్లుగాని లేదా అంగీకరించనట్లుగాని ప్రెసిడెంటు ప్రకటించాలి. అతడు అంగీకరించక పోయినట్లయితే, అతడు ఆ చట్టాన్ని పూర్తిగా గాని, దానిలో ఏకొన్ని భాగాలనుగాని మళ్ళీ పరిశీలించవలసిందని పార్లమెంటు సభలను రెండింటినీ కోరుతూ తిప్పివేయవచ్చును. ప్రెసిడెంటు అలా చేసిన తర్వాత, రెండు సభలు మళ్ళీ ఆ చట్టాన్ని మార్పులు ఏమీ చెయ్యకుండా ఆమోదించినట్లయితే, చట్టానికి ప్రెసిడెంటు తన అంగీకారాన్ని ఇచ్చి తీరాలి.

ప్రతి సంవత్సరమూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికీ, అయ్యే ఖర్చుకూ అంచనాలు తయారుచేయించి, ప్రతి సంవత్సరమూ పార్లమెంటుకు సమర్పించేటట్లు ప్రెసిడెంటు చూడాలి.

పార్లమెంటు సభలో కార్యక్రమం అంతా హిందీలోగాని, ఇంగ్లీషులోగాని జరగాలి. ఈ రెండు భాషలూ సరిగారాని సభ్యుడు, అతని మాతృభాషలో మాట్లాడ వచ్చునని అతనికి ప్రెసిడెంటు అనుమతి ఇవ్వవచ్చును.

పార్లమెంటు మళ్ళీ ఏర్పాటు చేస్తేతప్ప, రాజ్యాంగచట్టం అమలులోకి వచ్చిన పదిహేను సంవత్సరముల తరువాత, ఇంగ్లీషు భాష ఉపయోగం నిలిపివేయబడుతుంది.

పార్లమెంటు సభలు రెండుకూడా సమావేశం అవుతూ వుండని సమయంలో, అత్యవసరంగా ఏదయినా శాసనాన్ని అమలులోనికి తేవలసి వుంటే, అలాంటి శాసనాన్ని ప్రెసిడెంటు ప్రకటించి అమలులో పెట్టవచ్చును. దీనికే ఆర్డినెన్సు అని పేరు. తరువాత పార్లమెంటు సమావేశం జరిగినప్పుడు యీ ఆర్డినెన్సును పార్లమెంటు ఆమోదానికి ప్రతిపాదించాలి. అలా చెయ్యనట్లయితే పార్లమెంటు సమావేశమయిన ఆరువారాలలోపున ఆర్డినెన్సు రద్దుఅయిపోతుంది.

సుప్రీం కోర్టు

ఇండియాకు ఒక సుప్రీంకోర్టు (ప్రధానన్యాయస్థానం) వుంటుంది. ఒక ప్రధాన న్యాయమూర్తి, 15 మందికి తక్కువకాకుండా న్యాయమూర్తులను యీకోర్టుకి నియమించాలి. సుప్రీంకోర్టు జడ్జీలను రాష్ట్రంలోని హైకోర్టులతోను, సుప్రీం కోర్టులతోనూ సంప్రతించి ప్రెసిడెంటు నియమిస్తాడు. ప్రధాన న్యాయమూర్తి నియామకంలో తప్ప తక్కిన జడ్జీలను నియమించేటప్పుడు ప్రధాన న్యాయమూర్తితోకూడా ప్రెసిడెంటు సంప్రతించి తీరాలి. సుప్రీంకోర్టు జడ్జీలు 65 సంవత్సరాల వయసు నిండితే, ఆ పదవినుంచి విరమించాలి. ప్రధాన న్యాయమూర్తికి నెలకు 6,000; తక్కిన జడ్జీలకు ఒక్కొక్కరికి నెలకు రు. 4,000 జీతం. వీరందరికి అద్దెలేకుండా గృహవసతి యివ్వబడుతుంది.

రాష్ట్ర పరిపాలన

ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నరు వుంటాడు. రాష్ట్ర పరిపాలనాధికారం అంతా గవర్నరు చేతిలోగాని, గవర్నరుకులోబడి పనిచేసే అధికారుల చేతిలోగాని వుంటుంది.

గవర్నరును ఇండియా ప్రెసిడెంటు నియమిస్తాడు. అయిదు సంవత్సరాల పరిమితికి మించకుండా, ప్రెసిడెంటు విశ్వాసానికి పాత్రుడైనంతకాలము గవర్నర్ పదవిలో వుండవచ్చును.

ఇండియా పౌరుడు కానివాడూ, 24 సంవత్సరాల వయస్సునకు లోపువాడు గవర్నరుగా నియమింపబడరాదు.

గవర్నరు పార్లమెంటు సభలోకాని రాష్ట్ర శాసన సభలోగాని సభ్యుడుగా వుండరాదు.

గవర్నర్‌కు, నెలకు 5,500 రూపాయలు జీతం యివ్వబడుతుంది. ఇదికాక ప్రయాణపు ఖర్చులు, ఉచిత వసతి మొదలయిన సౌకర్యములు కూడా ఇవ్వబడుతవి.

గవర్నరుకు రాష్ట్రపాలనలో సలహా యివ్వడానికి ఒక మంత్రిమండలి వుంటుంది. ఈ మంత్రిమండలి నాయకుడిని ముఖ్యమంత్రి

అంటారు. ఇతనిని గవర్నర్ నియమిస్తాడు. మంత్రులందరుకూడా గవర్నరు విశ్వాసానికి పాత్రులైనంతకాలమే పదవిలో వుంటారు. మంత్రిమండలి సమిష్టిమీద రాష్ట్రశాసనసభకు జవాబుదారులై వుంటారు. ఏ వ్యక్తి అయినా, మంత్రిగా నియమింపబడిన ఆరునెలలలోపున అతడు రాష్ట్ర శాసనసభలో (అంతకుముందే సభ్యుడుగా వుండకపోయినట్లయితే) సభ్యత్వాన్ని సంపాదించుకోవాలి. లేకపోతే మంత్రిపదవిని కోల్పోతాడు. రాష్ట్ర శాసనసభలో నిర్ణయింపబడిన ప్రకారము మంత్రులకు జీతాలు, అలవెన్సులు ఇవ్వబడుతవి.

రాష్ట్ర పరిపాలన అంతా గవర్నరు పేరుమీదనే జరుగుతుంది.

రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన విషయాలలో మంత్రిమండలి చేసిన నిర్ణయాలను, కొత్త శాసనములను తయారు చెయ్యడానికి వీలయినా ఒక విషయంపై ఒక మంత్రి నిర్ణయిస్తే ఆ నిర్ణయాన్ని మంత్రి మండలి పరిశీలనకు పెట్టాలని గవర్నరు కోరితే, ముఖ్యమంత్రి అలా చెయ్యాలి.

శాసన సభలు

ప్రతి రాష్ట్రములో శాసనసభ ఉండాలి. ఆంధ్ర, పంజాబ్, బీహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూర్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఒకొక్కదానిలో రెండు శాసనసభలు ఉండాలి. తక్కిన రాష్ట్రాలలో, ఒకొక్కదానిలో ఒకొక్క శాసనసభ ఉంటుంది.

ఒకే సభవున్న రాష్ట్రంలోని శాసనసభకు లెజిస్లేటివ్ అసెంబ్లీ అని పేరు. రెండు సభలువుండే రాష్ట్రాలలో శాసనసభలలో ఒకదానికి లెజిస్లేటివ్ అసెంబ్లీ అనీ మరొకదానికి లెజిస్లేటివ్ కౌన్సిలు అనీ పేరు.

లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులంతా ప్రజలచేత ఎన్నుకోబడినవారై ఉండాలి. రాష్ట్రంలోని జనాభాలో ప్రతి 70 వేలమందికి ఒక సభ్యుడు చొప్పున, అసెంబ్లీ సభ్యుల సంఖ్య నిర్ణయింపబడుతుంది. అయితే ఏ రాష్ట్రంలోనూ 500 మందికంటె ఎక్కువమందిగాని 60 మందికంటె కొక్కువమందిగాని సభ్యులు ఉండకూడదు.

లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యుల సంఖ్య, అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో నాల్గవ వంతుకంటె తక్కువ వుండకూడదు. అయితే, ఏ లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యుల సంఖ్య 40 కన్న తక్కువ వుండకూడదు.

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులలో మూడవవంతు మంది రాష్ట్రంలోని మునిసిపల్ కౌన్సిళ్ళ సభ్యులూ; జిల్లా బోర్డుల సభ్యులూ ఇతర స్థానిక సంస్థల సభ్యులూ ఎన్నుకొన్నవారే వుండాలి. వీరుకాక కౌన్సిల్ సభ్యులలో దాదాపు పన్నెండవవంతుమంది, రాష్ట్రంలో నివసిస్తున్న యూనివర్సిటీ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్ల) చే ఎన్నుకోబడిన వారై వుండాలి. దాదాపు మరొక పన్నెండవ వంతుమంది రాష్ట్రములో విద్యాసంస్థలలో ఉపాధ్యాయులచే ఎన్నుకోబడినవారై ఉండాలి. వీరు కాక, కౌన్సిలు సభలో మరొక మూడవ వంతుమంది రాష్ట్రములోని అసెంబ్లీ సభ్యులచే ఎన్నుకోబడినవారై ఉండాలి. వీరు అసెంబ్లీ సభ్యులుగా వుండకూడదు. పైవారంతా కాక, తక్కిన కౌన్సిలు సభ్యులు గవర్నర్ చే నామినేట్ చేయబడినవారు వుంటారు. అలా నామినేట్ చేయబడేవారు, పౌరసత్వము. విజ్ఞానశాస్త్రము, కళలు, సహకారోద్యమము, సంఘసేవలలో ప్రత్యేకజ్ఞానంగాని, అనుభవంగాని కలవారయివుండాలి.

ఒకసారి ఎన్నుకోబడిన అసెంబ్లీ అయిదు సంవత్సరములు మాత్రమే అమలులో వుంటుంది. మొదటి సమావేశము జరిగిన నాటినుంచి అయిదు సంవత్సరములు నిండగానే రద్దయిపోతుంది.

లెజిస్లేటివ్ కౌన్సిలు మాత్రము ఎప్పటికీ రద్దుకాదు. అయితే సభలోని సభ్యులలో మూడవ వంతుమంది, ప్రతి రెండు సంవత్సరముల తరువాత సభ్యత్వంనుంచి విరమిస్తారు. వీరి స్థానే కొత్త సభ్యులు ఎన్నుకోబడుతారు.

ఇండియా పౌరుడు కాని వ్యక్తికి అసెంబ్లీకిగాని, కౌన్సిలుకుగాని సభ్యుడుగా ఎన్నుకోబడే హక్కులేదు. 25 ఏండ్లు నిండినవాడయితేనే అసెంబ్లీకి, 30 ఏండ్లు నిండినవాడైతేనే కౌన్సిలుకు సభ్యుడుగా ఎన్నుకోబడడానికి అర్హత గలిగి వుంటాడు.

రాష్ట్ర శాసనసభల సమావేశము, ప్రతి సంవత్సరము అధమం రెండుసార్లయినా జరగాలి. ఒక సమావేశము జరిగిన ఆరునెలల లోపున మరొక సమావేశము జరిగితీరాలి.

శాసనసభ సమావేశము జరిగినప్పుడు, ప్రారంభదినంనాడు ఆ సభలో గవర్నర్ ఉపన్యసించాలి.

ప్రతి లెజిస్లేటివ్ అసెంబ్లీ వీలైనంతత్వరలో ఆ సభలోని ఇద్దరు సభ్యులను ఒకరిని స్పీకరుగాను, మరొకరిని డిప్యూటి స్పీకరుగాను ఎన్నుకోవాలి. స్పీకరుగాని, డిప్యూటి స్పీకరుగాని అసెంబ్లీలో సభ్యత్వాన్ని కోల్పోయినట్లయితే, తమ పదవినికూడా కోల్పోవాలి. అయితే ఒక అసెంబ్లీ రద్దు అయినప్పుడు స్పీకర్ మాత్రము తన పదవిని కోల్పోనక్కర లేదు. మళ్ళీ కొత్త అసెంబ్లీ ఏర్పడినదాకా ఆ పదవిలో వుండవచ్చును. శాసనసభ కార్యక్రమాన్ని జరిపించడము, సభలో జరిగే కార్యక్రమాన్ని నిర్ణయించడము, కార్యక్రమం విషయంలో వచ్చే భేదాభిప్రాయాలను పరిష్కరించడం స్పీకర్ విధి. స్పీకర్ అంటే సభాపతి అన్నమాట. స్పీకర్ సభలో లేనప్పుడు ఆ పనిని డిప్యూటి స్పీకర్ చేయాలి.

లెజిస్లేటివ్ కౌన్సిల్ కార్యక్రమాన్ని నడిపించేవారు ఛైర్మన్. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పడిన తరువాత, వీలయినంత త్వరగా ఛైర్మన్ను డిప్యూటి ఛైర్మన్ను ఎన్నుకోవాలి. ఇలా ఎన్నుకోబడినవారు కౌన్సిలు సభ్యులే అయివుండాలి. కౌన్సిల్‌లో సభ్యత్వాన్ని కోల్పోయినవారు యీ పదవులనుకూడా కోల్పోతారు. ఛైర్మన్ సభలో లేనప్పుడు, ఆయన పనిని డిప్యూటి ఛైర్మన్ చేస్తాడు.

శాసనసభలో చర్చకువచ్చే ప్రతివిషయములోనూ, సభలోని సభ్యులలో ఎక్కువమంది ఎలా అభిప్రాయపడితే అది అలా నిర్ణయింపబడుతుంది. ఒక విషయాన్ని గురించి, సగంమంది ఒకవైపూ, తక్కిన సగం మంది మరొకవైపూ వున్నటయితే, సభాపతి తనుకూడా ఓటువేసి, ఎటు వైపు ఎక్కువ ఓట్లు వస్తే అటువైపు వారి అభిప్రాయాన్నే సభా నిర్ణయంగా ప్రకటించవచ్చును.

శాసనసభ సమావేశమైనప్పుడు సభ మొత్తం సభ్యులలో పదవ వంతుమంది అయినా సభలో లేకపోతే, ఆ సభ సమావేశానికి విలువ

లేదు. రాష్ట్ర శాసనసభ్యుల సంఖ్యలో పదవ వంతు సభ్యులు, పదిమంది కన్న తక్కువగావుండే పక్షములో, ఆ సమావేశములో అధమం పదిమంది సభ్యులు వుండకపోతే సమావేశానికి విలువలేదు.

అసెంబ్లీ, కౌన్సిల్ రెండూ వున్న రాష్ట్రములో రెండు సభల లోనూ ఏ వ్యక్తి సభ్యుడుగా వుండకూడదు.

ఒక సభ్యుడు శాసనసభ సమావేశానికి వరుసగా 60 రోజులు రాకపోయినట్లయితే ఆతని సభ్యత్వం రద్దు చేయబడుతుంది.

ప్రభుత్వోద్యోగములో వున్నవారుగాని, మతి స్థిరంలేనివారు గాని, దివాలా తీసినవారుగాని, ఇండియా పౌరులు కానివారుగాని విదేశ ప్రభుత్వాల అధికారానికి లోబడినవారుగాని శాసనసభా సభ్యులుగా ఎన్నికకు అర్హులుకారు.

శాసన నియమాలకు బద్ధులయి, సభ్యులు యే విషయాన్ని గురించి అయినా మాట్లాడటానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కలిగివుండాలి.

శాసనసభ నిర్ణయించిన ప్రకారం జీతాలుగాని భత్యాలుగాని సభ్యులకు యివ్వబడుతివి.

ద్రవ్య చట్టాలుతప్ప తక్కిన చట్టాలు అసెంబ్లీలోగాని, కౌన్సిలులోగాని మొదటిసారి ప్రతిపాదింపబడవచ్చును. ద్రవ్య చట్టం అంటే పన్నులు వేయడానికి, పన్నులు తగ్గించడానికి సంబంధించినది. అసెంబ్లీ ఒక చట్టాన్ని ఆమోదించినతరువాత, కౌన్సిలు ఆ చట్టాన్ని ఆమోదించక పోయినా, కౌన్సిలులో ఆ చట్టముపై చర్చ ప్రారంభమైన మూడునెలల లోపున ఆ చర్చ ముగియకపోయినా, అసెంబ్లీ అంగీకరించని సవరణలతో ఆ చట్టాన్ని కౌన్సిలు ప్యాసుచేసినా అసెంబ్లీ మళ్ళీ ఆ చట్టాన్ని ఆమోదించి మళ్ళీ కౌన్సిలుకు పంపవచ్చు; అలా రెండవసారి వచ్చిన చట్టాన్ని కౌన్సిలు తిరస్కరించినా, ప్రతిపాదన జరిగిన మూడునెలల లోపున ఆ చట్టముపై చర్చను ముగించకపోయినా, ఆ చట్టము అసెంబ్లీ ఆమోదాన్ని రెండవసారి పొందినరూపంలో ఉభయ సభల ఆమోదాన్ని పొందినట్లే పరిగణించాలి.

ద్రవ్య చట్టాన్ని అసెంబ్లీలోనే ప్రతిపాదించాలిగాని, కౌన్సిలులో ప్రతిపాదించకూడదు. అసెంబ్లీ ఆమోదముపొందిన తర్వాత చట్టాన్ని కౌన్సిలులో ప్రతిపాదించాలి. అలా ప్రతిపాదన జరిగిన 14 రోజుల లోపున కౌన్సిలు ఆ చట్టాన్ని తన సలహాలతో తిరిగి అసెంబ్లీకి పంపాలి. కౌన్సిలు సలహాలను అసెంబ్లీ ఆమోదించినట్లయితే, ఆ సవరణలతో సహా చట్టం ఉభయ సభల ఆమోదాన్ని పొందినట్లే.

ఒక చట్టం ఉభయసభల ఆమోదాన్ని పొందిన తర్వాత, గవర్నరు ఆ చట్టాన్ని నిరాకరించవచ్చును. లేదా ప్రెసిడెంటు పరిశీలనకు పంపవచ్చును.

గవర్నర్ ఏ చట్టానికైనా అంగీకరించకపోతే, ఆ చట్టాన్నిగాని ఆ చట్టంలోని కొన్ని నిర్ణయాలనుగాని మళ్ళీ పరిశీలించవలసిందని శాసన సభను కోరుతూ, శాసనసభకు పంపవచ్చును. అలా పంపినప్పటికీ, శాసనసభ ఆ చట్టాన్ని యథాపూర్వకంగా ఆమోదించినట్లయితే, గవర్నర్ ఆ చట్టమును అంగీకరించి తీరాలి.

హైకోర్టు అధికారాలను కించపరిచే చట్టం ఏదైనా రాష్ట్ర శాసన సభ ఆమోదించినట్లయితే ఆ చట్టాన్ని ప్రెసిడెంటు పరిశీలనకు గవర్నర్ పంపాలి. ప్రెసిడెంటు ఆ చటాన్ని అంగీకరిస్తున్నానని కానీ అంగీకరించటం లేదనికానీ ప్రకటించాలి లేదా పునఃపరిశీలన చెయ్యమని కోరుతూ ఆ చట్టాన్ని రాష్ట్రసభకు పంపమని గవర్నరును కోరాలి. అలా చేసినప్పటికి రాష్ట్ర శాసనసభ ఆ చట్టాన్ని యథాపూర్వకంగా ఆమోదించినట్లయితే, మళ్ళీ ఆ చట్టాన్ని ప్రెసిడెంటు పరిశీలనకు పంపాలి.

ప్రతి సంవత్సరమూ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి అయే ఖర్చులకీ అంచనానుగురించి రాష్ట్ర శాసనసభలో ఒక ప్రకటన జరిగేటట్లు గవర్నర్ చూడాలి.

రాష్ట్ర శాసనసభలో కార్యక్రమం, ఆ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన అధికార భాషలలోకాని, హిందీలోకాని, ఇంగ్లీషులోగాని జరగాలి. 1965 సంవత్సరం తరువాత మళ్ళీ శాసనరూపంగా ఏర్పాట్లు జరిగితే తప్ప ఇంగ్లీషుభాషలో ఏ కార్యక్రమము జరుపరాదు.

సుప్రీంకోర్టు జడ్జీలుగాని, రాష్ట్ర హైకోర్టుల జడ్జీలుగాని తమ విధులను నిర్వర్తించడంలో చేసిన ఏ పనిని గురించి శాసనసభలో చర్చ జరుగరాదు.

రాష్ట్రంలోని శాసన సభలు సమావేశం జరుపుతూ వుండని సమయంలో, ఆవసరంగా చర్య తీసుకోవాలని గవర్నరుకు తోచినట్లయితే ఆర్డినెన్సు శాసనాన్ని అమలు జరుపవచ్చును. అయితే ఆ ఆర్డినెన్సు రాష్ట్ర శాసనసభ సమావేశం అయిన ఆరువారాలలోపున శాసనసభ ఆమోదాన్ని పొందనట్లయితే, రద్దు అయిపోతుంది.

హైకోర్టులు

ప్రతి రాష్ట్రానికి ఒక హైకోర్టు వుండాలి. ప్రతి హైకోర్టుకు ఒక ప్రధాన న్యాయమూర్తి, ప్రెసిడెంటు నిర్ణయించినంతమంది ఇతర జడ్జీలు వుంటారు. ఇండియా ప్రధాన న్యాయమూర్తితోను రాష్ట్ర గవర్నరుతోను, రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తితోనూ, సంప్రతించి జడ్జి నియామకాన్ని ప్రెసిడెంటు చేస్తాడు. హైకోర్టుజడ్జి బర్తరఫ్ చేయబడితే తప్ప, తనకు 62 సంవత్సరాల వయస్సు వచ్చినదాకా ఉద్యోగంలో వుండవచ్చును.

ప్రతి హైకోర్టుకూ, ఆ రాష్ట్రములోని తక్కిన కోర్టు లన్నిటిమీద పరిశీలనాధికారం వుంది. రాష్ట్రములోని జిల్లాకోర్టు జడ్జీలను నియమించడంలో, గవర్నరు రాష్ట్రములోని హైకోర్టుతో సంప్రదించాలి.

కమిషనర్ రాష్ట్రాల పరిపాలనను ప్రెసిడెంటే, తాను నియమించిన చీఫ్ కమిషనర్ ద్వారాగాని, లెఫ్టినెంట్ గవర్నరు ద్వారాగాని సాగిస్తారు.

ఈ రాష్ట్రాల పరిపాలనలో చీఫ్ కమిషనర్లకు సలహా యివ్వడానికి ఒక శాసనసభనుగాని మంత్రిమండలినిగాని ఏర్పాటు చెయ్యడానికి పార్లమెంటు నిర్ణయించవచ్చును.

శాసన నిర్మాణము

ఇండియా అంతకూ శాసనాలనుచేసే అధికారం పార్లమెంటుకు వుంది. రాష్ట్ర శాసనసభలు, ఆయా రాష్ట్రాలకు వర్తించేటట్లు మాత్రమే శాసనాలను చెయ్యగలవు.

ఈ క్రింది విషయాలను గురించి శాసనాలుచేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే వుంది. అదేమిటంటే ఇండియారక్షణ, యుద్ధ సమయంలో సన్నాహాలు, నౌకా, విమాన, సైన్యదళాలు, ఆయుధములు, ఆయుధసామగ్రి, వీటంశక్తి ఉపయోగం, యుద్ధనిర్వాణకు అవసరమైన పరిశ్రమలు. కేంద్ర సి. ఐ. డి. ఇండియా రక్షణనిమిత్తం వ్యక్తులను నిర్బంధంలో వుంచడం, విదేశాలతో సంబంధాలు, యునైటెడ్ నేషన్స్, అంతర్జాతీయ సభలలో పాల్గొనడం, విదేశాలతో ఒడంబడికలు, యుద్ధము, శాంతి, పౌరసత్వ హక్కులు, వలసవచ్చేవారిని ఇండియాకు రానివ్వడం, విదేశాలకు యాత్ర, రైల్వేలు, జాతీయ రహదార్లు, నౌకా నిర్మాణం, నౌకాయానం, వ్యాపార నౌకా సౌకర్యాలు, పెద్ద రేవులు, విమాన ప్రయాణాలు, విమానాశ్రయాలు, పోస్టు, టెలిగ్రాఫ్‌లు, నాణెములు, మారకపుచెట్టు, రిజర్వ్‌బ్యాంకు; ప్రభుత్వంచే నడుపబడే లాటరీలు, విదేశాలతో వ్యాపారం, ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి వ్యాపారం, బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు మొదలైన వ్యాపార సంస్థ స్థాపన, వాటి మూసివేత, ఇన్సూరెన్సు, బ్యాంకి వ్యాపారము, స్టాక్ ఎక్స్చేంజి, కాపిరైట్, వ్యాపార గుర్తులు, తూనికపు కొలతల నిర్ణయము, పెట్రోలు గనులు, గనులలో పనిచేసే కార్మికులు, ఉప్పుతయారి, అమ్మకము, నల్లమందు తయారీ, అమ్మకము, సినిమా ఫిల్ముల ప్రదర్శనము, పురాతన వస్తువుల భద్రత, జనాభా లెక్కలు, పార్లమెంటుకి, రాష్ట్ర శాసన సభలకూ ఎన్నికలు, ఉన్నత విద్య, సుప్రీం కోర్టు, హైకోర్టులు, వ్యవసాయ రాబడితప్ప ఇతర రాబడిపై పన్ను, పత్రికల అమ్మకంపైన, పత్రికలలోని ప్రకటనలపైన పన్ను.

శాసనాలను చెయ్యడంలో రాష్ట్ర శాసనసభలకు మాత్రం అధికారంగల విషయాలు ఏమిటంటే: ప్రజాశాంతి, పోలీసు, న్యాయరక్షణ,

జిల్లా, స్థానిక పరిపాలన, ప్రజారోగ్యము, మత్తుకలిగించే పానీయములు, నీటి పారుదల, అడవులు, పరిశ్రమలు; వడ్డీవ్యాపారము, హోటళ్లు, నాటక ప్రదర్శనములు, జూదము, రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు, వ్యవసాయ రాబడిపై పన్ను, భూములపైన, ఇళ్ళపైన పన్నులు, వృత్తి పన్ను.

పైన ప్రత్యేకంగా వివరించిన విషయాలుగాక, ఈ క్రింది విషయాలను గురించి శాసనాలను చెయ్యడానికి పార్లమెంటుకీ, రాష్ట్ర శాసన సభలకూ అధికారం వుంది. అవేమిటంటే, నేరముల విచారణ, శిక్ష, అవసరాన్నిబట్టి నేరారోపణ లేకుండా వ్యక్తులను నిర్బంధంలో వుంచడం, వివాహాలు; విడాకులు, వారసత్వము, అవిభక్త కుటుంబాల పంపిణీ, కోర్టులలో సాక్ష్యములు, కోర్టు ధిక్కారము, పశుహింసా నిరోధము, ఆహారపదార్థాలలో కల్తీ, కార్మిక సంఘాలు, వృత్తి విద్యలు, వైద్య వృత్తి, ప్రతిపరీక్ష వృత్తి, చిన్న నేరములు, ధరలపై కంట్రోలు, ఫ్యాక్టరీలు, విద్యుచ్ఛక్తి, వార్తాపత్రికలు, పుస్తకములు, ధరలపై కంట్రోలు, సుప్రీంకోర్టు తప్ప తిక్కన కోర్టులు.

పైన చెప్పిన విషయాలుగాక, తక్కిన యే యితర విషయాన్ని గురించి అయినా శాసనాలను చెయ్యడానికి పార్లమెంటుకే హక్కు ఉంది

దేశంలోవి పరిస్థితులు అలజడిలో వుంటే దేశక్షేమంకోసం రాష్ట్ర శాసన సభకు హక్కువున్న విషయాలపైకూడా శాసనం చెయ్యడానికి పార్లమెంటుకు హక్కు వుంది.

పార్లమెంటు చేసిన శాసనాలు సరిగా అమలు జరిగే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగించాలి.

శాసనరీత్యా తప్ప, మరేవిధంగానూ యేవిధమయిన పన్ననూ దేశంలో యెవరివద్దనుంచీ ప్రభుత్వం వసూలు చేయకూడదు.

పార్లమెంటుకీ, రాష్ట్ర శాసన సభలకీ యెన్నికలు జరిపించడానికి ఎలెక్షన్ కమిషన్ ఒకటి యేర్పాటు చేయబడుతుంది. ఈ కమిషన్‌లో చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ ఉంటారు.

భారతదేశపు పౌరులుగా వుండి 21 సంవత్సరాల వయస్సు నిండిన స్త్రీ పురుషు లందరికి పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలలోనూ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలోనూ పాల్గొనడానికి ఓటు హక్కు వుంది. మతి స్థిరం లేనివారికి, నేరముచేసి శిక్షింపబడిన వారికి ఓటు హక్కు లేదు.

పార్లమెంట్ లోక్ సభలో షెడ్యూల్డ్ క్లాసెస్ (హరిజనులు) కు కొన్ని స్థానాలు ప్రత్యేకించబడినవి.

ఆంగ్లో-ఇండియను జాతి తరఫున తగినంతమంది సభ్యులు పార్లమెంట్ లోక్ సభకు ఎన్నుకోబడలేదని ప్రెసిడెంటుకి తోచినపక్షంలో ఇద్దరికి మించకుండా ఆంగ్లో-ఇండియనులను లోక్ సభకు ప్రెసిడెంట్ నామినేట్ చేయవచ్చును.

రాష్ట్రశాసన సభలలోకూడా షెడ్యూల్డ్ కాస్ట్స్ వారికి స్థానాలు ప్రత్యేకించబడాలి. రాష్ట్రం మొత్తం జనాభాలో షెడ్యూల్డ్ కాస్ట్ ప్రజలు ఎన్నోవంతో, రాష్ట్రశాసన సభలలో అన్నోవంతు మంది షెడ్యూల్డ్‌కాస్టు సభ్యులు వుండేటట్లుగా స్థానాలు ప్రత్యేకించబడాలి.

ఏ రాష్ట్ర శాసనసభలోనైనా ఆ రాష్ట్రంలోని ఆంగ్లో-ఇండియను ప్రజలకు తగిన ప్రాతినిధ్యం లభించలేదని ఆ రాష్ట్ర గవర్నర్‌కు తోచినట్లయితే, ఆ సభకు సభ్యులుగా తగినంతమందిని ఆయన నామినేట్ చెయ్యవచ్చును.

అయితే, రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చిన పది సంవత్సరముల అనంతరం షెడ్యూల్డ్ కాస్ట్ ప్రజలకు ఆంగ్లో-ఇండియనులకు పార్లమెంట్‌లోను, రాష్ట్ర శాసనసభలలోను స్థానాలను ప్రత్యేకించడం రద్దయిపోతుంది.

పార్లమెంటు చేసిన శాసనాలు సరిగా అమలు జరిగే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగించాలి.

శాసనరీత్యా తప్ప, మరేవిధంగానూ యేవిధమయిన పన్నునూ దేశంలో యెవరివద్దనుంచీ ప్రభుత్వం వసూలు చేయకూడదు.

పార్లమెంటుకీ, రాష్ట్ర శాసన సభలకీ యెన్నికలు జరిపించడానికి ఎలెక్షన్ కమిషన్ ఒకటి యేర్పాటు చేయబడుతుంది. ఈ కమిషన్‌లో చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ వుంటారు.

భారతదేశపు పౌరులుగా వుండి 21 సంవత్సరాల వయస్సు నిండిన స్త్రీ పురుషు లందరికి పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలలోనూ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలోనూ పాల్గొనడానికి ఓటు హక్కు వుంది. మతి స్థిరం లేనివారికి, నేరముచేసి శిక్షింపబడిన వారికి ఓటు హక్కు లేదు.

పార్లమెంట్ లోక్ సభలో షెడ్యూల్డ్ క్లాసెస్ (హరిజనులు) కు కొన్ని స్థానాలు ప్రత్యేకించబడినవి.

ఆంగ్లో-ఇండియను జాతి తరఫున తగినంతమంది సభ్యులు పార్లమెంట్ లోక్ సభకు ఎన్నుకోబడలేదని ప్రెసిడెంటుకి తోచినపక్షంలో ఇద్దరికి మించకుండా ఆంగ్లో-ఇండియనులను లోక్ సభకు ప్రెసిడెంట్ నామినేట్ చేయవచ్చును.

రాష్ట్ర శాసనసభలలోకూడా షెడ్యూల్డ్ కాస్ట్స్ వాంకి స్థానాలు ప్రత్యేకించబడాలి. రాష్ట్రం మొత్తం జనాభాలో షెడ్యూల్డ్ కాస్ట్ ప్రజలు ఎన్నో వంతో, రాష్ట్ర శాసన సభలలో అన్నోవంతు మంది షెడ్యూల్డ్ కాస్ట్ సభ్యులు వుండేటట్లుగా స్థానాలు ప్రత్యేకించబడాలి.

ఏ రాష్ట్ర శాసనసభలోనైనా ఆ రాష్ట్రంలోని ఆంగ్లో-ఇండియను ప్రజలకు తగిన ప్రాతినిధ్యం లభించలేదని ఆ రాష్ట్ర గవర్నర్‌కు తోచినట్లయితే, ఆ సభకు సభ్యులుగా తగినంతమందిని ఆయన నామినేట్ చెయ్యవచ్చును.

ఆయితే, రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చిన పది సంవత్సరముల అనంతరం షెడ్యూల్డ్ క్లాస్ ప్రజలకు ఆంగ్లో-ఇండియనులకు పార్లమెంట్‌లోను, రాష్ట్ర శాసనసభలలోను స్థానాలను ప్రత్యేకించడం రద్దయిపోతుండి.

లోక్ సభకు వివిధ రాష్ట్రాలనుంచి ఎన్నుకోబడిన సభ్యుల సంఖ్య ఇది

ఆంధ్రప్రదేశ్ 42; ఆసాం 14; ఉత్తరప్రదేశ్ 85; ఒరిస్సా 21; కాశ్మీర్ 6; కేరళ 20; గుజరాత్ 26; తమిళనాడు 39; త్రిపుర 2;

నాగభూమి 1; పంజాబ్ 13; పశ్చిమబెంగాల్ 42; బీహార్ 54; మణిపూర్ 2; మధ్యప్రదేశ్ 40; మహారాష్ట్ర 48; మేఘాలయ 2; కర్నాటక 28; రాజస్తాన్ 25; హర్యానా 10; హిమాచలప్రదేశ్ 4; మిక్కిం 1; అండమాన్ నికోబార్ దీవులు 1; అరుణాచలప్రదేశ్ 2; గోవా 2; చండీఘర్ 1; ఢిల్లీ 7; నాగర్‌హవేలి, దాద్రా 1; పుదుచ్చేరి 1; మిజోరాం 1; లక్షదీవులు, అమీన్ దీవులు 1.

రాష్ట్ర శాసన సభలు

వివిధ రాష్ట్రాలలోని లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యుల సంఖ్య ఈ క్రింది విధంగా నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్ 291; ఆసాం 126; ఉత్తరప్రదేశ్ 426; ఒరిస్సా 147; కాశ్మీర్ 75; కేరళ 133; గుజరాత్ 182; పంజాబ్ 117; పశ్చిమ బెంగాల్ 291; బీహార్ 324; తమిళనాడు 235; మధ్యప్రదేశ్ 321; మహారాష్ట్ర 288; కర్నాటక 224; రాజస్తాన్ 200; హర్యానా 90; నాగభూమి 52; త్రిపుర 60; అరుణాచల ప్రదేశ్ 30; హిమాచల ప్రదేశ్ 68; మణిపూర్ 60; గోవా, డామన్, డయ్యు 30; ఢిల్లి 56; పుదుచ్చేరి 30; మేఘాలయ 60.

లెజిస్లేటివ్ కౌన్సిళ్లు గల యీ క్రింది రాష్ట్రాలలో, ఆ కౌన్సిళ్ల సభ్యత్వపు సంఖ్య యీ క్రిందివిధంగా నిశ్చయింపబడింది :

ఆంధ్రప్రదేశ్ :	90
ఉత్తరప్రదేశ్ :	108
బీహార్ :	96
తమిళనాడు :	63
మధ్యప్రదేశ్ :	90
మహారాష్ట్ర :	78
కర్నాటక :	86

ఎన్నికలు

ఇండియా ప్రజారాజ్యం అయిన తరువాత వయోజన ఓటింగు పద్ధతిలో మొట్ట మొదటసారి ఎన్నికలు దేశమంతటా 1951 అక్టోబరు 25 వ తేదీన ప్రారంభమై 1952 ఫిబ్రవరితో అంతమైనవి.

రెండవసారి ఎన్నికలు 1957 ఫిబ్రవరి మార్చిలలో ప్రారంభమై మార్చిలో ముగిసినవి. ఈ ఎన్నికలలో పార్లమెంటుకు 12 మంది, రాష్ట్ర శాసనసభకు 22 మంది సభ్యులు పోటీలేకుండా ఎన్నుకోబడినారు. ఇలా ఎన్నుకోబడినవారంతా కాంగ్రెసు పార్టీవారే.

మూడవసారి ఎన్నికలు 1962 ఫిబ్రవరి మార్చిలలో జరిగినవి. ఈ ఎన్నికలలో మదరాసునుంచి టి. టి కృష్ణమాచారి, ఒరిస్సానుంచి హర కృష్ణమహతబ్, ఉత్తరప్రదేశ్ నుంచి మహారాజా మానవేంద్ర పోటీ లేకుండా ఎన్నిక అయారు. ఈ ముగ్గురూ కాంగ్రెస్ పార్టీవారే.

నాల్గవసారి ఎన్నికలు 1967 ఫిబ్రవరిలో జరిగినవి. ముగ్గురు సభ్యులు పోటీలేకుండా ఎన్నుకోబడినారు. వారు: ఆంధ్రప్రదేశ్ నుంచి డాక్టర్ కె. ఎల్. రావు, కాశ్మీర్ నుంచి మహమ్మదు షఫీకురేషి, కుషక్ బకుళ.

1967 ఎన్నికలలో మొత్తం 2,352 మంది అభ్యర్థులు నిలబడ్డారు. పోటీలేకుండా ఎన్నిక అయిన ముగ్గురు పోగా 2,349 మంది ఎన్నికలలో పాల్గొన్నారు.

అయిదవసారి జరిగిన ఎన్నికలు నాల్గవ పార్లమెంటు పూర్తికాలం అవకుండానే, అంటే 1972 ఫిబ్రవరి బదులు 1971 మార్చిలోనే జరుపబడినవి. ఈ ఎన్నికలు దేశమంతటా 1971 మార్చి 1 న ప్రారంభమై మార్చి 10 తో ముగిసినవి. ఈ ఎన్నికలలో పోటీలేకుండా శ్రీ సి. ఎం. సయీద్, లక్షదీవులు మినికాయ్ దీవులనుంచి ఎన్నుకోబడినారు. తక్కిన 517 సీట్లలోనూ హిమాచలప్రదేశ్ లో ఒక స్థానానికి, జమ్ము కాశ్మీరులో ఒక స్థానానికి ఎన్నికలు మార్చిలో జరుగలేదు. ఎన్నిక జరిగిన 515 స్థానాలకూ 2,744 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

అయిదవ పార్లమెంటు (లోక్‌సభ) కాలంలో, పార్లమెంటు సభ్యుల పదవీ పరిమితికాలం ఆరేళ్ళుగా నిర్ణయిస్తూ, రాజ్యాంగం సవరించ బడింది. ఆప్రకారం అయిదవ పార్లమెంటు 1977 మార్చివరకు వుండ వచ్చును. కాని, యీ పార్లమెంటు గడువును మరొక సంవత్సరం పొడి గిస్తూ పార్లమెంటు తీర్మానించింది. ఆ ప్రకారం, యీ పార్లమెంటు 1978 మార్చివరకూ వుండవచ్చును. కాని యీ పార్లమెంటును రద్దు చేస్తూ, 1977 మార్చిలోనే ఎన్నికలను జరపడానికి నిర్ణయిస్తూ ప్రధాన మంత్రి 1977 జనవరి 18 న ప్రకటన చేశారు. ఆ ప్రకారం అయిదవ పార్లమెంటు 1977 జనవరి 18 న రద్దు అయింది.

ఆరవ పార్లమెంటు (లోక్‌సభ) ఎన్నికలు 1977 మార్చి 16, 18, 19, 20 తేదీలనాడు దేశమంతటా జరిగినవి. ఈ ఎన్నికలలో పోటీ లేకుండా సిక్కింనుంచి ఛత్రబహదూర్ ఛెత్రి, అరుణాచల ప్రదేశ్ నుంచి రించిన్ ఖండు ఖ్రిమె పోటీ లేకుండా ఎన్నుకోబడినారు. వీరిరువురూ కాంగ్రెసువారే.

ఓటర్ల సంఖ్య

1952 లో ఓటు హక్కుగలవారు; 17,32,13,635 మంది. వీరిలో 8,07,09,202 మంది మాత్రమే ఓటు చేశారు; 1957 లో ఓటు హక్కు గలవారు, 19,36,46,069 మంది. వీరిలో 9,13,29,866 మంది మాత్రమే ఓటు చేశారు. 1962 లో ఓటు హక్కు గలవారు 21,76,93,197 మంది. వీరిలో 11,99,04,315 మంది మాత్రమే ఓటు చేశారు. 1967 లో ఓటర్ల సంఖ్య, 25,00,86,202. వీరిలో నూటికి 61·33 మంది అంటే, 15,27,24,611 మంది ఓటుచేశారు. 1971 లో ఓటర్ల సంఖ్య, 27,40,94,493. వీరిలో నూటికి 55·29 మంది, అంటే 15,15,86,802 మంది ఓటుచేశారు. 1977 లో ఓటర్ల సంఖ్య 31,83,42,602. వీరిలో నూటికి 60·54 వంతుల మంది, అంటే 18,84,38,910 మంది ఓటు చేశారు.

1977 లో లోక్‌సభకు ఎన్నిక అయిన సభ్యుల సంఖ్య, 542. వీనిలో షెడ్యూల్డ్ కాస్ట్స్, 78; షెడ్యూల్డ్ ట్రైబ్స్, 38.

1977 ఎన్నికలలో మొత్తం 2,438 మంది పోటీ చేశారు. పార్టీ ప్రకారం ఎంతమంది అభ్యర్థులు పోటీచేసినదీ, వివరాలు యీ క్రింద యివ్వబడినవి:

పార్టీ	అభ్యర్థులు	గెలిచినవారు
కొత్త కాంగ్రెసు:	493	153
పాత కాంగ్రెసు:	19	3
భారతీయ లోక్‌దళ్:	404	295
మితవాద కమ్యూనిస్టులు:	91	7
అతివాద కమ్యూనిస్టులు:	53	21
ఇతర పార్టీలు:	157	46
స్వతంత్రులు:	1,222	14

వివిధ పార్టీలు సంపాదించిన ఓట్ల వివరాలివి:

జనత గ్రూపు	81,355,333
కాంగ్రెసు (ఇందిర)	65,085,520
అతివాద కమ్యూనిస్టు	81, 03,723
మితవాద కమ్యూనిస్టు	53, 10,775

రాష్ట్రపతి ఎన్నిక

రెండవసారి రాష్ట్రపతి ఎన్నిక 1957 మే 6 వ తేదీన జరిగింది. రాష్ట్రపతి పదవికి డాక్టర్ రాజేంద్రప్రసాద్, చౌదరి హరిరాం, నాగేంద్ర నారాయణ్ దాస్ పోటి చేశారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు 4,99,628 ఓట్లు, నాగేంద్ర నారాయణ్ దాస్‌కు 2,000 ఓట్లు, చౌదరి హరిరాంకు 1,428 ఓట్లు వచ్చినవి. రాష్ట్రపతిగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఎన్నుకోబడినట్లు ప్రకటన మే 11 తేదీన జరిగింది. మళ్ళీ రాష్ట్రపతిగా మే 13 వ తేదీన డాక్టర్ రాజేంద్రప్రసాద్ పదవీ స్వీకారం చేశారు.

ఉపరాష్ట్రపతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పోటీ లేకుండా ఎన్నుకోబడినారు.

మూడవసారి రాష్ట్రపతి ఎన్నిక 1962 మే 7 న జరిగింది. రాష్ట్రపతి పదవికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, చౌదరి హరిరాం, యమునాప్రసాద్ త్రిసూలియా పోటీ చేశారు.

డాక్టర్ రాధాకృష్ణకు 5,53,067 ఓట్లు, చౌదరి హరిరాంకు 6.341 ఓట్లు, యమునాప్రసాద్ త్రిసూలియాకు 3,587 ఓట్లు వచ్చినవి. రాష్ట్రపతిగా డాక్టర్ రాధాకృష్ణ ఎన్నిక అయినట్లు ప్రకటన జరిగింది. 1962 మే 13 న ఆయన పదవీ స్వీకారం చేశారు.

ఉపరాష్ట్రపతి పదవికి డాక్టర్ జకీర్‌హుసేన్, సామంత సింహర్ పోటీ చేశారు. డాక్టర్ జకీర్‌హుసేన్‌కు 563 ఓట్లు, సామంత సింహర్‌కు 14 ఓట్లు వచ్చినవి. డాక్టర్ జకీర్‌హుసేన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోబడినారు.

నాల్గవసారి రాష్ట్రపతి ఎన్నిక 1967 మే 6 వ తేదీన జరిగింది. ఈ ఎన్నికలో 17 మంది పోటీ చేశారు. వారిలో తొమ్మిదిమందికి ఒక్క ఓటుకూడా రాలేదు. డాక్టర్ జకీర్‌హుసేన్ 4,71,244 ఓట్లు, శ్రీ కోకా సుబ్బారావు 3,66,771 ఓట్లు, ఖుబిరాం 1,369 ఓట్లు, స్వామి సత్యభక్త్ 750 ఓట్లు, బ్రహ్మదేవ్ 232 ఓట్లు, ఎస్. జి. భంబూర్‌కార్ 222 ఓట్లు, కె. కె. ఛటర్జీ 125 ఓట్లు, కుమార్ శాంతసింగ్ 129 ఓట్లు సంపాదించారు. డాక్టర్ జకీర్‌హుసేన్ రాష్ట్రపతిగా ఎన్నిక అయినట్లు ప్రకటన మే 9 న జరిగినది. 1967 మే 13 న ఆయన పదవీ స్వీకారం చేశారు.

ఉపరాష్ట్రపతి పదవికి శ్రీ వి. వి. గిరి, శ్రీ మహమ్మద్ హబీబ్ పోటీచేశారు. శ్రీ గిరికి 433 ఓట్లు, శ్రీ హబీబ్‌కు 193 ఓట్లు వచ్చినవి. ఉపరాష్ట్రపతిగా శ్రీ గిరి ఎన్నుకోబడినారు.

1969 మే 3 తేది ఉదయం 11 గంటల 32 నిమిషములకు రాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుసేన్ గుండెపోటు జబ్బువలన హఠాత్తుగా మరణించారు. ఆనాడే, సాయంత్రం 4 గంటలకు, ఉపరాష్ట్రపతి వి. వి. గిరి,

ఆక్టింగు ప్రెసిడెంటుగా పదవీస్వీకారం చేశారు. జూలై 19 వ తేదీనపదవికి రాజీనామాచేసి, రాష్ట్రపతి పదవి ఎన్నికకు అభ్యర్థిగా నిలిచారు. శ్రీ గిరి రాజీనామావలన రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి పదవులు రెండూ ఖాళీగా వున్నందున రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలు జరిగినవి. రాష్ట్రపతి పదవికి ఎన్నిక 1969 ఆగస్టు 16 న జరిగింది. ఈ పదవికి మొత్తం 15 మంది పోటీ చేశారు. వారిలో ఐదుగురికి ఒక్క ఓటుకూడా రాలేదు. శ్రీ గిరికి 4,20,077 ఓట్లు, శ్రీ నీలం సంజీవరెడ్డికి 4,01,407 ఓట్లు, శ్రీ సి. డి. దేశముఖ్ కు 1,12,769 ఓట్లు, మహారాణి గురచరణ్ కార్ కు 940 ఓట్లు, వారిరాంకు 125, ఖుబిరాంకు 91, బాబులాల్ మాగ్ కు 576, ఓ. ఎన్. రాజభోజ్ కు 831, చంద్రదత్ సేనానికి 5,814, ఎస్. ఎం. అనిరుద్ధకు 125 ఓట్లు వచ్చినవి. ఆగస్టు 20 వ తేదీన ఓట్ల లెక్కింపు కాగానే, శ్రీ గిరి రాష్ట్రపతిగా ఎన్నిక అయినట్లు ప్రకటన జరిగింది. ఆగస్టు 24 న శ్రీ గిరి రాష్ట్రపతిగా పదవి స్వీకరించారు. ఉపరాష్ట్రపతి పదవికి జి. ఎస్. పాఠక్, హెచ్. వి. కామత్, జె. శివషణ్ముగంపిళ్ళై, ఓ. సి. మహాజన్ పోటీ చేశారు. శ్రీ పాఠక్ కు 400 ఓట్లు, శ్రీ శివషణ్ముగంపిళ్ళైకు 169 ఓట్లు, శ్రీ కామత్ కు 156 ఓట్లు వచ్చినవి. ఈ ఎన్నిక 1969 ఆగస్టు 30 తేదీన జరిగింది. ఫలితం అనాడే ప్రకటింపబడింది. ఆగస్టు 31 న శ్రీ పాఠక్ పదవీ స్వీకారం చేశారు.

అయిదవసారి రాష్ట్రపతి ఎన్నిక 1974 ఆగస్టు 17 న జరిగింది. ఈ ఎన్నికలో ఫక్రుద్దీన్ ఆలి అహమద్, త్రిదివ్ కుమార్ చౌధురిగార్లు పోటి చేశారు. శ్రీ ఫక్రుద్దిన్ ఆలీ అహమద్ కు 7,65,587 ఓట్లు, శ్రీ చౌధురికి 1,89,196 ఓట్లు వచ్చినవి. శ్రీ అహమద్ ఎన్నిక అయినట్లు ప్రకటన ఆగస్టు 20 న జరిగింది. ఆగస్టు 24 న శ్రీ అహమద్ పదవీ స్వీకారం చేశారు.

ఉపరాష్ట్రపతి పదవికి బి. డి. జతి, ఎన్. ఇ. హోరోగార్లు పోటీ చేశారు. 1974 ఆగస్టు 27 న జరిగిన, ఈ ఎన్నికలో శ్రీ జతికి 521 ఓట్లు శ్రీ హోరోకు 141 ఓట్లు వచ్చినవి. శ్రీ జతి గెలిచినట్లు ప్రకటన జరిగింది.

1977 ఫిబ్రవరి 11 తేదిన రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దిన్ ఆలి అహమ్మద్

హఠాత్తుగా మరణించారు. ఉపరాష్ట్రపతి శ్రీ జకీ, ఆక్టింగు ప్రెసిడెంటుగా పదవి స్వీకరించారు.

ఆరవసారి రాష్ట్రపతి ఎన్నిక 1977 జూలై 18 తేదిన జరిగింది. ఆనాడు నామినేషన్ దాఖలుచేసినవారిలో ఒక్క నీలం సంజీవరెడ్డిగారి నామినేషన్ తప్ప తక్కినవి సక్రమంగా లేవనేకారణంగా, తక్కినవన్నీ నిరాకరింపబడినవి. ఒక్క సంజీవరెడ్డిగారు మాత్రం అభ్యర్థిగా నిలబడ్డారు. అందువల్ల జూలై 21 తేదిన, పోటీ లేకుండా సంజీవరెడ్డిగారు ఎన్నిక అయినట్లు ప్రకటింపబడింది. జూలై 25 తేదిన సంజీవరెడ్డిగారు పదవీస్వీకారం చేశారు.

డిపాజిట్ల నష్టం

పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికకు పోటిచేసే ప్రతి వ్యక్తి, రు. 500 డిపాజిట్టు కటాలి. షెడ్యూల్డ్ తరగతుల అభ్యర్థి అయితే రు. 250 డిపాజిట్ కట్టాలి. ఏ నియోజకవర్గంలోనైనా పోలు అయిన ఓట్లలో ఆరవవంతుకన్న తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి తన డిపాజిట్ను పోగొట్టుకొంటాడు. 1952 నుంచీ ఎన్నికలలో ఎంతమంది తమ డిపాజిట్లను పోగొట్టుకొన్నదీ వివరాలు యీ క్రింద యివ్వబడినవి.

సంవత్సరము :	డిపాజిట్ పోగొట్టుకొన్నవారు :	మొత్తం రూపాయలు :
1952 :	748	4,02,250
1957 :	496	2,22,000
1962 :	856	3,86,750
1967 :	1,204	5,30,200
1971 :	1,708	7,36,250

స్వతంత్ర భారత్

రాష్ట్రపతులు :

రాజేంద్రప్రసాద్ : 1950 జనవరి 26 నుంచి 1962 మే 12.
సర్వేపల్లి రాధాకృష్ణ : 1962 మే 13 నుంచి 1967 మే 12.

జకీర్ హుసేన్ : 1967 మే 13 నుంచి 1969 మే 3.

వరాహగిరి వెంకటగిరి: 1969 మే 3 నుంచి 1969 జూలై 19 (ఆక్టింగ్).

మహమ్మద్ హిదయతుల్లా: 1969 జూలై 19 నుంచి 1969 ఆగస్టు 23 (ఆక్టింగ్).

వరాహగిరి వెంకటగిరి: 1969 ఆగస్టు 24 నుంచి 1974 ఆగస్టు 28.

ఫక్రుద్దిన్ ఆలి అహమ్మద్: 1974 ఆగస్టు 24 నుంచి 1977 ఫిబ్రవరి 11.

బి. డి. జతి: 1977 ఫిబ్రవరి 11 నుంచి 1977 జూలై 24. (ఆక్టింగ్)

నీలం సంజీవరెడ్డి: 1977 జూలై 25 నుంచి.

ప్రధాన మంత్రులు :

జవహర్‌లాల్ నెహ్రూ: 1947 ఆగస్టు 15 నుంచి 1964 మే 27.

గుల్జారిలాల్ నంద: 1964 మే 27 నుంచి 1964 జూన్ 11 (ఆక్టింగ్).

లాల్ బహదూర్ శాస్త్రి: 1964 జూన్ 12 నుంచి 1966 జనవరి 10.

గుల్జారిలాల్ నంద: 1966 జనవరి 11 నుంచి 1966 జనవరి 23 (ఆక్టింగ్).

శ్రీమతి ఇందిరా గాంధి: 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 23.

మురార్జి ఆర్. దేశాయ్: 1977 మార్చి 24.

భారత ప్రభుత్వం

రాష్ట్రపతి : శ్రీ నీలం సంజీవరెడ్డి :

పదవీ స్వీకారం: 1977 జూలై 25.

రాజ్యాంగ నిర్ణయం ప్రకారం, రాష్ట్రపతి జీతం నెలకు రు. 10,000, అలవెన్సు రు. 3,000.

ఉపరాష్ట్రపతి: శ్రీ బి. డి. జతి:

రాజ్యాంగ విధానం ప్రకారం తమకు రావలసిన నెల జీతం రు. 10,000 లలోను రు. 7,000 లను వదలుకొని నెలకు రు. 3,000 మాత్రమే తీసుకొనడానికీ, ఆ మూడువేల రూపాయలమీద సాధారణ పౌరునివలెనే ఇన్‌కంటాక్సు కట్టడానికీ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి నిర్ణయించారు. వీరికి పూర్వపు అధ్యక్షులలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రాధాకృష్ణన్ గార్లు నెలకు రు. 2,500 మాత్రమే తీసుకున్నారు. డాక్టర్ జకీర్ హుసేన్ పూర్తిగా రు. 10,000 తీసుకున్నారు. శ్రీ గిరి తమ జీతంలో నూటికి పదివంతులు వదిలివేసి, తక్కిన రు. 9,000 తీసుకున్నారు. శ్రీ ఫక్రుద్దిన్ అలి అహమ్మద్ నూటికి 20 వంతులు వదిలివేసి రు. 8,000 తీసుకున్నారు.

మంత్రి మండలి

పదవీ స్వీకారం: 1977 మార్చి 24:

మురార్జి ఆర్. దేశాయ్: ప్రధానమంత్రి.
చౌధురి చరణ్ సింగ్: హోం.
జగజీవనరాం: రక్షణ.
ఎల్. కె. అద్వాని: ప్రచురణ, బ్రాడ్‌కాస్టింగ్.
సుర్జిత్ సింగ్ బర్నాలా: వ్యవసాయము, నీటిపారుదల.
హెచ్. ఎన్. బహుగుణ: పెట్రోలియం, రసాయనములు, ఎరువులు.
సికందర్ బఖ్త్: నిర్మాణ, గృహవసతి, సప్లయిశాఖ, పునరావాసము.
శాంతిభూషణ్: న్యాయశాఖ, కంపెనీ వ్యవహారాలు.
ప్రతాప్ చంద్ర చందర్: విద్య, సాంఘిక సంక్షేమం, సంస్కృతి.
ప్రొఫెసర్ మధు దండవతే: రైల్వేలు.
మోహన్ ధారియా: వాణిజ్యం, సివిల్ సప్లయిలు, సహకారము.
జార్జి ఫెర్నాండెజ్: పరిశ్రమలు.
పురుషోత్తం కాపిక్: యాత్రికులు, విమాన రవాణా సదుపాయాలు.

రాజ్ నారాయణ్ : ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ.
హెచ్. ఎం. పటేల్ : ఆర్థిక శాఖ, రెవిన్యూ, బ్యాంకిలు.
బిజయానంద పట్నాయక్ : ఉక్కు, గనులు.
పి. రామచంద్రన్ : ఏటంశక్తి, విద్యుచ్ఛక్తి.
అతల్ విహారి వాజపేయ : విదేశ వ్యవహారాలు.
రవీంద్ర వర్మ : పార్లమెంటరీ వ్యవహారాలు, కార్మికులు.
బ్రజ్ లాల్ వర్మ : కమ్యూనికేషన్స.

స్టేట్ మంత్రులు

ఎస్. సి. అగర్వాల్ : ఆర్థిక శాఖ.
శ్రీమతి రేణుకాదేవి బర్కతాకి : విద్య, సాంఘిక సంక్షేమం.
అరిఫ్ బేగ్ : వాణిజ్యం, సహకారం, సివిల్ సప్లయిలు.
చంద్ రాం : నౌకాశాఖ, రవాణా సౌకర్యములు.
కృష్ణకుమార్ గోయల్ : వాణిజ్యం, సహకారం, సివిల్ సప్లయిలు.
డి. ఎస్. గుల్షన్ : విద్య, సాంఘిక సంక్షేమం, సంస్కృతి.
రాం కింకర్ : నిర్మాణము, గృహవసతి.
సమరేంద్ర కుందు : విదేశ వ్యవహారాలు.
కుమారి ఆభా మైతి : పరిశ్రమలు.
డి. ఎల్. మండల్ : హోం.
జ్ఞానేశ్వర్ మిశ్ర : పెట్రోలు, రసాయనములు, ఎరువులు.
కారియ ముండ : ఉక్కు, గనులు.
ఎస్. డి. పాటిల్ : హోం.
ఫఖ్రుర్ రహమన్ : ఇంధనశక్తి.
లారంగ్ కాయ్ : కార్మికులు, పార్లమెంటరీ వ్యవహారాలు.
ఎన్. పి. సుఖదేవ్ కాయ్ : కమ్యూనికేషన్స.
శివ్ నారాయణ్ : రైల్వేలు.
షేర్ సింగ్ : రక్షణ.
రామప్రకాశ్ సింగ్ : వ్యవసాయము, పిటి సౌకర్యములు.

జగజీర్ సింగ్ : ప్రచురణ, బ్రాడ్ కాస్టింగ్.
రాం కృపాల్ సింహ : కార్మికులు, పార్లమెంటరీ వ్యవహారాలు.
జగదంబిప్రసాద్ యాదవ్ : ఆరోగ్యము, కుటుంబ సంక్షేమము.
నరసింగ్ యాదవ్ : లా, న్యాయస్థానములు, కంపెనీ వ్యవహారాలు.
జుల్ఫికరుల్లా : ఆర్థిక శాఖ.

మంత్రుల జీతాలు

మంత్రుల జీతాలు నెలకు 2,250. వీరికి జీతంకాక, వీరి అవసరాలను బట్టి నెలకు రు. 500 అలవెన్సుగా యిస్తారు. జీతం విషయంలో మంత్రులకూ, కాబినెట్ హోదా లేని మంత్రులకు తేడా ఏమీ లేదు. కాబినెట్ హోదా లేని మంత్రులకు అలవెన్సు వుండదు.

ప్రతి మంత్రికి, అన్ని హంగులూ వున్న ఉచిత గృహ వసతి వుంటుంది.

ఇన్‌కంటాక్సు పోగా, మంత్రికి నెలకు రు. 1,660 మాత్రం మిగులుతుందని అంచనా వేయబడింది.

డిప్యూటీ మంత్రులకు జీతం నెలకు రు. 1,750.

పార్లమెంటు

లోక సభ సభ్యులు 543. రాజ్యసభ సభ్యులు 214. వివిధ రాష్ట్రాలనుంచి, ఆయా సభలకు ఎన్నుకోబడిన సభ్యుల పేరులను రాష్ట్రాల వారిగా పూర్తిగా లిస్టును ఈ క్రింద ప్రచురించాము. ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యులుగలది లోక్ సభ; ప్రజాప్రతినిధులచే ఎన్నుకోబడిన సభ్యులు గలది రాజ్యసభ. అందుచేత రాజ్యసభ వివరాలు ముందూ లోక్ సభ వివరములు తరువాత ఇవ్వబడినవి. రాజ్యసభలోని సభ్యులంతా ప్రతి రెండేళ్ళకూ మూడవ వంతుమంది తమ సభ్యత్వాలనుంచి విరమిస్తారు; వారిస్థానంలో క్రొత్తవారు ఎన్నుకోబడతారు. 1984, 1982, 1980 లో సభ్యత్వంనుంచి విరమించేవారి పేర్లు ఆ సంవత్సరాల సంఖ్య ప్రకారం ఉదహరించబడినవి. ఈ విరమణ చైర్మన్‌కు మాత్రం వర్తించదు. ఆయన పదవి పరిమితి అయిదేళ్ళు.

రాజ్యసభ

చైర్మన్ :

బి. డి. జతి. రు. (2,250)

డిప్యూటీ చైర్మన్ :

రాం నివాస్ మిర్ధా.

ఆంధ్రప్రదేశ్ 18 :

1984 : టి. అంజయ్య, చదలవాడ వెంకటరావు, బి. పి. మౌర్య, కె. బి. సత్యనారాయణరెడ్డి, ఎన్. పి. వెంగళ్రాయనాయుడు, ఘౌస్ మొహియుద్దీన్ షేక్.

1982 : కె. ఎల్. ఎన్. ప్రసాద్, వెనిగళ్ళ సత్యనారాయణ, వి. బి. రాజు, ఎం. ఆర్. కృష్ణ, ఎం. రహమతుల్లా, పి. రాజశేఖరం.

1980 : ఎన్. జి. రంగ, వి. సి. కేశవరావు, రాటకొండ శరసింహారెడ్డి, కె. వి. రఘునాథరెడ్డి, మహమ్మద్ యూనస్ సలీం, ఎం. ఆనందం.

ఆసాం 7 :

1934 : అజిత్ శర్మ, రోబిన్ బారువా, దినేశ్ చంద్ర గోస్వామి.
1982 : బిపిన్ పాల్ దాస్, సయ్యద్ అబ్దుల్ మాలిక్.
1980 : శ్రీమన్ ప్రఫుల్ల గోస్వామి, తిలక్ గోగాయి.

ఉత్తర ప్రదేశ్ 34 :

1984 : కమలాపతి త్రిపాఠి, కె. సి. పంత్, నరేంద్ర సింగ్, షేక్ అబ్దుల్ రహీమాన్, రామేశ్వర సింగ్, జగదీశ్ ప్రసాద్ మాథుర్, అఖన్ సింగ్, కాల్‌రాజ్ మిశ్ర, సురేంద్రమోహన్, ఎం. ఎస్. సిద్ధు, ఎ. సి. భట్టాచార్య.

1982: కృష్ణానందజోషి. గఫూర్ ఆలిఖాన్, త్రిలోక్ సింగ్, వాగేశ్వరప్రసాద్ షాహి, ప్రకాశ్ మెహోత్ర, భగవాన్ దిన్, భానుప్రతాప్ సింగ్, శ్యాంలాల్ యాదవ్, సురేష్‌నారాయణ్ ముల్లా, సుందర్ సింగ్ భండారి, శ్రీమతి హమీదా హబీబుల్లా.

1980: కల్పనాథ్, జగవీర్ సింగ్, దేవేంద్రనాథ్ ద్వివేది, ప్యారిలాల్ కురీల్, ప్రకాశ్‌వీర్ శాస్త్రి, మహాదేవ్ ప్రసాద్ వర్మ, కె. బి. ఆస్థానా, ప్రేం మనోహర్, శివదయాళ్ సింగ్ చౌరాసియా, శాంతి భూషణ్, దినేశ్ సింగ్, గయ్యద్ అహమద్ హష్మి.

ఒరిస్సా 10:

1984: సురేంద్ర మొహంతి, ధనేశ్వర మఝి, హరేకృష్ణ మల్లిక్, భవాని చరణ్ పట్నాయక్.

1982: పతితపావన్ ప్రధాన్, నరసింగ్ ప్రసాద్ నంద, సంతోష్ కుమార్ సాహు.

1980: రవిరాయ్, లక్ష్మణ మహాపాత్రో, భైరవ చంద్ర మహంతి.

కర్నాటక 12:

1984: రామకృష్ణ హెగ్గడె, మనూద్ ఆలిఖాన్, హెచ్. ఆర్. బసవరాజ్, సచ్చిదానంద.

1982: ముల్కా గోవిందరెడ్డి, ఆర్. ఎం. దేశాయ్, ఎఫ్. ఎం. ఖాన్, కె. ఎస్. మల్లెగౌడ.

1980: ఎం. ఎల్. కొల్లూర్, శ్రీమతి మార్గరెట్ ఆల్వా, ఎల్. ఆర్. నాయక్, యు. కె. లక్ష్మణగౌడ.

కాశ్మీర్ 4:

1984:

1982: ఓం మెహతా, తీర్థరాం ఆజ్మి.

1980: గయ్యద్ వినాయుద్దీన్.

కేరళ 9 :

1984 :

1982 : కె. కె. మాధవన్, ఎస్. కుమారన్, పాటియం రాజన్,

1980 : శ్రీమతి లీల దామోదర్ మీనన్, విశ్వనాథ మీనన్, టి. బషీర్.

గుజరాత్ 11 :

1984 : పిలుమోడి, ఇబ్రహీం కలానియా.

1982 : లాల్ కె ఆద్వాని, మహమ్మద్ హుసేన్ సమాద్ గోలాం డడ్, శ్రీమతి కుముద్ బెన్ మణి శంకర్ జోషి, యోగేంద్ర మక్వానా.

1980 : రాంలాల్ పరీఖ్, వీరేంద్రపా, హఠిసింగ్ మహీదా.

తమిళనాడు 18 :

1984 : ఈరా చెళియన్, శ్రీమతి సత్యవాణిముత్తు, వి. వి. స్వామినాథన్, వి. గోపాలస్వామి, ఎం. మోసెస్, వి. వెం.

1982 : జి. కరుపయ్య మూపనార్, పి. రామమూర్తి, యు. ఆర్. కృష్ణన్, ఎ. పి. జనార్దనన్, ముసోలి మోరన్, శ్రీమతి నూర్జహాన్ రజాక్.

1980 : ఎం. కాదర్ పా, సి. డి. నటరాజన్, ఎస్. రంగనాథన్, జి. లక్ష్మణన్, ఇ. ఆర్. కృష్ణన్, ఖాజా మొయిదీన్.

పంజాబ్ 7 :

1984 : డాక్టర్ (శ్రీపతి) రాజేందర్ కార్, హరికిషన్ సింగ్ సిర్జిత్.

1982 : శ్రీమతి ఆమర్‌జిత్ కార్, సత్పాల్ మిట్టల్, రఘువీర సింగ్ గిల్.

1980 : జగజిత్ సింగ్, శ్రీమతి ఆంబిక సోని.

పశ్చిమ బెంగాల్ 16 :

1984 : ఆనంద పాఠక్, షయ్యద్ నసీహుద్దుల్లా, శ్రీమతి కమల్ మూఖర్జి, అమర్ ప్రసాద్ చక్రవర్తి, పౌరేంద్ర భట్టాచార్య.

1982 : శ్రీమతి పూరవి ముఖర్జి, శంకర్ ఘోష్, ప్రసేనజిత్ బర్మన్, ఫణేంద్రనాథ్ హంసద, భూపేష్ గుప్త.

1980 : కల్యాణ్ రాయ్, దేవిప్రసాద్ చట్టోపాధ్యాయ, ప్రణవ కుమార్ ముఖర్జి, శ్రీమతి ప్రతిమబోస్, జవహర్ లాల్ దెవర్జి, అహమద్ హుసేన్ మండల్.

బీహార్ 22 :

1984 :

1932 : భోలాపశ్వాన్ శాస్త్రి, ధరంచంద్ జైయిన్, శ్రీమతి ఆజీజా ఇమాం, శ్రీమతి ప్రతిభసింగ్, రామానందయాదవ్, భీష్మ నారాయణ్ సింగ్, మహేంద్రమోహన్ మిశ్ర.

19·0 : రాం కృపాల్ సింహా, కమలనాథ్ ఝా, చంద్రమణి లారా చౌధురి, కామేశ్వర సింగ్, ఇంద్రదీప్ సింగ్, శ్రీమతి జహనారా జయపాల్ సింగ్, సీతారాం కేసరి.

మధ్యప్రదేశ్ 16 :

1981 : లాడ్లి మోహన్ నిగం, శ్రీమతి విజయరాజె సింధియా, డాక్టర్ భాయ్ మహావీర్, మాయాబాలేశ్వర్ దయాళ్, భగత్ రాం తుస్సర్.

1982 : ప్రకాశచంద్ర సెథి, శ్రీకాంత్ వర్మ, భావాయ్‌సింగ్ శోదియా, శ్రీమతి రతన్ కుమారి, బలరాందాస్, గురుదేవ్ గుప్త.

1980 : జగదీశ్ జోషి, నారాయణ ప్రసాద్ చౌధురి, శ్రీమతి మైమొన సుల్తాన్, శ్రీమతి యమునాదేవి, శ్రీమతి శ్యాం కుమారిదేవి.

మహారాష్ట్ర 1[illegible] :

1981 : డాక్టర్ రఫిక్ జకారియా, ఎ. జి. కులకర్ణి, శ్రీమతి సుశీల శంకర్ ఆదివారెకార్, ఎం. కె. పి. సాల్వె, జి. హెచ్. భగత్, సదాశివ్ భగయెత్కార్, బి. డి. ఖోబ్రగడె.

1982 : వి. ఎన్. గాడ్గిల్, ఎ. ఆర్. ఆంతులే, ఎస్. కె. వైశంపాయన్, కుమారి సరోజ్ కుపర్డె, బాపురావ్ దేశముఖ్, జి. ఆర్. మైసేకర్.

1980: శిధర్ వాసుదేవరావ్ ధాబె, దేవరావ్ శివరాం పాటిల్, శకేంద్ర మారుతిరావ్ కంబ్లె, ఆర్. డి. జగతావ్ అవెర్గాంకార్, ఎన్. హెచ్. కుంభారె, జె. ఎస్. తిలక్.

రాజస్తాన్ 10:

1934: హరిశంకర్ భాభా, ఆర్. ఆర్. మొరార్క, భీమరాజ్.

1932: ఉస్మాన్ ఆరీఫ్, శ్రీమతి ఉషిఖాన్, స్వామి దినేశ్ చంద్ర.

1930: నాథ్ సింగ్, రాం నివాస్ మిర్ధా, రుషికుమార్ మిశ్ర, కిషన్‌లాల్ శర్మ.

హర్యానా 5:

1932: బన్సిలాల్.

1930: ప్రభుసింగ్, సుజన్ సింగ్, సుల్తాన్ సింగ్.

ఢిల్లీ 3:

1932: చరణ్‌జిత్ చనానా.

1980: ఖుర్షిద్ అలంఖాన్.

అరుణాచల ప్రదేశ్ 1:

1984: రోతక్ తమా.

త్రిపుర 1:

1930: భీక్ చంద్రదేవ్ బర్మన్.

మణిపూర్ 1:

1984:

మిజోరాం 1:

1984:

హిమాచల ప్రదేశ్ 3:

1984: శ్రీమతి మహీందర్ కౌర్.
1982: రోషన్‌లాల్.
1980: జూన్‌చంద్ తోటు.

నాగభూమి 1:

1980: ఖ్యోమో లోధా.

మేఘాలయ 1:

1984:

సిక్కిం 1:

1932: ఎల్. ఎస్. సరింగ్.

పుదుచ్చేరి 1:

1984:

ప్రెసిడెంటుచే నామినేట్ చేయబడినవారు 12:

1984: డాక్టర్ మాలంకొం ఆదిశేషయ్యా, పాండురంగ్ ధర్మాజీ జాథవ్, శ్రీమతి ఫతీమా ఇస్మాయిల్, భగవతీశరణ్ వర్మ.

1982: బి. ఎన్. బెనర్జీ, ప్రొఫెసర్ రషీదుద్దీన్ ఖాన్, బిషాంబర్ వాఫ్ పాండె, శ్రీమతి మరకతం చంద్రశేఖర్.

1980: డాక్టర్ లోకేష్ చంద్ర, కృష్ణ కృపలాని, సాకొటొస్వా, డాక్టర్ వి. పి. దత్.

లోక్ సభ

లోక్‌సభ సభ్యులు మొత్తం 514 మంది. వీరిలో 512 మంది వివిధ రాష్ట్రాలనుంచి ప్రజలచే ఎన్నుకోబడినవారు. ఆంగ్లో-ఇండియనుల ప్రతినిధులుగా ఇద్దరు సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేశారు.

స్పీకరు: కె. ఎస్. హెగ్డె.
జీతం: రు. 2,250.
డిప్యూటీ స్పీకరు: గోడె మురహరి, జీతం: రు. 2,000.

ఆంధ్ర ప్రదేశ్

మొత్తం సభ్యులు 42 మంది. వీరిలో కాంగ్రెసు 39, మూడు స్థానాలు ఖాళీ.

కాంగ్రెసు: 1. బొడ్డేపల్లి రాజగోపాలరావు, శ్రీకాకుళం; 2. వైరిచర్ల కిశోరి చంద్ర సూర్యనారాయణదేవ్, పార్వతీపురం షెడ్యూల్డ్ ట్రైబ్స్; 3. పూసపాటి విజయరామ గజపతిరాజు, బొబ్బిలి; 4. ద్రోణంరాజు సత్యనారాయణ, విశాఖపట్టణం; 5. శ్రీమతి రాధాబాయి ఆనందరావు, భద్రాచలం షెడ్యూల్డ్ ట్రైబ్స్; 6. ఎస్. ఆర్. ఎస్. ఆప్పలనాయుడు, అనకాపల్లి; 7. ఎం. ఎస్. సంజీవరావు, కాకినాడ; 8. ఎస్. వి. పి. పట్టాభి రామారావు, రాజమండ్రి; 9. కుసుమ కృష్ణమూర్తి, అమలాపురం షెడ్యూల్డ్ కాస్ట్స్; 10. అల్లూరి సుభాస్ చంద్రబోస్, నరసాపురం; 11. కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ఏలూరు; 12. మాగంటి అంనీడు, మచిలీపట్టణం; 13. గోడే మురహరి, విజయవాడ; 14. మేడూరి నాగేశ్వరరావు, తెనాలి; 15. కొత్త రఘురామయ్య, గుంటూరు; 16. పాములపాటి అంకనీడు ప్రసాదరావు, బాపట్ల; 17. కాసు బ్రహ్మానంద రెడ్డి, నరసరావుపేట; 18. పులి వెంకటరెడ్డి, ఒంగోలు; 19. దొడ్డవరపు కామాక్షయ్య, నెల్లూరు షెడ్యూల్డ్ కాస్ట్స్; 20. తంబూర బాల కృష్ణయ్య, తిరుపతి షెడ్యూల్డ్ కాస్ట్స్; 21. పి. రాజగోపాలనాయుడు, చిత్తూరు; 22. పోతురాజు పార్థసారథి, రాజంపేట; 23. గండి మల్లికార్జునరావు, వరంగల్; 24. పి. బయప్పరెడ్డి, హిందూపూర్; 25. దమ్మూర్ పుల్లయ్య, అనంతపూర్; 26. కె. విజయభాస్కర రెడ్డి, కర్నూల్; 27. మైలాల భీష్మదేవ్, నాగర్ కర్నూల్ షెడ్యూల్డ్ కాస్ట్స్; 28. జె. రామేశ్వరరావు, మహబూబ్‌నగర్; 29. కె. ఎస్. నారాయణ, హైదరాబాద్; 30. ఎల్లికార్జున్, మెదక్; 31. ముదుగంటి రామగోపాల రెడ్డి, నిజామాబాద్; 32 జి. నరసింహారెడ్డి, ఆదిలాబాద్; 33. వి. తులసీరాం, పెద్దపల్లి షెడ్యూల్డ్ కాస్ట్స్; 34. ఎం. సత్యనారాయణరావు, కరీంనగర్; 35. పి. వి. నరసింహారావు, హనమకొండ; 36. జలగం కొండలరావు, ఖమ్మం; 37. అబ్దుల్ లతీఫ్, నల్లగొండ; 38. జి. ఎస్. రెడ్డి, మిరియాలగూడ; 39. పెంచెకంటి వెంకటసుబ్బయ్య, నంద్యాల.

ఆసాం

మొత్తం సభ్యులు, 14 మంది. కాంగ్రెసు, 10; జనత, 3; స్వతంత్రులు, 1.

కాంగ్రెసు, 10, నీహార్ రంజన్ లాస్కార్; శ్రీమతి రషిదా హేక్ చౌధురి; బీరెన్ సింగ్ ఎంగ్టె; అహమద్ హుసేన్; ఇస్మాయిల్ హుసేన్ ఖాన్; దేవకాంత బరూవా; వేదవ్రత బరూవా; తిరుణ్ గోగాయ్; హరేన్ భూమ్జి; లలిత్ కుమార్ డోలే.

జనత 3: శ్రీమతి రేణుకాదేవి బర్కతాకి; హీరాలాల్ పట్వారి; పూర్ణనారాయణ్ సింహ.

స్వతంత్రులు, 1: చరణ్ నర్జరే.

ఉత్తర ప్రదేశ్

మొత్తం సభ్యులు, 85 మంది. అందరూ జనత పార్టీయే.

జనత, 85: త్రిపాఠీ సింగ్ నేగి; జగన్నాథ్ శర్మ; డాక్టర్ మురళీమనోహర్ జోషి; భారత్ భూషణ్; మహిలాల్; చంద్రపాల్ సింగ్; గులాం మహమద్ ఖాన్; రాజేంద్రకుమార్ శర్మ; శ్రీమతి శాంతి దేవి; ఓంకార్ సింగ్; బ్రిజ్ రాజ్ సింగ్; రాంమూర్తి; మహమద్ షంసుల్ హసన్ ఖాన్; సురేంద్ర బిక్రం; సురథ్ బహదూర్ షా; గంగా భక్త సింగ్; హరగోవింద్ వర్మ; రాంలాల్ రహి; పర్మాయ్‌లాల్; హేంవతినందన్ బహుగుణ; రాంలాల్ కురీల్; రాఘవేంద్ర సింగ్; రాజ్ నారాయణ్; రూప్‌నాథ్ సింగ్ యాదవ; రవీంద్ర ప్రతాప్ సింగ్; జుల్ఫికర్ ఉల్లా; మంగళదేవ్ విశారద్; అనంతరాం జయస్వాల్; రాంకింకర్; రుద్రసేన్; ఓంప్రకాశ్ త్యాగి; నానాజీ దేశ్‌ముఖ్; సత్యదేవ్ సింగ్; శివనారాయణ్; మాధవ్ ప్రసాద్ త్రిపాఠి; బ్రిజ్ భూషణ్ తివారి; ఫిరంగి ప్రసాద్; హరికేశ్ బహదూర్; ప్రొఫెసర్ అబ్బన్‌లాల్ కాక్కెనా; రాంధారి శాస్త్రి; ఉగ్రసేన్; రాం నరేష్ కుష్వాహ; చంద్రశేఖర్; శివరాం రాయ్; శ్రీమతి మొహిసినా కిద్వాయ్; రాంధన్; రాజ్ కేసర్ సింగ్; యాదవేంద్రదత్త దుబే; రాం సాగర్;

ఈ దీవుల పరిపాలన కేంద్ర ప్రభుత్వం నియమించే అడ్మినిస్ట్రేటరు అనే ఉద్యోగి అధ్వర్యంలో జరుగుతూ ఉంది. ఈ ఉద్యోగి ప్రధాన కార్యాలయం, కేరళ రాష్ట్రంలోని కోళికోడు పట్టణంలో ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్

రాష్ట్రోద్యమ చరిత్ర

మదరాసు రాష్ట్రంలోని దాదాపు 71 వేల చదరపు మైళ్ళ వైశాల్యమూ, దాదాపు 11 కోట్ల రూపాయల ప్రభుత్వాదాయమూ, విస్తారమైన ఖనిజ సంపదా, దాదాపు మూడుకోట్ల జనాభాగల తెలుగుజిల్లాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యవలసిందనే ఆందోళన ఆంధ్ర

దేశంలో దాదాపు 40 సంవత్సరాలపాటు జరిగింది. ఇండియాలో రాష్ట్రాలను భాషాప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పాటుచేసి ఆంధ్ర జిల్లాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయవలసిందనే సూచన మొట్ట మొదట 1910 లో గుంటూరులో యువజన సారస్వత సంఘము (యంగ్ మెన్స్ లిటరరి అసోసియేషన్) వారు చేశారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణోద్యమానికి ఇదే పునాది. తరువాత 1913 లో ఆంధ్ర మహాసభ స్థాపింపబడినది. తరువాత అనేక సంఘములు ఉద్యమములు దీనికి అనుబంధములుగా బయలుదేరాయి. 1916 లో కలకత్తా సమావేశములో భారత కాంగ్రెసు మహాసభలో భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ సిద్ధాంతము అంగీకరించబడినది. కాంగ్రెసు రాష్ట్రాలలో ఆంధ్రరాష్ట్రం ప్రత్యేక స్థానాన్ని పొందింది.

ఇది యిలా వుంటుండగా మాంటేగు - చెమ్స్‌ఫర్డు కమిటీవారు ఇండియాకు రాజ్యాంగ సంస్కరణలను ప్రతిపాదించడానికి పరిస్థితుల పరిశీలన నిమిత్తము ఇండియాకు వచ్చారు. అప్పుడు ఆంధ్ర మహాసభ వారు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ ఆకమిటీకి ఒక నివేదికను సమర్పించారు. తరువాత 1919 గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆక్టపై కామన్స్ సభలో చర్యలు జరుగుతూన్నప్పుడు ఆంధ్ర మహాసభ వారు ఒక రాయబారవర్గాన్ని కూడా ఇంగ్లండు పంపించారు. అదే సమయములో ఇండియాలోని కేంద్ర శాసనసభ ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఆమోదిస్తూ ఒక తీర్మానము చేసింది. అయినప్పటికి 1919 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్టులో ఆంధ్రరాష్ట్ర నిర్మాణము జరుగలేదు.

1922 లో కేంద్రశాసనసభ ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఆమోదిస్తూ మళ్ళీ తీర్మానము చేసింది. 1927-28 లో భారతదేశపు రాజ్యాంగ విధానాన్ని సంస్కరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణంకోసము పెద్ద కృషి జరిగింది. సైమను కమిషనువారు ఇండియాకు వచ్చినపుడు వారికి ఒక నివేదిక సమర్పించబడింది. 1931 లో మదరాసు శాసనసభ, కేంద్ర శాసనసభ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ తీర్మానాలు చేశాయి. పండిత మోతిలాల్ నెహ్రూ

నిజేదిక కూడా ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఆమోదించింది. అయితే ఆంధ్ర దేశములో కాంగ్రెసు ఉద్యమం బలంగా ఉండటంవల్ల, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రము మరొక కాంగ్రెసు రాష్ట్రంగా పరిణమిస్తుందని ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సైమను కమిషనువారు అంగీకరింపలేదు. అయితే ఒరిస్సా సింధు అనే రెండు ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. 1935 లో ఒరిస్సా ఏర్పాటు చేయబడినప్పుడు గంజాం జిల్లాలో ఆంధ్రులు అత్యధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాలు, బరంపురం పట్టణం, ఒరిస్సా రాష్ట్రముతో కలిపివేయబడినవి.

1937 లో కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడ్డప్పుడు ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో ఆంధ్రులకు కొంత ఆశాభావం కలిగింది. 1939 లో మదరాసు అసెంబ్లీ, కాన్సిలు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ తీర్మానాలు చేశాయి. అప్పుడూ రాష్ట్రనిర్మాణము జరుగలేదు. 1946 లో కాన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో ఇదేవిధంగా తీర్మానము జరిగింది. కాని అప్పుడు కేంద్రప్రభుత్వము తరఫున, ఈ విషయము కాన్సిట్యూయెంట్ అసెంబ్లీలో నిర్ణయింపబడుతుందనే హామీ ఇవ్వబడింది. 1947 లో మదరాసు శాసన సభలు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ తీర్మానాలు చేశాయి. నూతన రాజ్యాంగ విధానము అమలు జరిగినప్పుడు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం జరుగుతుందని ఇండియా ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హామీకూడా ఇచ్చారు. అయినప్పటికి నూతన రాజ్యాంగ విధానపు ముసాయిదాలో ఆంధ్రరాష్ట్రం పేర్కొనబడలేదు.

1947 నవంబరులో రాజ్యాంగ సభలో జరిగిన చర్చల ఫలితంగా ఎస్. కే. ధార్ (అధ్యక్షుడు), డాక్టర్ పన్నాలాల్, జగత్ నారాయణ లాల్ గార్లు సభ్యులుగా ఒక కమిషనును, రాజ్యాంగ సభ అధ్యక్షుడు నియమించారు. కొత్తరాష్ట్రాలను వేటినైనా ఏర్పాటు చేయవచ్చునా, చేస్తే వాటి సరిహద్దులు ఎలా ఉండాలి, వాటి ఆర్థిక, పరిపాలనా స్థితులు ఎలా ఉంటాయి, అనే విషయాలను సూచింపవలసిందని యీ కమిషనుకు తాఖీదు ఇవ్వబడింది.

ఈ కమిషను 1948 జూలై 13 తేదీన ప్రథమంగా సమావేశమై నవంబరు 24 న ఆఖరు సమావేశం జరిపింది. ఆంధ్రదేశంలో విశాఖ

పట్టణం, మదరాసు, దక్షిణాన కాలికట్, బెంగుళూరు, కోయంబత్తూరు, మైసూరు నగరాలలో సాక్ష్యులను విచారించారు. మొత్తం ఆంధ్ర, తమిళ, కన్నడ, మహారాష్ట్ర, కొంకణ, సి. పి. బీహారు ప్రాంతాలలో 6,700 మంది సాక్ష్యులను విచారించి, దాదాపు 1,000 మహజర్లు అందుకొని యీ కమిషను తమ నిర్ణయాన్ని డిసెంబరు 10 న రాజ్యాంగ సభ అధ్యక్షునికి సమర్పించారు. ఆ నివేదికలలో వారు చెప్పిందేమిటంటే ఇండియాలో భాషాప్రాంతాలుగా రాష్ట్రాలను ఎప్పుడూ ఏర్పరచరాదని.

1948 డిసెంబరు 13 తేదిన అఖిల భారత కాంగ్రెసు మహాసభ. భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణాన్ని గురించి ఏ. ఐ. సి. సి. కి నివేదికను తయారుచెయ్యవలసిందిగా కోరుతూ, డాక్టర్ పట్టాభి సీతారామయ్య, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ గార్లను ఒక కమిటీగా నియమించింది.

నెహ్రూ - పటేల్ - పట్టాభి కమిటీ తమ నివేదికను కాంగ్రెసు వర్కింగు కమిటికి 1949 ఏప్రిల్ 6 న సమర్పించారు. వర్కింగు కమిటీ దానిని ఆమోదించింది. ఆ నివేదిక ప్రకారం, మదరాసు నగరం తమకు కావాలని ఆంధ్రులు కోరకుండా ఉన్నట్లయితే, ఆంధ్రరాష్ట్ర సరిహద్దుల విషయంలో పొరుగువారితో (అంటే, కర్నాటులతోను తమిళులతోను) ఆంధ్రులు ఒక ఒడంబడికకు వచ్చినట్లయితే ఆంధ్రరాష్ట్రం వీలైనంత త్వరలో ఏర్పాటు చెయ్యబడుతుంది.

నెహ్రూ-పటేల్-పట్టాభి సూత్రమును అంగీకరిస్తూ, ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఆమోదిస్తూ 1949 నవంబరు 7 తేదీన తమిళనాడు కాంగ్రెసు కమిటీ తీర్మానం చేసింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ 1949 నవంబరు 11 తేదీన విజయవాడలో సమావేశమై, పై సూత్ర ప్రకారం ఆంధ్రరాష్ట్ర నిర్మాణం చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది. అయితే యీ కమిటీ మద్రాసు నగరాన్ని కేంద్రప్రభుత్వాధీనంలో చీఫ్ కమిషనరు రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యవలసిందని కోరింది.

మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంవారు, నవంబరు 12 తేదీన నెహ్రూ-

పటేల్ - పట్టాభి సూత్రమును అంగీకరిస్తూ, ఆ ప్రకారం ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం చెయ్యవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

నవంబరు 16 తేదీన అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటివారు సమావేశమై పై సూత్ర ప్రకారం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పడమటి గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలను, బళ్లారి జిల్లాలోని ఆదోని, ఆలూరు, రాయదుర్గం తాలూకాలను కలిపి ప్రత్యేక రాష్ట్రంగా వెంటనే ఏర్పాటు చేయవలసిందనీ, ఈ రాష్ట్రానికి సరిహద్దులు నిర్ణయించడానికి ఒక కమిషనర్‌ను ఏర్పాటు చేయవలసిందనీ కోరుతూ తీర్మానం చేశారు.

కేంద్ర ప్రభుత్వమువారు యీ తీర్మానాన్ని అంగీకరించి, 1950 జనవరి 26 వ తేదీ లోపల ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యడానికి వీలు అవుతుందా అనీ, రాష్ట్రవిభజన ఏర్పాట్లను చెయ్యడానికి ఒక సలహా సంఘాన్ని విభజన కొన్సిలును ఏర్పాటు చేయవలసిందనీ, సరిహద్దులను నిర్ణయించడానికి కమిటీని నియమించడములో సూచనలు చెయ్యవలసిందనీ మద్రాసు ప్రభుత్వాన్ని అడిగారు.

మద్రాసు మంత్రిమండలి 1949 డిసెంబరు 6 వ తేదిన సమావేశమై కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలు పరిశీలించి ఈ క్రింది నిర్ణయాలను తెలియపరచారు.

ఆంధ్రరాష్ట్రాన్ని 1950 జనవరి 26 తేదీ లోపల నిర్మాణం చెయ్యడం సాధ్యంకాదు. 1950 ఏప్రిల్ 1 తేది లోపల మాత్రం సాధ్యం అవుతుంది.

'ఆంధ్రరాష్ట్ర సరిహద్దులను నిర్ణయించడానికి ముగ్గురు సభ్యులు గల కమిటీని నియమింపవచ్చును. వారిలో ఒక సభ్యుడు హైకోర్టు జడ్జిగాని, రిటైరయిన హైకోర్టు జడ్జిగాని అయివుండాలి. ముగ్గురు సభ్యులు కూడా, మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందనివారై వుండాలి.'

తరువాత డిసెంబరు 7 వ తేదీన మద్రాసు మంత్రిమండలి మళ్ళీ సమావేశమై రాష్ట్రవిభజన ఏర్పాట్లను నిర్ణయించడానికి యీ క్రింది సభ్యులతో ఒక కొన్సిలును నియమించారు.

ప్రధాని పి. ఎస్. కుమారస్వామిరాజా (అధ్యక్షులు) పబ్లిక్ వర్క్సుమంత్రి ఎం. భక్తవత్సలం, విద్యామంత్రి కె. మాధవమీనన్, టి. టి. కృష్ణమాచారి. ఆర్థిక మంత్రి గోపాలరెడ్డి; మధ్యనిషేధ మంత్రి నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం, కళా వెంకట్రావు.

ఈ కమిటి తన నివేదికను 1950 జనవరి 3వ తేదిన మంత్రిమండలికి సమర్పించారు. కమిటి నివేదికపట్ల, కమిటి సభ్యులంతా, ఒక్క టంగుటూరి ప్రకాశంగారు తప్ప, ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రకాశంగారు ప్రత్యేకాభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

మళ్ళీ 1951 ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో ఆంధ్రరాష్ట్రోద్యమం విజృంభణ పొందింది. ఆంధ్రరాష్ట్ర సంపాదనకు, ప్రభుత్వ దృష్టిని పూర్తిగా యీ ఉద్యమంపై తీర్పడానికి శ్రీ స్వామి సీతారాంగారు (పూర్వాశ్రమంలో వీరిపేరు గొల్లపూడి సీతారామశాస్త్రి) 1951 ఆగస్టు 15 న ఉపవాసదీక్ష ప్రారంభించారు. వారితో శ్రీ సంపత్కుమార్, ఆర్. కె. రామలింగారెడ్డి, జరుగుల మద్దులేటి, నేతి చలపతి, తుమ్మల బసవయ్య, శ్రీమతి దుర్గాంబగార్లుకూడా ఉన్నారు.

ఈ దీక్షతో ఆంధ్రదేశం అంతా నిద్రనుండి మేల్కొని తన గతిని గురించి ఆలోచించింది. దేశమంతా అలజడి జరిగింది.

ఆంధ్ర, తమిళ, కర్నాటక ప్రదేశ కాంగ్రెసులూ, మద్రాసు ప్రభుత్వమూ, జె. వి. పి. నివేదికను ఆమోదిస్తూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అంగీకరిస్తే, భారత ప్రభుత్వం తదనుకూల చర్య తీసుకుంటుందని ప్రధానమంత్రి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ కాంగ్రెసు సెప్టెంబరు 14 వ తేదిన నెల్లూరులో సమావేశమై, జె. వి. పి. నివేదిక ప్రకారము ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి వెంటనే చర్య తీసుకోవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని చేసింది.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాన మంత్రి నెహ్రూగార్లు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సుముఖులుగా వున్నారని, తదనుకూల చర్య వీలయినంత శీఘ్రకాలములో ప్రారంభింపబడుతుందనీ ఆచార్య వినోబా భావే తెలియపరచగా, సెప్టెంబరు 20 వ తేదీన స్వామి సీతారాం, తక్కిన దీక్షాపరులు తమ నిరశనదీక్ష విరమించారు.

కాని, తరువాత మళ్ళీ ప్రభుత్వము ఈ విషయంలో ఏమీ చర్య తీసుకోలేదు. ఇంతలో దేశమంతటా ఎన్నికలు జరగడం కొత్త మంత్రివర్గాలు ఏర్పడడం జరిగింది. ఎంతకాలం అయినా, ఈ విషయంలో ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోనందున, స్వామి సీతారాం 1952 జూన్ నెలలో భీమవరంలో సత్యాగ్రహం ప్రారంభించారు. తరువాత సెక్రటేరియట్ ఎదుట శ్రీ తవనంపల్లి అమృతరావు ఆంధ్రరాష్ట్రం కొరకు సత్యాగ్రహము చేశారు.

1952 అక్టోబరు 19 వ తేదిన గాంధీజీ ఆప్త అనుయాయులలో ఒకరూ, నెల్లూరుజిల్లా వాస్తవ్యులూ అయిన శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ, మద్రాసులో, ఆమరణ ప్రాయోపవేశం ప్రారంభించి, 58 రోజుల దీక్ష ఫలితంగా, డిసెంబరు 15 తేదీ రాత్రి 11_27 నిమిషములకు పరమపదం చెందారు. మరునాడు మొదలు నాలుగు రోజులు, ఆంధ్రదేశమంతటా బ్రహ్మాండమయిన ఉద్రేకంతో ప్రజలు రైళ్ళను ఆపుట, కొల్లగొట్టుట మొదలయిన చర్యలు జరిపారు. నెల్లూరు, తాడేపల్లిగూడెం, అనకాపల్లి, వాలేరులలో పోలీసు కాల్పులు జరగడం కొంతమంది చనిపోవడంకూడా సంభవించింది.

1952 డిసెంబరు 19 వ తేదీన పార్లమెంటు ఉభయ సభలలో ప్రధానమంత్రి ఒక ప్రకటనచేస్తూ, మద్రాసు రాష్ట్రంలోని నిర్వివాద తెలుగు ప్రాంతాలతో, చెన్నపట్టణం మినహాగా వీలయినంత త్వరలో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయబడుతుందనీ, ఈ ఏర్పాటుకు అవసరమైన చర్యలను సూచించడానికి రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె. ఎన్. వాంచూ నియమించబడినారని తెలియచేశారు.

రాష్ట్రనిర్మాణ సందర్భంలో పరిష్కరించవలసిన ఆర్థికాది విషయములనుగురించి పరిశీలన జరపడానికి, జస్టిస్ వాంచూ 1953 జనవరి 7 వ తేదిన మద్రాసు వచ్చారు. జనవరి 20 నుంచి 26 వరకు ఆంధ్ర జిల్లాలలో పర్యటన చేశారు. దాదాపు 2,000 మహజర్లను స్వీకరించారు. ఇండియాప్రభుత్వానికి పంపవలసిన రిపోర్టులు పూర్తిచేసుకొని, ఫిబ్రవరి 5 వ తేదిన మద్రాసునుంచి బయలుదేరి 7 వ తేదిన ఢిల్లీ చేరి, ఆనాడే ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించారు.

1958 మార్చి 17 వ తేదిన, మద్రాసు అసెంబ్లీలోని ఆంధ్ర కాంగ్రెసు సభ్యులు తమ నాయకుడుగా శ్రీ నీలం సంజీవరెడ్డిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి, 1953 మార్చి 16 వ తేదిన పార్లమెంటులో ప్రధానమంత్రి యీ క్రింది ప్రకటన చేశారు.

ఆంధ్రరాష్ట్రము 1953 అక్టోబరు 1 వ తేదిన ఏర్పాటు చేయ బడుతుంది.

రాష్ట్ర రాజధాని రాష్ట్ర సరిహద్దులలోనే ఉంటుంది. రాజధానిని ఎక్కడ పెట్టుకునేది, ఆంధ్ర శాసనసభ్యులే నిర్ణయించుకుంటారు. రాష్ట్ర శాసనసభ, హైకోర్టును ఎక్కడ పెట్టేది నిర్ణయించేవరకు మదరాసు హైకోర్టే ఆంధ్రరాష్ట్రానికికూడా హైకోర్టుగా పనిచేస్తుంది.

ఆంధ్రరాష్ట్రానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ వుండదు. ప్రస్తుతము మద్రాసు అసెంబ్లీలోని ఆంధ్రజిల్లాల సభ్యులతో ఆంధ్రరాష్ట్ర లెజి స్లేటివ్ అసెంబ్లి ఏర్పడుతుంది.

ఆంధ్రరాష్ట్రం యీ క్రింది ప్రాంతాలతో ఏర్పడుతుంది. శ్రీకా కుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పడమటి గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలు, బళ్లారి జిల్లాలో ఆదోని, ఆలూరు, రాయదుర్గ తాలూకాలు.

బళ్లారి జిల్లాలోని సిరిగుప్ప, హోసపేట, పొందూరు, హర్పన హళ్ళి, హడగళి, కుడ్లిగి, తాలూకాలు మైసూరు రాష్ట్రంలో కలిపివేయ బడుతవి. బళ్లారి తాలూకా విషయం తరువాత నిర్ణయింపబడుతుంది.

ఆంధ్రరాష్ట్ర రాజధానిని ఎక్కడ పెట్టుకునేది జూలై 1 వ తేది లోపల ఆంధ్ర శాసనసభ్యులు నిర్ణయించి కేంద్ర ప్రభుత్వానికి తెలియ పరచాలి.

బళ్లారి తాలూకా భవిష్యత్తును గురించి ప్రభుత్వానికి సలహా యివ్వటాని హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తి శ్రీ లక్ష్మీశంకర్ మిశ్రాను కేంద్రప్రభుత్వం నియమించింది. ఆయన బళ్లారిలో విచారణ

జిల్లాను మైసూరు రాష్ట్రంలో కలిపి వెయ్యాలని సలహా యిచ్చారు. ఆ సలహాను 1953 మే 20 వ తేదిన కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానిని ఎక్కడ పెట్టాలనే విషయాన్ని నిర్ణయించడానికి, మద్రాసు శాసనసభలో ఆంధ్ర సభ్యుల సమావేశం 1953 జూన్ 1 నుంచి 5 వరకూ జరిగింది. ఈ సభకు శ్రీ టంగుటూరి ప్రకాశం అధ్యక్షత వహించారు. రాజధానిని కర్నూలులో పెట్టాలనే తీర్మానం ఈ సమావేశంలో నెగ్గింది. గుంటూరు - విజయవాడలో పెట్టాలనే తీర్మానం, విజయవాడలో పెట్టాలనే తీర్మానం ఓడిపోయినవి.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణపు చట్టపు ముసాయిదాపై మద్రాసురాష్ట్రం అసెంబ్లీ చర్చ 1953 జూలై 14 న ప్రారంభమైంది. జూలై 27 న పూర్తి అయింది. లెజిస్లేటివ్ కౌన్సిలులో చర్చ జూలై 28 తేదిన పూర్తి అయింది.

ఈ బిల్లు పార్లమెంటు లోక్‌సభలో 1953 ఆగస్టు 10 వ తేదీన ప్రవేశపెట్టబడింది. సెప్టెంబరు 12 న ప్యాసయింది.

రాజ్య సభలో ఆగస్టు 31 తేదిని ప్రవేశపెట్టబడింది. సెప్టెంబరు 12 న ప్యాసయింది.

బిల్లుకు రాష్ట్రపతి అంగీకారం, సెప్టెంబరు 14 న ఇవ్వబడినది.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణపు ఏర్పాటులతో, ఆంధ్రరాష్ట్రం తరఫున మద్రాసు రాష్ట్రంనుంచి ఉద్యోగుల పంపిణీ మొదలయిన కార్యాలను నెరవేర్చడానికి స్పెషల్ ఆఫీసరుగా శ్రీ చందులాల్ మాధవలాల్ త్రివేది నియమించబడ్డారు. వీరు 1953 ఆగస్టు 6 వ తేదీన మద్రాసుకు వచ్చారు. వీరికి సలహాదార్లుగా పని చెయ్యటానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ గౌతు లచ్చన్నగార్లు నియమింపబడినారు. వీరి సలహాలతో, రాష్ట్ర విభజనలో ఆంధ్రరాష్ట్రపు వంతు పరపక్కములను జరిపించుటలో 1953 సెప్టెంబరు 20 వరకు త్రివేది విమగ్నులై వున్నారు. అక్టోబరు 1 నుంచి ఆంధ్రరాష్ట్రం అవతరించింది.

రాష్ట్రపాలనకు, తాత్కాలిక రాజధాని కర్నూలులో, భారత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు. ప్రథమ గవర్నరుగా శ్రీ త్రివేది నియమింపబడినారు.

ఆంధ్రరాష్ట్ర హైకోర్టును తాత్కాలికంగా గుంటూరులో స్థాపించాలనే ప్రతిపాదన రాష్ట్ర శాసనసభలో 1954 మార్చి 1 వ తేదిన ఆమోదింపబడింది. ఆ తీర్మానానికి అనుకూలంగా 67 మంది, ప్రతికూలంగా 66 మంది ఓటు చేశారు.

ఎన్నికలు 1955 ఫిబ్రవరి 21 తేదిన ఆరంభమై 27 వ తేదితో ముగిసినవి. కాంగ్రెసువారు అధిక సంఖ్యలో గెలిచారు. కాంగ్రెసు పార్టి నాయకుడుగా 1955 మార్చి 28 తేదిన, బెజవాడ గోపాలరెడ్డిగారు ఎన్నుకోబడినారు. 1955 మార్చి 28 వ తేదిన, గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా మొత్తం ఎనిమిదిమంది మంత్రులతో మంత్రి మండలి ఏర్పాటు చేయబడినది. ఆ ఎనిమిది మంత్రులలో, నీరుకొండ రామారావు పదవి స్వీకరించిన రెండు నెలల లోపునే మరణించారు. ఆ స్థానంలో వ్యవసాయ మంత్రిగా, కందుల ఓబులరెడ్డిగారు 1956 మార్చి 15 వ తేదిన నియమింపబడినారు.

తరువాత 1956 నవంబర్ 1 తేదిన భారతదేశంలోని రాష్ట్రాల పునర్నిర్మాణంతోపాటు ఆంధ్రరాష్ట్రం కూడా అంతకుపూర్వము హైదరాబాద్ రాష్ట్రములోవున్న తెలుగు ప్రాంతాల కలయికతో విశాలమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడింది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని కాంగ్రెసుపార్టి సభ్యులు శ్రీ నీలం సంజీవరెడ్డిని నాయకుడుగా ఎన్నుకున్నందున, రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంజీవరెడ్డి నియమింపబడినారు.

శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన మంత్రిమండలి 1956 నవంబర్ 1 నుంచి 1960 జనవరి 10 తేదివరకు పరిపాలన జరిగింది. 1960 కాంగ్రెసు మహాసభ అధ్యక్షుడుగా ఎన్నుకోబడినందున, శ్రీ సంజీవరెడ్డి తమ ముఖ్యమంత్రి పదవికి 1960 జనవరి 10 తేదీన రాజీనామా ఇచ్చారు. అనాడే శ్రీదామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

చేశారు. వీరి అధ్వర్యాన ఏర్పడిన మంత్రిమండలిలో తక్కిన మంత్రులూ 1960 జనవరి 11 న ప్రమాణస్వీకారం చేశారు.

1962 లో జరిగిన ఎన్నికల తరువాత శ్రీ సంజీవరెడ్డి ముఖ్య మంత్రిగా కొత్త మంత్రిమండలి ఏర్పడింది.

1964 ఫిబ్రవరి 23 న శ్రీ సంజీవరెడ్డి, తమ ముఖ్యమంత్రిత్వానికి రాజీనామా ఇచ్చారు. ఫిబ్రవరి 25 న శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్య మంత్రిగా కొత్త మంత్రిమండలి పాతమంత్రు లందరితోనూ, ఏర్పాటు చేయబడింది.

1967 లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టికే మెజారిటి వచ్చినందున, ఆ పార్టి నాయకుడు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారే మంత్రిమండలిని ఏర్పాటు చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుంటే, తెలంగాణా సమస్య పరిష్కారం కాదనే వాదన ప్రబలంగా, 1971 సెప్టెంబర్ 15 న శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా ఇచ్చారు. వీరి రాజీనామాతో వీరి మంత్రిమండలికూడా పదవినుంచి తొలగింది. డిసెంబర్ 25 న శ్రీ పి. వి. నరసింహారావు కొత్త మంత్రిమండలిని ఏర్పాటు చేశారు.

1972 మార్చిలో శాసనసభకు ఎన్నికలు జరిగినవి. ఆ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ ఎక్కువ స్థానాలను గెలుచుకున్నది. ఆ పార్టి నాయకుడుగా మళ్ళీ పి. వి. నరసింహారావు ఎన్నుకోబడినారు. వీరి అధ్వర్యాన కొత్త మంత్రిమండలి మార్చి 22 న ఏర్పాటు చేయబడింది.

ఈ మంత్రిమండలిలో పదిమంది మంత్రులు 1973 డిసెంబర్‌లో, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని కోరుతూ రాజీనామా ఇచ్చారు. 1973 జనవరి 11 న ఎనిమిది మంది కొత్త మంత్రులు నియమింపబడినారు. కాని, రాష్ట్రంలోని అలజడులవల్ల, 18 తేదిన రాష్ట్రపతి పాలన అమలు జరుపబడింది.

తిరిగి తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల అభివృద్ధి విషయంలో కేంద్రప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లను చేసిన అనంతరం, శ్రీ జలగం వెంగళరావుగారి నాయకత్వాన 1973 డిసెంబర్‌లో మంత్రిమండలి ఏర్పాటు చేయబడింది.

1978 ఫిబ్రవరి 25 తేదిన రాష్ట్రమంతటా ఎన్నికలు జరిగినవి. ఎన్నికలలో ఇందిర కాంగ్రెసుకు మెజారిటీ లభించినందున, ఆ పార్టీ నాయకుడూ డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా 1978 మార్చి 6 న నియమించబడినారు. వీరి ఆధ్వర్యాన కొత్త మంత్రిమండలి, 33 మంది మంత్రులతోను, ఆరుగురు పార్లమెంటరీ సెక్రటరీలతోను 1978 మార్చి 10 న ప్రమాణస్వీకారం చేసింది.

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్లు

1953 అక్టోబరు 1 నుంచి 1957 జూలై : చందూలాల్ మాధవలాల్ త్రివేది.

1957 జూలై నుంచి 1962 సెప్టెంబరు 6 : భీమసేన్ సచర్.

1962 సెప్టెంబరు 7 నుంచి 1964 మే 3 : ఎస్. ఎం. శ్రీనగేష్.

1964 మే 4 నుంచి 1968 ఏప్రిల్ 10 : పట్టం ఎ. తానుపిళ్లై.

1968 ఏప్రిల్ 11 నుంచి 1975 : ఖందూభాయ్ కె. దేశాయ్.

1975 జనవరి 24 నుంచి 1976 జన 9 : ఎస్. ఓబుల రెడ్డి (ఆక్టింగ్)

1976 జనవరి 10 నుంచి 1976 జూన్ 15 : మోహన్ లాల్ సుఖాడియా.

1976 జూన్ 16 నుంచి 1977 ఫిబ్రవరి 16 : ఆర్. డి. భండారె.

1977 ఫిబ్రవరి 16 నుంచి 1977 మే 4 : బి. జె. దివాన్ (ఆక్టింగ్)

1977 మే 5 నుంచి 1978 ఆగస్టు 13 : శ్రీమతి శారద ముఖర్జి.

1978 ఆగస్టు 14 నుంచి : కె. సి. అబ్రహాం.

ముఖ్య మంత్రులు

1953 అక్టోబరు 1 నుంచి 1954 నవంబర్ 15 : టంగుటూరి ప్రకాశం.

1954 నవంబరు 15 నుంచి 1955 మార్చి 27 : రాష్ట్రపతిపాలన.

1955 మార్చి 28 నుంచి 1956 అక్టోబరు 31 : బెజవాడ గోపాల రెడ్డి.

1956 నవంబర్ 1 నుంచి 1960 జనవరి 10 : నీలం సంజీవరెడ్డి.

1960 జనవరి 10 నుంచి 1962 మార్చి 11: దామోదరం సంజీవయ్య.

1962 మార్చి 12 నుంచి 1964 ఫిబ్రవరి 28: నీలం సంజీవరెడ్డి.

1964 ఫిబ్రవరి 29 నుంచి 1971 సెప్టెంబర్ 24: కాసు బ్రహ్మానంద రెడ్డి.

1971 సెప్టెంబర్ 25 నుంచి 1973 జనవరి 18: పి. వి. నరసింహారావు.

1973 జనవరి 18 నుంచి 1973 డిసెంబరు 9: రాష్ట్రపతి పాలన.

1973 డిసెంబర్ 10 నుంచి 1978 మార్చి 5 వరకు: జలగం వెంగళరావు.

1978 మార్చి 6 నుంచి: డాక్టర్ మర్రి చెన్నారెడ్డి.

ఆంధ్ర చరిత్రలో కొన్ని ఘట్టాలు

నిజాం నవాబుల పరిపాలన 1724.

గుంటూరు మినహా కోస్తా జిల్లాలను ఇంగ్లీషువారికి శాశ్వతంగా నిజాము నవాబు కౌలుకు ఇచ్చింది, 1776.

గుంటూరు జిల్లానుకూడా ఇంగ్లీషువారికి నిజాం నవాబు యిచ్చింది, 1788.

కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం జిలాలను ఇంగ్లీషువారికి నిజాము నవాబు దత్తం చేసినది, 1800.

ఆర్కాటు నవాబు చెల్లూరు జిల్లాను ఇంగ్లీషువారికి దానము చేసింది, 1801.

నిజాము నవాబుకు రు. $116\frac{1}{2}$ లక్షలు యిచ్చి ఉత్తర సర్కార్లపై హక్కులను ఇంగ్లీషువారు కొన్నది 1823.

తొలి తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు ప్రకటన 1835.

గోదావరి ఆనకట్ట నిర్మాణం 1851.

కృష్ణ ఆనకట్ట నిర్మాణం 1855.

బందరులో ఆంధ్ర మహాసభ 1908.

ఉస్మానియా యూనివర్సిటీ స్థాపన 1926.
భోగిపేటలో తెలంగాణా ఆంధ్ర మహాసభ 1930.
హైదరాబాదులో పోలీసు చర్య 1948,
హైదరాబాదులో తొలి ప్రజా మంత్రివర్గం 1952.
అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు - నిర్యాణం 1952.
ఆంధ్ర రాష్ట్రావతరణం 1953.
శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ స్థాపన 1954.
విశాలాంధ్రావతరణం 1956 నవంబరు 1.

ఆంధ్రప్రదేశ్ వివరాలు

ఆంధ్రప్రదేశ్ ఉత్తరాన ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాష్ట్రాలతోను, పశ్చిమాన మహారాష్ట్రంతోను, దక్షిణాన తమిళనాడు కర్నాటక రాష్ట్రంతోను ఎల్లలు కలిగివున్నది. తూర్పున సముద్రమే యీ రాష్ట్రానికి ఎల్ల. ఆంధ్రప్రదేశ్ సముద్రతీరం 540 మైళ్ళ పొడవు.

రాష్ట్రం వైశాల్యం 2,76,754 చదరపు కిలోమీటర్లు - జనాభా 4,35,02,708; పురుషులు 2,20,08,663; స్త్రీలు 2,14,94,045.

రాష్ట్రంలోని పర్వతశ్రేణిలో ఎత్తయినది శ్రీకాకుళం జిలాలోని మహేంద్రగిరి. ఈ పర్వతపు ఎత్తు 4,920 అడుగులు: పాలకొండలు 4,000 అడుగుల ఎత్తు.

మార్చినుంచి మే అంతంవరకు ఎండకాలము, జూన్ నుంచి అక్టోబరువరకు వానకాలము. నవంబరునుంచి ఫిబ్రవరివరకు చలికాలము, ఈ రాష్ట్రంలోని శీతోష్ణ పరిస్థితులు. ఎండకాలములో కృష్ణా, గుంటూరు, ఖమ్మంమెట్టు జిల్లాలలోని వేడిమి చాలా అధికం. మే నెలలో అక్కడ వేడిమి 120 డిగ్రీలవరకు వుంటుంది.

పర్వతశ్రేణి; అడవులు

ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తరభాగాన మహేంద్రగిరి పర్వతం, పాలకొండలు, సింహాచల పర్వతాలు ఉన్నాయి. గోదావరి తీరాన భద్రాచలం, పాపికొండలు, కృష్ణానది తీరాన నందికొండ, శ్రీశైల పర్వతం

ఉన్నాయి. రాష్ట్రం దక్షిణప్రాంతంలో తిరుపతి కొండలు, పశ్చిమాన సహ్యాద్రి పర్వతాలు ఉన్నాయి.

ఈ పర్వత శ్రేణులలోను, నదీతీర ప్రాంతాలలోను, ఉత్తరాన శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలోను, గోదావరి జిల్లా, చిత్తూరు, కర్నూలు, వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం మొదలైన జిల్లాలలోను దట్టమైన అడవులు ఉన్నాయి.

నదులు

గోదావరి, కృష్ణ, తుంగభద్ర, పెన్న నదులుకాక; ప్రాణహిత మంజీర, మునేరు, దిండి, మత్కల్, మూసి, పాలేరు, బాహుద, వంశధార, చంపావతి, గోస్తని, శారద, ఏలేరు, తాండవ, సువర్ణముఖి నదులు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా చెప్పదగినవి.

జనాభా

ఆంధ్రప్రదేశ్‌లో 1971 జనాభా లెక్కలనుబట్టి, మొత్తం 4,35,02,708 మంది ప్రజలు నివసిస్తున్నట్లు తెలిసింది. వీరిలో పురుషులు, 2,20,08,668, స్త్రీలు 2,14,94,045. స్త్రీలకంటే 5,14,618 మంది ఎక్కువ పురుషులు, జనాభా మొత్తంలో పురుషులు వెయ్యిమంది అయితే స్త్రీలు 977 మంది మాత్రమే ఉన్నారు.

పెరుగుదల

ఆంధ్రరాష్ట్రపు జనాభా 1991 నుంచి 1971 నాటికి నూటికి 20·9 వంతులు పెరిగింది.

1901 నుంచి ఇప్పటివరకు ప్రతి పదేళ్ళకూ ఆంధ్ర రాష్ట్రపు జనాభా ఎంత వున్నదీ యీ క్రింది అంకెలవల్ల తెలుస్తుంది.

సంవత్సరం :	జనాభా	సంవత్సరం :	జనాభా
1901 :	1,90,65,921	1941 :	2,72,89,340
1911 :	2,14,47,412	1951 :	3,11,15,259
1921 :	2,14,20,448	1961 :	3,59,83,447
1931 :	2,42,03,573	1971 :	4,35,02,708

రాష్ట్రపు వైశాల్యాన్నిబట్టి 1971 లో ప్రతి చదరపు కి. మీట రుకు సగటున 157 మంది జనులు నివసిస్తున్నట్లు తేలింది.

స్త్రీలు, పురుషులు

రాష్ట్రంలోని జనాభాలో పురుషుల సంఖ్య ఎక్కువ; స్త్రీల సంఖ్య తక్కువ. పురుషులకంటె స్త్రీలు, 5,14,618 మంది తక్కువ. శ్రీకాకుళం జిల్లా తప్ప తక్కిన అన్ని జిల్లాలలోనూ పురుషుల సంఖ్య ఎక్కువే. శ్రీకాకుళం జిలాలో మాత్రం పురుషులకంటె స్త్రీలు 31,821 మంది ఎక్కువ.

మతములవారిగా

రాష్ట్రంలోని జనాభాలో ముఖ్యమతములకు చెందినవారి వివరములు ఈ క్రింద ఇవ్వబడినవి.

మతము :	1961 లో :	1971 లో :
హిందువులు :	3,18,13,944	3,81,19,279
ముస్లిములు :	27,15.021	35,20,166
క్రైస్తవులు :	14,28,729	18,23,436
సిక్కులు :	8,568	12,591
బౌద్ధులు :	6,753	10,035
జైనులు :	9,012	16,108

రాష్ట్ర జనాభాలో నూటికి 87·63 వంతులు హిందువులు, 8·09 వంతులు ముస్లిములు, 4·19 క్రైస్తవులు.

షెడ్యూల్డు కులాలు, జాతులు

1971 లో రాష్ట్రంలోని జనాభా 4,35,02,708 మంది ప్రజల లోనూ, 57,74,548 మంది షెడ్యూల్డు కులాలకూ 16,57,657 మంది షెడ్యూల్డు జాతులకు చెందినవారు.

రాష్ట్ర జనాభాలో నూటికి 13·27 మంది అంటే మొత్తం జనాభాలో దాదాపు ఏడవవంతు మంది షెడ్యూల్డు కులాలకు చెందినవారు. నూటికి 3·81 మంది మొత్తం జనాభాలో దాదాపు 30 వంతు మంది షెడ్యూల్డు జాతులకు చెందినవారు.

గ్రామీణ ప్రజలు

రాష్ట్ర జనాభాలో 3,51,00,181 మంది ప్రజలు గ్రామాలలోనూ, 84,02,527 మంది పట్టణాలలోను నివసిస్తున్నారు. అంటే రాష్ట్రం జనాభాలో నూటికి 19·31 మంది పట్టణాలలోవుంటే, నూటికి 80·69 మంది గ్రామాలలో నివసిస్తున్నారు. పట్టణాలలో జీవిస్తున్నవారికంటే గ్రామీణుల సంఖ్య నాలుగురెట్లకు పైన.

కృషి జీవులు

1974 లో ఆంధ్రప్రదేశ్ జనాభాలో 1,80,05,999 మంది (1,28,12,485 మంది పురుషులు, 51,93,514 మంది స్త్రీలు) ఏదో ఒక పరిశ్రమలో పనిచేస్తూ జీవిస్తున్నారు. వారి వివరాలు ఇవి:

వృత్తి:	మొత్తం	పురుషులు	స్త్రీలు
వ్యవసాయదారులు:	57,94,701	47,85,487	10,09,214
వ్యవసాయకూలీలు:	68,28,685	35,52,845	32, 5,840
ఇతర కార్మికులు:	53,82,613	44,68,153	9,14,460

విద్యావంతులు

1971 లో రాష్ట్ర ప్రజలలో 1,06,89,663 మంది మాత్రమే విద్యావంతులు, అంటే ప్రతి పదికేల మందిలోను 2,457 మంది మాత్రమే చదువుకున్నవారు. నూటికి 24·5 మంది అన్నమాట. ఈ లెక్కన రాష్ట్రంలోని ప్రజలలో నాల్గవ వంతు మాత్రమే విద్యావంతులు. పురుషులలో మొత్తం 73,03,297 మంది, అంటే వెయ్యికి 331 మంది విద్యావంతులు, స్త్రీలలో మొత్తం 33,86,368 మంది, అంటే వెయ్యికి 157 మంది విద్యావంతులు.

జిల్లాల జనాభా
(1971 లో)

అనంతపురం:	21,15,321	నిజామాబాద్:	13,13,268
ఆదిలాబాద్:	12,88,348	నెల్లూరు:	16,09,617
కడప:	15,77,267	పడమటి గోదావరి:	23,74,306

కరీం నగర్ :	19,63,928	ప్రకాశం :	19,19,995
కర్నూలు :	19,82,090	మహబూబ్ నగర్ :	19,32,082
కృష్ణ :	24,93,574	మెదక్ :	14.67,944
ఖమ్మం :	13,69,892	వరంగల్ :	18,70,933
గుంటూరు :	28,44,488	విశాఖపట్టణం :	28,05.366
చిత్తూరు :	22,85,536	శ్రీకాకుళం :	25,89,491
తూర్పుగోదావరి :	30,87,262	హైదరాబాద్ :	27,91,762
వల్లగొండ :	18,19,738.		

జిల్లా లన్నిటిలోకి ఎక్కువ జనాభా గలది, తూర్పు గోదావరి. తక్కువ జనాభా గలది, ఆదిలాబాద్.

పట్టణాలు, గ్రామాలు

పదిలక్షలకన్న ఎక్కువ జనాభాగల పట్టణం, ఆంధ్రప్రదేశ్ లో ఒకటే వున్నది. అది హైదరాబాద్ (సికిందరాబాద్ కలసి) నగరం.

తరువాత, నాలుగు లక్షలలోపు లక్షపైన జనాభాగల నగరాలు పన్నెండు వున్నాయి. అవి: విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం, వరంగల్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, నెల్లూరు, బందరు, కర్నూలు, నిజామాబాద్, తెనాలి.

లక్షకులోపు 50,000 కు పైన జనాభా గల పట్టణాలు 17 వున్నాయి. అవి: విజయనగరం, ఆదోని, కొత్తగూడెం, అనంతపురం, ప్రొద్దుటూరు, కడప, గుంటకల్, తిరుపతి, భీమవరం, నంద్యాల, చిత్తూరు, గుడివాడ, అనకాపల్లి, ఖమ్మం, చీరాల, ఒంగోలు, మహబూబ్ నగర్.

50,000 లోపు 20,000 పైన జనాభాగల బస్తీలు 59 వున్నాయి.
20,000 లోపు పదివేలపైన జనాభాగల బస్తీలు 76 వున్నాయి.
పదివేల లోపు 5,000 పైన జనాభాగల బస్తీలు 38 వున్నాయి.
పైన చెప్పిన బస్తీలు, పట్టణాలు, నగరాలన్నిటి సంఖ్య 224.
వీటన్నిటిలోనూ నివసిస్తున్న ప్రజల సంఖ్య 84,02,527.

ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాల సంఖ్య 27,221. వీటిలో నివసిస్తున్న ప్రజల సంఖ్య 3,51,00,181.

రాష్ట్రంలో ముఖ్యనగరాల జనాభా
(1971)

హైదరాబాద్ :	17,96,339	కరీం నగర్ :	48,918
విశాఖపట్టణం :	3,52,504	శ్రీకాకుళం :	45,179
విజయవాడ :	3,17,258	తాడేపల్లి గూడెం :	43,610
గుంటూరు :	2,69,991	నరసారావు పేట :	43,467
వరంగల్ :	2,07,520	హిందుపూర్ :	42,959
రాజమండ్రి :	1,65,912	బాపట్ల :	41,947
కాకినాడ :	1,64,200	చిలకలూరి పేట :	41,543
కర్నూలు :	1,36,710	బోధన్ :	37,589
నెల్లూరు :	1,33,590	మదనపల్లి :	36,458
ఏలూరు :	1,27,023	పాలకొల్లు :	36,196
నిజామాబాద్ :	1,15,640	నరసాపూర్ :	36,147
మచిలీపట్టణం :	1,12,612	కాళహస్తి :	34,735
తెనాలి :	1,02,937	సామర్లకోట :	34,607
విజయనగరం :	86,608	తణుకు :	34,197
ఆదోని :	85,311	కదిరి :	33,810
అనంతపురం :	80,069	గూడూరు :	33,778
కొత్తగూడెం :	75,542	నల్లగొండ :	33,126
ప్రొద్దుటూరు :	70,822	మంగళగిరి :	32,850
గుంటకల్ :	66,320	తాడిపత్రి :	31,618
కడప :	66,195	పొన్నూరు :	31,463
తిరుపతి :	65,843	పిఠాపురం :	31,391
భీమవరం :	63,762	సాలూరు :	30,929
నంద్యాల :	63,193	జగిత్యాల :	30,900
చిత్తూరు :	63,035	ధర్మవరం :	30,876
గుడివాడ :	61,068	బొబ్బిలి :	30,649
అనకాపల్లి :	57,273	అమలాపురం :	30,518
ఖమ్మం :	56,919	ఆదిలాబాద్ :	30,36

చీరాల :	54,487	బెల్లంపల్లి :	30, 90
ఒంగోలు :	53.330	ఎమ్మిగనూరు :	30,265
మహబూబ్ నగర్ :	51,756	పార్వతీపురం :	30,025

జిల్లాల విస్తీర్ణం చ. కిలోమీటర్లు.

అనంతపురం :	19,125	నిజమాబాదు :	7,969
ఆదిలాబాద్ :	16,133	నెల్లూరు :	13,058
కడప :	15,356	పడమటి గోదావరి :	7,780
కరీం నగర్ :	11,824	ప్రకాశం :	17,620
కర్నూలు :	18,799	మహబూబ్ నగర్ :	18,419
కృష్ణ :	8.734	మెదక్ :	9,685
ఖమ్మం :	15,866	వరంగల్ :	12,875
గుంటూరు :	11,377	విశాఖపట్టణం :	13,739
చిత్తూరు :	15,763	శ్రీకాకుళం :	9,743
తూర్పు గోదావరి :	10,940	హైదరాబాదు :	7,707
నల్లగొండ :	14,242.		

జిల్లా లన్నిటిలోను ఎక్కువ వైశాల్యం గలది అనంతపురం, తక్కువ వైశాల్యం గలది హైదరాబాద్,

విద్య

ఆంధ్రప్రదేశ్ లోని విద్యాసంస్థల వివరాలు ఇవి. (1976) లో:

విశ్వకళాపరిషత్తులు 4, ఆంధ్ర విశ్వకళాపరిషత్, వాల్తేరు. ఉస్మానియా విశ్వకళాపరిషత్, హైదరాబాద్. శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్, తిరుపతి. వ్యవసాయ విశ్వకళాపరిషత్, రాజేంద్రనగర్, హైదరాబాద్.

కాలేజీలు మొత్తం, 1976 లో 637. వీనిలో ప్రత్యేకం స్త్రీల కొరకు ఏర్పాటయినవి 134.

మొత్తం 637 కాలేజీలలో 357 కాలేజీలు ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు, 245 కాలేజీలు ఉస్మానియా విశ్వకళాపరిషత్తుకు, 125 కాళ్

జీలు శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తుకు, 5 కాలేజీలు వ్యవసాయ విశ్వకళాపరిషత్తుకు అనుబంధములుగా వున్నవి.

కాలేజీలలో సాధారణ కాలేజీలు 537, వృత్తి విద్యల కాలేజీలు 110, ప్రాచ్యభాషల కాలేజీలు 51. ఇవి విశ్వకళాపరిషత్తులకు యీ క్రింది విధంగా అనుబంధములుగా వున్నవి.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు: మొత్త కాలేజీలు 357, సాధారణ కాలేజీలు 215, వృత్తి విద్యల కాలేజీలు 12, ప్రాచ్యభాషల కాలేజీలు 30.

ఉస్మానియా విశ్వకళాపరిషత్తు: మొత్తం కాలేజీలు 245. సాధారణ కాలేజీలు 219, వృత్తి విద్యల కాలేజీలు 23, ప్రాచ్య భాషల కాలేజీలు 7.

శ్రీ వేంకటేశ్వర విశ్వకళాపరిషత్తు: మొత్తం కాలేజీలు 125. సాధారణ కాలేజీలు 97, వృత్తి విద్యల కాలేజీలు 10, ప్రాచ్యభాషల కాలేజీలు 21.

వ్యవసాయ విశ్వకళాపరిషత్తు: మొత్తం కాలేజీలు 5. అన్నీ వృత్తి విద్యల కాలేజీలే.

సాధారణ కాలేజీలలో 2,67,468 విద్యార్థులు, వృత్తి విద్యల కాలేజీలలో 29,099 మంది, ప్రాచ్యభాషల కాలేజీలలో 5,819 మంది చదువుతున్నారు.

1976 లో ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 43,955 స్కూళ్లు ఉన్నవి. వానిలో ప్రైమరీ స్కూళ్లు 37,126, మిడిల్ స్కూళ్లు 3,931, హైస్కూళ్లు 3,372, ఇతర స్కూళ్లు 82.

మెడికల్ కాలేజీలు

రాష్ట్రంలో ప్రస్తుతం ఎనిమిది మెడికల్ కాలేజీలు వున్నాయి. అవి, ఆంధ్ర మెడికల్ కాలేజి (విశాఖపట్నం); గుంటూరు మెడికల్ కాలేజి, కర్నూల్ మెడికల్ కాలేజి; రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ; శ్రీ వేంకటేశ్వర మెడికల్ కాలేజి, తిరుపతి; కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్; ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్; గాంధి మెడికల్ కాలేజి, హైదరాబాద్..

ఈ కాలేజీ లన్నింటిలోను ఏడాదికి మొత్తం 900 మంది విద్యార్థులను చేర్చుకోవచ్చును.

ఇంజినీరింగు కాలేజీలు

రాష్ట్రంలోవున్న ఇంజనీరింగు కాలేజీలు 6; వాటిలో అనంతపూర్ కాకినాడలలో వున్న కాలేజీలు ప్రభుత్వ యాజమాన్యంలో వున్నాయి. వాల్తేరులో ఒకటి, తిరుపతిలో ఒకటి, హైదరాబాదులో ఒకటి యూనివర్సిటీల యాజమాన్యంలో వున్నాయి; వరంగల్లు కాలేజి కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో వుంది.

ఇవిగాక, 20 పాలీ టెక్నిక్ స్కూళ్లు వున్నాయి.

వ్యవసాయ కాలేజీలు

మన రాష్ట్రంలో రెండు వ్యవసాయ కళాశాలలు వున్నాయి. ఒకటి బాపట్లలోనూ, మరొకటి హైదరాబాదులోను.

ప్రాచ్యభాష కాలేజీలు

ఆంధ్రప్రదేశ్‌లో 58 ప్రాచ్యభాషా కాలేజీలు వున్నాయి.

సాహిత్య అకాడమీ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీని 1957 ఆగస్టు 7 వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం స్థాపించింది. దీనికి ప్రారంభోత్సవాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జరిపారు. ఈ అకాడమీ జనరల్ కౌన్సిలులో 60 మంది సభ్యులు వుంటారు. ఎగ్జిక్యూటివ్ కమిటీలో 15 మంది సభ్యులు వుంటారు.

సంగీత నాటక అకాడమీ

ఆంధ్రప్రదేశ్‌లో సంగీత, నాటక, సినిమా కళలను ప్రోత్సహించడానికి సంగీత, నాటక అకాడమీని రాష్ట్ర ప్రభుత్వం 1957 డిసెంబర్ 23 న స్థాపించింది.

లలితకళ అకాడమీ

ఆంధ్రప్రదేశ్ లో లలితకళ అకాడమీని స్థాపిస్తూ రాష్ట్రపతి ప్రభుత్వం 1961 మే 10 తేదిన ఉత్తరువులు జారీ చేసింది. ఈ అకాడమీ సభ్యులు మొత్తం 31.

ఆస్థాన కవి

శ్రీ దాశరథి (కృష్ణమాచార్య)

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

స్థాపన: 1926 ఏప్రిల్ - వాల్తేరు

ఛాన్సెలర్ : కె. సి. అబ్రహాం
వైస్ ఛాన్సెలర్ : ఎం. ఆర్. అప్పారావు
రిజిస్ట్రార్ : ఎం. గోపాలకృష్ణ రెడ్డి.

ఉస్మానియా విశ్వకళా పరిషత్తు

స్థాపన: 22 సెప్టెంబర్ 1918: హైదరాబాద్.

ఛాన్సెలర్ : కె. సి. అబ్రహాం
ప్రో - ఛాన్సెలర్ : మహమ్మద్ అహమ్మద్ అన్సారి
వైస్ ఛాన్సెలర్ : జి. రామిరెడ్డి.
రిజిస్ట్రార్ : బి. రామచంద్రారెడ్డి.

శ్రీ వేంకటేశ్వర విశ్వకళా పరిషత్తు

స్థాపన: 1954 జూలై 26, తిరుపతి

ఛాన్సెలర్ : కె. సి. అబ్రహాం
వైస్ - ఛాన్సెలర్ : డాక్టర్ కొత్త సచ్చిదానందమూర్తి
రిజిస్ట్రార్ : ఎం. జె. కేశవమూర్తి.

వ్యవసాయ విశ్వకళా పరిషత్తు

స్థాపన: 1964 మే 4, రాజేంద్రనగర్

ఛాన్సెలర్: కె. సి. అబ్రహాం

వైస్ - ఛాన్సిలర్ : డాక్టర్ సి. కృష్ణారావు
రిజిస్ట్రార్ : ఎస్. విఠల్ రావు.

నాగార్జున విశ్వకళా పరిషత్తు

స్థాపన : 1976 సెప్టెంబర్ 11, గుంటూరు
ఛాన్సిలర్ : కె. సి. అబ్రహాం
వైస్ - ఛాన్సిలర్ : డాక్టర్ వి. బుల్లెయ్య
రిజిస్ట్రార్ : కిలారు శ్రీమన్నారాయణ.

కాకతీయ విశ్వకళాపరిషత్తు

స్థాపన : 1976 నవంబర్ 28, వరంగల్
ఛాన్సిలర్ : కె. సి. అబ్రహాం
వైస్ - ఛాన్సిలర్ : కె. వెంకటరామయ్య
రిజిస్ట్రార్ : జి. మనోహరరావు.

ఆహార ధాన్యాల ఉత్పత్తి

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రం. బియ్యం, చెరకు, పొగాకు, తిలధాన్యములు, మిరపకాయలు, జీడిపప్పు, మామిడిపండ్లు, ఈ రాష్ట్రంలోని ప్రజల అవసరాలకు సరిపోగా, మిగులు పంట పండుతున్నవి. రాష్ట్రంలోని ముఖ్యపంట, వరి. నీటి వసతిగల భూమిలో నూటికి 76.4 వంతుల భూమిలో వరిపంట వండుతున్నది.

వ్యవసాయపు భూమి

1976

వివరణ	హెక్టార్లు
రాష్ట్రంలో మొత్తం భూమి :	2,74,40,049
దీనిలో అడవి :	63,60,488

పంటవేసిన భూమి:	1,29,57,975
నీటి సాగువున్న భూమి:	34,36,788
పచ్చిక బయళ్లు:	9,64,396
వ్యవసాయానికి రానిది:	22,44,709
వ్యవసాయానికి పనికివచ్చే బీడు:	9,55,138

పంటల వివరాలు

వరి:

సంవత్సరం:	పంటవేసిన భూమి: హెక్టారులు	పంట: (టన్నులు)
1971_72	30,40,832	47,17,113
1972_73	29,27,166	42,56,455
1973_74	33,78,312	55.83.257
1974_75	35,53,327	57,00,318
1975_76	38,94,499	64,51,259
1976_77	35,65,000	49,31,000

గోధుమ:

1971_72	21,106	10,785
1972_73	19,620	9,700
19 3_74	21,883	13,612
1974_75	25,213	18, 01
1975_76	26,339	21,458

జొన్న:

1971_72	25,31,637	11,39,508
1972_73	28,48,038	12,30,170
1973_74	27,43,348	12,90,778
1974_75	25,38,322	15,70,789
1975_76	23,95,184	10,19,708
1976_77	20,42,000	10,64,000

పప్పులు :		
1971_72	5,22,034	2,28,151
1972_73	5,05,943	1,79,806
1973_74	5,82,443	3,65,235
1974_75	5,77,776	3,07,993
1975_76	6,22,317	3,51,144
1976_77	5,63,000	3,51,000
పెసర్లు-జొన్న :		
1971_72	2,70,968	2,93,624
1972_73	2,87,185	2,92,418
1973_74	2,81,487	4,20,131
1974_75	2,96,666	4,84,351
1975_76	3,04,478	4,98,292
1976_77	2,94,000	3,01,000
రాగులు :		
1971_72	2,72,599	2,65,061
1972_73	2,39,053	2,20,892
1973_74	2,54,745	2,74,272
1974_75	2,89,399	3,18,209
1975_76	3,24,064	3,70,430
1976_77	3,25,000	3,07,000
శనగలు :		
1971_72	66,175	24,838
1972_73	69,657	18,513
1973_74	58,457	19,716
1974_75	68,208	27,604
1975_86	87,811	36,635
1976_77	77,000	34,000

కందులు :		
1971_72	1,86,244	42,314
1972_73	1,83,244	37,·92
1973_74	2,06.883	3·,702
1974_75	1,99,245	45,956
1975_76	2,16,222	43,785
19·6_77	1,82,000	24,000
మినుములు :		
1971_72	1,85,636	76,470
1972_73	1,8·,394	79,989
1973_74	2.16,762	84,836
1974_75	1,92,087	86,170
1975_76	1,88,010	83,556
1976_77	1,77,000	65,000
పెసలు :		
1971_72	4,61,204	1,32,865
1972_73	4,65.353	64.976
1973_74	4,95,725	1,38,444
1974_75	4,94,110	1,26,952
1975_76	4,83,679	1,39,200
1976_77	4,96,000	1,68,000
పెసర శెనగ :		
1971_72	16,47,067	13,10,715
1972_73	14,15,086	9,97.787
1973_74	13,87,479	13,75,640
1974_75	14,71,026	14,12,924
1975_76	13,30,482	11,19.366
1976_77	10,51,000	5,84,000

నువ్వులు :		
1971_72	2,66,920	38,579
1972_73	2,17,674	29,102
1973_74	2,44,035	39,464
1974_75	2,27,147	46,362
1975_76	1,36,052	26,404
1976_77	1,13,000	23,000
పొగాకు :		
1971_72	24,703	5,240
1972_73	19,244	2,772
1973_74	24,114	4,609
1974_75	11,601	2,603
1975_76	10,659	2,428
బొగ్గు :		
1971_72	3,16,759	56,278
1972_73	2,94,513	52,572
1973_74	3,93,294	1,21,097
1974_75	4,43,530	1,14,769
1975_76	2,09,663	21,381
1976_77	3,32,000	41,000
కొబ్బరి కాయలు :	**హెక్టారులు :**	**కాయలు :**
1971_72	38,254	16,73,22,996
1972_73	39,138	17,11,89,612
1973_74	39,406	16,29,04,404
1974_75	40,377	17,33,78,838
1975_76	40,495	16,74,06,000
ప్రత్తి :		
1971_72	3,35,307	1,65,690 బేళ్ళు
1972_73	2,97,503	1,12,708 బేళ్ళు

1973_74	3,90,408	3,27,974 బేళ్లు
1974_75	4,13,788	4,56,049 బేళ్లు
1975_76	2,59,851	2,39,088 బేళ్లు
1976_77	2,88,000	2,59,000 బేళ్లు

(ఒక బేలు 170 కి. గ్రాములు)

చెరకు :

1971_72	1,19,109	11,80,823
1972_73	1,34,341	11,07,727
1973_74	1,77,830	11,89.963
1974_75	1,95.092	12.97,863
1975_76	1,70,820	11,10,708

(పై చెరకుపంట బెల్లం లెక్కలలో ఇవ్వబడింది)

పొగాకు :

1971_72	2,38.088	2,04,975
1972 73	2,22,734	1,63,171
1973_74	2,36.484	2.37,090
1974_75	1,77.124	1,59,412
1975_76	1,56,292	1,29,614
19 6 77	1,88,000	1,33,000

మిరపకాయలు :

1971_72	2,02,320	1,38,730
1972_73	1,51,768	85,100
1973_74	1,88,807	1,35,926
1974_75	1,67,723	1,28,292
1975_76	1,50,619	1,34,088
1976_77	1,37,000	59,000

పశు సంపద

ఆంధ్రప్రదేశ్‌లోని పశుసంపద గత 5 సంవత్సరాలలోను బాగా పెరిగింది. 1966 లోనూ 1972 లోనూ తీసిన లెక్కల ప్రకారం రాష్ట్రం

లోని పశుసంపద వివరా లివి:	1966:	1972:
ఆవులు, ఎద్దులు	1,23,42,000	1,25,07,434
గేదెలు, దున్నలు	67,41,000	70,56,577
గొర్రెలు	80,94,000	83,13,434
మేకలు	37,58,000	43,80,183
గుర్రములు	49,000	25,116
కోళ్లు	1,47,10,000	1,90,47,412
గాడిదలు	67,450	64,090
కంచర గాడిదలు	705	257
ఒంటెలు	643	315

నీటి సదుపాయాలు

1976 లో ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయం జరిగిన భూమి 1,11,72,213 హెక్టారులు. అయితే దీనిలో మాగాణి 34,36,788 హెక్టారులు.

మాగాణి భూములలో 16,26,313 హెక్టారులకు కాలువలవల్లనూ, 10,99,980 హెక్టారులకు చెరువులవల్లనూ, 7,10,395 హెక్టారులకు బావులవల్లనూ నీరు లభించింది.

మాగాణి భూమిలో 10,90,939 హెక్టారులలో రెండవ పంట వేయబడింది. అందువల్ల మాగాణిపంట పండినభూమి మొత్తం 45,27,727 హెక్టారులు.

ఆంధ్రరాష్ట్రంలో పంటభూములకు అత్యధికముగా కాలువ నీరు దొరికే ప్రాంతాలు గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలోనే.

రాష్ట్రంలో ప్రజలకూ, పంటలకూ కూడా ప్రధాన జీవ నదులు, గోదావరి, కృష్ణ, పెన్న. ఈ నదులవల్ల ఎంత భూమికి నీటి సరఫరా అయేది, వాటి పుట్టుక, ప్రవాహం, వివరాలు క్రింద యివ్వబడింది.

గోదావరి:

అరేబియన్ సముద్రానికి 50 మైళ్ళ దూరాన పశ్చిమ కనుమలలో పుట్టి తూర్పుకు ప్రవహించి, బంగాళాఖాతంలో పడుతున్నది. ఈ మహా

నది పొడవు 1,464 కిలోమీటర్లు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నది ప్రవాహం, 772 కిలోమీటర్లు: మంజిర, ప్రాణహిత, ఇంద్రావతి, శబరి అనేవి యీ నదికి ఉపనదులు. ఈ మహానదిలోనికి సుమారు 3,13,389 చదరపు కి. మీటర్ల ప్రాంతంలోనుంచి, వాగులలోనుంచి నీరు కలుస్తుంది. ఈ మహానది కాలువలవల్ల 10 లక్షల ఎకరాలపైగా భూమికి మొదటి పంట వ్యవసాయానికి నీరు లభిస్తుంది. రెండవ పంటకు మొత్తం 3,60,000 ఎకరాలకు నీరు లభిస్తుంది. ఈ నది తీరువపొందే ప్రాంతాలలో పండేపంట విలువ ఏడాదికి 1,117 లక్షల రూపాయలు వుంటుంది. ఈ నది నీటిని వ్యవసాయానికి అందజెయ్యడానికి కాలువలూ, ఆనకట్టలూ కట్టడానికి మొత్తం రు. 3,34,00,000 అయింది. ఈ పెట్టుబడిమీద ఏడాదికి 15•29 వంతుల చొప్పున పన్నుల రూపంగా తిరిగి వస్తున్నది. ఈ నదికి ఆనకట్ట రాజమండ్రి దిగువ ధవళేశ్వరంవద్ద కట్టారు. అయితే గోదావరిలో ప్రతి సంవత్సరం ప్రవహించే నీటిలో నూటికి 6•5 వంతులు మాత్రమే ప్రస్తుతం ఉపయోగపడుతున్నది.

కృష్ణ:

ఆంధ్రదేశాన్ని సస్యశ్యామలం చేస్తున్న మహానదులలో రెండవది కృష్ణ. ఈ నదికూడా పశ్చిమ కనుమలలో మహాబలేశ్వరంవద్ద పుట్టి 1,400 కిలోమీటర్లు ప్రవహించి బంగాళాఖాతంలో పడుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నదిప్రవాహం 620 కిలోమీటర్లు. భీమనది, తుంగభద్ర, మూసి నదులు దీనికి ఉపనదులు. సుమారు 2,59,700 చదరపు కిలోమీటర్ల ప్రాంతంనుంచి వాన నీరు, వాగులు దీనిలో కలుస్తాయి. గోదావరికి ఆనకట్ట కట్టిన సర్ ఆర్థర్ కాటన్ కృష్ణకు కూడా విజయవాడవద్ద ఆనకట్ట కట్టించారు. ఈ నది కాలువలవల్ల 12.85,000 ఎకరాల భూమికి నీటి సరఫరా అవుతున్నది. ఈ భూమిలో పండే పంటల విలువ ఏడాదికి దాదాపు 12 కోట్ల రూపాయలు. ఈ నదికి కాలువలు, ఆనకట్ట కట్టడానికి రు. 2,20,00,000 ఖర్చయింది. ఈ పెట్టుబడిమీద ప్రస్తుతం ఏడాదికి నూటికి 16·20 వంతు చొప్పున, పన్నుల రూపంగా ఆదాయం వస్తున్నది. కృష్ణలో ప్రవహించే నీటిలో, నూటికి 17 వంతులు మాత్రమే ప్రస్తుతం ఉపయోగపడుతున్నది.

పెన్న :

దీనికి ఉత్తర పినాకిని అని పేరు. దీని మొత్తం పొడవు 370 మైళ్ళు. ఇది కర్ణాటక రాష్ట్రంలో పుట్టి, ఆ రాష్ట్రంలో 4 కిలో మీటర్లు ప్రవహించి అనంతపురం జిల్లాగుండా నెల్లూరు జిల్లాలో ప్రవేశించి, నెల్లూరు జిల్లానుంచి బంగాళాఖాతంలో పడుతున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో యీ నది పొడవు 346 మైళ్ళు. దీనికి సంగంవద్ద ఆనకట్ట, నెల్లూరువద్ద మరొక ఆనకట్ట వున్నాయి. ఈ నదివల్ల 1,07,500 ఎకరాల భూమికి నీటి తీరువ లభిస్తున్నది. దీనికి కాలువలు కట్టడానికి రు. 71,00,000 ఖర్చయింది. దీనిమీద ఏడాదికి నూటికి 5·3 వంతుల చొప్పున పన్నుల రూపంగా ఆదాయం వస్తున్నది.

తుంగభద్ర :

తుంగ, భద్ర అనే రెండు చిన్ననదులు కలిసి మైసూరు రాష్ట్రంలో తుంగభద్రగా ఏర్పడి, ఈ నది మైసూరు రాష్ట్రంగుండా ఆంధ్రలో ప్రవహించి, కర్నూలు జిల్లాలోని అలంపురంవద్ద కృష్ణానదిలో కలుస్తున్నది. మైసూరు రాష్ట్రంలోను ఆంధ్ర రాయలసీమ ప్రాంతంలోను వ్యవసాయానికి నీటి వసతులు కల్పించడానికి, ఈ నదిమీద హోస్పేట వద్ద ఒక పెద్ద ప్రాజెక్టు నిర్మింపబడింది.

మూసి :

అనంతగిరి పర్వతాలలో పుట్టి, మూసి నది హైదరాబాద్, నల్లగొండ జిల్లాలగుండా 57 మైళ్ళు ప్రవహించి, వాడపల్లివద్ద కృష్ణానదిలో కలుస్తున్నది. ఈ నదీజలాలను హైదరాబాదు నగరవాసుల నిత్య వాడకానికి సరఫరా చెయ్యడానికి, ఉస్మాన్ సాగర్‌వద్ద డాం కట్టబడింది. హైదరాబాదు నగరం, ఈ నదీతీరంమీద నే ఉన్నది.

విశాఖపట్టణం జిల్లాలో బొహంద, పద్మపురం గడ్డనదులు సుమారు 6,000 ఎకరాలకూ వంశధార, లాంగుల్య నదులు సుమారు 67,000 ఎకరాలకూ, నాగావళి నది సుమారు 28,000 ఎకరాలకూ, వరాహ నది 18,000 ఎకరాలకూ, శారదా నది 9,900 ఎకరాలకూ నీటివసతిని కలిగిస్తున్నవి.

బావులు :

రాష్ట్రంలోవున్న పంట బావుల సంఖ్య 7,92,196. వీటి నీటి వల్ల 1,11,159 హెక్టారుల భూమిలో పంటలు పండించబడుతున్నవి.

చెరువులు :

రాష్ట్రంలో మొత్తం 74,016 చెరువులు వున్నవి. వీనివల్ల 10,99.980 హెక్టారుల భూమికి నీటిసాగు లభిస్తున్నది.

పంపు సెట్లు :

1976 మార్చి 31 నాటికి రాష్ట్రంలో మొత్తం 2,54,822 ఎలక్ట్రిక్ పంపుసెట్లు 1,29,772, ఆయిల్ పంపుసెట్లు పని చేస్తున్నవి. వీటివల్ల 1,26,215 ఎకరాల భూమికి నీటివసతి కలుగుతున్నది.

తుంగభద్ర ప్రాజెక్టు

బళ్లారి జిల్లాలో హొస్పేట సమీపంలో మల్లాపురంవద్ద తుంగభద్రకు ఆనకట్ట కట్టి, నీరు నిలువ చెయ్యడానికి తటాక నిర్మాణం జరిగింది. ఈ రిజర్వాయరునుంచి కాలువలలో సుమారు ఏడు లక్షల ఎకరాలకు నీటిని అందచెయ్యడానికి, విద్యుచ్ఛక్తిని కూడా ఉత్పత్తి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఈ ప్రాజెక్టుకు 22 కోట్ల రూపాయలు ఖర్చు అయింది.

ఆంధ్రరాష్ట్రంలో ఈ ప్రాజెక్టు కాలువ పొడవు దాదాపు 226 మైళ్ళు వుంటుంది. దీనినుంచి నీరు తీసుకొనిపోయే చిన్న కాలువ లన్నిటి పొడవు మొత్తం 1,700 మైళ్ళు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం 1945 ఫిబ్రవరిలో ప్రారంభమయింది. 1958 జూలై 1 న ఈ ప్రాజెక్టు కాలువనుంచి నీటిని వదలడం జరిగింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని మదరాసు, హైదరాబాదు ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రారంభించాయి. 1958 అక్టోబరులో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడంతో, ప్రాజెక్టు నిర్మింపబడిన హొస్పేట, మైసూరు

రాష్ట్రంలో కలిపివేయబడింది. కాని, ఈ ప్రాజెక్టు నీటి వనరు ముఖ్యముగా రాయలసీమ జిల్లాల అభివృద్ధికొరకు ఉద్దేశింపబడినందు వనూ, ప్రాజెక్టు నిర్మాణానికి మద్రాసు ప్రభుత్వం ఖర్చుపెట్టిన డబ్బు అంతా ఆంధ్రరాష్ట్రపు వంతు డబ్బు అయినందుననూ, ఈ ప్రాజెక్టు ప్రయోజనాలను ఆంధ్రరాష్ట్రం అనుభవించకుండా ఆటంకాలను మైసూరు ప్రభుత్వం కల్పించకుండా వుండడానికీ ప్రాజెక్టు పరిపాలన సక్రమంగా జరిగేటట్లు చూడడానికీ, కేంద్ర ప్రభుత్వపు ఆధ్వర్యాన తుంగభద్ర ప్రాజెక్టు బోర్డు నియమింపబడింది. ఈ ప్రాజెక్టు నీటిని వదలడం విషయంలోనూ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పంపకము మొదలయిన వీర్వాట్లను సాగించడం విషయంలోనూ సమస్త అధికారమూ, బాధ్యత కూడా యీ బోర్డుదే.

తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ పథకానికి ప్రారంభోత్సవం 1955 అక్టోబరు 2 వ తేదీన జరిగింది. ఈ కాలువ నిర్మాణ వ్యయం రు. 19 కోట్లు అని అంచనా.

తుంగభద్ర ఎగువ కాలువ జలాలను ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల మధ్య 55 : 45 నిష్పత్తిలో పంచుకోడానికి ఒడంబడిక 1956 జూన్ 18 తేదీన జరిగింది. ఈ కాలువ క్రింద మొత్తం రెండు లక్షల టన్నుల ధాన్యాలు పండుతవని అంచనా.

తుంగభద్ర రిజర్వాయరు విస్తీర్ణం 133 చ. మైళ్ళు. దీనిలో 29 లక్షల ఎకరాల అడుగుల నీటిని నిలువ చేయవచ్చును. సుమారు 10,806 చ. మైళ్ళ ప్రాంతంనుంచి ప్రవాహంగా వచ్చే నీరు తుంగభద్రా నదిలో పడి, దానినుంచి యీ రిజర్వాయరు లోనికి తీసుకరాబడుతుంది.

నాగార్జున సాగర్

గుంటూరు జిల్లాలోని మాచర్లకు 14 మైళ్ళ దూరంలో, నాగార్జున కొండవద్ద కృష్ణానదికి ఆనకట్టకట్టి, నాగార్జునసాగర్ అనే పేరుతో ఒక పెద్ద రిజర్వాయరును నిర్మించడానికి నిర్ణయం 1955 ఫిబ్రవరి 24 న జరిగింది.

దక్షిణ భారతదేశంలోని నదీలోయ ప్రాజెక్టులలో కెల్లా పెద్దదైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు శంఖుస్థాపనను 1956 డిసెంబరు 10 వ తేదీన భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆంధ్రప్రభుత్వము నిర్వహిస్తున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 1976 మార్చి నాటికి రు. 215 కోట్లు ఖర్చు అయింది. 1973 సెప్టెంబర్ నాటికి రు. 140 కోట్ల 18 లక్షలు కేంద్ర ప్రభుత్వం అప్పుగా ఆంధ్రప్రభుత్వానికి యిచ్చింది. ఈ అప్పుకు ఏడాదికి నూటికి రు. 5·75 వడ్డికూడా చెల్లించాలి.

నాగార్జునసాగర్ పరిమితి 180 చ. మైళ్ళు. దీనిలో 93 లక్షల ఎకరాల అడుగుల నీరు నిల్వచేయబడుతుంది. ఈ సాగర్‌లోని నీటివల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 34 లక్షల ఎకరాల భూమి సాగు అవుతుంది. దీనివల్ల 18 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు, 50,000 టన్నుల చక్కెర అదనంగా పండుతవి.

ఈ ప్రాజెక్టులో భాగంగా కట్టే విద్యుదుత్పాదక కేంద్రంలో 6 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం అంతా, మొత్తం మూడు దశలలో పూర్తి చేయబడుతుంది. నిర్మాణము పూర్తి చేయడానికి ఏడు సంవత్సరములు పడుతుంది.

నాగార్జునసాగర్ ఆనకట్ట గోడలయెత్తు మొత్తం 409 అడుగులు వుంటుంది. నిర్మాణం ప్రథమదశలో 546 అడుగుల యెత్తు గోడలు నిర్మింపబడుతవి.

ఈ సాగర్ నుంచి కుడివైపున 247 మైళ్ళ పొడవునా, ఎడమ వైపున 218 మైళ్ళ పొడవునా కాలువలు ప్రథమ దశలోనే నిర్మింప బడుతవి. ప్రథమ దశ నిర్మాణము పూర్తి అయినప్పుడు గుంటూరు, కర్నూలు, నెల్లూరు, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో మొత్తం 29,30,000 ఎకరాల భూమి సాగవుతుంది.

ఈ ప్రాజెక్టు డాం నిర్మాణానికి, సిమెంటు కట్టడానికి పునాదిని 1957 జూలై 2 వ తేదీన ఇండియా ప్రభుత్వ పీటిపారుదల శాఖ మంత్రి ఎన్. కె. పాటిల్ వేశారు.

1957 ఆగస్టు 4 న, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, కుడి, ఎడమ కాలువలలోకి ప్రథమ దశ పథకం ప్రకారం, ఈ సాగర్ నుంచి నీళ్ళను వదిలారు.

1977 అంతానికి కృష్ణానదికి కుడివైపున 7,66,000 ఎకరాలకూ, ఎడమవైపున 3,68,500 ఎకరాలకూ ఈ సాగర్‌నుంచి నీటి తీరువ జరుగుతున్నది.

వంశధార ప్రాజెక్టు:

శ్రీకాకుళం జిల్లాలోని వంశధార నదిపై ప్రాజెక్టును రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో నిర్మించడానికి పథకం తయారుచేయబడింది.

ఈ పథకం ప్రకారం వంశధారపై గొట్టంవద్ద ఆనకట్టను నిర్మించి ఇదరిన అదరిన రెండు కాల్వలు త్రవ్వబడుతాయి. వీటి క్రింద 2,06,000 ఎకరాలలో వరి మొదటిపంట, 50,000 ఎకరాలలో వరి రెండవ పంట, 36,000 ఎకరాలలో జనుము పండుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు 12,56,50,000 ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ప్రాజెక్టు నిర్మాణానికి ప్రారంభోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 1961 ఫిబ్రవరి 11 న జరిపారు.

పోచంపాడు ప్రాజెక్టు:

తెలంగాణా ప్రాంతంలోని నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలలో 14,50,100 ఎకరాలకు నీటి సప్లయి చెయ్యడానికి, గోదావరి నదిమీద, పోచంపాడువద్ద ఈ ప్రాజెక్టు నిర్మింపబడుతున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమానికి ప్రారంభోత్సవాన్ని 1963 జులై 26 వ తేదిన ప్రధాన మంత్రి నెహ్రూ చేశారు. 1975 నాటికి యీ ప్రాజెక్టు క్రింద 67,000 ఎకరాల భూమిలో పంటలు పండించబడుతున్నవి.

ప్రకాశం బ్యారేజి

కృష్ణానదిపై రోడ్డువంతెన, రెగ్యులేటర్ నిర్మాణానికి శంఖుస్థాపన 1955 ఫిబ్రవరి 13 న ఆంధ్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంగారు

చేశారు. రెగ్యులేటర్ నిర్మాణం 1957 డిసెంబర్ 24 నాటికి పూర్తి అయింది. దీనికి ప్రారంభోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు చేశారు. ఈ రెగ్యులేటర్ వల్ల ప్రస్తుతం కృష్ణానది ఆనకట్టలో వున్న 11 లక్షల ఎకరాల భూమికి నీటి సాగు ఏ ఆంతరాయం లేకుండా వుండడమే గాక, మరొక లక్ష ఎకరాలకు అదనంగా నీటి సాగు లభిస్తుంది. ఈ రెగ్యులేటర్ పొడవు, 3,409 అడుగులు, అంతే గాక, బ్రిడ్జి నిర్మాణంవల్ల కృష్ణానదిమీదుగా రోడ్డు ప్రయాణం సంవత్సరం పొడుగునా ఏ ఆంతరాయం లేకుండా చెయ్యడానికి వీలు ఏర్పడింది.

శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమానికి 1963 జూలై 24 న ప్రధానమంత్రి నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రాజెక్టు ప్రఖ్యాతమైన శ్రీశైలం పర్వతంవద్ద కృష్ణానదిమీద నిర్మింపబడుతుంది. ఇది ప్రధానంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఉద్దేశింపబడింది. ఇచ్చట 552 మీటర్ల పొడవు 144 మీటర్ల ఎత్తుగల డాం నిర్మింపబడుతుంది. 770 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చెయ్యడానికి, ఇచట పవర్ హౌస్ నిర్మింపబడుతుంది. ఈ ప్రాజెక్టుకు 208 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా.

విద్యుచ్ఛక్తి

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 1,228 మెగావాట్ల విద్యుచ్ఛక్తి తయారవుతున్నది. దీనిలో 497 మెగావాట్లు జలవిద్యుత్ కేంద్రాలనుండి, 730 మెగావాట్లు థర్మల్ కేంద్రాలనుండి, 20 మెగావాట్లు గ్యాస్ టర్బో కేంద్రాలనుండి ఉత్పత్తి అవుతున్నది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో ఆంధ్రరాష్ట్రం గత 23 ఏండ్లలోనూ చాలా అభివృద్ధి చూపింది.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి సప్లయిని పొందుతున్న పట్టణాలు గ్రామాల సంఖ్య 1977 మార్చి 31 నాటికి 13,406. వీనిలో 10,000 జనాభాకన్న ఎక్కువగల పట్టణాలు 224.

V.R. NARAYANA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.R. Pet.
Acc. No.

పరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్‌లో 1974 జనవరి నాటికి 9,291 ఫాక్టరీలు వున్నాయి. వానిలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య 3,41,488.

రాష్ట్రంలో 31 నూలు మిల్లులు వున్నాయి. వీనిలో 28 నూలు మాత్రం నేసేవి, 3 నూలుబట్ట నేసేవి. వానిలో తూర్పుగోదావరిలో 6, అనంతపురంలో ఒకటి, పశ్చిమ గోదావరిలో 1, గుంటూరులో 1, కర్నూలులో 3, వరంగల్‌లో 1, హైదరాబాదులో రెండు, విజయనగరంలో ఒకటి వున్నాయి.

జనపనార మిల్లులు:

ఆంధ్రదేశంలో ఆరు జనపనార మిల్లులు వున్నాయి. ఇవి విశాఖపట్టణం జిల్లాలోని నెల్లిమర్ల, చిట్టివలసలోను, పశ్చిమ గోదావరి జిలాలోని ఏలూరులోను వున్నాయి.

పంచదార ఫ్యాక్టరీలు:

ఆంధ్రదేశంలో 19 పంచదార ఫ్యాక్టరీలు వున్నాయి. అవి వున్న స్థలం: పిఠాపురం, ఏటికొప్పాక, సామర్లకోట, బొబ్బిలి, సీతానగరం, తిణుకు, ఊయ్యూరు, చాగల్లు, చల్లపల్లి, చెల్లూరు, చోడవరం, చిత్తూరు, ఆమదాలవలస, పాలకొల్లు, అనకాపల్లి, తుని, జహీరాబాద్, షక్కర్‌నగర్, నిజామాబాద్.

సిమెంటు:

ఆంధ్రదేశంలో అయిదు సిమెంటు ఫ్యాక్టరీలు వున్నాయి. అవి తాడేపల్లి, విజయవాడ, మాచర్ల, మంచిర్యాల, పాణ్యం.

ఉప్పు:

ఆంధ్రదేశంలో సముద్రతీరాన ఉత్తరపు కొసన వున్న నౌపడా నుంచి దక్షిణపు కొసను వున్న తిడ వరకు ఉప్పుమళ్ళు అక్కడక్కడ వున్నాయి. వీటి మొత్తం వైశాల్యం 5,000 ఎకరాలు.

గాజు పరిశ్రమ :

కృష్ణాజిల్లాలో, చిలకలపూడిలో స్థాపించబడిన ఫ్యాక్టరీ కంటి జోళ్ళకు కావలసిన అద్దములు తయారు చేస్తున్నది. ఇలాంటి ఫ్యాక్టరీ దక్షిణ ఇండియాలో మరొకటి లేదు.

పింగాణి పరిశ్రమ :

1910 అక్టోబర్ 15 న గూడూరులో ప్రభుత్వం పింగాణి ఫ్యాక్టరీ స్థాపించింది. దీని నిర్మాణానికి రు. 4,54,000 అయింది. ఈ ఫ్యాక్టరీ మీద మొత్తం పెట్టుబడి యిప్పటికి దాదాపు రు. 16 లక్షలు వుంటుంది.

కాగితము :

ఆంధ్రదేశంలో రెండు కాగితాల మిల్లులు వున్నాయి. ఒకటి రాజమండ్రిలో, రెండవది సిరిపూర్‌లో. వీనిలో సిరిపూర్‌లోని మిల్లు పెద్దది. దీనిమీద పెట్టుబడి రు. $2\frac{1}{2}$ కోట్లు, రాజమండ్రిలో పెట్టుబడి రు. 40 లక్షలు. సిరిపూర్ పేపర్ మిల్లులో తెల్లకాగితము, ఆర్టు పేపరు కూడా తయారు చేయబడుతున్నవి.

వనస్పతి నూనె :

వనస్పతినూనె తయారుచేసే ఫ్యాక్టరీలు ఆంధ్రదేశంలో మూడు వున్నాయి, ఈ మూడింటిలోను రోజుకు మొత్తం 70 టన్నుల నూనె తయారు చేయబడుతున్నది. ఇవి వున్న స్థానాలు తాడేపల్లి, చిత్తూరు, కర్నూలు.

సహకారోద్యమము

భారతదేశంలో సహకారోద్యమము చాలా ఎక్కువగా వ్యాపించిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. 1975 లో రాష్ట్రంలో మొత్తం 34,331 సహకార సంఘాలు వున్నాయి. వీనిలో 59,03,000 మంది సభ్యులు వున్నారు. వీరు చెల్లించిన వాటా ధనం మొత్తం రు. 66,90,11,000.

ఆంధ్రదేశంలోని వ్యవసాయదారులకు అప్పు లిచ్చే ప్రైమరీ కో ఆపరేటివ్ సొసైటీలు 15,090. వీనిలో సభ్యుల సంఖ్య 28,31,000. ఈ సంస్థలద్వారా వినియోగంలో వున్న ధనం రు. 95 కోట్లు.

రాష్ట్రంలోని కో ఆపరేటివ్ భూమి తనఖా బ్యాంకులు మొత్తం 189. ఈ బ్యాంకులు ఇచ్చిన అప్పు మొత్తం రు. 22 కోట్లు.

అటవీ సంపద

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 64,421 చదరపు కిలోమీటర్ల వైశాల్యంగల అడవులు వున్నాయి. ఈ అడవులలో 47,753 చ. కిలోమీటర్ల అడవులు, అటవీశాఖ అధ్వర్యంక్రింద వున్న రిజర్వు అడవులు.

అడవులవల్ల రాష్ట్రప్రభుత్వానికి 1975-76 లో 15 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది.

రోడ్లు

రాష్ట్రంలోని రోడ్లు మూడు తరగతులుగా భాగింపబడినవి:
1. జాతీయ రహదార్లు, వీటిపై అధికారం రాష్ట్ర ప్రభుత్వానిది.
2. రాష్ట్రీయ రహదార్లు, వీటిపై అధికారం రాష్ట్ర ప్రభుత్వానిది: జిల్లాలలోని రోడ్లు చాలవరకు యీ తరగతిలోనే వస్తాయి. 3. జిల్లా బోర్డు రోడ్లు, జిల్లాలోని చిన్న రోడ్లు, గ్రామాల రోడ్లు.

జాతీయ రహదార్లను బాగుచేసి, మంచి స్థితిలో వుంచినందుకు ఏటా రాష్ట్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం కొంతడబ్బును ఇస్తుంది.

1977 ఏప్రిల్ నాటికి రాష్ట్రములోని మొత్తం రోడ్లు 89,061 కిలో మీటర్లు. ఈ రోడ్లలో జాతీయ రహదారి 2,357 కి. మీ. రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు శాఖ అధీనంలోవున్న రోడ్లు 24,847 కి. మీ. జిల్లా పరిషత్తు అధీనంలో వున్నరోడ్లు 29,244 కి. మీ. పంచాయితి సమితుల ఆధీనంలో వున్నరోడ్లు 32,613 కి. మీ.

ఆంధ్రదేశంలో వున్న రైలుదారి మొత్తం నిడివి 4,726 కిలో మీటర్లు; రైలు స్టేషనులు 621.

బస్సు సౌకర్యాలు

తెలంగాణా ప్రాంతం అంతటా ప్రయాణికుల బస్సులు ప్రభుత్వం చేతనే నడపబడుచున్నవి. ఇదే పద్ధతిని రాష్ట్రం అంతటా అమలు జరపడానికి నిశ్చయించి, కృష్ణాజిల్లాలో బస్సులను నడపడానికి ప్రభుత్వం 1958 లో ప్రారంభించింది. తరువాత 1961 లో గుంటూరు, పడమటి గోదావరి జిల్లాలలోకూడా ప్రభుత్వమే బస్సులను నడపడం ప్రారంభించింది. ఈనాడు ఒక్క శ్రీకాకుళంజిల్లాలో తప్ప రాష్ట్రమంతటా ప్రభుత్వమే బస్సులను నడుపుతున్నది.

వాహనాలు

1977 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్ లో 8,579 బస్సులు, 24,103 లారీలు, 35,317 కారులు, జీపులు, 76,882 మోటారు సైకిళ్లు, స్కూటర్లు, 2,809 టాక్సీలు వున్నాయి.

వైద్య సహాయం

1976 లో ఆంధ్రప్రదేశ్ లో పట్టణాలలో ఆస్పత్రులు, పల్లెలలో ఎల్లోపాతిక్ వైద్యశాలలు మొత్తం 1,423; యూనాని వైద్యశాలలు 148; ఆయుర్వేద వైద్యశాలలు 1,233 వున్నాయి. వీనిలో మొత్తం 22,917 మంది రోగులకు పడక ఏర్పాట్లు వున్నాయి.

ఆస్పత్రులలోను, వైద్యశాలలలోను పనిచేస్తున్న డాక్టర్ల మొత్తం 3,724.

ప్రసూతి శిశు సంక్షేమకేంద్రాలు 1,120 వున్నాయి.

రేవులు

ఆంధ్రరాష్ట్రానికి మొత్తం 540 మైళ్ళ తీరం వుంది. తీరప్రాంతం అంతటా కోస్తా వ్యాపారం బాగా జరగాలంటే నాలుగయిదు రేవులను అభివృద్ధి పరచడం అవసరం.

ఆంధ్రదేశంలో 7 రేవు లున్నాయి. వీటిలో ఒకటి విశాఖపట్టణం : పెద్దరేవు ఇదే. కేంద్ర ప్రభుత్వంవారి నిర్వహణలో వుంది. తక్కిన

ఆరు రేవులూ చిన్న రేవులక్రింద పరిగణింప బడుతున్నాయి. అవేమిటంటే: శ్రీకాకుళం జిల్లాలో కళింగపట్నం: విశాఖపట్టణం జిల్లాలో భీమునిపట్నం, తూర్పు గోదావరి జిలాలో నరసాపురం, కృష్ణా జిల్లాలో మచిలీపట్టణం, గుంటూరు జిల్లాలో నిజాం పట్టణం, నెల్లూరు జిల్లాలో కృష్ణాపట్నం.

ఇవన్నీ కూడా తీర వ్యాపారమునకు అనుకూలంగా వున్నవే.

విశాఖపట్టణం

విశాఖపట్టణం హార్బరు నిర్మాణానికి స్కీము ఈస్టిండియా కంపెనీ రోజులలోనే వేయబడినా, 1925 దాకా దానిని కార్యరూపంలోకి తెచ్చే ప్రయత్నం జరగలేదు. 1938 లో హార్బరు ఓడలు నిలవడానికి తెరువబడింది. ఈ రేవు పరిపాలన కేంద్రప్రభుత్వం వారిచే నియమింప బడిన ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాగిస్తాడు.

రాష్ట్రంలో చిన్న రేవులలో ప్రథమస్థానం కాకినాడ రేవుది. పెద్ద పెద్ద ఓడలు రేవుకు ఆరు, ఏడు మైళ్ళ దూరంలో సముద్రంలో నిలబడుతాయి. ఒడ్డునుంచి చిన్న లాంచీలు ఓడలవద్దకువచ్చి సరకును ఎత్తుకొని ఒడ్డుకు తీసుకురావడం మొదలైనపని చేస్తాయి. ఇక్కడనుంచి విస్తారంగా ఎగుమతి అయేసరకులు, వేరుశెనగ, ఆముదపు గింజలు. ఇవన్నీ యూరపుకే వెడతాయి. అమెరికా నుంచి కిరసనాయిలు, ఇంగ్లండు నుంచి లోహాలూ ఇక్కడ దిగుమతి అవుతాయి. ఈ రేవును పెద్దరేవుగా అభివృద్ధి చెయ్యాలని ఇటీవల జరిగిన సూచనపై కేంద్రప్రభుత్వంవారు నియమించిన కమిటీవారు విచారణ జరిపారు. కాని దీనికి 35 మైళ్ళలో ఉత్తరాన విశాఖపట్టణమూ, 470 మైళ్ళలో దక్షిణాన మద్రాసు వున్నందున, ఈ రేవును అభివృద్ధి పరచడం మంచిదికాదని, ఆకమిటీవారు సిఫారసు చేశారు. దానిని ప్రభుత్వంవారు ఆమోదించారు.

ఖనిజ సంపద

ఆంధ్రదేశంలో విస్తారమైన ఖనిజ సంపద వుంది. రాష్ట్రంలోని లక్ష చదరపు మైళ్ళలోనూ చాలాపు 30 వేల చదరపు మైళ్ళ భూమిలో

మాత్రమే ఏయే ఖనిజసంపత్తి వున్నదో పరిశోధన జరిగింది. ఇప్పటికి తెలిసినంతవరకు ఆంధ్రదేశంలో దొరికే ముఖ్యమయిన ఖనిజములు ఏమిటంటే: బొగ్గు, ఇనుము, మెంగనీస్, సున్నపురాయి; వజ్రములు, ఆభ్రకము, బారైట్సు, గ్రాఫైట్.

ఇనుము :

ఆంధ్రదేశంలోని ఇనుపగనులలో 43 కోట్ల టన్నుల ముడి ఇనుము లభిస్తుందని అంచనా వేయబడింది. రాష్ట్రంలోని ఇనుపగనుల్లో మేలిరకం గనులు కర్నూలు జిలాలో వున్నాయి. తరువాత హైదరాబాదు, గుంటూరు జిల్లాలలోని గనులు చెప్పదగినవి. నెల్లూరు జిల్లాలో లభించే ఇనుము ఎక్కువ నాణ్యమైనది. 1975 లో రాష్ట్రంలో 10,85,88,000 టన్నుల ముడి ఇనుము త్రవ్వబడింది.

రాతిసి బొగ్గు :

ఆంధ్రదేశంలోని ఖమ్మమెట్టు జిలాలోని సింగరేణివద్ద బొగ్గు గనులు వున్నాయి. ఈ గనులలో 1970 లో 38,05.000 టన్నులు; 1971 లో 44,50,000 టన్నులు, 1972 లో 50,30,000 టన్నులు; 1973 లో 52,32,000 టన్నులు; 1974 లో 57,30,000 టన్నులు; 1975 లో 71,80,000 టన్నులు బొగ్గు త్రవ్వబడింది.

అభ్రకము :

మన రాష్ట్రంలో అభ్రకం పూర్తిగా నెల్లూరుజిల్లాలోని గూడూరు వద్దనే త్రవ్వబడుతున్నది. 1974 లో 35,18,000 టన్నుల అభ్రకము త్రవ్వబడినది.

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్

స్కౌట్ ఉద్యమం ప్రారంభమైన రోజులలో ఇండియాలో ఈ ఉద్యమంలో యూరపియను బాలురు, ఆంగ్లో-ఇండియన్ బాలురు మాత్రమే చేర్చుకొనబడేవారు. 1919 లో డాక్టరు ఆనిబిసెంటు భార

తీయ యువకులకొరకు ప్రత్యేకంగా ఒక స్కౌటు సంస్థను స్థాపించింది. దీనికి పోటీగా అప్పుడు మదరాసు గవర్నరుగావున్న పెంట్లండ్ ప్రభువు మరొక స్కౌటు సంస్థను స్థాపించారు. 1921 లో ఈ రెండు సంస్థలు కలిసి పోయాయి.

1918 లో పండిత మదనమోహన మాలవీయ, పండిత హృదయ నాథ్ కుంజ్రూ, పండిత శ్రీరాం వాజపేయగార్లు సేవాసమితి బాయ్ స్కౌట్ అసోసియేషన్‌ను స్థాపించారు. 1936 లో ఈ సంస్థ హిందూస్తాన్ స్కౌట్ అసోసియేషన్‌గా మారింది. 1950 డిసెంబరు 23 న ఇండియన్ స్కౌట్ అసోషియేషన్‌తో కలిసిపోయింది. ఇప్పుడు దేశం అంతటికీ, భారత స్కౌట్స్ అండ్ గైడ్స అనే పేరుతో ఒకే సంస్థ వుంది.

ఈ ఉద్యమం ఆశయం ఏమిటంటే, బాలురకు సంఘసేవ, పౌర సత్వము క్రమశిక్షణ, విధి నిర్వహణ, సత్ప్రవర్తన మొదలయిన గుణాలను నేర్పడం. ఇది దేశమంతటా వున్న ఉద్యమం. మన రాష్ట్రంలోని అనేక నగరాలలో దీనికి బ్రాంచీలు వున్నాయి. సాధారణంగా హైస్కూళ్ళన్నింటిలోనూ బాలురు ఈ సంస్థలో సభ్యులుగా వున్నారు. అనేక పట్టణాలలో సభలు, సమావేశాలు, ఉత్సవాలు జరుగుతున్నపుడు, సమ్మర్దము లేకుండా సర్దటంలో పోలీసువారికి అనేక విధాల స్కౌటు బాలురు సహాయపడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్, ఆర్థికస్థితి

1975-76 అంతానికి ఆంధ్రప్రదేశ్ అప్పు రు. 982,89,00,000 ఉంటుందని అంచనా.

1957-58 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 62,32,63,000, వ్యయం రు. 55,10,92,000. మిగులు రు. 7,21,71,000.

1958-59 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 67,52,23,000, వ్యయం రు. 63,41,97,000. మిగులు రు. 4,10,26,000.

1959_60 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 81,94,40,000, వ్యయం రు. 74,62,81,000. మిగులు రు. 7,31,59,000.

1960_61 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 85,28,89,000, వ్యయం రు. 84,98,39,000. మిగులు రు. 30,50,000.

1961_62 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 85,76,83,000, వ్యయం రు. 90,63 86,000. లోటు రు. 4,87,03,000.

1962_63 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 112,87,63,000, వ్యయం రు. 108,33,59,000. మిగులు రు, 4,54,04,000.

1963_64 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 136,35,76,000, వ్యయం రు. 125,71,18,000. మిగులు రు. 10,64,58,000.

1964_65 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 142,69,14,000, వ్యయం రు. 138,24,93,000. మిగులు రు. 4,44,21,000.

1965_66 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 151,78,83,000, వ్యయం రు. 159,56,58,000. లోటు రు. 7,77,75,000.

1966_67 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 172,25,71,000, వ్యయం రు. 184,67,69,000. లోటు రు. 12,41,98,000.

1967_68 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 184,26,97,000, వ్యయం రు. 189,80,51,000. లోటు రు. 5,53,54,000.

1968_69 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 238,59,67,000, వ్యయం రు. 230,09,47,000. మిగులు రు. 8,50,20,000.

1969_70 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 248,20,32,000, వ్యయం రు. 276,03,62,000. లోటు రు. 27,83,30,000.

1970_71 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 295,26,16,000, వ్యయం రు. 296,56,57,000. లోటు రు. 40,41,000.

1971_72 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 333,44,00,000, వ్యయం రు. 324,87,00,000. మిగులు రు. 8,57,00,000.

1972_73 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 357,01,00,000, వ్యయం రు. 352,74,65,000. మిగులు రు. 4,26,35,000.

1973_74 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 454,91,73,000, వ్యయం రు. 415,95,16,000. మిగులు రు. 38,96,57,000.

1974_75 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 526,34,76,000, వ్యయం రు. 430,08,51,000. మిగులు రు. 96,26,24,000.

1975_76 లో రాష్ట్రప్రభుత్వ ఆదాయం రు. 652,18,80,000, వ్యయం రు. 505,04,460. మిగులు రు. 147,14,40,000.

ప్రణాళికా వ్యయం

పంచవర్ష ప్రణాళికలో నాల్గవ సంవత్సరమైన 1977_78 లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యక్రమాలకుగాను రు. 350 కోట్ల 45 లక్షలు కేటాయింపబడినది.

1977_78 సంవత్సరములో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు రు. 20 కోట్ల 74 లక్షలు, నీటి వనరులు, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకు రు. 191 కోట్ల 17 లక్షలు, పరిశ్రమలకు, రవాణా సౌకర్యాలకు రు. 28 కోట్ల 37 లక్షలు, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు రు. 44 కోట్ల 18 లక్షలు కేటాయించబడినని.

పంచమ పంచవర్ష ప్రణాళిక 1974 లో ప్రారంభమైనది.

మొదటి నాలుగు పంచవర్ష ప్రణాళికలకు వ్యయమైన మొత్తాలివి:

ప్రథమ ప్రణాళిక :	1951_55	రు. 94,97,00,000
ద్వితీయ ప్రణాళిక :	1956_61	రు. 188,60,00,000
తృతీయ ప్రణాళిక :	1961_66	రు. 350,71,00,000
నాల్గవ ప్రణాళిక :	1966_69	రు. 234,00,00,000
పంచమ ప్రణాళిక :	1974_75	రు. 148,30,00,000
	1975_76	రు. 202,37,00,000
	1976_77	రు. 310,00,00,000

దీనులకు పింఛనులు

దిక్కులేని వృద్ధులకు పింఛనులు ఇచ్చేపద్ధతిని రాష్ట్రంలో అమలు జరపడానికి రాష్ట్రప్రభుత్వం 1961 నవంబరు 14 న నిశ్చయించింది. ఈ పింఛనులు ఇవ్వడంలో ఈ క్రింది నియమాలను పాటిస్తారు.

ఈ పింఛనుకు దరఖాస్తు పెట్టే వ్యక్తి వయస్సు 65 సంవత్సరాల పైన వుండాలి. ఈ వ్యక్తికి 20 ఏండ్ల పైబడిన కొడుకుగాని, మనుమడు (కొడుకు కొడుకు) గాని, తమ్ముడుగాని, భార్య లేక భర్తగాని వున్నట్లయితే ఈ పింఛను ఇవ్వబడదు. అయితే ఈ బంధువులలో ఎవరైనా వున్నప్పటికీ వారి వయస్సుగూడా 65 ఏండ్లపైన వున్నా, ఆ బంధువు ఏ పనిచేసి సంపాదించడానికి శక్తిలేనివాడైనా దరఖాస్తుపెట్టే వ్యక్తికి పింఛను ఇవ్వబడుతుంది.

ఇలా ఇవ్వబడే పింఛను, హైదరాబాదు, సికందరాబాదు నగరాలలోని వారికైతే నెలకు 35 రూపాయలు, ఒక లక్షకు పైబడిన జనాభా వున్న నగరాలలోని వారికైతే నెలకు 30 రూపాయలు. చిన్ననగరాలు పల్లెలలో వున్న వారికైతే నెలకు 20 రూపాయలు.

నిమ్నజాతుల ఉద్ధరణ

హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన ఇతర జాతుల అభివృద్ధికి గత 17 సంవత్సరాలలో రాష్ట్రప్రభుత్వం అమలు జరిపిన కార్యక్రమాల ఖర్చు వివరాలివి:

1961_62	రు. 2,95,09,000	1970_71	రు. 9,21,91,000
1962_63	రు. 3,06,25,000	1971_72	రు. 8,08,86,000
1963_64	రు. 3,29,73,000	1972_73	రు. 12,80,00,000
1964_65	రు. 4,05,88,000	1973_74	రు. 22,39,00,000
1965_66	రు. 4,50,62,000	1974_75	రు. 22,14,00,000
1966_67	రు. 4,80,11,000	1975_76	రు. 13,26,82,000

1967_68	రు.	4,85,04,000	1976_77	రు.	27,54,40,000
1968_69	రు.	5,93,16,000	1977_78	రు.	34,56,90,000
1969_70	రు.	7,50,13,000			

జిల్లాలు

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 21 జిల్లాలు వున్నాయి. జిల్లాలన్నిటిలోకి వైశాల్యంలో పెద్దది అనంతపురం. చిన్నది హైదరాబాద్.

రాష్ట్రంలో మొత్తం 207 తాలూకాలు, 1,000 రెవిన్యూ సర్కిళ్లు వున్నాయి.

1976 లో రాష్ట్రంలో మొత్తం 9,55,133 హెక్టారుల బంజరు భూమి వుంది. బంజరు అంటే, వ్యవసాయానికి పనికివచ్చినప్పటికీ, వ్యవసాయం జరగకుండా వున్న భూమి.

అనంతపురం

వైశాల్యం, 19,125 చ. కి. జనాభా, 21,15,321. పురుషులు 10,86,223; స్త్రీలు 10,29,088.

జిల్లాలో భూమి; 19,13,492 హెక్టారులు. దీనిలో అడవి 1,93,625 హె. వ్యవసాయం జరుగుతున్న భూమి, 9,44,232 హె. బంజరు, 1,93,151 హె.

తాలూకాలు 11: అనంతపురం; తాడిపత్రి; గుత్తి; ఉరవకొండ; ధర్మవరం; కల్యాణదుర్గం; రాయదుర్గం; పెనుకొండ; కదిరి; హిందూపురం; మడకశిర.

జిల్లా కేంద్ర నగరం, అనంతపురం.

ఆదిలాబాద్

వైశాల్యం, 16,133 చ. కి. జనాభా, 12,88,348. పురుషులు 6,52,060; స్త్రీలు 6,36,288.

జిల్లాలో భూమి, 16,20,381 హెక్టారులు. దీనిలో అడవి 7,40,449 హె. వ్యవసాయం జరుగుతున్న భూమి, 5,80,149 హె. బంజరు, 36,318 హె.

తాలూకాలు, 10: ఆదిలాబాద్; ఉట్నూరు; ఖాన్‌పూర్; నిర్మల్; బవుత్; ముధోల్; సిర్పూర్; చిన్నూర్; లక్సెట్టిపేట; ఆసిఫాబాద్.

జిలా కేంద్ర నగరం, ఆదిలాబాద్.

కడప

వైశాల్యం, 15,356 చ. కి. జనాభా, 15,77,267. పురుషులు 8,05,516; స్త్రీలు 7,71,751.

జిల్లాలో భూమి 15,37,838 హెక్టారులు; అడవి 5,05,990 హె. వ్యవసాయం జరుగుతున్నది 4,01,300 హె. బంజరు 2,59,965 హె.

తాలూకాలు, 9: కడప; రాయచోటి; కమలాపురం; రాజంపేట; సిద్ధవటం; బద్వేల్; జమ్మలమడుగు; ప్రొద్దుటూరు; పులివెందల.

జిల్లా కేంద్ర నగరం, కడప.

కరీం నగర్

వైశాల్యం, 11,824 చ. కి. జనాభా, 19,63,928. పురుషులు 9,89,572; స్త్రీలు 9,74,356.

జిల్లాలో భూమి, 11,88,499 హెక్టారులు. అడవి 2,54,726 హె. వ్యవసాయం జరుగుతున్నది 4,82,093 హె. బంజరు 90,196.

తాలూకాలు, 7: కరీంనగర్; సిరిసిళ్ళ: మెట్టుపల్లి; జగత్యాల; పెద్దపల్లి; మంథని, హుజూరాబాద్.

జిల్లా కేంద్ర నగరం, కరీం నగర్.

కర్నూలు

వైశాల్యం, 18,799 చ. కి. జనాభా, 19,82,090; పురుషులు 10,06,521; స్త్రీలు 9,75,569.

జిల్లాలో భూమి, 17,60,034 హెక్టారులు. దీనిలో అడవి 3,29,536 హె. వ్యవసాయం జరుగుతున్నది. 9,57,560 హె. బంజరు 1,23,336 హె.

తాలూకాలు, 11: ఆదోని; ఆలూరు; ఆళ్ళగడ్డ; ఆత్మకూరు; బంగనపల్లి; ద్రోణాచలం; కర్నూలు; కోయిలకుంట్ల; నంద్యాల; నంది కొట్కూరు; పత్తికొండ.

జిల్లా కేంద్ర నగరం, కర్నూలు.

కృష్ణ

వైశాల్యం, 8,734 చ. కి. జనాభా, 24,93,574; పురుషులు 12,69,399; స్త్రీలు 12,24,175.

జిల్లాలో భూమి, 8,79,694 హెక్టారులు. అడవి 76,478 హె. వ్యవసాయం జరుగుతున్నది 5,01,657 హె. బంజరు 62,939 హె.

తాలూకాలు, 10: బందరు; దీవి; గుడివాడ; కైకలూరు; నూజవీడు; గన్నవరం; తిరువూరు; విజయవాడ; నందిగామ; జగ్గయ్యపేట.

జిల్లా కేంద్ర నగరం, మచిలీపట్టణం.

ఖమ్మం

వైశాల్యం, 15,866 చ. కి. జనాభా, 13,69,892. పురుషులు 7,00,103; స్త్రీలు 6,69,789.

జిల్లాలో భూమి. 15,80,936 హెక్టారులు. దీనిలో అడవి 8,08,495 హె. వ్యవసాయం జరుగుతున్నది 4,05,715 హె. బంజరు 62,479 హె.

తాలూకాలు, 7: ఖమ్మం; మధిర; కొత్తగూడెం; ఎల్లాందు; బూరుగంపాడు; భద్రాచలం; నూగూరు.

జిల్లా కేంద్ర నగరం. ఖమ్మమెట్టు.

గుంటూరు

వైశాల్యం, 11,370 చ. కి. జనాభా, 28,44,488. పురుషులు 4,411,057; స్త్రీలు 14,03,431.

జిల్లాలో భూమి 11,32,824 హెక్టారులు. అడవి 1,69,939 హె. వ్యవసాయం జరుగుతున్నది 6,28,670 హె. బంజరు 42,965 హె.

తాలూకాలు, 8: సత్తెనపల్లి; గుంటూరు; తెనాలి; రేపల్లె; బాపట్ల; నరసరావుపేట; వినుకొండ; పల్నాడు.

జిల్లా కేంద్ర నగరం, గుంటూరు.

చిత్తూరు

వైశాల్యం, 15,763 చ. కి. జనాభా, 22,85,536. పురుషులు 11,66,232; స్త్రీలు 17,19,304.

జిల్లాలో భూమి, 15,13,596 హెక్టారులు. దీనిలో అడవి 4,54,125 హె. వ్యవసాయం జరుగుతున్నది 5,02,523 హె. బంజరు 1,70,417 హె.

తాలూకాలు, 11: మదనపల్లి; వాయల్పాడు; చంద్రగిరి; చిత్తూరు; పలమనేరు; పుంగనూరు; కాళహస్తి; పుత్తూరు; కుప్పం; సత్యవీడు; బంగారుపాళెం.

జిలా కేంద్ర నగరం, చిత్తూరు.

తూర్పు గోదావరి

వైశాల్యం, 10,940 చ. కి. జనాభా, 30,87,262. పురుషులు 15,46,865; స్త్రీలు 15,40,397.

జిలాలో భూమి, 10,81,843 హెక్టారులు. దీనిలో అడవి 89,806 హె. వ్యవసాయం జరుగుతున్నది, 4,13,693. బంజరు 56,584 హె.

తాలూకాలు, 14: రాజమండ్రి; పెద్దాపురం; రామచంద్రపురం; ఆలమూరు; కాకినాడ; అమలాపుర ; ముమ్మిడివరం; రాజోలు; కొత్తపేట; పిఠాపురం; తుని; ప్రత్తిపాడు; యల్లవరం; గంపచోడవరం.

జిలా కేంద్ర నగరం, కాకినాడ. జిల్లా కోర్టు మాత్రం రాజమండ్రిలో వుంది.

నల్లగొండ

వైశాల్యం, 14,242 చ. కి. జనాభా 18,19,738. పురుషులు 9,26,177; స్త్రీలు 8,93,561.

జిల్లాలో భూమి 14,22,324 హెక్టారులు. దీనిలో అడవి 82,548 హె. వ్యవసాయం జరుగుతున్నది, 5,77,106 హె. బంజరు 91,339 హె.

తాలూకాలు 7: వల్లగొండ; సూర్యాపేట; హుజూర్‌నగర్; మిరియాలగూడ; దేవరకొండ; భువనగిరి; రామన్నపేట.

జిలా కేంద్ర నగరం, నల్లగొండ.

నిజామాబాద్

వైశాల్యం, 7,969 చ. కి. జనాభా, 13,13,268. పురుషులు 6,57,089; స్త్రీలు 6,56,179,

జిలాలో భూమి, 8,06,215 హెక్టారులు. దీనిలో అడవి 1,78,580 హె. వ్యవసాయం జరుగుతున్నది, 3,10,043 హె. బంజరు 72,248 హె.

తాలూకాలు, 7: నిజామాబాద్; కామారెడ్డి; యల్లారెడ్డి; బన్‌స్వాడా; బోధన్; ఆర్మూర్; ముదునూర్.

జిల్లా కేంద్ర నగరం, నిజామాబాద్.

నెల్లూరు

వైశాల్యం, 13,053 చ. కి. జనాభా, 16,09,617. పురుషులు 8,10,701; స్త్రీలు 7,98,916.

జిల్లాలో భూమి 13,01,216 హెక్టారులు. దీనిలో అడవి 2,41,606 హె. వ్యవసాయం జరుగుతున్నది, 3,49,195 హె. బంజరు 1,95,406 హె.

తాలూకాలు, 9: నెల్లూరు; గూడూరు; నూళ్లూరుపేట; వెంకటగిరి; రావూరు; ఆత్మకూరు; ఉదయగిరి; కావలి; కోవూరు.

జిల్లా కేంద్ర నగరం, నెల్లూరు.

పడమటి గోదావరి

వైశాల్యం 7,780 చ. కి. జనాభా 23,74,306. పురుషులు 11,90,938; స్త్రీలు 11,83,368.

జిల్లాలో భూమి 7,79,538 హెక్టారులు. దీనిలో అడవి 89,806 హె. వ్యవసాయం జరుగుతున్నది, 4,13,337 హె. బంజరు 50,400 హె.

తాలూకాలు, 8: భీమవరం; చింతలపూడి; ఏలూరు; కొవ్వూరు; నరసాపురం; పోలవరం; తాడేపల్లిగూడెం, తణుకు.

జిలా కేంద్ర నగరం, ఏలూరు.

ప్రకాశం

వైశాల్యం 17,620 చ. కి. జనాభా 19,19,995. పురుషులు 9,66,180; స్త్రీలు 9,53,815.

జిల్లాలో భూమి 17,14,062 హెక్టారులు. దీనిలో అడవి 4,46,768 హె. వ్యవసాయం జరుగుతున్నది, 6,28,666 హె. బంజరు 4,46,763 హె.

తాలూకాలు, 9: ఒంగోలు; చీరాల; అద్దంకి; కందుకూరు; కనిగిరి; పొదిలి; దర్శి; మార్కాపురం; గిద్దలూరు.

జిల్లా కేంద్ర నగరం, ఒంగోలు.

మహబూబ్ నగర్

వైశాల్యం 18,419 చ. కి. జనాభా 19,32,082. పురుషులు 9,71,982; స్త్రీలు 9,60,100.

జిలాలో భూమి 18,47,241 హెక్టారులు. దీనిలో అడవి 3,01,130 హె. వ్యవసాయం జరుగుతున్నది, 9,60,982 హె. బంజరు 1,14,690 హె.

తాలూకాలు, 12: మహబూబ్ నగర్; వనపర్తి; ఆత్మకూర్; మఖ్తాల్; కొడంగల్; షాద్‌నగర్; కల్వకుర్తి; అచ్చంపేట; నగర కర్నూలు; కొలాపూర్; గద్వాల; అలంపూర్.

జిలా కేంద్ర నగరం, మహబూబ్ నగర్.

మెదకు

వైశాల్యం 9,685 చ. కి. జనాభా 14,67,944. పురుషులు 7,39,066; స్త్రీలు 7,28,878.

జిల్లాలో భూమి 9,51,903 హెక్టారులు. దీనిలో అడవి 1,03,614 హె. వ్యవసాయం జరుగుతున్నది, 4,28,651 హె. బంజరు 66,190 హె.

తాలూకాలు, 8: సంగారెడ్డి; నారాయణఖేడ్; ఆందోళ్; మెదకు; సిద్ధిపేట; గజవెల్లి; నరసాపూర్; జహీరాబాద్.

జిలా కేంద్ర నగరం, సంగారెడ్డి.

వరంగల్

వైశాల్యం 12,875 చ. కి. జనాభా 18,70,933, పురుషులు 9,56,734; స్త్రీలు 9,14,199.

జిల్లాలో భూమి 12,83,552 హెక్టారులు. దీనిలో అడవి 3,42,474 హె. వ్యవసాయం జరుగుతున్నది, 4,36,460 హె. బంజరు 50,525 హె.

తాలూకాలు, 6: వరంగల్; నరసంపేట; ములుగు; పర్కాల; జనగామ; మహబూబాబాద్.

జిలా కేంద్ర నగరం, వరంగల్.

విశాఖపట్టణం

వైశాల్యం 13,739 చ. కి. జనాభా, 28,05,366. పురుషులు 14,04,781; స్త్రీలు 14,00,585.

జిల్లాలో భూమి, 13,81,436 హెక్టారులు. దీనిలో అడవి 5,03,971 హె. వ్యవసాయం జరుగుతున్నది, 4,34,556 హె. బంజరు 2,09,031 హె.

తాలూకాలు, 11: విశాఖపట్టణం; అనకాపల్లి; యలమంచిలి; నర్సిపట్నం; చింతపల్లి; పాడేరు; చోడవరం; శృంగవరపుకోట; విజయనగరం; భీమునిపట్నం; గజపతి నగరం.

జిలా కేంద్ర నగరం, విశాఖపట్టణం.

శ్రీకాకుళం

వైశాల్యం, 9,743 చ. కి. జనాభా, 25,89,991. పురుషులు 12,79,085; స్త్రీలు 13,10,906.

జిల్లాలో భూమి, 9,67,176 హెక్టారులు. దీనిలో అడవి 1,50,933 హె. వ్యవసాయం జరుగుతున్నది, 4,96,723 హె. బంజరు 1,20,835 హె.

తాలూకాలు, 11: శ్రీకాకుళం; పాలకొండ; పార్వతీపురం; సాలూరు; బొబ్బిలి; చీపురుపల్లి; తెక్కలి; నరసన్నపేట; ఇచ్ఛాపురం; పాతపట్నం; సోంపేట.

జిలా కేంద్ర నగరం, శ్రీకాకుళం.

హైదరాబాద్

వైశాల్యం, 7,707 చ. కి. జనాభా 27,91,762. పురుషులు 14,42,372; స్త్రీలు 13,49,390.

జిలాలో భూమి 7,76,249 హెక్టారులు. దీనిలో అడవి 69,832 హె. వ్యవసాయం జరుగుతున్నది, 3,18,992 హె. బంజరు 44,311.

తాలూకాలు, 9: హైదరాబాదు పడమట; హైదరాబాద్ తూర్పు; హైదరాబాద్ పట్టణం; చేవెళ్ళ; మేడ్చల్; ఇబ్రహీం పట్టణం; పరిగి; తాండూర్; వికారాబాద్.

జిల్లా కేంద్ర నగరం, హైదరాబాద్.

జాతీయ వికాస కార్యక్రమం

గ్రామాభ్యుదయానికి దేశమంతటా కమ్యూనిటీ ప్రాజెక్టులూ, జాతీయవికాస కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. గ్రామాలలోని ప్రజల సహకారంతో గ్రామ జీవితంలో ఆర్థికంగా, సాంఘికంగా క్రమానుగతమైన మార్పు తీసుకరావడమే యీ కార్యక్రమాల ఉద్దేశం. వ్యవసాయాభివృద్ధి, రవాణా సౌకర్యాలు, విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, గ్రామీణ పరిశ్రమలు, సహకారోద్యమము వీటిని పెంపొందించడానికే యీ కార్యక్రమాలు ప్రారంభించబడినవి. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమంలో బంజరు భూముల సాగు, మైనర్ ఇరిగేషన్ స్కీములు, కొత్త పద్ధతులలో సేద్యం, మేలురకపు విత్తనాల

ఉపయోగం, రసాయనపు ఎరువులు, పచ్చి ఎరువుల వాడకము, పశు సంపదను ఎక్కువ చేయడం మొదలయిన కృషి చేర్చబడింది.

ఒక్కొక్క కమ్యూనిటీ ప్రాజెక్టు మూడు బ్లాకులక్రింద విభజించ బడుతుంది. ఒక్కొక్క బ్లాకులో 100 గ్రామాలు ఉంటాయి. అయిదేసి గ్రామాలు ఒక గ్రూపుగా ఏర్పాటు చేయబడి 20 గ్రూపులు ఒక బ్లాకుగా ఉంటాయి. ఒక్కొక్కబ్లాకు, ఒక బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు ఆధీనంలో వుంటుంది.

జాతీయ వికాస కేంద్రాలు

కమ్యూనిటీ ప్రాజెక్టులలో జరిగే పనికంటె కొంచెము తక్కువ ఉధృతిలో, చిన్నచిన్న ప్రాంతాలలో ప్రజాసహకారంతో, గ్రామీణాభ్యుదయాన్ని పెంపొందించడానికి, జాతీయ వికాస కేంద్రాలు ఏర్పాటు చేయబడినది. ఈ కేంద్రాలలో కొంతకాలం పని జరిగినతరువాత, వీటిని ప్రాజెక్టులక్రింద మార్చడానికి సులువుగా వుంటుంది.

ఇలా పని జరిగే ఒక్కొక్క బ్లాకులో దాదాపు 100 గ్రామాలు (రెండు ఫిర్కాలు) వుంటాయి. ఇచ్చట అమలు జరుపబడే అభివృద్ధి కార్యక్రమాలకు అయే ఖర్చులో సగాన్ని ధనరూపంలోగాని, కాయ కష్టరూపంలోగాని ఆప్రాంతంలోని ప్రజలు భరించాలి.

1978 జనవరి నాటికి ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 324 కమ్యూనిటీ బ్లాకులు వున్నాయి.

పంచాయతీ సమితులు

జిల్లాకు ఒకటి చొప్పున, ఆంధ్రప్రదేశ్ లోని 21 జిలాలలోను పంచాయితీ సమితులు 1959 జూలై 1 తేదీన ఏర్పాటు చేయబడినవి. అలా ఏర్పాటు చేయబడిన సమితులలో ఒకదానికి 1959 అక్టోబరు 19 తేదీన మహబూబ్ నగర్ జిలాలో, ప్రధానమంత్రి నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

ప్రతి పంచాయితీ సమితి, సమాజ వికాస కార్యక్రమం అమలు జరుపుతూన్న డెవలప్ మెంటు బ్లాకు ప్రాంతంలో ఏర్పాటు చేయబడినది.

ఆ బ్లాకు ప్రాంతంలో జరుగవలసిన అభివృద్ధి కార్యక్రమం అంతా పీలైనంతవరకు, పంచాయితీ సమితికి అప్పగించబడుతుంది. వ్యవసాయాభివృద్ధి, చిన్న పరిశ్రమల అభివృద్ధి, విద్య, సాంఘిక సంక్షేమం మొదలైన కార్యక్రమాల నిర్వహణ, సమితికి అప్పగించబడుతుంది. మద్య నిషేధ కార్యక్రమాన్ని అమలు జరపడం; చిన్న నీటి వసతులను ఏర్పాటు చెయ్యడం, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలకు సహాయం చెయ్యడంకూడా పంచాయితీసమితి బాధ్యతలుగా వుంటాయి.

అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించబడిన డబ్బు, గవర్నమెంటు ఇచ్చే గ్రాంటులు, అఖిలభారత సంస్థలు యిచ్చే విరాళాలు, ప్రజలు యిచ్చే విరాళాలు, పంచాయితీ సమితి కార్యక్రమాలకు వినియోగింపబడుతవి.

పంచాయితీ సమితి ఏర్పాటుచేయబడిన బ్లాకులోవున్న గ్రామాలలోని పంచాయితి ప్రెసిడెంట్లు, పంచాయితీలులేని గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి ఒక్కొకరు చొప్పున కలెక్టరుచే నామినేట్ చేయబడినవారు అయిదుగురు, పంచాయితి సమితిలో సభ్యులుగా ఉంటారు. బ్లాక ప్రాంతంలోని శాసనసభ్యులు పంచాయితి సమితి సమావేశాలకు హాజరై చర్చలో పాల్గొనవచ్చును. కాని వీరికి ఓటుచేసే హక్కు ఉండదు.

ప్రతి బ్లాకులోని బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు, ఆ పంచాయితీ సమితికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ఉంటాడు. పంచాయితి సమితి నిర్ణయాలను అమలు జరపడానికి ఆయనకు సంపూర్ణాధికారాలు ఉంటాయి.

1978 జనవరి 1 నాటికి రాష్ట్రములోని 324 కమ్యూనిటీ డెవలప్ మెంటు బ్లాకులలో 324 పంచాయితీ సమితులు ఏర్పాటు చేయబడినవి. జిల్లాలవారిగా, వాటి సంఖ్య ఇది:

అనంతపురం_16: అదిలాబాద్_11; కడప_12; కరీంనగర్_14; కర్నూలు_17; కృష్ణ_17; ఖమ్మం మెట్_13; గుంటూరు_25; చిత్తూరు_19; తూర్పుగోదావరి_20; నల్లగొండ_15; నిజామాబాద్_9; నెల్లూరు_21; పడమటి గోదావరి_16; మహబూబ్ నగర్_16; మెదక_10; వరంగల్ం_14; విశాఖ పట్టణం_24; శ్రీకాకుళం_24; హైదరాబాదు_8.

1977 ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో మొత్తం 15,964 గ్రామ పంచాయితీలు వున్నాయి.

జిల్లా పరిషత్తులు

అదివరకు రాష్ట్రంలో వున్న జిలా బోర్డులను రద్దుచేసి 1959 డిసెంబరు 1 నుంచి ప్రతి జిలాకు ఒక జిలా పరిషత్తును ఏర్పాటుచేయడం జరిగింది. ప్రతి జిల్లా పరిషత్తులోను, ఈ క్రింవారు సభ్యులుగా వుంటారు.

జిలాలోని పంచాయితీ సమితుల అధ్యక్షులందరు, జిలా కలెక్టరు; జిలానుంచి రాష్ట్ర అసెంబ్లికి ఎన్నిక అయిన సభ్యులందరూ; ఆ జిల్లా వాస్తవ్యులుగా పరిగణించబడిన లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులు; ఆ జిలా నుంచి లోక్ సభకు ఎన్నిక అయిన సభ్యులందరు; ఆ జిల్లా వాస్తవ్యులుగా పరిగణించబడిన రాజ్యసభ సభ్యులు; పంచాయితి సమితి ఏర్పడిన ప్రతి బ్లాకుకి ఆ బ్లాకులో నివసిస్తూ, పంచాయితీల అధ్యక్షులచే ఎన్నుకోబడిన వ్యక్తి.

పైవారు కాక, సభ్యులచేత ఎన్నుకోబడిన ఒక మహిళ, జనాభాలో తమ వంతునుబట్టి, ఒకరు గాని ఇద్దరు గాని షెడ్యూల్డు జాతుల ప్రతినిధులు.

ఒకే వ్యక్తి, రెండు పరిషత్తులలో సభ్యుడుగా వుండకూడదు.

ఈ జిలా పరిషత్తు ఈ దిగువ కార్యక్రమాల విషయంలో పర్యవేక్షణ చేస్తుంది. ప్రణాళికలు; సమాజాభివృద్ధి; రాకపోకల సౌకర్యాలు; ఆహారం; వ్యవసాయం; పశుపోషణ; అడవులు; నీటి పారుదల; విద్యుచ్ఛక్తి; కుటీర; గ్రామ; చిన్నపరిశ్రమలు; విద్య; వైద్య; ప్రజారోగ్య సేవలు; సాంఘిక; సంక్షేమం; పన్నులు; ఆర్థిక వ్యవహారాలు.

స్థానిక పరిపాలన సంస్థలు

ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు నగరానికి, సికింద్రాబాదు నగరానికి కలిపి ఒకే మునిసిపల్ కార్పొరేషన్ వుంది.

నగర మునిసిపాలిటీలు 83 వున్నాయి. అవేమిటంచే:

అనకాపల్లి; అనంతపురం; అమలాపురం; ఆదిలాబాదు; ఆదోని; ఎమ్మిగనూరు; ఏలూరు; ఒంగోలు; కడప; కదిరి; కరీంనగర్; కర్నూలు; కాకినాడ; కాగజ్ నగర్; కావలి; కాళహస్తి; కొత్తగూడెం; కొవ్వూరు; ఖమ్మం; గద్వాల; గుంటకల్; గుంటూరు; గుడివాడ; గూడూరు; చిత్తూరు; చిలకలూరిపేట; చీరాల; జగిత్యాల; జనగామ; జహీరాబాదు; తాండూరు; తాడిపత్రి; తాడేపల్లిగూడెం; తిరుపతి; తెనాలి; తుని; ధర్మవరం; నంద్యాల; నరసారావుపేట; నరసాపురం; నల్లగొండ; నారాయణపేట; నిజామాబాదు; నిడదవోలు; నిర్మల్; నెల్లూరు; పాలకొల్లు; పార్వతీపురం; పిఠాపురం; పెద్దాపురం; పొన్నూరు; ప్రొద్దుటూరు; బాపట్ల; బొబ్బిలి; బోధన్; భద్రాచలం; భీమవరం; భీమునిపట్టణం; భువనగిరి; మచిలీపట్టణం; మదనపల్లి; మంగళగిరి; మంచేరియాల్; మండపేట; మహబూబ్ నగర్; మార్కాపురం; మెదక్; రామచంద్రపురం; రాజమండ్రి; రాయదుర్గం; రేపల్లె; వరంగల్; విజయనగరం; విజయవాడ; విశాఖపట్టణం; శ్రీకాకుళం; సంగారెడ్డి; సదాశివపేట; సామర్లకోట; సూలూరు; సిద్ధిపేట; సూర్యాపేట; హిందూపూర్.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 15,928 గ్రామ పంచాయితీలు వున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాజధాని

ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదు నగరం. ఈ నగరం, సికిందరాబాదు నగరం రెండూ కలిసివున్నాయి. రెండింటి వైశాల్యము 96 చ. మైళ్ళు. హైదరాబాదు నగరం మాత్రం 60 చ. మైళ్ళు. ఈ రెండు నగరాల జనాభా 12,51,118. వీనిలో హైదరాబాదులో 9,31,082 మంది, సికిందరాబాదులో 1,37,471 మంది ఉన్నారు.

ఈ నగరం సముద్రమట్టానికి 2,000 అడుగుల ఎత్తున వున్నది. అందువలన ఇచ్చట, ఎండకాలములో వేడిమి 104 డిగ్రీలు ఫారన్‌హీట్ (40 డిగ్రీలు సెంటిగ్రేడ్) కన్న ఎక్కువ వుండదు. చలికాలంలో 50 డిగ్రీలు ఫారన్‌హీట్ (16 డిగ్రీలు సెంటిగ్రేడ్) వరకు వుంటుంది.

హైదరాబాదు నగరం, క్రీస్తుశకము 1589 లో గోలకొండ నవాబు మహమ్మద్ కులికుతుబ్ షాచే నిర్మింపబడినది. అప్పుడు ఆనగరానికి భాగ్యనగర్ అని పేరు, క్రమంగా ఈ నగరం పెరిగింది.

1978 ఎన్నికలు

1978 ఫిబ్రవరి 25 వ తేదినాడు రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికలలో పోటీ లేకుండా ఒక్కరుకూడా ఎన్నిక అవలేదు. మొత్తం 294 సీనాలకు మొత్తం 1535 మంది పోటీ చేశారు.

1978 ఎన్నికల నాటికి రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 2,83,56,992. వీనిలో ఏ ఏ పార్టీ ఎన్నిఓట్లు సంపాదించుకున్నదీ వివరాలు ఇవి:

ఇందిర కాంగ్రెసు:	82,82,400
జనత:	57,75,186
కాంగ్రెసు:	33,70,301
మార్క్సిస్టు:	5,48,262
సి. పి. ఐ:	8,61,000

రాష్ట్ర అసెంబ్లీలోని 294 స్థానాలలో 38 స్థానాలు షెడ్యూల్డు కులాలకు, 10 స్థానాలు షెడ్యూల్డు కొండజాతులకు ప్రత్యేకించబడినవి.

ప్రస్తుత శాసన సభ

రాష్ట్రంలో లెజిస్లేటివ్ కౌన్సిలు, అసెంబ్లి వున్నాయి. అసెంబి రాష్ట్ర నిర్మాణం జరిగినప్పటినుంచీ వున్నది. కౌన్సిల్ 1958 జూలై 1 న ఏర్పాటు చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలు ఎన్నికలు మొట్టమొదట 1958 జూన్ నెలలో జరిగినవి. ఈ సభ్యులలో కొందరు 1960 జూలై వరకు, కొందరు 1962 జులై వరకు, తక్కినవారు 1964 జులై వరకు సభ్యులుగా వున్నారు. ఈ సభ్యుల పదవీ పరిమితి ముగిసేలోపల వారి సీనాలకు మళ్ళీ ఎన్నికలు జరిగినవి. అంటే పతి రెండేసి యేండ్లకు

కౌన్సిల్‌లోని మూడవవంతు స్థానాలకు ఎన్నిక జరుగుతుందన్నమాట. అయితే, 1960 నుంచి జరిగిన ఎన్నికలలో సభ్యత్వం పొందినవారి పదవీ పరిమితి ఆరేసి సంవత్సరాలు వుంటుంది. ఆ ప్రకారం 1960 లోను, 1962 లోను, 1964 లోను, 1966 లోను, 1968 లోను, 1970 లోను, 1972 లోను, 1974 లోను, 1976 లోను, 1978 లోను ఎన్నికలు జరిగినవి.

చైర్మన్ :

వైస్ చైర్మన్ : సయ్యద్ ముఖాషిర్ పా.

ప్రస్తుతపు సభ్యులు, వారి నియోజక వర్గాలు, పదవీ పరిమితి వివరాలు ఇవి :

అసెంబ్లిచే ఎన్నుకోబడినవారు 31.

1980 జులైవరకు 10 : వీరమాచనేని వెంకటనారాయణ; కమ్మిలి అప్పారావు; వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు; మీర్ అక్బర్ ఆలి నాసిరి; టి. ఎన్. సదాలక్ష్మి; బి. రాం దేవ్; ఆదినారాయణరెడ్డి; కె. గోశయ్య; కొండ్రు సుబ్బారావు. (ఒక స్థానం ఖాళీ)

1982 జులైవరకు 10 : అల్లూరి బాపినీడు; చేబ్రోలు హనుమయ్య; కె. ఎల్. మహేంద్ర; యాతం మహానందిరెడ్డి; వడ్డె నాగేశ్వరరావు; గుణపాటి రామచంద్రారెడ్డి; శ్రీమతి జె. ఎం. రాజమణిదేవి; పి. రాజ గోపాల నాయుడు; తోటకూర వెంకటప్పయ్య; (ఒక స్థానం ఖాళీ).

1984 జులై 1 వరకు : బి. వెంకటరామరెడ్డి; ఎం. ఎం. హషీమ్; ఎన్. జనార్దనరెడ్డి; జి. వి. సుధాకరరావు; పి. వి. చౌదరి; జి. వెంకట స్వామి; కంతేటి సత్యనారాయణరాజు; శ్రీమతి సి. హెచ్. సంతోషం; మోటూరి హనుమంతరావు; శ్రీమతి కుముదినినాయక్; టి. పాంచజన్యం.

స్థానిక సంస్థల నియోజకవర్గాలనుంచి ఎన్నుకోబడినవారు 31.

ఉత్తర సర్కారులనుంచి 4 : రావు వెంకటగోపాలకృష్ణ రంగా రావు; గొర్లె శ్రీరాములునాయుడు; పూసపాటి లక్ష్మినరసింహరాజు; రూతల లచ్చాపాత్రుడు; వీరు నలుగురూ 1980 జులైవరకు.

మధ్య సర్కారులనుంచి 4 : ఖాళీ.

దక్షిణ సర్కారులనుంచి 6 : ఖాళీ.

ఉత్తర తెలంగాణానుంచి 5: వి. పురుషోత్తంరెడ్డి; వేదవల్లి వెంకటరెడ్డి; సయ్యద్ ముకాస్సిర్ షా; ఎంగంటి గోపాలరావు: ఎ. వి. నారాయణరెడ్డి; వీరు 1980 జులైవరకు.

రాయలసీమనుంచి 6: ఖాళీ.

దక్షిణ తెలంగాణానుంచి 6: ఖాళీ.

పట్టభద్రుల నియోజకవర్గాలనుండి ఎన్నుకోబడినవారు 8.

సర్కారు జిల్లాలనుంచి 3: పి. వి. చలపతిరావు; తన్నీరు బుల్లెయ్య; జూపూడి యజ్ఞనారాయణ. వీరు 1980 జులైవరకు.

రాయలసీమనుంచి 2: ఎ. సంజీవరెడ్డి; డి. సూర్యప్రకాశరెడ్డి. వీరిద్దరూ 1982 జులైవరకు.

తెలంగాణానుంచి 3: వి. జగపతిరావు; కె. కేశవరావు. వీరిద్దరూ 1984 జులైవరకు.

ఉపాధ్యాయుల నియోజక వర్గాలనుంచి ఎన్నుకోబడినవారు 8.

తెలంగాణానుంచి 2: ఎ. శ్యామసుందరరావు; ఎస్. హిమవంతరావు. వీరిద్దరూ 1984 జులైవరకు.

రాయలసీమనుంచి 2: ఎం. మాధవరావు; పి. భుజంగరావు. వీరిద్దరూ 1982 జులైవరకు.

సర్కారు జిల్లాలనుంచి 4: మరుపు బాలకృష్ణమ్మ; దండు శివరామరాజు; కొల్లూరి కోటీశ్వరరావు; ఎం. కె. మాణిక్యరావు. వీరు నలుగురూ 1980 జులైవరకు.

గవర్నర్చే నామినేట్ చేయబడినవారు 12:

1980 జులైవరకు 4: శ్రీమతి రోడా మిస్త్రి; అబ్దుల్ రహమాన్ ఖాన్; ప్రగడ కోటయ్య; అమర్ సింగ్ రతోడ్.

1982 జులై 8 వరకు: హఫీజ్ ఆబు యూసఫ్; ఎ. చక్రపాణి; పాయం మీనయ్య; కె. వెంకటేశ్వరరావు.

1984 జులైవరకు: బోయి భీమన్న; ఎన్. శ్రీరామమూర్తి; శ్రీమతి ఉమ వెంకటరామరెడ్డి; శ్రీమతి సంయుక్త బుల్లయ్య.

అసెంబ్లీ

అసెంబ్లీలో మొత్తం 295 సభ్యులలోనూ ప్రజలచే యెన్నుకో బడిన సభ్యులు 294 మంది, ఆంగ్లో-ఇండియనుల ప్రతినిధిగా గవర్నర్ చే నామినేట్ చేయబడిన సభ్యుడు ఒకరు.

స్పీకర్ : దీవి కొండయ్య చౌదరి.

డిప్యూటీ స్పీకర్ : కె. ప్రభాకరరెడ్డి.

స్పీకర్ జీతం నెలకు రు. 1,500; కారు అలవెన్సు రు. 750; ఉచిత గృహావసతి.

శాసన సభ్యుల పేర్లు జిల్లాల, పార్టీలవారీగా క్రమంలో మొదట సభ్యుని పేరు. తరువాత నియోజక వర్గంపేరు, ఈ క్రింద ప్రకటించ బడినవి.

అనంతపురం

మొత్తం సభ్యులు, 14. వీరిలో ఇందిర కాంగ్రెసు, 12; జనత, 2.

ఇందిర కాంగ్రెసు, 12 : నిజాంవలి, కదిరి; అగిశం వీరప్ప, నల్లమడ; పి. బయ్యపరెడ్డి, గోరంట్ల; కె. తిప్పెస్వామి, హిందూపూర్; వై. తిమ్మారెడ్డి, మడకశిర; సోమందపల్లి నారాయణరెడ్డి, పెనుకొండ; కె. బి. చెన్నమల్లప్ప, రాయదుర్గం; ఆర్. వేమన్న, ఉరవకొండ; కె. వెంకటరామయ్య, గుత్తి; బి. టి. ఎల్. ఎన్. చౌదరి, అనంతపురం; జి. అనంతరెడ్డి, ధర్మవరం; దిడ్డెకుంట వెంకటరెడ్డి, తాడిపత్రి.

జనత, 2 : హింది నరసప్ప, కల్యాణదుర్గ్ (షెడ్యూల్డ్ కాస్ట్); బి. రుక్మిణిదేవి, సింగనమల (షెడ్యూల్డ్ కాస్ట్).

ఆదిలాబాద్

మొత్తం సభ్యులు, 9. వీరిలో ఇందిర కాంగ్రెసు, 5; జనత 1; కాంగ్రెసు, 2; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 5 : పి. గంగారెడ్డి, నిర్మల్; టి. అమర్ సింగ్, బవుత్ (షెడ్యూల్డ్ ట్రైబ్స్); అంబాజీ, ఖానాపూర్ (షెడ్యూల్డ్

ట్రైబ్స్); దాసరి నరసయ్య, అసిఫాబాద్ (షెడ్యూల్డ్ కాస్ట్స్); సి. నారాయణ, చిన్నూరు.

జనత, 1: చెంచు లక్ష్మయ్య, లక్సెట్టిపేట.

కాంగ్రెసు, 2: గడ్డన్న, ముధోర్; కె. వి. కేశవులు, సిర్పూరు,

స్వతంత్రులు, 1: చిలుకూరి రామచంద్రారెడ్డి, ఆదిలాబాద్.

కడప

మొత్తం సభ్యులు, 11. వీరిలో ఇందిర కాంగ్రెసు, 3; జనత, 4; కాంగ్రెసు, 2; స్వతంత్రులు, 2.

ఇందిర కాంగ్రెసు, 3: గడికోట రామసుబ్బారెడ్డి, లక్కిరెడ్డిపల్లి; గజల రంగారెడ్డి, కడప; చంద్ర ఓబులరెడ్డి రామిరెడ్డి, ప్రొద్దుటూరు.

జనత, 4: నిడిగంటి వెంకటసుబ్బయ్య, కోడూరు (షెడ్యూల్డ్ కాస్ట్స్); సుగవాసి పాలకొండ్రాయుడు, రాయచోటి; వడ్డమాని శివరామకృష్ణారావు, బద్వేల్; చవ్వామోరమ్మగారి రామనాథరెడ్డి, జమ్మలమడుగు.

కాంగ్రెసు, 2: శ్రీమతి కొండూరు ప్రభావతమ్మ, రాజంపేట; వై. ఎస్. రాజశేఖరరెడ్డి, పులివెందల.

స్వతంత్రులు, 2: డి. ఎల్. రవీంద్రరెడ్డి, మైదుకూరు; పార్ల శివారెడ్డి, కమలాపురం.

కరీం నగర్

మొత్తం సభ్యులు, 13. వీరిలో ఇందిర కాంగ్రెసు, 9; జనత, 1; కాంగ్రెసు, 1; కమ్యూనిస్టుపార్టీ (మితవాద) 2.

ఇందిర కాంగ్రెసు, 9: సి. నారాయణరెడ్డి, మంథని; జి. రాజీరెడ్డి, పెద్దపల్లి; జి. ఈశ్వర్, మైదారం (షెడ్యూల్డ్ కాస్ట్స్); నలుమాచు కొండయ్య, కరీంనగర్; సేలకొండ శ్రీపతిరావు, చొప్పదండి: దేవకొండ సురేంద్రరావు, జగత్యాల; అంబళ్ళ రాజారాం, బుగ్గారం;

వరి నేని వెంకటేశ్వరరావు, మెట్టుపల్లి; పాటిరాజం, నేరళ్ళ (షెడ్యూల్డ్ కాస్ట్స్).

జనత, 1: పరిపాటి జనార్దన్ రెడ్డి, కమలాపురం.

కాంగ్రెసు, 1: దుగ్గిరాల వెంకటరావు, హుజూరాబాద్.

మితవాద కమ్యూనిస్టుపార్టీ, 2: దేశిని చినమల్లయ్య, ఇందుర్తి; చెన్నమనేని రాజేశ్వరరావు, సిరిసిల్ల.

కర్నూలు

మొత్తం సభ్యులు, 13. వీరిలో ఇందిర కాంగ్రెసు, 8; జనత, 3; కాంగ్రెసు, 1; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 8: ఈరన్న, ఆలూర్ (షెడ్యూల్డ్ కాస్ట్స్); హెచ్. సత్యనారాయణ, ఆదోని; హనుమంతరెడ్డి, ఎమ్మిగనూరు; మహమ్మద్ ఇబ్రహీం ఖాన్, కర్నూలు; కె. బి. నరసప్ప, పత్తికొండ; కె. ఇ. కృష్ణమూర్తి, డోన్; బైరెడ్డి శేషశయనరెడ్డి, నందికొట్కూరు; ఎ. వెంగళరెడ్డి, ఆత్మకూరు.

జనత, 3: కె. అంకిరెడ్డి, కోయిల్‌కుంట్ల: ఈరసు అయ్యపురెడ్డి, పాణ్యం; బొజ్జా వెంకటరెడ్డి, నంద్యాల.

కాంగ్రెసు, 1: డి. మునుస్వామి, కొడుమూరు (షెడ్యూల్డ్ కాస్ట్స్).

స్వతంత్రులు, 1: గంగుల తిమ్మారెడ్డి, ఆళ్ళగడ్డ.

కృష్ణ

మొత్తం సభ్యులు, 17. వీరిలో ఇందిర కాంగ్రెసు, 7; జనత, 4; కాంగ్రెసు, 3; అతివాద కమ్యూనిస్టుపార్టీ, 1; స్వతంత్రులు, 1. (ఒక స్థానం ఖాళీ).

ఇందిర కాంగ్రెసు, 7: బొద్దులూరు రామారావు, జగ్గయ్యపేట; మోతిన చిన్న, విజయవాడ పడమర; నాదెండ్ల భాస్కరరావు, విజయవాడ తూర్పు; కోనేరు రంగారావు, కంకిపాడు; వక్కలగడ్డ ఆదం,

తిరువూరు (షెడ్యూల్డ్ కాస్ట్స్); పాలడుగు వెంకటరావు, నూజవీడు; కఠారి సత్యనారాయణ, గుడివాడ.

జనత, 4: ముక్కపాటి వెంకటేశ్వరరావు, నందిగామ; వడ్డి శోభనాద్రీశ్వరరావు, వుయ్యూరు; బూరగడ్డ నిరంజనరావు, మల్లేశ్వరం; వడ్డి రంగారావు, బందరు.

కాంగ్రెసు, 3: చనుమోలు వెంకటరావు, మైలవరం; పిన్నమనేని కోటీశ్వరరావు, ముదినేపల్లి; మండలి వెంకటకృష్ణారావు, అవనిగడ్డ.

అతివాద కమ్యూనిస్టుపార్టీ, 1: పుచ్చలపల్లి సుందరయ్య, గన్నవరం.

స్వతంత్రులు, 1: కానుమూరు బాడిరాజు, కైకలూరు.

ఖమ్మం

మొత్తం సభ్యులు, 9. వీరిలో ఇందిర కాంగ్రెసు, 4; జనత, 1; కాంగ్రెసు, 2; అతివాద కమ్యూనిస్టు, 1; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 4: బండారు ప్రసాదరావు, మధిర; పాటి పింజర హుసేన్, పాలేర్ (షెడ్యూల్డ్ కాస్ట్స్); కేసర అనంతరెడ్డి, ఖమ్మం; బొగ్గారపు సీతారామయ్య, సుజాత్‌నగర్.

జనత, 1: చేకూరి కాశయ్య, కొత్తగూడెం.

కాంగ్రెసు, 2: పుసెం రామచంద్రయ్య, బూర్గంపాడు (షెడ్యూల్డ్ ట్రైబ్స్); జలగం వెంగళరావు, సత్తుపల్లి.

అతివాద కమ్యూనిస్టు, 1: మర్ల యర్రయ్యరెడ్డి, భద్రాచలం (షెడ్యూల్డు ట్రైబ్స్).

స్వతంత్రులు, 1: చాపల యర్రయ్య, ఎల్లాండు (షెడ్యూల్డ్ కాస్ట్స్).

గుంటూరు

మొత్తం సభ్యులు, 19. వీరిలో ఇందిర కాంగ్రెసు, 12; జనత, 4; కాంగ్రెసు, 1; అతివాద కమ్యూనిస్టు, 1; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 12: యడ్లపాటి వెంకటరావు, వేమూరు; జి. వేదాంతరావు, దుగ్గిరాల; గోగినేని నాగేశ్వరరావు, పొన్నూరు; కోన ప్రభాకరరావు, బాపట్ల; కారుమూరు లక్ష్మీనారాయణరెడ్డి, ప్రత్తిపాడు; లింగంశెట్టి ఈశ్వరరావు, గుంటూరు_1; గాదె వీరాంజనేయ శర్మ, గుంటూరు_2; తవనంపల్లి అమృతరావు, తాడికొండ (షెడ్యూల్డ్ కాస్ట్స్); రావెల వెంకటరావు, సత్తెనపల్లి; గడివూడి మల్లికార్జునరావు, గురజాల; చల్లా నారపరెడ్డి, మాచర్ల; సోమేపల్లి సాంబయ్య, చిలకలూరిపేట.

జనత, 4: ఈపూరు సుబ్బారావు, కూచినపూడి; శ్రీమతి దొడ్డపనేని ఇందిర, తెనాలి; జి. వి. రత్తయ్య, మంగళగిరి; గణపా రామస్వామి రెడ్డి, పెదకూరపాడు.

కాంగ్రెసు, 1: కాసు వెంకటకృష్ణారెడ్డి, నరసరావుపేట.

అతివాద కమ్యూనిస్టు, 1: కొరటాల సత్యనారాయణ, రేపల్లె.

స్వతంత్రులు, 1: ఆవుదారి వెంకటేశ్వర్లు, వినుకొండ.

చిత్తూరు

మొత్తం సభ్యులు, 15. వీరిలో ఇందిర కాంగ్రెసు, 12; జనత, 3.

ఇందిర కాంగ్రెసు, 12: పున్నం సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీకాళహస్తి; సి. దాసు, సత్యవీడు (షెడ్యూల్డ్ కాస్ట్స్); రెడ్డివారి చెంగారెడ్డి, నగరి; ఎ. రత్నం, పలమనేరు (షెడ్యూల్డ్ కాస్ట్స్); బి. ఆర్. దొరస్వామినాయుడు, కుప్పం; కె. వి. పతి, పుంగనూరు; గంగారపు వెంకటనారాయణరెడ్డి, మదనపల్లి; ఎ. మోహన్ రెడ్డి, తంబళ్ళపల్లి; నల్లారి అమరనాథరెడ్డి, వాయల్పాడు; మొఘుల్ సైఫుల్లాబేగ్, పీలేరు; నార చంద్రబాబు నాయుడు, చంద్రగిరి; అగరాల ఈశ్వరరెడ్డి, తిరుపతి.

జనత, 3: కె. బి. సిద్దయ్య, పుత్తూరు; బంగళా ఆర్ముగం, వేపంజేరి (షెడ్యూల్డ్ కాస్ట్స్); ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి, చిత్తూరు.

తూర్పు గోదావరి

మొత్తం సభ్యులు, 21. వీరిలో ఇందిర కాంగ్రెసు, 12; జనత, 6; కాంగ్రెసు, 2; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 12: గొల్లెల ప్రకాశరావు, యల్లవరం షెడ్యూల్డు ట్రైబ్స్); వల్లె పద్మరాజు, బూరుగుపూడి; శ్రీమతి తడవర్తి సత్యవతి, రాజమండ్రి; పంతం పద్మనాభం, జగ్గంపేట; ఉండవల్లి నారాయణమూర్తి, పెద్దాపురం; కొప్పన వెంకట చంద్రమోహనరావు, పిఠాపురం; మట్టా వెంకటరమణ, సంపర; మల్లాది స్వామి, కాకినాడ; సంగీతం వెంకటరెడ్డి, ఆలమూరు; మోకా శ్రీ విష్ణుప్రసాదరావు, ముమ్మిడివరం (షెడ్యూల్డు కాస్ట్స్); దేవరపల్లి వెంకటపతి, ఆళ్ళవరం (షెడ్యూల్డు కాస్టస్); నీతిపూడి గణపతిరావు, నగరం (షెడ్యూల్డు కాస్టస్).

జనత, 6: పట్టంశెట్టి అమ్మిరాజు, కడియం; ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు; బిరుదా సూర్యనారాయణ, తాళ్ళరేవు; పడాల అమ్మిరెడ్డి, అనపర్తి; పాలచొల్లు వెంకట శ్రీరామరావు, అమలాపురం; మంతెన వెంకట సూర్యసుబ్బరాజు, కొత్తపేట.

కాంగ్రెసు, 2: శ్రీమతి ఎం. ఎన్. విజయలక్ష్మిదేవి, తుని; రుద్రరాజు రామలింగరాజు, రాజోలు.

స్వతంత్రులు, 1: పిల్లి అప్పారావు, రామచంద్రపురం.

నల్లగొండ

మొత్తం సభ్యులు, 12. వీరిలో ఇందిర కాంగ్రెసు, 7; జనత, 1; కాంగ్రెసు, 1; అతివాద కమ్యూనిస్టు, 3.

ఇందిర కాంగ్రెసు, 7: అనుములపురి పరంధాములు, సూర్యాపేట (షెడ్యూల్డు కాస్టస్); నిమ్మల రాములు, చలకుర్తి; గుత్తా మోహన్ రెడ్డి, నల్లగొండ; కొమ్మి పాపయ్య, రామన్నపేట; సాల్లూరి పోచయ్య, ఆలేర్ (షెడ్యూల్డు కాస్టస్); కొమ్మిడి నరసింహారెడ్డి, భోన్‌గిర్; డి. రవీంద్రనాయక్, దేవరకొండ (షెడ్యూల్డు ట్రైబ్స్).

జనత, 1: అక్కిరాజు వాసుదేవరావు, కోదాడ.

కాంగ్రెసు, 1: పాలవాయి గోవర్ధనరెడ్డి, ముంగోడు.

అతివాద కమ్యూనిస్టు, 3: శ్రీమతి మల్లు స్వరాజ్యం, తుంగదుర్తి; అరిబండ లక్ష్మీనారాయణ, మిరియాలగూడ; నర్రా రాఘవరెడ్డి, నకరికల్లు.

నిజామాబాద్

మొత్తం సభ్యులు, 9. అందరూ ఇందిర కాంగ్రెసే.

ఇందిర కాంగ్రెసు, 9: గడ్డం రాజారావు, బాలకొండ; సంతోష రెడ్డి, ఆర్మూరు; బి. బాలయ్య, కామారెడ్డి; తాడూర్ బాలగౌడ్, యల్లారెడ్డి; గంగారాం, జుక్కల్ (షెడ్యూల్డు కాస్టు); ఎం. శ్రీనివాస రావు, బన్స్వాడా; గులాం సందాని, బోధన్; ఎ. కిషన్‌దాస్, నిజామాబాద్; అనంతరెడ్డి బాల్‌రెడ్డి, దిచ్‌పల్లి.

నెల్లూరు

మొత్తం సభ్యులు, 11. వీనిలో ఇందిరకాంగ్రెసు, 10; జనత, 1.

ఇందిర కాంగ్రెసు, 10: కలికి యూనాదిరెడ్డి, కావలి; గిద్దలూరు సుందరరామయ్య, అల్లూరు; పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, కోవూరు; బొమ్మిరెడ్డి సుందరరామరెడ్డి, ఆత్మకూరు; నువ్వుల వెంకటరత్నం నాయుడు, రాపూరు; కూనం వెంకటసుబ్బారెడ్డి, నెల్లూరు; చిత్తూరు వెంకటశేషారెడ్డి, సర్వేపల్లి; పత్ర ప్రకాశరావు, గూడూరు (షెడ్యూల్డు కాస్టు); పిట్ల వెంకటసుబ్బయ్య, సూళ్లూరుపేట (షెడ్యూల్డు కాస్టు); నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వెంకటగిరి.

జనత, 1: ముద్దవరపు వెంకయ్యనాయుడు, ఉదయగిరి.

పడమటి గోదావరి

మొత్తం సభ్యులు, 16. అందరూ ఇందిర కాంగ్రెసే.

ఇందిర కాంగ్రెసు, 16: పరకాల శేషావతారం, నర్సాపూర్; వరిసీడి సత్యనారాయణ, పాలకొల్లు; కోట ధనరాజు, ఆచంట (షెడ్యూల్డు కాస్టు); కలిదిండి విజయనరసింహరాజు, భీమవరం; గొట్టుముక్కల రామచంద్రరాజు, ఉండి; జక్కంసెట్టి వెంకటేశ్వరరావు,

పెనుగొండ; కంటిపూడి అప్పారావు, తణుకు; ఇందుకూరి రామకృష్ణం రాజు, అత్తిలి; చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు, తాడేపల్లిగూడెం; కడియాల సత్యనారాయణ, ఉంగుటూరు; నీలం చార్లెస్, దెందులూరు; నలబాటి సూర్యప్రకాశరావు, ఏలూరు; శ్రీమతి దాసరి సరోజనీదేవి, గోపాలపురం (షెడ్యూల్డు కాస్టు); ముని అబ్దుల్ అజీజ్, కొవ్వూరు; రసపుత్ర నాగభూషణం, పోలవరం; గద్దె వెంకటేశ్వరరావు, చింతలపూడి.

ప్రకాశం

మొత్తం సభ్యులు, 13. వీరిలో ఇందిర కాంగ్రెసు, 10; జనత, 2. మితవాద కమ్యూనిస్టు, 1.

ఇందిర కాంగ్రెసు, 10: ముత్తె వెంకటేశ్వర్లు, చీరాల; మద్దుకూరి నారాయణరావు, పర్చూరు; కరణం బలరామకృష్ణమూర్తి, అద్దంకి; డాక్టర్ శ్రీమతి శృంగారపు జీవరత్నం నాయుడు, ఒంగోలు; వేమయల్లయ్య, సంతనూతలపాడు (షెడ్యూల్డు కాస్టు); దీవి కొండయ్య చౌదరి, కందుకూరు; బూతలపల్లి రామసుబ్బారెడ్డి, కనిగిరి; గుండపనేని పట్టాభి రామస్వామి, కొండపి; కందుల ఓబులరెడ్డి, కంబం; బ్రహ్మజ్ఞాన ప్రకాశం, దర్శి.

జనత, 2: జాగర్లమూడి చంద్రమౌళి, మార్టూరు; పిడతల రంగారెడ్డి, గిద్దలూరు.

మితవాద కమ్యూనిస్టు, 1: పూల సుబ్బయ్య, మార్కాపురం.

మహబూబ్ నగర్

మొత్తం సభ్యులు, 13. వీరిలో ఇందిర కాంగ్రెసు, 8; జనత, 3; కాంగ్రెసు, 1; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 8: ఆర్. ఎం. మనోహర్, అచ్చంపేట (షెడ్యూల్డు కాస్టు); శ్రీనివాసరావు, నగరకర్నూలు; భీష్మ కిష్టయ్య, షాద్ నగర్ (షెడ్యూల్డు కాస్టు); ఎస్. నరసప్ప, జడ్చర్ల; ఎం. రామరెడ్డి, మహబూబ్ నగర్; జయరాములు, వనపర్తి; వీరారెడ్డి, అమరచింత; నరసింహులు, మక్తాల్.

జనత, 3: నుందిని జయపాల్ రెడ్డి, కల్వకుర్తి; రామభూపాల్ రెడ్డి, ఆలంపూర్; డి. కె. సత్యారెడ్డి, గద్వాల్.

కాంగ్రెసు, 1: కొత్త వెంకటేశ్వరరావు, కొల్లాపూర్.

స్వతంత్రులు, 1: గురునందరెడ్డి, కొడంగల్.

మెదకు

మొత్తం సభ్యులు. 10. వీరిలో ఇందిర కాంగ్రెసు, 7; కాంగ్రెసు, 1; మితవాద కమ్యూనిస్టు, 1; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 7: అనంతుల మదనమోహన్, సిద్దిపేట; అయిరేని లింగయ్య, దొమ్మాటు; గజ్వెల్ సైదయ్య, గజ్వెల్ (షెడ్యూల్డు కాస్టు); ఎం. బాగారెడ్డి, జహీరాబాద్; శివరావు షెట్కార్, నారాయణ్ ఖేడ్; సేరి లక్ష్మారెడ్డి, మెదకు; రాజయ్యగారి ముత్యంరెడ్డి, రామాయంపేట.

కాంగ్రెస్, 1: రాజనరసింహ అందోళ్ (షెడ్యూల్డు కాస్టు)

మితవాద కమ్యూనిస్టు, 1: చిలుముల విఠల్ రెడ్డి, నర్సాపూర్.

స్వతంత్రులు, 1: నరసింహారెడ్డి, సంగారెడ్డి.

వరంగల్

మొత్తం సభ్యులు, 13. వీరిలో ఇందిర కాంగ్రెసు, 6; జనత, 2; కాంగ్రెసు, 4; అతివాద కమ్యూనిస్టు, 1.

ఇందిర కాంగ్రెసు, 6: జి. సిద్ధయ్య, చెరియాల్; కోడూరి వర రెడ్డి, జనగామ; గోకా రామస్వామి, ఘనాపూర్ (షెడ్యూల్డు కాస్టు); ఆరెలి బుచ్చయ్య, వరంగల్; తిరువరంగం హయగ్రీవాచారి, వానుమకొండ; బొచ్చు సోమయ్య, పరకాల (షెడ్యూల్డు కాస్టు).

జనత, 2: మాచెర్ల జగన్నాథం, వర్ధన్నపేట; చందుపట్ల జంగారెడ్డి, శ్యాంపేట.

కాంగ్రెసు, 4: నెమరుగోముల యుతిరాజరావు, చెన్నూరు; రామసహాయం సురేంద్రరెడ్డి, దోర్నకల్లు; జన్నారెడ్డి జనార్దనరెడ్డి, మహబూబాబాద్; పి. జగన్నాయక్, ములుగు (షెడ్యూల్డు ట్రైబ్స్).

అతివాద కమ్యూనిస్టు, 1: మద్దికాయల ఓంకార్, నరసంపేట.

విశాఖపట్టణం

మొత్తం సభ్యులు, 19. వీరిలో ఇందిర కాంగ్రెసు, 6; జనత, 5; కాంగ్రెసు, 6; మితవాద కమ్యూనిస్టు, 1; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 6: దాట్ల జగన్నాథరాజు, భీమునిపట్నం; సుంకరి ఆశ్వీర్దాసు, విశాఖపట్నం-1; గుడివాడ అప్పన్న, పెందుర్తి; కాకర్ల పూడి విజయరాఘవ సత్యనారాయణ పద్మనాభరాజు, ఉత్తరపల్లి; దూరు సన్యాసిదొర, శృంగవరపుకోట (షెడ్యూల్డ్ ట్రైబ్స్); మారుతి ఆదెయ్య, పాయకరావుపేట (షెడ్యూల్డు కాస్టు).

జనత, 5: వంగపండు నారాయణ అప్పలనాయుడు, గజపతినగరం; పూసపాటి అశోక గజపతిరాజు, విజయనగరం; ఎన్. ఎస్. ఎన్. రెడ్డి, విశాఖపట్నం-2; దిడ్డి అప్పలనాయుడు, పాడేరు (షెడ్యూల్డ్ ట్రైబ్స్); ఈమని సీతారామశాస్త్రి, చోడవరం.

కాంగ్రెసు, 6: పెనుమత్స సాంబశివరాజు, సత్తివాడ; కొమ్మూరు అప్పడుదొర, భోగాపురం; భొట్టం శ్రీరామమూర్తి, పరవాడ; వీసం సన్యాసినాయుడు, యలమంచిలి; బోలెం గోపాత్రుడు, నర్సిపట్నం; దేసూరు కొండలరావు, చింతపల్లి (షెడ్యూల్డు కాస్టు).

మితవాద కమ్యూనిస్టు, 1: కొడుగంటి గోవిందరావు, అనకాపల్లి.

స్వతంత్రులు, 1: కొరస రామానాయుడు, మాడుగుల.

శ్రీకాకుళం

మొత్తం సభ్యులు, 18. వీరిలో ఇందిర కాంగ్రెసు, 2; జనత, 11; కాంగ్రెసు, 3; మితవాద కమ్యూనిస్టు, 1; స్వతంత్రులు, 1.

ఇందిర కాంగ్రెసు, 2: డోల శ్రీరాములు, నరసన్నపేట; చిగిరి పల్లి శ్యామలరావు, చీపురుపల్లి.

జనత, 11: బెండలం వెంకటేశం శర్మ, ఇచ్ఛాపురం; గొతు లచ్చన్న, సోంపేట; బొమ్మిడి నారాయణస్వామి, తెక్కలి; విశ్వాస రాయ్ నరసింహారావు, కొత్తూరు (షెడ్యూల్డు ట్రైబ్స్); శత్రుచర్ల విజయరామరాజు, నాగూరు (షెడ్యూల్డు ట్రైబ్స్); చీకటి పరశురామ

నాయుడు, పార్వతీపురం; కొల్లి వెంకట కూర్మినాయుడు, బొబ్బిలి; బాబు పరాంకుశం ముదిలి, ఉణుకూరు; కంబళ్ళ రాజరత్నం, పాలకొండ; చెల్లా లక్ష్మీనారాయణ, శ్రీకాకుళం; కొత్తపల్లి నరసయ్య, ఎచ్చెర్ల (షెడ్యూల్డ్ ట్రైబ్స్).

కాంగ్రెసు, 3: కన్నెపల్లి అప్పలనరసింహ భుక్త, హరిశ్చంద్రపురం; వాసిరెడ్డి వరదరామారావు, తెర్లాం; పైడి శ్రీరామమూర్తి, ఆమదాలవలస.

మితవాద కమ్యూనిస్టు, 1: ఎస్. ఆర్. టి. పి. ఎన్. వీరప్పరాజు, పాలూరు (షెడ్యూల్డ్ ట్రైబ్స్).

స్వతంత్రులు, 1: కలమాట మోహనరావు, పాతపట్నం.

హైదరాబాద్

మొత్తం సభ్యులు, 19. వీరిలో ఇందిర కాంగ్రెసు, 10; జనత, 6; స్వతంత్రులు, 3.

ఇందిర కాంగ్రెసు, 10: ఎం. మాణిక్ రావు, తాండూరు; వి. బి. తిరుమలయ్య, వికారాబాద్ (షెడ్యూల్డ్ కాస్ట్స్); అహమద్ షరీఫ్, పరిగి; శ్రీమతి సుమిత్రదేవి, ఇబ్రహీం పట్నం (షెడ్యూల్డ్ కాస్ట్స్); ఎస్. రామదాస్, సనత్ నగర్; జనార్దనరెడ్డి, ఖైరతాబాద్; బి. కృష్ణ, అసీఫ్‌నగర్; శివప్రసాద్, మహారాజ్ గంజ్; శివలాల్, కార్వాన్; డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, మేడ్చల్.

జనత, 6: చిరాగ్ ప్రతాపలింగం, చేవెళ్ళ; నరసింహారెడ్డి, ముషీరాబాద్; శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, హిమాయత్ నగర్; ఎల్. నారాయణ, సికందరాబాద్; బి. మచ్చీందర్ రావ్, సికందరాబాద్ కంటోన్మెంటు (షెడ్యూల్డ్ కాస్ట్స్); కందాళ ప్రభాకరరెడ్డి, మలక్‌పేట.

స్వతంత్రులు, 3: బకీర్ ఆఘా, యాకుత్ పుర; మహమద్ అమానుల్లా ఖాన్, చాంద్రాయణ్ గుట్ట; సుల్తాన్ సాలాహుద్దీన్ ఓవాసి, చార్మినార్.

పార్టీల బలం

ఎన్నికలు పూర్తి అయిన తరువాత, శాసనసభ ప్రథమ సమావేశ కాలంలో, ఈ క్రింది 13 మంది సభ్యులు ఇందిర కాంగ్రెసులో చేరారు. 1. ఎన్. యతిరాజారావు; 2. జె. జనార్దనరెడ్డి; 3. ఆర్. సురేందర్ రెడ్డి; 4. పిల్లి అప్పారావు; 5. కె. వి. కేశవులు; 6. కె. రామునాయుడు; 7. రుద్రరాజు రామలింగరాజు; 8. పైడి శ్రీరామమూర్తి; 9. సి. రాజనరసింహ; 10. కన్నెపల్లి అప్పల నరసింహభుక్త; 11. పి. జగన్నాయక్; 12. శ్రీమతి ఎం. ఎన్. విజయలక్ష్మిదేవి; 13. శ్రీమతి కె. ప్రభావతమ్మ.

వీరి చేరికతో, అసెంబ్లీలో ఇందిర కాంగ్రెసు బలం, 188 కి పెరిగింది. తక్కిన పార్టీలు: జనత, 60; కాంగ్రెసు, 17; అతివాద కమ్యూనిస్టు, 8; మితవాద కమ్యూనిస్టు, 6; స్వతంత్రులు, 15.

ఆంగ్లో-ఇండియనుల తరఫున గవర్నర్ చే నామినేట్ చేయబడిన వారు ఒ. హెచ్. పెడ్రో.

జీతాలు

శాసన సభ్యుల జీతాలు: నెలకు రు. 350 జీతం; అలవెన్సు రు. 250; ఇదికాక సభా సమావేశానికి హాజరయిన ప్రతిరోజుకు రు. 20 అలవెన్సు, సభ్యులు తమ స్వస్థానంనుంచి హైదరాబాదుకు రానుపోను, రైలులో ఫస్టుక్లాసుకు అయ్యే ఖర్చులు, ఒకటిన్నర రెట్లు ప్రయాణపు బత్తా యివ్వబడుతుంది.

స్త్రీ సభ్యులు

అసెంబ్లీలో స్త్రీలు: రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 10 మంది స్త్రీలు ఉన్నారు. జిలాలవారీగా వారి సంఖ్య ఇది: తూర్పుగోదావరి, 2; పడమటి గోదావరి, 1; గుంటూరు, 1; ప్రకాశం, 1; అనంతపురం, 1; కడప, 1; హైదరాబాద్, 2; నల్లగొండ, 1.

రిజర్వ్‌డ్ స్థానాలు

రాష్ట్రశాసనసభ 294. నియోజకవర్గాలలోను 39 నియోజకవర్గాలు షెడ్యూల్డు కాస్టు వారికి, 15 నియోజకవర్గాలు షెడ్యూల్డు ట్రైబ్సు వారికి రిజర్వ్ చేయబడినవి.

రాష్ట్ర ప్రభుత్వం

గవర్నర్ : కె. సి. అబ్రహాం.
పదవీ స్వీకారం : 1978 ఆగస్టు 14.
వేతనం : నెలకు రు. 5,500.

మంత్రి మండలి

1956 నవంబర్ 1 తేదిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరిగినప్పుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా, కాసు బ్రహ్మానందరెడ్డి; కొండా వెంకటరంగారెడ్డి; మొహ్మదనవాజ్ జంగ్; దామోదరం సంజీవయ్య, కె. వి. నరసింగరావు; శ్రీ బులుసు ప్రభాకర పట్టాభి రామారావు; పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి; వి. బి. రాజు; గ్రంధి వెంకటరెడ్డినాయుడు; మందుముల నరసింగరావు; కళా వెంకటరావుగార్లతో మంత్రిమండలి ఏర్పాటు చేయబడినది. తరువాత కళా వెంకటరావుగారు మరణించడం జరిగింది. 1953 డిసెంబర్ 26 న అనగాని భగవంతరావు మంత్రిగా నియమింపబడినారు. ఎన్నికల పిటిషన్ ఫలితంగా వి. బి. రాజుగారి ఎన్నిక రద్దు అయినందున, ఆయన మంత్రిపదవినుండి విరమించారు.

1960 జనవరిలో శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నిక అయినందున, ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చారు. శ్రీ దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా; కొండా వెంకట రంగారెడ్డి డిప్యూటి ముఖ్యమంత్రిగా; అల్లూరి సత్యనారాయణరాజు; శ్రీ బులుసు ప్రభాకర పట్టాభి రామారావు; పిడతల రంగారెడ్డి; కల్లూరి చంద్రమౌళి; కాసు బ్రహ్మానందరెడ్డి; ముదుముల నరసింగారావు; మల్లిపూడి పళ్ళంరాజు; పూసపాటి విజయరామ గజపతిరాజు; ఆనం చెంచు సుబ్బారెడ్డి; నూకల రామచంద్రారెడ్డి; కొండా లక్ష్మన్ బాపూజీ; శ్రీమతి మనూమాటీగం గార్లతో; 1961 జనవరి 11 న మంత్రిమండలి ఏర్పాటు చేయబడింది. ముఖ్యమంత్రితో అభిప్రాయభేదాలవలన, సుబ్బారెడ్డిగారు 1960 జూన్‌లో మంత్రిమండలి నుంచి విరమించడం జరిగింది. తరువాత ప్రదేశ్

కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన మల్లిపూడి పళ్ళంరాజుకూడా మంత్రిపదవికి రాజీనామా యిచ్చారు.

1962 లో రాష్ట్రమంతటా ఎన్నికలు జరిగినవి. కొత్త శాసనసభ ఏర్పాటయింది. అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులే అధిక సంఖ్యాకులుగా వున్నందున ఆ పార్టీకి నాయకుడుగా ఎన్నుకోబడిన నీలం సంజీవరెడ్డిగారు మంత్రిమండలిని ఏర్పాటు చేశారు. ఈ మంత్రిమండలిలో కేబినెట్ హోదాగల మంత్రులు పదిమంది. కేబినెట్ హోదాలేని స్టేట్ మంత్రులు ఆరుగురు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ లో స్టేట్ మంత్రుల నియామకం జరగడం ఇదే మొదటిసారి.

ఈ మంత్రిమండలిలోని సభ్యులు: శ్రీ నీలం సంజీవరెడ్డి; శ్రీ నూకల రామచంద్రారెడ్డి; శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి; శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు; డాక్టర్ మర్రి చెన్నారెడ్డి; శ్రీ పి. వి. జి. రాజు; శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి; మీర్ అహమ్మద్ అలీఖాన్; శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్; డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య; స్టేట్ మంత్రులు: ఎం. ఆర్. అప్పారావు; శ్రీ పి. వి. నరసింహారావు; శ్రీ ఆలపాటి వెంకటరామయ్య; శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి; శ్రీ అడ్డూరి బలరామరెడ్డి; శ్రీ బి. వి. గురుమూర్తి. అటవీశాఖ మంత్రిగా నియమింపబడిన శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు 1963 సెప్టెంబరు 28 న మరణించినారు.

రాష్ట్రంలో బస్సుల సర్వీసును జాతీయం చేయడాన్ని గురించి ప్రభుత్వం నిర్ణయాన్ని త్రోసివేస్తూ, సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యాన ఫలితంగా, 1963 ఫిబ్రవరి 28 న ముఖ్యమంత్రి సంజీవరెడ్డి తమ పదవికి రాజీనామా యిచ్చారు. 1963 ఫిబ్రవరి 29 న శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగా, పూర్వపు మంత్రిమండలి పదవీ స్వీకారం చేసింది. తరువాత 1964 మే 23 న శ్రీ తోట రామస్వామి మంత్రిగా నియమింపబడినారు.

1965 జూన్ 16 వ తేదీన స్థానిక పరిపాలన శాఖామంత్రి ఆలపాటి వెంకట్రామయ్య మరణించారు.

1965 ఆగష్టు 22 తేదీన శ్రీ తానేటి వీరరాఘువులు, శ్రీ నలమోతు చెంచురామానాయుడుగార్లు మంత్రులుగా నియమింపబడినారు.

1967 ఫిబ్రవరిలో రాష్ట్రమంతటా ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికలలోకూడా కాంగ్రెసు పార్టివారే అత్యధిక సంఖ్యాకులుగా ఎన్నుకోబడినారు. పార్టీ నాయకులుగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎన్నుకోబడినారు. వారి అధ్వర్యాన కొత్త మంత్రిమండలి 1967 మార్చి 6 వ తేదిన ఏర్పాటు చేయబడింది. ఈ మంత్రి మండలిలోని సభ్యులు: శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి; శ్రీమర్రి చెన్నారెడ్డి; శ్రీ పి. తిమ్మారెడ్డి; శ్రీ వి. బి. రాజు; శ్రీ తోట రామస్వామి; శ్రీ జె. వి. నరసింగరావు; శ్రీతానేటి వీరరాఘువులు; శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ. స్టేట్ మంత్రులు: శ్రీ పి. వి. నరసింహారావు; శ్రీ బి. వి. గురుమూర్తి; శ్రీ నలమోతు చెంచురామానాయుడు; శ్రీ కె. విజయభాస్కరరెడ్డి; శ్రీ రుద్రరాజు రామలింగరాజు; శ్రీ శిలం సిద్ధారెడ్డి; వీరిలో శ్రీ చెన్నారెడ్డి కేంద్ర ప్రభుత్వ ఉక్కుశాఖా మంత్రిగా నియమింపబడినందున 1967 మార్చి 14 న రాష్ట్రమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు.

1967 ఏప్రిల్ 4 న శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి; కె. వి. నారాయణరెడ్డి; మహమ్మద్ ఇబ్రహీం ఆలి; వెనిగళ్ళ సత్యనారాయణరావు; అరిగే రామస్వామిగార్లు మంత్రులుగా నియమింపబడినారు. ఆనాడే స్టేట్ మంత్రులుగా వున్నవారికికూడా కేబినెట్ హోదా ఇవ్వబడినది.

1967 సెప్టెంబరు 20 తేదిన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మరణించారు.

తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ 1969 మార్చి 28 న తమ మంత్రిపదవికి రాజీనామా ఇచ్చారు. ఆ తరువాత శ్రీ వి. బి. రాజు; శ్రీ వి. బి. గురుమూర్తిగార్లు కూడా రాజీనామా యిచ్చారు.

1969 జులై 19 న శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ మంత్రిమండలిలోని మంత్రుల సంఖ్యను పెంచి, కొత్త కాబినెట్ మంత్రులను, కొత్త సహాయ మంత్రులను వేసుకున్నారు. ఇలా విస్తరింపబడిన మంత్రిమండలిలో

17 మంది కేబినెట్ మంత్రులు 11 మంది స్టేట్ మంత్రులు ఉన్నారు. పాత మంత్రిమండలిలో లేకుండా కొత్తగా చేరినవారిపేర్లు ఇవి: కాకాని వెంకటరత్నం; డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య; జె. వెంగళరావు; ఆనగాని భగవంతరావు; వి. కృష్ణమూర్తినాయుడు; జి. సంజీవరెడ్డి; దాసరి పెరుమాళ్లు; సాగి సూర్యనారాయణరాజు; ఎ. వాసుదేవరావు; ఎ. సంజీవరెడ్డి; కల్యాణి రామచంద్రరావు; కొండా నారపరెడ్డి; శ్రీమతి రోడామిస్త్రీ; జి. సి. వెంకన్న; వి. పురుషోత్తమరెడ్డి; సి. రాజనరసింహా; పి. అంకినీడు ప్రసాదరావు; ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు.

పూర్వపు మంత్రిమండలిలోవున్న తాసేటి వీరరాఘవులు; కె. వి. నారాయణరెడ్డి; ఆరికే రామస్వామి; వెంగళ్ళ సత్యనారాయణరావు గార్లు కొత్త మంత్రిమండలిలో లేరు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండరాదనే తెలంగాణా నాయకుల పట్టుదల వల్లనూ ప్రధానమంత్రి సూచన వల్లనూ, శ్రీ బ్రహ్మానందరెడ్డి తిమ ముఖ్యమంత్రి పదవికి, 1971 సెప్టెంబరు 15 న రాజీనామా ఇచ్చారు. ప్రధానమంత్రి సూచనప్రకారం, శ్రీ పి. వి. నరసింహారావు కాంగ్రెసుపార్టీ నాయకుడుగా, శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థానే సెప్టెంబరు 25 న ఎన్నుకోబడినారు. వీరి అధ్యక్షత్వంలో కొత్త మంత్రిమండలి సెప్టెంబరు 30 న ప్రమాణస్వీకారం చేసింది. ఆనాడు పదవిని స్వీకరించినవారు పి. వి. నరసింహారావు; బి. వి. సుబ్బారెడ్డి; కాకాని వెంకటరత్నం; జె. చొక్కారావు; శీలం సిద్ధారెడ్డి; ఇబ్రహీం అలి అన్సారీ; బత్తిన సుబ్బారావు; ఎ. వాసుదేవరావు; సి. రాజనరసింహా; పి. మహేంద్రనాథ్; కె. భీమారావు; కె. గోపాలనాయుడుగార్లు.

కె. అచ్యుతరెడ్డి, ఎం మాణిక్యరావుగార్లు, 1971 అక్టోబరు 2 న పదవి స్వీకరించారు. తోట రామస్వామి, ఆర్. రామలింగరాజు, వి. కృష్ణమూర్తినాయుడు, ఆనగాని భగవంతరావు, చింతలపాటి సీతారామప్రసాద్ మూర్తిరాజు, డాక్టర్ సి. హెచ్. దేవానందరావుగార్లు, అక్టోబర్ 5 న పదవి స్వీకరించారు.

నలబోతు చెంచురామానాయుడు, పి. బసిరెడ్డి, చల్లా సుబ్బారాయుడు, ఎ. మదనమోహన్, శ్రీమతి పద్మ భాస్కరరెడ్డిగార్లు, అక్టోబర్ 21 న పదవి స్వీకారం చేశారు.

1972 మార్చిలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగినవి. కాంగ్రెసుపార్టీ అత్యధికస్థానాలను గెలుచుకున్నది. శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడుగా, శ్రీ పి. వి. నరసింహారావు ఎన్నుకోబడినారు. శ్రీ నరసింహారావు ముఖ్యమంత్రిగా, మొత్తం 29 మంది సభ్యులుగల మంత్రి మండలి మార్చి 22 న పదవి స్వీకారం చేసింది. ఆ మంత్రుల పేర్లు: పి. వి. నరసింహారావు, బి. వి. సుబ్బారెడ్డి, కాకాని వెంకటరత్నం, టి. హయగ్రీవాచారి, మహమ్మద్ ఇబ్రహీం, ఆలి అన్సారి, జలగం వెంగళరావు, ఆనగాని భగవంతరావు, వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, ఎం. మాణిక్యరావు, బత్తిన సుబ్బారావు, చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజు, పెంచికల బసిరెడ్డి, రాజాసాగి సూర్యనారాయణ రాజు, లంకలాపు లక్ష్మణదాసు, పి. నరసారెడ్డి, టి. అంజయ్య, మండలి వెంకటకృష్ణారావు, శ్రీమతి భవనం జయప్రద, కె. ప్రభాకరరెడ్డి; (స్టేటు మంత్రులు) చల్లా సుబ్బారాయుడు, జి. రాజారాం, పి. మహేంద్రనాథ్, కలారి గోపాలనాయుడు, భట్టం శ్రీరామమూర్తి, కె. భీమరావు, సి. హెచ్. దేవానందరావు, ఎ. మదనమోహన్, ఎం. ఆర్. శ్యాంరావు, జి. మునుస్వామి.

1972 నవంబర్‌లో ముల్కీ నిబంధనలు తెలంగాణాలో అమలులో వుండవలసిందనే సుప్రీంకోర్టు తీర్పువల్ల, ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర ఉద్యోగులకు, ప్రజలపై హక్కులు నష్టం అవుతాయనే కారణంగా, నవంబర్‌లో రాష్ట్రంలోని ఆంధ్రప్రజలు ముల్కీ నిబంధనల రద్దుకోసం ఉద్యమం ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని అణచివేయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన కఠోరచర్యల ఫలితంగా, ఉద్యమం మరీ ప్రబలమైనది. అనేక చోట్ల విధ్వంసచర్యలు జరిగినవి. పోలీసు కాల్పులవల్ల అనేకులు మరణించారు. ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆంధ్ర ప్రాంతం విడిపోవాలనే ఉద్యమం ప్రారంభించారు. ఆ ఉద్యమాన్ని

అంగీకరిస్తూ, డిప్యూటి ముఖ్యమంత్రి బి. వి. సుబ్బారెడ్డి, మరొక తొమ్మిది మంది మంత్రులు (శ్రీ కాకాని వెంకటరత్నం, వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, బత్తిన సుబ్బారావు, చింతలపాటి మూర్తిరాజు, పి. బసిరెడ్డి, రాజాసాగి సూర్యనారాయణరాజు, చల్లా సుబ్బారాయుడు, డి. మునస్వామి, కిలారి గోపాలనాయుడుగార్లు) తమ పదవులకు రాజీనామా ఇచ్చారు. ఈ రాజీనామాలు అంగీకరింపబడే లోపునే, 1972 డిసెంబర్ 25 న శ్రీ కాకాని వెంకటరత్నం హఠాత్తుగా మరణించారు. తక్కిన వారి రాజీనామాలు డిసెంబర్ 29 న ఆమోదింపబడినవి.

రాష్ట్రంలో ఆందోళన జరుగుతూ వుండగానే, 1973 జనవరి 11 తేదిన ముఖ్యమంత్రి ఎనిమిదిమంది కొత్తవారిని తమ మంత్రిమండలిలోనికి తీసుకున్నారు. వారి పేర్లు: శ్రీ ఆనం వెంకటరెడ్డి, పి. వి. చౌదరి, ఆర్. రాజగోపాలరెడ్డి, మద్దూరి సుబ్బారెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, సి. దాసు, జి. సోమశేఖరరావు, వి. నాగేశ్వరరావు.

రాష్ట్రంలోని ఆందోళన ఏమాత్రం తగ్గలేదు. శ్రీ పి. వి. నరసింహారావు అసమర్థంగా వ్యవహరించారనే కారణంగా, ఆయన మంత్రిమండలిని రాజీనామా యివ్వవలసిందని, కేంద్ర ప్రభుత్వమూ, కాంగ్రెసు అధికార వర్గమూ ఆదేశించారు. శ్రీ నరసింహారావు మంత్రిమండలి జనవరి 17 తేదిన రాజీనామా ఇచ్చింది. 18 తేదిన రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన అమలు జరుపబడినది. పరిపాలనా వ్యవహారాలలో గవర్నరుకు సలహాదార్లుగా శ్రీ హెచ్. సి. సరిన్, శ్రీ వి. కె. రావు నియమించబడినారు,

తరువాత చాలా నెలలపాటు, రాజకీయ పరిస్థితులు అలాగే ఉండిపోయాయి. తెలంగాణా, ఆంధ్రనాయకుల మధ్య ఒప్పందం కొరకు ప్రయత్నాలు జరిగాయి. చివరకు ఒక ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం:

(1) ముల్కీ నిబంధనలు, తెలంగాణా ప్రాంతీయ కమిటీలు రద్దు అయిపోతాయి.

(2) నాన్ గజెటెడ్ ఉద్యోగాలకూ, అదే స్థాయిలో స్థానిక

పంస్థలలోని ఉద్యోగాలకూ, తాసిల్దారు, జూనియర్ ఇంజనీరు, సివిల్ అసిస్టెంటు సర్జను ఉద్యోగాలకూ, ఏ జిల్లాలో ఉద్యోగాలకు ఆ జిల్లాలోని అభ్యర్థులనే నియమించడానికి ప్రాధాన్యత యివ్వబడుతుంది.

(3) ఉద్యోగుల కష్ట నిష్ఠూరాలను సరిచెయ్యడానికి పెద్ద హోదా అధికారంగల కమిటీ నియమించబడుతుంది.

(4) రాష్ట్రంలోని వెనుకబడ్డ ప్రాంతాల తరఫున సబ్ - కమిటీలతో రాష్ట్రమంతటికీ ప్లానింగ్ బోర్డు ఏర్పాటు చేయబడుతుంది.

(5) నగరంలో విద్యా సౌకర్యాలను విస్తరింప చెయ్యడానికి హైదరాబాద్ నగరంలో ఒక కేంద్ర విశ్వవిద్యాలయం స్థాపింపబడుతుంది.

ఈ పంచసూత్రాలపట్ల ఆంధ్ర, తెలంగాణా నాయకులు తమ ఆమోదాన్ని తెలియపరచిన తరువాత, రాష్ట్ర అసెంబ్లీలోని కాంగ్రెసు పార్టీ నాయకత్వానికి శ్రీ జలగం వెంగళరావు ఎన్నుకోబడినారు. ఆయన ముఖ్యమంత్రిగా నియమింపబడినారు. 1973 డిసెంబరు 10 తేదిన, శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా మంత్రిమండలి ఏర్పాటయింది. ఈ మంత్రి మండలిలో, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి, పి. బసిరెడ్డి, జె. చొక్కారావు, కె. రాజమల్లు, సాగి సూర్యనారాయణ రాజు, ఇబ్రహీం అలి అన్సారి, వి. కృష్ణమూర్తినాయుడు, బత్తిన సుబ్బారావు, లుకలాపు లక్ష్మణదాసు, జి. రాజారాం, చల్లా సుబ్బారాయుడు, కేబినెట్ మంత్రులుగాను, డాక్టర్ సి. హెచ్. దేవానందరావు, శ్రీమతి లక్ష్మీదేవి స్టేట్ మంత్రులుగాను నియమింపబడినారు. 1974 జనవరి 12 న శ్రీ మండలి వెంకటకృష్ణారావు, సి. హెచ్. వెంకట్రావు, భట్టం శ్రీరామమూర్తి, కేబినెట్ మంత్రులుగా నియమించబడినారు. 1974 జూన్‌లో శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు, జులై 27 తేదిన నూకల రామచంద్రారెడ్డిగారు మరణించారు. 1974 సెప్టెంబరు 25 న మరొక పదిమంది మంత్రులు నియమించబడినారు. వారిలో కేబినెట్ మంత్రులు, పిడతల రంగారెడ్డి, టి. అంజయ్య, పి. నరసారెడ్డిగార్లు, స్టేట్ మంత్రులు: ఎ. వెంకటరెడ్డి, వి. పురుషోత్తంరెడ్డి, పి. మహేంద్రనాథ్, డి. మును

స్వామి, ఎస్. వెంకటరామరెడ్డి, ఆసీఫ్ పాషా, కె. వి. కేశవులుగార్లు. 1976 ఆగస్టు 13 తేదిన మంత్రిమండలి పునర్నిర్మాణం జరిగింది. పరిశ్రమలో మంత్రిగా వున్న పి. బసిరెడ్డిగారు మంత్రిమండలినుండి వైదొలగారు. చేబ్రోలు హనుమయ్యగారు కేబినెట్ మంత్రిగాను, కె. బి. నరసప్ప, పరకాల శేషావతారం, ఎర్రా నారాయణస్వామి, పి. ధర్మారెడ్డి, శ్రీమతి దామోదరం కృష్ణవేణి సంజీవయ్యగార్లు స్టేట్ మంత్రులుగా చేర్చుకొనబడినారు. పశురక్షణ శాఖ మంత్రిగావున్న ఎస్. వెంకటరామరెడ్డిగారు, 1976 అక్టోబరు 14 న మరణించారు. పశురక్షణ శాఖ మంత్రిగావున్న శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు 1977 మే 15 న తమ మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు.

1977 సెప్టెంబర్ 4 న మంత్రిమండలి విస్తరణ జరిగింది. గొండా వాసపరెడ్డి, ఎం. మాణిక్‌రావు, కొమ్మూరి అప్పడు దొరగార్లు కేబినెట్ మంత్రులుగాను, కె. రామిరెడ్డి, పల్లా వెంకటరావు, లక్ష్మీనారాయణ యాదవ్ గార్లు స్టేట్ మంత్రులుగాను నియమించబడినారు.

రాష్ట్రమంత్రులలో శ్రీ కె. రాజమల్లు 1977 నవంబర్ 23 న, శ్రీ వి. పురుషోత్తంరెడ్డి, శ్రీ లుకలాపు లక్ష్మణదాసుగార్లు 1977 డిసెంబర్ 29 తేదిన, శ్రీ జె. చొక్కారావు, శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ టి. అంజయ్య, శ్రీ ఆనం వెంకటరెడ్డి, శ్రీ సి. ధర్మారెడ్డిగార్లు 1977 డిసెంబరు 1 తేదిన రాజీనామా ఇచ్చారు. 1973 జనవరి 5 న పరకాల శేషావతారం రాజీనామా ఇచ్చారు.

1978 ఫిబ్రవరి 25 న జరిగిన ఎన్నికలలో ఇందిర కాంగ్రెసు అఖండ స్థానాలను సంపాదించుకున్నది. శాసనసభలో ఆ పార్టీ నాయకుడుగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు మార్చి 3 తేదిన ఎన్నుకోబడివారు. వీరు మార్చి 6 తేదిన ముఖ్యమంత్రిగా నియమించబడినారు. వీరి మంత్రిమండలి 1978 మార్చి 10 తేదిన ప్రమాణస్వీకారం చేసింది.

ఈ మంత్రిమండలిలో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికాక, వీరమాచనేని వెంకటనారాయణ, కందుల ఓబులరెడ్డి, వడ్డె నాగేశ్వర

రావు, సి. దాసు, కె. బి. నరసప్ప, బి. రామదేవ్, ఎ. మదనమోహన్, ఎం. భాగారెడ్డి, డి. రాజారాం, బి. గంగారెడ్డి, ఎన్. జనార్దనరెడ్డి, జి. వి. సుధాకరరావు, యడ్లపాటి వెంకటరావు, భవనం వెంకటరామ రెడ్డి, ఎం. ఎం. హషీం, జి. వెంకటస్వామి, ఎన్. అమరనాథరెడ్డి, ఎం. మాణిక్‌రావు, శ్రీమతి గోడామిస్త్రి, తిరువరంగం వాయ్‌గీవాచారి, పి. వి. చౌవరి గార్లు కేబినెట్ మంత్రులు; కె. వి. ఆర్. ఎస్. పద్మనాభ రాజు, పరకాల శేషావతారం, ఎం. ఎస్. వి. ప్రసాదరావు, కోనేరు రంగారావు, నాదెండ్ల భాస్కరరావు, ఆగిసం వీరన్న, ఎ. వెంగళరెడ్డి, అహమద్ షరీఫ్, గోకా రామస్వామి; నిజాం వలి, సంగీతం వెంకటరెడ్డి గార్లు స్టేట్ మంత్రులు. శ్రీమతి తిడవర్తి సత్యవతి, వి. కృష్ణ, రవీంద్ర వాయక్, కె. కృష్ణమూర్తి, నీలం చాల్లెస్, రసపుత్ర నాగభూషణం గార్లు పార్లమెంటరీ సెక్రటరీలు.

మంత్రి మండలి

పదవీస్వీకారం: 1978 మార్చి 6

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి: ముఖ్యమంత్రి; సమగ్రపరిపాలన, సర్వీసెస్, శాంతిభద్రతలు, భూసంస్కరణలు, షెడ్యూల్డ్ కులాలు, జాతులు, పరిశ్రమలు, సమాచారశాఖ, సినిమాటోగ్రాఫ్, పట్టణ కిస్తుల పరిమితి.

వీరమాచనేని వెంకటనారాయణ: ప్లానింగ్, దేవాదాయ ధర్మాదాయశాఖ.

కందుల ఓబులరెడ్డి: మధ్యతరహా నీటిపారుదల.

వడ్డె నాగేశ్వరరావు: మునిసిపల్ పరిపాలన.

సి. దాసు: చిన్న నీటివనరులు, ఎన్నికలు.

కె. బి. నరసప్ప: లఘు పరిశ్రమలు, చక్కెర పరిశ్రమలు, వాణిజ్యం.

బి. రామదేవ్ : పశుసంరక్షణ, పాడి పరిశ్రమ.

ఎ. మదనమోహన్ : వైద్యం, ఆరోగ్యం.

ఎం. భాగారెడ్డి : పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా.

పి. గంగారెడ్డి : ఎక్సయిజు, స్టేషనరి, శాసనసభ వ్యవహారాలు.

జి. రాజారాం : ఆర్థికశాఖ, విద్యుచ్ఛక్తి.

ఎన్. జనార్దనరెడ్డి : భూమిశిస్తు, రిజిస్ట్రేషన్, స్టాంపులు.

జి. వి. సుధాకరరావు : మేజర్ ఇరిగేషన్, వాణిజ్య పన్నులు.

యడ్లపాటి వెంకటరావు : వ్యవసాయం.

ఎం. ఎం. హషీం : హోం, పోలీసు, పాస్‌పోర్టులు, తూకాలు, కొలతలు, జైళ్లు.

జి. వెంకటస్వామి : కార్మిక ఉపాధి.

భవనం వెంకటరామరెడ్డి : విద్య, సాంస్కృతిక వ్యవహారాలు.

ఎన్. అమరనాథరెడ్డి : సహకారం.

ఎం. మాణిక్‌రావు : జాతీయ రహదార్లు, రోడ్లు, భవనాలు, పబ్లిక్ వర్క్స్, రైల్వేలు, తంతి, తపాలా.

శ్రీమతి రోడామిస్త్రి : టూరిజం, గ్రంథాలయాలు, రవీంద్ర భారతి, సాలార్‌జంగ్ మ్యూజియం.

తిరువరంగం వాయగ్రీవాచారి : సాంకేతిక విద్య, బాలల అకాడెమి, దేశీయ వైద్యం.

పి. వి. చౌదరి : జౌళి మిల్లులు, సిల్క్ పరిశ్రమ.

కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు : సాంఘిక సంక్షేమం.

పరకాల శేషావతారం : గ్రామీణాభివృద్ధి, ఖాది.

కోనేటి రంగారావు : గృహవసతి, యువజసేవలు.

అగిశం వీరప్ప : సివిల్ సప్లయిలు.

స్టేట్ మంత్రులు

ఎం. ఎస్. వి. ప్రసాదరావు: మార్కెటింగ్, గిడ్డంగులు.
నాదెండ్ల భాస్కరరావు: న్యాయశాఖ, కోర్టులు, దేవులు.
ఎ. వెంగళరెడ్డి: రవాణా
అహమద్ షరీఫ్: పునరావాస శాఖ.
గోకా రామస్వామి: మత్స్య శాఖ.
నిజాం వలి: అటవీ శాఖ.
సంగీతం వెంకటరెడ్డి: గనులు.

పార్లమెంటరీ సెక్రటరీలు

శ్రీమతి తటవర్తి సత్యవతి: మహిళా, శిశు సంక్షేమం.
బి. కృష్ణ: విద్య.
రవీంద్రనాయక్: గిరిజన సంక్షేమం.
కె. ఇ. కృష్ణమూర్తి: సహకార శాఖ.
నీలం చార్లెస్: పంచాయితీరాజ్.
రసపుత్ర నాగభూషణం: భారీ నీటి పారుదల.

మంత్రుల జీతాలు

కేబినెట్ మంత్రులకు జీతం, నెలకు రు. 1,500; డిప్యూటి మంత్రులకు రు. 1,000. జీతంకాక ఇంటి అద్దె, వాహన సదుపాయములకు గాను కేబినెట్ మంత్రులకు రు. 1,000; డిప్యూటి మంత్రులకు రు. 600 అదనంగా ఇవ్వబడుతుంది.

హైకోర్టు

ప్రధాన న్యాయమూర్తి: జస్టిస్ ఆవుల సాంబశివరావు.
తక్కిన జడ్జీలు: జస్టిసెస్ హెచ్. ఎస్. సేథి, అల్లాడి కప్పా

స్వామి, ఎం. దలాల్, కె. మాధవరెడ్డి, కె. రామచంద్రరావు, ఎం. రామచంద్రరాజు, పి. శ్రీరాములు, టి. లక్ష్మయ్య, ఎ. వి. కృష్ణరావు, ఖ్వాజా అబ్దుల్ మక్తాదర్, జి. వెంకటరామశాస్త్రి, పి. చెన్నకేశవరెడ్డి, వి. మాధవరావు, శివం మధుసూదనరావు, కొత్తపల్లి పున్నయ్య, అనిశెట్టి రఘుపీర్, పుంజల శివశంకర్, శ్రీమతి కోనమనేని అమరేశ్వరి, బి. పి. జీవన్ రెడ్డి.

రిజిస్ట్రార్ : కె. వెంకటేశ్వరరావు.

అడ్వొకేట్ జనరల్ : పి. రామచంద్రారెడ్డి.

ప్రధాన న్యాయమూర్తికి జీతం, నెలకు రు. 4,000. తక్కిన జడ్జీలకు, నెలకు రు. 3,500. అడ్వకేట్ జనరల్, రు. 1,500.

PRAPANCHADARSINI

SINGLE COPY = Rs. 5.

Printed at :

FREEDOM PRESS

528, Tiruvottiyur High Road.

Old Washermenpet, Madras-600 021.

Published by :

KATHAMALA PRACHURANALU

Plot 19, Krishnapuri. Srinivasa Avenue.

MADRAS - 600 028.

ప్రముఖ వ్యక్తులు

అంజయ్య, టి. జననం 1929. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 1942 లో చదువు మానివేశారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖకు ఏడేళ్లు అధ్యక్షులు. తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు. రాష్ట్ర అసెంబ్లి సభ్యులు, 1962 నుంచి. కార్మిక శాఖమంత్రి, 1972 మార్చి 20 నుంచి 1973 జనవరి 13. కార్మిక మంత్రి, 1974 సెప్టెంబర్ 25 నుంచి 1973 మార్చి 6. అడ్రసు హైద్రాబాద్.

ఆంజనేయులు, ధూళిపూడి, జ: 1923 ఫిబ్రవరి 10, బి. ఎ. ఆనర్సు బి. ఎల్. సబ్-ఎడిటర్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, 1943-53: హిందూ 1953-59. అసిస్టెంట్ ఎడిటర్, వాణి, 1959 నుంచి 1971 వరకు; ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, హైదరాబాద్, 1971-1975 మదరాసు, 1975 అక్టోబర్ నుంచి. రష్యా, ఇంగ్లండు, ఇతర యూరప్ దేశాలు పర్యటించారు. అనేక తెలుగు ఇంగ్లీషు పత్రికలకు సాహిత్య వ్యాసాలు, గ్రంథ విమర్శలు వ్రాస్తుంటారు రచనలు: ఇండియన్ ఎబ్రాడ్ (ఇంగ్లీషు), యూరప్ యాత్ర. డాక్టర్ సి. ఆర్. రెడ్డి, కందుకూరి వీరేశలింగంగార్ల జీవిత చరిత్రలు; అడ్రస్ : 42 మందవల్లి వీధి, మద్రాసు-28.

ఇందిరగాంధి, శ్రీమతి జ: 19 నవంబర్ 1917. జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక పుత్రిక. ఇంగ్లండులో విద్యాభ్యాసం, ఫిరోజ్ గాంధితో వివాహం 1942. కాంగ్రెస్ అధ్యక్షురాలు 1959-60. తండ్రితో ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలో పర్యటించారు. ఇండియా ప్రభుత్వ ప్రచురణ, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి, 1964 జులై 2 నుంచి 1966 జనవరి 19 వరకు. ప్రధానమంత్రి 1966 జనవరి 20 నుంచి, 1977 మార్చి 23 వరకు. అడ్రస్ : న్యూ ఢిల్లి.

ఓబులరెడ్డి, కందుల. జననం 1913. బి. ఎ. రెండుసార్లు జైలుకు వెళ్ళారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి 1949-50. ఆంధ్ర ప్రభుత్వ వ్యవ

సాయమంత్రి 1956 మార్చి నుంచి నవంబరు; మధ్యతరహా నీటిపారుదల మంత్రి, 1978 మార్చి 6 నుంచి. అడ్రసు, హైద్రాబాద్.

కుటుంబరావు, కొడవటిగంటి. జననం 1909 అక్టోబరు 29 బి.ఏ., 1929. యువ ఎడిటర్ 1935, ఆంధ్ర వారపత్రిక, 1946_47. ఆంధ్ర పత్రిక సబ్ _ ఎడిటర్, 1948_51, రచనలు: నీకేం కావాలి, కులంలేని మనిషి, మారుపేర్లు, అరుణోదయం (నవలలు) చిన్న కథల సంపుటాలు ఏడు. వీరాభిమన్యు, బాలనాగమ్మ చిత్రాలకు సంభాషణలు వ్రాశారు. అడ్రస్ : చందమామ ఆఫీసు, మద్రాసు_26.

కృష్ణశాస్త్రి, దేవులపల్లి. జననం 1897. బి.ఏ., కాకినాడ మిషన్ స్కూ_లులోనూ, పెద్దాపురం మిషన్ స్కూ_లులోనూ ఉద్యోగం, 1918_20. 1932 నుంచి 1944 వరకూ కాకినాడ పిఠాపురం రాజా కాలేజీలో లెక్చరర్. నవ్యసాహిత్య పరిషత్ అధ్యక్షులు 1942_43. ఆంధ్ర అభ్యుదయ రచయితల తృతీయ మహాసభ అధ్యక్షులు 1946. రచనలు : కన్నీరు, కృష్ణపక్షం, ప్రవాసం, ఊర్వశి, బుగ్వీథి, అడ్రసు : మద్రాస్.

కృష్ణమూర్తి నాయుడు, వాసి రెడ్డి. జననం : 16 ఆగస్టు 1922. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభ్యులు, 1962_67. కాన్సిలు సభ్యులు, 1968 నుంచి. శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్, 1962 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి 1968_69. విద్యుచ్ఛక్తి శాఖామంత్రి, 1969 జులై 19 నుంచి 1972 డిసెంబర్ 29; మధ్యతరగతి నీటి వనరుల మంత్రి, 1973 డిసెంబర్ 10 నుంచి 1978 మార్చి వరకు; అడ్రస్, హైద్రాబాద్.

కోటయ్య, ప్రగడ. జననం 26 జులై 1912. మద్రాసు రాష్ట్ర చేనేతపనివారల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి : నాలుగు సంవత్సరములు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు. చేనేత పనివారి సితులను బాగుపరచడానికి కృషి చేస్తున్న ప్రముఖులలో ఒకరు. చీరాలనుంచి రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు, 1956_62. రాష్ట్ర కాంగ్రెస్ జాయింటు కార్యదర్శి, 1957 సెప్టెంబరు నుంచి 1958 జనవరి. చైర్మన్, చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు 1961_66

ఆంధ్ర శాసన సభ సభ్యులు 1967_72. శాన్సిలు సభ్యులు 1974 జూలైనుంచి. అడ్రస్ : నిడుబ్రోలు.

కోటిరెడ్డి కె. జననం : 1887 అక్టోబరు. బారిష్టరుగా ప్రాక్టీసు ప్రారంభం 1919. 1928 నుంచి 1935 వరకు మద్రాస్ లెజిస్లేటివ్ శాన్సిలు సభ్యులు. మద్రాస్ అసెంబ్లీసభ్యులు 1937_39, 1946_51. హిందూ దేవాదాయ శాఖ మంత్రి 1946_47. ఆంధ్ర ప్రభుత్వ రెవిన్యూ మంత్రి 1955 అక్టోబరు నుంచి 1956 నవంబరువరకు ఆంధ్ర శాసన సభ్యులు 1955_62. ఆంధ్ర లెజిస్లేటివ్ శాన్సిలు సభ్యులు 1964_67, అడ్రస్ : కడప.

గిరి, వరాహగిరి వేంకట, జననం 1894 ఆగస్టు 10. బారిష్టర్. 1922 లో, సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు 1929. ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషను అధ్యక్షులు 1927. ఈ ఫెడరేషనుకు ప్రధాన కార్యదర్శి 1928_36. కార్మికుల ప్రతినిధిగా రెండవ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. కేంద్ర, శాసన సభ సభ్యులు, 1943, మద్రాసు కార్మిక పరిశ్రమ శాఖా మంత్రి 1937_39, 1945_47. సిలోనులో ఇండియా ప్రభుత్వ హైకమిషనరు 1947_50, పార్లమెంటు సభ్యులు 1952_57, ఇండియా ప్రభుత్వ కార్మిక శాఖా మంత్రి 1952 మే 12 నుంచి 1953 సెప్టెంబరు 10 వరకు. ఉత్తరప్రదేశ్ గవర్నరు 1957 జూన్ 19 నుంచి 1960 జూన్ 30 వరకు. కేరళ గవర్నరు 1960 జూలై 1 నుంచి 1963 ఏప్రిల్ 1 వరకు. మైసూరు గవర్నరు 1964 ఏప్రిల్ 2 నుంచి 1967 మే 12, ఇండియా వైస్ ప్రెసిడెంటు 1967 మే 13 నుంచి, 1969 మే 3 వరకు; ప్రెసిడెంటు, 1969 ఆగస్టు 24 నుంచి, 1974 ఆగస్టు 23. అడ్రస్: 4 గిరిరోడ్, మద్రాస్_17.

గోపాలకృష్ణయ్య, వావిలాల, జననం 1906. ఆంధ్రరాష్ట్ర హైకు సంఘ ఉపాధ్యక్షులు 1942_46. ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యులు. తెలంగాణా సహాయక సంఘ కార్యదర్శి 1947_48, ఆంధ్రదేశ కో_ఆపరేటివ్ యూనియన్ కార్యవర్గ సభ్యులు, 1945_48. జాతీయోద్యమంలో జైలుకు వెళ్లారు. ఆంధ్రదేశ గ్రంథాలయ

సంఘ సహాయకార్యదర్శి. ఎడిటర్ విద్యార్థి 1926, జ్యోతి 1932. సహకారం 1945 49 గుంటూరు జిల్లా పత్రికా రచయితల సంఘాధ్యక్షులు 1950_51, ఉత్తర విశాఖ కరవునివారణ సంఘసభ్యులు 1944. రచనలు: ఆంధ్ర రాష్ట్రం, సంస్థానాలు, తుంగభద్ర ప్రాజెక్టు, మద్రాసు మాత్రులు, ప్రభాతం, మన్యం, గ్రంథాలయ బిల్లు. సత్తెనపల్లినుంచి ఆంధ్ర శాసన సభకు సభ్యులు 1952_72. అడ్రస్: సత్తెనపల్లి.

గోపాలరెడ్డి. పెజవాడ. జననం: 1907 ఆగస్టు 5, శాంతినికేతనంలో శిక్షాభవన పట్టాన్ని పొందారు. 1942 లో జైలుకు వెళ్ళారు. 1937 లో మద్రాసు అసెంబ్లీ సభ్యులుగా యెన్నుకోబడ్డారు. స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి 1937_39. 1946 లో శాసనసభకు మళ్ళీ యెన్నుకోబడినారు: ఆర్థిక శాఖా మంత్రి 1947_52. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు 1954 జనవరి 1957 మార్చి. ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి 1955 మార్చి 23 నుంచి 1956 నవంబరువరకు, ఆంధ్ర ప్రదేశ్ హోం మంత్రి, 1956 నవంబర్ 1957 మార్చి, ఆర్థికమంత్రి 1957_1953 కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ వ్యవహారాల మంత్రి 1958 60. ఫిబ్రవరి; వర్క్స్, సప్లయి శాఖ మంత్రి 1960_62, ప్రసారణశాఖ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి, 1962 మార్చి నుంచి 1963 ఆగస్టు 29 వరకు, ఉత్తరప్రదేశ్ గవర్నరు 1967 మే 1. 1972 జూన్ 3) అడ్రస్: బుచ్చిరెడ్డిపాళెం.

చరణ్‌సింగ్, జననం: 1902 డిసెంబర్. 1929 లో లాయరుగా ప్రాక్టీసు ఆరంభించగానే, కాంగ్రెసులో చేరారు. 1937 లో యు.పి. అసెంబ్లీ సభ్యులుగా ఎన్నిక అయారు. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. యు. పి. మంత్రి, 1951 నుంచి 1966. తరువాత కాంగ్రెసు నుంచి వైదొలగారు, రెండుసార్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి. లోక్‌సభ సభ్యులుగా ఎన్నిక 1977 మార్చి కేంద్ర ప్రభుత్వ హోం మంత్రి 1977 మార్చి 26 నుంచి 1978 జులై. అడ్రసు: న్యూ ఢిల్లీ.

చవాన్, యశ్వంతరావ్ బి. జనవం: 1914 మార్చి 12. బి. ఎ. ఎల్. ఎల్. బి. 1930 నుంచి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొ-

న్నారు. 16 వ యేట నే జైయిలుకు వెళ్ళారు. బొంబాయి శాసన సభ్యులు 1946-62, సివిల్ సప్లయిస్ మంత్రి 1952-56. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 1960-62, ఇండియా రక్షణమంత్రి 1962 నవంబరు 20 నుంచి 1967 మార్చి 12 వరకు, హోంమంత్రి 1967 మార్చి 13 నుంచి 1970 వరకు, ఆర్థికమంత్రి, 1970-74; విదేశ వ్యవహారాల మంత్రి, 1974 అక్టోబర్ 10 నుంచి 1977 మార్చి 23 వరకు. అడ్రస్: న్యూ ఢిల్లీ.

చంద్రమౌళి, కల్లూరి. జననం: 1900. స్కాట్లండ్ వెళ్ళి అక్కడ యూనివర్సిటీలో 1924 లో పట్టం పొందారు. 1926 లో కాంగ్రెస్‌లో చేరారు. 1937 లో ఎం. ఎల్. ఏ. గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులు 1927-30. 1930, 1939, 1942 లలో కాంగ్రెసు ఉద్యమములలో జైయిలుకు వెళ్ళారు. 1947 లో మళ్ళీ ఎం. ఎల్. ఏ. స్థానిక పరిపాలనా శాఖమంత్రి 1947-52. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి 1951 జనవరి నుంచి, 1953 మార్చి, ఆంధ్ర ప్రభుత్వ రెవిన్యూ మంత్రి 1953 మార్చి 29 నుంచి 1953 నవంబరు 1 వరకు. దేవాదాయ ధర్మాదాయాల మంత్రి, 1960 జనవరి 11 నుంచి 1962 మార్చి వరకు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్ 1963-64, అడ్రసు: హైదరాబాద్.

చెన్నారెడ్డి, డాక్టర్ మ. జ: 1919 జనవరి, హైదరాబాదులోని సిరిపురంలో. 1941 లో వైద్యపట్టం పొందారు. 1935 లో ఖద్దరు ప్రచారం సాగించారు. 1940 లో హైదరాబాదులో ఆంధ్ర విద్యార్థి మహాసభను స్థాపించారు. జైయిలుకు వెళ్ళారు. హైదరాబాదు ప్రభుత్వ ఆహారమంత్రి 1952-56 ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ శాఖ మంత్రి, 1962 మార్చి 12 నుంచి 1963 ఫిబ్రవరి. ఆర్థికమంత్రి 1964 ఫిబ్రవరి 29 నుంచి 1967 మార్చి 15 వరకు. ఇండియా ప్రభుత్వ ఉక్కు శాఖామంత్రి 1967 మార్చి 15 నుంచి 1968 ఏప్రిల్ 28 వరకు; ఉత్తరప్రదేశ్ గవర్నరు, 1974 అక్టోబర్ 25, 1978 జనవరి; ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి. 1978 మార్చి 6 నుంచి; అడ్రసు: హైదరాబాద్.

చొక్కారావు, జువ్వాది. జనవరి: 1941. కరీంనగర్. హైదరాబాద్ సంస్థాన కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సెక్రటరీగాను,

వైస్‌ప్రెసిడెంట్‌గాను వున్నారు. కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మనుగా రెండుసార్లు పనిచేశారు. తెలంగాణా ప్రాంతీయకమిటీ చైర్మన్, 1967-71; పరిశ్రమల మంత్రి, 1971; రవాణా మంత్రి, 1973 డిసెంబర్ 10 నుంచి 1978 మార్చి వరకు, అడ్రస్: హైదరాబాద్.

జగజీవనరాం, జననం: 1908 ఏప్రిల్ 5. బీహార్ హరిజన సేవక్ సంఘ కార్యదర్శి 1936. బీహార్ రాష్ట్ర డెవలప్‌మెంటు మంత్రికి పార్లమెంటరీ కార్యదర్శి, 1937-39. 1940 లో జైలుకు వెళ్ళారు. 1946 లో కేంద్ర ప్రభుత్వంలో కార్మిక మంత్రి. కమ్యూనికేషన్సు మంత్రి 1952-56. రైల్వే మంత్రి, 1956-62. రవాణా, కమ్యూనికేషన్సు మంత్రి 1962-63, కార్మిక శాఖమంత్రి 1966 జనవరి నుంచి 1967 మార్చి వరకు. ఆహారమంత్రి 1967 మార్చి 13 నుంచి 1969 జులైవరకు, రక్షణ శాఖ మంత్రి 1969 జులై 1974 అక్టోబర్; వ్యవసాయమంత్రి, 1974 అక్టోబర్ 10 నుంచి 1977 జనవరి వరకు; రక్షణ మంత్రి; 1977 మార్చి 28 నుంచి అడ్రస్: న్యూ ఢిల్లీ.

జగన్మోహన రెడ్డి, పింగళి, జననం: 1910 జనవరి 23. బారిస్టర్, ఇండియా లో లాయరు ప్రాక్టీసు ప్రారంభం, 1937 నుంచి; హైద్రాబాద్ హైకోర్టు జడ్జిగా నియామకం 1943 లో, ప్రధాన న్యాయమూర్తి 1966 జులైనుంచి 1969 జులైవరకు. సుప్రీంకోర్టు జడ్జి 1969 జులైనుంచి 1975; ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సెలర్, 1975 జనవరినుంచి 1977 జులైవరకు; అడ్రస్: హైదరాబాద్.

జతి, బసప్ప దానప్ప. జననం: 1912 సెప్టెంబరు 10; బి. ఎ., ఎల్. ఎల్. బి, బొంబాయి సంస్థాన ముఖ్యమంత్రి; మహారాష్ట్ర శాసన సభ్యులు; డిప్యూటి మంత్రి, 1952; మైసూరు ఎం.ఎల్.ఎ., 1956-67, మైసూరు ముఖ్యమంత్రి, 1958-62; కార్మికమంత్రి, 1962-65, ఆహార మంత్రి, 1965-67; పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్, 1968-72; ఒరిస్సా గవర్నర్, 1972-74; ఇండియా వైస్‌ప్రెసిడెంట్, 1974 ఆగస్టు 31 నుంచి; ఆక్టింగ్ ప్రెసిడెంట్, 1977 ఫిబ్రవరి 11 నుంచి 1977 జులై 24 వరకు; అడ్రస్: న్యూ ఢిల్లీ.

జయప్రకాశ్ నారాయణ్. జన: 1901, అక్టో 10. కాంగ్రెసు సోషలిస్టు పార్టీ స్థాపకులు. 1922-26

లలో అమెరికాకు వెళ్ళి యూని వర్సిటీలలో చదివి వచ్చారు. 1934లో కాంగ్రెసు కార్మిక శాఖను నిర్వహించారు. 1942 లో జైలు కు వెళ్ళారు. 1946 లో కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు. ప్రస్తుతం భూదాన ఉద్య మ్యంలో కృషి చేస్తున్నారు.

తిమ్మారెడ్డి. పెద్దిరెడ్డిగారి, జన: 1914 నవంబర్ 24. బి. ఎ. మద రాసు. 1936 నుంచి రాజకీయోద్య మాలలో పాల్గొన్నారు. మొత్తం 2½ నెలలు జైళ్ళలో వున్నారు. మద్రాసు అసెంబ్లీ సభ్యులు 1952–53 ఆంధ్రరాష్ట్ర మంత్రి 1953–55. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి, 1956–60. ఆంధ్రప్రదేశ్ ఖాదీ బోర్డు ఛైర్మను 1962–64 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్య క్షులు, 1963 అగస్టునుంచి 1967 మార్చివరకు, ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయశాఖ మంత్రి 1967 మార్చి 6 నుంచి 1971 సెప్టెంబర్ 15 వరకు. అడ్రస్: హైద్రాబాదు.

దుర్గాబాయి శ్రీమతి, జననం: 15 జులై 1909. 1930 లో ఉప్పు సత్యాగ్రహంలోను 1942 లోను జైళ్ళకు వెళ్లారు. స్వయంగా ఇంగ్లీషు చదువుకొని, 30 వ ఏట ఎం. ఎ., డిగ్రీని పొంది, తరువాత 'లా' చదివి ప్యాసయి, లాయరుగా ప్రాక్టీసు చేశారు. పార్లమెంటు మెంబరు 1947–52. కేంద్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ సంఘ అధ్యక్షురాలు 1952 నుంచి 1962, 1952 జనవరిలో శ్రీ సి. డి. దేశ్ ముఖ్ తో వివాహం. అడ్రస్: హైదరాబాద్.

దేవానందరావు, డాక్టర్ సి. హెచ్. జననం: 2 ఆగస్టు 1932, విజయవాడ. స్కూలు టీచరుగా కొంతకాలం పనిచేసి, క్రైస్తవ మత ప్రబోధకులుగా సికందరా బాద్‌లో వున్నారు. వీరి మత ప్రబో ధనలకు మార్షించి, కాలిఫోర్నియా లోని వరల్డ్ వైడ్ మిషన్ వీరికి డాక్టరేట్‌ను బహూకరించింది. 1970 లో వీరు రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిలుకు నామినేట్ చేయబడి నారు. యాత్రికశాఖామంత్రి 1971 సెప్టెంబర్ నుంచి 1973 జనవరి 18. యాత్రిక సౌకర్యాలు, లైబ్రరీలు శాఖామంత్రి, 1973 డిసెంబర్ 10 నుంచి 1973 మార్చి వరకు; అడ్రసు: హైద్రాబాదు.

దేశముఖ్, చింతామణ్ ద్వారక నాథ్. జననం: 1396 జనవరి 14. 1919 లో ఐ. సి. యస్. లో చేరారు. ఆర్థిక శాస్త్ర నిపుణులు, రిజర్వ్‌బ్యాంకు డిప్యూటీ గవర్నర్

1941_43. రిజర్వ్ బ్యాంకు గవర్నర్ 1943_49, ఇండియా ప్రభుత్వ ఆర్థికమంత్రి 1950 నుంచి 9.6 వరకు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్, 1960_61, ఢిల్లీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ 1962 63, అడ్రస్: హైదరాబాద్.

దేశాయ్, మురార్జి. జననం:1896 ఫిబ్రవరి 29. బి. ఏ. ప్యాసయి, 1919 లో బొంబాయి రాష్ట్రంలో గవర్నమెంటు ఉద్యోగంలో చేరారు. 1919 లో రాజీనామా యిచ్చి, స్వరాజ్యోద్యమంలో పాల్గొని, మూడుసార్లు జైళ్ళకు వెళ్ళారు. బొంబాయి రాష్ట్ర రెవిన్యూ మంత్రి 1937_39, హోం, రెవిన్యూ మంత్రి 19 6_52 ముఖ్యమంత్రి 1952_56 కేంద్రప్రభుత్వ వాణిజ్యశాఖ మంత్రి 19 6_53. ఆర్థికమంత్రి, 1958_63 మళ్ళీ 1968 మార్చి 13 నుంచి 1969 జులై 19 వరకు; ప్రధాన మంత్రి 1977 మార్చి 24 నుంచి. అడ్రస్: న్యూఢిల్లీ.

ధారియా, మోహన్ మాణిక్ చంద్; జననం: 1925 ఫిబ్రవరి 14. క్విట్ ఇండియా ఉద్యమంలో, 1942 లో జైళ్ళకు వెళ్ళారు. రాజ్యసభ సభ్యులు 1964 నుంచి 1971. కేంద్రప్రభుత్వ వర్తక శాఖ మంత్రి 1971_75 వాణిజ్య శాఖమంత్రి 1977 మార్చి 26 నుంచి. అడ్రసు: న్యూఢిల్లీ.

నంద, గుల్జారిలాల్. జన: 1393 జులై 4. బొంబాయి రాష్ట్ర కార్మిక మంత్రికి పార్లమెంటరీ సెక్రటరీ 1937_39. కార్మికమంత్రి. 1946_50 ప్లానింగ్ కమిషన్ మెంబరు, 1950 మార్చి 1956. కేంద్ర ప్రభుత్వ ప్లానింగు మంత్రి, 1951_57 ప్లానింగ్ కార్మికశాఖ మంత్రి, 1958_62; హోం మంత్రి, 1962. 66; రైల్వే శాఖమంత్రి, 1970 ఫిబ్రవరి 18 నుంచి 1971 మార్చి వరకు. అడ్రసు: న్యూ ఢిల్లీ.

నరసారెడ్డి.పి. జననం: 9 సెప్టెం. 1931. ఆదిలాబాద్ జిల్లా నిర్మల్. హైదరాబాద్‌లో రెండేళ్లు లాయరుగా ప్రాక్టీసుచేశారు. 1947 లో, సంస్థాన స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మను, 1959. ఆంధ్రప్రదేశ్ కో_ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్. 1967_70. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రెసిడెంట్, 1970. భారీ నీటివనరుల శాఖమంత్రి, 1972 మార్చి 20 నుంచి 1973 జనవరి 18; రెవిన్యూ మంత్రి, 1974. సెప్టెంబర్ 25 నుంచి 1978 మార్చి వరకు; అడ్రస్: హైదరాబాద్.

నరసింహారావు, పి. వి. జననం: 1921. బి. ఎస్. సి. ఎల్. ఎల్. బి. వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి వైస్ ప్రెసిడెంటుగా వున్నారు. అఖిలభారత ఖాదిబోర్డు మెంబరు, ఉస్మానియా యూనివర్సిటీ సిండికేట్ మెంబరు, ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రి, 1962 మార్చి 12 నుంచి 1967 మార్చి వరకు. ఆరోగ్యమంత్రి, 1967 మార్చి నుంచి 1963 జూలై 26, విద్యామంత్రి, 1971 సెప్టెంబరు 25 వరకు, ముఖ్యమంత్రి 1971 సెప్టెంబర్ 25 నుంచి 1973 జనవరి 18; లోక్‌సభ సభ్యులు 1971 మార్చి 23 నుంచి. అడ్రస్: హైదరాబాద్.

నాగిరెడ్డి, బొమ్మిరెడ్డి. జననం: 1912 డిసెంబర్ 2. వాహిని ప్రొడక్షన్స్ మేనేజింగ్ డైరెక్టరు, 1948 నుంచి. విజయ ప్రొడక్షన్స్ స్టూడియోస్ యజమాని. వీరు చక్రపాణి కలసి షావుకార్, పాతాళభైరవి, పెళ్ళిచేసి చూడు, చంద్రహారం. మిస్సమ్మ, మాయాబజార్, అప్పుచేసి పప్పుకూడు, గుండమ్మ కథ చిత్రాల్ని తయారు చేశారు. తిరుపతి దేవస్థానం బోర్డు మెంబరు, 1970 జనవరి 1973. అడ్రసు: మద్రాస్ 26.

నాగేశ్వరరావు అక్కినేని. జననం: 1924 సెప్టెంబరు 20. కృష్ణాజిల్లా వెంకటరాఘవపురంలో. 1937 లో మొట్టమొదటిగా సినిమాలలో నటించారు. 1964 జనవరి నాటికి మొత్తం 100 చిత్రాలలో నటించారు. 1957 లో 60 చిత్రాలలో నటించడం పూర్తి కాగానే, 1957 జూలై 28 న వజ్రోత్సవం జరుపుకొని, ఆ సందర్భంలో ఆంధ్ర విశ్వకళా పరిషత్తుకు రు. 25,000 విరాళమిచ్చి ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సెనెట్లో యావజ్జీవనసభ్యులు అయారు. 1963 లో వీరికి పద్మశ్రీ బిరుదు యివ్వబడింది. అడ్రస్: హైదరాబాదు.

నారపరెడ్డి, రొండా. జననం: 28 ఆగస్టు 1922, గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి, లోక్‌సభ సభ్యులు, 1956-62. గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, 1964-67 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభ్యులు, 1962 నుంచి. మధ్య తరగతి పేదవనరుల శాఖమంత్రి. 1969 జూలై 19 నుంచి 1971

సెప్టెంబర్ 25 వరకు, అడ్రసు: హైద్రాబాదు.

పట్టాభి రామారావు, ఎస్. బి. బి. జననం: 30 డిసెంబర్ 1911. బి. ఎ., బి. ఎల్., 1941. ఆంధ్ర విశ్వకళాపరిషత్ సెనెట్ సభ్యులుగను, సిండికేట్ సభ్యులుగను వున్నారు. 1952 నుంచి ఏ. ఐ. సి. సి. సభ్యులు. 1952 లో తూర్పు గోదావరిజిల్లా పామర్రు నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసన సభకు ఎన్నుకోబడినారు. మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ గ్రామసంక్షేమ, వాణిజ్య పన్నులశాఖ మంత్రి. 1953 ఏప్రిల్ 1953 అక్టోబరు: ఆంధ్రరాష్ట్ర విద్యాశాఖ మంత్రి 1953 అక్టోబరు 1954 నవంబరు: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వైస్ ప్రెసిడెంటు 1955-57, ఆంధ్ర యూనివర్సిటీ ప్రో చాన్సెలర్ 1957-61. వీరికి ఆంధ్ర యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ లెటర్స్ డిగ్రీని 1962 లోను, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని 1962 లోను ఇచ్చాయి. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి 1956 నవంబరు 1 నుంచి 1962 మార్చి 12 వరకు; అసెంబ్లీ సభ్యులు 1967 ఫిబ్రవరి వరకు. కౌన్సిలు సభ్యులు 1963 జూలై నుంచి 1971 మార్చి వరకు. లోక్‌సభ సభ్యులు, 1971 మార్చి నుంచి. భారత షిప్పింగ్ బోర్డు చైర్మన్ 1972 ఫిబ్రవరి నుంచి 1974 జనవరి వరకు. అడ్రసు: న్యూ ఢిల్లీ.

పటేల్, హీరాలాల్ ముజిభాయ్; వయస్సు 63; ఐ.సి.ఎస్.లో చేరి అనేక పదవులను నిర్వహించి, 1947 లో కేబినెట్ సెక్రటరి అయారు. రిటైరయిన తరువాత, స్వతంత్రపార్టీలో చేరారు. లోక్‌సభకు ఎన్నిక 1977 మార్చి. కేంద్రప్రభుత్వ ఆర్థికమంత్రి, 1977 మార్చి 26 నుంచి, అడ్రసు: న్యూ ఢిల్లీ.

పాటిల్ సదాశివ కానోజి. జననం: 1900 ఆగస్టు 14, లండన్ యూనివర్సిటీ కాలేజీలో చదివి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి జర్నలిజం డిప్లొమాపొందారు. బొంబాయి క్రానికల్ పత్రికలో కొంతకాలం పనిచేశారు. ఎ. ఐ. సి. సి. మెంబరు 1934-70, వర్కింగుకమిటీ మెంబర్ 1946-51, 1956. బొంబాయి ఎల్. ఎల్. ఎ. 1930-40, కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ మంత్రి 1947-48. రవాణా మంత్రి 1958-59. ఆహారమంత్రి 1959-63 రైల్వేలమంత్రి 1964

జూన్ నుంచి 1967 మార్చి; అడ్రసు: న్యూ ఢిల్లీ.

పురుషోత్తంరెడ్డి, వి. జననం: 7 డిసెంబరు 1938 బి.ఎ., ఉస్మానియా. 1946 లో నిజాం ప్రభుత్వ కాలంలో సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులు. 1938 నుంచి. నల్లగొండ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, 1964-68. చిన్న నీటి వనరుల శాఖమంత్రి, 1969 జులై 19 నుంచి 1971 సెప్టెంబర్ 25; ఎక్సైజుమంత్రి, 1974 సెప్టెంబర్ 25 నుంచి 1978 మార్చి వరకు; అడ్రస్: హైదరాబాద్.

ప్రభాకరరెడ్డి, కె. జననం: 14 ఆగస్టు 1943. హైదరాబాద్ జిల్లా గొహేదా గ్రామం. బి. ఎస్. సి. విద్యార్థి ఉద్యమాలలో పాల్గొన్నాడు. హైదరాబాదు జిల్లా కాంగ్రెసు కమిటి కార్యదర్శి 1963-66. హయత్ నగర్ పంచాయతి సమితి ప్రెసిడెంట్, 1963. రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిలు మెంబరు, రవాణాశాఖ మంత్రి, 1972 మార్చి 20 నుంచి 1973 జనవరి 18. అడ్రస్: హైదరాబాద్.

ప్రసాద్, కాసూరి లక్ష్మీనారాయణ. జననం: 1 జనవరి 1928. ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబరు 1960-62; ఆంధ్ర ప్రింటర్స్ లిమిటెడ్, మదరాసు ఎనామల్ వర్క్స్ లిమిటెడ్, మేనేజింగు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ట్రాన్సుపోర్టు బోర్డు మెంబరు, 1961-63, ఆంధ్రబ్యాంకు డైరెక్టర్; నేషనల్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషను డైరెక్టర్ 1964-67; ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్ చైర్మన్. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డైరెక్టర్, 1970 ఏప్రిల్ వరకు. రాజ్యసభ సభ్యులు, 1970 ఏప్రిల్ నుంచి, అడ్రసు: న్యూఢిల్లీ.

ప్రసాద్, వెలమాటి గోపాల సత్యనారాయణవర. జననం: డిసెంబర్ 1919, బి.ఏ.1941. మేనేజింగ్ డైరెక్టర్, నేషనల్ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్, డైరెక్టరు, ప్రసాద్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, ఐ.ఎం. ఇగిపంవ్స్ లిమిటెడ్. ప్రెసిడెంటు చర్చి పార్క్ పేరెంట్స్ అసోసియేషన్. ప్రెసిడెంటు, ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్స్; ట్రస్టీ, మద్రాసు పోర్టు ట్రస్టు 1970. అంతర్జాతీయ వాణిజ్య సంస్థకు ఇండియా ప్రతినిధిగా (1967-70) ఎన్నుకోబడివారు. రీజియనల్ ఎక్స్

పోర్టు ఇంపోర్టు అడ్వైజరీ కమిటీ మెంబరు. అడ్రసు: 43, వాలేస్ గార్డెన్స్, నుంగంబాకం, మదరాసు.

బసవరాజు, వల్లూరి. జననం: 5 మే 1914. 1944 వరకు హైదరాబాదు ఆంధ్ర మహాసభ సభ్యులు. 1945 లో సంస్థాన కాంగ్రెస్‌లో చేరారు. 1950 జూన్‌లో హైదరాబాద్ మంత్రిగా నియమింపబడినారు. హైదరాబాదు ప్రభుత్వ నిర్మాణ శాఖ మంత్రి 1951 మార్చి నుంచి 1953 ఫిబ్రవరి, ఆంధ్రప్రదేశ పరిశ్రమలశాఖ మంత్రి 1956 నవంబరు 1 నుంచి 1959 మార్చి వరకు. ఆంధ్రప్రదేశ రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్ చైర్మను 1966 జనవరి నుంచి 1967 మార్చి, ఆంధ్రప్రదేశ రెవిన్యూమంత్రి 1967 మార్చి 6 నుంచి 1969 మార్చి వరకు. రాజ్యసభ సభ్యులు, 1970 ఏప్రిల్ నుంచి. అడ్రసు: హైదరాబాదు.

బహుగుణ, హేమవతి నందన్. జననం: 1919 ఏప్రిల్ 25; క్విట్ ఇండియా ఉద్యమంలో, 1942 లో జైలుకు వెళ్ళారు. యు.పి. కాసన సభ్యులు 1952 నుంచి 1971; లోక్‌సభ సభ్యులు 1971-74; కేంద్రప్రభుత్వ కమ్యూనికేషన్స మంత్రి 1971-74; యు. పి. ముఖ్య మంత్రి 1974-76; కేంద్రప్రభుత్వ పెట్రోలియం మంత్రి, 1977 మార్చి 26 నుంచి. అడ్రసు: న్యూఢిల్లీ.

బుల్లయ్య. ఎల్. జననం: 1913 జూలై 1, బి. ఏ. ఆనర్స్. 1945 లో జిల్లా విద్యాశాఖాధికారిగా నియమకం, మదరాసు ప్రభుత్వ పబ్లిక్ లైబ్రరీల స్పెషల్ ఆఫీసర్ 1950, డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, అనంతపురం 1953. ఆంధ్రరాష్ట్ర విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్, కర్నూల్ ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్, విద్యాశాఖ జాయింటు డైరెక్టర్ పదవులను నిర్వహించి, 1963 లో ఆంధ్ర ప్రదేశ విద్యాశాఖ డైరెక్టర్ అయారు. ఆంధ్రవిశ్వకళా పరిషత్ వైస్-ఛాన్సెలర్, 1963 నవంబర్ 12 నుంచి 1974 డిసెంబరు 1; అడ్రసు: హైదరాబాద్.

బ్రజ్‌లాల్ వర్మ; వయస్సు 60; మధ్యప్రదేశ్ అసెంబ్లీ సభ్యులు, 1957 నుంచి 1963; మళ్ళీ 1967 నుంచి 1972. కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి, 1977 మార్చి 26 నుంచి. అడ్రసు: న్యూఢిల్లీ.

బ్రహ్మయ్య. గొట్టిపాటి. జననం: 1893 డిసెంబర్ 3. 1913 నుంచి రాజకీయాలలో పాల్గొంటున్నారు. 1922, 1930, 1933 లలో తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘ

అధ్యక్షులు. హరిజనోద్యమాభివృద్ధి, గ్రామ జన క్షేమం కోసం కృషి చేశారు. మొత్తం మూడుసార్లు జైలుకు వెళ్ళారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, 1937-40. రాష్ట్ర గ్రామ సంఘ ఉపాధ్యక్షులు, 1936-37. ఎమ్. ఎల్. సి. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలు ఛైర్మన్, 1962 జూలై 2 నుంచి 1963 జూలై వరకు, అడ్రసు: గుంటూరు.

బ్రహ్మానందరెడ్డి, కాసు. జననం: 1909 జూలై 28. బి. ఏ., బి. ఎల్. ఎ. ఐ. సి. సి. సభ్యులు. ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్ మెంబరు; జైలుకు వెళ్ళారు. గుంటూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు, 1946. మదరాసు అసెంబ్లీ సభ్యులు 1946-52; ఆంధ్రప్రదేశ్ స్థానిక పరిపాలన శాఖమంత్రి, 1956 నవంబరు నుంచి 1958 మే వరకు. ఆర్థిక శాఖమంత్రి 1964 ఫిబ్రవరి 29 వరకు. ముఖ్య మంత్రి 1964 ఫిబ్రవరి 29 నుంచి 1971 సెప్టెంబర్ 25 వరకు. ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్, 1972 జూలై 1974 జనవరి. కేంద్రప్రభుత్వ కమ్యూనికేషన్స శాఖ మంత్రి 1974 జనవరినుంచి అక్టోబర్ వరకు; హోం మంత్రి, 1974 అక్టోబరు 10 నుంచి, 1977 మార్చి 23 వరకు. కాంగ్రెసు ప్రెసిడెంటు, 1977 ఏప్రిల్ 1978 ఫిబ్రవరి. అడ్రసు: న్యూఢిల్లీ.

భగవంతం, నూరి. జననం: 1909 బి. ఎస్సి. హైదరాబాదు 1928. ఆంధ్ర యూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ 1941-45. ఇండియా గవర్నమెంటు తరపున సైంటిఫిక్ లయిజన్ ఆఫీసరుగా లండనులో వున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ రిసెర్చి కాఖకు డైరెక్టర్, 1949-52, ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సెలర్, 1952-57, ఇండియన్ సైన్సు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ 1957-62, రక్షణశాఖా మంత్రికి సలహాదారు 1962-69, అడ్రసు: బెంగుళూరు.

భగవంతరావు ఆనగాని జననం. 1 జూలై 1923, ఎం. ఏ. ఎల్. ఎల్. బి. 1953 లో కూచినపూడి నియోజక వర్గంనుంచి ఆంధ్ర అసెంబ్లీకి ఎన్నిక అయ్యారు. ఆంధ్ర రాష్ట్రంలోని వెనుకబడిన జాతుల సంఘానికి అధ్యక్షులుగాను గిత పనివారల సంఘానికి సంయుక్త కార్యదర్శిగాను వున్నారు. 1957 డిసెంబరు 26 నుంచి 1960 జనవరి 10 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రి

V.R.N. MEMORIAL LIBRARY ACHARYA NAGARJUNA UNIVERSITY

పరిశ్రమల మంత్రి. మళ్ళీ సహకార ఫాక్టరీలమంత్రి 1969 జులై నుంచి 1971 సెప్టెంబర్ వరకు; ఆర్థికశాఖ మంత్రి 1973 జనవరి వరకు; అడ్రసు: హైదరాబాద్.

మహమ్మద్ ఇబ్రహీం ఆలి అన్సారి. జననం: 10 జూన్ 1917; ఆలీ ఘర్ ముస్లిం యూనివర్సిటీలో చదివి, నైజాం ప్రభుత్వ అటవీశాఖలో 1937 నుంచి 1946 వరకు ఉద్యోగం చేశారు. 1948 లో కాంగ్రెసు ఉద్యమంలో చేరారు. మహబూబ్ నగర్ మునిసిపల్ చైర్మన్, 1958; అసెంబ్లీ సభ్యులు, 1967 నుంచి, ఆరోగ్యశాఖ మంత్రి, 1969 జులై 19 నుంచి 1973 జనవరి 18 వరకు; ప్రచురణశాఖమంత్రి, 1973 డిసెంబరు 10 నుంచి 1974 సెప్టెంబర్ వరకు; అటవీశాఖ మంత్రి 1974 సెప్టెంబర్ 25 నుంచి 1973 మార్చి వరకు; అడ్రసు: హైదరాబాద్.

మూర్తి, బి. యస్. (బయ్యా మార్యనారాయణమూర్తి) జననం: 1909 అక్టోబరు 20. బి. ఏ. బి. ఇడి. అసెంబ్లీ సభ్యులు 1937-39; 1946-52. పరిశ్రమశాఖ పార్లమెంటరి సెక్రటరీ 1937-39; 1946-47. కేంద్ర ప్రభుత్వ సమాజాభివృద్ధి శాఖ పార్లమెంటరీ కార్యదర్శి 1958-59. డిప్యూటి మంత్రి, 1959-67, ఆరోగ్యశాఖ స్టేట్ మంత్రి 1967 మార్చినుంచి 1971 మార్చి వరకు. అడ్రసు: న్యూఢిల్లీ.

మూర్తిరాజు, చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద. జనం: 16 డిసెం 1919. పశ్చిమ గోదావరిజిల్లా చినమిండ్రకొలను; 1952 నుంచి శాసనసభా సభ్యులుగా వున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 60 విద్యాసంస్థల స్థాపకు సహాయం చేసారు. ఆంధ్ర ప్రదేశ భారత సేవక సమాజ్ అధ్యక్షులు, 1963 నుంచి. మార్కెటింగ్ శాఖ మంత్రి, 1971 సెప్టెంబరు 1972 మార్చి. దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి, 1972 మార్చినుంచి 1972 డిసెంబరు 29; అడ్రసు: చినమిండ్రకొలను.

మెహత, అశోక. జననం: 1911 అక్టోబరు 24. బి. ఏ. 1930 నుంచి రాజకీయాలలో ప్రవేశం సోషలిస్టు పార్టీ నాయకులు. ఆ పార్టీ స్థాపకులలో ఒకరు; నాలుగుసార్లు జైలుకు వెళ్ళారు. సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహకవర్గంలో గత 25 సంవత్సరాలు సభ్యులు. ప్రజాసోషలిస్టుపార్టీ చైర్మను 1960. ప్లానింగు కమిషను డిప్యూటీ చైర్మను 1964 మార్చి 1967. పెట్రోలియం, కెమికల్స మంత్రి. 1967 మార్చి 13

నుంచి 1968 ఆగస్టు 23. అడ్రసు: మ్యా ఢిల్లీ.

రంగ, ఎన్. జి. (గోగినేని రంగ నాయకులు), జననం: 1900 నవంబరు 7. ఆక్స్‌ఫర్డ్‌లో పట్ట భద్రులై వచ్చారు. మద్రాసు పచ్చ యప్ప కాలేజీలో ఆర్థిక శాఖ ప్రధానాచార్యులు 1931-36. అఖిలభారత కిసాన్ కాంగ్రెసు, గ్రామీణ ప్రజల సమితులకు కూడ అధ్యక్షులుగా వున్నారు. నిడు బ్రోలులో కైతాంగ విద్యాల యాన్ని స్థాపించారు. రాజ్యసభ సభ్యులు 1936-72 స్వతంత్రపార్టీ సభ్యులు, 1956-72 స్వతంత్రపార్టీ చైర్మన్, 1959-69. మళ్ళీ రాజ్య సభ సభ్యులు, 1977 జులై నుంచి. అడ్రసు: నిడుబ్రోలు.

రంగయ్యాప్పారావు, మేకా. జననం: 1915 అక్టో. 10. ఎం. ఎ. ఆంధ్రమహాసభకు 6 సంవత్సరాలు. ఆంధ్ర నాటక కళాపరిషత్తుకు 8 సంవత్సరాలు అధ్యక్షులు. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు సెనేట్‌లో 27 సంవత్సరాలు, సిండికేట్‌లో 27 సంవత్సరాలు, సభ్యులు, ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు. 1957-74, ఆంధ్రప్రదేశ్ ఎక్సయిజు మంత్రి 1962 మార్చి 12 నుంచి 1967 మార్చివరకు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్, 1974 డిసెంబర్ 1 నుంచి. అడ్రసు: వాల్తేరు.

రంగారెడ్డి, పిడతల. జననం: 1917 సెప్టెంబరు 19; 1958 నుంచి ప్రదేశ్ కాంగ్రెస్, అఖిల భారత కాంగ్రెసు కమిటి సభ్యులు, 1932, 1934, 1942, లలో జాతీయోద్యమంలో జైలుకు వెళ్ళారు. రాష్ట్ర శాసన సభ్యులు 1946-50. పార్లమెంటు సభ్యులు, 1950-52. 1952 నుంచి మళ్ళీ రాష్ట్ర శాసనసభ సభ్యులు; శాసన సభ కాంగ్రెసుపార్టీ విప్, ప్రదేశ్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి. 1957-58. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు. 1958 ఏప్రిల్ 24 నుంచి 1960 జనవరి వరకు. ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ శాఖ మంత్రి, 1960-62. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలు చైర్మను, 1963 జులై 1972 మార్చి. అసెంబ్లీ స్పీకర్, 1974 మార్చినుంచి 1974 సెప్టెంబర్ వరకు; ఆర్థిక మంత్రి, 1974 సెప్టెంబర్ 25 నుంచి 1977 డిసెంబరు వరకు; అడ్రసు: హైదరాబాద్.

రఘునాథరెడ్డి, కె. వి. జననం: 1924 సెప్టెంబర్ 4. బి. ఏ., ఎల్. ఎల్. బి. రాజ్యసభ సభ్యులు 1962 నుంచి. ఇండియా ప్రభుత్వ పరి

శ్రమలశాఖ మంత్రి 1967 మార్చి 13 నుంచి 1973 ఫిబ్రవరి 4 వరకు. కార్మిక మంత్రి, 1973 ఫిబ్రవరి నుంచి, 1977 మార్చి 23 వరకు. అడ్రసు: న్యూ ఢిల్లీ.

1979

రఘురామయ్య, కొత్త. జనవం: 1912. బి. ఎ., గుంటూరు. ఎం.ఏ., ఎల్. ఎల్.బి. లక్నో. బారిస్టర్ 1937. నాలుగేళ్ళపాటు ప్రాక్టీసు చేసి, 1941 లో మద్రాసు లా డిపార్టుమెంటు అసిస్టెంటు సెక్రటరిగా చేరారు. 1947 లో ప్రభుత్వ న్యాయశాఖకు డిప్యూటి సెక్రటరీ అయి, 1949 లో సెక్రటరీ అయి, 1952 లో రాజీనామా యిచ్చి, కాంగ్రెసు అభ్యర్థిగా తెనాలి నుంచీ, 1957, 1962, 1963 లో గుంటూరునుంచీ లోక్‌సభకు ఎన్నిక అయారు. కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి 1956 62, రక్షణసామగ్రి ఉత్పత్తిశాఖ మంత్రి 1962_64, సప్లయి శాఖ మంత్రి 1964 జూన్ 1967 మార్చి, పెట్రోలియం, కెమికల్స్ శాఖ మంత్రి 1967 మార్చి 13 నుంచి 1969 వరకు, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి, 1969 నుంచి 1971 మార్చి వరకు, మళ్ళీ 1973 ఫిబ్రవరి 4 నుంచి, 1977 మార్చి 23 వరకు. అడ్రస్: న్యూఢిల్లీ.

రాజ్ నారాయణ్; జననం: 1917. 1942 నుంచి 1945 వరకు జైళ్ళలో వున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 1947 నుంచి యిప్పటివరకు, ప్రతి సంవత్సరము ఏదో ఒక ఉద్యమంలో జైళ్ళకు వెళ్ళి వస్తూనే వున్నారు. ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ సభ్యులు, 1952_57; రాజ్యసభ సభ్యులు, 1966 నుంచి 1977; లోక్‌సభ సభ్యులు, 1977 నుంచి. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి 1977 మార్చి 26 నుంచి 1978 జూలై. అడ్రసు: న్యూ ఢిల్లీ.

రాజమన్నార్, పాశాల వెంకట, జనవం 1901 మే 10. బి. ఏ. (1921) రాష్ట్రీయోద్యమానికి ప్రధాన స్థానంలో వ్యాసయ్యారు. బి.యల్. మదరాసు యూనివర్సిటి. తెలుగులో అనేక నాటికలు వ్రాశారు. 1942 లో 'కళ' పత్రిక సంపాదకులు. మదరాసు అడ్వొకేట్ జనరల్, 1944_45 హైకోర్టు జడ్జి 1946 నుంచి. ప్రధాన న్యాయమూర్తి, 1948 జనవరినుంచి 1962 మే వరకు. కౌన్సిల్ మెంబరు, 1962_64. ఫైనాన్స్ కమిషన్ చైర్మన్. 1964 66. అడ్రసు: విక్టోరియా క్రెసెంట్, ఎగ్మూరు: మద్రాసు.

రాజమల్లు, కోదాటి. జననం: 1925; రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఎక్కువకృషి చేశారు. 1951 నుంచీ రాష్ట్ర శాసనసభ సభ్యులు. తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఛైర్మను, 1971-73. ఆరోగ్యమంత్రి, 1973 డిసెంబరు 10 నుంచి 1978 మార్చివరకు; అడ్రసు: హైదరాబాదు.

రాజారాం, జి. జననం: 27 ఆగస్టు 1925. నిజామాబాద్ జిల్లా. బి. కాం. 1947 లో సంస్థాన స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. కొంతకాలం సోషలిస్టు పార్టీ సభ్యులుగా వున్నారు. రాష్ట్రశాసన సభ్యులు. 1957 నుంచి. చేనేత మగ్గములు, సహకార బట్టల మిల్లులు, సహకార చక్కెర ఫాక్టరీలశాఖ మంత్రి. 1972 మార్చి 20 నుంచి 1973 జనవరి 13. విద్యుచ్ఛక్తి మంత్రి, 1973 డిసెంబరు నుంచి; అడ్రసు: హైదరాబాదు.

రాజు, పూసపాటి విజయరామ గజపతి. విజయనగరం రాజా, జననం: 1924 మే 1. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజిలోను, కాలిఫోర్నియా యూనివర్సిటీలోను చదివారు ఆంధ్ర శాసన సభ్యులు 1953-57 లోక్‌సభ సభ్యులు, 1958-60; ఆంధ్రప్రభుత్వ ఆరోగ్య శాఖమంత్రి. 1960 జనవరి 1962 మార్చి; విద్యాశాఖ మంత్రి, 1962 మార్చి 12 నుంచి 1965 ఆగస్టు 22 వరకు; అప్పటినుంచి 1963 మార్చి వరకు పోర్టుఫోలియో లేని మంత్రి. లోక్‌సభ సభ్యులు, 1971 మార్చినుంచి. అడ్రసు: హైదరాబాదు.

రామచంద్రన్, పి. జననం: 1921 జులై 15; 1940 లో కాంగ్రెసులో చేరారు. తమిళనాడు కాంగ్రెసు కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, 1940-45; తమిళనాడు శాసనసభ్యులు, 1957-67; 1969 లో కాంగ్రెసుపార్టీ చీలినప్పుడు, వీరు పాత కాంగ్రెసులోనే వుండిపోయారు. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు. లోక్‌సభకు ఎన్నిక, 1977 మార్చి. కేంద్ర ప్రభుత్వ ఇంధనశాఖ మంత్రి, 1977 మార్చి 26 నుంచి. అడ్రసు: న్యూఢిల్లీ.

రామానుజరావు, దేవులపల్లి. జననం: 1917 ఆగస్టు 25; బి. ఏ. ఎల్. ఎల్. బి; స్వాతంత్ర్యోద్యమంలోను, సహకారోద్యమంలోను పాల్గొన్నారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యులు; రాజ్యసభ సభ్యులు; 1960-62; అనేక విద్యా

AOUA105B129

సంస్థలలో సభ్యులు, ఉస్మానియా యూనివర్సిటీ సిండికేట్ సభ్యులు; ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, 1952-55; ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రధాన కార్యదర్శి 1957 నుంచి, రెండుసార్లు ఉస్మానియా యూనివర్సిటీ ఆక్టింగ్ వైస్-ఛాన్సెలర్; రచనలు: పచ్చతోరణాలు, సారస్వత నవనీతము, కవితా నీరాజనము. వ్యాస మంజూష, తెలుగు సీమలో సంస్కృత పునరుజ్జీవనము మొదలగునవి 14. అడ్రసు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు.

రామారావు, నందమూరితారక; జననం: 1923 మే 23. బి.ఏ. 1947; సబ్ రిజిస్ట్రారుగా 11 రోజులు 1948 లో ఉద్యోగం చేశారు. 1944 నుంచి నాటకాలలో పాల్గొని, 1943 లో మొట్టమొదటి సారిగా సినిమాలో నటించారు. రాయలసీమ క్షామనివారణ నిధికి, గోదావరి వరద బాధితుల సహాయ నిధికి, దేశరక్షణనిధికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నిధికి తాము విరాళాలివ్వడమే కాక, ప్రజలనుంచి విరాళాలను సేకరించి సహాయపడ్డారు. 1968 లో పద్మశ్రీ బిరుదు పొందారు. అడ్రసు: మదరాసు.

రావు, డాక్టర్ కానూరి లక్ష్మణ వయస్సు 74; బి. ఇ; ఎం. ఎస్సి; పి. హెచ్. డి; లను పొందారు. గవర్నమెంట్ సర్వీస్‌లో చేరి, ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీరు పదవిని, కేంద్ర ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీరు పదవిని నిర్వహించారు. 1962, 1967, 1972 లలో లోక్ సభకు విజయవాడనుంచి ఎన్నుకోబడినారు. కేంద్ర ప్రభుత్వ ఇరిగేషను, పవర్ శాఖలకు స్టేట్ మంత్రి 1973 జూలై 1973 డిశంబర్. అడ్రసు: విజయవాడ.

లచ్చన్న, గౌతు. జనం: 16 ఆగస్టు 1909 (శ్రీకాకుళంలో); 1930 ఉప్పు సత్యాగ్రహంనుంచి కాంగ్రెసు ఉద్యమాలలో పాల్గొని అనేకసార్లు జైళ్ళకు వెళ్ళారు. 1947 లో ఇచ్ఛాపురంలో హైతాంగ విద్యాలయాన్ని నిర్వహించారు. అఖిలభారత కిసాన్ కాంగ్రెసు ఆహ్వాన సంఘానికి కార్యదర్శి. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖకు అధ్యక్షులు. 1948-53 ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖా మంత్రి 1953 నవంబరు 7 నుంచి 1954 జనవరి 6; కార్మిక, సంఘు సేవ, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి, 1955

వ్యక్తికి చెల్లు 185, 186, 187, 188

ముఖము పాండేషన్ పుస్తకాం పరిశీలించాల్సిది

పుస్తకం పంక్తి	AOUA105B129
పుస్తకం పేరు	ప్రపంచదర్శిని
తారీఖు	31 December 2025
ముందు లెట్టు	
వెనుక లెట్టు	
మొత్తం పేజీలు	200
పెద్ద పైజా పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	44 | 159, 160
తయారు చేసినది	kethana
పేజీలు విడదీసినది	kethana
స్కాన్ చేసినది	Raja
పరీక్ష చేసినది	anusha
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	good